294.592
AND

ANDHRA MAHABHARATAMU

CRITICAL EDITION

VOL. VII

ANUSASANIKA PARVA

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY

N10250

ANDHRA MAHABHARATAMU

(Critically edited for the first time)

Editorial Board

PROF. K. LAKSHMI RANJANAM (*Chirman*)
PROF. D. VENKATAVADHANI

Advisory Board

RALLAPALLI ANANTA KRISHNA SARMA
VEMPARALA SURYANARAYANA SASTRY
DEEPALA PITCHIAH SASTRY

Published with the financial assistance of the Government of India and the Government of Andhra Pradesh, by the Department of Telugu, Osmania University, Hyderabad – (India)

1972

COMPLIMENTARY COPY

iii


LDUA 104 B143

ANDHRA MAHABHARATAMU

(*Anusasanika Parva*)

Vol. VII





Critically edited by

Prof. K. Lakshmi Ranjanam
Siromani Sri C. Rangacharyulu

TELUGU DEPARTMENT
Osmania University
Hyderabad (India)
1972

First Edition
Copies 2,000
Price Rs. 15/- (Rupees Fifteen only)

294.5923
AND

All rights Reserved

Printed at Andhra Writers' Co-operative Society Limited, Printing Press 1-9-669, Vidyanagar, Hyderabad-44-A.P.

V

ఆంధ్రమహాభారతము

సంశోధిత ముద్రణము

నప్తమ సంపుటము

ఆనుశాసనికపర్వము

శ్రీమదాంధ్రమహాభారతము

సంశోధితముద్రణము



ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

ఆంధ్ర విశ్వవిద్యాలయ కార్యవర్గ సంపాదకులు

ఆచార్యఖండవల్లి లక్ష్మీరంజన్మ్ (అధ్యక్షులు)

ఆచార్య దివాకర వేంకటావధాని.

ఆంధ్రవిశ్వవిద్యాలయము

సలహాసంఘము

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ

శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి

శ్రీదీపాల పిచ్చయ్యశాస్త్రి.

భారత ప్రభుత్వ - ఆంధ్రప్రభుత్వముల

ధన సహాయముతో ముద్రితమైనది.

1 9 7 2

ఆంధ్రమహాభారతము

సంశోధిత ముద్రణము

సంపాదకవర్గము

ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం

శిరోమణి చెలమచెర్ల రంగాచార్యులు

సప్తమసంపుటము - అనుశాసనికపర్వము

తెలుగుశాఖ

ఉస్మానియా విశ్వవిద్యాలయము

హైదరాబాదు

1972

ప్రథమ ముద్రణము.
ప్రతులు 2000.
వెల. రూ. 15(– (పదిహేను రూపాయలు)

స ర్వ స్వా మ్య ము లు ఉ స్మా ని యా
వి శ్వ వి ద్యా ల య ము వా రి వి

ము ద్రా వ కు లు
ఆంధ్ర రచయితల సహకారసంఘ ముద్రణాలయము
1–9–669, విద్యానగర్, హైదరాబాదు-44.
1 9 7 2

President of India

Southern camp
Bolarum (A. P.)

I am delighted to go through the volumes of Andhra Mahabharatha edited by Professor K. Lakshmi Ranjanam and other scholars. I wish this great work by these estimable persons and scholars every success.

Sd./-
(V. V. GIRI)
9-10-69

COMPLIMENTARY COPY

దమమును తపము, నహింసయు
శమమును తీర్థముల వాన శౌచాతిశయం
బమలగుణ కల్గు దిత్తజ
లములం దోఁగిన శుచిత్వలాభము గలదే.

13–2–91

పాతివ్రత్యము గలిగిన
నాతియనఁగ దై వమన జనస్తుత వేఱే
యాతతధర్మార్థసుఖ
ఖ్యాతులు సద్భార్యవలనఁ గాదే కలుగున్.

18–2–219.

FOREWORD

The Telugu Department of the Osmania University under took the preparation and publication of a Critical Edition of the Andhra Mahabharata and the first volume was released in October 1968 during the Golden jubilee Celebrations. The second, third fourth volumes have also been published and released. The fifth volume is under print, and this Publication, Santi parva, is the sixth volume. Two more volumes complete the publication by March 1973.

The Mahabharata is the most popular epic in Telugu language and it is a matter of pride for the Osmania University whose staff has been mainly responsible in undertaking this stupendous job. After all the volumes are published, scholars would be able to get a full picture of the amount of work done and its usefulness to Telugu literature.

I take this opportunity to thank the Government of India and the Government of Andhra Pradesh for having provided funds for this work, and we hope that they would continue such help to enable the University to complete the publication of all volumes as per schedule.

I congratulate all the editors and their colleagues who have done a scholarly job.

13-4-1972.

N. NAROTHAM REDDY
Vice-Chancellor

Governor of Uttar Pradesh

Camp :
RAJ BHAVAN
Hyderabad
Januaray 30, 1971

Osmania University, Telugu Department, is doing a monu mental work in editing and publishing the ANDHRA MAHA BHARATA, a greatest classic of the Telugus. They are verifying the text from many manuscripts and are making it an appropriate and correct Vers on Four volumes are already published and with four more volumes to be published, the scheme will be complete.

I commend the volumes Published by the Osmania University to all the Libraries in the country where they want to keep Telugn books.

Sd/-
(B. GOPALA REDDI)

DR. R. SATYANARAYAN
B.A.(Osm.);AR.C.S.,
B.SC. (Hons.), PH.D. (Lond.)
Vice-Chancellor.

OSMANIA UNIVERSITY
HYDERABAD-7, A. P.
INDIA

No. ACP-212 ***Dated 24th February, 1971***

My dear Principal,
Subject:- Critical Edition of Andhra Mahabharata published by the University.

You may be well aware of the efforts of the Telugu Department of this University to bring out the much desired Critical Edition of Andhra Mahabharata, the foremost of Telugu Literature. The project achieved considerable success. Four volumes are already published and four more will come out in quick succession. The enclosed leaflet will give you details.

As it is a University publication and the first venture made by our University in the cause of the Telugu Language, I hope that you will appreciate the need for encourag ng it by purchasing the volumes for your College Library. It can be used even for Prize purposes. I have pleasure in recommending the volumes of Telugu Mahabharata as a worthy publication.

Yours sincerely,
Sd/-
(R. Satyanarayan),
Vice-Chancellor.

i

భద్రం కర్ణేభిః శృణుయామదేవాః।
భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః॥

ధర్మార్థకామ మోక్షార్థైః
సమాస వ్యాసకీర్తనైః
తథా భారత సూర్యేణ
నృణాం వినిహతం తమః॥

ANDHRA MAHABHARATA
CRITICAL EDITION - VOLUME VII
ANUSASANIKA PARVA

PREFACE

The Editorial Board of the Andhra Mahabharata Project, Osmania University has pleasure in placing before the scholarly world the VII Volume of the Critical Edition consisting of Anusasanika Parva.

The Anusasanika Parva is not a very popular portion of the epic. It has no story interest. The epic theme of Kauravas and Pandavas is no more there. There may be some stories of episodical interest. The dramatis personae is limited to the old warrior Bhishma, King Yudhishthira and occasionally Sri Krishna. Bhishma is the untiring discourser on Dharma and the eldest son of Pandu is an untiring listener. The Dharmas taught here are not those of universal interest as in Santi Parva where Rajadharma (Science of Polity) and Moksha Dharma (Science of spiritualism) are presented elaborately. The subjects of discourse here are more moderate – the four-fold castes, their duties, the four-fold Asramas, innumerable charities, the persons fit to receive them, the holy places, the importance of the cow and its sacredness – such are the topics dealt with. Here and there, a philosophical discussion raises its head. Though the Parva is generally dull, there are bright gems of ideas even here. Among the four Asramas - four stages of human life - Grihastha Asrama, the

stage of the house householder is held up as the best. The householder distinguishes himself by hospitality and the other three Asramites, the bachelor, the forest-dweller and the Sanyasin look to the householder for sustenance.

Similarly answering the question as to which is the best among holy places or holy-waters, Bhishma says repeatedly that control of passions, penance, Ahimsa, are the real holy-waters. What merit does one gain by bathing in mere physical waters. To the question – does penance mean fasts etc., the son of Santanu fitly answered – No, not at all, what is the use of tormenting the physcial body by fasts. Truth, celibacy, being always pure, silence, ordered life, compassion, renunciation - these really constitute penance. Truth and non-killing (Ahimsa) are repeatedly declared as the sheet anchor of Dharma. While departing on his heavenly journey Bhishma finally enjoined the assembled Kings "May all of you live long, always adhering to truth and absence of cruelty." What is missed in story interest in Anusasanika Parva is made up by such noble sentiments.

Some of the stories of this Parva seem to us at first sihgt very puerile and almost silly. However on close scrutiny they lead us sometimes into the old vaults of civilisation, man's earlieast struggles to make his life comfortable on this earth. Reference may be made to the story where presentation of a pair of sandals and an umbrella to a Brahman is eulogised. The story narrated to illustrate it takes us into the hoary past of man when he did not know how to protect himself from the scorching heat of the sun and the biting cold. It is said that Brahma by his ingenuity invented the sandals and umbrella.

There are also some abstruse philosophical discussions like the one between sage Sanatkumara and God Siva. Here an attempt is made to correlate the physical body with the five elements and their promordial qualities. This rare discussion is found only in the Southern recensions of Sanskrit Mahabharata. Tikkana Somayaji translated this into Telugu.

In the dry-as-dust discussions on philosophy, woman is often considered the villain of the piece in life. She is a currupting agent to man. This is an old theme in all systems of Philosophy. Did not Eve lead Adam on the path of temptation. Yet genuine

ideas of the true function of a woman in life emerge now and then. The old warrior exclaims to his grandson "There are noble women indeed. It is due to them that the world does not go the road to ruin. A woman inspired by Pativratya (devotion to husband) is the veritable embodiment of God. There is no other deity. Man obtains the fulfilment of Dharma, Artha and conjugal life on account of a devoted wife".

This Parva opens with the never answered question 'What is the cause of death'. A small but beautiful story projects this enternal question. A pious Brahim lady, an excited forest man, a serpent, God Death, and Eternal time are the dialoguers in this story. The young son of the lady dies due to snake-bite. She is very much grieved. A forest man catches the serpent and roars. 'I will kill this wicked creature'. The serpent protests 'I have no grouse against this lad. Death prompted me to bite him. I am only the agent of death. Why should an agent suffer and the actor go scot free'. Death appears and declares 'I am equally innocent. Eternal time that ordains every thing impelled me to do this painful duty'. Kala (Infinite time) came on the scene and pacified all of them'. Time also is not to blame for death. It is the Karma of this lad and every mortal being, the good and evil actions of previous life - they are responsible for Death". Most Indians believe this theory of Karma. Most foreigners may not believe this theory. That is one answer to the inscrutable question of death.

The final and the most touching scene of this Parva is the ascent to heaven of Bhishma, the supreme warrior, philosopher and humanist. King Yudhishthira has more questions in his bag to put to his grand-father. The old hero now says 'Oh King' Sri Krishna will answer further questions. I feel fatigued. The Uttarayana is approaching. May you all come to me when the sun enters it'. The Niryana of the son of Ganga and Santanu is one of the most pathetic and dignified seenes of Mahabharata.

With the publication of the VII volume of this series we feel as if we have almost crossed the vast expanse of the ocean. The longed for shore is in sight. It remains to publish the final and VIII Volume, consisting of the closing Parvas of Mahabharata. Academically the Project is free from worry. Not so on

the financial front. Even this will dissolve itself if the Government of Andhra Pradesh is pleased to release the additional grant needed. The Project is much indebted to two of its earliest members and well wishers, Sri N. Narotham Reddy, the present Vice-Chancellor and Sri D. Ramanuja Rao, member of the Syndicate. Their robust optimism sustains the Project through trying situations.

We congratulate all co-workers, editors, office staff and printers whose cooperative effort brought this stupendous work to this encouraging stage.

K. LAKSHMI RANJANAM

30-12-1972. *Executive Officer*

Critical Apparatus

Anusasanika Parva

1. ఆ Sri Kanyaka Parameswari Temple, Vayalpad, Chittoor Dist – O.U. No. 195 Anusasanika Parva. Condition Fair. Incomplete. Leaves 215. Anusasanika Parva spread over leaves 32–113. The first Canto is lost as well as the portion up to verse 246 in the Second Canto. Besides Anusasanika the manuscript contains Aswamedha, Asramavasa, Mousala, Mahaprasthanika and Swargarohana Parvas. At the end of Swargarohana parva, the following date is found:

   Vikari Margasira Bahula 13 Thursday. (2–1–1840).

2. ఆ Andhra Sahitya Parishat, Kakinada. No. 20/16. Palm leaf. Anusasanika Parva. Condition injured. Complete. Leaves 129. The manuscript also contains Virata and Udyoga Parvas. At the end of the manuscript the following information is found: Pushpagiri Venkatachalam copied Anusasanika Parva for Baddepudi Buchi...on Virodhi Aswija Suddha 15. (No week day is given). Hence the date cannot be fixed.

   అగ్ని వలన మూషకాదుల వలన త
   స్కరుల వలన.....రయకుండ
   కృప దలిర్పనెప్పుడీ పుస్తకంబు కృ
   ష్ణుండు రక్షసేయుచుండుగాత

3. ఇ Andhra Sahitya Parsihat, Kakinada. No. 157/16. Palm leaf. Condition good. Complete. Leaves 120. Raja Sri Ravu Achaiah son of Buggayya copied the manuscript on Sarvadhari Sravana Bahula 5 Friday (29–8–1828). The following sloka is found at the end of the book.

   కరారవిందేన పదారవిందం
   ముఖారవిందే వినియేశయంతం

వటస్యపత్రస్య పుటేశయానం
బాలంముకుందం మనసా స్మరామి
సింహాసనస్థం సురసేవితవ్యం
రత్నాం గ దాలంకృత పాణిపద్మం
సీతాసమేతం శశిసూర్యనేత్రం
రామం భజే రాఘవరామచంద్రం

4. ఈ Andhra Sahitya Parishat, Kakinada. No. 108/15. Palm leaf. Condition injured. Complete but the last Canto stops with the verse 424. No further details of the scribe and date are available.

5. ఉ Andhra Sahitya Parishat, Kakanida. No. 243/16. Palm leaf. Anusasanika Parva. Condition fair. Total leaves 152. Anusasanika Parva is included in the first 130 leaves and the rest of the leaves contain Mousala and Mahaprasthanika Parvas. At the end of the 5th Canto of Anusasanika Parva the following information is available. Kachu Venkatramudu copied for Gandikota Venkatavadhanlu on Vikari Kartika Suddha 8. (No week day is given), at the end of Mousala Parva Vikari Phalguna Bahula 10. at the end of Mahaprasthana Viraraghava son of.....copied on Sarvari Chaitra Suddha (Damaged). There is also the name of Kamasali Subbaya of Nagireddipalle.

6. ఊ Andhra Sahitya Parishat, Kakinada. No. 215/16 Palm leaf. Anusasanika Parva. Complete. Condition fair. Leaves 141. The manuscript includes Salya Parva which is damaged. No details of the scribe and date are found.

7. ఎ Andhra Sahitya Parishat, Kakinada. No. 184/15. Palm leaf. Anusasanika Parva. Complete. Condition good. Leaves 282. Anusasanika Parva is contained in leaves from 1-182 and then starts Aswamedha Parva. Sri Raja Jagannadha Raju Bahadur Zamindar Taluq Kota got it copied by Vaddadi Venkatachalam as per the copy of Vaddadi Narasimhulu by 12'O clock on Monday Sobhakrit Magha Suddha 10. There is also mention of the date Visva vasu Bhadrapada Bahula 13 Monday. (12–6–1821).

8. ఏ Andhra Sahitya Parishat, Kakinada. No. 18 /15. Palm leaf. Condition fair. Leaves 182. Besides Anusasanika

Parva Sowptika Parva is also included in the manuscript but it is given separate numbering. Bapiraju son of Nandivada Suryanarayana copied for Venkatadri son of Kannini Ramanappa by Pingali Sravana Suddha 5 Saturday. At the end of Sowptika Parva, the same scribe copied it by Kalayukti Margasira Suddha 11 Thursday. (16–12–1858).

9. ಅ Andhra Sahitya Parishat, Kakinada. No. 1 5/15. Palm leaf. Anusasanika Parva. Complete. Condition fair. Leaves 357 Anusasanika starts from leaf 225 and ends with 357. Besides this Parva Stri and Santi Parvas are also included in the manuscript. No details of the scribe and date are found except salutations to Nanjudeeswara and Nettikanti Anjaneya. The manuscript is also described under the Critical Apparatus of Stri Parva No. 4.

10. ಆ Andhra Sahitya Parishat, Kakinada. No. 147/15. Palm leaf. Leaves. 372. Leaves from 211 to 372 contain Anusasanika Parva. Villi Ramanyya copied for Akkappa in Saka 1770 A.D 19–6–1848. (For further details see Santi Parva. Volume VI Critical Apparatus No. .) Salutations to God Kesava of Lavanapuri, obessions to God Amaralingayanamaha. Brief sub–headings are given on the left side of the leaf.

11 ಇ Sri Kanyaka Parameswari Temple, Vayalpad, Chittoor Dist. No. 194. Condition fair. Complete. Besides Anusasanika the manuscript contains Stri and Santi Parvas. Anusasanika extends over 110 leaves. Peddibhatlu son of Munipalle Subba Sastrulu copied this in Kilaka Kartika Suddha 11 (No week day is given). The manuscript is also described under item No. 12 of Stri Parva of Volume 5.

12. ಈ Andhra Sahitya Parishat, Kakinada. No. 11/66. Palm leaf. Anusasanika Parva. Complete. Condition fair. Leaves 123. Obeisance is made to Lord Venkateswara of Kanugonda. Kanugonda Subbanna son of Mangamba and Seshanna copied Santitrayamu (Santi, Anusasanika and Aswamedha by Hevalambi Chaitra Suddha 8 Monday.) This corresponds to 18th December 1792. At the end of the manuscript the following note is added.

హేవళంబి చైత్రయిందు పక్షంబున
వసుదినంబు సౌమ్యవాసరంబు
వరకు శాంతిత్రయము వసుధలోకనుగొండ
సుబ్బమనుడువానె సుస్థిరముగ
కనుగొండశేషమనుని మంగాంబకు
సూనుడైన సుబ్బ సుజనహితుడు
యానుశాసనీకమనెడి పర్వంబును
వ్రాసినాడు సుకవి రాజిమెచ్చ.

On Paridhavi Pushya Suddha 5 Tuesday(8–19–1792)Satani Vengalayya brought the manuscript from Parastalam of Mulakalacheruvu and while he was selling the manuscript to Venujuri Koppaya, one person named Rangasamudram Annaya Subbarayadu saw it and took it to place it at the feet of God.

13. ಕ Andhra Sahitya Parishat, Kakinada. No. 24/16. Palm leaf Anusasanika and Aswamedha Parvas. Condition fair. Leaves 232. Anusasanika Parva occupied 146–232 leaves. The following are details of scribe and date.

1st Canto:– Kopparthi Venkanna the son of China Ramesam and the nephew of Bollapragada Annamraju copied by Chitrabhanu Bhadrapada.....(Damaged).

2nd Canto:– The same scribe copied by Swabhanu Vaisakha Bahula 8 Sunday.

3rd Canto:– Swabhanu Ashada Suddha 9 Wednesday (16–7-1823).

4th Canto:– Swabhanu Kartika Suddha 10 Thursday (13–11–1823).

5th Canto:– Swabhanu Margasira Bahula 4 Sunday (21–12–1823).

14. ಪ Andhra Saraswata Parishat, Hyderabad. No. 50. Palm leaf. Anusasanika Parva. Leaves 16 . Condition good. Complete. Sitaramudu, son of Narsaya and grandson of Annaya copied the manuscript for Savvayi Bhairi raya Kesamma Desai Bahadur. The dates are as follows:

II Canto Krodhi Margasira Suddha 1 (No week day is given)
IV Canto Krodhi Pushya Suddha 15 (No week day is given)
V Canto Krodhi Magha Bahula 13 Thursday (6–3-1845).

15. Theosophical Society Library, Adyar. No. 75081. Palm leaf. Anusasanika Parva. Incomplete. Condition fair. 90 leaves only. The manuscript stops with 3rd Canto.

Gunturi Lakshmi Narsu son of Venkatramanayya copied the manuscript in his house at Chennapatnam (Madras) as per the copy of Bulusu Vasudevayya. Date Jaya Vaisakha Bahula 5 Jayavaram (27–5-183+).

భానుకులేశుని కరుణను శ్రీ
చెన్నపురంబునందు చెలంగుచు
జయనారాయణు కరుణను
జయసంవత్సర వైశాఖ యపరపంచమి
జయవారము ఆనుశాసనము
జయగుంటూరి లక్ష్మినర్సు చెలంగుచు [illegible]

16. Theosophical Society Library, Adyar. No. 75050. Palm leaf. Anusasanika and Santhi Parvas. Leaves of Anusasanika which contain numbers are damaged.

At the end of Anusasanika 5th Canto the following date is mentioned Dundhubhi Magha Bahula 11 Thursday.

At the end of Santhi Parva, there is the following note Ramalingayya son of Sadasivayya, grandson of Omandur Mollu Yellappa copied for self Santhi Parva by Dundhubhi Adi 5. The date may be A.D. 1743 or A. D. 1803.

17. T. M. S. S. M. Library, Tanjore. No. D–116/M-85. Palm leaf. Condition good. Complete. Leaves 317, Anusasanika Parva. No details of the scribe and date are available.

18. T. M. S. S. M. Library, Tanjore. No. D–119/M. 88. Palm leaf Anusasanika Parva. Condition good. Complete. Particulars regarding scribe and date are not given.

శ్రీమచ్చాంధ్రమహాభారతము

ఆనుశాసనికపర్వము

సంశోధిత ఆంధ్రమహాభారతము వీడవసంపుటమును ఆంధ్రమహాజనుల ప్రమోలనిడుటకు సంతోషించుచున్నాము. ఆనుశాసనికపర్వమిందు కూర్పబడినది. ఈ పర్వము కథాప్రాధాన్యము కలది కాకపోవుటచే సామాన్యపాఠకులకంతగా రుచింపకపోవచ్చును. ఇందును కొన్ని రమ్యమైన కథలు లేకపోలేదు అయినను ఎక్కువభాగము ధర్మప్రవచనముతో గడచిపోయినది. ఆధర్మము లైనను శాంతిపర్వమునందువలె రాజధర్మమునకును మోక్షధర్మమునకును సంబంధించినవికావు. ఎక్కువభాగము లౌకికధర్మములు, వర్ణాశ్రమములు, దానములు తీర్థములు మొదలగు వానికి సంబంధించినవి. కథాగమనము స్తంభించినది. పాత్రలును అంతంతమాత్రమే. శరతల్పగతుడగు గాంగేయుడు వక్త. యుధిష్ఠిరుడు శ్రోత. మనుమడు ప్రశ్నించుట, తాతచెప్పుచుపోవుట. దీర్ఘమైన ఈ పర్వమంతయు కథ నిద్రించినట్లుండి చిట్టచివరకు చైతన్యవంతమైనది. అది భీష్మ నిర్యాణఘట్టము. లోకోత్తరవీరుడును, నైష్ఠికబ్రహ్మచారియు, మహామేధావియు. కృష్ణభక్తుడును అగు దేవవ్రతుడు ఈ పర్వాంతమునస్వేచ్ఛ చేతనే వసువుల చేరుటకు పోవును. దినమంతయు ఆకాశము మేఘాచ్ఛాదితమై సూర్యాస్తమయ సమయమునకు గభస్తిమంతుడు దర్శనమిచ్చి నభోమండలము చిత్రవర్ణకిర్మితమై వెలిగి అంతలోనే ఔజ్వల్యము తిరోహితమైనట్లుండును ఈ పర్వము.

పర్వసంగ్రహమునందు నన్నయభట్టు కథనము ప్రకారము ఆనుశాసనికపర్వము 12వేల శ్లోకములు కల గ్రంథము. చిత్రశాలా ప్రతిలో ఈ పర్వము ఎనిమిది వేల శ్లోకపరిమితమైనట్లు చెప్పబడినది.

"ఏతత్త్రియోదశంపర్వ ధర్మ నిశ్చయ కారకమ్। అధ్యాయానాం శతం త్వత్రషట్చ త్వారా శదేవతు। శ్లోకానాంతు నహస్రాణి ప్రోక్తాన్యష్టౌ ప్రసంఖ్యయా॥" భండర్కరు సంస్థవారి ప్రతి ననుసరించి ఆనుశాసనికమున 8700 శ్లోకములే కలవు. నన్నయ గ్రహించిన 12 వేల శ్లోకసంఖ్య వి. వి. యస్. శాస్త్రి ప్రతియందు చెప్పబడినది. అనగా ఔత్తరాహప్రతులకన్న దాక్షిణాత్య ప్రతులందు ఈ పర్వమున 4000 శ్లోకములు అధికముగా నున్నవి. ప్రక్షిప్తభాగము ఈ పర్వమునందు విస్తారముగా చోటు చేసికొన్నట్లు కనిపించును. ఒక్క యుదాహరణ చెప్పవచ్చును. తెలుగు భారతమున ఆనుశాసనికము చతుర్థాశ్వాసమునందు హర సనత్కుమార సంవాదమను వేదాంత ఘట్టము కలదు. దీనికి సంస్కృత మూలము భండర్కరు ప్రతియందుగాని చిత్రశాలా ప్రతియందు గాని కన్పించదు. కుంభకోణ ప్రతియందు మాత్రము హర సనత్కుమార సంవాదము ఉన్నది.

ఈ పర్వమునందు గోవులను గూర్చియు, బ్రాహ్మణ మహత్మ్యమును గూర్చియు ప్రస్తుతి విస్తార ముగా కలదు. ఇందు కొంత పునరుక్తియు లేకపోలేదు. ఈ విధముగా నీపర్వము దాక్షిణాత్య ప్రతులందు విస్తృతినందియుండవచ్చును. సంస్కృతములోనే పర్వసంగ్రహ కథనమునకును గ్రంథస్థభాగమునకును వ్యత్యాసము గోచరించును. ఆనుశాసనికమునందు 146 అధ్యాయములు కలవని చిత్రశాలా ప్రతి యారంభమున చెప్పబడినది. వాస్తవముగా గ్రంథమునందు 168 అధ్యా యములు ఉన్నవి. అనగా ప్రాచీన ప్రతులందు 146 అధ్యాయములుగల పర్వము అనంతర ప్రతు లందు 22 అధ్యాయముల పుష్టిని సంపాదించు కొన్నది. ఎప్పటికప్పుడు ఈ మహాగ్రంథము ఉపచయమానమగుచునే వచ్చినది.

ఇట్లు చేర్పబడిన యంశములన్నియు ఉదాత్తములైనవి, కథామహితములైనవి అని చెప్పుటకును వీలులేదు. అవికొన్ని మిక్కిలి వేలవములు. శిశుప్రాయములు. ఉదాహరణకు పితృకార్యములందు ఉపానత్తులు, ఛత్రము ఈయవలెనని చెప్పుదురు. దీని భావమేమని ధర్మరాజు అడుగును. వృద్ధుడగు గాంగేయుడు శ్రద్ధతో సమాధానము చెప్పును.సర్వసర్వంసహాచక్రవర్తియగు పాండవాగ్రజు డిట్టి చొప్పదంటు ప్రశ్నవేసెనేమి యని వైకి అనిపించును. పంచమవేదమునందు వివరించవలసిన యంశమేనా ఇది యనితోచును. మహాభారతము కేవల కథాకావ్యము కాదు. అది ప్రాచీన విజ్ఞానసర్వస్వము. మానవనాగరికతాయాత్రయందలి మజిలీలన్నియు దానియందు వింతగా పరిస్ఫురించును. ఒకప్పుడు మానవునకు ఉపానత్తులు-పాదరక్షలు లేక చెప్పులు, గొడుగు వీని ప్రయోజనము తెలియకుండెను. ఎండకును, చలికిని ఆతడు బాధపడుచుండెను. ప్రాచీన సంఘమందలి యొక బుద్ధిమంతుడు చెప్పులు, గొడుగు-వీనిని బుద్ధికుశలతచే కల్పింప గల్గెను. ప్రాక్తనమానవుని దృష్టిలో ఇదియొక అద్భుతకల్పనమే కదా! అతడు సంతోషము చెంది దానినొక కథారూపమున శిల్పించినాడు. ఆకథయు మహాభారతమున కందమే అయినది. ఆకథ ఇట్లున్నది. జమదగ్నియను మహర్షి ధనుర్విద్యా పాటవము సభ్యసించుచుండెను. ఆతడు బాణము లను కట్టకట్టికొనిపోయి బయలు ప్రదేశములో సాధనము చేయుచుండెను. ఆయన ధర్మపత్ని రేణుకాదేవి భర్తబాణముల కట్టను వెంట తెచ్చుచుండును. ఆయమ్ములు దూరదూరమున పడినచో వాని నేరుకొని వచ్చి భర్తకిచ్చు చుండును. ఈ కాలమున సంపన్నులైన యెన్నిను క్రీడాకారులు దూరముపడిన బంతులను ఏరి తెచ్చుటకు బాలకులను నియోగించుకొన్నట్లు. జమదగ్ని ఇట్లు అస్త్ర విద్యాసాధనము చేయుచుండగా ఒకనాడు నట్టమధ్యాహ్నమయ్యెను. భాను కరముల తీక్ష్ణత సహింపరానిదిగా ఉండెను. కుసుమ కోమలియగు రేణుకాదేవి బాణముల నేరి తెచ్చుటలో ఆలస్య మాయెను. ప్రేయసీ! ఈ మిరింత విలంబమేలయైనది అనియాతడు ప్రశ్నించెను. సూర్యతాప ముచే తలయును కాళ్లను కాలుచున్నవి. ఎండ వేడిము భరింపలేక చెట్లనీడలలో ఆగుచు వచ్చుటచే ఆలస్యమైనదని యామె సమాధానమిడెను. మహర్షికి ఆగ్రహము జనించెను ఏమీ! సూర్యుడు నా ప్రియురాలిని ఎండచే వేధించునా. నాబాణములతో ఆదిత్యుని నేలగూల్తునని సన్నద్ధుడయ్యెను. అప్పుడు సూర్యుడు భయపడి వృద్ధ బ్రాహ్మణరూపమున భూమికి అవతరించి భృగు వంశ సంజాతుడైన యాముని కుమారునిట్లు సమాధాన పరచెను.'ఓమహర్షి!సూర్యునివలన గదా మేఘము లేర్పడి వర్షముకురియుచున్నది. ఓషధులు పెరుగుచున్నవి దేవతలకు హవ్యము లేర్పడుచున్నవి.

అట్టిలోకకల్యాణ కరుడైన సూర్యభగవానుని శిక్షింపవచ్చునా! అని మెత్తగా చెప్పెను. జమదగ్నియు శాంతించెను. అంత భానుడు తన మనస్సుచే ఉపానత్తులను, ఛత్రమును కల్పించి తెచ్చి మహర్షికిచ్చి వీనిని వాడినచో నాయెండ తాకునకు సహింపవచ్చునని యుపదేశించి వెడలిపోయెను. జమదగ్నియు ఆయన ప్రేయసియు కరము సంతోషించిరి.

ఇదివసిబాలురకు చెప్పవలసిన 'అనగాఅనగా' కథవంటిది. అయినను నిపుణముగ పరిశీలించినచో ప్రాచీన సంఘముయొక్క సంస్కృతీ విశేషములు దీనియందు కొన్ని గోచరించును. ప్రాచీన మహర్షులు వీరవ్రతులు. వారు శరాసన విద్యను చక్కగా నేర్చుచుండిరి. జనసమ్మర్దము లేని మైదానమునందు వారు అస్త్రసాధనచేయుచుండిరి. కర్ణుడు దీనికి భిన్నముగా ప్రవర్తించి ఒక బ్రాహ్మణుని గోవును బాణముతో కొట్టుటచే శాపగ్రస్తుడాయెను. రాజులవలె మహర్షులు సంపన్నులు కాకపోవుటచే వారికి పరివారము లేకుండెను. జమదగ్నికి ఆతనికుటుంబినియే పరివారము. ఆమె యాతని యంబుల పొదులను మోసితెచ్చుచు, దూరమున పడిన బాణములను ఏరి తెచ్చుచుండెడిది. తపోనిష్ఠులయ్యును మునిజనులు తమ స్త్రీజనమునందు అనురాగము కలిగియుండిరి. ప్రాచీన కాలముననే జనులు సూర్యగోళము యొక్క ప్రయోజనము నెరిగియుండిరి. ఎండనుండియు ఆమితమైన చలినుండియు తనదేహమును కాపాడుకొనుట ప్రాచీన మానవునకు ఒక సమస్యగానే యుండెను. చెట్లు నీడనిచ్చుటను అతడు చూచెను. చెట్టును మోసుకొని పోకుండ నీడనువెంటగొని పోవుచెట్లు అనునది కొంతకాలము మానవునకు సమస్యగానే యుండెను. బుద్ధిశాలియొకడు గొడుగును కల్పించెను. ఇది నేడు మనకు అత్యంత పరిచితమైన వస్తువగుటచే అద్భుతమును గొల్పదు. దానిని ఇతివృత్తముగా చేసిన కథ ఈ కాలమున వెలువడదు. అట్లే చెప్పులును, పాదములకు శీతాతపములు సోకకుండుటకై రక్షణ అవసరమనిపించెను. నేర్పరియైన మానవుడు శుష్కకాష్ఠమును, చర్మమును శీతోష్ణవాహకములు కావని (non-conductors) కొంతకాలమునకు కనిపెట్టెను. మొదట ఎండు కట్టితో పావకోళ్ళు నిర్మించుకొనెను. సన్యాసులు పావకోళనే ధరింతురు. వివాహాదులయందు కూడవీనినే ధరింపజేయుదురు. కావున కట్టెతో నిర్మించిన పాదరక్షలే మొదటి దశయని చెప్పవలెను. చర్మనిర్మితమైన పాదరక్షలు ఎక్కువ సుఖరములైనను తోలు అంటుటను మహర్షులంతగా సమ్మతించి యుండరు. చర్మకాష్ఠములు విద్యుద్వాహకములుకూడ కావని ఇటీవల శాస్త్రజ్ఞులు కనిపెట్టినారు. మహాభారతమునందు సూర్యజమదగ్ని సంవాదమువంటి చిట్టికథలును కలవు. అహింసాతత్త్వ బోధకమైన నక్తుప్రస్థుని వృత్తాంతమువంటి గొప్ప కథలును కలవు. అందుచేతనే మహాభారతము విశ్వజనీనమని నన్నయభట్టు ఉచితముగ ప్రశంసించెను.

"వివిధ వేదతత్త్వవేది వేదవ్యాసుఁ
డాదిముని పరాశరాత్మజుండు
విష్ణు నన్నిభుండు విశ్వజనీనమై
పరగుచుండఁ జేసె భారతంబు

(1-1-32)

ముఖ్యవృత్తాంతములు

శాంతిపర్వమునందు దేవవ్రతు డుపన్యసించిన వివిధ ధర్మములను వినియు ధర్మరాజగు యుధిష్ఠిరుడు కలక తేరలేదు. బంధువులనందరను క్రూరుడనై యుద్ధమునందు వధించితినని చింతించు నారాజునకు భీష్ముడిట్లు చెప్పెను. 'వధించుటకు మనుజుడు కర్తగాడు'. ఈ యంశమును నిరూపించుటకై గౌతమీ లుబ్ధక సర్పమృత్యుకాల సంవాదమను ఇతిహాసమును నుడివెను గౌతమి యను బ్రాహ్మణి కుమారుని పాము కరచి చంపెను ఆపామును పట్టి తెచ్చి యొకబోయడు దానిని సంహరింతునని పూనెను. నాకీబాలుని యందెట్టి వైరమునులేదు. మృత్యుదేవత ప్రేరణపై బాలుని కరచితిని అని సర్పము పలికెను. మృత్యువువచ్చి, నాపేరేల యెత్తెదరు. కాలుడు ప్రేరేపింపగా నేను పన్నగమును నియోగించితి' నని సమర్థించుకొనెను కాలుడు ప్రత్యక్షమయి 'నాదోషము మాత్రమేమున్నది మనుష్యుని కర్మమే' యంతనికి సుఖదుఃఖములు మృత్యువు కలిగించునని విశదము చేసెను.

'విను కర్మంబొనరించును
జననము మరణంబునదియ సౌఖ్యము దుఃఖం
బునుగావించుం దన చే
సినదానంబడక పోవ శివునకు వశమే.'

(13-1-34)

దుర్యోధనుడు గాని నీవుకాని ఈ రాజలోకము తెగుటకు కారణములు కారని భీష్ముడాతనిని ఓదార్చెను.

గృహస్థధర్మము నవలంబించి మనుష్యుడు మృత్యు భయము పాయునా అని పాండునందను డడిగిన దానికి సమాధానముగా గంగానందనుడు సుదర్శనయను రాకుమారిత పవిత్ర చరిత్రను వివరించెను. ఈ కథ యతిథి పూజామహనీయతను ఉగ్గడించును. అతిథి సంతర్పణమునకై భర్తయనుమతి మీద భార్య తన దేహమును కూడ ఈయవచ్చునను ప్రాచీన ధర్మమును సుదర్శన లాంఛనముగా అనుష్ఠించి ధర్మదేవతచే కొనియాడ బడెను, అస్ఖలిత చరిత్రయైన యామె ఓఘవతి యను పావన నదీ రూపమున నిల్చెనట. రోషకామములు జయించినవారికి గాని ఈ నిశిత ధర్మము అనుష్ఠాన సాధ్యముకాదు.

దైవము, పౌరుషము వీనిలో నేది యధికమని ధర్మరాజు ప్రశ్నింప అవి యొకదానినొకటి సహకారములనియు, ఒకటిలేక రెండవది కార్యసాఫల్యము చేయదనియు కౌరవ పితామహుడు వాక్రుచ్చెను.

పాండవేయుని ప్రార్థనపై శాంతనవుడు గరుత్మంతుని చరిత్రమును వివరించెను. ఈ వృత్తాంతము ఆదిపర్వముద్వితీయాశ్వాసము నందింతకు ముందే వచ్చినది. దీనిని రెండవ మారేల చెప్పవలసి వచ్చెనో అరయదగును. ఆదిపర్వమునందు సముద్రమథన కథ వర్ణించు సందర్భమున సముద్రమునుండి పుట్టిన మహనీయ వస్తువులలో ఉచ్చైశ్శ్రవము ప్రశంసవచ్చినది. దేవతల

యశ్వము కారణముగా కద్రూవినతల కేర్పడిన కలహము గరుడని జన్మము ఈవిధముగా ప్రసక్తాను ప్రసక్తముగా సౌపర్ణోపాఖ్యానము అవతరించినది. అచ్చట సుపర్ణుడు మహాబలశాలియగు విహగేంద్రుడు. ఇంద్రుని జయించినవాడు. విష్ణువుచే వరము పొందిన పుణ్యాత్ముడు. ఈ రీతిగ వైనతేయుని మానవత్వ విశేషమే ప్రతిపాదింపబడినది. ఆనుశాసనికపర్వమునందు వైనతేయుడు విష్ణునఖుడేకాదు. సాక్షాత్తు విష్ణువే అను అభ్యర్హితభావము ప్రతిపాదింపబడినది. వేదమునందును తార్క్ష్యుని స్థానము చాలగొప్పది. "స్వస్తినస్తార్క్ష్యో అరిష్టనేమిః" అని యాతడు ఇంద్ర పూష బృహస్పతులతో కలిపి స్తుతింపబడినాడు భీష్ముడును అట్లే భావించినాడు. "అచ్యుతునాలోకించి యాసుపర్ణుండు నీవకావిని యుండుదు" అనెను (13-1-166)

భవమోక్షణంబగు వైష్ణవ ధర్మము నుపదేశింపుమని యుధిష్ఠిరుడు వేడెను (13-1-309). గాంగేయు డిట్లుపల్కెను. "ప్రకృతులు పెక్కు కలవు. శాశ్వతసుఖ భరితమైన నిర్వాణము కూడ ఒక ప్రకృతియే. ప్రకృతులన్నిటికి అతీతమైనది అకృతి. అది పురుషరూపుణి అన్య ప్రకృతులు మనుజుని సంసారము వంక గొనిపోవుచుండ అకృతియనునది భవనిరాసమునకు దారిచూపును కామక్రోధములను చేరనీయక. సత్వావేశము కలవాడవై భావమును నిలుపుము. ఇదియే విష్ణు పరత".

తత్త్వములైన అధ్యాత్మము, అధిభూతము అధిదైవము అను వాని కన్నిటికిని కర్తయు భర్తయు, హర్తయునైన పురుషుని తెలియ జెప్పుమని ధర్మజు డడుగగా దానికి సమాధానముగా భీష్ముడు నారదసనత్సుజాత సంవాదమును ఆవిష్కరించెను (13-1-315) విష్ణుని దివ్యాత్మనుండి అవ్యక్తము ప్రభవించినది. ఆరెంటికిని భేదము లేదని తజ్ఞులు చెప్పుదురు. సృష్టిని ఆవిర్భవింప జేయుటకై ఆతడు బ్రహ్మను నియోగించెను. ఆతడు చతుర్వింశతి తత్తముల సృజించెను అవియేవన-పంచమహాభూతములు; శబ్దస్పర్శరూపరసగంధములు, కర్మేంద్రియములు. జ్ఞానేంద్రియములు పది; అహంకారము, మనస్సు, బుద్ధి, అవ్యక్తము. ఇవియే ఇరువది నాలుగు తత్త్వములు దేహిదేహమునకును, పంచమహాభూతములకును గుణముల ద్వారా సంబంధమును స్థాపించుచు అధ్యాత్మాది విభజనమిట్లు చేయబడినది.

అధ్యాత్మము	అధిభూతము	అధిదైవము
శ్రోతము	శబ్దము	దిక్కులు (ఆకాశము,)
చర్మము	స్పర్శ	మరుత్తు
నేత్రము	రూపము	ఆదిత్యుడు
జిహ్వా	రసము	ఉదకము
ఘ్రాణము	గంధము	మేదిని

శ్రోతాదిజ్ఞా నేంద్రియములకు వలెనే, పాదము మొదలగు కర్మేంద్రియములకును అధ్యాత్మాది విభాగమేర్పరుపబడినది. ఇవియన్నియు విష్ణువునందు పీచికలు.అర్ణవమునందువలె పుట్టుచు నడగుచు ఉండును. విభుడగుటచే ఆయవయందెట్టి మార్పును కలుగదు.

అవ్యక్తమునే మూల ప్రకృతి యందురు. అదిపురుషునిచే చైతన్యవంతమయి భువన తంత్రమును నడపును. ఇరువదినాలుగు తత్త్వముల కతీతమై ఇరువదియైదవ తత్త్వము కలదని భీష్ముడు నుడివెను. అతడు వేదము చేతను, వేదాంతము చేతను తెలియబడువాడు కాలాతీతుడు. అతడే విష్ణువు. అతనినే అచ్యుతుడు అనంతుడు అందురు. అతడద్వయుడు. అనంగుడు. యోగి జన హృదయములందుండువాడు ఇచ్చట గరుత్మంతుడు మునులకు ఉపన్యసించిన విష్ణుదేవుని మహిమ ఉగ్గడింపబడినది. విష్ణు సందర్శనమునకై గరుత్మంతు డెంతయో తపించెను చివరకు తెలిసికొన్న దేమనగా. మమకారాహంకారములు నశించిన మనస్సు నందు శమభరితులైన మహర్షులు విష్ణుని కాంచగలుగుదురు. ఇతరులకు సాధ్యముకాదు అని, విష్ణువే తన నిజతత్త్వమును గరుత్మంతున కిట్లు చెప్పెనట. "అనిమిషగంధర్వాదులు సయితము నాయున్న రూపెఱుగరు. అన్ని భూతములును నాయంద పుట్టి వర్తించి లయించుచుండును నేను వాని వశమున వర్తింపను. నిర్మల బోధయుతులైన మహాత్ములు నన్ను అంతర్దృష్టిచే చూతురు. యోగ యుక్తులైనను, సాంఖ్యులైనను, బహిర్దర్శనులైనచో వారు నన్ను చూడజాలరు. ఉపవాసములు, నియమములు, వ్రతములు వీనిచే నన్నెఱుగరాదు. ప్రాణులయందు నేను వాసుదేవ, సంకర్షణ. ప్రద్యుమ్నానిరుద్ధ నామములతో ఆత్మబుద్ధి అహంకార మనోరూపములనొంది యుండుదును." విష్ణువు చెప్పిన దాని యభిప్రాయమును దేవవ్రతుడిట్లు విశదీకరించెను

"వివిధ సంకల్పయజ్ఞముల్ విడిచి యాత్మ
యందు నిష్ఠమై నగ్ని సమాహితముగఁ
జేసి నిస్పృహుఁడై విష్ణుఁ జిత్తవృత్తిఁ
జేర్చువాఁ డవ్యయస్థితిఁ జేరనేర్చు. (13-1-384)

యుధిష్ఠిరు డిది విని యొక ప్రశ్నవేసెను కన్యాదానమున వరుడిట్టివాడు కావలయును ఈ యంశమును చర్చించు భీష్ముడు అష్టావక్రుడను శీలవంతుడైనమని కుమారుని చరిత్ర నుపన్యసించెను. శీలప్రాధాన్యము నీతడిట్లుగ్గడించెను.

"సత్కులంబునఁబుట్టుట సకలవేద
ములుపురాణంబులును శాస్త్రములును జదువు
టయును నద్దతిఁ జేయఁ బ్రౌఢములుగావు
శీలసామగ్రి లేనిదుశ్చేష్టితునకు" (13-2-41.)

అనంతరము మనుమని ప్రార్థనపై కురుపితామహుడు దానములను, దానపాత్రములను తీర్థములను సవిస్తరముగ ప్రసంగించెను కామము, క్రోధము, మదము, లోభము చేరనిమనస్సు కలిగి తీర్థసేవనము చేయవలెను. దమము, తపము, అహింస, శమము అనుమహాగుణములే నిక్కపుతీర్థములు దానివలననే శుచిత్వము కల్గును. ఇవి లేనివాడు వట్టి జలములలో మునిగిన మాత్రమున శుచిత్వము కలుగదు అని యావృద్ధక్షత్రియపుంగవుడు ఉచితముగ అభిభాషించెను.

ఒకనాడు తనకడకు వచ్చిన నారదమహర్షిని పూజించి వాసుదేవు డిట్లడిగెనట. "ఓదేవ మునీంద్రా! నమస్కారార్హులెవరు. నీవెవరికి మ్రొక్కుదువు "నారదుడిట్లు బదులుపలికెను'

"ఎదురుత్రివర్గమున పొగడతగినరీతిని అనుష్ఠింతురో, అహంకారమ మకారము లెవరికిలేవో, ఎదురునువర్తనులు, అలోలురు, బోధమహితులో వారికినేను నమస్కరింతును "

శుష్కవేదాంతి ప్రసంగములందు స్త్రీనిగూర్చి కఠినముగ వాయుటకన్పించును. ఈ పర్వమనందును అట్టి ప్రసంగములు కొన్నికలవు. గాంగేయుడీ నందర్భమునిట్లుముగించెను. "పాండవాగ్రజా స్త్రీలయందు మంచివారును గలరు. ఆకుల ధర్మవతుల కతమున భూమి నిరపాయత్వమొంది ఎసగును.

"పాతివ్రత్యముగలిగిన
నాతియనఁగ దైవమన జనుస్తుతవేఱే
యాతత ధర్మార్థసుఖ
ఖాతులు సత్భార్యవలనఁ గాదే కలుగున్." 13-2-219

బ్రాహ్మణప్రభావమును గూర్చి పెక్కునందర్భములలో చెప్పబడినది చ్యవననహుష సంవాదమునందు పెద్దనికి వెలగోవు మాతమేయని చక్కగా ప్రతిపాదింసబపినది దానములలో అన్నదానము ప్రశస్తమని యుగ్గడింపబడినది. "మునులును ప్రశంసింతురు లోకతంత్రము, క్రతువులు, తక్కిన సర్వమును అన్నముచే నడచును కావున అన్నము "ఇచ్చట మరియొక మంచిమాట నిగదితమైనది. "అన్నముపెట్టుటకై కులము, విద్య, వృత్తము మొదలగువానిని అడుగవలదు. అన్నము అమృతమనయు యజుడు పలికెను. "భూదానముకూడ విస్తారముగా స్తుతింపబడినది. వసుదానియైన వసుధ నిచ్చినచో తక్కినభూతములన్నియు తన్నుతన్ను ఇచ్చినట్లు సంతసించునట భూమిని. గోవును, సరస్వతిని ఇచ్చుట తుల్యఫలములని గాంగేయుడు పెద్దలవలన వినినట్లు చెప్పుతున్నాడు గోవుమహిమ, గోదానపుణ్యము. విస్తారముగా కీర్తింపబడినవి. గోదానమునందు కలిగిన ప్రమాదముచే నృగమహారాజు ఊసరవెల్లి యయిన కథచెప్పనైనది. ఉద్దాలకుడను మహర్షి కుమారుడు తండ్రిచే తొందరపాటున మరణమొందుమని శపింబబడి తిరిగిజీవించివచ్చిన చక్కని కథయు ఈ సందర్భముననే ప్రవృత్తమైనది యమమందిరమున కేగిన నాచికేతు డచ్చట పెక్కుపుణ్యలోకములను సందర్శించెను. వానిలో గోదానపరులు అలంకరించు లోకము మిక్కిలి శోభాన్వితము.

మనుజుడు తాత్పర్యముతో ననుష్ఠింపవలసిన విధులేవని కుంతీ తనయాగ్రజుడడుగగా దేవవ్రతుడిట్లు చెప్పెను. "వేదాధ్యయనము, అధ్యాపనము, దమము, అప్రతిగ్రహము, సత్య నిరతి, బ్రహ్మచర్యము, గురుమాతాపితృశుశ్రూషణము, భూతదయ, గోవ్రతసంపద "ఇది తప్పక యనుష్ఠింప వలసిన విధులు. గోమహిమ సందర్భమున ఫేనపుడు అను మహర్షి చరిత్రము, రంతిదేవుని వృత్తాంతమును వఱ్ఱినవి. ఫేనపుడనగా ఆవుపాలన్ని యుడూడకే విడిచి తాను నురుగు మాత్రము భుజించి గోసేవ చేసినవాడు. దానము లెన్నియో ప్రస్తుతింపబడినను అపరిగ్రహమే ప్రశస్తధర్మమని ప్రతిపాదించుటకు నత్తర్షి - వృషాదర్భి సంవాదము చెప్పనైనది. ఈ కథాంతమున చెప్పిన నీతియే మనలోభము విడుచుట కేవియు సరిగావు గుణములు."

తపస్సనగా ఉపవాస విధియేనా? మరొకటి కలదాయని కౌంతేయుడు వృచ్ఛింప భీష్ముడిచ్చిన సమాధానము "పెక్కుదినము లుపవాసము చేసినంతమాత్రమున తపస్సగునా. అదియాత్మఘాతమాత్రమగును సత్యము, బ్రహ్మచర్యము, నిత్యశుచిత, మౌనము, అతులనియమము, దయత్యాగము- ఇవితపస్సంపదయొక్క ఆకృతులు". (13-8-305.)

ధర్మతనయుని ప్రార్థనవై తటాకాదుల ప్రతిష్ఠచేయుట పుణ్యహేతువనియు, దానియందు గోవులు నీరుత్రావి కర్తకు పుణ్యలోకములు కలిగించుననియు, చెరువుగట్లపై వృక్షారోపణము పుణ్యకార్యమనియు,ఆచెట్లునీడచే అతిథిజనులను,పుష్పములచేదేవతలను పండులచే దేవతలనుసంతోషపెట్టుననియు భీష్ముడు వివరించెను. పుణ్యలోకములు వివిధప్రకార మనోహరుకైయుండునని తెలుపుటకు ఇంద్రమతంగముని సంవాదమును కథసాగినది గౌతముడను విప్రుడు అరణ్యమున తపస్సుచేయుచు తల్లిలేని ఒక యేనుగు శిశువును గాంచి కనికరముతో పెంచెను. అదియువానియందు ప్రేమకలదిమై ఆతనికి దర్భలు తెచ్చియిచ్చుట, ఆతడింట లేనప్పుడు పర్ణశాలను కాపాడుట మొదలగు సేవలు చేయుచు బుద్ధియుతమై పుత్రునివలె మెలగుచుండెను ఇంద్రుడు గౌతమునిపరీక్షింపగోరి ఆదేశమును పాలించు ధృతరాష్ట్రుడను రాజురూపమున వచ్చి కలభమును తనకిమ్మని గౌతమునికోరెను దానికి బదులు గోవులు, మాడలు ఇచ్చెదనని ఆశచూపెను. మహర్షి నిరాకరించుచు ఇట్లనెను. "శైశవమున తల్లిలేకుండగా నేనుడీనినిపెంచితిని, నాకు దీనిపై పుత్రవాత్సల్యము. పదివేలగోవుల నిచ్చినను ఒక కోటి నిష్కములనిచ్చినను దీనిని విడువజాలను. పొమ్ము" అనెను, ధృతరాష్ట్రినృవతి నిర్బంధమునకు దిగెను. గౌతముడుపాయముతో తప్పించుకొనుటకై 'యమునిసభకురమ్ము, అక్కడ ఏనుగుగున్నను ఒప్పింతును' అనెను. రాజునేనక్కడకు రాజాలననెను. కానిచో మందాకినీ తటమునకు రమ్మనెను, భూపాలుడు కాదనెను కాకున్నచో ఉత్తరకురుభూములకురమ్ము. సూర్యునిలోకమునకు రమ్ము, ఇంద్రసభకురమ్ము, గోగణలోకమునకురమ్ము,బ్రహ్మసభకురమ్ము అని మహర్షిపెక్కుపుణ్యలోకముల కాహ్వానించెను దేనికిని మాయవేషమున నున్న ఇంద్రుడు ఒప్పకుండెను. ఆయాలోకములందిట్టి ఇట్టిపుణ్యాత్ములుందురనియు, తనకచ్చట ప్రవేశములేదనియు ప్రత్యాఖ్యానముచేసెను. అంత గౌతమమహర్షి ఇంద్రుని నిజస్వరూపమును గ్రహించి అతనిని స్తుతించెను. ఇంద్రుడును సంతసించి ఇట్లనెను "ఈయేనుగు విల్ల నీమీద తొండముసాచిమూర్కొనుచున్నది. నీపాదముల కడనిలచి నీకు మ్రొక్కుచున్నది. పుత్రసదృశమైన దీనిని నీనుండి ఏలవేరు చేయుమను నన్నెవరును గుర్తింపజాలరు బోధమహనీయుడవైన నీవెరింగితివి." అని ప్రశంసించి పాకశాసనుడు అంతర్ధాయెను. ముని జనము భూతదయాపరత్వమునకీకథ నిదర్శనము.

పురుషుడు శతాయువన్నిశ్రుతి చెప్పుచున్నది. ఆయువుదేనివలన పెరుగుననుప్రశ్నకు సమాధానము "ఆచారము ఆయుస్సును పెనుచును. దురాచారునిసర్వ భూతములును అభిభవించును. సాధుజనులు పోవుమార్గమునాదరించుట యాచారము క్రోధము, హింస, అన్యతమున లేకపోవుట చిరాయువు గల్గించును. పరదారగమనము ఎల్లపాపములకంటె ఆయుస్సంక్షయకరము ధర్మము ఆయువును, లక్ష్మిని పెంపొందించును అన్నియాచారములలోను, సకలభూతములయందును దయగలిగియుండుట పెద్దయని ఆదిమునులనిరి. అఖిల వర్ణములవారికిని దయగలుగుట పెద్దగుణము." ఉపాధ్యాయుని

కంటె తండ్రిఅధికుడు. తండ్రికంటె తల్లిదశగుణములెక్కుడు. జననీజనకులచేనగు జననము దేహ సంబంధమైనదని వేదమునుడువును. ఆచార్యునివలన పొందినపుట్టువు అజరామరము. 'కావున ఆచార్యుడు సర్వాధికుడు' అనిశాంతనవుడు.

వేదాంతార్థములు

ఆనుశాసనికపర్వమందు కొన్నిఘట్టములలో గహనమును, సాంకేతికమును అగు తాత్త్విక చింతన కలదు. వానిలో హరసనత్కుమార సంవాదమొకటి. దీనికి సంస్కృతమూలము చిత్రశాలా ప్రతియందు కాన్పించలేదు. కుంభకోణప్రతియందీభాగమునన్నున్నది. ఆంధ్రభారతకవులు గ్రహించిన సంస్కృతమూలము దాక్షిణాత్యప్రతులకు సన్నిహితముగానుండుట ఇదివరలో చెప్పనైనది. పరమ శివుడొకనాడు సనత్కుమారుని యాశ్రమమునకువచ్చి సల్లాపము చేయుచు ఇట్లుపక్రమించెను. "ధ్యాన మానదర్శనీయమైనవస్తువేది? తత్వములెన్ని? యోగసాంఖ్యములతెరగు వివరింపుము." సనత్కుమారుడిట్లు ప్రసంగించెను. "తత్త్వములు ఇరువదినాలుగు. కొందరు ఇరువదిమూడు అనియందురు. అది యవిచారమూలము మనోబుద్ధులు రెండును ఒకేతత్వమని తెలియనివారందరు. అట్లుచేయుటచే తత్త్వములు ఇరువదిమూడగుచున్నవి పంచవింశతత్త్వమొకటి కలదు. అదిచతుర్వింశములకు అధిష్ఠానము. ఇరువదినాలుగు పదార్థములును ఇరువదియైదవదాని యందు పుట్టుచుగిట్టుచునుండును. ఇరువదినాలుగు తత్త్వములేవియన - భూతములు, తద్గుణములు, దశవిధేంద్రియములు, మనస్సు బుద్ధి, అహంకారము, ప్రకృతియనునవి. కాష్ఠమునం దగ్నివలె దేహమునందు పురుషుడుండును. ఆ పురుషుడును తానును ఒక్కటియని యెరుగుటయే ఎఱుక, మానము ఈర్ష్యాకలమానవుల కీదృష్టి యలవడదు ఆపురుషునే వేదము అమృతార్థతత్త్వమనియు బ్రహ్మముఅనియు నిర్దేశించును. తత్త్వ ములు అనులోమక్రమమున ప్రభవించుట సృష్టియగును. అనగా ఆకాశమునుండి వాయువు. వాయువునుండి అగ్ని, దానినుండి జలము, దానినుండిపృథ్వి ఈక్రమము అనులోమము, దీనికిభిన్నము విలోమము. విలోమక్రమమున ప్రళయమగును తత్త్వములన్నియు ,బ్రహ్మమునందు కలియుట ఏకత్వము. బ్రహ్మము ఓంకార వాచ్యము అది యనహంకార నిరూఢభావనారాధ్యము. అది అనుష్ణము. అశీతము. అది ద్వంద్వాతీతము. అది ఇంద్రియాగోచరము అచలము. ఆదివిరహితము. ఇంద్రియసమాజము మనస్సునందును, మనస్సు బుద్ధియందును, అది యహంకారమునందును లీనమగును. అట్టిజీవుడు పరతత్త్వమునందు లీనమగును.

ఆయా ఇంద్రియముల కధిష్ఠాతలైన వేదములనుచెప్పుచు బుద్ధియందు బ్రహ్మయుండునని సనత్కుమారుడు వచించెను. ఇంతకును అధిష్ఠాత ఆత్మ. దానిని బుధ్యమానుడందురు. అతడు ప్రబుద్ధుడు, అబుద్ధుడు అని రెండుతెఱగులు, బుధ్యమానుడే అవ్యక్తతత్త్వము. దానిని చూచువాడు ప్రబుద్ధుడు. బుధ్యమానుని, ప్రబుద్ధిని ఆబుద్ధుడెరుగును ఇవన్నియు ఆత్మదశలు వాస్తవమున కాత డొక్కడే. ఈదశలోనే క్షరుడు, అక్షరుడు, పరుడు అనికూడ చెప్పుదురు. ఇదివరలో సూచింపబడిన పంచవింశకుడే ప్రబుద్ధుడు. ఆత డబుద్ధునిచూచును ప్రకృతినెరుగును. అబుద్ధునేషడ్వింశకుడం దురు. ఆతడు వాఙ్మనస్సులకందడు.ప్రబుద్ధుడు తాను అబుద్ధునితోన భిన్నుడనని భావింపవలెను. భిన్నత్వ మును తలపోసినచో ప్రకృతికి తన జ్ఞానమధారవోసినట్లగును.

మునివర్తన మెట్లుండవలెనని మహాదేవుడడిగిన దానికి సనత్కుమారుడిట్లు ఉత్తరమొసగెను. "మునివనమునసైనను, శూన్యాలయమునసైనను గుహానికేతనమునందైనను ఉండి, ఆసనబద్ధుడై, ఇంద్రియములను విషయములనుండి పాపి మనమున కూర్పవలెను తరువాత మనస్సునునిగ్రహింప వలెను. మనస్సుస్వాధీనమైనచో జ్ఞానము నిర్వాతదీపమువలె స్థిరముగానిల్చును. అప్పుడు యోగి తన హృదయస్థుడైన దేవునిచూచును ఈక్రమమంతయు "శుచౌదేశే ప్రతిష్ఠా ప్యస్థిరమాసనమాత్మనం' ఇత్యాదిగా భగవద్గీతయందు చెప్పినట్లే యున్నది ఇది యోగమార్గము. ఇంకసాంఖ్య పద్ధతి. సాంఖ్యులగు నైష్ఠికులు భవసాగరము గడతురు. ఇంద్రియములకంటె మనస్సెక్కువ. దానికంటె అహంకారము. అహంకారముకంటె బుద్ధితత్త్వ మెక్కువ బుద్ధికిమీద ప్రకృతి. ప్రకృతికంటె పురుషుడెక్కువ అచేతనమగు ప్రకృతి చేతనా విశిష్టుడగు పురుషునిచే సచేతనమగును. ప్రకృతి గుణసనాథము. పురుషునకు సహజముగా గుణములులేవు. కాని ప్రకృతి సంగతిచే నాతడు గుణ సహితుడగును. ఇవియన్నియు అజ్ఞాన విలసితములని తెలిసికొని ప్రకృతినుద్వేషించి తనకుదానే ఒక్కడని పురుషుడు తెలిసి కొన్నప్పుడు అజ్ఞానధూమము తొలిగి యాతడగ్నివలె ప్రకాశించును. అట్లుకాక పురుషుడు తమస్సుచే నావరింపబడి తానును, ప్రకృతియు ఒక్కటని భావించినప్పుడు ప్రకృతికృత్యములగు సృష్టిలయములకు తాను కర్తయై తజ్జన్యములగు సుఖదుఃఖాదుల ననుభవిం చును అజ్ఞానావృతుడగుటచే అసుఖమైన యా యనుభూతులనే సుఖముగా భ్రమసి యనుభవించును. ఎప్పుడు పురుషుడు ధృతిమంతుడై ప్రకృతిను వేక్షించునోఅప్పుడాతడు షడ్వింశునితో నేకత్వమందును. సత్వగుణము చేతను, తత్త్వజ్ఞానము. చేతను ఇదిసిద్ధించును. నానాత్వము అజ్ఞాన జన్యము ఏకత్వము జ్ఞానజన్యము. మొదటిది అవిద్య రెండవది విద్య. షడ్వింశుడు విద్యామయుడు. అజరుడు. ఆద్యుడు. అనంతుడు. కేవలుడు పురుషుడు ప్రకృతి యంచుండియు దానికంటె భిన్నుడనని తెలిసికొనవలెను. చేప నీటియందుండియు నీటికంటె భిన్న మైనది. మశకము ఉదుంబరఫలము నందుండియు దానికంటె భిన్నమైనది. అట్లే ప్రకృతి పురుష సంబంధము. ప్రకృతిని విడిచి పంచవింశుడైన పురుషుడు షడ్వింశభావము కనును అదియేముక్తి. ఇది కపిల మతము. ఈ తత్త్వజిజ్ఞాసకంతకును కొలికి పూసగా సనత్కుమారు డొక వాక్యము నుడివెను. "సంగము బంధము అఖిల నిస్సంగత మోక్షము". భారతియవేదాంతసారమిదియే.

ధర్మరాజడిగెను, "మృతుండుమేను విడిచి యెయ్యది సహాయంబుగాఁజను" భీష్ముడు సూక్ష్మముగా నిట్లుచెప్పెను "నరుడు పుట్టినప్పుడొంటరి. మరణమునప్పుడు తనకుతానకలడు. ధర్మము మృతులకు సహాయము. జీవించుకాలమున ఏవిధమునసైన ధర్మమును చిత్తమునందుంచ వలయును

అహింస

ప్రశ్నలలోకెల్ల సారభూతమైన ప్రశ్నను ధర్మనందనుడు తాతను వైచెను. "ధ్యానము, ఇంద్రియనిగ్రహము. అహింస. గురుసమర్చనవిధి నిత్యానుష్టానము, తపస్సు-వీనిలోనేదిపెద్ద" అని. గాంగేయుడిట్లు నిష్కర్షచేసెను, "ఈ యారును మంచితెరువులే. ఐనను అహింస మిగిలిన యైదింటికిపెద్ద. అది యన్ని ధర్మములను వెలిగించును

"దంతియడుగులోనఁ దక్కిన జంతుచ
యంబు నడుగులెల్ల నడఁగియుండు
నట్ల ధర్మకోటు లన్నియు లోనగు
సిద్ధగుణ యహింస కింత నిజము. (13-4-283)

హింస నాలుగు విధములు. మనోవాక్కాయజన్యములైనవి, మాంసభక్షణము కావున మాంసభక్షణము వర్జ్యము. పితృకార్యములందును, యజ్ఞముఖమునను శ్రుతిచోదితమగుటచే మాంస వినియోగము హింసకాదనియు, కేవలము మాంసమునందలి చవిచే ప్రాణులను చంపుట పాపమనియు చెప్పబడినది. ప్రతికును చావును సుఖదుఃఖదములగుట కీటకములకును జీవితాశ మిక్కుటము. ఈ యంశము నిరూపించుటకై వేదవ్యాసునకును, కీటకమునకును అయిన సంభాషణ ప్రవర్తిల్లినది. రథ చక్రములక్రింద పడిపోవుదునను భీతిచే తొలిగి పారిపోవుచున్న యొక కీటకమును వేదవ్యాసుడిట్లు సంబోధించెను. ఓ కీటమా! నీ జీవితమెంత. ఇంద్రియ సమాజసుఖముల పొందుటకై నను చాలని జీవితమున్ననేమి? పోయిననేమి? ఒక విధముగా చూచిన నీకు చావుమేలు కదా. ఏలతొలగి పోవు చున్నావు" అనెను కీటమిట్లు చెప్పెను. "కీటములుకూడ సుఖమును పొందగలవు అదికాకయు చావు భయమును కలిగించునుగదా"

పరతత్వము

సర్వశాస్త్రసారంబై శ్రేష్ఠమైన యనుష్ఠేయమేదని ధర్మజుడడుగగాఁ భీష్ముడు నారద పుండరీక సంవాదము వినిపించెను. "ప్రకృతికి పరమైన ఇరువది యేనవ తత్త్వము కలదు. అదియే జీవాత్మ అది నరుడన బరగును. నారాయణుడు పరతత్త్వము. విశ్వమాతనియం దుదృ వించి లయించును. అతడే పరమబ్రహ్మము. ఈశ్వరుడు. విష్ణువు. నారాయణధ్యానమే పరమాను ష్ఠేయము. విష్ణుని భక్తిమార్గముచేతనే చూడవచ్చును. వెరశ్రోవలకాదు". అని నారద మహర్షి పుండరీకునకు తెల్పెను.

ఉమామహేశ్వర సంవాదమను విస్తృత ప్రసంగమునందు శ్రీకృష్ణమహిమ చెప్పుటతో పాటు ఎన్నియో ధర్మములు వివృతములైనవి. ఈ సంవాదము పార్వతీపరమేశ్వరుల నడుమ నడచినది. శ్రీకృష్ణుడు పుత్రార్థియై రుక్మిణీసమేతముగా తపశ్చర్యకై హిమవన్నగమునకేగెను. అపూర్వకథాశ్రవణ కుతూహలియైన శ్రీకృష్ణునకు నారదమహర్షి ఉమామహేశ్వర సంవాదమను ప్రాచీనేతిహాసమును వినిపించెను. ఒకప్పుడు గౌరీదేవి వేడుకకై శివుని కన్నులు మూసెను, సూర్య చంద్రులు మహేశుని నేత్రములగుటచే లోకమంతయు అంధకార బంధురమయ్యెను. లోకమునకు వెలుగు నిచ్చుటకై త్రినేత్రుడు ఫాలలోచనము తెరచెను. దానిచే హిమాద్రియందు అగ్ని దాహము బయలుదేరెను. తనజనకునింటికి అపాయము కలుగుట చూచి పార్వతీదేవి ఆరాట పడి శివుని నేత్రములు విడిచెను. ఎట్టి కాంతలకును పుట్టినింటిపై అమిత ప్రేమమనుట దీనిచే తెలియనగును. పరమేశ్వరుని త్రిలోచనత్వము, నీలకంఠత్వము, శ్మశాననివాసము మున్నగు అసాధారణగుణములకు కారణమేమని పార్వతి యడుగగా మహేశ్వరుడు వివరించును. కాలకంఠుడు తన యుగ్రరూపమునిట్లు నమర్థించెను. "లోకమున శీతము, ఉష్ణము అను రెండు ధర్మములు

కలవు. ఒకటి సౌమ్యము, ఒకటి ఆగ్నేయము. సౌమ్య ధర్మము విష్ణువు. ఆగ్నేయ ధర్మమునేను'' అని శివకేశవులు ఒకే ధర్మముయొక్క రెండు రూపములనుటను వ్యంజింపజేసెను.

శివుడు పార్వతికి వర్ణాశ్రమ ధర్మములను తెలియజేయుచు గృహస్థధర్మమును ప్రశంసించెను. గృహస్థధర్మము ప్రవృత్తిధర్మము ఆర్యజనమాన్యము. గృహస్థుడు అతికాంక్ష లేక ధర్మముఖ్యముగ ప్రతినిత్యమును ధర్మార్థకామములను సేవింపవలెను. ఇతరాశ్రమస్థులకు గృహస్థు ఆశ్రయ భూతుడగుటచే ఈ యాశ్రమము శ్రేష్ఠమైనది. ఉత్తముడైన, ప్రభువు క్రోధ కామములు లేక దండమును ఆచరింపవలెను చారదృష్టి కలిగి తన రాజ్యక్షేమము నరయుచు సత్యభాషణుడు కావలెను ఆతడు కయ్యమునకు కాలుత్రవ్వడు. న్యాయమైన యుద్ధమును శూరుడై చేయును. హింసాహింసల విషయమై ఇచ్చట మరికొంత చర్చ జరిగినది. హింసావర్జనము పూర్తిగా సాధ్యము కాదని ఉమాదేవి అభిప్రాయపడెను కీటకములు మనప్రయత్నములేకయే భూమిదున్ను నప్పుడును, దీనములుపెట్టు కొనునప్పుడును మరణించును ఇవి కల్మషహేతువులు కావు. యుద్ధమునందు పలువురు చత్తురు అది పాపమునకు హేతువగునా. సంగ్రామమరణము స్వర్గహేతువని వేదము చెప్పుచున్నది. రాజైనవాడు దోషులను దండింపవలెను దండ్యులను దండింపకుండుట పాపము. శ్రుతివిహితహింస హింసకాదని ఇచ్చటను చెప్పబడినది. కామకృతములైన కర్మముల ఫలమును అనుభవించే తీరవలెను. అకామకృతములైనవి ప్రాయశ్చిత్తముచే చెడుటయు కలదు. తృష్ణానమమైన దుఃఖమును, పరిత్యాగనమమైన సుఖమును లేవు. కాయము ముదిసినను తృష్ణ జీర్ణించదు. కాలము ఆయువును దివసమాన సంవత్సర క్రమమున గొని పోవుచుండును. రేపు చేయవలసిన పనులు నేడును, సాయంత్రము చేయవలసిన పని రేప కడయు తీర్చుట యుక్తమని మహేశ్వరుడు బోధించెను.

శివుడు పార్వతికి సాంఖయోగ లక్షణములను తిరిగివివరించెను. శారీరమైన ఘోరతపము కన్న జ్ఞానమున విముక్తి నొందుట శ్రేయమని ఈశానుడు నుడివెను సత్వరజస్తమోగుణములు వాని కార్యములను గూర్చి మరికొంత వివరణము కలదు దేహియు, దేహమును వేరనుజ్ఞానమే మోక్షహేతువు. యోగమునందు మనసునుపట్టు ముఖ్యపుటనువు. 'యోగశ్చిత్తవృత్తినిరోధః' అనిగదా చెప్పబడినది. సమవర్తనమే యోగమను గీతావాక్యము లిచ్చట అనూదితములైనవి ''నాత్యశ్నతస్తు యోగోఽస్తి నచైకాంత మనశ్నతః। నచాతిస్వప్నశీలస్య। జాగ్రతోనైవ చార్జున అనుభావమే ఇచ్చటను గ్రహింపనైనది.

పాశుపతవ్రతము

నాలుగాశ్రమము లుండగా ఐదవదగు పాశుపతమహావ్రతమును తాను తెలిపినట్లు మహేశుడు వలికెను. మంగళరక్షకును. శుచిత్వమునకును విభూతి ఏర్పడినది. పాశుపతులు విభూతి స్నాంగులై, కపాలధరులై బ్రహ్మచర్యము పాటించుచు, జడలుధరించి కాని, ముండిత శిరస్కులై కాని యుండదగునని శివుడు సూచించెను. శివలింగ స్థాపనము కూడ చెప్పబడినది. లింగమునే ఈశ్వరునిగా భావించవలెను. దానికి అభిషేకాదు లొనర్చవలెను.

ఇట్లు పెక్కు విషయములు పార్వతికి చెప్పి స్త్రీ ధర్మమును గూర్చి ఈశానుడామెనుండివినగోరెను మొదటనిగ్గుచే అభ్యంతరము చెప్పియు గౌరియెట్టకేలకు అంగీకరించెను. తనవద్దకువచ్చు గంగాది నదీ స్త్రీలతో ంద్రదించి చెప్పుదుననియనెను. ఈ సందర్భమున కాత్యాయనివద్దకు వచ్చునదులలో ఆంధ్రదేశపు నదులపేర్లు మూలభారతమునలేవు తిక్కనసోమయాజి తన ఆంధ్రదేశాభిమానమును చూపుచు గోదావరి కృష్ణ,పెన్న నదులను గూడ సభ్యుఆంధ్రనుగాచేర్చెను. కవిబ్రహ్మ పెన్నా తీరవానియగుటచే నదీమతల్లులలో పెన్న లేకపోవుట చిన్నతనమని భావించి దానినిసరిదిద్దెను. ఆంధ్రదేశాభిమానమును చూపుటకు నన్నయ భట్టారకుడే మార్గదర్శియయ్యెను. అర్జునతీర్థ యాత్రా సందర్భమున మూలభారతములోవేగిదేశప్రశంసలేకపోవుట లోపమని భావించి యామహాకవి ఆంధ్రదేశమును గోదావరిని, శ్రీ శైల భీమేశ్వరములను మితముగను,హితముగను వర్ణించి దేశభక్తికి ఒరవడిపెట్టెను (ఆవి- 8- 139) సజ్జనులు స్వస్థాన వేషభాషాభిమానము కలవారుగదా! పార్వతీదేవి స్త్రీసహజమైన బిడియముతో ఉత్తమ స్త్రీలక్షణములను గూర్చి చక్కగా ప్రసంగింపగా మహర్షులందరును విని హర్షించిరట. కన్యయనగా ఎవ్వరు అనుటలో ప్రాచీనకాలమునకును, తిక్కనకాలమునకును దృష్టిభేదమేర్పడినది. మహాభారతమునందు "ఋతుప్రాప్తా" అని యున్నదానిని సోమయాజి తనకాలపు భావములకు అనువుగా మార్చి "ఋతుమతిగాక శుద్ధతయుఁ గల్గినయింతికన్య" అని రచనచేసెను (13- 5-285).

భీష్ముడు యుధిష్ఠిరునకు కడసారిగా ధర్మములలోకెల్ల విష్ణు మంత్రధ్యానము పెద్దయని యుపన్యసించుచు విష్ణు సహస్రనామములను ఉచ్చరించినట్లు మూలభారతమునకలదు. ఇట్టిదీర్ఘ ప్రసంగమును సంక్షేపించుట ఆంధ్ర మహాభారతకర్తల మార్గమగుటచే తిక్కనసోమయాజి విష్ణు సహస్రనామములను పూర్తిగా చెప్పక ఇద్యంతనామములను రెండుపంక్తులలో చెప్పివివరించెను.

ధర్మములు వినుటయందు విసువులేని యుధిష్ఠిరుడు తాతను ఇంకను ఏమియో అడుగదలచెను అంతశాంతనవుడిట్లనెను "ఇంద్రియంబులును, వాఙ్మనసంబులును దుర్బలంబులగుచున్నవి ఇనుండు దక్షిణాయనంబు తుదిచేరుచు వచ్చె. దేహన్యాసంబు తడవులేమి దోచుచున్నది. కృష్ణుండు నీకు విప్రజనవిశేషంబు వివరించువాడు." భీష్ముడు సూచించినట్లే శ్రీకృష్ణుడు ధర్మరాజునకు బ్రాహ్మణప్రభావము చెప్పుచు దుర్వాసమహర్షి వృత్తాంతమును వినిపించెను. అంతతో నాగక శివుని మాహిమనుకూడ వసుదేవనందనడుపన్యసించెను. శివనామముల నుగ్గడించెను. కృష్ణద్వైపాయనమహర్షియొక్క భారతప్రణాళికచూడ, శివకేశవుల అభేదమును ప్రతిపాదించుటయే ఆయన మతమైనట్లు భాసించుచున్నది. శివుని మహత్త్వమును కృష్ణునిచేతను, విష్ణుమహత్త్వమును మహేశ్వరునిచేతను వ్యాసమునీంద్రుడు చెప్పించుట ఆ మూర్తిద్వయ మేకమూర్తి యనుటయే. దీనిని లెస్సగా గ్రహించియే సోమయాజి "ధర్మాద్వైతస్థితి భారతాఖ్యమగు లేఖ్యంబైన యామ్నాయమున్" అని మహాభారత తాత్పర్యము అద్వైత మని ప్రకటించెను

మహానుభావుడగు శాంతనవు డెన్నిమారులు చెప్పినను తనివిచెందక ఇట్లనెను. "అహింస, సత్యము, క్రోధవర్జనము, దానము—ఇవి ఉత్తమధర్మరాశియని యని తెలిసికొనుము. ధర్మసూక్ష్మము లను శ్రుతము, పరిత్యాగము కలిగి లోభమోహమదసమావృతులుగాని సమంచిత చరితులవలన తెలియుము" అని ముగించెను. గాంగేయుడు ధర్మప్రవచనము చేసి ముగించిన ఏబది దినములకు సూర్యుడుత్తరాయణగతుడయ్యెను. మహారాజగు యుధిష్ఠిరుడు ధృతరాష్ట్రాది వృద్ధజనుల

నందరను కూర్చుకొని శరతల్పగతుడగు మంగాకిసీనందను కడకు చనెను. కృష్ణుడు మున్నగు వారును, పారాశర్యాది పరమసంయములును దేవవ్రతుని అంతిమయాత్రకు నన్నిహితు లైయుండిరి. భీష్ముడు కన్నుతెరిచి వారినందరను సంభావించి ధృతరాష్ట్రునితో ప్రత్యేకముగ పాండవులను నీ కుమారులుగ చూచుకొనుమని యొప్పించెను. శ్రీకృష్ణుని స్తుతించిదేహత్యాగమునకు అనుజ్ఞయిమ్మని కోరెను. వాసుదేవుడిట్లనెను "అనఘా: కృత పుణ్యుడవు. తండ్రివలనిభక్తి వెంపుగలవు. దానిచేత కదా మృత్యువు బంటువలె నీవశమై నిలిచినది. వసువుల పొందుము". అమరనదీ తనయుడు వారందరను కౌగలించుకొని "మీచేతననుజ్ఞాతుండనకదా: ఆనృశంస్యంబును, సత్యంబును నిత్యంబులుగా పాటించి బ్రదుకుండు" అని చెప్పి సెలవు తీసుకొని యోగ ధారణచే ఊర్ధ్వగతిగైకొనెను. మహాభారతమునందలి కరుణాత్మక ఘట్టములలో భీష్మనిర్యాణము పవిత్రతమమైనది.

ముగింపు

ఈ యేడవ సంపుటముతో ఆంధ్రమహాభారతము సంశోధిత ముద్రణము తుది ఘట్టములో వడినందుకు సంతోషించుచున్నాము. ఒడ్డు కనుచూపు మేరలోనున్న ఈతగాని ధైర్యాధైర్య స్థితికి లోనగు చున్నాము. ఆర్థికముగా ఈ యుద్యమమింకను కష్టముల నెదుర్కొన వలసివచ్చుటచే కొంత అధైర్యమును తప్పుటలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారీకార్యమునకై ఔదార్యముతో అదనపు సహాయమును మంజూరుచేసిరని వినియు, అది యింకను క్రియారూపమును చెందకుండుటచే ఒకింత ఆరాటము నొందుచున్నాము. ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు ధీరత్వముతో ఈ కార్యభారమును వహించుచునే యున్నారు. ప్రస్తుత ఉపాధ్యక్షులు శ్రీ యన్. నరోత్తమరెడ్డిగారును, ఆరంభమునుండియు మహాభారత బోర్డునభ్యులుగా నుండిన శ్రీ దేవులపల్లి రామానుజరావుగారును మా ప్రత్యేక కృతజ్ఞతలకు పాత్రులు. వారి సౌజన్యముతో వీని కడపటిదైన ఎనిమిదవ సంపుటమును కూడ అచిరకాలములో వెలువరించి అవభృతస్నానసౌభాగ్యము నందగలుగుదు మని ఆశించు చున్నాము.

ఈ సంపుటము సిద్ధము చేయుటయందు తోడ్పడిన సంపాదకులకును, కార్యాలయ కార్యకర్తలకును, త్వరలో ముద్రణకార్యము ముగించిన ఆంధ్ర రచయితల సహకారసంఘ ముద్రణాలయమువారికిని కృతజ్ఞతలు తెల్పుచున్నాము.

16–12–1972

ఖండవల్లి లక్ష్మీరంజనం

XIX

COMPLIMENTARY COPY

శ్రీమదాంధ్రమహాభారతము

ఆనుశాసనికపర్వము

—o—

ఆంధ్రమహాభారతము - ఉపాఖ్యానములు

ఆంధ్రమహాభారతావతారికయందు నన్నయభటు భారతమును నిర్వచించుచు ఈపద్యమును రచించియున్నాడు.

ధర్మతత్వజ్ఞులు ధర్మశాస్త్రంబని, యధ్యాత్మవిదులు వేదాంతమనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రంబని, కవివృషభులు మహాకావ్యమనియు
లాక్షణికులు సర్వలక్ష్యసంగ్రహమని, యైతిహాసికు లితిహాసమనియుఁ
బరమపౌరాణికుల్ బహుపురాణసముచ్చ యంబని మహిఁగొనియాడుచుండ
వివిధవేదతత్త్వవేది వేదవ్యాసుఁ, డాదిమునిపరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు విశ్వజనీనమై, పరుగుచుండఁజేసె భారతంబు.
(1-1-82)

భారతము నిజమునకు భరతవంశముఖ్యులైన కౌరవపాండవ కథాప్రాముఖ్యము కలిగినట్టిది. కాని వారి కథను మాత్రమే రచించుట సంస్కృతమున వేదవ్యాసమునికి, ఆంధ్రమున నన్నయభట్టునకును ఆదర్శముకాదు. ధర్మతత్వజ్ఞులను, అధ్యాత్మవిదులను, నీతివిచక్షణులను, కవివృషభులను, లాక్షణికులను ఐతిహాసికులను, పౌరాణికులను, భారతరచనచే తృప్తిపొందించవలసిన బాధ్యత తనకు గలదని నన్నయ గుర్తించి యాభారమును తాను వహించినాడు. ఇట్టి వైవిధ్యము కలిగిన పఠితలను సంతుష్టులచేయుట, కౌరవులయొక్కయు పాండవులయొక్కయు ఘర్షణవలన నేర్పడిన పరిమితమయిన కథాపరిధివలన సాధ్యముకాదు. అందుచేత మరికొంత విస్తృతరంగము కావలెను. ఆరంగమును పూరించుటకు మహాభారతమునందలి యుపాఖ్యానములు చాలవరకు తోడ్పడినవి.

లోకమునందు న్యాయమును, నీతినిస్థాపించుట, ప్రోత్సహించుట కావ్యమునకు ముఖ్యవిధికదా! అందును ప్రథమమహాకావ్యరచనచేసిన నన్నయపై ఈబాధ్యత మరింత అధికముగానున్నది. కావ్యములోని యొకకథతో కాంతాసమ్మితముగా నీతినిబోధించుటకంటె, అదేకావ్యమున పలువిధములైన కథలనుగ్రహించి, నీతిబోధచేయుటయందు శక్తిప్రభావము లధికముగా నుండుననుటలో సందేహములేదు. యుధిష్ఠిరుని సత్ప్రవర్తనచేతనేకాక హరిశ్చంద్రుని వృత్తాంతమువలనను సత్యవాక్ప్రభావమును ప్రతిపాదించుటలో గల ఔచితిని ప్రత్యేకముగా చెప్పనవసరములేదు.

ఇక ఉపాఖ్యానమనగానేమి యనుప్రశ్నకు సమాధానము చెప్పవలసియుండును. సర్ మోని యర్ విలియమ్సు పండితుడు ఉపఖ్యానమనగా A subordinate tale or story, an episode అను నర్థమును వ్రాసియున్నాడు. దీనినిబట్టి ప్రధానకథకు అంతర్గతముగాను, ప్రత్యక్షపరోక్ష సంబంధము కలిగినవిగానున్న మహాభారతమునందలికథలను ఉపాఖ్యానములుగా గ్రహించవలసి యున్నది ఈనైఘంటికుడే మహాభారతమునందలి నలోపాఖ్యానమును ఉదాహరణముగా చెప్పియున్నాడు.

మహాభారతమునన్న ఉపాఖ్యానములను ఈకిందివిధములుగా వింగడించవచ్చును.

1. మహాభారతమునకు పూర్వరంగముగా నున్నట్టివి యయాతిచరిత్రము మొదలైన ఉపఖ్యానములిందు చేరును. ఈవిభాగమునకు చెందిన కథలు ఆదిపర్వమున ధృతరాష్ట్ర పాండురాజుల జననము అనుప్రధానకథాభాగమువరకు సీమితమైయుండును.

2. మహాభారతకథలో పరోక్షసంబంధము కలిగినవేగాని,అందలిపాత్రము లీకథలలోకన్పించవు ప్రసక్తాను ప్రసక్తముగా భారతమునందలి పాత్రములచేతకాని, కవివలనకాని వివరించబడినట్టివి పంచేంద్రియోపాఖ్యానము, అంబోపాఖ్యానము మున్నగునవి ఉదాహరణములగును.

3. ఒకసిద్ధాంతమునుకాని, ఒకనీతినికాని ప్రతిపాదించి, దానినిపుష్టిచేయుటకు చెప్పబడినకథలను మూడవవిభాగమున చేర్చవచ్చును. వామదేవునికథ (ఆరణ్య)లో బ్రాహ్మణప్రభావము చెప్పబడియున్నది. అట్లే ధర్మవ్యాధోపాఖ్యానము (ఆరణ్య) పతిప్రతామహాత్మ్యము వక్కాణింపబడినది. ఇటువంటి సందర్భములందు అనేక ఉపకథలురచితమైనవి.

4. పౌరాణిక ప్రాముఖ్యము కలిగిన ఘట్టములు వచ్చినప్పుడు, ఆవిశేషములను ప్రవంచించుట కుల్లేఖించినకథలు - భీష్మపర్వమున వ్యాసుడు కథనముచేసిన నారాయణునితపము, పరమేశ్వరుమహిమ అను చిన్నకథ లీవిభాగమున చేకును, కుమారస్వామి మహిమాభివర్ణనము (శల్యపర్వమున) కూడ నీసందర్భమున సరిపోవును.

5. వైదిక సంప్రదాయమునకు సంబంధించినవ్యక్తులు, క్షేత్రములు, మహిమలు వీరికిచెందిన కథలను చివరివిభాగములుగా చెప్పవచ్చును.ఆధ్యాత్మికచర్చ లేరడినప్పుడు తదుపపత్తికములుగా చెప్పబడికథలన్నియు నీవిభాగముననే గ్రహించుట యుచితము. సంవాదపూర్వకములైన పెక్కుకథలును ఇందేచేరును. ఆనుశాసనికపర్వమునందలి వీతహవ్యునిబ్రాహ్మణ్యము. అశ్వమేధపర్వమునందలి ద్వాదశవార్షిక యజ్ఞప్రభావము, అదేపర్వమునన్న ఉమామహేశ్వర సంవాదము మొదలయినవి యిందుల కుదాహరణము లగును.

పదునెనిమిది పర్వములు కలిగి, కొన్నివేలసంఖ్యలోనున్న గద్యపద్యములతోకూడిన విస్తృత గ్రంథము మహాభారతము. ఈగ్రంథమునకెన్ని యుపాఖ్యానములున్నవి యని గుర్తించుటకు నేను ప్రయత్నించితిని. నాకు లభించిన సంఖ్యావిపరము లిట్లున్నవి.

పర్వము	ఆశ్వాసము	ఉపాఖ్యానముల సంఖ్య
ఆదిపర్వము	I	3
,,	II	3
,,	III	4
,,	IV	4
,,	V	2
,,	VI	-
,,	VII	4
,,	VIII	3
సభాపర్వము	I	2
,,	II	1
అరణ్యపర్వము	I	2
,,	II	3
,,	III	10
,,	IV	7
,,	V	3
,,	VI	2
,,	VII	2
విరాటపర్వము	IV	-
ఉద్యోగపర్వము	IV	
భీష్మపర్వము	I	-
,,	II	-
,,	III	-
ద్రోణపర్వము	I	-
,,	II	3
,,	III	-
,,	IV	-
,,	V	2
కర్ణపర్వము	I	2
,,	II	2
శల్యపర్వము	I	-
,,	II	10
సౌప్తికపర్వము	I	-
	II	2
స్త్రీపర్వము	I	1
		-

శాంతిపర్వము	VI	34
అనుశాసనికపర్వము	I	9
	II	8
	III	5
	IV	8
	II	3
అశ్వమేధపర్వము	I	2
	II	5
	III	1
	IV	3
		161

ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక వర్వములలో ఉపాఖ్యానములులేవు. ఈవివరములను బట్టి ఆంధ్రమహాభారతమున మొత్తముఉపాఖ్యానములసంఖ్య 161 అనితేలుచున్నది. వీనియందు వైన వివరించిన వివిధభాగములకు జెందినవియున్నవి. ఇవికాక శాంతిపర్వమున అనేకములు మహిమాభి వర్ణము లున్నవి. వానిలో కథ లేకపోవుటయు, ఒకవేళ యున్నను దృశ్యాదృశ్యప్రాయముగా నుండుటయుకలదు. అంతచేత వానిని ఉపాఖ్యానములలో చేర్చవలనుపడదు. ఇకనీయుపాఖ్యానములు కవిత్రయమువారి రచనలన్నిటియందును చేరినవి. అందుచేత నుపాఖ్యానరచనయందును ముగ్గురు కవులునమ్మానమే అనిచెప్పవలసియుండును. ప్రధానకథ వటిష్టముగానున్న పర్వములందు ఉపాఖ్యా నములు లేకపోవుటయు, ప్రధానకథకు కొంతవెనులుబాటు కలిగినప్పు డుపాఖ్యానములసంఖ్య వెరు గుటయు వైవివరములవలన తెలియవచ్చుచున్నది. విరాటపర్వమున నుపాఖ్యానములులేకుండుటకును శాంతిర్వమున అధికసంఖ్యలో అనగా 34 ఉపాఖ్యానము లుండుటకును కారణ మిదియే. ఇక వైన వేర్కొనిన వివిధవిభాగములక్రిందనున్న యుపాఖ్యానములలో ప్రతినిధిప్రాయములుగా నున్నదానిని గ్రహించి యందలివిశేషముల నుల్లేఖించుట ప్రస్తుతము చేయదగియున్నది.

1. మొదటివిభాగము మహాభారతకథకు పూర్వరంగముగానున్న ఉపాఖ్యానములుచేరును ఇవి కథాప్రారభమున నుండుటచేత నన్నియు ఆదిపర్వముననే యున్నవి. ఆంధ్రమహాభారతమున నీకథల నన్నిటిని నన్నయభట్టే రచించియున్నాడు. వీనిలో అనేక రమ్యకథలున్నవి. అన్నింటినిగురించి చెప్పుట సాధ్యముకాదుకాబట్టి ఒకటిమాత్ర ముల్లేఖింతును "యయాతిమహారాజుచరిత్రము" అను ఉపాఖ్యానము, మనము, గ్రహించిన యావిభాగమున చక్కగా నరిపోవును. ఆదిపర్వమునందలి తృతీయాశ్వాసమున నూటముప్పది గద్యపద్యములందున్న దీయుపాఖ్యానము. రాక్షసులకు గురువైన శుక్రునియధీనమున మృతసంజీవని యనువిద్యకలదు. దానినిసంపాదించుటకు దేవతలు ప్రయత్నించిరి దానికిసాధనముగా బృహస్పతికుమారుడగు కచుని యెన్నికచేసిరి. ఆతడు శుక్రాచార్యుల సన్నిధికి వెడలి యాతనిశిష్యత్వమును సంపాదించెను.అతని అభిమానమును పొందెను. కానిమత్సరగ్రస్తులైన రాక్షసు లాతనిని సంహరించి భస్మముచేసి, యాభస్మమును శుక్రుడు గ్రహించు మద్యమున కలిపి వేయుదురు.మద్యముతో కచుడును శుక్రునిగర్భమున ప్రవేశించును. ఇదితెలుసుకొని శుక్రుడు కచుని

జీవితునిచేయును. తన్నుతాను జీవింపజేసుకొనుటకు కచునికి మృతసంజీవిని ప్రసాదించును.దానితో దేవకార్యము తీరినది. కథలోదీనిని మొదటిభాగముగా గ్రహించవలెను.

శుక్రునకు దేవయానియను కుమార్తెకలదు. ఆమెకచుని గుణశీలములచే నాకర్షితయై అతనిని వలచినది. కచుడు మృతసంజీవని సంపాదించిన యనంతరము తిరిగివెడలుచున్నప్పుడు తనమనస్సు వెల్లడించినది. కాని ధర్మసూక్ష్ములు తెలిసిన కచుడు, గురువుపుత్రిని వివాహమాడుటకు తిరస్కరించినాడు. దానితో సహనమునుకోల్పోయిన దేవయాని యాతని శపించినది. కచుడు ప్రతిశాప మిచ్చినాడు. కథలో నిది రెండవభాగము.

వృషపర్వుని కూతురుశర్మిష్ఠ. దేవయానికి శర్మిష్ఠకు ఒకానొక సందర్భమున వివాదమేర్పడినది. రాజకుమార్తె గురుపుత్రికను నూతక్రోయించినది.వేటకువచ్చిన యయాతిమహారాజు దేవయాని దీనావస్థను గమనించి యామె నుద్ధరించినాడు. కాని దేవయాని శర్మిష్ఠపై క్రోధముపూనినది. తండ్రి శక్తినియుపయోగించి, శర్మిష్ఠను తనకుదానిగా చేసికొన్నది.దీనిని మూడవభాగముగాగ్రహించవలెను.

తరువాత దేవయాని తండ్రియనుజ్ఞయై యయాతిమహారాజును భర్తగాపొంది యాతని. వలన సంతానముపొందుట, శర్మిష్ఠయు యయాతివలన కుమారులను పొందుట, దానికి కోపించిన శుక్రుడు యయాతిని అనమయజరాపీడితుడగునట్లు శపించుట, తనకును, శర్మిష్ఠకును కుమారుడైన పూరుని వలన యయాతియౌవనమును గ్రహించి, అనేకవత్సరములు రాజ్యపాలనముచేసి, తరువాత పూరునకు రాజ్యమప్పగించి, వానప్రస్థము చేయుట మున్నగు ఘట్టములు కలిగినట్టిది కథలోని చరమభాగము. నన్నయభట్టికథను పరమరమణీయముగా చిత్రించెను.

ప్రధానభారతకథకు పూర్వరంగముగానున్న యీయయాతి చరిత్రము ఎట్టిప్రయోజనములు సాధించినది యనునంశము పరిశీలించవలసియున్నది. ఈకథ యుపక్రమణమిట్లు కలదు.

"……జనమేజయుఁడు వైశంపాయనున కిట్లనియె.

"వర్ణధర్మముల్ గాచుచు వసుధయెల్ల
ననఘచరితుఁ డై యేలిన యయాతి
భూసురో త్తమ భార్గవపుత్రియైన
దేవయానిని దానెట్లు దెవిఁజేసె.

"విపులతేజంబునను దపోవీర్యమునను
జగదనుగ్రహ నిగ్రహశక్తియుక్తుఁ
డయినట్టి యయాతికి నలిగి యేమి
కారణంబుగ శాపంబు కావ్యుఁడిచ్చె?

"మతియు నస్మద్వంశకరుం డయిన యయాతిచరితంబు వినవలతు జెప్పుమని యడిగిన వానికి వైశంపాయనుండిట్లయె (౩-౭౮-౭౪.)

జనమేజయుడు వెలిబుచ్చిన సంశయములను తీర్చుటకు వైశంపాయనుఁ డీకథనుల్లేఖించినాడు. భారతమునకు వేదివిహితమైన వర్ణాశ్రమధర్మప్రతి పాదనము ముఖ్యధ్యేయములలోనొకటి, దీనిని

అటువ్యాసుఁడును, ఇటునన్నయగారును పాటించియున్నారు. యయాతిక్షత్రియుడు. "వర్ణధర్మము ల్‌గాచుచు వసుధయెల్ల ననఘచరితుడ్రై యేలినయట్టివాడు".అతడు బ్రాహ్మణకన్యనెట్లువివాహమాడెను అనునది జనమేజయుని సందేహము. ఎటువంటి విచిత్రపరిస్థితులలో దేవయాని, యయాతికి పాణి గ్రహణము జరిగినదో యీకథవివరించును. కావ్యుడు వారిసంబంధమును ఆమోదించుటయే కాక, దానియందు 'అపక్రమదోషము లేకుండెడుమని' వరమును ప్రసాదించినాడు. కథలోని యీ ఘట్టము ఇటు జనమేజయునకు, అటు యయాతికిని కలిగిన సంశయవిచ్ఛేదనముకావించినది. భారతము ప్రతిపాదించువర్ణాశ్రమధర్మమునకు భంగము కలుగలేదనియు నిరూపించినది.ఇది మొదటిప్రయోజనము.

రాక్షసగురువైన శుక్రాచార్యుడు ప్రత్యేకవ్యక్తిత్వముకలిగినవాడు. రాజనీతికుశలుడు. బుద్ధిలో బృహస్పతివంటివాడు.అట్టి శుక్రుడు ధర్మపరిపాలనముచేయుచున్న యయాతిని యెందుకనిశపించెను? అనునది రెండవప్రశ్న. ఇదినముచితమే. స్వాభావికముగా దుష్టుడైనవాడు దుష్టముగా ప్రవర్తించినచో వానిప్రవర్తనను ఎవరును విపరీతముగాభావించరు. కాని ఉత్తమశీలము కలిగినట్టివాడు స్వల్పమైన అపచారము చేసినను లోకమంతయు వానివైపే చూచుచుండును. లోకోత్తరబుద్ధిమంతుడుగా ప్రఖ్యాతి వహించిన శుక్రుడు యయాతిని శపించుటకు బలవత్తరమైన కారణముండియుండవలెను. అదియెట్టిదనగా, దేవయానిని యయాతికి భార్యగానిచ్చి శర్మిష్ఠను వారికి దాసిగా నొసగెను. ఆసందర్భమున నాతఁడొక కట్టడి చేసెను. "దీనికిఁ బ్రియంబున నన్నపాన భూషణాచ్ఛాదన మాల్యానులేపనాదుల సంతోషంబు సేయునది. శయనవిషయంబునఁ బరిహరించునది. అనునదియే యాతఁడు చేసిన వినిమయము. కాని, యీనియమమును యయాతి చివరకు కొనసాగింపలేకపోయెను. పరిస్థితుల ప్రభావమున శర్మిష్ఠను స్వీకరించి యామెను సంతానవతినిచేసెను. దీనికినలిగిన దేవయానితండ్రితో ఫిర్యాదు చేసినది. శుక్రు డాగ్రహించి యయాతిని శపించెను. తానుఏర్పరచిన నియమమును పాటించని యయాతి నింద్యుడనియు తనకుమా ర్తెకు,అపకారముచేసినాడని భావించియే శుక్రుడు శపించెననియు కథలోవివరించబడినది. అనగా శుక్రుడుచేసినదానిని సమర్థించి చెప్పినట్లే యయ్యెనని యర్థము. నింద్యుడు శిక్షితుడగుటయే యిందలి పరమార్థము.

భారతవంశమున పూర్వులై ముఖ్యులైనవారిని గుఱించి చెప్పెడు సందర్భమున నీకథ వచ్చినది. యయాతి కుమారుడగు పూరుడు భరతవంశజులలో ప్రముఖమైనవాడు. అతని జన్మవృత్తాంత మిందు గలదు. యయాతి క్షత్రియుడు. దేవయాని బ్రాహ్మణకన్య. న్యాయమునకు వీరిద్దరికిని కలిగిన కుమారుడు యయాతి రాజ్యమునకు వారసుడు కాపలెను. కాని వారికాయోగ్యతలేదు. దేవయాని క్షతియకన్య కాకపోవుట వారి అయోగ్యతకు నొక కారణము. దేవయాని కుమారులైన యదుతుర్వసుద్రుహ్యానులు స్వయముగా త్యాగబుద్ధిలేనివారు. తండ్రి తన జరాభారమును గ్రహించి తమ యౌవనము నీయమని కోరగా "తగిలి జరయు రుజయు దైవవశంబున-నయ్యెనేని వాననుభవింత్రు-గాక యెఱిఁగియెఱిఁగి కడఁగి యారెంటిఁ జేకొందురయ్య యెట్టి కుమతులైన(!-3-198)అదితండ్రికోరికను నిరాకరించినవారు.తండ్రి వారిని రాజ్యమునకు ననర్హులుగా నిర్ణయించెను.ఇక శర్మిష్ఠకుమారుడు పూరుడు అన్నివిధములయోగ్యుడు. రాజవంశమునందు జన్మించిన శర్మిష్ఠకుమారు డగుటకూడ యితని యోగ్యతలనునొకటి.ఇతడు పితృభక్తిపరాయణుడు.తండ్రియగు యయాతి జరాభారమును గహించి, తనయౌవనమును నాతనికిచ్చిన త్యాగశీలుఁడు.ఇట్టివని

చేసి తండ్రియనుగ్రహమును, ఆతనిరాజ్యమును సంపాదించి వానికి అర్హుడనిపించుకొన్నట్టివాడు. ఇట్టియోగ్యతలు కలవాడు భారతవంశపూర్వులలో ముఖ్యుడగుట యెంతయో సముచితముగానున్నది.

జనమేజయుడు స్వయముగా భరతవంశజుడు. ఆతనికి తనపూర్వులైన వీరుల కథలు వినుటయం దాసక్తిమెండు.అందుచేతనే "అస్మద్వంశకరుండైన యయాతిచరితంబు వినవలతుంజెప్పు మని" వైశంపాయనుని ప్రార్థించినాడు. దానికనుగుణముగనే యీకథవర్ణితమైనది. చాళుక్యరాజరాజ నరేంద్రుడు-

హిమకరుదొట్టి పూరుభరతేశ కురుప్రభుపాండుభూపతుల్
క్రమమున వంశకర్తలనఁగా మహినొప్పిన యస్మదీయ వం
శమునఁ బ్రసిద్ధులై విమలసద్గుణశోభితు లైనపాండవో
త్తముల చరిత్ర నాకు సతతంబు వినంగ నభీష్ట యెమ్మెయిన్. (1-1-14)

అని నన్నయభట్టుతో విన్నవించుకొనుట యిట్టిదే. ఎవరై నను పుణ్యశ్లోకుని కథవినుట కుత్సహిం తురుకదా! యయాతిచరిత్రము నీసంచర్భమున పొందుపరచుటలో నీప్రయోజనములన్నియు నమ కూడినవి.

ఒకకథ చిన్నదిగాని, పెద్దదిగాని యున్నప్పుడు, అందు కొన్ని పాత్రలు,వానిమనఃప్రవృత్తులు ఉండకపోవు. కథలోనే యీపాత్రలు, వాని ప్రవర్తనలు, వివిధసంఘటనలును రసోత్పత్తికి కారణ మగుచుండును. యయాతి చరిత్రమునగల పాత్రము లెట్టివి? వాని చిత్తవృత్తు లెట్టివి యను నంశ మును యిప్పుడు పరిశీలించవలెను.

ఈ కథలో ముఖ్యమైన పాత్రములివి. దేవయాని, కచుడు, శర్మిష్ట, యయాతి, శుక్రుడు. వీరి చుట్టు కథ పరిభ్రమణము చేయును. అంతమున పూరుడు ప్రవేశించును. కాని వాని భాగము కథలో స్వల్పము. తన త్యాగగుణమును ప్రకర్షించి రాజ్యార్హతను సంపాదించుకొను నంతపరకే వైన వేర్కొనిన వారిలో దేవయాని కథలో ప్రముఖస్థానము నాక్రమించుచున్నది. ఈమెకు కచుని దర్శించిన నాటినుండి యాతనివై ననురాగము కలిగినది. అత డాలస్యముగా ఇంటికి తిరిగివచ్చి నచో నాతనికై పరితపించును. ఈ అనురాగమునకు కారణము కచుని వినయశీలత, గురుభక్తి కావచ్చును. కాని యీ అనురాగము ఏకపక్షమేయైనట్లు కాన్పించును. కచుని ధ్యేయము దేవకార్య మును సాధించుటయే. ఒకవేళ దేవయానితో నాతడు స్నేహముగా నున్నను తన కార్యమును నిర్వర్తించుకొనునంతవరకును మాత్రమే.అందుచేతనే 'గురుతనూజను గొలిచి'నాడు,కాని యామెను ప్రేమించలేదు. చివరకు వనిసాధించుకొనిన తరువాత కచుడు వెడలిపోవు సమయ మాసన్నమైనది. దేవయాని తనమనస్సునందలి కోరికను వెల్లడించినది. కాని కచున కీదృష్టియే లేదుకదా."లోకనింద్య మగు నర్థము నీవాక్కునకుఁ దెచ్చుటుచితమె"(1-3-180)యని వారించినాడు,దేవయానిశపించినది. అయినను నాతడు చలించలేదు. వెడలిపోయినాడు. ఇచట దేవయాని విచిత్రముగా ప్రవర్తించినది. మొదట నామెకు నతనిపైగల యనురాగము మాత్రమే మనకు తెలియును. కాని నిరాకృతయగుటతో నామె మనస్తత్వమున మార్పు సంభవించినది. అసూయతో నాతని శపించినది. అసూయ కలుగనే

కూడదు. కలిగినచో అది నిరంతరము అధికమగుచునే యుండును. ఇది ముందు కథలో దేవ యానిలో చూడగలుగుదుము.

ఒక స్వల్పమైన విషయమున పరిధానములు మార్పు చెందినపుడు దేవయాని శర్మిష్ఠతో కలహించి సూత ద్రోసి వేయబడి యవమానమునకు పాలైనది. ఇది యామెకు కలిగిన రెండవ భంగపాటు. యయాతి యామెను ఉద్ధరించినను మత్సరగ్రస్తమైన మనముతో నామె ప్రతీ కారమును పూనుకొన్నది. శర్మిష్ఠను కన్యకాసహస్రముతో తనకు దాసిగా జేసికొన్ననే కాని యామెకు ప్రతీకార వాంఛ తీరలేదు. తరువాత యయాతి మహారాజును తనకు పతిగా నిర్ణ యించుకొని తండ్రి యనుమతిచే నాతని వివాహమాడినది. అయినను ఆమె మనస్సున ప్రవేశిం చిన మాత్సర్యము తొలగిపోనేలేదు. శర్మిష్ఠకు శయనవిషయమున బహిష్కారము విధింపజేసినది. కాని యీనిర్ణయము సరిగా నడువలేదు. యయాతివలన శర్మిష్ఠ సంతానవతి యైనదని తెలియుటలో నామె మనస్సునందలి మాత్సర్యమునకు అంతమే లేకపోయినది. తండ్రితో తన పతి నేరమును నివేదించినది. తత్పరిణామముగా యయాతికి అసమయ జరాభారము సంప్రాప్తమయ్యెను. అతనికి ఇట్టి యవస్థ కలుగుట నిజమునకు దేవయానికే యాఘాతము. కాని మత్సరగ్రస్తమగు బుద్ధిగల దేవయాని కింతటి విచక్షణాజ్ఞాన మెచ్చటిది? ఆమె దానిని పూర్తిగా కోల్పోయినదన్నమాటే. ఈ విషయ మింతటితో నాగలేదు. ఇట్టి వక్రబుద్ధిగలవానికి సంతాన మెంతటియోగ్యత కలిగినట్టిది యను పరీక్షకూడ వచ్చినది. ఈమె కుమారు లాపరీక్షకు నిలువలేకపోయిరి. రాజ్యార్హతను కోల్పో యిరి. అయోగ్యులుగా నిర్ణయింపబడిరి. ఇట్లు దేవయానిపాత్ర ఉదాత్తతను కోల్పోయెను.

కచుడు ఈ కథయందు ఒకవిధముగా విషాదాంతనాయకుడు. మిక్కిలి యోగ్యుడు. దేవ కార్యనిర్వహణభారసమర్థుడు. సుకుమారత్వమును, వినయప్రియవచన మృదుమధురత్వంబును, అనవరత నియమవ్రత ప్రకాశిక ప్రశాంతత్వంబును గలవాడు. అందుచేత నిష్ఠితో 'గురుని గురు తనూజఁ గొలిచి యయ్యిరువుర నెమ్మివడనేఁ దనదు నేర్పు వేర్మి'. ఈతని మంచితనమును రాక్షసులు సహించలేదు. హానిచేయదొడగిరి. ఎటులో గురువు రక్షించుకుండెను. చివరకు వారీతని కాల్చి భస్మముచేసి సురయందు కలిపి శుక్రాచార్యునకు త్రాగించిరి. ఇట్లీతడు గురుగర్భమున చేరెను. అచటినుండియే మృతసంజీవనీవిద్యను పొందినాడు. దాని ప్రభావముచేతనే గురుని పునర్జీ వితుని చేసినాడు. ఇంతటితో దేవకార్యప్రయోజనము ముగిసినది. గురునాజ్ఞ పొంది స్వస్థానమునకు బయలుదేరినాడు. అప్పుడు దేవయాని తన మనస్సునందలి కోరిక వెల్లడించినది. నిజమునకు కచున కాదృష్టియె లేదు. ఆవిషయమును వెల్లడించి, గురుపుత్రికను వలచుట ధర్మముకాదని పలికినాడు. దేవయాని యాగ్రహముచే శపించినది. కాని యీ శాపమునకు తగినంత కారణము లేదు. అందు చేతనే ధర్మపథంబు తప్పనివాడగు కచుడు ఆమెకు ప్రతిశాపమిచ్చినాడు. ఇటులైనను, మృత సంజీవనీ ప్రభావమునకు భంగము కలుగలేదు. కచుడు దేవలోకమునకు వెడలెను. మొత్తముమీద కచున కుత్తమగుణములన్నియు నున్నవి. ఆ గుణములే యతని కార్యసాధనకు తద్వార దేవకార్య సాధనకు ఉపయోగించినవి. దేవతలు, తానును కృతార్థులైరి.

యయాతి యీకథయందు (నిజమున కిది యాతనిచరితయే) ద్వితీయ నాయకుడు. క్షత్రియోచితమైన గుణము లన్నియు గలవాడు. జలధి విలోలవీచి విలసత్కలకాంచి సమంచితా

వనీవహన సమర్థుడు. నూతబడిన దేవయానిని ఒకానొక సందర్భమున వైకి దిగిచినాడు. కాని యామెయం దాతనికి నెట్టిభావమును కలిగినట్లు కాన్పించదు. మరియొకసారి పుష్పావచయముచేయు దేవయానిని చూచి యామె నభ్యర్చితుడైనాడు. ఇచటకూడ నాతడు దేవయానిచే నాకర్షితుడు కాలేదు. కాని 'యతిశయరూపలావణ్య గుణసుందరి యయిన శర్మిష్ఠ' నెఱుంగ వేడినాడు. దేవయాని యామెనుగుఱించి చెప్పుటయేకాక-

"నన్నువివాహమై నహుషనందన యీలలితాంగిఁదొట్టి యీ
కన్నియ లందఱున్ దివిజకన్యలతోనెనయైనవారు నీ
కున్నతిఁ బ్రీతిసేయగ నృపోత్తమ వాసవుఁబోలిలీలతో
నిన్నరలోక భోగములనేకము లందుము నావుడున్" (1–3-161)

అని ప్రార్థించినది. కాని యయాతి యింకను నామెపై ననురక్తు డైనట్లులేదు, వర్ణాశ్రమధర్మ భంగమగునని యీ వివాహము తగదని పలికినాడు. కాని దేవయాని శుక్రునిచే చెప్పించి యొడంబడజేసి నది. మొత్తముమీద నివివాహము యయాతి కోరి చేసికొన్నదికాదు. దేవయాని ప్రోత్సాహమే దీనికి కారణమైనది. ఇక శర్మిష్టపై నాతనికి ప్రథమమునుండియు ననురాగదృష్టియే కలదు. కాని దాని 'శయన విషయమున పరిహరించు' నియమమున్నది. కాని, యొక సందర్భమున తన్నేలుకొమ్మని శర్మిష్ఠ ప్రార్థించెను. మొదట కాదన్నను, తరువాత నామె కోర్కెను ఆతడు మన్నించినాడు. స్వయముగా నాతనికి శర్మిష్ఠపైగల యనురాగమేమి. మానవ సహజమగు దౌర్బల్యమేమి యాతని నీవనికి ప్రోత్సహించినది. దీని పరిణామముగా శుక్రునివలన శపుడై జరాభారపీడితుడైనాడు. ఈ శాపమున, ఆతని యపచారము కన్న, దేవయాని గర్వము. మాత్సర్యమే అధికకారణములైనవి కాని శర్మిష్ఠవలన తనకు కలిగిన కుమారుడగు పూరుని సహాయమున నీసంకటము గడిచిపోయినది యయాతి అనేకవత్సరములు ప్రజారంజకముగా రాజ్యముపాలించి చివరన వానప్రస్థుడయ్యెను.

ఈకథయందు శర్మిష్ఠ పాత్రకూడ సముచిత స్థానమునే ఆక్రమించుచున్నది. ఆమె చరిత్ర యందు మనకెచ్చటను కళంకము కాన్పించదు. ఒకే సందర్భమున నామె రాజసగురుపుత్రికతో పరుషముగా నిట్లు మాటలాడినది.

"మాయయ్యకుఁ బాయక పని
నేయుచు దీవించి ప్రియము నెప్పుచు నుండున్
మీయయ్య వెండి మహిమలు
నాయొద్దన పలుక నీకు నానయు లేదే?" (1–3–137)

నిజమునకిది యపరాధమేయైనచో దానికి అధికతరమైన శిక్షనే తాననుభవించినది. ఎటులైన నేమి ఉత్తమశీలముకలిగిన సంతానమును యయాతివలన పొందగలిగినది.కాని దేవయాని యనినను, ఆమె కఠినస్వభావ మనినను శర్మిష్ఠకు చాలభయము. ఒకసారి దేవయాని యామెకు కుమారులెట్లు కలిగిరని ప్రశ్నించినది. తన సంతానమున కామె హానిచేయునని కాబోలు.

"ఎందేనినుండి యొక్క మహాముని నిఖిల వేదాంగపారంగుడు వచ్చి ఋతుమతినై యున్న నన్నుంజూచి నాకుఁ బుత్రోత్పత్తిఁబ్రసాదించె"నని ఎవరికిని హానిచేయనిబొంకాడుటకును వెనుదీయ లేదా మాత్సమూర్తి, లోకమునందే స్త్రీయైనను తాను సంతానవతియగుట వాంఛించును. దేవయానికి సంతానము కలిగినది కాని తన కాభాగ్యములేదు. అప్పుడామె యిట్లు భావించు కొన్నదనుట.

"అసదృశయౌవనంబిది యనన్యధనంబగునొక్కొ నాకునిక్కుచుమ సముద్గమంబును నగోచర దుర్గమదుర్గవల్ల రీ కుసుమసముద్గమంబగునొకో పతిలాభములేమిఁ జేసి యొవ్వెనఁగఁగ దేపయాని పతినేమి తపంబొనరించి కాంచెనో?" పతిఁబడిని సుతులఁ బడయఁగ నతివలు గోరుదురు" కదా యని వాపోయినది.

"ఈ రాజునంద నాహృదయంబు దవిలి యెప్పుడునుండు, నన్నీతఁడు గరము
కారుణ్యమునఁ బ్రీతిగలయట్లుసూచుఁ గమలాక్షి భార్గవకన్య దానెట్లు
గోరి యీతనిఁ దనకును బతిఁ జేసికొనియె నట్టుల యేనుగోరి లోకైక
భారదురంధరుఁ బరహితుధర్మపరు నహుషాత్మజుఁ బతి జేసికొందు"(1-3-172)

అని నిశ్చయించుకొన్నది. సౌభాగ్యవశమున మహారాజు దర్శనమైనది. ఆతనియెదుట చేతులు జోడించి తనకోర్కి వెలిబుచ్చినది. రాజున కీమెయం దనురాగమున్నను, "మహాముని వచనంబున కప్పు డొడంబడితి నెట్లు బొంకనేర్తు" నని సందేహము వెలిబుచ్చినాడు. ఎటులో యొప్పించినది. ఉత్తమసంతానము పొందినది. సచ్ఛీలయైన ఆమెకుమారుడును తగినట్టి కీర్తి పొందినాడు. ఇట్లు చూడగా, ఎచటను కళంకమును లేనిపాత్రను నాదర్శముగా నన్నయ శర్మిష్ఠపాత్రచిత్రణము చేసి నట్లు కాన్పించును.

ఈకథలో శుక్రునిపాత్ర స్వల్పమే. ఈతడు రాగద్వేషములకు సులభముగా వశుడగువాడుగా నుండును. ఇంతటి నీతిశాలి యిట్లేల ప్రవర్తించునని యాశ్చర్యము కలుగకమానదు. ఐనను మది రాలోలుడగు నీతడు దేవయానికోరికను అతిక్రమించలేదు. ఈతని యీదౌర్బల్యమే దేవతలు కచుని వలన మృతసంజీవని సాధించుటకు వీలుకలిగించినది యయాతిమహారాజు గుణశీలము లీతనికి తెలియనివికావు. సపత్నీమాత్సర్యముచే దేవయాని రాజుపై నపచారదోష మారోపించిచెప్పగా, జరాభారమునుపొందుమని యాతనిని కఠినముగా శపించినాడు. ఇదియేకాదు. తన కుమార్తె వివాహ సందర్భముగా వర్ణాశ్రమధర్మమునుకూడ అతిక్రమింపజేసినా డనిపించును. శర్మిష్ఠను శయన విషయమున పరిహరించుమని యయాతిని యాదేశించుటకూడా నీతనికి తనకుమార్తెపైగల అమిత వాత్సల్యమునే ప్రకటించును. మొత్తముమీద నీకథలో శుక్రుడు వృద్ధుడై రాగద్వేషలోలుడైన తండ్రి వంటివాడుగానే కాన్పించును కాని, నీతిశాస్త్రవేత్తగా, రాక్షసగురువు, బృహస్పతితో సమానుడు, అనువాడుగా మాత్రము కాన్పించడు.

నన్నయవ్రాసిన యయాతిచరిత్ర మొక ఖండకావ్యము వంటిది. ఏదిరచించినను సర్వలక్షణ శోభితమై యుండునట్లు రచించుట నన్నయగారిమతము. నిజమునకు మహాకవియగువాడు ఇట్లు

చేయవలెను. ఇట్లుశక్తియు, అభిప్రాయమును నన్నయకుండుటచే, యీ చిన్నకథయగు యయాతి చరిత్రయందుకూడా కావ్యలక్షణములు కాన్పించుచున్నవి. ముఖ్యమైనవానిని వివరింతును.

భారతరచనమునకు ప్రోత్సాహమిచ్చిన రాజరాజనరేంద్రునకు రచించిన నన్నయకు వైదిక మహత్మ్యమువై గౌరవముకలదు. మహాభారతమునకు పంచమవేదమని పేరుండుటచే దానియందీ వేదమహత్వమును చెప్పెడి యంశములచ్చటచ్చట వచ్చుచునేయుండును. అవకాశముకలిగినప్పుడు నన్నయ తెలుగులోనికి ఆ భావములను అనువదించును. కవికా నాతనికిగల స్వభావమిది. ఒక సందర్భమున అష్టకాదులు, లోకధర్మములను తమకు చెప్పుమని యయాతిని ప్రార్థింతురు. అప్పుడు యయాతి తాను రాజుగానునప్పుడు అనుభవముచే సంపాదించిన ధర్మములను వివరించును. ఆ సందర్భముననే-

"వేదవిహితవిధుల నాదరించుట యూర్ధ్వ
గతికిఁ దెరువువిధులఁ గడచియెందు
నాఁగబడినవాని లోఁగకచేయుట
యధమగతికి మార్గమనిరి బుధులు" (1-3-220)

అని వేదవిహితవిధుల మహత్వమును వక్కాణించి చెప్పను. అట్లే -

"గురుశుశ్రూషనేయుచు నిత్యాధ్యయనాగ్నికార్యంబులయం దప్రమత్తులయి శమదమశౌచములుదాల్చి యవిప్లుత బ్రహ్మచర్యులయిన బ్రహ్మచారులను బాపంబునకుఁ బరోపతాపంబునకు వెఱచి ధర్మ్యంబైన విత్తంబున నతిథులం బూజించుచు, యజ్ఞంబులు నేయుచు..." నున్నవారు యుక్తాచార్యులని యుపదేశించును ఈఅంశములన్నియు వేదమహత్వమునే సూచించును కదా.

కావ్యమున వర్ణనము ప్రధానాంగములలో నొకటి. సందర్భమునకు తగినట్లుగా వర్ణనలు చేయుట ఉత్తమకవిలక్షణము.అది ఋతువర్ణనము కావచ్చును లేక మఱియొకటికావచ్చును. కథలో నిమిడిపోవునట్లుగను, క్లుప్తముగా నుండునట్లుగను వర్ణనములు చేయుట నన్నయస్వభావము. ఈకథలో కూడ నట్టివర్ణనములు కాన్పించుచున్నవి. హోమధేనువులను కాచుటకు వెళ్లిన కచుడు ప్రతిదినము సూర్యాస్తమయసమయము వరకు తిరిగియింటికి వచ్చెడివాడు. కాని యానాడుమాత్రము రాలేదు. దానికి దేవయాని దనమనంబున మలమల మఱుంగుచుంబోయి తండ్రికిట్లనియె:

"వాఁడిమయూఖముల్ గలుగువాఁ డపరాంబుధిఁ గ్రుంగె ధేనువుల్
నేఁడిటవచ్చె నేకతను నిష్ఠమె యిన్ భవదగ్నిహోత్రముల్
పోఁడిగ వేల్వఁగాఁ బడియెఁ బ్రొద్దునుబోయెఁ గచుండునేనియున్
రాఁడు వనంబులోన మృగరాక్షసపన్నగబాధ నొందెనో" (1-3-112)

ఈపద్యమున సూర్యాస్తమయము వర్ణితమైనది. ఆసమయమున సామాన్యముగా జరుగుచున్న కార్యకలాపములు చెప్పబడినవి.కాని దీనికి కచుఁడింటికిరాకపోవుటకు సంబంధమున్నది సాయంత్రమగుటతో చీకటి యావరించును. అట్టి నిశా సమయమున మృగరాక్షస పన్నగులు విజృంభింతురు.

కచునకు వారివలన బాధకలిగినదేమో యని దేవయాని విచారము. ఈపద్యమున సాయంకాలమునకు గలగుర్తులను వివరించుట కచుని యాగమనములేకపోవుట, అను రెండువిషయములు చాలచక్కగా వివరింపబడినవి. ఆంధ్రమహాభారతమునందేకాదు,ఆంధ్రసాహిత్యముననే ప్రకృతివర్ణనకు పునాదివేసిన పద్యములలో నిదియొకటి అందలి ప్రకృతివలెనే యిదియు నిసర్గరమణీయము. ప్రబంధకవులవలె నష్టాదశవర్ణనల నీకవి చేయకపోయినను, స్త్రీవర్ణనము, పుష్పావచయవర్ణనము కూడా నిందు జేసి యున్నాడు.

కావ్యమునకుగల ప్రధానాశయములలో నీతిబోధయొకటి కావ్యము విశ్వశ్రేయస్సునకైదోహ దము చేయవలయునని దృఢముగా భావించిన కవులలో నన్నయయొకడు. ఆదృష్టితోడనే సందర్భ మును పురస్కరించుకొని కావ్యమున నీతిని ఈతడు ప్రవేశపెట్టుచుండును. నీతిబోధ కేవలము ప్రధానకథకే సహితము కాలేదు. ఉపకథలలో కూడ వానికి సముచితస్థానము కలదు. ఇది చూడ దగినది.

"గురులకు శిష్యులు పుత్రులు
పరమార్థము లోకధర్మపథ మిది దీనిం
బరికింపక యీపలుకులు
తరుణీ గురుపుత్రి నీకుఁ దగునే పలుక్టన్?" (1–3–131)

దేవయాని కచుని ప్రియుడుగా భావించి, తన యభిప్రాయమును నాతనితో తెలిపినప్పుడు, బృహస్పతి కుమారుడు పలికినమాటలివి. శిష్యులు గురువులకు కుమారులవంటివారు. అందుచేత గురువుపుత్రియగు దేవయాని తనకు సోదరివంటిది. ఇది లోకధర్మము. దీనికి భిన్నముగా ప్రవర్తిం చుట అధర్మమగును. ఈవిషయమును కథాపరముగాను, సామాన్యలోకధర్మముగాను కచుని నోట పలికించినాడు కవి.

"అనుపమ నియమాన్వితులై
యనూనదక్షిణలఁ గ్రతునహస్రంబులు నే
సినవారికంటె నక్రో
ధనుఁడ గరం బధికుఁ డంద్రు తత్త్వవిధిజ్ఞుల్" (1–3–146)

'కోప ఘూర్ణిత భాష్పపూరితనయనయై యున్న" దేవయానితో శుక్రుఁడు పలికిన మాట లివి. ఎన్ని నియమములు పాటించిననేమి? ఎన్నియజ్ఞములు చేసిననేమి, క్రోధము కలిగినచో వానికి ఫలము లేదు.అక్రోధనుఁడే,నియమాదికములు పాటించినవానికన్న నధికుడు.అనికుమార్తెకు తండ్రి హితబోధ కావించినాఁడు. కాని, స్వాభావికముగా క్రోధముకలిగిన దేవయాని తండ్రిమాట చెవిబెట్టలేదు. మహా రాజుగానున్న యయాతిని వివాహము చేసుకొన్నను సౌఖ్యమును పొందలేకపోయినది. తనకుమా రులకు రాజ్యపదవి చేకూర్చలేకపోయినది. ఆమె తండ్రిమాటలను విని క్రోధమును విడిచి నచో నిట్టిదురవస్థ కలిగియుండెడిదికాదను పరమార్థమును ప్రతిపాదించుటయే కవిసంకల్పముగా నున్నది. ఇట్టినీతులు ధర్మములు భారతమున ప్రధానకథయందును, ఉపాఖ్యానములందును, అనేక సందర్భములలో కలవు. యయాతిపూరునకు బోధించిననీతి (ఆది–8–208నుండి206వరకు) యిట్టిదే.

ఏకావ్యమునందైనను, అలంకారములు కావ్యములను శోభాహేతువులు. ఈవిషయమును నమ గ్రముగా గుర్తించినవాడు నన్నయ. యయాతిచరిత్ర యను నీ యుపాఖ్యానమున సమయోచితముగా కవి యలంకారప్రయోగము చేసియున్నాడు అన్నిటిని గురించి వివరించుట. సాధ్యముకాదు కాబట్టి ఒకటిమాత్రము పరిశీలింతును.

'అసదృశ యౌవనంబిది' (ఆది- 3-170) అని శర్మిష్ఠ నోటినుండి వెలువడిన పద్యమున దృష్టాంతాలంకారమున్నది స్త్రీకి యౌవనము కలుగుట, వనమున కలిగిన కుసుమసముద్గమము వంటిది. ఇతరులు పూవుల సౌభాగ్యమును జూచి యానందించినప్పుడే వాని వికాసము సార్థకమగును అట్లే పతిలభించినప్పుడే స్త్రీకికలిగిన యౌవనము ప్రయోజనమును పొందును.ఒకవేళ కుసుమసము ద్గమమున దుర్గమ వల్లరులచేత, అగోచరత్యము సంప్రాప్తించినచో దాని సౌందర్యమంతయు వృధ యగును. అటులే పతి లాభము లేమిచేసి అసదృశమైన యౌవనము నిష్ఫలమగునుకదా. ఈ సుందర మైన భావమును దృష్టాంతాలంకార మూలమున నీపద్యమున నన్నయ నిక్షిప్తము చేసియున్నాడు. ఇది శ్లేషానుప్రాణితమగుట విశేషము

ఇట్లు ఈ యయాతి చరితము ఉపాఖ్యానమే యయ్యు, అనేక సుందర కావ్యలక్షణము లచే భాసించుచున్నది.

2. ఇప్పుడు రెండవ విభాగమునకుజెందిన యుపాఖ్యానముల గుర్చించి చెప్పవలసియున్నది. ఈ యుపాఖ్యానములు మహాభారతకథతో ప్రత్యక్షసంబంధము కలిగినట్టివికావు, అయినను వీనికి ముఖ్యకథలో పరోక్ష సంబంధముండును ప్రాయికముగా ముఖ్యకథలోని యొకపాత్రమువలన చెప్పబడుట జరుగును. లేదా, మరియెవరైన ముఖ్యకథలోని పాత్రలకు నిట్టి చిన్న కథలను వివ రింతురు. ఇది కథలోని సంఘటనను బట్టి జరుగుచుండును ఇట్లు చూడగా నీ విభాగమునకు చెందిన యుపాఖ్యానములు ప్రాముఖ్యమునందు గౌణములని చెప్పవలసియుండును. అయినప్పటికిని యివి ముఖ్యకథకు శోభాహేతువులుగా నున్నవని చెప్పటలో సందేహములేదు. ఈ విభాగము నందలి యుపకథలకు పంచేంద్రియోపాఖ్యానము అనునది ప్రతినిధి ప్రాయముగానున్నది. దానిని పరిశీలింతము.

పంచేంద్రియోపాఖ్యానము ఆదిపర్వము సప్తమాశ్వాసమునకలదు. భారతకథలో ద్రౌపదీస్వయంవరము తరువాత నీకథ వివరించబడినది ద్రౌపదిని, పాండవులకు స్వయంవర మున లభించిన దానిని. కుంతీదేవి, తన కుమారు లైదుగురును వివాహమాడవలెనని నిర్దేశించినది. కాని, లోకమున నిట్టివిషయము అపూర్వమును. విచిత్రమునైనది. అందువలన ద్రుపదునకు తన కుమార్తెను ఐదుగురురికిచ్చి వివాహముచేయుట సమ్మతము కాలేదు. వివాహముచేయ ననుటకును సాధ్యము కాకయున్నది. పాండవులు అర్జునుని వలన ద్రౌపదిని స్వయంవరమున సంపాదించిరి. ఇట్లు కథలో నొక సమస్య యేర్పడినది. ఈ సమస్య నెట్లుపరిష్కరించవలెనో యెవరికిని తోచినది కాదు. అప్పుడు కృష్ణద్వైపాయనుడు సాక్షాత్కరించి, పంచేంద్రియోపాఖ్యా నమును చెప్పను. దైవనియుక్తిని తెలియజేయును. అందలి రహస్యములను వివరించును. అప్పు డందరావివాహమునకు నంగీకరింతురు. కథలోకలిగినచిక్కు విడిపోవును.

ఈ ఉపకథ నిజమునకు ద్రౌపది పూర్వజన్మ వృత్తాంతము వంటిది. దానిని వ్యాసుని వంటిమహాసీయుడు చెప్పిననే గాని దాని పరమార్థము బోధపడదు. అందుచేతనే కవి యీ కథను వ్యాసముఖమున పలికించినాడు. ఆ కథ యిట్లుండును. నాలాయనియైన యింద్రసేన మౌద్గల్యుడను మహాముని భార్య. ఆమె పరమపతివ్రత. కర్మవశమున మౌద్గల్యుడు రోగపీడితుడై జరాభారబాధితుడయినను ఇంద్రసేన భక్తితో నాతనికి ఉపచారములుచేయుచుండెడిది ఆమె సేవానిరతికి, భక్తికి మెచ్చి, మౌద్గల్యు డామెకు కావలసిన వరములను ప్రసాదింతును కోరుకొమ్మనెను. ఇంద్రసేన యిట్లనెను. "మునీంద్రా, నాకుఁ గామోపభోగేచ్ఛ పెద్దఁ గలదు. నీవునుం దపశ్శక్తిఁ గామరూపధరుండ వయి, యీబీభత్సం బగు రూపం బుడిగి మనోహరం బయిన యాకారంబునఁ బంచధావిముక్తుండయి. నన్నురమియించి, కామభోగంబుల దనుపుము. ఆమె కోరిక ననుసరించి మౌద్గల్యుడు ఐదు దేహంబుల దాల్చి యనేకస్థానంబుల అనేక సహస్రసవత్సరములు నాలాయనియైన యింద్రసేనతో విహరించెను చివరకు బ్రహ్మలోకము చేరెను ఇట్లింద్రసేన కోరిక నెరవేరినను, ఆమె కామభోగంబుల తృప్తిచెందలేదు మరుసటి జన్మమున కాశిరాజు దుహితగా జన్మించెను. బహుకాలము కన్యాత్వముననే కాలము గడిపి తన దౌర్భాగ్యమునకు చింతించి పతిని పొందుటకు శివునిగోరుచు ఘోరమైన తప మాచరించెను. ఆమె తపస్సుచేయుకాలమున యముడు, వాయువు, ఇంద్రుడు, అశ్వినులు, ప్రత్యేకముగావచ్చి, తమ సంతానమునకు నామె భార్య కావలయునని కోరిరి కఠిన తపశ్చర్య యనంతరము మహేశ్వరుడు సాక్షాత్కరించెను. ఇంద్రసేన తనకుఁ బతిదానము సేయుమని యాతనిని యేనుమారులు ప్రార్థించెను. ఈశ్వరుడు కరుణించి, దేహాంతరమున నీకైదుగురు పతులు లభింతురని వరమును ప్రసాదించెను. ఆమె దానికి నాశ్చర్యము ప్రకటింపగా, ధర్మమునకు భంగము కలగదని చెప్పెను. అప్పు డామె 'అయ్యేవురు పతుల యందును బ్రత్యేక సంగమంబునను, కౌమారంబును, బతి శుశ్రూషా సిద్ధియుఁ గామ భోగేచ్ఛయు సౌభాగ్యంబును బ్రసాదించుమ"ని శివునిప్రార్థించి యాతనిచేత నావరములను పొందెను. గంగాతీరమున నున్న యింద్రుని తోడ్కొని రమ్మని శివు డామె నాదేశించెనుం ఆమె గంగాతీరము చేరి ఇంద్రుని రాకకై ప్రతీక్షించుచుండెను.

నైమిశారణ్యమున యముడు సత్రయాగము జేయుచు యజ్ఞదీక్షితుడై యుండి ప్రాణిహింసమాని యుండెను. అందుచేత మానవులు మరణము లేక విచ్చలవిడిగా ప్రవర్తించుండిరి. దీనిని సహింపనోక యింద్రాదిదేవతలు బ్రహ్మపాలికి జని, మరణము లేకపోవుటచే మానవులకును, దేవతలకును భేదము లేకపోయెనని వాపోయిరి. బ్రహ్మ వారిని సమాశ్వాసించి యాగము ముగిసిన తరువాత, యముడు తిరిగి మానవుల నంతమొందించు ననియు,నాతని యాగఫలితముగా మహావీరులైన యైదుగురు జన్మింతురనియు చెప్పి పంపించెను. ఈవిషయములు విని ఇంద్రుడును, నాతని సహచరులును, గంగా నదీసమీపమున వెడలు చుండిరి. ఆనది నీటినడుమ నొక కన్యక రోదించుచుండెను. దానికన్నీరు కనక కమలంబులుగా మారుచుండెను. ఇదిచూచుచు విస్మయమునొందినయింద్రుఁడామెను సమీపించి యామెను గుర్తించియు యామె దుఃఖించుటకు కారణమును గురించియు ప్రశ్నించెను. "నాదు రోదనంబు నన్ను నెఱుగంగ వలతయేని యమర వల్లభుండ నాపిఱుందరమ్ము" అని పలుక వానవు డామె ననుసరించి వెడలెను. అట్లు వెడలగా హిమవదచల కందరారచిత రత్నవేదికా

తలంబున సింహాసనాసీనుండయి వరుణరూపంబున నొక్క తరుణితో జూదంబాడుచున్న యాది దేవుంగని వరుణుండుగా వగచి సురపతి కోపించి "నేను శక్తి మంతుఁడనగు ఇంద్రుఁడను కదా, నా యెదుట నుత్తమసింహాసనమెక్కి జూదమాడుట నీకుతగునా: యనియాక్షేపించెను. దానికి రుద్రుడు కోపించి, క్రీడాభంగము చేసిన ఇంద్రునిపట్టితెమ్మని యక్కన్యక నాజ్ఞాపించెను. ఆమె కరస్పర్శచే నింద్రుడునిశ్చలుడై భూమిపైబడెను "అపుడు రుద్రుఁ డిట్లుపలికెను.గొప్పబలశాలివని గర్వించి వలికి తివికదా: నీభుజవీర్యము ప్రకాశిత మగునట్లుగా నీపర్వత వివరమును దెరువుము" హరి వచనాను సార మింద్రుడు హిమవత్గహ్వారమును తన బాహువులతో తెరిచెను. అతని కాశ్చర్యము కలుగు నట్లుగా నాగుహయందు తనస్వరూపములు కలిగిన మరి నలువురుండిరి నేనెందులకో ఐదు రూపములను ధరించితి నని యింద్రుఁ డద్భుతపడుచుండగా మీ రైదుగురును దేవహితార్థముగా భూలోకమున జన్మించుడని శివుడా దేశించెను వారే ధర్మానిల శక్రాశ్వినులు. తమకు నాధారం బుగా ధర్మజ భీమార్జున నకుల సహదేవులుగా జన్మించిరి. అయింద్రుల కేవురకును నేకపత్నిగా దీపంబు చేసి శ్రీమూర్తి యయిన యాజ్ఞసేని యజ్ఞవేదియందు జన్మించెను.

వైన చెప్పినట్లు ద్రౌపదీపాండవుల వివాహసందర్భమున నేర్పడిన సమస్యను తొలగిం చుట కీకథ సాహాయ్యపడి ముఖ్యకథకు గొప్ప ప్రయోజనమును సాధించిపెట్టినది. అందుచేత, నీ కథ కేవలము కథను పెంచుటకు చెప్పబడినట్టిది కాదు. భారత కథతోపరోక్ష సంబంధము కలిగి లోకవిరుద్ధముగా పంచభర్తృకయైన ద్రౌపది సచ్చీలమును నిరూపించుటకు తగినసామగ్రిని సమ కూర్చినది.

ఈ పంచేంద్రియోపాఖ్యానము అతిలోకవిషయమైన పూర్వజన్మచరిత్రను గురించి చెప్పునట్టి కథ.ఈకథకో నాయకుడనదగినవాడు మౌద్గల్యుడు. కాని,యీతడు నామమాత్రముననే నాయకుడు. ప్రాముఖ్య మంతయు నాయికకే. అందుచేతనే మొదట నామె సచ్ఛీలము, భర్తకు నామె చేయు శుశ్రూష వర్ణింపబడినవి. తరువాత ఆమె తన భర్తను ఉత్తమ రూపము ధరించి, తనకు కామోపభోగముల సమకూర్చుమని ప్రార్థించినది. ఆత డట్లే చేసినాడు. అయినను జీవిత మంతయు నామెకీ సౌఖ్యము కలుగనేలేదు అందుచేత మనుజ స్వభావసిద్ధ మగునట్లుగా నామె అసంతృప్తినే పొందినది. మరునటి జన్మమున కూడ భర్తృసంయోగము కలుగలేదు. ఆమెకు వరమును ప్రాసాదించిన శివుడు ఐదుగురు భర్తలను నియోగించెను. కాని ఆ జన్మమునకు కానట్లే యున్నది ఈ యైదుగురు పాండవులుగా నామె యాజ్ఞచేనీరూపమును ధరించిన తరువాత లభించిరి. ఇట్లామె యనుభవించిన అసంతృప్తి, చేసిన తపఃఫలము ఈనాటికి నెరవేరినవి. పంచ భర్తృ సంయోగమున దోషమును రుద్రుడు నివారించుటచేత నామె పవిత్రశీలమునకు భంగము రాలేదు.

భారత రచనకుగల ప్రధానాశయము, దేవహితమును నిరూపించుట. ఈ ఉపాఖ్యానమున నదియు కొంత సూచితమైనది బాహుబలము కలవాడనని గర్వించిన యింద్రుని స్వరూపముల నైదింటిని, భూలోకమున జన్మించుమనియు, గీర్వాణహితము సేయుట కిట్లు చేయవలయు ననియు శివు డాదేశించెను. ఇట్లా కథకు దేవహితము అను ప్రయోజనము కూడ సిద్ధించినది. క్షత్రియులుగా కాన్పించినను తమ వీరోచితచర్యలచే దుష్టుల సంహరించు పాండవులు కేవలము మనుష్య

మాత్రులుకారు అతి మానుషశక్తి సంయుతులు, అను విషయమును కూడ నీకథ అంతర్గతముగా బోధించుచున్నది. ఈ విధముగా నీకథ ప్రసన్నమై 'నన్నయగారి ప్రసన్న కథాకలితార్థయుక్తికి' నిదర్శనముగా నున్నది. 'సతికి నొక్కరుండ పతిగాక యెందును బతులు పలువురవులు కతల కలదెఁ' అని కాశి రాజదుహితచేత పలికించుట యీ కవికిగల నానారుచిరార్థసూక్తి నిధిత్వము నకు ప్రతీక.

"అమిత స్థావరజంగమం బయిన బ్రహ్మాండంబు దానింతయున్
మమతాగోచర మీ త్రిలోకములు నస్మద్బాహువజ్రాను పా
ల్యము లే నింద్రుఁడ నిట్టి నన్నుఁ బకలీలన్ జూదమాడంగ ను
త్తమ సింహాసన మెక్కఁ నీకుజనునే దర్పించి నాముందటన్" (1-7-273)

ఉత్తమ పదములు ఉత్తమ స్థానములందు కూర్పుట కవిత్వమునకుగల లక్షణములలో నొకటి యని పెద్దలు చెప్పుదురు. ఇంద్రునినోట పలికించిన యీ పద్యమున, ఆతని నిష్కారణగ ర్వము, ఆడంబరము, శబ్దములయొక్క అందమయిన పొందికచేత బహురమ్యముగా ప్రకటితమ యినవి. ఇట్టినుంచి పద్యములు ప్రధాన కథయందున్నను, ఉపాఖ్యానములందున్నను హృద్యము గానే భాసించును.

కేవల మీరువది నాలుగు గద్య పదములందున్న యీ యుపాఖ్యానము, ఇన్ని ఉత్తమ విశేష ములతో భాసించుచున్నది.

3. ఆరణ్య పర్వమునందలి ధర్మవ్యాధోపాఖ్యానము మూడవ విభాగమున చేర్చదగి యున్నది. ఈ యుపకథయందు. ప్రధానాంశము పతివ్రతామహాత్మ్యప్రతిపాదనము. గౌణముగా అనేక ధర్మనీతి విశేషములు కథ నాధారముగా జేసికాని యుల్లేఖింపబడియున్నది. కౌశికుడను బ్రాహ్మణుడు ఒక వృక్షచ్ఛాయను వేదాధ్యయనము చేసికొనుచుండగా, ఒక పక్షివైనుండి రెట్ట వేయును. ఆతడు దానికికోపించి, దానివైపు చూడగా, నాతని క్రోధాగ్నికి యాహుతియై యది మర ణించెను. క్షణికమైన క్రోధముచే కౌశికు డట్లుచేసినను, అల్పజీవిని సంహరించినందులకు వగచి వికలమనస్కుడగును. తరువాత సమీపగ్రామంబున కరిగి యొకగృహిణియింటి ముందాగి భిక్షము వేడును. ఆ గృహిణి పాత్రశోధనము చేయుచుండగా, నామెపతి యధిక క్షుధాతురుడై గృహమున కేతెంచును. గృహిణి తన భర్తకు అన్నపాదులు సమకూర్చి, శయనాదికములు కల్పించి, యాతడు విశ్రమించుచుండగా కౌశికునకు బిక్షమిడుటకు వచ్చును. కౌశికుడుకోపముచే నామెను తూలనాడును. ఆమె తన భర్త యాకలితో వచ్చిన వృత్తాంతమును చెప్పి, భర్తకన్నను పరదైవము లేడనియు, నాతని పరిచర్య తరువాతనే యితరులు ఆదరణ చేయదగుదు రనియు వక్కాణించును. క్రోధము మంచిదికాదనియు. ఆతని క్రోధాగ్నికి యాహుతి యగుటకు తాను కొక్కెరవంటిదానిని కాదనియు తనపాతివ్రత్య మహాత్మ్యముచేతనే, తనకు కొక్కెరవృత్తాంతము తెలిసినదనియు వివరించును ధర్మ వ్యాధుడను కిరాతకుడుమిథిలానగరమున గలదనియు నాతడనేక ధర్మములను వివరించి చెప్పుననియు పలికి యాతని నటకు వెడలుట కాదేశించును. కౌశికుడు ధర్మవ్యాధుని చూచుటకు వెడలును. అచట మిథిలానగరమున ధర్మవ్యాధుడు సూనాపణమున మాంసవిక్రయము చేయుచుండెను.

ఆసమీపమునకు చేరనొల్లక కౌశికుడు దూరముగా నిలుచుండును ధర్మవ్యాధు డిది గుర్తెటిగిబ్రాహ్మణ గృహిణి యఁదేశమున వచ్చితివా యనిప్రశ్నించి, యతని తన గృహమునకు తోడ్కొనిపోయి యతిథి మర్యాద లాచరించెను. ఈ ధర్మవ్యాధుడు ధర్మశాస్త్రాది విద్యలకు నిధివంటివాడు. అందు చేత ననేకధర్మములను కౌశికునకు బోధించును. చివరకు ప్రత్యక్షదైవములవంటి వారగు తన తల్లిదండ్రులను చూపించును. వారికి తనపైగలవాత్సల్యమును, తనకు వారిపైగలభక్తిని వివరించును.

వారు కౌశికుని చూచి సంతోషింతురు. ధర్మవ్యాధునికిగల అనంతవిజ్ఞాననిరతికి, పితృభక్తికి కౌశికు డాశ్చర్యపడుచుండగా, నాకిరాతుడు తన పూర్వజన్మవృత్తాంతమునుచెప్పి యాతని సందేహ నివృత్తి చేయును.

మహాభారతమున నీకథ యెట్టి సందర్భమునందు చెప్పబడియున్నది, అను అంశమును వివరించవలెను. వనవాసము చేయుచు, నియతుడైయున్న యుధిష్ఠిరుడు మార్కండే యమహర్షివలన అనేక ధర్మసూక్ష్మములను తెలిసికొనుచుండును. అట్టిసమయమున నాత డిట్లనెను. "పతివ్రతలైన వారిచరిత మత్యంత ధర్మసూక్ష్మంబుఁ గరము - దుష్కరముగాదె తలఁప నిర్ధూత దురిత-యట్లుగా గావున విన వేడ్కయయ్యె జెప్ప-వయ్య పుణ్యసతీ ప్రభాంబునాకు,"(3-5-3) 'మఱియు తల్లిదండ్రు లిరువురియందును బుత్త్రినిమిత్తంబైన యాయాసం బెవ్వరికెక్కుడు? వారలయెడ బుత్త్రిండెట్టివాఁడు గావలయు? హీనయోనిజాతుండైన పురుషుండేమి తెఱంగునడవడిం బరమధార్మిక లోకంబులు వడయు? నవియును వివరింప నీవ యర్హుండవనిన అమ్మహాముని(3-5-4) యాతని కీకథ వినిపించెను. అనగా పుణ్యవతీ ప్రభావముతో బాటు, పితృభక్తి తత్పరత మొదలైన వృత్తాంతము లీకథలో నుండవలెను. నిజమున కిందవి యన్నియు నున్నవి.

ఈ చిన్నకథ, ప్రధానముగా ముగ్గురు వ్యక్తులకు సంబంధించినది. వీరిచిత్తవృత్తులు మనస్తత్త్వములు ఈ కథకు ప్రాణసదృశముగానున్నవి. ఈముగ్గురిలో మొదట చెప్పదగినవాడు కౌశికుడు. ఇతడు ధర్మతపశ్శీలుడును, సంతతాధ్వయనపరుండును నగుటచేత శక్తిసమన్వితుడు. కాని వయస్సున జిన్నవాఁడగుటచే కొంత కోపస్వభావము కలవాడు. పక్షి తనపై రెట్టవేసినదని కోపించి. దానిని మృత్యువు వాత బడవేసెను. గృహిణి తనకు బిక్షము వేయుట కాలస్యము చేసినదని యామె పైకూడ కోపించెను. అయినను కౌశికుడు తనతప్పును తెలిసికొనలేని మూర్ఖుడుకాడు. పక్షిపై కనలి నందులకును, పతివ్రతపై కోపించినందులకును పశ్చాత్తప్తుడయినాడు. చివరకు తాను తల్లిదండ్రులను నిర్లక్ష్యము చేసిన దానికిని, విచారించి తనప్రవర్తనను మార్చుకొనుటకే నిశ్చయించుకొనెను. ఇట్లీ కౌశికుని పాత్రము మానవ సహజమైన స్వభావమునే వ్యక్తీకరించుచున్నది. ఇట్టిపాత్ర కథకు నౌచిత్యమును సమకూర్చి, కథను రమ్యముగా చేసిన దనుటలో సందేహములేదు.

బ్రాహ్మణగృహిణి యీకథలోని రెండవవ్యక్తి. ఈమె పేరేమియో తెలియదు. కౌశికునకు తన శక్తి యున్నట్లుగనే, యీమెకు పతివ్రతాశక్తి కలదు. కాని, కౌశికునిలో కాన్పించుకోప మీమెలో లేదు. అందుచే నాపాత్రకంటె కొంచ ముత్కృష్టమైన పాత్రమీమెది. ఈమె తనభర్తనే దైవ

ముగా భావించి, యాతనికి పరిచర్యచేయు విశ్వాసము కలిగినట్టిది. బిక్షుకుడుగా నేతెంచిన బ్రాహ్మ ణుడైన కౌశికునికూడ కొంతకాలము వేచియుండజేసినది. ఆతడు కోపించుచుండగా "క్రోధమోహ నామకులైన మోరశత్రు- లిరువు రెరియించుచుండుదు రెపుడు నంత-రంగ మయ్యుభయంబు నడంగకున్న(- గలదె యూరక బ్రాహ్మ ణ్యగౌరవంబు" (3-5-23) అని యాతనికి బుద్ధిచెప్పినది. "నీకోపంబున నొక్క-కొక్కెర నిహతంబయ్యెగాదె యిది మదీయ పాతివ్రత్య మహిమంజేసి కాంచితి" నని (3-5-22) వక్కాణించినది. కౌశికునకు సన్మార్గోపదేశము గావించినది. ధర్మ వ్యాధుని కను గొనుమని మాదేశించి యాతనికి జ్ఞానోదయము గావించినది. ఇట్లీపాత్రము ప్రయోజనవంత మగు టయు, చదువరులకు పతివ్రతామహిమము విశదమగుటయు సంభవించనది.

కథాక్రమమున ధర్మవ్యాధుడు చివరివాడైనను కథయం దీతనిపాత్రము ముఖ్యమైనట్టిదను టలో సందేహములేదు. ఇతడుజ్ఞాని. పరమధర్మనిరతుడు. పితృభక్తికలవాడు. ధర్మాచరణము నందును, సత్యశీలమునందును అణుమాత్రమైన కళంకములేనివాడు. జాతిచే నంత్యజు నయినప్పటికి జ్ఞానాదికములచే నున్నతుడు. అందువలన లోకోత్తరమైన శీలముకలవాడుగా చెప్పవలసినవాడు. కథయం దీతని ముఖముననే కవి యనేకధర్మముల నుపన్యసింప జేసినాడు.

ఇట్లీమూడుపాత్రములు మూడుభిన్నస్వభావములను కలిగినట్టివి. ఇట్టి భిన్నస్వభావులు కలిసికొనుట వారిలోవారికి కలిగిన భావఘర్షణయే కథకు ఆయువుపట్టై, చదువరులచేత ఆసాంతము చదివించుటకు నాధారభూతమగుచున్నది.

కథలో ఉత్సుకతనుసృష్టించి, కథాపతనమునకు కుతూహలమును కలుగజేయుట మంచి కథకులు చేయుపనులనులలోనొకటి. దీనినే యాంగ్లభాషయందు Suspense అని వ్యవహరిం తురు. ధర్మవ్యాధునికి సంబధించిన యీ చిన్నకథలో నీగుణము బహుళముగానున్నది. కథలో మూడునాలుగుచోట్ల ఆశ్చర్యకరమగు సంఘటనలు కలుగుటయు, చివరివరకు పాఠకుని నవి లాగికొనిపోవుటయు సంభవించును కథలోని యీ లక్షణమును పరికింతము.

కౌశికుడు ఒకనాడు "గ్రామసమీపము నందొక్క వృక్షమూలంబున నాసీనుండై వేదంబులు గుణియించుచుండ దదీయశాఖాగతంబైన యొక్క కొక్కెర యీతనిపై రెట్టవెట్టిన నమ్మహాద్విజుం డలిగిచూచుటయు నది యప్పుడ నిశ్చేతనంబై నేలంబడినది (3-5-7). దీనిలో బ్రాహ్మణుడు, వృక్షచ్ఛాయతో గూర్చుండి వేదాధ్యనముచేయుటలోగాని, చెట్టుపై నున్న కొక్కెర రెట్టవేయుటలోగాని విచిత్రవిషయమేమియు కాన్పించదు. ఇది సహజమే కాని కౌశికుడుడలిగి చూచినతోడనే కొక్కెర నిశ్చేతనంబై నేలబడుట చదువరుల కాశ్చర్యము కలిగించును. కౌశికు డింతటి తపఃప్రభావము కలవాడాయని విస్మయము నొందించును. కాని, యీ ఘట్టము మనస్సున కాహ్లాదమును కలిగించదు. మనకేకాదు, కౌశికుడు స్వయముగా పశ్చాత్తాపమును పొందెను. "ఆక్కట నాహృదయము గడు- నక్కటికములేనిదయ్యో ననిమిత్తమ యీ- కొక్కెర నిటు సేసితి"(3-5-8)నని వికలమనస్కుడైనాడు ఇట్టిశక్తికలిగివశ్చాత్తాపమను మంచిగుణముసైతము గల కౌశికు డింకేమి చేయయనున్నాడో యను నుత్సుకత పాఠకున కిచ్చట తప్పక కలుగును.

బిక్షమునుకోరి వచ్చిన కౌశికునిగాక, తన భర్తను సమాదరణచేసినది బ్రాహ్మణగృహిణి కౌశికుడు కోపించినాడు. ఆమెను కూడ శపించునేమోయని మనకనిపించును. కాని, పతిహితమును గోరుటలోని మహాత్మ్యమునామె యుగ్గడించుటతో కొంతశాంతినివహించెను అంతటితో నాగలేదు. గృహిణి "నీవతి క్రోధనుండవగుట నెఱుంగుదు, నీకోపంబున నొక్కకొక్కెర నిహతంబయ్యెగాదె:"(3_5_22) యని పలికినది. ఈమాటలు కౌశికునేకాదు, మననుకూడ నాశ్చర్యమున ముంచివేయును. ఇది యొక యద్భుతవిషయముకదా: ఎక్కడనో యడవిలోజరిగిన సంఘటన మీమెకెట్లు తెలిసినదని కౌశికునితోబాటు మనమును వితర్కించుకొందుము. కాని కవి దీనికి సమాధాన మా గృహిణిచేతనే చెప్పించెను. 'మదీయపాతివ్రత్యమహిమంజేని కాంచితి'(3-5_22)నని యామెచెప్పుట వలన పాతివ్రత్యమహిమ యింతటిదికదా యను విస్మయము కలుగకపోదు.

ధర్మరహస్యములు తెలిసికొనుటకు మిథిలానగరమునగల ధర్మవ్యాధునిచూడు మని యా గృహిణి యాదేశించినది. కౌశికుడు ప్రమాణమై మిథిలానగరము చేరినాడు. అచట "నల్పమృగ మాంస ఖండంబు లంగడిం బచరించి యమ్ముచున్నవాని, ననవరత విక్రయాగత జనసమావృతు నక్కరాతుంగని యతిజుగుప్సితంబయిన సూనాపణంబు నేరనొల్లక" (3-5-27) దూరముగా నిలుచుండినాడు. మాంసవిక్రయముచేయు వ్యాధుడెక్కడ: ధర్మోపదేశమెక్కడ: ఏలయీవృధాశ్రమము: అని కౌశికుడును మనమును భావింతుము. కాని, కిరాతుడు 'అతనిరాకపోడిగ నిజబుద్ధినెఱిగి యతని యున్నయెడకు వచ్చి-పరమభక్తి మ్రొక్కి ధరణీసురేశ్వరు-గుశలమడిగి ప్రియము గొనలు నిగుడ'-(3-5-29)ఇట్లు వలికినాడు. "అనఘపతివ్రతాతిలకమైన నితంబిని నాతెఱంగు నె-ప్పిన: జనుతెంచితీవు ననుఁ బ్రీతి గనుంగొన నీమనోరథం-బును మదిలోనెఱుంగుదును".(3-5-28)ఈమాటలకు కౌశికుని మనస్సులో కలిగిన యసహ్యభావము పటాపంచలగుటయేకాదు, 'ధర్మవ్యాధు నెఱుక కచ్చెరువంది, పతివ్రతయెఱుక యుందలంచి, యిది రెండవునాశ్చర్యంబుగంటి' (3-5-30)నని భావించినాడు.ఈ ఆశ్చర్యముకౌశికునకేకాదు. అతనితో మనముకూడ చేరుదుము. కథకు ముఖ్యమైన ధర్మోపన్యాసములు ధర్మవ్యాధుని ముఖముననే రావలసియున్నవి. అందుచేత, ఆతనివ్యక్తిత్వమెట్టిదో చూపించుట కీయాశ్చర్యకరఘట్టము పూర్వరంగమైనది.

కిరాతుడు వివిధవిషయములకు సంబంధించిన యనేక ధర్మరహస్యములను కౌశికునకు వివరించును. ఆతని ధర్మజ్ఞత, వివేచనాజ్ఞానమునకు మరియొకసారి యాశ్చర్యము కలుగును. అంతటితో ముగియలేదు. 'పతివ్రత పనుపునంజేసి నీవు ధర్మజ్ఞానార్థంబు నాయున్నయెడకుం జనుదెంచిన నప్పతివ్రతవలని యనుగ్రహంబున నీకు నెల్లవియు నెఱింగించితిఁగాని నీదెన నాదుచిత్తంబు ప్రియంపడియుండదు. నీచేసిన యకార్యంబొక్కటి కలదది యెయ్యదియనిన-

'ఎంతయు వృద్ధులై తమకు నీవొకరుండవ తెప్పగాఁగ న
త్యంతముదంబునన్ బ్రతుకు తల్లినిదండ్రిని నుజ్జగించి ని
శ్చింతుడఁవై సదాద్యయనశీలత వారియనుజ్ఞలేక యే
కాంతమ యిమ్మొయిన్ వెడలితక్కట నీవు గరంబుగ్రూరతన్" (3_5_120)

అని నిందించినాడు కూడ. కౌశికునకు జ్ఞానోదయమయినది. ఇంకొకసారి యాశ్చర్యమును కలిగినది. "నినునొకభూద్రుఁగాదలఁపనేర గుణాకరనీచరిత్రముం-గన మదినద్భుతంబొలసె" (3_5_128) యని యాతనికి నంజలి ఘటించినాడు.

ఇట్టికథలో నడుగడుగున నద్భుతఘట్టములెదురై చదువరుల కాశ్చర్యచకితులనుజేసి వారిలో నుత్సుకతకలిగించుటకు కారణములగును. ఇదియొక కథాకథన శిల్పమనదగియున్నది. ఎట్టి ప్రగడకవి ఈ కథానిర్మాణ శిల్పరహస్యము నీకథయందు బహిరంగముగా పొదిగించినాడని చెప్పవలసియున్నది. ధర్మవ్యాధోపాఖ్యానమునకు ధర్మోపదేశము ప్రధానముకదా! ఈ కథను నాధారముగాజేసికొని [రచయిత వివిధధర్మములను చక్కగా వ్యక్తముచేసినాడు. కథాబంధము చేత నీధర్మోపదేశమును జోడించుటజేసి, యాధర్మోపదేశమునకు కావ్యత్వము సమకూడినది. ఈ ధర్మములెట్టివి. కథలో వీనికిగల ప్రాముఖ్యమేమి, యనునంశములను పరిశీలించుట యప్రస్తుతము కాదు.

మహాభారతము పంచమవేదమను ప్రఖ్యాతిని పొందియుండుటచేత, వేదములలో చెప్పబడిన వర్ణాశ్రమవ్యవస్థనుగురించి, సందర్భానుసారముగా భారతము వక్కాణించుచునే యుండును. ఈ యుపాఖ్యానమునందలి ధర్మవ్యాధుడు గురువృద్ధజనాతిథి విప్రదేవతార్చన లొనరించువాడు కాబట్టి యతనినోట వర్ణాశ్రమధర్మోత్కృష్టత నిట్లు వ్యక్తముచేయించినాడు. "బ్రాహ్మణులకుఁ దపస్స్వాధ్యాయ నత్యబ్రహ్మచర్యంబులును, రాజులకు దండనీతియు, వైశ్యులకుఁ గృషిపశు పాలన వాణిజ్యంబులును, శూద్రులకు శుశ్రూషయు [నెట్లు పరమధర్మంబయిచెల్లు నట్లుమాకును (కిరాతులకు) మృగయోపజీవనంబు పరమధర్మంబు.....ఇంతియేకాదు.

"తనకుల ధర్మము విడువక
మనుట వరమ ధర్మమంద్రుమాన్యులు చిత్తం
బునఁ గృప గలుగుట ముఖ్యపుఁ
బనిసైరణవలయు నఖిలభావములందున్" (3-5-87)

అనియు భారత మీసందర్భమున ప్రపంచించుచున్నది.

భారతీయజీవితవిధానమున అహింసకు చాలా ప్రాముఖ్యము కలదు. అహింసా సిద్ధాంతమును భగవద్గీత (భారతాంతర్గతమే కదా!) మొదలు కొని, గాంధీగారిసూక్తులవరకును నొక్కివక్కాణించుచున్నవి. ఆంధ్రభాషయందును, ఇతరభారతీయభాషలయందును. వెలువడిన పురాణ కావ్యసాహిత్యములందేదో యొకవిధముగా నహింసాసూత్రప్రతిపాదనము [జరుగుచునే యున్నది. పరమధర్మమైన అహింసాధర్మమును భారతమునకూడ [తద్రచయిత ప్రవేశ పెట్టియేయున్నాడు. ఈయుపాఖ్యానమున సందర్భమును పురస్కరించుకొని అహింసాసిద్ధాంత మిట్లుప్రతిపాదింపబడియున్నది.

"జీవహింస యెన్నండును జేయననఘ
యొరులుసంపితెచ్చిన మాంస మొనర విలిచి

తగినవెలకమ్మి బ్రతుకుదు ద్ధనమున
నమలమానసశాంతి నాయర్థమెందు. (3-5-33)

మాంసవిక్రయముచేయు వ్యాధుడు అహింస నెట్లు పాటించును? అను సందేహమునకు నీపద్యమున సమాధానముకూడ నున్నది. ఆధర్మవ్యాధుడే 'అహింస ధర్మవితతికెల్లను మేటి' అని విశ్వాసమును, ఆచరణమును కలిగినట్టివాడు. ఇట్టివాడగుటచేతనే యితరులను బోధించుటకును అరు డనిపించుకొనెను.

మనుష్యునకుగల అంతశ్శత్రువులలో క్రోధము మిక్కిలి భయంకరమైనది. ఎంతటిప్రజ్ఞా శాలియైనను, క్రోధము నణిచివేయనినాడు వాని ప్రజ్ఞ నిష్ఫలమే. ఈ యుపాఖ్యానమున పలుతావు లందు క్రోధమువలనకలుగుహాని ఉపదేశ రూపమున చెప్పబడియున్నది. "క్రోధంబుగొని యాడుట లగ్గుగాదు" "క్రోధమోహనామకులైన ఘోరశత్రు-లిరువు రెరియించుచుండుదు రెవుడు నంత-రంగ మయ్యుభయంబు నడంగకున్న-గలదె యూరక బ్రాహ్మణ్య గౌరవంబు" (3-5-25) ఈ వాక్యములు గృహిణి, కాశికునకు నుపదేశించినవి.

"విను విషయజ్ఞానమునకు
ననయంబును మనసుమూల మది కామ్రకో
ధ నిరూఢమగుచు బురుషుని
ననిశము నెలయించు నింద్రియార్థక్రియలన్". (3-5-80)

ఇది ధర్మవ్యాధు డుపదేశించి నట్టిది.

మానవజీవితమున సత్యవాక్కునకుగల మహత్వ మింతింతనరానిది. వేదములందలి సత్యంవదేతి సూక్తులును, పురాణములందలి హరిశ్చంద్రాది మహానుభావుల కథలును దీనియందుండు పరమార్థమునే బోధించుచున్నవి. మహాభారతమునకు శ్రోతయైన జనమేజయుడు 'మితహిత సత్యవాక్యు' డుగా వేర్కొనబడినాడు. పరమధర్మోపదేశ నిర్దేశకమైన ధర్మవ్యాధోపాఖ్యానముకూడ యధోచితముగా సత్యవాఙ్మహత్త్వమును వివరించుచున్నది.

"భూతహితంబుగా బలుకుబొంకును సత్య ఫలంబునిచ్చు ద
ద్భూత భయాస్పదంబగు ప్రభూతపుసత్యము బొంకునట్లు ప్రా
ణాతురుడైనచో బరిణయంబునయందును బల్కుబొంకు స
త్యాతిశయంబయంద్రు మహితాత్మక యిట్టివి ధర్మసూక్ష్ములన్." (3-5-62)

అని కేవలము ధర్మసూక్ష్మతయే సత్యవాక్కునకు మూలమైనదని వివరింపబడినది. ఈ పద్యమే 'వారి జాతులందువైవాహికములందు' వంటి ప్రజాదరణపొందిన పద్యములకు మూలమైనది.

మానవునకును, జంతువులకును మౌలికముగా కొన్ని లక్షణములలో భేదమున్నది. మాన వుడు సంఘజీవి. ఈ సంఘమున మానవుడు జీవించవలెనన్నచో నిశ్చేతనుడుగా నుండుట సాధ్యము కాదు. యథాశక్తి కర్మమునాచరించుట మానవుని విధియైయున్నది. కర్మలేనినాడు మానవునకు

సంఘముతో సంబంధము తెగిపోవును. జంతుప్రాయుడగును. మనుష్యనిజీవితమున కర్మకుగల ప్రాముఖ్యము నీకథయం దిట్లు కవి వర్ణించినాడు.

"పురుషుఁడు కర్మాధీనత
నరుగక తనవశమ యనిన నాపదలు రుజల్
మరణంబును నివియేవియుఁ
బొరయక యుండంగ బ్రతుకఁబోలదె చెపుమా" (3-5-69)
"కర్మవశతఁజూవె కలుగుదేహము దేహ
వర్తనంబు కర్మవశతఁ బుట్టు
దేహపాతమైన దేహస్థుఁడగు జీవుఁ
డరుగుఁ గర్మవిహితమైన యెడకు."(3-5-70)

కాశికుడు తపమువై నఖిలాషకలవాడు. అందుచేత ననేకధర్మముల నుపదేశించుచున్న ధర్మవ్యాధునితో

"దేహమున ధాతుసంశ్రయదీప్తుఁడగుచు-వహ్నియెట్లుండుఁ శారీరవాయువులకు నెలవులెయ్యవిఁ యవినాకు నిశ్చయముగఁ జెప్పుమని" కోరినాడు. ఆయోగవిద్యారహస్యములను ధర్మవ్యాధుఁ డిట్లు వివరించెను'

"మూర్ధదేశమునకు వర్తితంబై పర్వు. నాత్మాగ్ని నాభి దదాశ్రయంబు
శిరమునఁ బావకాంతరమునఁ. జరియించుఁ, బ్రాణుండు భూతాత్మభావుఁ డతఁడు
వరుసఁ బ్రాణాపానులిరువురు, నయ్యగ్నివెలిఁగింతు రనవేతవృత్తులగుచు
గదవస్తితలము లాస్పదములుగా, వహ్ని పరిగతుండగుచు నపానుఁడుండు
గడఁగి విణ్మూత్ర నిర్గమకారి యతఁడు, కర్మబలయత్నకారియై కంఠతలము
నందు దానుండు వర్తించు నఖిలదేహ, సంధులందును వ్యానుండు సంచరించు" (3-5-101)

ఇట్టివే అనేకయోగ రహస్యముల నిదే సందర్భమున వివరించెను.

స్థాలీపులాకన్యాయముగా నైనవివరించిన విశేషములే కాక, ధర్మవ్యాధోపాఖ్యానమున నింకను, పతివ్రతామహిమ, బ్రాహ్మణమహత్వము, బ్రహ్మవిద్యాప్రభావము, మాతాపితృభక్తి మహిమ, ఇంద్రియనిగ్రహశక్తి మున్నగు అనేకవిషయములుకలవు. నూటముప్పదియెనిమిది గద్య పద్యములకు సీమితమైన యీచిన్న కథలో నిన్నియంశములను కవిచొప్పించుట చూడ నాశ్చర్యము కలుగకమానదు ఈయంశములు కథాంతర్గతముగానే యున్నవి యనునంశమును నిటవిస్మరించ లేము.

4. నాలుగవవిభాగమున, పురాణములందలి యుదాత్తతను వివరించుటకు కొన్నికథలు చెప్పబడునందర్భము, నుల్లేఖింపబడునట్టి యుపాఖ్యానములనుగురించి వివరించవలసియున్నది. "వరమ

పౌరాణికుల్ బహుపురాణసముచ్చయంబ"ని భారతమును కొనియాడుట యిట్టియనేక యుపాఖ్యానము లకాకరమగుటచేతనే. ఈవిభాగము నందనేక చిన్నకథలున్నవి. వానిలో త్రిమూర్తులలో నెవరిదోయొకటి మహత్వవివరణముండును. దేవహితమునుగురించి చెప్పుట యుండును. ఈకథలనన్నిటిని వేర్కొనుటకును నిటనవకాశములేదు. ఇట్టికథలకు ప్రతినిధిగా కుమారస్వామికథను గ్రహించుట సముచితముగా నుండునని భావించితిని. ఇక నీకథను వివరించి దానియందలి వివిధవిశేషములను వేర్కొందును.

ఆంధ్రమహాభారతములో శల్యపర్వమునందలి ద్వితీయాశ్వాసమున కుమారస్వామి మహిమాభివర్ణనము అనువేరుతో నీకథ వర్ణింపబడియున్నది. ఈకథకు సందర్భ మేమనగా, భారత యుద్ధము ప్రారంభమగు సమయమున బలరాము డచటికివచ్చి శ్రీకృష్ణుడు పాండవులయెడ పక్షపాతియని,విరాటాదిబంధులు వినఁగ పలికెను. "హరియెఱుగని చక్కటియును-బురుషార్థము నాకెఱుంగ బోలునె యాని-ష్ఠురత వినఁజూడఁజాలక-సరస్వతీతీర్థమునకు జనియెడుబుద్ధిన్" (9-2-143)వెడలి పోయెను అట్లువెడలి యుద్ధముచివరన, భీమదుర్యోధనులు ద్వంద్వయుద్ధముచేయునాటికి తిరిగివచ్చెను భీముడును,దుర్యోధనుడుతనశిష్యులేకాబట్టి వారుచేయుయుద్ధమునుచూచుట కాతనికి కుతూహలముకలిగెను అప్పుడుభారతకథవినుచున్న జనమేజయుడు"బలదేవుండు తీర్థయాత్రనిర్వర్తించిన తెఱంగును, భీమసుయోధనుల గదాయుద్ధంబు చెల్లినభంగియు నతనికాలోన నచటికేగుదేర నమకూరినవిధంబును వివరించిచెప్పుమనెను, వైశంపాయనుడు బలరాముని తీర్థయాత్రనువివరించుచు, ప్రభాసతీర్థవర్ణనము, మంణమహాముని మహాత్మ్యాభివర్ణనమును వర్ణించెను.

మహేశ్వరుడు తన వీర్యమును అగ్నియందిడెను. కాని యగ్ని దానివహింపజాలకపోయెను. అత డావిషయమును బ్రహ్మకెఱుకపరచి వానిని గంగాగర్భభూతముగ నొనర్చెను. గంగ, తేజోమయంబైన యాగర్భంబును హిమవత్పర్వతముమీద సముత్సృష్టముచేయగా, కనకమయంబైన శరస్తంభంబున నగ్గినన్నిభుండగు కుమారుండైయొప్పె. అచట చరించుచున్న కృత్తికలు, పుత్రార్థినులై యా బాలుని యెత్తుకొనిరి. విచిత్రముగా నాయార్వురికి చన్నులుచేవెను. అప్పుడద్భుతముగా నాబాలుడు ఆరు ముఖంబులుదాల్చి వారందరి స్తన్యపానము చేసెను. వారాశ్చర్యపడి యాబాలుని నెప్పటియట్ల నునిచిరి. అట్లాకుమారుడు అగ్నిభవుడు, గాంగేయుడు, శరజన్ముడు, కార్తికేయుడు అనంబరగెను. బృహస్పతి యాతనికి జాతకకర్మాద్యనుష్ఠానంబు నిర్వర్తించెను. ఆప్రదేశము స్వర్ణమయమైయుండెను.

ఆకుమారుడు ఉత్తమమనదగియెడు తపము విహారముగాను, ధాత్రిధాత్రిగాను, ధనుర్వేదములు, శ్రుతులు తనను సేవించగాను ప్రవర్ధమానమొందెను. ఒకనాడు మహేశ్వరుడుమాన హితుడై తనపరివారముతో నాబాలుని చూడవచ్చెను. అప్పుడు బ్రహ్మవిష్ణులును, ఇంద్రాది దిక్పాలురును, దేవతాగణముతో నచటికి వచ్చిరి. ఇట్లు వచ్చినవారి కభిముఖముగా నాయోగబలాన్వితుడైన బాలుడు వచ్చుచుండెను. అట్టి సమయమున శివుడు " ఉమయు నగ్నియు గంగయునుండ నన్ను-గారవంబున నధికునిఁగాఁదలంచి-చక్కనాపాలి కేతెంచు నొక్కవీఁడు-సంభృతస్నేహభక్తి

విస్రంభుఁడగుచు" (9-2-179)అని భావించెను. మహేశ్వరుడేకాదు. ఉమ,అగ్ని, గంగకూడ నిట్లే భావించిరి. వారి భావములను దివ్యబోధమున కన్నవాడగుటచేత నబ్బాలుడు తనయోగకౌశల్యమును ప్రదర్శించి మూర్తిచతుష్టయమునుదాల్చి యన్నలుపురుయొద్దకు నేకకాలమున జనెను. వారు అద్భుతమగ్నమానసులైరి. తరువాత ఒక రూపమును ధరించి నిలిచెను.

అప్పుడు శివుడు, గంగ, ఉమ, అగ్ని, బ్రహ్మానుచేరి గుణవంతుడైన యాకుమారునికి యోగ్యమైన పదమును ప్రసాదింపుమని ప్రార్థించిరి. దేవహితమును కోరెడువాడు కాబట్టి. కుమారుని దెవసేనకు పతిగా నియమించి యాతని శక్రవరుణాదులకు నప్పగించెను. దేవతలాతని నాయున్నతపదవి నభిషేకించుటకు సంకల్పించిరి. హిమవంతుడు సకలరత్నమయమైన దివ్యపీఠము వెట్టెను. కుమారుని యాపీఠమున నునిచి బృహస్పతి హోమకార్యమును నిర్వర్తించెను. త్రిమూర్త్యాదులు సరస్వతీజలముచేత నాతని నభిషేకించిరి. గంధర్వాదులు నృత్యగానములు గావించిరి. అభిషేకానంతరము వివిధదేవతాధిపతులు మహావీరులైన సైనికులను నాతని కప్పగించిరి. మహేశ్వరుడు ధ్వజమును, ఇంద్రుడు శక్తిని, విష్ణుమూర్తి వనమాలికను, పార్వతి నిత్యనూతనమైన వస్త్రమును, గంగ ఉజ్వలసుధామయ కమండలువును, బృహస్పతి దీప్తదండమును, గరుత్మంతుడు వాహనముగానుండు మయూరమును, వరుణుడు తామ్రచూడమును, కుబేరుడు దర్పితచ్ఛాగమును, బ్రహ్మ కృష్ణాజినమును, శత్రువిజయశక్తిని యాతనికి సమర్పించిరి. ఆ షణ్ముఖునకు రాక్షసనాశనము చేయు సామర్థ్యము కలుగవలెనని భూతమయమగు మహాసైన్యము నిచ్చెను. ఇంద్రాదులు పరివేష్టించి యుండగా నామహాసేనానాయకుడు దేవతలకు, మీశత్రు లెవరైనను పరిమార్తునని వరమును ప్రసాదించెను. త్రిమూర్తులు వారివారి స్థానముల కరిగిరి.

తరువాత తారకు డనురాక్షసునివలన దేవతలు బాధనొందుచున్నారనితెలిసి తనసైన్యముతో షణ్ముఖుడు ఆరాక్షసునిపైదండెత్తెను. ఆరెండుసైన్యములకు భీకరయుద్ధము సంభవించెను. కుమారుడు శక్తినిధరించి యనేకరాక్షసవీరులను సంహరించెను, చివరకాశక్తిచేత తారకాసురుడు మడిసెను. తరువాత బలికుమారుడగు బాణుని,యాతనిదుశ్చర్యలకు గినిసి నిహతుజేసెను. దేవతలు పుష్పవృష్టి కురిపించిరి. అచట ప్రతిష్ఠితుడైన కుమారుని బలదేవుడు ప్రదక్షిణ ప్రణామంబు లాచచరించి కృతార్థుడయ్యెను.

ప్రధానకథయగు మహాభారతమున భీమదుర్యోధనుల గదాయుద్ధము ప్రముఖమైనదియు, అంత్యమైనదియునైనది. ఆఘట్టము జరుగుబోవుసందర్భమున కవి యీపౌరాణికోపకథను కూర్చినాడు. ఇట్లుచేయుటచేత ముఖ్యకథాగమనమున కాటంక మేర్పడినదని చెప్పవలనుపడదు. ఎందుచేతననగా, జరగబోవు ద్వంద్వయుద్ధమును చూచుటకు బలదేవుడుకూడ వచ్చినాడు. ఆతడు ఆవీరద్వయమునకు గదావిద్యయందు గురుత్వమును వహించినట్టివాడు. అట్టిమహానీయు డింతకాలమేమిచేసెను అని జనమేజయు డడుగుటలో నాశ్చర్యములేదు.ఆజనమేజయుని యుత్కంఠతీర్చుటకే వైశంపాయను డీకథను చెప్పియున్నాడు.

కుమారస్వామికథ యెందులకు నిటవచ్చినది? యనుప్రశ్నమునకుసమాధానము చెప్పవలసియున్నది. బలరాముడు భారతయుద్ధసమయమున అనేకపుణ్యతీర్థములనుసేవించుచు సోమతీర్థము

నకు వెడలినాడు. ఆప్రదేశమునందే యనిమిషులు షణ్ముఖనకు నిర్జరసేనాధిపత్యంబునకు నభిషే కంబుసేసిరి అతడు తారకాదులైన యసురులం దెగటార్చెను ఇట్లుచెప్పి వైశంపాయనుడు 'అతనిజన నాదివృత్తాంతము కౌరవంశజాతుండవగునీకు వినదగుజెప్పెద నాకర్ణింపుమనియు జనమేజయునితో చెప్పియున్నాడు. ఇట్లుచెప్పుటవలన నీకథకుచక్కని సందర్భశుద్ధి యేర్పడినదనుటలో సందేహము లేదు.

దేవహితమునుగురించి భారతము పలుసార్లు నడువుచునేయున్నది. ఆవిశేషమును కథారూప మున చెప్పుటకుకూడ పౌరాణికమైన కుమారస్వామిజన్మము,అతడు తారకునిసంహరించుట మొద లగు వృత్తాంతము లాలంబనమైనవి ఇట్లుచూడగా దేవహితమను ముఖ్యాశయ మీకథవలన కొంత వరకు నెరవేరినది.

మహాభారతము కేవలము విష్ణుమహాత్మ్యమునుగాని, కేవలము శివమహాత్మ్యముగాని బోధించు గ్రంథముకాదు. అవకాశమేర్పడినప్పుడు కేశవుని దుష్టశిక్షణము. శిష్టరక్షణమును వర్ణించిచెప్పును అట్లే సందర్భమువచ్చినప్పుడు మహేశ్వరుని మహిమాభివర్ణనము చేయును. అందుచేతనే యీగ్రం థము సర్వజనాదరణీయమైనది. శైవసంప్రదాయపరంపరయందు కుమారస్వామికి విశేషప్రాము ఖ్యమున్నది. ఆప్రాముఖ్యమును సందర్భమునుబట్టి వర్ణించుటనుకూడ నుచితముగాభావించి, కవి యీచిన్న పౌరాణిక కథకు మహాభారతమున స్థానము కలిగించియున్నాడు. ఇట్టి కథలవలన మహా భారతము శివకేశవుల యభేద్యమును నిరూపించి, యద్వైత సిద్ధాంతమును ప్రతిపాదించునట్టిదిగాను నున్నది.

5. వేదోక్తమయిన యజ్ఞయాగాదికర్మల మహత్వము పంచమవేద మనబరగిన మహాభారత మున ప్రసక్తానుప్రసక్తముగా వచ్చుచునే యుండును. స్వయముగా యుధిష్ఠిరుడే యుద్ధమునకు పూర్వము రాజసూయము, యుద్ధమునకుతరువాత నశ్వమేధమును నాచరించియున్నాడు రాజులిట్టి వేదవిహితయజ్ఞాదికముల నాచరించుట నాటి సంప్రదాయము ఈరెండుయజ్ఞములకును ప్రధానభారత కథతోప్రత్యక్షసంబంధమున్నది. ఇవికాక ఉపఖ్యానములందును, వేదములందుచెప్పబడిన యజ్ఞయా గాదుల ప్రశంసలు చేయబడియున్నవి. ఒకవిషయమును కథాపూర్వముగా ప్రతిపాదించి వివరించు టకు మహాభారతరచయితలకు ఇష్టమయిన విషయము. ఈసందర్భమున అగస్త్యమహర్షి యాచరిం చిన ద్వాదశవార్షికయజ్ఞమునకు సంబధించిన చిన్నకథ చెప్పవలసియుండును

"జన్నంబునందు రాజన్యులు దపమున, మునిజనంబులుశాంతినఘ విప్రు
లానక్తులగుదు రట్లగుటఁగాదే పల్వ, రవసీశ్వరులు దొల్లి యాగక్రతుల
నతులకీర్తి నను సద్గతులనుబడిసిరి ధర్మనందనుండత్యుదాత్త భంగిఁ
దొంటి భూనాథులకంటె సత్యమునను శౌచమునను భక్తిశ్రద్ధసీగి
నతిశయిల్లె వేదవ్యాసుఁడాదిగాగ-గలుగు నార్యజనులచిత్తములకు నెక్కి
నమరవల్లభుచంద మందముగఁజేసె- నశ్వమేధంబు మెచ్చులకాకరముగ"

మహాభారతమునకు శ్రోతగానున్న జయమేజయమహారాజు పలికిన యీవాక్యములను చూడగా నాటిరాజన్యులకును, ప్రజలకును యజ్ఞయాగాదులయందెంతటి దృఢవిశ్వాసముండెనో స్పష్ట

మగును. ఈయజ్ఞములందును రెండువిధములున్నవి. హింసాయుతమై పశువిశసనముచేయు యజ్ఞము మొదటివిధమునకు చెందినది. అహింసాత్మకమై ధాన్యాదికములనే యజనసాధనములుగా నుపయోగించిచేయునట్టిది రెండవిధమునకు చెందినది. ఈరెంటియందును, అహింసాత్మకమైన యజ్ఞమే యుత్తమ మైనదనువిషయమును మహాభారతము ప్రతిపాదిచుచున్నది. ఆ విషయమును నిరూపించుటకే అగస్త్యుని ద్వాదశవార్షికయజ్ఞ కథ యుల్లేఖిత మైనది. ఆ కథ యిట్టుండును.

అగస్త్యమహర్షి ద్వాదశవార్షికయజ్ఞమును ప్రారంభించి చేయదొడంగెను. ఈయజ్ఞము పశువిశసనములేనిది. అహింసాత్మకము. ఈ యధ్వరమునకు దివ్యానుభావముగలయట్టి మును లనేకులు ఋత్విజులుగానుండి అఖలతంత్రముల నాచరించుచుండిరి. అట్టిసమయమునందు ఇంద్రుడు వర్షములుపడనీయలేదు.తత్ఫలితముగా ఓషధులు వికలత్వమునుపొందెను. అగస్త్యుడారించవలసియున్న యన్నదానవిధు లెట్లుచెల్లునోయని యటచేరినమునిసంఘములు విచారించుచుండిరి అందును అగస్త్యుడు ద్వాదశవార్షికంబైన దీక్షావిశేషము నొందినవాడు ధర్మమార్గాగతం బైన ద్రవ్యంబుదక్క నొందు వినియోగింపడు. వానయుఁ గురియుటలేదు.అని వారు తమలోతాము మాట్లాడుకొనుచు వ్యాకులపడుచుండిరి. వీరి యీమాటలు అగస్త్యునిచెవిని బడెను ఆత డిట్లు వారితో పలికెను."న్యాయమును పరికించి, యజ్ఞమునకు భంగముకలిగించక, ఇంద్రుఁడు మేఘముల నాజ్ఞాపించి వృష్టికలిగించెనా మంచిది. లేదా నేనే స్వయముగా అమరేంద్రుని పదవినివహించి, వర్షమునుగురిపించి యీలోకమును రక్షింతును. మీరు విచారించ నవసరములేదు. అట్లు కాదేని, మూడులోకములందున్న బహుళోదార ద్రవ్యకోటులున్న యునికి పీపాదముల పరిసరమునకుఁ దేదొరకొనునశ్రమమునఁ దెచ్చెదను. అంత చేయవలయునా యన్ని మీరు నండేహించినచో ఉత్తరకురుభూములు సమృద్ధిగా ఫలించియున్నవి. సంకల్పమాత్రమున నటునుండి యాగకాలమునకు ధాన్యములిచ్చుటకు వచ్చును. నేను నిర్మలబీజ హవిస్తత్రము చేయగా జగతి వఱపులంజెడునే? జన్నము విఘ్నపడునె? మీరు విచారించనక్కర లేదు''ఇది విన్న మును లిట్లనిరి. "అగస్త్యా! నీవు ధర్మాగతి సంసిద్ధవస్తుదాయివి. నీకు నీ నిరవద్యతపము వ్యయముచేయుట యెందులకు? వానవునివై కినుకవహించి యఖిలజగద్ధన మాచరించుటయెందులకు? ఉత్తరకురుభూముల ధాన్యములెందులకు? నన్మాన్యబీజహుతముఁదు ఫలేచ్ఛ యోజంపనేల? మాకొరకు సీచిత్తమిన్ని విధముల బారినదికాదా! నీమనస్సును నిశ్చింతచేసికొని సుఖముండుము మేముమాచేసినట్టి సుకృతములచేత సులభముగా వలయు నాహారములదెచ్చికొందుము.''

ఇట్లు వారుమాట్లాడుకొనుచుండగనే, ఇంద్రుడు సమృద్ధిగా వర్షము కురియుడని మేఘములనాజ్ఞాపించి, సువృష్టిని కలిగించెను. తాను స్వయముగా నగస్త్యునిదర్శించి వినయముతో తనను కావుమని వేడుకొనెను అగస్త్యుడు తనకు విధేయుడైన యింద్రుని గారవించి, యధావిధిగా గౌరవాదికములు గావించి, శాంతిసద్వచనలీల ప్రమోదమొనర్చి, యాతనిని దేవపురికి వీడ్కొలిపెను.లోకము సంతసమందెను. జన్నము నిర్విఘ్నముగా కొనసాగెను. యాగాంతమున మునులు అగస్త్యుని యర్చనముల తృప్తులై తమతమ యావాసములకు వెడలిరి. 'ఇవ్విధంబు నహింసారహితంబుగా మహితయాగంబు సుప్రయోగంబుచేసి యగస్త్యుడు పరమప్రశస్తి నుజ్జ్వలుండై వెలింగెం గావున ధర్మమారాగతద్రవ్య కృతంబై తపోమయంబైన యజ్ఞంబు ప్రాజ్ఞమనోజ్ఞంబై వెలయు'.

ఈ చిన్నకథయందు ద్వాదశవార్షికయజ్ఞమహత్త్వము ప్రధానాంశమని వేరుగాచెప్పవలేదు. కాని యిందలియగస్త్యుడు, ఇంద్రుడువారివారి స్వభావములనుప్రదర్శించి కథను రమ్యమొనర్చిరి. అగస్త్యుడు గొప్ప తపశ్శక్తికలవాడు. అతడుచెప్పిన యసాధ్యమైన పనులనన్నిటిని చేయసమర్థుడు. అందును యజ్ఞవిషయముకాబట్టి యెట్టిసాహసమునకును వెనుకాడని ధీరుడు. కాని, తపోమూర్తి, సౌమ్యస్వభావుడుకాబట్టి క్షమాశక్తియు సమృద్ధిగాకలవాడు. అందుచేతనే వినయముతో తన్ను దర్శించుటకు వచ్చిన ఇంద్రుని సహనముతో క్షమించి తనసౌమ్యస్వభావమును, సహనశీలత్వమును ప్రదర్శించినాడు.ఇట్టి యున్నతగుణములనుకలిగిన యగస్త్యు డీచిన్నకథయందు కథానాయకు డైనాడు.

ఇంద్రుడు రజోగుణప్రధానుడు. అగస్త్యుని ద్వాదశవార్షికయజ్ఞమున పశుబలి జరుగలేదని కినుకవహించి అనావృష్టిచే సంచలనము కలిగించినాడు. యజ్ఞకర్తకును, అచ్చట చేరిన మునులకును కొంతవ్యాకులత్వమును కలిగించెను.కాని యింద్రుడు, మూర్ఖుడుకాడు. అగస్త్యమహర్షి శక్తిసామర్థ్యములు చక్కగా తెలిసినవాడు. సంకల్పమాత్రమున నాత డేవనియైనను సాధించునని యాతనికి తెలియును. అందుచేతనే యజ్ఞభంగము జరుగకుండునట్లు సువృష్టికురిపించినాడు.ఇట్లుచేయుటయందు ఇంద్రుని మంచితనమునకన్న, అగస్త్యుని మహిమనే ప్రాధాన్య మధికము. ఈవిధముగా ఇంద్రుని యందు ప్రతినాయకున కుండవలసిన లక్షణములన్నియు నిక్షిప్తములైనవి. ఇట్లీ చిన్నకథయందు నాయక ప్రతినాయక సంఘర్షణ మేర్పడుటయు, ప్రతినాయకుడు నాయకునకు చివరను విధేయుడగుటయు ననువృత్తము సంఘటిల్లినది. కథలోని శిల్పలక్షణమిది. ఈలక్షణము కథను ప్రసన్నము చేసినది.

యజ్ఞమహిమాభివర్ణన మీకథలోని ప్రధానాంశముకాబట్టి,సందర్భానుసారముగా'ధర్మమార్గగత ద్రవ్యకృతంబై తపోమయం బను యజ్ఞంబు ప్రాజ్ఞజనమనోజ్ఞంబై వెలయు, వంటి మాటలను చేర్చి కథకు ప్రయోజనమును సమకూర్చినాడు కవి. ఈ యుపాఖ్యానము అశ్వమేధపర్వమున చతుర్థాశ్వాసమున నున్నది.

వైవిధాగములందు పేర్కొనబడిన ఉపాఖ్యానములేకాక, మహాభారతమునందు, అనేక సందర్భములలో ననేకకథలు వర్ణింపబడియున్నవి. వాటినన్నిటినిగురించి చెప్పుట సాధ్యముకాదు కాబట్టి. స్థూలముగా నీ విభాగములలో చేరువానిని మాత్రమే ముచ్చటించితిని. నేను గ్రహించిన కథలలో పశుపక్ష్యాదులు పాత్రలుగానున్నవానిని- నాడీజంఘోపాఖ్యానము, భీష్ముడు చెప్పిన వృద్ధహంసకథ వంటివి గ్రహించలేదు. ఈ కథలన్నియు ముఖ్యముగా లోకనీతికి చెందినట్టివి. ఇవి యేదో యొక రూపమున తరువాత వెలువడిన పంచతంత్ర హితోపదేశములందు చోటుచేసికొన్నవి. అట్టివానిని గురించి చెప్పుట మరియొకగ్రంథమే యగును.

ఈ పరిశీలనమున ముఖ్యవిషయ మొక్కటిచెప్పి ముగింతును.ఈయుపాఖ్యానములం దేదియు నిష్ప్రయోజనముగా కాన్పించదు. ప్రధానకథతో నేదియో యొకవిధమైన సంబంధమునుకలిగియే యుండును. ఈకథలన్నియు ప్రధానకథారమ్యతకు పోషకములుగానే యున్నవి. కాని, కథాగమనమునకు విఘాతమును కలిగించునట్టివికావు. అందుచేత మహాభారతమునందలి ప్రధానేతివృత్తమునకు గల ప్రాధాన్యము, ఉపాఖ్యానములకును గలదన్నచో అతిశయోక్తిగా భావించ నవసరములేదు.

—ఎం. కులశేఖరరావు

'ఆమలినతారకాసముదంబులనెన్నను,
సర్వవేదశాస్త్రముల యశేషపారము ముదంబునఁ బుద్ధి
బాహువిక్రమమున దుర్గమార్ధజలగౌరవభారతభారతీసముద్రము
దటియంగ నీదనువిధాత్మనకైనను నేరఁబోలునే'

అని నన్నయగారు పరమ వినయసూచకముగా నేషణాన ఈ మాటలు రాజరాజనరేంద్రునితో అన్నారోగాని, భారత భారతీ సముద్రము దటియంగ నీదు విషయమున, చిత్రముగా ఆయన యందే పర్యవసించినవి. భారతకావ్యము నాయన మొదలుపెట్టనయితేపెట్టినారుగాని, ఆ కావ్యము మాత్రమాయనచేతులలోపూర్తిగాలేదు.ఆయనతరువాత దాదాపువందఏబదిసంవత్సరములకు భారతము మొత్తమున ఆరింటఅయిదువంతులభాగమును తిక్కనగారు రచించినను,ఆతరువాత దాదాపుమరి ఏబది సంవత్సరములకు ఎఱ్ఱనగారి వలనగాని భారతము సమగ్రముకాలేదు. ఎఱ్ఱనగారు రచించిన భాగము భారతము మొత్తము మీద చాల తక్కువ. నన్నయ, ఎఱ్ఱనల రచన మొత్తము కలిసినగాని భారతము మొత్తమున ఆరింట నొకవంతుగాదు. ఏది యెట్లైయినను తెలుగున భారతము సమగ్రమగుటకు ఐదులు పదులుగాదు. వందలసంవత్సములు జరిగినవి ఈ కవిత్రయము భారతము మొత్తమున నెరపిన ఛందఃప్రయోగమును-ఒక్క ఛందఃప్రయోగమును గూర్చికాదు,మరి యేయంశమును గూర్చి చెప్పుకొనవలెనన్నను ఈదీర్ఘమయిన కాలవ్యవధానమును గమనించవలసి యుండును ఈకావ్యమును ప్రారంభించిన నన్నయగారినాటికి తెలుగునకావ్యరచనజరగలేదు.తెలుగు కావ్యరచనారీతికి మార్గదర్శియైనమహర్షిఆయన అందుకే తెలుగువారికి ఆయనరెండవవాల్మీకి;ఒకవిధముగా చెప్పినచో, తెలుగుపద్యవిద్యకునాద్యుడు. కాని ఎఱ్ఱనగారినాటికి,ఈమధ్యకాలమున కావ్యరచన చాలాజరిగినది.అయినను ఒకచిత్ర మేమనగా, ఎఱ్ఱనగారు మిగిలినయంశములం దెట్లున్నను, ఛందఃప్రయోగవిషయమున అచ్చముగా నన్నయగారేయన్నట్లు భారతారణ్యపర్వశేషమును పూరించినారు. ఎఱ్ఱనగారుధీరవిచారుడు: అందువలననే, 'తత్క్రవిచారీతియుగొంతదోప, తద్రచనయకా,నారణ్యపర్వ శేషముపూరించినారు. 'తద్రచనయకా, నన్నది ఛందఃప్రయోగ విషయమున పూర్తిగాసార్థకము. 'స్రగ్విణి, యన్నయొక్క విశేష వృత్తమును. అదియు ఆశ్వాసాంతమున దప్ప, నన్నయగారుపయోగించని విశేషవృత్తమును దేనిని ఎఱ్ఱనఉపయోగించలేదు. అంతేకాదు నన్నయగారి తరువాత తనవరకు ఎవరును, దేశికవుల మనుకొన్నవారును కూడ ప్రయోగించని అక్కర పద్యములను, నన్నయగారుపయోగించినారన్న కారణముననే భారతారణ్యపర్వశేషమున నుపయోగించినా రెఱ్ఱన గారు. ఒక్క మధ్యాక్కరయందు యతిస్థానమును ఒకగణము ముందుకులాగుట యన్నది తప్ప మరియే పద్యమందును ఏమార్పును చేయలేదు. సీసపద్యమందు నన్నయగారు యతి, ప్రాసయతి

ప్రయోగముల విషయమున అనుసరించిన నియమములనే తప్పక యనుసరించినారు. తేటగీతి, ఆట వెలదుల యందును, యతి, ప్రాసయతి ప్రయోగమున నన్నయగారి నియమములను దాటలేదు. ఈ విధముగా పరిశీలించినచో. 'తద్రచనయకా' - ననగా, నన్నయగారి రచనగానే, ఎఱ్ఱనగారు భారతారణ్యపర్వశేషమును పూరించినారు కాగా, కవిత్రయభారతమున ఛందఃప్రయోగ పరిశీలన మనగా, ప్రధానముగా నన్నయ, తిక్కనల పరిశీలనమే యని ఒకవిధముగా చెప్పవచ్చును. అయితే నన్నయ తిక్కనల నడిమికాలముకూడ తక్కువయేమియు గాదుమరి. నన్నయగారే ఛందోమయ మైన తెలుగు కావ్యరచనకాద్యుడు. ఆయన వేసిన. మార్గమువందే తనప్రతిభ వెలయించిన మనీషి తిక్కనగారు. అందువలన మొదట తెలుగులో ఛందఃప్రయోగము విషయమున నన్నయగారు ఏరీతిని అవలంబించినది పరిశీలించుట యవసరము

ఇక్కడ నొక యంశము చెప్పుకొనవలసి యున్నది. సంగీతమందు వ్యాప్తియందున్న మార్గ-దేశి యన్న పద్ధతులను కన్నడులు సాహిత్యమునందును ప్రవేశ పెట్టినారు. ఆ ప్రవేశంపును గమనించి నన్నెచోడుడు, పాలకురికిసోమనాథుడు మొదలయినవారు తెలుగునందును వాటిని ప్రస్తావించినారు. వారు ఆ ప్రస్తావన ఏ ఉద్దేశముతో చేసినది, చేసినదానిని ఎంతవరకు అనుసరించి నది అట్లుండగా, ఈనాటికిని మార్గదేశి విషయ మొక వివాదాంశముగానే యున్నది. స్థూలముగా చెప్పికొన్నచో, సాహిత్యమునకు సంబంధించిన ఇతరాంశముల విషయ మందెట్లున్నను, ఛందస్సు నకు సంబంధించినంతవరకు, మార్గచ్ఛందస్సు లనగా సంస్కృతమునకు సంబంధించినవని, దేశిచ్ఛందస్సులనగా దేశీయ, (ప్రాంతీయ) మైనభాష తెలుగుఛందస్సు లని చెప్పుకొనవచ్చును. నన్నయగారు ఈమార్గ-దేశియన్న పద్ధతులను భావించినది, లేనిది ఖచ్చితముగా చెప్పుటకు వీలు లేకున్నను, నన్నయగారు తాము రచించిన భారతభాగమునందు మాత్రము సంస్కృతీయ, దేశీయచ్ఛందస్సులను రెండు విభాగములకు చెందినవాటిని ప్రయోగించినారు. ఈ రెండింటిలో సంస్కృతీయములయిన ఛందస్సులను ప్రయోగించుటలో ప్రదర్శించిన తీరు మొదట గమనించ వలయును.

నన్నయగారి కన్న ముందే తెలుగులో సంస్కృతీయ వృత్తములు రెండు ప్రవేశించినవి. ప్రవేశించిన వనుటకు క్రీ శ. 1000 ప్రాంతమున విరియాల కామసాని వేయించిన గూడూరు శాసనము ప్రమాణము. ఈ శాసనమందు మూడు చంపకమాలాపద్యములు, రెండు ఉత్పలమాలా పద్యములు ఉన్నవి. అయితే, ఈ రెండింటికి సంస్కృతమున ప్రయోగము దాదాపుగా లేదన వచ్చును ఎనిమిది, తొమ్మిది శతాబ్దములకు చెందిన రాజశేఖరాదులు కొందరు కొంతవరకు చంప కోత్పలమాలలను సంస్కృతమునందు ప్రయోగించిరనగా, దానికి, వారికి ముందే కన్నడమున ఈ పద్యములకున్న ప్రయోగపు విరివియొక్క ప్రభావము కారణము కావచ్చును. ఇదిట్లుండగా, కన్నడమున పై రెంటితోబాటు మత్తేభ-శార్దూల విక్రీడితములకును, స్రగ్ధరా మహాస్రగ్ధరలకును విరివిగా ప్రయోగమున్నది. ఈ ఆరింటికి కన్నడము 'ఖ్యాతవృత్తము' లని వ్యవహారము. అనగా వీటికి బహుళ ప్రయోగ మున్నదన్నమాట. మరి తెలుగునందు నన్నయగారికి ముందు మత్తేభ శార్దూల విక్రీడితములకు, స్రగ్ధరామహాస్రగ్ధరలకు ప్రయోగమున్నదనుటకు ప్రమాణము కనిపించదు.

కాగా, ఆయనయే వీటిని తెలుగులో మొదట ప్రయోగించి రనవలసియున్నది. ఇక్కడ గమనించవలసిన యొకయంశమున్నది. "ఖ్యాతవృత్తము" లారింటిలో శార్దూలవిక్రీడిత, ప్రసగ్ధరామహాప్రసగ్ధరలకు సంస్కృతమున విరివిగా ప్రయోగమున్నది. మత్తేభవిక్రీడితమునకు చాలతక్కువ. చంపకోత్పల విషయమువైన చెప్పబడినది. అయితే ఈ ఆరింటిలో సంస్కృతమునందు విశేష ప్రచారము లేని వాటినే తెలుగునందు పరిచురములు చేయదలచినట్లు, ఆయోపయ్యములు నన్నయగారు ప్రయోగించిన రీతిని బట్టి చెప్పవచ్చును ఆయన తనరచన మొత్తముమీద సగ్ధర నొకమారు, మహాసగ్ధరను రెండు మారులే ఉపయోగించినారు. శార్దూలవిక్రీడితమును 1· మార్లు ప్రయోగించినారు. మరి మత్తేభవిక్రీడితమును 61. కాగా చంపకమును 210 మారులు, ఉత్పలమును 184 మారులు ప్రయోగించినారు. దీనిని చూడగా, నన్నయగారు చంపకోత్పల, మత్తేభవిక్రీడితములనే ప్రచుర వృత్తములుగా చేయదలచినట్లు కన్పించును. ఈ మూడింటికిని సంస్కృతమున నేవిధమైన ప్రయోగమున్నదో చెప్పనేబడినది. శార్దూలవిక్రీడితము కన్న అధికముగా నన్నయగారు మత్తకోకిల, తరళములను (26-25) ఎక్కువ మార్లు ప్రయోగించుటచూడగా, వాటిని ప్రచురవృత్తములను చేయదలచినట్లు కన్పించును. ఈ రెండు కూడ, సంస్కృతమున అప్రసిద్ధములే. అయితే తరువాతి నన్నెచోడ, తిక్కన, ఎఱ్ఱనలు ఈ రెంటిని తక్కువగా ప్రయోగించుటచే, సహజముగా మత్తేభవిక్రీడితముతో, శార్దూలవిక్రీడితమున కున్న దగ్గరి సంబంధముచే శార్దూలవిక్రీడితమువై కొంత మొగ్గు హెచ్చయి, అది చంపకాదులవలె, మత్తేభవిక్రీడితమువలె ప్రచురమైనది. శార్దూలవిక్రీడిత పాదమందలి యాదిగురువు, రెండులఘువులయినచో మత్తేభవిక్రీడితము గదా! కాగా కవితగ్రియము తరువాత చంపకోత్పల-మత్తేభ శార్దూలములు తెలుగునందు ప్రచుర వృత్తములయినవి. వీటికే సామాన్యవృత్తములు, లేక పద్యములని వ్యవహారము.

ఇప్పటికి ప్రస్తావింపబడిన వృత్తములు గాక మరి 14 వృత్తములు నన్నయగారిచే ప్రయోగింపబడినవి. వీటిలో ఒక్కొక్క మారుపయోగింపబడినవి ఎనిమిది. రెండేసిమార్లు పయోగింపబడినవి మూడు. ఇకమాలిని ఏడు మార్లు. పృథ్వి ఐదుమార్లు, వసంతతిలక మూడు మార్లు ప్రయోగింపబడినది. (వివరములకు ఈ వ్యాసానుబంధము చూడవలెను). పరిశీలించినచో మాలిని, పృథ్వి వంటియే రెండు మూడో తప్ప మిగిలినవన్నియు సంస్కృతమున అప్రసిద్ధములే. కావున సంస్కృతమందు అప్రసిద్ధమైన వాటినే తెలుగునందుపయోగించుట నన్నయగారి రీతియని చెప్పవచ్చును.

ఇదిట్లుండగా, ఈయీవృత్తములనే నన్నయగారు తెలుగున కెన్నుకొనుటలో ప్రత్యేకత ఏమిటన్నదియు కొంత విచారించవలసియున్నది.

ఈ పద్యముల నడకలను గమనించినచో వీటియందు కొంచమెక్కువ తక్కువగా దేశీయచ్ఛందస్సుల నడకలు భాసించుచుండును. రగడలన్నవి విదేశీయచ్ఛందస్సులు. వీటియందు మాత్రాసంఖ్యకు, లేదా మాత్రాసంఖ్యగణములకు ప్రాధాన్యము. 3,4,5మాత్రాసంఖ్యగలగణములు,ఒక్కొక్క

పాదమున నాల్గేసి, లేదా ఎనిమిదేసియుండుటవలన ఆరువిధములయిన రగడభేదములేర్పడును. ఏడేసి (3+4) మాత్రలగణములు పాదమునకురెండేసి, లేదా నాల్గేసియుండుటవలన రెండువిధముల రగడలు ఏర్పడును. ఈవిధముగా ఎనిమిదిరగడ భేదములు. ఈరగడభేదముల నడకలు నన్నయగారు ప్రయోగించిన వృత్తములలోనెట్లు కొంచెమించుమించుగానమరునో ఉదాహరణములకు కొన్నిచూడవచ్చును. 'మానిని'యన్న విశేషవృత్తమున్నది. దీనికి ప్రతిపాదమున ఏడు భగణములు, చివరనొకగురువుండును భగణము చతుర్మాత్రకగణము.కాగా చతుర్మాత్రకగణములు పాదమున కెనిమిదేసియుండు రగడభేదము (హరిగతి)నకు 'మానిని' నడక సన్నిహితముగా నుండును.

ఉదా:-

"తమ్ములు దానును ధర్మత నూజుఁడు తత్ష సంభృత సంభ్రము డై" (1-8-91),
4 4 4 4 4 4 4 2

చివర మరిరెండు లఘువులుగాని, మరొకగురువుగాని యున్నచో నిది పూర్తిగా హరిగతియే యయ్యెడిది. ఈవిధముగ, మానినిమాదిరిగానే, 'కవిరాజవిరాజితము, గూడ హరిగతిరగడ గమనము గలదే 'మానిని'యొక్క పాదాదిగురువు రెండులఘువులయినచో, కవిరాజవిరాజితమగును అందువలన ఈరెండిటికి గమనములో మార్పుండదు. మరి 'లయగ్రాహి'యున్నది. ఇది పంచమాత్రకగణములు పాదమున కెనిమిదేసియుండు రగడభేదము (విజయభద్ర)నకు సరిపోవును. కాకపోయిన, చివరకొక మాత్ర తగ్గును.

ఉదా:-

'చందనత మాలలత లందునగ రుద్రుమము
5 5 5 5

లందుగద జీవనము లందులన లీమా (1-5-139)
5 5 5 4

చివరి నాల్గుమాత్రలకు మరొకటి చేరినచో రగడసంపూర్ణమయ్యెడిది. ఇక 'మత్తకోకిల' యన్నది ఏడేసి మాత్రలగణములు పాదమునకు నాలుగేసియుండు రగడభేదము (హరిగణతి) నకు సరిపోవును. కాని మత్తకోకిల చివర హరిణగతి కన్న రెండుమాత్రలు తగ్గును.

ఉదా:—

'ధారుణిధర ధర్మత త్త్వని ధానదానవ దరసం' (2-1-276)
7 (3+4) 7 (3+4) 7 (3+4) 5 (3+2)

తరళముకూడనిట్టిదే. మత్తకోకిల పాదారి గురువు రెండులఘువులయినచో తరళమగును కావున నీరెంటికి గతిభేదము గలదు. ఇట్లే ఎనిమిదిమాత్రల (3+3+2) గణములు పాదమునకు రెండేసియున్న పద్యములు రథోద్ధతము, తోటకము. స్వాగతము. ఈచూపినవన్నియు స్థాలీపులాక న్యాయముగనే పరిశీలించినచో చాలావరకు నీవిధమైనవే. అయితే మాత్రాసంఖ్యాగణములవలె,

వైపద్యమునందలి అక్షరగణములు గురు లఘు క్రమమందువై విధ్యమును సమమాత్రాసంఖ్యతో కలిగియుండలేవు. కారణ మీ గణములే వీటికి నియతమగుట. అందువలన వాటిలోని వై విధ్యము వీటి యందు రాకున్నను, ఒకే నియతగమనము వీటియందుండును. ఈ విధముగా గమనించినచో దేశీయచ్ఛందస్సుల గమనస్ఫూర్తి యున్న వృత్తమునే నన్నయగారు తెలుగునకనువని యెన్నిక చేసినారని చెప్పవచ్చును

విశేషవృత్తములను ప్రయోగించుటలో నన్నయగారుచూపిన ఈదారినే తిక్కనగారును అనుసరించినారని చెప్పవచ్చును.నన్నయగారు ప్రయోగించిన విశేషవృత్తములలో పదునాల్గింటిని తిక్కనగారుపయోగించినారు. అంతేగాక క్రొత్తగా మరి 24వృత్తముల నుపయోగించినారు. వీటిలో పలు వృత్తములందు రగడల గమనస్ఫూరి యున్నది. దోదక, తోటకతోదకములు చతుర్మాత్రాగణములు పాదమునకు నాల్గుగా సాగు మధురగతి రగడవంటివి. ప్రగ్విణి ఇదివరకుచెప్పిన రథోద్ధతమువంటిది 'ప్రహరణకవిత'యు నిట్టిదే. 'పణవము' నిట్టిదే. 'మణిగణనికరము' గూడ మధురగతియే. లయ విభాతి వైనచెప్పిన లయగ్రాహి నడక గలది. 'మంజులభాషిణి'యన్నవృత్తము అచ్చముగా ద్విపద వలె సాగును.

ఉదా:-

'ధనమంత యుంబొలియ దారుణం బుగా (11-1-63)

చివరి గురువు రెండులఘువు లయినచో మూడింద్రగణములు ఒకసూర్యగణముగానుండును. 'యుంబొలియ' అన్నది అచ్చముగా ఇంద్రగణముకాకున్నను, పంచమాత్రాగణము ఇంద్రగణములలో పంచమాత్రాగణము లున్నవికదా: 'నగ' ఇంద్రగణమే. ఇది తిరుగబడినచో 'భల' మగును. తిక్కనగా రుపయోగించిన వాటిలోక్రౌంచపద, సరసిజ, భాస్కర విలసితములు చిత్రమైనగమనము కలవి. వీటిలో ఒక్కొక్క పాదము రెండేసి దళములుగా విరుగును రెండుదళములందును నాల్గేసి యుండును. అయితే పూర్వదళములందు గురువర్ణబాహుళ్యము, ఉత్తరదళములందు లఘువర్ణబాహుళ్యము. దీనితో ఒకచిత్రమైననడక వాటికి సిద్ధించినది ఉదాహరణకు సరసిజపాదము —

శ్రీర మ్యంతం బారగ బెంపూ
ర్జితముగ మణివిర చితమకు టములన్ (11-2-37.)

క్రౌంచపదపాదము —

'కౌరవ సేనా వీరుల లావులం
గడిమియు జలమును గడకయె లర్పన్.(11-1-166.)

భాస్కరవిలసితపాదము-

'కౌరవ నృపతిత నూజశ తంబున్
గంటెప వనసుత పటుభుజ లీలా' (11-2-50)

ఈ విధముగా నన్నయగారును, తిక్కనగారును విశేషవృత్తములను ప్రయోగించుటలో నొకవిధమయినపద్ధతినే అవలంబినట్లు స్పష్టమగును. ఏదోయొక విశేషవృత్తమనిగాక, అంతో యంతో దేశీయచ్ఛందఃస్ఫూర్తిని గలిగియున్నవాటినే ఇరువురును స్వీకరించిరి. ఎట్టినగారును నన్నయగారు ప్రయోగించివాటినే ప్రయోగించుటవలన, అయనయు ఈఅంశమును గమనించియే సాగినారని చెప్పవచ్చును.

యతిప్రయోగము దృష్ట్యా గమనించవలసిన యంశమేమనగా, నన్నయగారుస్రగ్ధర, మహా స్రగ్ధరయన్న రెండుతప్ప,పాదమునందు రెండేసి,మూడేసియతులు చెల్లించుపద్యములనుగ్రహించలేదు. ఈవిధముగా యతిచెల్లించవలసియున్న మానిని,కవిరాజవిరాజితమువంటివాటియందు నన్నయగారొకే స్థలమున యతిపాటించేవారు. తిక్కనగారు తాను రచించిన మూడు 'మానిని'వృత్తములలో రెండిట నన్నయగారినే అనుసరించినను, ఒకదానియందు మూడుచోట్లు యతి చెల్లించినారు. అట్లే రచించిన నాల్గుకవిరాజవిరాజితములలో మూటింట నన్నయగారివలె, ఒకదానియందుమాత్రము మూడు చోట్ల యతిచెల్లించినారు. కవిజనాశ్రయకర్త చెప్పిన లక్ష్యలక్షణ ప్రభావము నన్నయగారినుండి ఒక్కొక్కపద్యమున తిక్కనగారు భేదించుటకు హేతువుకావచ్చును. ఇకక్రౌంచపద, నరసిజ, భాస్కరవిలసితములలో యతి ప్రయోగించుటలో నొకయంశము గమనించవలసియున్నది .క్రౌంచ పద, నరసిజములలో పూర్వదళమందు ప్రాసయతి, ఉత్తరదళమందుసాధారణయతి. అయితే, ఈ సాధారణయతి ప్రయోగము దేశీయమైన సీసపద్యమందువలెగాక పూర్వదళాదివర్ణమునుసరించి యుండును. (ఉదాహరణమున కింతకుముందు చూపిన ఈపద్యపాదములందు గమనించవచ్చును.) మరిభాస్కరవిలసితముగూడ పైరెంటివంటిదే. కాకున్నచో, మాత్రాసంఖ్యదృష్ట్యాసమమే అయినను వర్ణసంఖ్యదృష్ట్యా వాటియందుకన్నదీనియందు ఒక్కవర్ణమెక్కువ. అయితేఇందులో పూర్వదళాది వర్ణమునకు ఉత్తరదళాదివర్ణమును సాధారణయతిగా చెల్లించుటేతప్ప, పూర్వదళమున ప్రాసయతి గాని, ఉత్తరదళమున సాధారణయతిగాని లేదు. ఇట్లు లేకుండుట, వైపద్యములం దట్లుండుట కవి జనాశ్రయము చెప్పినదే. తిక్కనగారు కవిజనాశ్రయమునే అనుసరించినారేమోకాని, భాస్కరవిలసిత మందును పూర్వదళమున ప్రాసయతి. ఉత్తరదళమున సాధారణయతియును నుపయోగించియుండ వలసినది. ఎంచుకసగా దాదాపుగా నీమూడింటి నడక ఒకేధోరణికి చెందినదిమరి.

ఈ మూటింటియందు -ఇవి నన్నయగా రుపయోగించని విశేషవృత్తముల-యతి,ప్రాసయతి ప్రయోగ మెట్లున్నను, మిగిలినచోట్ల పద్యములందు యతిస్థాననిర్ణయ విషయమున తిక్కనగారు దాదాపుగా సర్వత్ర నన్నయగారినే అనుసరించినారని చెప్పవచ్చును. మాలిని, కవిరాజవిరాజితము స్థితిఈ చెప్పిన యంశముపైపే మొగ్గుచూపును.

ఈవిధముగా దేశీయ చ్ఛందఃస్ఫూర్తినిఉద్దేశించి వృత్తప్రయోగమునెరపినను, ఆస్ఫూర్తికి మూలమయిన రగడలనుగాని, ద్విపదనుగాని, నన్నయగారేకాదు, తిక్కనగారును తమ రచనయం దెచ్చటను ప్రయోగించలేదు. కన్నడముపద్ధతిలో చూచినచో తెలుగున దేశీయ చ్ఛందస్సులుచాలానే యున్నవి. వీటిలో నన్నయగారు ప్రచురముగా ప్రయోగించినవి నాలుగుమాత్రమే అవి ఇవి.

సీసము, ఆటవెలది, తేటగీతి, కందము. మరివిశేషములుగా ప్రయోగించినవికూడ నాలుగే.

తరువోజ,మధ్యాక్కర,మధురాక్కర.ఉత్సాహము ద్విపదను నన్నయగారుగాని,తిక్కనగారు గానిప్రయోగించలేదనిచెప్పబడినది.కాని ద్విపదకురెట్టింపయిన తరువోజను ఇరువురును ఉపయోగించినారు నన్నయగారికన్న ముందే తరువోజకు ప్రయోగము తెలుగులో ఉన్నది. ఉన్న దనుటకు క్రీ.శ 850 ప్రాంతమందలి అద్దంకిశాసనము ప్రమాణము. పరమమహేశ్వరుడు, సేనాపతి యగు పండరంగు గూర్చిన ప్రస్తుతి ఈశాసనమున నున్నది. ఆయనవేయించిన దానశాసనమిది. ఇందులో నొకతరువోజ యున్నది నిజమునకు తరువోజ సహజమయిన పద్యముకాదు. రెండుద్విపదపాదము లను చేర్చగా తరువోజయందలి యొకపాద మగును. సామాన్యముగా దేశీయచందస్సులందు పాద మంతట దాదాపు సమగణములుండును. అనగాఒకేజాతికిచెందిన గణములుండును ఒకవేళఉన్నచో విజాతిగణములు పాదాంతమందుండును. అంతేకాని ఒకజాతి గణములమధ్య విజాతిగణ ముండదు. అట్లున్నచో ఏదోఒకమార్పువలన అవిధమయిన పద్యము రూపొందించబడినదని చెప్పవచ్చును. ద్విపదపాదమున వరుసగా మూడింద్రగణములు, చివర నొక సూర్యగణ ముండును. ఈ ద్విపద రెండుపాదముల నొకపాదముగా చేసినచో మూడు, మూడింద్రగణములమధ్య నొకసూర్యగణము, పాదాంతమునొక సూర్యగణము ఏర్పడును. అందువలన ఎంతచేసినను తరువోజపాదము, రెండు ద్విపదపాదములుగా కచ్చితముగా విరుగును. అందువలన యీరెంటికి ఏకపాదత్వము కలిగించుటకు పూర్వదళముననుసరించియే ఉత్తరదళమందును యతిప్రయోగింపబడును. పూర్వోత్తరదళములకు యతిభేదించక పోవుటచే, ఏకపద భ్రాంతికలుగును. మరియొక టేమి యనగా, ద్విపద రెండుపాద ముల పద్యము. ఈయంశమును దానివేరే చెప్పుచున్నది. కాని తరువోజ నాల్గుపాదములది. ఈనాల్గు పాదములని నిర్ధారించుటకు ద్విపదయంద్రైచ్ఛికమైన ఆది ప్రాసతరువోజయందు నియతము చేయబడి నది. ఈవిధముగా ఎనిమిది ద్విపదపాదములు, లేదానాలుగుద్విపదలు ఒకతరువోజ పద్యముగా రూపొందింపబడినది. ఇదిఏనాడు రూపొందినదోగాని, తెలుగున మరియొకటి ఇట్టిదిలేదు (మధ్యాక్కరయం దీపద్యస్ఫూర్తి కొంతయున్నది. అదితరువాత చెప్పబడును.) తరువోజగా కన్న దీనిని ద్విపదగా నుపయోగించుకొనుటయే మేలు. కానిద్విపద రెండుపాదము లగుటవలన,నాలుగుపాదములు గలది పద్యమన్న యొకానొక సంప్రదాయమును దృష్టియం దుంచుకొని, నన్నయగారు ద్విపదను గాక తరువోజ నుపయోగించియుందురనిపించును. కాని ఆయనకుగాని, తిక్కన, ఎఱ్ఱనలకు కాని దీనియందెక్కువ ఆస్థయున్నట్టు కన్పించదు ఉన్నంతలో నన్నయగారికే కొంచెమధికము, వీరు మువ్వురు తరువోజను వరుసగా 12-5-2 మార్లు మాత్రమే ప్రయోగించిరి. వీదెట్లయినను ఒక విధముగా కవిత్రయము ద్విపదనుపయోగించినట్లే చెప్పవచ్చును.

'మధ్యాక్కర'యు ఒకవిధముగా తరువోజ వంటిదే తరువోజయందలి ఉభయదళముల నుండి ఒక్కొక్క ఇంద్రగణమును తగ్గించగా, అనగా, ఒక్కొక్క ఇంద్రగణము తగ్గిన ద్విపద పాదములను రెంటిని గూర్చగా- మధ్యాక్కర ఏర్పడినది అయితే మధ్యాక్కర పాదముగూడ 2 ఇంద్ర + 1సూర్య. గణములతో రెండు దళములుగా విరిగినను, తరువోజ యందు వలె ద్విపద పాచములు స్ఫురించవు. కారణము ఒక్కొక్క ఇంద్రగణము తగ్గుట. అది ఈ రెంటికి ప్రధాన భేదము. మరియొక గమనించవలసిన యంశ మేమనగా. తరువోజలో పూర్వోత్త

రార్థములు కచ్చితముగా ద్విపదపాదము లగుటవలన ద్విపదయందు వలెనే, రెండేసి గణముల కొకసారి యతి చెల్లింపబడినది. కాని మధ్యాక్కరయందు ద్విపదస్ఫూర్తి లేకపోవుటచే రెండుదళములుగా పాదములను విడదీయకుండ ప్రథమగణాద్యక్షరమునకు ద్వితీయ దళమందలి రెండవగణాద్యక్షరమును యతిచెల్లించుపద్ధతి అవలంబించబడినది. అనగా మధ్యాక్కరపాదమున ఐదవగణాద్యక్షరము యతి చెల్లింపవలసినస్థానము. ఈ పద్ధతి నన్నయగారికిముందే మధ్యాక్కరయందు ప్రవేశించినది. యుద్ధమల్లుని బెజవాడ శాసనము నన్నయగారికి ముందుదే. అందుఐదు మధ్యాక్కర పద్యములన్నవి. వాటిననుసరించియే నన్నయగారు తాను రచించిన భారతభాగమున 39మధ్యాక్కరలను ప్రయోగించినారు. నన్నయగారి ననుసరించి ఎఱ్ఱనగారును ఒకే ఒక మధ్యాక్కరను ప్రయోగించినారు, అయితే యతిస్థానమున భేదించినారు. మధ్యాక్కరను ఉభయదళములుగా భావించి, తరువోజయందువలె పూర్వోత్తరదళాద్యక్షరములకు యతి పాటించినారు. మరి అక్కరను వాడుటయే, నన్నయగారిననుసరించికాగా, యతిప్రయోగవియమున నీయతిక్రమమెందుకు? దీనికి రెండుకారణములు చెప్పవచ్చును. నన్నయగారి తరువాత ఎఱ్ఱనగారిదాక ఎవరును మధ్యాక్కరనుపయోగించలేదు, కానికవిజనాశ్రయకర్తదీనికి లక్షణముచెప్పుచు గణక్రమమును చెప్పినాడుకాని, యతివిషయ మేమియు చెప్పలేదు. అయితే లక్ష్యమందు నాల్గవగణాద్యక్షరము యతి చెల్లింపబడినది. దీనిని ఎఱ్ఱనగారికి నన్నయగారినుండి భేదించుటలో నొకకారణముగా చెప్పవచ్చును మరియొకటి. నన్నయగారు తాము రచించిన 39 మధ్యాక్కరలలో 11 పాదములందు ఐదవగణాదియందు యతి చెల్లించుటతో బాటు నాల్గవగణాదియందును యతి చెల్లించినారు. ఆపాదము లివి.

1. తడయక పుట్టినాఁడ తల్లిచేఁ దండ్రిచే విడువఁ. (ఆది. 4-102)
2. పరమ ధర్మాత్మకుఁడయిన పాండుభూపతి దొట్టిసకల. (సభా. 1-81)
3. ఇందుండు మీవని కృష్ణ మృగచర్మ కృతకుశాసనము. (అర. 3-97)
4. నందుండఁ గాఁబనిచె ఋషి యను బుద్ధి నత్తన్విఁ భీతి. (,,)
5. భూమికిఁ గురియించె వర్షములు సన్యముల్ వృద్ధి బొంద (అర. 3-206)
6. వదలక వేవురు సుతుల బడయంగ వలతోవేవురకుఁ (అర. 2-351)
7. మాయావిమాయాయుధములు మాకిచ్చి మాతోరణమ్ము (అర. 3 386)
8. తనకంగ బ్రహ్మ చర్యవ్రతస్థులై తగిలి నిత్యంబు (అర. 4-49)
9. వినిన పుణ్యాత్ములును జదివెస వారు వినుమునూఱేండ్లు (,,)
10. ప్రీతిని తచ్చరితంబు వినగ నభీష్ట మిందనిన (అర. 2-320)
11. కులజుండునీకు నేవ్యుండగు నతనిగొలచి యందుండు. (అర. 2-129)

ఈపాదములమొత్తము 39 మధ్యాక్కర పాదముల దృష్ట్యా తక్కువేకావచ్చును. కాని వీటియందు నాల్గవ గణాదిని యతిచెల్లుట చూడగా ఈపద్ధతి నన్నయగారికి అసమ్మతము కాకాపోవచ్చుననియు, దీనికితగినట్లు కవిజనాశ్రయ కర్త లక్ష్యమండుటయు. ఎఱ్ఱనగారు గమనించియుందురు. కవిజనాశ్రయ కర్తమాత్రమిట్లు చతుర్థగణాదిని చెప్పుటకు కారణము, పైపాదముల

పరిశీలనము కావచ్చును. దానితోబాటు మధ్యాక్కరయన్న పేరునుబట్టి, తరువోజను బట్టి నడి
పాదమునువిరచి యతిచెల్లుట పద్యపాదమున కొకసమభారము కలిగించుననియు కావచ్చును.
ఇట్లుండగా కవిజనాశ్రయకర్త లక్ష్యపద్యమందును, మూడవపాదమున, పై నన్నయగారి మ
క్కర పాదములందువలె నాల్గిన, ఐదవగణాదులందు యతిచెల్లింప బడినది. ఆపాదమిది.

'విరచింపఁ బంవెఁ బ్రాపళ్ల వెలయ గవిజనాశ్రయుండు' కవి-జాత్యాధి-(26).

అనగా, నన్నయగారనుసరించిన పద్ధతి కవిజనాశ్రయునకు అసమ్మతముగాదనువిం
కాని తరువాతిలాక్షణికు లీయంశములను గుర్తించక మధ్యాక్కరయందు చతుర్థగణాది
యతిచెప్పినారు.

దాదాపుగా లాక్షణికులందరును తమచందోగ్రంథములయందు అక్కరలకులక్షణములు
చునేవచ్చినను నన్నయగారితరువాత ఎఱ్ఱనగారుతప్ప మరియేకవియు మధ్యాక్కరను— అంతే
మరియేయక్కరను (అక్కరలుఐదువిధములు నన్నయ ఎఱ్ఱనలు మధురాక్కరను గూడప్రయో
నారు.దానిని గూర్చితరువాత ప్రస్తావింపబడును) ప్రయోగించలేదు. అధునికకాలమందు రాయ
నరసయ్యగారు తమ అభిజ్ఞానశాకుంతలమునందు మూడుమార్లు మధ్యాక్కరను (వీటిలో చ
నేయతి) ఉపయోగించినారు. గాని ఎవరి దృష్టినవి యార్షించలేదు. ఆతరువాత శ్రీ విశ్వనా
నారాయణగారు తమ శ్రీమద్రామాయణకల్పవృక్షమందు ఐదు అక్కరలను విరివిగాప్రయోగి
అయితే మధ్యాక్కరలో యతిప్రయోగము ఇంతకుముం దుదహరించిన నన్నయగారి,కవిజన
పాదములందుపలె నాల్గవ, ఐదవగణాదిని-రెండుయతులను జెల్లించినారు. నన్నయ,ఎఱ్ఱనల
నమన్వయము కలింగించుట కట్లు నియతముగా నుపయోగించియుందురు. అయితే,
మధ్యాకరలయందు మాత్రము నన్నయగారి పద్ధతిమాత్రమే అవలంబించబడినది. శ్రీసత్య
గారి మధ్యాక్కరల తరువాత పలుమంది ఆపద్యమును ఉపయోగించినారు.

ఇదంతయు నిట్లుండగా, నన్నయగారి మధ్యాక్కరలయందు గమనించవలసి
యంశమున్నది. మధ్యాక్కర ద్విపదపాదములలో కొంత మార్పువలన వీర్పడినదని
కదా: కాని నన్నయగారి మధ్యాక్కరలలో ద్విపదగర్భితములైన పాదములు 44 ద
వీనిలో కొన్ని సయతిక ద్విపదల గూడ గర్భించుకొన్నవి. ఉదాహరణమునకు-

'అవసరజ్ఞుండయి వ్యాసుఁడేతెంచె' (నంతన త్తపని) (ఆది. 4-253)
'కపిల గడ్డంబును గపిలజడలును'(గపిలకన్నులును) (,,)
'ద్వాదశమాసిక వ్రతము సలుపుదు' (దరుణి మాయన్న) (ఆది. 8-133)

ఈవిధముగా గమనించవచ్చును. (కుండలీకరించిన భాగములను కలుపు
మధ్యాక్కరపదములు చివరిదానిలో ఉత్పలపు పెత్తుగడయున్నది)

నన్నయగారుపయోగించిన మధ్యాక్కరలలో కొన్ని పాదములు ఉద్దిష్టమయిన
భిన్నముగా నున్నట్లు కి.శే. గిడుగు సీతాపతిగారు ఉదహరించినారు. వాటికిలక్షణము

వదిమంది పలుసూచనలు చేసినారు. కాని వీఒక్కరి సూచనయు చూపబడిన పాదములన్నిటిని నల
క్షణము చేయలేనిదే ఆపాదహరించిన పాదములలో లేఖక ప్రమాదమువలన కలిగిన అలక్షణత్వమే
ఎక్కువ వాటిలోనున్నది. వాటినికొంచమటునిటుగా నవరించుకొన్నచో దాదాపుగా నన్నియు
నలక్షణములే యగును. ఆపాదము లిప్పటికి 19. అవి ఇవి.

1. తనుమధ్య తానొక్క కన్యక సురనదీ తటమునమున్ను. (ఆది-4-141)
2. భూపాలనీకు నిక్కొమలియందుఁ బుట్టినసుతుఁడు (ఆది-4-176)
3. నీపరోక్షంబున రాజు గావలయు నెమ్మినిట్లిగ. (,,)
4. తన దివ్యశక్తి నప్పాశములు విడిచి తన్మునినాథు (ఆది-7-122)
5. నంగురు కులహాని కరుడై దారుణీ నాథ నీసుతుఁడు. (సభా-2-182)
6. అమరంగ ధర్మువు రక్షించుఁ బ్రీతి నని శత్రులందు (అర-1-225)
7. కలుగు బెఱింగియు సాయపూర్వమున గడఁగి తత్సిద్ధి (అర-234)
8. చలితుడై నిజనాథు నిజానాథు నఱగిన దాన చనియెనవ్వార్త (అర-2-149)
9. ఏమేను మున్ను పూజింతుము రుద్రునిందనివేడ్క (అర-2-256)
10. పదుంద్ర బోలెడు సుతుల నూర్వర బడయంగవలతో (అర-2-351)
11. పదుంద్ర నూర్వర కెనయగు సుతుల బడయంగవలతో (,,)
12. అరుణ సరోరుహ దళమృదులంబు లైన యత్తరుణి (అర-3-293)
13. పరగనాకారణమున నిట్టిదుఃఖ భారముదాల్చె (,,)
14. అరిగె నీశాను దిక్కునకు నీయనుజుఁ డనిలవేగమున (అర-3-373)
15. మాయ మార్గుడగు వాని గమనంబు మందయ్యెయుండ (అర-3-386)
16: తోనేగె నుత్తరము మించి ధర్మనిత్యుఁడు ధర్మజుండు (అర-4-3)
17. ఆరంగ ననుడు నిషధదేశంబున కటిగి యాహంస (అర-2-22)
18. భూమికి వర్షముల్ గురియించెను సస్యముల్ వృద్ధిబొంద (అర-3-206)
19. ఏనేఁడు లయ్యెను మనయర్జును డేఁగియింత కేతెంచు (అర-4-3.)

(వీటిలో 1-2-3-15 డా దివాకర్ల వెంకటావధానిగారు చూపినవి 17-18-19 వేకుమళ్ల రా
రావుగారు చూపినవి. మిగిలినవి గిడుగువారు చూపినవి) వీ19 పదములలో క్రీగీతలుంచిన
గణభంగము జరిగినట్లు కనిపించుచున్నది. ఆయా తావులలో ప్రయోగింపబడవలసిన
ఇంద్రగణములకు బదులు తద్విరుద్ధములు కనిపించుచున్నవి. అయితే, మొదటనే చెప్పిన
ప్రమాదములవలన గణభంగముల పాలైన పాదములు కొన్నియున్నవి. అవి ఇవి. 1వ
'కన్య' బదులు 'కన్యక' అని చివరికకారము ఎక్కువగుట,

3వ పాదమున 'కావలయురాజు' కుబదులు 'రాజుకావలయు' అని పదములు వెన
లగుట.

4వ పాదమున 'పాశము లుడిచి' కిబదులు 'పాశములు విడిచి అని 'వి' కారముధి
స్థానమున సూర్యగణమురాదు.

5వ పాదమున 'నంగురుకులహాని కరుఁడు ధారుణీనాథ నీసుతుఁడు' ఇది కుదరఁ

7వ పాదమున 'పూర్వము' కుబదులు 'పూర్వమున' అని 'న' కారమధిక మగుటవలన.

8వ పాదమున 'దటిగి నందోన' కుబదులు'దటిగినదోన' అని పూర్ణబిందువు తరుగుటవలన.

13వ పాదమున 'మునన్టిదుఃఖ' కుబదులు 'మునన్టిదుఃఖ' అని 'ట్లి' యన్నది 'ట్టి'అగుటవలన.

15వ పాదమున 'మాయ మార్గుండగు' కుబదులు 'మాయమార్గుడగు' అని పూర్ణబిందువు తరుగుటవలన.

16వ పాదమున'నుత్తరమించి' కిబదులు 'నుత్తరముమించి' అని 'ము' కారమధిక మగుటవలన.

ఈపాదములందు గణభంగము సంభవించినట్లు స్పష్టమగును. ఇక సూర్యగణములుండవలసిన తావులలో కొన్నిచోట్ల- అనగావై 5-13-17-18-19 పాదములలో నగణము, ఆరవ పాదమున గగముకన్పించుచున్నవి. ఇవి సూర్యగణములు కావని సామాన్యముగా భావింపబడుచున్నవి. కాని సూర్య- ఇంద్రగణముల స్వరూపము విషయమున అనంతాదులకును, తత్పూర్వులైన కవిజనాశ్రయ కావ్యాలంకారచూడామణి కర్తలకును మతభేదముకలదు. వీరిరువురి మతమున గగ-నగణములు సూర్యగణములే. మనమీనాడు పాటించునది అనంతాదులమతము. అనంతాదులమతమున ఈ రెండును సూర్యగణములుకావు. (ఈగణముల విషయమున లాక్షణిక మతభేదమునుగూర్చి 'ద్విపద గణములు'(జూన్1963 భారతి) 'దేశీయగణములు: లాక్షణికమతభేదము'(నవంబరు 1963సాహితి) అనునీవ్యాసములందు విపులముగా చర్చింపబడినది)మరి నన్నయగారివిషయమున అనంతాదులమతముకన్న కవిజనాశ్రయకర్త మతమును అన్వయింప జేయుట సమంజసము. కావున, వైపాదములందు సూర్యగణములకు గగ-నగణములు ప్రయోగింపబడినవి. నలక్షణములే యనిచెప్పవలెను. ఇట్లీ పాదము లన్నియు సమన్వితములు కాగా 2-9-10-11-12-14 అన్న ఆరు పాదములు మాత్రము అసమన్వితములుగా మిగులును. వీటిలో 10-11 పాదములందున్న 'పదుంద్ర'యన్న పదములు డా. అవధానిగారి సూచననుసరించి 'పదుగుర యనుకొన్నచో అవియుసమన్వితములై, నాల్గు మాత్రమే మిగులును. అవి ఈక్రింది విధముగా సవరింపబడవచ్చును.

ఉన్నపాఠము	సవరింపబడినపాఠము
2. కోమలియందు	కోమలివలన
9. మున్ను పూజింతువురుద్రు	పూజింతుమునురుద్రుని
12. మృదులంబులైన	మృదులములైనట్టి
14. ఈశానుదిక్కునకునీ యనుజుడనిల	నీయనుజుడీశాను దిక్కునకనిల

వైవాటిలో 2 వపాదమున నొక్కదాని యందు తప్పమిగిలిన వాటిలో పదాలువెనుక ముందు మారుటలు, తగ్గిన, హెచ్చిన అక్షరముల సవరింపులు మాత్రమే జరిగినట్లు చూడవచ్చును. ఈవిధముగా గణభంగమాభానించిన ఈపాదములు సమన్వితమగును. ఉన్నపాఠములను ఏసవరింపులు

చేయక సమన్వితములు చేయుటకుదరదు. ఎందుకనగా. 'ఉన్నపాఠము' లన్నవేవో నిర్ధారితములు కావు. తాళపత్రాల యందలిప్రాతలు ఎంతలేఖన ప్రమాదములతో నిండియున్నవో ఆయాతాళపత్ర గ్రంధ పరిశోధకులకు తెలియనిదిగాదు.

మరి ఈ పాదములను గూర్చి ఇంతగా చెప్పుకొనుట యెందుకనగా. నాటికి నేటికి ఇది ఒక అపూర్వమైన పద్యమగుట. ఆధునికకాలము ఆనాటి నన్నయగారి ఈ పద్యము లందిపుచ్చు కొనుటవలన.

అక్కర లైదును కన్నడమున ప్రసిద్ధములే కానితెలుగున ఒక్కమధ్యాక్కరనే నన్నయగారు అధికముగా ప్రయోగించినారు. కాగా మిగిలిన నాలుగింటిలో ఒక్క మధురాక్కరను, అదియు ఒక్కసారి మాత్రమే ప్రయోగించినారు. ఎఱ్ఱనగారు మాత్రము రెండుమారులు ప్రయోగించినారు, ఒక్కమధ్యాక్కరయందు తప్ప మిగిలిన నాలుగింటియందును చంద్రగణములప్రయోగమున్నది. చంద్రగణమున్న ఏపద్యమును నన్నయగారు ఒక్క ఈమధ్యాక్కరలో తప్ప ఉపయోగించిలేదు. చంద్రగణములలో కనిపించు నధిక సైషమ్యమిందుకు కారణమేమో. ఇక తిక్కనగారు ఈఅక్కరల జాడకేపోలేదు.

'ఉత్సాహ' మును నాల్గుమారులు నన్నయగా రుపయోగించినారు అయితే రెండు ఆశ్వా సాంతము లందేయున్నవి. రెండుమాత్రమే కథాశరీరమందున్నవి. తిక్కనగారేడుమారులు, ఎఱ్ఱన గారు రెండుమారు లుపయోగించినారు. చూడగా కవిత్రయమునకీ'ఉత్సాహ' పద్య ప్రయోగమునం దుత్సాహము తక్కువే యనిపించును. వరుసగా ఏడు సూర్యగణములు + ఒకగురువు. ప్రతి పాదమందుండుట 'ఉత్సాహ' లక్షణము. అయితే ఈ పద్యమునందొక విచిత్రమున్నది. అన్నియు సూర్యగణమగు 'గగ'ములనే ఉపయోగించినచోనది 'సుగంధి' వృత్తమగును. మరి 'న' గణములనే ఉపయోగించినచో 'విచికిలిత' వృత్తమగును. అయితే ఇది 'ఉత్సాహ'మగుటకు గల- నగణముల కలగలుపే యుండవలెననవలెను. గాని, ఈ కలగలుపు తప్పనిసరి యని యే లాక్షణికుడును చెప్ప లేదు. అయితే, సుగంధి, విచికిలితములు ప్రసిద్ధములు. నన్నయగారు ఉత్సాహమును ప్రయోగించిన రీతి ననునరించియే గల- నగణముల కలగలుపు తరువాతివారు పాటించినారనవలెను.

వైనాల్గు దేశీయచ్ఛందస్సులు విశేష పద్యములుగా భావింపబడగా సీసము-ఆటవెలది-తేట గీతి-కందము అనువాటిని ప్రచురపద్యముల జేసినది నన్నయగారు. తిక్కన, ఎఱ్ఱనలేగాక సర్వాంధ్ర కవులును దీనినే అనుసరించినారు.

వీటిలో సీసపద్యమొక చిత్రమైనది. ఒక విధముగా చెప్పినచో నిది తరువోజవంటిది. తరువోజపాదమున ఇంద్రగణముల మధ్యనొక సూర్యగణమున్నదిగదా! దానిని తీసుకవచ్చి పాదాంతమునజేర్చినచో సీసపాదమగును. దీనివలన తరువోజ పూర్వోత్తరదళముల యందున్న గణసమానత్వము సీసమునందు తప్పినది. ఇందుపాద పూర్వదళమున 4 ఇంద్రగణములు, ఉత్తరదళమున 2ఇం + 2సూ. గణములుండును. గణసంఖ్యసమానమైనను, వాటిస్వరూపస్థితి భిన్నము. తరువోజలో రెండు ద్విపదలను ఏకపాదముచేయుటకు, ఉత్తరదళమున యతిపూర్వ దళముననుసరించి చెల్లించుట జరిగినది. కాని సీసమందు ఆ నియమము కనిపించదు. ఏదళమున

కాదళమునకే యతి. మరి మొదటినుండి ఇట్లేయున్నదా? లేక యీస్థితి మధ్యలోకల్పితమైనదా? యన్నది విచారించవలసిన యంశము.

సీస పద్యము నన్నయగారికి ముందే శాసనములందు కన్పించుచున్నది. [కందుకూరి శాసన మందొక సీసము, ధర్మవరము శాసనమందొక సీసపద్యమున్నది. ఇవి రెండును నన్నయగారికి పూర్వపువే. వీటిలో ధర్మవరశాసనపు సీసమున సర్వత్ర ప్రాసయతి, కందుకూరి శాసనమున కొన్నిపాదములలో ప్రాసయతి, కొన్నిటియందు సాధారణ యతి ఉపయోగింపబడినది. అయితే సాధారణయతి ప్రయుక్తమయిన పాదమున ఉత్తరదళము పూర్వదళము ననుసరించియున్నది.

ఉదా:

శ్రీనికవద్యుణ్డు - చిత్తజాతసముణ్డు
శివపదవరరాజ్య - సేవితుణ్డు.

ఈవిధమయిన ప్రయోగమువలన ఉభయదళము కేకపాదత్వము సిద్ధించుచున్నది. కాని ప్రాసయతి ఉపయోగించిన ఈపద్యపు పాదములందు, ధర్మవరశాసనపద్యమందును, ఉభయదళము లందు ప్రాసయతి భేదించుచున్నది.

కందుకూరి శాసనపద్యమున—

'ఖలుడు నన్యతరివుబలుడు దాహవరాహ
దణ్డమోద్యని ఘాననుణ్డ గణిత

ధర్మవరశాసనపద్యమున—

'లోహాసనం బెక్కి రాహనునొడిచిన
వల్లభుకొల్పుననెల్లి నెఱుగ.....'

ఈ స్థితినిబట్టి యొక యంశము గ్రహింపవచ్చును. సీసమందు సాధారణయతి నుపయోగించినచో ఉత్తరదళము పూర్వము ననుసరించవలెనని, ప్రాసయతి నుపయోగించినచో భేదించవచ్చునని యొక యభిప్రాయ మానాడుండియుండును. కాని సాధారణయతి విషయమున నున్న నియమమునే, ప్రాసయతి విషయమునకూడ ననుసరించుట సమంజసముగా నుండెపిది. ఇట్లు కాకుండుటచే ప్రాసయతి విషయమున వెసులుబాటుండి, సాధారణయతి విషయమున లేకపోవు చున్నది. అందువలన నన్నయగారు రెండిటి విషయమునను వెసులుబాటు కల్పించినారు. దీని వలన ఒక చిత్రమయిన పరిస్థితి ఏర్పడినది. పాదమందలి పూర్వోత్తరదళములు ఒకేపాదముగాక రెండుపాదములుగా రూపొంది నట్లయినవి. కాగా, నాలుగుపాదములుగా రూపొంది సట్లయినది. కాగా, నాలుగు పాదములు ఎనిమిదిపాదము లయినచో బేసిపాదము లొకవిధముగా, సరిపాదము లింకొక విధముగా నేర్పడినవి. ఇట్లు బేసి, సరిపాదములు భిన్నగణ [క్రమముతోనుండుట ఆటవెలది పద్యమందున్నది (కందమందున్నను, దాని కారణమువేరు. అది ముందుముందు [ప్రస్తా వింపబడును) అందుకనియే కావచ్చును, శాసనపద్యములందు ఈసీసపాదముల చివర ఆటవెలదియే చేర్చబడినది (కందుకూరి శాసనమందు సీసమునకు చేర్చబడిన గీత భాగము ఆద్యంతపాదముల లోని ఆద్యంతభాగము ఏకొంచెమోతప్ప మిగిలినది ఖిలమైనది. ఆ మిగిలిన భాగమును పరిశీలించి నచో, అది ఆటవెలదియగుట స్పష్టము) మరి ఈ ఆటవెలదికి బదులు తేటగీతియుచేర్చుటయన్నది

నన్నయగారే మొదలువెట్టినట్లు కన్పించును. ఈ పద్ధతి నూత్నమగుట చేతనేకావచ్చు, నన్నయగారుపయోగించిన 251 సీసపద్యములలో 28 మాత్రమే తేటగీతి చేరిన సీసపద్యములు. మిగిలిన 225 సీసవద్యములును ఆటవెలదితోనేయున్నవి. దీర్ఘమయిన ఈ పద్యములో కొంచెము గతిభేదము కలిగించుటకు నన్నయగారు ఈ మార్పు ప్రవేశవెట్టియుందురు. మరియొకటేమనగా, సీసపాదములను ఒకవిధముగా-అనగా 1-2, 5_6వ ఇంద్రగణములకు నల-నలములనే ఉపయోగించినచో సీసపాదమందలి ఉభయదళములు ఆటవెలది రెండు పాదములగును. నల-నలములను వరుసగా నుంచినచో (IIII, IIUI) మూడు సూర్యగణములు (III, III, IU) అగును. ఆటవెలదికి మొదటి పాదమున 8నూ + 2ఇం. గణములును, రెండవపాదమున 5 సూర్యగణములుండునుగదా: వైన చెప్పినట్లు నల-నలములను ప్రయోగించినచో సీసపు నాల్గుపాదములు రెండు ఆటవెలదులగును. యతి చెల్లించు స్థానముగూడ మారదు. మరి ఇట్టిపాదములకు మరో ఆటవెలదికన్న, తేటగీతిని చేర్చుటతో ఈ 'చేర్పు' వలని ప్రయోజనము సమకూరును. ఈ దృష్టితో నన్నయగారుచేసిన ఈ ప్రయోగము, తరువాతి కాలమున, ఈనాటి వరకు చాల విరివిగా అనుసరించబడినది. ఆటవెలది లేదా తేటగీతి చేర్చవచ్చునన్న వెసులుబాటుగూడా దీనివలన ఏర్పడినది.

ఇదిట్లుండగా, వైనచెప్పినట్లు సీసపాదము ఒక్కొక్కటి రెండు పాదములై మొత్తము ఎనిమిదిపాదములుగా ఏర్పడినను, నాల్గుపాదములనుటయే ఒకసంప్రదాయముగానున్నది. అయితే నన్నయగారు ఈ ఎనిమిది పాదములలోలేదా ఖండములలోయతి, ప్రాసయతులను ఉపయోగించుటలో నొకపద్ధతి ననునరించినారు. ఒకబేసిపాదము (ఖండము) ఒక సరిపాదము (ఖండము) కలివి ఒక మొత్తముగా ఈ పద్ధతిగమవించవలెను ఈపద్ధతిననుసరించి సీసపద్యము 16 భేదములతో నేర్పడును. అవిఇవి.

1. యతి/యతి
2. యతి/ప్రాస
3. యతి/ ప్రాస
4. యతి/ప్రాస-యతి
5. ప్రాస/యతి
6. ప్రాస/ప్రాస
7. ప్రాస/యతి-ప్రాస
8. ప్రాస/ప్రాస-యతి
9. యతి-ప్రాస/యతి
10. యతి-ప్రాస/ప్రాస
11. యతి-ప్రాస/యతి- ప్రాస
12. యతి-ప్రాస/ప్రాస-యతి
13. ప్రాస- యతి/యతి
14 ప్రాస-యతి/ప్రాస
15 ప్రాస-యతి/యతి-ప్రాస
16. ప్రాస- యతి/ప్రాస- యతి

ప్రాస అనగా'ప్రాసయతి'అని. యతి అనగా సాధారణయతి అని. ఇక, 'యతి/యతి'అనగా సీసపాదములందును,గీతపాదములందును నరత్రసాధారణ యతి ప్రయోగింపబడును. యతి-ప్రాస/యతి-ప్రాసఅనగా సీసపు బేసిపాదము (పూర్వదళము)లందుయతి,సరిపాదము(ఉత్తరదళము)లందు ప్రాసయతి, మరియుగీతపు బేసిపాదములయతి, సరిపాదముల ప్రాసయతి. ఈ విధముగా నన్నింటిని చూడవలెను. (నన్నయగారి ఈపద్ధతినితెలిపినవారు కీ.శే. గిడుగుసీతాపతిగారు. అప్పకవీయమునకు వారువ్రాసిన వీఠికచూడవచ్చును)లెక్కకు ఈ విధముగా పదునారుభేదములేర్పడినను, 12_14-15

తరహాలకు చెందిన భేదములు నన్నయగారు ప్రయోగించలేదు. 12-15వ భేదములలో వైనుండు సీస పాదములందు, క్రింది గీతయందును యతి-ప్రాసయతుల నుపయోగించుటలో వ్యత్యాసమువచ్చును. సీసపుబేసిపాదాలలో యతియుండగా, గీతపు బేసిపాదములలో ప్రాసయతిఉండను. ఇట్లే సరిపాదములందును వ్యత్యాసము. ఈ కారణముగా ఈ రెండు తరహాలలో నన్నయగారి సీసములు ప్రాసయుండకపోవచ్చును. 8 వ భేదము ననుసరించి, 14 భేదము లుండవలసినదే. లేకపోపుట అనుద్దిష్టముగా జరిగియుండును. ఈవిధమునయతి, ప్రాసయతి ఉపయోగమువలన ఆయాపాదములకు ఒక సాన్నిహిత్య మేర్పడినట్లు కన్పించును. అన్నిపద్యములకన్న దీర్ఘమయిన ఈ పద్యమందు ఈ సాన్నిహిత్య మొకవిధముగా అవసరమే. అయితే సీస గీత పాదాలన్నింటిలోను,సర్వత్ర యతియో, లేనిచో ప్రాసయతియో మాత్రమే ప్రయోగించుట సహజము. అందుకనియే నన్నయగారు 158 పద్యములను సర్వత్రసాధారణయతితో, 33 పద్యములను సర్వత్ర ప్రాసయతితో ప్రయోగించినారు. ఇవి 1,6 తరహాలకు చెందినవి. వీటితరువాత 13వ భేదమునకు చెందినవి (21)9 తరహాకు చెందినవి (16) అధికముగానున్నవి. మిగిలిన 9 భేదములలో ఒకటినుండి ఐదువరకు సీస పద్యములున్నవి.

అయితే నన్నయగారు ఇంతకచ్చితమయిన నియమములతో సీసపద్యము నుపయోగించినను-ఒక్క ఎఱ్ఱనగారే ఈ నియమములను అనుసరించినాకు తప్ప, తిక్కనగారుగాని, మరియే తెలుగుకవి గాని పాటించలేదు. ప్రతిఖండమున యతియో, ప్రాసయతియో ఏదో ఒకటి ఉన్నదాలును. పద్యమంత ఒక పద్ధతిలో నుండవలెను. భావమెవరికిని లేకపోయినది. ఈ లేమియే తెలుగున సీసపద్యమున యతి-ప్రాసయత్యుపయోగమున ప్రాచుర్యము వహించినది.

మరి నన్నయగారు వైపద్ధతిని ఒక్క-సీసపద్యమందే కాదు. దాని కనుబంధముగాక విడిగా ఆటవెలది. తేటగీతులను ప్రయోగించునప్పుడును, అనుబంధములుగాను నున్నప్పటివలెనే యతి, ప్రాసయత్యుపయోగపద్ధతిననుసరించినారు. ఈ యనుసరించుట చూచినచో, నన్నయగారికి పూర్వము సీసపద్యమున కనుబంధముగాగాక, విడిగా ఆటవెలది, తేటగీతులకు ప్రయోగము లేదేమో యనవచ్చును. నన్నయగారికి ముందు వీటి ప్రయోగమునకు ప్రమాణములేదు. తేటగీతికి సీసపద్యానుబంధముగాకూడ ప్రయోగములేదు. అయినను, తేటగీతిని సీసమునకు ఆటవెలది ననుసరించి అనుబంధింపజేసిన నన్నయగారు ఉభయమందును ఒకేపద్ధతి ననుసరించినారు. ఈపద్ధతి ననుసరించి ఆటవెలది-తేటగీతి-ఒక్కొక్కటి ఆరేసిభేదములతో రూపొందినవి. అవి ఇవి.

1. అన్నిపాదములయందు యతి.
2. అన్నిపాదములయందు ప్రాసయతి.
3. బేసిపాదములయందు యతి, సరిపాదములయందు ప్రాసయతి.
4. బేసిపాదములందు ప్రాసయతి, సరిపాదములయందు యతి.
5. పూర్వార్ధమున (బేసి+సరి) యతి, ఉత్తరార్ధమున ప్రాసయతి.
6. పూర్వార్ధమున ప్రాసయతి, ఉత్తరార్ధమున యతి.

లెక్కకు ఆరు ఉన్నను చివరి రెండు భేదములు నన్నయగారిలో లేవు. (అపవాదముగా ఆరవభేదమునకు చెంది ఒక ఆటవెలది మాత్రమే.(ఆరణ్య-2-179) మాత్రము కనిపించుచున్నది)

నన్నయగారి ననుసరించి ఎఱ్ఱనగారు తప్ప, సీసవిషయమునపలె ఈపద్యముల విషయము నను ఈ నియములను తరువాతి కవులెవరును పాటించలేదు.

ప్రస్తుత ముద్రితప్రతులలో కనిపించు పాఠములలో ఈనియమము భంగమైనవి కొన్ని కనిపించుచున్నవి. ఉదాహరణకు(అరణ్య-5-221)సీసపద్యము 'యతి-ప్రాస/యతి-ప్రాస తరహాకు చెందినది. కాని మూడవపాదము ఉత్తరదళమున ప్రాసయతికి బదులు సాధారణ యతియున్నది. ఆపాదమిది.

'సంపూర్ణ యౌవను సర్వలక్షణయుక్తు'
గనియనురాగిల్లి-కమలనిలయ'

దీనికి పాఠాంతరముగూడ లేదు. ఇట్లే (అరణ్య. 4-234) తేటగీతి 'అన్నిపాదములందు సాధారణయతి' తరహాకు చెందినది కాని నాల్గవపాదమున ప్రాసయతియున్నది. ఆ పాదమిది.

'పురుషప్రభవిష్ణు గృష్ణుని శరణుసొరుము'

దీనికిని పాఠాంతరములేదు. ఇట్లే ఇంకనుకొన్నియున్నవి. వీటిలో కొన్నింటికి పాఠాంతరము లింకను వెలుకవలసియేయున్నది. (వై పాఠములు సాహిత్యఅకాడమీ ప్రతియందును, ఉస్మానియా విశ్వవిద్యాలయ సంశోధితప్రతిలోను ఇట్లేయున్నవి)

మొత్తము భారతమున కందము తరువాత అత్యధికముగా కవిత్రయమువా రుపయోగించిన దేశీయపద్యము సీసము. ఆ తరువాత అటవెలదిని నన్నయగా రెక్కువగా ఉపయోగించగా తిక్కన, ఎఱ్ఱనలు తేటగీతి నెక్కువగా ప్రయోగించినారు. (ఎఱ్ఱనగారు మాత్రము సీసముకన్న తేటగీతిని 7మార్లెక్కువ ప్రయోగించిరి.

భారతము మొత్తము మీద అత్యధికముగా ప్రయోగింపబడినది కందము. నన్నయగారికి పూర్వమే కందపద్యమునకు తెలుగులో ప్రయోగమున్నదనుటకు 'ఆరుంబాక' శాసనము ప్రమాణము. ఈ శాసనము సంస్కృతమయమయినను, తెలుగు నియమముల ననుసరించి సంస్కృత భాషలో వ్రాయబడిన కందపద్యమున్నది. తెలుగు నియమముల నమసరించుట ననగా, యతి ప్రాసలతో నుండుట. ఒకపద్యమందీ రెండును ఉండుట తెలుగు లక్షణమే. తెలుగులో (ఆది) ప్రాసనియమములేని పద్యములున్నవి గాని, యతి నియమములేని పద్యములేదు. యతి యనగా తెలుగున విరామముకాదు, నియమితస్థానమున సమూహాక్షర ప్రయోగము. ఆ కందపద్యమందు ఆది ప్రాస, సమూహాక్షర యతిప్రయోగమున్నది. ఈనియమములతో కందపద్యము సంస్కృతమున వ్రాయబడినదనగా, దానికానాడు విరివియైన ప్రయోగ మున్నదనుకొనవలెను.

ఇదిట్లుండగా, సంస్కృతమున 'ఆర్య' అనియొక పద్యమున్నది. ఇది అయిదువిధములు. ఈ ఆర్యయే మరికొన్నిమార్పులతో నాల్గువిధములయిన గీతులుగా రూపొందినది. వీటిలో 'ఆర్యాగీతి' ఒకటి. ఈ ఆర్యాగీతియే తెలుగున కందముగా వ్యవహృతమగుచున్నది. అయితే సంస్కృతమున 'ఆర్య' లకున్న ప్రాచుర్యము గీతులకులేదు. ఆర్యాగీతికిదాదాపు ప్రయోగమేలేదేమో! ఏది

ఎట్లయినను, తనకుపూర్వమున్న కందమునకు నన్నయగారు కావలసినంత ప్రాచుర్యము తమ రచనలో సంపాదించి పెట్టినారు. ప్రాధాన్యము కల్పించినారు. ఎంత ప్రాధాన్యమనగా, 'కందము చెప్పినవాడే కవి, యన్న నానుడి కలుగునంత.

కందపద్యమందు చతుర్మాత్రాగణములే ప్రయోగింపబడును. వీటిలో ఎదురునడక భానింప జేయు జగణము కూడ నున్నది. ఈ పద్యమున బేసి పాదములు పొట్టివి, సరిపాదములు పొడుగువి. ఒక్కొక్క యర్థమందుండ వలసిన ఎనిమిది గణములలో బేసిగణము జగణముకారాదు కాని ఆరవ గణముమాత్రము జగణమో, నలమో, అగుట తప్పనిసరి. సరిపాదములు గుర్వంతములు కావలెను. ఇన్నినియమములు గల పద్యమునందు కవిత్రయమువారు ఎన్ని విధములైన గమనము లను ప్రదర్శించిరో- లెక్కలేదనవచ్చును.

ఇన్ని విధములయిన పద్యములను కవిత్రయము మహాభారతమున ప్రయోగించినను- గమనించవలసిన యంశ మొకటియున్నది. ప్రచురవృత్తములు లేదా పద్యములప్రయోగము సంఖ్యాబాహుళ్యము చేతనేగాక విషయముయొక్క ప్రత్యేకతనుగూడ దృష్టియందుంచుకొనక పోవుటచే నివిసామాన్యములయినవి. కాని విశేషపద్యములను ప్రయోగించు విషయమున మాత్రము ఒక ప్రత్యేకతయున్నది. నన్నయగారు ఏవిశేషపద్యమును ప్రయోగించినను, కథా విషయికమయిన ఏదో ఒక మలుపు, లేక ఒక అంశముయొక్క ప్రాధాన్యము, విశేషభావస్ఫూర్తి. ఇట్లే ఏదోఒక ప్రత్యేకత సర్వత్ర గమనించవచ్చును.అయితే ఫలానా అంశమునకై ఫలానా పద్యమన్ననియము కచ్చితముగానేదియులేదు. తిక్కనగారు రచించిన పదునేను పర్వములలో పదునాల్గింట విశేషవృత్త ముల ప్రయోగములేదు. (ప్రస్థానా- మహాప్రస్థాన - తరువోజలకు తప్ప) కానిస్త్రీ పర్వమునందు మాత్రమువిశేషముగా విశేషపద్యములు గుప్పించినారు. ఇట్లుచేయుటకు స్థూలముగా నొకకారణము కనిపించును. భారతము మొత్తమున నీపర్వమొక్కటియే ఆద్యంతము దుఃఖమయయినది. సౌప్తిక పర్వములో కురుపాండవులవైరము, తత్ఫలముపూర్తియయినవి. కౌరవపాండవ మహావీరుల గణితముగ మరణించిరి. గడచిన యంశములను తలంచుకొని తలంచుకొని దుఃఖించుట, దుఃఖో పశమనమునకుకొందరు చెప్పు ఓదార్పుమాటలు, ఒక్కొక్క విషయమును తలుచు కొన్నప్పుడు కలుగు భావములు, ప్రవర్తనలు, కోప-పశ్చాత్తాపాదులు మొదలైన వైవిధ్య మిందిం తనరా నంత యున్నది. ఈపర్వము ప్రధానముగా గాంధారిది. కౌరవపాండవు లిరువురును ఆమెకు కావలసినవారే. ఒక్కొక్కయంశమున పడెడు దుంఖము, బాధ, కోపము మొదలైన ఒక్కొక్కవిధమైనవి. మనోగతమైన ఈదుఃఖ, బాధా, కోప, పశ్చాత్తాపాది బహువిషయములందలి వైవిధ్యమును ప్రదర్శించుటకే ఈ పర్వమునందింతగా విశేషవృత్తప్రయోగము చేసి నారనిచెప్పవలసియున్నది. ఆయాపద్యముల ఆయాభావస్ఫోరకతావిషయమట్లుండగా, వైవిధ్యమే ప్రధానముగా గమనించ వలసిన యంశము. ఇక ఎఱ్ఱనగారు విశేష వృత్త ప్రయోగవిషయమున నన్నయగారినే యను సరించినారు.

మహాభారతమున కవిత్రయమువారి ప్రచుర- పద్యప్రయోగ మీవిధముగానుండగా, తెలుగులో పద్యములకు ప్రధానములయిన యతిప్రాసలవిషయమును గూడ గమనింపవలసియున్నది.

నన్నయగారికి పూర్వపుశాసనములందలి యతులస్వరూపమునుగమనించినచో ఏయక్షరమున కాయక్షరమే యతిచెల్లించవలయునన్న నియమమున్నట్లు కన్పించును. కాకపోయినచో వర్గముల లోని ప్రథమ ద్వితీయాక్షరములకు, తృతీయ చతుర్థాక్షరములకు మాత్రము యతి మైత్రిని నమ్మ తించినట్లు కన్పించును. అచ్చులలో అ ఆలకు, ఇ ఈ ఎ ఏలకు, ఉ ఊ ఒ ఓలకు మాత్రము మైత్రికన్పించును. అయితే, నన్నయగారు సాధారణముగా ఈ పద్ధతినే అవలంబించినను మరి కొంత వర్ణమైత్రిలో విస్తృతిని కలిగించినారు. వర్గములందు ఏరెండేసి అక్షరములకోగాక, వర్గ లందలి నాల్గువర్ణములకును మైత్రిసంపాదించినారు. ఇట్లే మరికొన్నిచ్ఛందోగ్రంథములు బాగావెరిగి కవులప్రయోగములు బహుళమై తరువాత యతులకు పేర్లు, యతుల సంఖ్యయు చాల వెరిగినది. నన్నయగారు ప్రయోగించిన యతులను గూర్చి చెప్పవలెనన్నచో కవిజనాశ్రయమే ఎక్కువ ఉప యోగపడును. కవిజనాశ్రయకర్త 10 యతిభేదములను చెప్పినాడు. అవి యివి. 1. స్వరవడి, 2.వర్ణవడి 3,నరసవడి. 4 ఎక్కటివడి, 5.సంయుక్తాక్షరవడి, 6.పోలికవడి (మువిభక్తియతి. 7.ప్రాదియతి, 8.బిందుయతి, 9. ప్లుతయతి, 10. అఖండయతి. వీటిలో ఏడు,ఎనిమిది, తొమ్మిదవ యతిభేదములు తప్ప మిగిలినవిమాత్రమే నన్నయగారుప్రయోగించినారు. అనగా చాలావరకు నరూపాక్షరయతినే ఉపయోగించినారు. కాని తరువాత, తరువాతకవుల ప్రయోగములను బట్టి యతులలో భేదములు,యతుల సంఖ్యలో ఆధిక్యమువచ్చినది. నిత్యసమాసములందును నన్నయగారు అక్కడ పదముల విరుపున్పష్టముగా స్ఫురించు నప్పుడు తప్ప హల్లుకే యతి చెల్లించుట గమనించ వలసిన యంశము కాని తరువాత వారికేవిధమైన పరిశీలన లేకపోయినది. ఉదాహరణకు'విశ్వామిత్ర' యన్న ఋషివాచకములో విశ్వ+అమిత్ర అని విరుగనే విరుగదు. విశ్వమిత్ర యన్నప్పుడు ఋషి వాచకమైతే 'విశ్వలోని చివరి అకారము దీర్ఘమగును. అందువలన'విశ్వామిత్ర' అన్నప్పుడు అమిత్ర అన్న విరుపు,లేదా, దాని స్ఫూర్తిగానీ లేదు. కాని రంగనాథుడు తన రామాయణము (ద్విపద)న

'అవధారుదేవ విశ్వామిత్రవ మౌని' అనిఅచ్చుకు యతిచెల్లించినారు. ఈపరిశీలనలేమి యిట్లుండగా, ఇంక ననేకకారణములు- వ్యాకరణశాస్త్రము మొదలగునవి-యతులసంఖ్య పెరుగుటకు వీలయినది. కాగా నన్నయగారి భాగమున నింత తక్కువగా యతి భేదములుండగా తిక్కన ఎఱ్ఱన లలో అప్పకవి చెప్పిన 40 యతులలోనివి చాలావరకున్నవి.

ఇవన్నియు నిట్లుండగా, కవిత్రయము వారఖండయతిని ప్రయోగించినారా లేదా యన్నది నాటికినేటికి పెద్దచర్చావిషయమయి కూర్చుచున్నది. ఈచర్చకంతకు మూలము అఖండయతిని ప్రయోగించుట ఏదోయొక పెద్ద ఛందోదోషమునకు పాల్పడుటయన్న భ్రాంతి, దీనినెంతో పెద్దచేసి అందరి గుండెలనదురగొట్టిన వాడు అప్పకవి. దానిలో, కవిత్రయము వారే అఖండయతిని ప్రయో గించినారన్నచో గతియేమిఁ వారింతటి దోషమునకు పాల్పడుదురాఁ యనివించినదనేకులకు, నిజము నకు కవిత్రయము వారఖండ యతని ప్రయోగించినారు. కాని ఈ ప్రయోగము లన్నియు 'లేఖ కాధముల' వలన సంభవించినవని అప్పకవీయుల ఉద్దేశ్యము, దీనితో పాఠముల దిద్దుబాటులు

ప్రారంభమైనవి. కవిత్రయమును అఖండయతిప్రయోగ దోషవంకమునుండి సముద్ధరించు త్వరలో వెనుక ముందులు చూచుకొనకుండ దిద్దుబాటులు జరిగినవి.

ఉదాహరణకు—

'అమరవరులందుఁ బురుషో
త్తముఁడెట్లు విశేషుఁ డట్ల ధరఁజింగలతీ
ర్థములందుఁ బుష్కరత్రిత
యముగరము విశేషమభిమతార్థపదమై'
(ఆరణ్య-2-248)

ఈ పాదమున 'పుష్కరత్రితయము' అనియున్నదికదాఁ కాని

తీర్థములందునఁ బుష్కరతీ
ర్థముగరము విశేషమభిమతార్థప్రదమై'

అన్న పాఠాంతరము 'సంశోధితప్రతి" (ఉ. విశ్వవిద్యాలయము) యందు అథోజ్ఞావికగా చూపబడినది. కూచిమంచి వేంకటరాయడు తన 'సుకవిమనోరంజన' మందు ఈ పాఠమునే చూపినాడు. కాని ఈ పాఠమందు అఖండయతి ఆపన్నమైనది. అందువలన 'పుష్కరత్రితయము' అని పరిష్కరించి నన్నయగారిని తద్దోషముక్తులను చేయుట జరిగినది. కాని, ఈ పద్యమువెన్వోంటనే యున్న వచనము.

'పుష్కరంబునఁ బదియేండ్లు వసియించిన వారికి.....అని'పుష్కరంబున' అనుపదముతో మొదలయి సాగుచున్నదిగాని, 'పుష్కరత్రితయంబున' అని సాగుటలేదు. పైపద్యమున 'పుష్కరత్రితయ' మని యున్నదన్నచో, ఈ వచనముగూడ అట్లే మొదలు కావలసియుండెడిది కాని, 'పుష్కరంబున' అనికాదు. కావున వచనమందు మార్పులకు గురికాని 'పుష్కరంబున' అను దానినిబట్టి పైపద్యమందును 'పుష్కరతీర్థము' అనియే యుండవలెనని నిశ్చయించుట సులభము ఇట్లున్నప్పుడే అక్కడి రచన సంగతమగును. ఇది గుర్తింపక, కేవలము అఖండయతిని తొలగించుటకు వైవిధమయిన అసంగతపాఠమును కల్పింపవలసి వచ్చినది. కవిత్రయ ప్రయోగములెక్కో ఈ విధమయిన మార్పులకు గురియైనవి. కాని ఇంకను 'పరిష్కరింప'బడని పాఠములు అఖండ యతితో మిగిలియే యున్నవి. ఉదా:-

'నిక్కము సర్వదోషముల నీగిభజింతురు.....
(ఆరణ్య 5-189)

'ఈగి' అజాది. హలాది (నకారాది) కాదు. మరి 'నిక్కము' హలాది (నకారాది)యగుటనిక్కమే. అందువలన ఈ స్థలమందు అఖండయతి తప్పదు. కూచిమంచి వేంకటరాయడు కవిత్రయమువాని అఖండయతి ప్రయోగములను 70 చూపించినాడు. వాటిలో కొన్ని సవరింపబడిగ ఈనాడు ముద్రితప్రతులందు కనిపించుచున్నవి. కొన్ని సవరింపబడక యథాతథముగానున్నవి. ఇంతకు కవిజనాశ్రయకర్తకు అఖండయతిని చెప్పుటకు ఆధారము నన్నయగారిలోనే యున్నదన

వచ్చును. (కవిజనాశ్రయమున చెప్పబడిన అఖండయతి ప్రక్షిప్తమన్నవాదమున్నది. అది వేరు విషయము) కాగా అఖండయతి కవిత్రయమునకు సమ్మతమే యనవచ్చును.

ఇక ప్రాసవిషయము చూచినచో, నన్నయగారు ప్రాసలలో భేదములేమియు నువయోగించ లేదనియే చెప్పవలెను. సామాన్యముగా సర్వత్ర ప్రాసహల్ ప్రధానముగానే సాగినది. కాని ఒక్క చోట మాత్రము ఋకారమునకు రేఫప్రాస చెల్లింపబడినది.

'ఆ ఋషికుమారు గట్టిన
చీరను మృదులములు.....' (ఆరణ్య. 3-104)

ఇట్లే రేఫయుతమునకు, అయుతమునకును ప్రాసకన్పించును.

'క్షత్రియ క్షత్రియ రిత్రము ధాత్యరఘు.....' (ఆది. 2-176)

ఖండానుస్వారయుతమునకు, అయుతమునకు ప్రాసచెల్లించినట్లు చెప్పబడుచున్నది. కాని అరసున్న ఉనికిని గూర్చిన వివాదములనుబట్టి దీనిని నిశ్చయించుటకు వీలులేదు. ఇక ద, ధ లకు డ-ఢ లకు ప్రాసలు చెల్లించిన స్థలములు, న-ణ లకు, ల-ళ లకు చెల్లించిన స్థలములు కొన్ని యున్నవి. ఇవి తప్ప నన్నయగారు మరే విధమయిన ప్రాసలు చెల్లింపలేదు. యతుల యందు వలె ప్రాసల యందు భేదము లధికములేవు. చాల తక్కువ.

ఇదిట్లుండగా, నన్నయగారు ద్విత్వమకారమునకు, బిందు పూర్వకబకారమునకు ప్రాస చెల్లించినారని —

ఇమ్మగ సర్వలోకజను లెవ్వనియేని ముధామృతాంశు బిం
బమ్మున సద్భవంబయిన భారత వాగమృతంబు కర్ణరం
ధ్రమ్మున సంజలిం దవిలి ద్రావుదు రట్టిముసీంద్రలోకవం
ద్యుం బరముం బరాశరసుతుం బ్రణమిల్లి కరంబు భక్తితోన్. (ఆది. 1-77)

అన్న పద్యము చూపబడుచున్నది. ఎవరు చూపినను ఇదే పద్యము అయితే 'నన్నయ పదప్రయోగసూచిక'లో 'ఇమ్మ' మరియు 'ఇంబు' అను రెండు పదములకును ఇదే పద్యము "ఇమ్మగ' అను పాఠముతో నొకసారి చూపబడినది. మరి ఈ పద్యమున 'ఇమ్మగ' అని యున్నదా? లేక 'ఇంబుగ' అనియున్నదా? 'పంబి' అన్న పదమునకు 'పమ్మి' అని రూపాంతర మున్నది. 'పంబి' 'పమ్మి' అన్న రెండు రూపములను నన్నయగారు ప్రయోగించినారు (చూ. ఆది-1-44, ఆది-1-77) పంబి వినంబొలుచు, 'పమ్మినయట్టి కోపపరుపాలికి'- అయితే. ఇంబు ప్రయోగ మీపద్యమునై నాధారపడియున్నది నాల్గవపాదమున ప్రాసలో బిందుపూర్వక బకార ముండుటచే ఇక్కడ "ఇంబు" అని ఉన్నదనుటయే యుక్తము. "బింబమ్మున, రంధ్రమ్మును" అనునవి ప్రథమావిభక్తివి, "బింబంబున రంధ్రమ్మును" అని యుండవచ్చును. ఈవిధముగా చూచినచో ఈ పద్యమున ప్రాస విశేషమేమియునుండదు. ఇదిగాక, ద్విత్వ మకారమునకు బిందుపూర్వక మకారమునకు ధ్వనిసామ్య ములేదు ఇది లేని ప్రాస నన్నయగారుపయోగించలేదు. కావున పైపద్యమున ఉన్నదనుకొనబడు ప్రాస ఉండుటకు వీలులేదు. సంశోధితముద్రణమున "ఇంబుగ" అనియే గ్రహించబడినది.

నన్నయగారి తరువాత వెలిగిన ప్రాసభేదములలో కొన్ని ఎఱ్ఱన తిక్కనలయందు కనిపించును. తిక్కనగారొక ప్రత్యేకమైన ప్రాసను ప్రయోగించినారు. అది ఇది-

'ద్యూతక్రీడకు కొండొక నేర్తున్'

ప్రథమపాదమున ఒక్కతకారముండగా,దానికి 'ర్త' ప్రాసచెల్లింపబడినది. అయితే 'నేర్తున్' అని ఈనాడు వ్రాయబడినట్లుగాక 'నేతున్' అని ప్రాచీనకాలమునుండి వ్రాయబడెడిదని, వై వద్యమున నట్లువానికొనగా, రేఫగుర్తు తకారమునకు ప్రక్కనుండుటచే, తకారము తకారముగానే కనబడుటచే వైవిధముగా తిక్కనగారు ప్రాసచెల్లించియుందురన్న యభిప్రాయమున్నది. కాని,ప్రాసనుపయోగించునప్పుడు ఉచ్చారణనుబట్టిచూచుకొందురుగాని వ్రాతనుబట్టికాదు. అదిగాక, తిక్కనాదులకు వారు పద్యములు చెప్పగా వ్రాసెడివారు వ్రాయసగాండ్రు. కాగా ఉచ్చారణబట్టియే తిక్కనగారిక్కడ ప్రాస చెల్లించియుండవలెను. మరి యిక్కడి ప్రాసకు గతిఁ కూచిమంచి తిమ్మనకవి 'నేర్చున్' నేర్చున్' అనువాటికి రేఫ లోపములను చెప్పి నేతున్, నేచున్' అనురూపములను సాధించినాడు. ఈ సాందివు తిక్కనగారి రక్షింపునకే యేమోమరి. ఎందుకనగా, నేర్తు,నేర్చు'లకు బదులు 'నేతు' నేచు అను రూపాంతరములు వారి రచనలయందు అన్యత్ర కన్పించవు. అందువలన ఈ ప్రయోగమునకు ప్రమాణము అలభ్యము. మరి ఇట్టి ప్రాసప్రయోగము కూడ అన్యత్ర లేదు. రూపాంతరము లున్నవన్నచో వేచీయే లేదు. లేనిచో దీని నొక ప్రత్యేక ప్రాసవిశేషముగానే భావించవలెను.

ఈపద్యములు. యతిప్రాసల ప్రయోగము లిట్లుండగా, నన్నయగారొక్కరే, 'దండక'మును ప్రయోగించినారు. అదియు నొక్కచోటనే, కిరాతార్జునుల యుద్ధము తరువాత కిరాతుడు శివుడుగా ప్రత్యక్షమైనప్పుడు అర్జునుడు చేసినస్తుతిరూపమునననున్నది. దండకమొక చిత్రమయినది. పాదవిభజనలేదు కాబట్టి ఇది అటు పద్యవిభాగమున చేరదు. మరి గణముల ప్రయోగముండునుగాన ఇటు వచనవిభాగమున చేరదు. ఈ రెండువిధముల కిది యొక వారధివంటిది. నన్నయగారి ఈదండకమందు తగణ ప్రధాన్య మున్నది. మొత్తముదండక మాద్యంతము 136 తగణములు + చివర నొక గురువుతో నున్నది. మరి తిక్కనగారుగాని, నన్నయగారినే అనుసరించిన ఎఱ్ఱసగారుగాని ఈదండకమును ఉపయోగించలేదు.

అయితే మువ్వురును వచనముల నుపయోగించినారు. సంస్కృతమున ఆద్యంతము పద్యమయమయిన కావ్యములకే ప్రాచుర్యము. పద్యవచన సమ్మేళనముగల చంపూపద్ధతికి ప్రయోగము లేదనికాదు. కాని ప్రాచుర్యములేదు. ఈ చంపూపద్ధతిని తెలుగునకు ప్రసాదించినది నన్నయగారు. దాదాపుగా సర్వాంధ్రకావ్యప్రపంచము ఈ పద్ధతిలోనే యున్నదని చెప్పవచ్చును. ద్విపదకావ్యములు శతకములవంటివి దీనికపవాదములు. ద్విపదకావ్యాదులు ఏకచ్ఛందోమయములు వివిధచ్ఛందోమయమై, వచనరహితమయిన పద్ధతిని తిక్కనగారు తమ ఉత్తరరామాయణముతో ప్రారంభించినను, దానికి ప్రాచుర్యము కలుగలేదు. ఇంతెందుకు, ఆయనయే భారతమును నన్నయగారి పద్ధతిలో చంపూకావ్యముగా తీర్చిరి. అయినను ఆయనకు నిర్వచన కావ్య

రచనపై ఆస్థ తీరలేదు. భారతము నంతయు చంపుగానే తీర్చిన, మౌసలపర్వమును మాత్రము నిర్వచనముగా తీర్చినారు. ముద్రిత ప్రతులందు 34 వదిగా కన్పించు చిన్న వచనము నిరర్థకమేకాక అనర్థము కూడనై ప్రక్షిప్తమని విమర్శకులు నిర్ధారించుచున్నారు. మరి యక్కడి రచనారీతిని గమనించిన నీ యంశముస్పష్టమగును.

కవిత్రయము వారి భారతమున వచనముల సంఖ్య చాలహెచ్చు. ఒకటి, రెండు, మూడు పదములతోడి మిక్కిలి చిన్నవచనములు గూడ నెన్నోయున్నవి. పూరోత్తరపద్యసంయోజకతకుమించి ఇట్టివాటి ప్రాధాన్యములేదు. వర్ణనలందు, వట్టిగా విషయమును చెప్పుట యందును వచన ప్రయోగమున్నది.

ఇంతవరకు చెప్పినది కవిత్రయము వారు మహాభారతమందుచేసిన చ్ఛందస్సుల ప్రయోగము దానిని గూర్చిన మరికొన్ని ఇతరాంశములనుగూర్చి దిక్ప్రదర్శనముగ మాత్రమే.వివరించవలసిన యంశములు,వివరములు ఇంకను సూక్ష్మముగా పరిశీలించవలసినవి ఎన్నో ఉండనేఉన్నవి. కాగా కవిత్రయమువారి ఛందఃప్రయోగమును గూర్చిన రేఖాచిత్రమును ప్రస్తుతీకరించుటయే ప్రస్తుతోద్దేశము.మరియుపదులుగా వందలుగా ప్రయోగింపబడిన వేరువేరు పద్యములకు కవిత్రయము వారు నేర్పిన నడకలు మొదలగు పద్య విద్య-లేక పద్య శిల్పమునకు సంబంధించిన పలువిషయములు ఈ వ్యాసపరిధికిరానివి. అ విషయములలోనికిపోవుట చెరువునుండి సంద్రమునకు దూకుట.

మహాభారతమున పద్యగద్యములు

అ కా రా ది క్ర మ ము

సంస్కృతీయ విశేషవృత్తములు

	పద్యము పేరు	నన్నయ	తిక్కన	ఎఱ్ఱన
1.	ఆంబురుహము	1	1	—
2.	ఇంద్రవ్రజ	—	1	—
3.	ఉపజాతి	—	1	—
4.	ఉపేంద్రవ్రజ	—	1	—
5.	కవిరాజ విరాజితము	2	4	—
6.	క్రౌంచపదము	—	1	—

7.	జలధరము	—	2	—
8.	తరళ	25	5	—
9.	తోటకము	1	2	—
10.	తోదకము	—	1	—
11.	దోదకము	—	2	—
12.	ద్రుతవిలంబితము	—	1	—
13.	నర్కుటము	—	2	—
14.	పణవము	—	1	—
15.	పద్మకము	1	—	—
16.	పృథ్వి	5	—	—
17.	ప్రహరణకలితము	—	1	—
18.	బంధురము	—	1	—
19.	భాస్కరవిలసితము	—	1	—
20	భుజంగప్రయాతము	—	2	—
21.	మంగళమహాశ్రీ	—	1	1
22.	మంజుభాషిణి	—	1	—
23.	మందాక్రాంత	—	1	—
24.	మణిగణనికరము	—	1	—
25.	మణిభూషణము	1	—	—
26.	మణిమాల	—	1	—
27.	మత్తకోకిల	26	8	13
28.	మహాస్రగ్ధర	2	16	2
29.	మానిని	2	3	—
30.	మాలిని	7	46	1
31.	మేదిని	—	1	—
32.	రథోద్ధతము	1	—	—
33.	లయగ్రాహి	1	4	—
34.	లయవిభాతి	—	2	—
35.	వనమయూరము	—	2	—
36.	వసంతతిలక	3	1	—
37.	శిఖరిణి	—	1	—
38.	శుద్ధవిరాటి	—	1	—
39.	సరసిజము	—	1	—
40.	స్రగ్ధర	1	9	2
41.	స్రగ్విణి	—	1	1
42.	స్వాగతము	2	1	—

దేశీయ విశేష పద్యములు

43.	ఉత్సాహ	4	7	2
44.	తరువోజ	12	7	2
45.	మధురాక్కర	1	—	2
46.	మధ్యాక్కర	39	—	1

సంస్కృతీయ ప్రచుర వృత్తములు

47.	ఉత్పలమాల	185	696	16
48.	చంపకమాల	242	1004	1352
49.	మత్తేభవిక్రీడితము	61	268	69
50.	శార్దూలవిక్రీడితము	18	122	18

దేశీయ ప్రచుర పదములు

51.	ఆటవెలది	195	1022	91
52.	కందము	1219	1022	413
53.	తేటగీతి	183	1584	109
54.	సీసము	251	1152	102
55.	దండకము	1	—	—
46.	వచనము	1505	11384	496

—కోవెల సంపత్కుమారాచార్యులు.

విషయసూచిక

— (o) —

అనుశాసనికపర్వము - ప్రథమాశ్వాసము

విషయము	మూలము		పుట
గౌతమీ లుబ్ధక సర్ప మృత్యు కాల సంవాదము	13-1-9		
అగ్నిదేవుఁడు సుదర్శన యనుకన్యను వివాహంబు నేసికొనుట	13-2-12		8
సుదర్శను నింటికి ధర్మదేవత యతిథియై వచ్చుట	13-2-48		12
ఇంద్రమతంగసంవాదం బను సితిహాసప్రకారము	13-3-8	(కుంభ)	16
విశ్వామిత్రునకు బ్రాహ్మణ్యంబు గలిగినతెఱు	13-3-1		18
పితహవ్యుం డనురాజునకు బ్రాహ్మణత్వము గలిగినప్రకారము	13-8-1	(కుంభ)	21
భీష్ముఁడు ధర్మరాజునకు దైవపౌరుషంబులతెఱుం గెఱింగించుట	13-6-1		24
భీష్ముఁడు ధర్మజున కాశ్రయం బెప్పుడు నపరిత్యాజ్యం బని చెప్పుట	13-11-1	(కుంభ)	27
విభులకుం బాటింపవలయువారిని భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట	13-8-1		28
భీష్ముఁడు ధర్మజునకుఁ బరమ మైనధర్మంబు నెప్పుట	13-16-1	(కుంభ)	29
భీష్ముఁడు ధర్మజునకు గరుత్మంతుని చరిత్రంబు నెపగు	13-19-1	(కుంభ)	31
కద్రువ తనకొడుకులకు జనమేజయునివలన నాశంబు గల్గునట్లు శపించుట	13-23-1	(కుంభ)	36
కశ్యపుఁడు గరుడునకు గజకచ్ఛపంబులతెఱుం గెఱింగించుట	13-25-1	(,,)	40
గరుడుఁ డింద్రుని జయించి యమృతంబు దెచ్చి కద్రువకుఁ జూపుట	13-28-1	(,,)	45
బ్రాహ్మణుఁడు హీనవర్ణునకు వైదికమంత్రంబు లుపదేశింపఁ గూడ దనుట	13-10-1		49
అక్ష్మీనివాసస్థానములు	13-11-1		51
భంగాస్వనుఁ డనురాజు స్త్రీయై కుమారులం గాంచినప్రకారము	13-12-1		52
ఇంద్రుఁడు భంగాస్వనునకుఁ గోరినవరంబు లిచ్చి యనుగ్రహించుట	13-12-33		55
సనత్సుజాతుండు నారదున కుపదేశించిన తత్త్వప్రకారము	13-33-1	(కుంభ)	59
గరుత్మంతుఁడు మునులకు విష్ణుదేవుని మహిమాతిశయంబు నెప్పుట	13-49-1	(,,)	63
విష్ణుదేవుఁడు గరుత్మంతున కుపదేశించినయాత్మ తత్త్వప్రకారము	13-43-1	(,,)	70

అనుశాసనికపర్వము - ద్వితీయాశ్వాసము

అష్టావక్రుం డనుమునికుమారుని చరిత్రము	13-19.10		73
ఉత్తరదిశ యష్టావక్రుని చిత్తశుద్ధిఁ బరీక్షించుట	13-20-50		76
భీష్ముఁడు ధర్మరాజునకుఁ దాన పాత్రభూతుల తెఱుం గెఱింగించుట	13-23-1		81
దైవపిత్ర్యంబు లగుదానంబులకుఁ బాత్రభూతుల నిరూపించుట	13-24-49		85
భీష్ముఁడు ధర్మరాజునకుఁ బుణ్యతీర్థవిశేషంబుల నెఱిఁగించుట	13-26-1		89
అత్రిప్రముఖమహర్షులు శరతల్పగతుం డైన భీష్ముఁ జూడవచ్చుట	13-27-1		95

విషయము	మూలము		పుట
భీష్ముఁడు ధర్మరాజునకు గంగాప్రభావంబు సెప్పుట	13_27-19		95
వాసుదేవనారదసంవాదప్రకారము	13_66_ 1	(కుంభ)	101
వాసుదేవ భూదేవి సంవాద ప్రకారము	13_66- 1	(,,)	103
నారదపంచచూడాసంవాదం బనునితిహాసము	13_38- 1		107
దేవశర్మ యను మునివరుభార్య రుచి యనుదాని చరిత్రము	13_40- 1		109
భీష్ముఁడు ధర్మజునకు గాంధర్వాదివివాహముల తెఱంగెఱింగించుట	13-14- 1		115
భీష్ముఁడు ధర్మజునకు నౌరసాదిపుత్త్రి భేదంబు తెఱంగు సెప్పుట	13_49- 1		119
చ్యవననహుషసంవాదం బనునితిహాసము	13_50_ 1		121
చ్యవనకుశికసంవాదం బనునితిహాసము	13-52_ 1		126
చ్యవనుఁడు తనయోగబలంబునఁ గుశికునకు నాకలోకంబు చూపుట	13_54_ 1		132
భీష్ముఁడు ధర్మజునకు దానివిశేషముల నెఱింగించుట	13_92-29	(కుంభ)	135
భూదానమహిమాభివర్ణనము	13_61_ 1		137
నక్షత్రదానమహిమాతిశయనిరూపణము	13_63_ 1		142
తిలదానవిషయకయమబ్రాహ్మణసంవాదము	13_67_ 1		148
నృగచరిత్రము	13-69_ 1		149
నృగుఁడు శ్రీకృష్ణవలనఁ బాపవిముక్తుఁడై పుణ్యలోకమునకుఁ బోవుట	13_69-28		152
గోప్రభావవిషయకం బగునౌద్దాలకిపుత్త్రిచరిత్రము	13_70- 1		154
ఇంద్రునకు బ్రహ్మ చెప్పిన గోదానవిషయక వాక్యములు	13-71 _5		157

ఆనుశాసనికపర్వము - తృతీయాశ్వాసము

ధర్మజునకు భీష్ముం డనుశ్లేయంబులఁ జెప్పుట	13_74-1		161
బృహస్పతి మాంధాతకుఁ దెలిపినగోదానవిధిప్రకారము	13-75- 4		162
గోవులకుఁ గపిలత్వంబు సిద్ధించిన ప్రకారము	13-76_21		165
వేదవ్యాసముని శుకునకుఁ దెలిపినగోప్రభావప్రకారము	13_80_ 6		169
సుమిత్రుఁ డనుమునిచేఁ బోషింపఁబడినగోవులప్రభావము	13-120- 1	(కుంభ)	173
గోవులు రంతిదేవుయజ్ఞపశువులై గోలోకంబునకుఁ బోవుట	13-123_36	(,,)	178
వేదవ్యాసముని శుకునకుఁ జెప్పిన కపిలగోమహానుభావము	13_126_ 2	(,,)	181
గోశ్రీసంవాదము	13_81_ 2		183
భీష్ముఁడు ధర్మజునకు సువర్ణదానమహిమాతిశయంబు చెప్పుట	13-83_ 6		186
వసిష్ఠుఁడు పరశురామునకుఁ జెప్పిన సువర్ణమహిమము	13_83_40		189
భీష్ముఁడు ధర్మజునకుఁ బితృపూజావిధానం బెఱింగించుట	13_87_ 3		193
అత్రిమహాముని నిమి కెఱింగించిక శ్రాద్ధక్రియావిశేషము	13_91_ 3		198
సప్తర్షి వృషాదర్భిసంవాదం బనునితిహాసంబు ప్రకారము	13_94_ 4		203

విషయము	మూలము	పుట
వృషాదర్భి పుత్తెంచిన కృత్తి ఋనస్సఖునిచే మృతిఁ బొందుట	13-95-48	206
ఉపానద్దానవిషయక నూర్య జమదగ్ని సంవాదము	13-97-3	212
భూద్రున కవళ్యానుష్ఠేయం బైనధర్మము నిరూపించుట	13-146- 4 (కుంభ)	221
సర్వవర్ణ సామాన్యధర్మ నిరూపణప్రకారము	13-152- 1 (,,)	221
వరాశరమునిప్రణీత ధర్మవిశేషము	13-153- 1 (,,)	226
తటాకనిర్మాణఫలవిశేషము	13-92- 1	226
ఆనుశాసనికపర్వము - చతుర్థాశ్వాసము		
ధూపదీపనైవేద్యంబుల ఫలవిశేషము	13-155- 1 (కుంభ)	235
భీష్ముఁడు ధర్మజునకు నహుషునిధూపదీపదానవిశేషంబు చెప్పుట	13-156- 1 (,,)	240
ఇంద్రమతంగమహాముని సంవాదము	13-159-11 (,,)	244
భగీరథునకు బ్రహ్మతో నైనసంవాదప్రకారము	13-190- 1 (,,)	248
ఉపవాస విధివిశేషము	13-163- 8 (,,)	259
హరసనత్కుమారసంవాదప్రకారము	13-165- 5 (,,)	264
సనత్కుమారుండు శివునకు దేహాంతర్గతదైవతములం దెల్పుట	13-167- 1 (,,)	267
,, సాంఖ్యయోగంబుతెఱం గెఱింగించుట	13-168- 1 (,,)	271
అహింసాస్వరూప నిరూపణము	13-176- 6 (,,)	282
మాంసభక్షణ మందలి రుచివిశేషంబు మానుట దుష్కరంబని చెప్పుట	13-178- 7 (,,)	285
వేదవ్యాసుఁడు గీటంబునకు నుత్తమజన్మంబులు గలుగ ననుగ్రహించుట	13-180- 1 (,)	290
వ్యాసమైత్రేయసంవాదము భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట	13-182- 1 (,,)	293
నారదపుండరీక సంవాదం బనువరమేతిహాసప్రకారము	13-186- 1 (,,)	296
భీష్ముడు ధర్మజుఁనకు శ్రీకృష్ణునిచరిత్రంబు సెప్పుట	13-203- 1 (,,)	302
ఉమామహేశ్వరసంవాదం బను నితిహాసము	13-205- 1 (,,)	308
శివుఁడు పార్వతికిఁ దన శ్మశానవాసితకుఁ గారణంబు సెప్పుట	13-207- 1 (,,)	310
ఆనుశాసనికపర్వము - పంచమాశ్వాసము		
శివుఁడు పార్వతికి వర్ణాశ్రమాచారంబు తెఱం గెఱింగించుట	13-128-28(అను-1-15)	315
శివుఁడు పార్వతికిఁ దనస్వరూపంబు సెప్పుట	13-580-15 (అను-1)	319
శివుఁడు పార్వతికి రాజత్వమహిమాతిశయంబు సెప్పుట	13-అను1-15-875	324
శివుఁడు పార్వతికి వర్ణకర్మపరిపాకంబులతెఱఁ గెఱింగించుట	13-అను1-15-1525	331
శివుఁడు పార్వతికి నాయుర్వృద్ధిక్షయంబులకుఁ గారణంబులు సెప్పుట	13-అను1-15-2300	341
శివుఁడు పార్వతికి స్వప్నాదులతెఱఁ గెఱిగించుట	13-అను1-15-2457	345

విషయము	మూలము	పుట
శివుఁడు పార్వతికి మానస వాచిక కాయికము లను త్రివిధ పాపములఁ దెల్పుట	13-అను_15_2792	350
శివుఁడు పార్వతికి దానఫలవిశేషంబుల నెఱింగించుట	13-అను1_15_3205	354
శివుఁడు పార్వతికి ధర్మవిశేషంబులతెఱం గెఱింగించుట	13-అను1_15_3630	360
శివుఁడు పార్వతికి సాంఖ్యప్రకారంబు దెలుపుట	13-అను1_15_4066	365
పార్వతి శివునకుఁ బ్రతివ్రతాధర్మంబులతెఱఁ గెఱిఁగించుట	...	383
పార్వతి శివునకుఁ బ్రతివ్రత కనర్హంబులగు ధర్మంబులఁదెలుపుట	13_అను1-15-4606	377
భీష్ముఁడు ధర్మజునకుఁ బరప్రాప్తిహేతుభూతం బగు జపవిశేషంబు దెలుపుట	13-అను1_17_5	379
విష్ణుమంత్రధ్యానం బవశ్యానుష్ఠేయం బని చెప్పుట	13_ 35_ 4	382
విష్ణునామ ప్రభావంబు దెలుపుట	13_135_121	384
బ్రాహ్మణపూజానమస్కారంబులు బరమోత్కృష్టంబులని చెప్పుట	13-186- 1	386
పవనకార్తవీర్యార్జునసంవాదము భీష్ముఁడు ధర్మజునకుం జెప్పుట	13-137- 2	387
పవనుఁడు గార్త్యవీర్యార్జునకు నత్రిప్రభృతులమహిమ సెప్పుట	13_141_ 1	390
భీష్ముఁడు ధర్మరాజునకుఁ గృష్ణుని ప్రభావం బుపన్యసించుట	13_143- 3	392
కృష్ణుఁడు ధర్మరాజునకు బ్రాహ్మణప్రభావంబు సెప్పుట	13-144- 1	394
దుర్వాసుఁడు కృష్ణునిమనఃశుద్ధి పరీక్షించి యనుగ్రహించినప్రకారము	13-144-14	395
కృష్ణుఁడు ధర్మజునకు శివునిమహిమ చెప్పుట	13_145_ 3	398
కృష్ణుఁడు ధర్మజునకు శివనామనిర్వచనంబు చెప్పుట	13-126- 1 (కుంభ)	400
భీష్ముఁడు ధర్మజునకు ధర్మసూక్ష్మ ప్రకారంబు సెప్పుట	13-147-10	403
భీష్ముఁడు ధర్మజునకు సాధ్వసాధుజనుల నిరూపించి సెప్పుట	13-148- 8	407
శుభాశుభంబులు పూర్వజన్మకృతపుణ్యపాపంబులచేఁ గల్గునని చెప్పుట	13-149-10	408
భీష్ముఁడు ధర్మజు నూఱడించి కరిపురంబునకుఁ బంపుట	13- 52- 5	410
ధర్మజుఁడు కృష్ణాదులఁ దోడ్కొని భీష్మునియొద్దకుఁ బోవుట	13-153- 9	412
భీష్ముఁడు శరీరంబు విడుచుటకు శ్రీకృష్ణుననుజ్ఞ గొనుట	13-153-39	414
భీష్ముఁడు శరీరంబు విడిచి నాకలోకగతుం డగుట	13-153-46	416
పరలోకగతుండైన భీష్మునకు నగ్నిసంస్కారంబు సేయుట	13-154- 8	416
పుత్రశోకాతురయైన గంగాదేవి కృష్ణాదులఁ గనుగొని దుఃఖించుట	13_154-18	418
పుత్రమరణదుఃఖితయగు గంగను గృష్ణద్వైపాయనుం డూఱడించుట	13-134-26	419

శ్రీ మ దా ం ధ్ర మ హా భా ర త ము

ఆనుశాసనికపర్వము - ప్రథమాశ్వాసము

—o—o—o—

1. క. [1]శ్రీమత్కటాక్షరోచి
స్తోమసముల్లాసవిహితసుస్థిరలక్ష్మీ
భూమానందితభ క్త
వ్యామోహవిదూరయు క్త హరిహరనాథా.

2. వ. దేవా వై శంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు [1]దివ్యజ్ఞాన దేదీప్యమానుండైన దేవవ్రతుండు వివరింప వివిధంబులగు ధర్మంబు లాక ర్ణించి యజాతశత్రుం డతనికి [2]సభ క్తికప్రణామం బాచరించి వినయవిశేష విభూషితుండై.

3. సీ. అనఘ నాదగుచి త్తమునకు శమంబు గా
వించుటకై నీవు వివిధ విశద
భంగులఁ బరమ కృపా[1]నిరతుండవై
సకలధర్మోపదేశములుఁ జేసి
తిమ్మెయిఁజెప్పఁగా నించుక [2]యేనియు
శమము లేకున్నది చలముకొని య

---

1. 1. ఈ పర్వమునకు సంస్కృత ప్రతులన్నిటిలోను "అనుశాసన పర్వము" అనియే వ్యవహారము. వి. వి. యస్. శాస్త్రి ప్రతియందు 'అనుశాసన', ఆనుశాసనిక, అను రెండు పేర్లును గలవు. నన్నయభట్టు ఆనుశాసనికమనియే వాడినాడు 1 - 1 - 33 & 60
2. 1. పరిజ్ఞానదేదీప్యమానసుండైన - శ; పరిజ్ఞానదేదీప్యమానుండైన - ఇ కొన్నిప్రతులు.
2. సద్భక్తింప్రణామంబు - మ. వీ. శ. ష. స.
3. 1. నమన్వితుడవై - ఐ. ఖ. గ. వ 2. కేనియు నాకు శమము -మ. వ. స.

నేకబంధుల వధియించి నది యొక్క
తలయు నీ కలిగిన దారుణత్వ

ఆ. మొక్కతలయు నైన యుగ్రకర్మంబులు
చిత్తవృత్తిఁ ³దగిలి యుత్తలంబుఁ
జేయ శాంతి యెటు సిదించు మునిమాన
నీయ యింక నేమి సేయువాఁడ.

4. వ. దుర్యోధనుం డతిలోభంబున నాతోఁ బంచి కుడువ నొడంబడండ యేనును నాగ్రహంబున నతనికిరాజ్యం బిచ్చి తొలంగి నిలువను మాయిద్దఱ కతంబున నింత పుట్టెం బశ్చాత్తాపం బెప్పాటనుం ద్రోపువడ దయ్యెడు.

-: గౌతమీ లుబ్ధక సర్ప మృత్యు కాల సంవాదము:-

సం. 13_1_9

5. చ. అనవుడు భీష్మాఁ డిట్టులను నాతనితో నకటా వధింపఁగా
మనుజుఁడు గర్హగాఁడు వినుమా యితిహాస మొకండు నెప్పెదన్
మనుజవరేణ్య గౌతమి యనంగ ¹శమాన్విత యొక్కభూసురాం
గన యురగంబుచే సుతుఁడు గాలవశత్వముఁ బొంది యుండఁగన్.

6. చ. వగచుచుఁ ¹జూడ నయ్యురగవల్లభు రజ్జునఁ గట్టి తెచ్చి య
మ్మగువకుఁ జూపి²దీనిఁ దల ద్రుందఁగ మోఁదెదఁ గోల నొండె రెం
డుగ నెఱగ త్తి వ్రేసెదఁ గడుం జెడు గీపొడపాఁపపుర్వు నే
మిగతి వధింతు నంచు నొక మేటికిరాతుఁడు రోషదీప్తుఁడై.

7. క. ¹ఉన్నఁ గని యప్పడంతి యో
యన్న విడువు భుజగనాథు ననవుడు నతఁడీ
పిన్నాతని ప్రాణంబులు
గొన్నది యిది దీనియుసుఱు గొనిపోదనని పోవున్.

---

3. దివిరి _అ. ఈ; గలంగి యుత్తలంబు - క

5. 1. గుణాన్విత - ఓ

6. 1. నుండ - ఎ. ఐ. ఖ. గ. మ. వ. శ. ష. 2. దీనితల - కొన్ని ప్రతులు.

7. 1. ఉన్నంగని పడతుక యోయన్న - ఆ. క. మ. వ. పి. శ. ష.

8. వ. అనిన నకోర్కమలి యక్కరాతుం జూచి.

9. క. విధివశమున వచ్చినకీ
డధములు గొనియాడి [1]వెడగులై విపులభవాం
బుధి మునుఁగుదురు మునుంగరు
సధర్మ్మలగు నుత్తములు [2]ప్రశాంతిఁ జులుకనై.

10. వ. అదియునుంగాక.

11. క. ఈపాముఁ జంప బ్రదుకునె
నా పుత్రుఁడు విడువు మర్జునక నావుడు వాఁ
డీ [1]పేదమాట లెల్లను
గోపవివశుఁడైన నాకుఁ గొలుపవు ముగ్ధా.

12. ఉ. కావున నెట్లుఁ జంపుదున కాని భుజంగముఁ బోవ[1]నీను జూ
నావుడు నింతి యర్జునకనామము నీ కవదాతభంగిఁ
గావలదే మహీసురులు గా దనుచొప్పునఁ దత్సహోయులుం
బోవరు గాదె యేల నినుబోఁటికిఁ గ్రూరత నాదుసన్నిధిన్.

13. సీ. హింసకు నొడఁబడ నే నెట్లు ననవుడు
జనబాధకములై న జంతువులను
[1]జంపినఁ బాపంబు సమకూర దని పల్కి
బోయ వట్టినరిపుఁ బొరిగొనంగ
[2]వల దని చెప్పె నవ్వనిత వాఁ డహిఁ దెగఁ
జూచి జనంబులఁ గాచుటు [3]అదె
వృత్రుఁ జంపఁ డె దేవవిభుఁడు యజ్ఞ
ధ్వంసనము సేయఁడే ఘాలనయనుఁ డట్లు

---

9. 1. వెడగులై - ట. క గ. జ. ట. మ. వీ. శ. ష. స; వికలులై - ట; ప్రేగులై - వా.
2. ప్రశాంతింజులుకన్ - స.

11. 1. పెడ మాటలు వినగా - కొన్ని ప్రతులు.

12. 1. నీఁ జుమీ - ఐ. ఒ. ఖ (వ్యతిరేకార్థక ప్రతీతి కలదాఁ)

13. 1. వధియింప బాపంబు వచ్చునే యని - శ. ష. కొన్ని ప్రతులు. 2. జనదని - కొన్ని ప్రతులు 3. టరుదె - శ. ష. కొన్ని ప్రతులు

తే. [4]కావె ధర్మ్మవు హింసలు నీవు దిని
కియ్యకొను మని తఱిమె న ల్లెంత దఱిమి
నను దయావతివైన యన్నాతి పాప
మునకుఁ జొరదయ్యె బోయ కిట్లనియెఁ జాము.

14. క. ఏ నేమి తప్పు సేసితిఁ
గానవు నెఱి నీవు లెస్సగా మృత్యుపరా
ధీనత బాలునిఁ గఱచితిఁ
గాని వినుము లేవు రోషకామాదు లెదన్.

15. వ. అనుటయు నతండు.

16. క. విను మృత్యువునకుఁ దగుసా
ధనమ వగుటఁ జేసి నిన్ను దండింపంగాఁ
జను ననవుడుఁ గుమ్మరికో
లను సారెం బోలితిం దలఁచి చూడు [1]మెడన్.

17. వ. ఈక్రియ నావళం బగునే యని పల్కినం బామున కర్జునకుం డిట్లనియె.

18. తే. ఏయువాఁ డుండ న మ్మేమి సేయు ననక
యెూపి తత్ఖండనముసేఁత పాప మంత్రె
యెవ్వరేఁ బంపఁ గఱతు గాకేమి క్రూరు
నిన్ను గీటడఁగించిన నింద రాదు.

19. తే. అదియుఁ గాక విశేషించి యరయ బుద్ధి
గలుగునట్టి సాధనములు గారె మీరు
మృత్యువున కట్లు గావున మెలఁగ మిడుక
నీక పొరిగొనవలయు మి మ్మెల్లభంగి.

20. వ. అనిన విని బోయకు భుజగం బిట్లనియె.

21. తే. బుద్ధి గల్గు సాధనములపో హవిస్సు
లరసి వేల్తురు ఋత్విజు లాఫలంబు

---

4. గాన నిట్టివి హింసలుగావు - శ. ష.

16. 1. మెదన్ - కొన్ని క్షణములు.

గాంచు నధ్వరక ర్తయ కాక వారి
కేమి పని యనఁగా మృత్యు వేఁగుదెంచె.

22. క. చనుదెంచి పామునకు ని
ట్లను నిను నేఁ గోరి పనిచినట్టుల నన్నుం
బనిచెం గాలుం డీచా
వున కీవును నేను హేతువులుగా మనఘా.

23. క. ఇనశశిపావక [1]భూమిగ
గనజలపవనాది వస్తు [2]గతులెల్లను గా
ఁనియఅచేతి వనిన ద
క్కినపని సెప్పంగ నేటికిని భుజగేంద్రా.

24. క. విను మిట్లగు సేర్పడ నెఱిఁ
గిన నాపై నిడుదు వెట్లు కిల్బిషముం గా
లుని చెయిది నన్ను దూఱిన
నిను దూఱుట [1]యుఅదె నాదునిర్మాణమునన్.

25. ఆ. అనిన భుజగ మిట్టులను నీవలన నేను
గుణము సెప్ప దోషగణన సేయ
ననుఁ బనిచె నంటి నామీఁదిదోషంబుఁ
బాపికొనుట నాకుఁ బాడి గా[1]దె.

26. క. విను మటు కాలుని దెస నై
నను దోషము కలిమి లేమి [1]నా కాడంగాఁ
బని యేమి దోషగతిచిం
తనభాషణములకు నేను దగుదునె యనఘా.

27. వ. అని పలికి పాము బోయమొగంబు సూచి.

---

23. 1. ధరణి గగన - మ. శ. 2 గణమెల్లను - క. వ. వీ. శ. ష.

24. 1. యరుదె - వెక్కు ప్రతులు.

25. 1. ఈ పద్యము తరువాత ఉ. మ. వీ. ష. ప్రతులలో 'అనిన మృత్యువు పామున కిట్ల నియె' అను వచనము కలదు.

26. 1. నాకారయగా - అ. ఈ.

28. క. వించే మృత్యువుమాటలు
గంపే నా[1]మీఁదఁ దప్పు గలిగించెద వి
ట్లంటం గట్టం దగునే
యంటకు నగి బోయ యిట్టు లనియె నరేంద్రా.

29. క. నీవును మృత్యువుఁ బాపస
మాదేశితమతుల [1]రొఁఅగ నాడినయంతం
బోవునె మీపై దోషము
లే వెఱతునె యిట్టు లనినయింతన మీకున్.

30. వ. అనిన మృత్యువునుం బామును.

31. క. ఘనుఁడగు కాలునివళమునఁ
జనియెడు మా కరయ దోషసంగతి గలదే
యనునెడఁ గాలుం డచటికిఁ
జనుదెంచెం బ్రీతి ధర్మసంశయ ముడుపన్.

32. వ. చనుదెంచి యర్జునకు నాలోకించి.

33. క. పామును మృత్యువు నేనును
గా మి[1]దారకుని మృతికిఁ గారణ మీతం
డేమేఁ గర్మముఁ జేసెం
దా మృతిఁ బొందించె నదియ తలకొని యితనిన్.

34. క. విను కర్మం బొనరించును
జనవము మరణంబు నదియ సౌఖ్యము దుఃఖం
బును గావించుం దనచే
సినదానం బడకపోవ శివునకు వశమే.

35. వ. అని చెప్పి.

---

28. 1. వలన దవ్వు - ఉ. ఎ. ఔ. ఖ. గ. జ. వ

29. 1. లుదొరగ నాడిన - అ. ఈ. ఐ. ఖ; లుదొలగ నాడిన - ఎ. గ. వ

33. 1. బాలకుని - పెక్కు ప్రతులు.

86. క. కావున నిందలు నుడుగుం
డీవాదం బనుడు బోయ కిట్లను ధరణీ
దేవాంగన దనయెుఱుకయు
దేవాలాపములు నొక్క తెరువై [1]యున్నన్.

87. ఆ. ఇట్టివనటఁ బొందునట్టిపాపము నేసి
[1]వనిత లిట్ల యగుదు రనఘ యివ్వి
ధంబు మరణ మొందఁ దగుకిల్బిషంబున
బాలురిట్ల [2]పోదు రేల [3]కలఁగ.

88. వ. అని వెండియు.

89. క. సకలజనంబులుఁ గర్మము
నకు ననుగుణమైన తెరువునం బోదురు దీ
నికి రోష విషాదము లే
టికి విడువుము పాము సంఘటింపుము శమమున్.

90. క. అన విని తెలిసి విడిచె న
ర్జునకుఁడు భుజగము నపాస్తరోషుం డగుచుం
జని రెలమిఁ బొంది కాలుం
డును మృత్యువుఁ గావునను విడువు మివడలున్.

91. తే. కారు దుర్యోధనుఁడు నీవుఁ [1]గారణములు
బాంధవుల రణమరణ సంప్రాప్తి కనఘ
వారు దమతమ కర్మముల్ గారణములు
గాఁగ నిట్లయి రేల శోకంబు నీకు.

92. వ. గౌతమీలుబ్ధకభుజంగమృత్యుకాల సంవాదం [1]బను నియ్యితివోసంబు
కాత్పర్యంబు మనంబునం బట్టుకొలిపి యాపుట్టిన కలంకం [2]దొలంగ బడిసి

---

86. 1. యుండన్ - పీ. శ. ష. కొన్ని ప్రతులు.

87. 1. యతివలిట్ల-మ. శ.ష; యవని నిట్ల-గ 2. యగుదురేల - న 3. వగవ - ఓ.జ. ద

91. 1. కారణంబు - పెక్కు ప్రతులు.

92. 1. బగు నీయితి - అ. ఆ. క. ఖ గ. ల. పీ 2. గంబెట్టి - ఆ. మ. పీ. శ. ష

శమంబున సుఖవి గమ్మనినం గాంతేయాగ్రజుండు సంతసిల్లి శాంతనవునితో నిట్లనియె.

—: అగ్నిదేవుఁడు సుదర్శన యను కన్యకను వివాహంబు సేసికొనుట :—

నం. 13_2-12

43. చ. అనఘ గృహస్థధర్మమునయందుఁ జరించి నరుండు మృత్యు సం
జనితభయంబు వాపికొనఁ జాలునొ చాలఁదొ యన్ననాసరి
త్తనయుఁడు దానికిం దగువిధంబు దిరం బగు నేనిఁ జాలు న
య్యను [1]వొడగూడునట్టి యితిహాసము విన్మ నరేంద్ర చెప్పెదన్.

44. మ. మనువంశంబునఁ బుట్టి సర్వజనతామందారమై నేల యె
ల్లను బాలించి జగత్త్రయీప్రణుతలీలం బొల్చె దుర్యోధనుం
డను రా జవ్విభునొప్పు నర్మదకుఁ గామావేశముం జేసినన్
వనితారూపము దాల్చి పొందె నతనిన్ వై దగ్ధ్య హృద్యంబుగన్.

45. క. ఆరమణికి నతనికిఁ గ
న్యారత్నం బుద్భవించె నమరపురంధ్రీ
శ్రీరామణీయకము ని
స్సారంబ గునట్లు గాఁగ జగతీనాథా.

46. క. విను దానికిఁ బేరు సుద
ర్శన యన్నరనాయకుండు సంప్రీతిమెయిం
బెనిచి తన యగ్నిహోత్రం
బున పరిచర్యలకుఁ బనిచె బుజ్జ [1]వ మొప్పన్.

47. వ. పనిచిన నప్పాలంతి యప్పనులవెంట మెలంగుచుండె నట్టియెడ.

---

43. 1. వొనగూడునట్టి - ఓ. వ

46. 1. వమొప్పన్ - మ. వ. వీ. శ. ష. న; నములతోన్ - వా. కొన్ని ప్రతులు.

48. సీ. [1]అర్చించునప్పు డయ్యంగనకెంగేలి
జిగిసొంపు చిత్తంబు దిగిచికొనఁగ
వరసి కన్గొనునప్పు డయ్యింతికనుఁగవ
పొలపంబు రాగంబు వొదలఁ జేయ
నన్యులఁ బని బంచునప్పు డమ్ముగ్ధియ
పలుకులతీపు గోర్కులఁ [2]గెరల్ప
నల్లన [3]యూఁదెడునప్పు డక్కొమ్మవా
తెఱతావి ధైర్యంబు ద్రిప్పుకొలుప

తే. మనుఁడు దోడ్తోడఁ దేఁకువమాలి కదిసి
తూపుగముల క్రొవ్వాఁడిమి సూప నంత
కంత కగ్గల మగువలవంతఁ దూలి
పోయెఁ బావకుఁ డేమి సెప్పుదు నరేంద్ర.

49. వ. ఇట్లు మదనాగ్ని నుదిలకొని యగ్నిదేవుం డక్కాంతతో నేకాంతంబున నిట్లనియె.

50. సీ. చిగురుటాకుల గాసిసేయు నీయడుగుల
చెలువంబు సూడ్కులఁ జేర్చికొనియె
మా రేడుపండులగారాము సెఱచునీ
యెలచన్నుఁగవ వేడుకలఁ బొనర్చె
ననుఁదీవఁ జీరికిఁ గొనిన నీ మైఁదీవ
మురిపంబు డెందంబు మరులుకొలిపె
నెఱచందురుని సిగ్గువఱుపంగఁ జాలు నీ
నెమ్మోము దాలిమి వమ్ముసేసె

---

48. 1. ఇచ్చట తిక్కన సోమయాజి చేసిన సుదర్శనా సౌందర్య వర్ణనకు మూలము చిత్ర శాలా ప్రతియందు లేదు. అచ్చట మిక్కిలి సంగ్రహముగ ఈ వృత్తాంతము చెప బడినది. "తామగ్నిశ్చకమే సాక్షా ద్రాజకన్యాం సుదర్శనామ్" 13_2-21. భండార్కరు ప్రతియందును నిట్లే యున్నది. కాని కుంభకోణ ప్రతియందు అగ్నిదేవుడు సుదర్శనా సౌందర్యవర్ణనమును విపులముగా చేసి నట్లున్నది. 13_2_24 నుండి 31 వరకు శ్లోకములు. వి. వి. యస్ శాస్త్రి ప్రతియందును ఈ ఘట్టము పెంపుదలతో నున్నది.
2. దెరల్ప_ఊ. ఐ. ఔ. ఖ. చ. స శి. యాడెడు నప్పుడు _ అ. ఆ. ఈ. ఊ. ఎ. ఏ. గ. చ. మ. ల. వీ. శ. ష.

తే. నాతి నీకు నై పెక్కు-బన్నములు వడితి
నంగజునిచేత వల్లభ వగుము నాకు
నావుడును సిగ్గుగదిరి యాననము వాంచి
యలఁతియెలుఁగున నిట్లను నాలతాంగి.

51. క. కులకన్యకలకు వేడుకఁ
దల[1]వీడులఁ బరులతోడితగుమాటలకుం
దలకొనఁ దగునే గురుజన
ముల కా కత్తె అఁగువారు పురుషార్థనిధీ.

52. వ. అనిన విని హుతవహుం డట్ల కాక యనియె నాసమయంబున.

53. ఉ. ఆనరనాయకుం డొకమహాధ్వర మెంతయు వేడ్కఁ జేయఁగాఁ
బూచి మహీసురావలికిఁ బూజ లొనర్పఁగఁ దాను బ్రాహ్మణుం
డై నయ మారఁగా ననలుఁ డాతనిపాలికి వచ్చి నాకు నీ
వే నృప నీదుపుత్రిఁ గృపయేర్పడ దానము గాఁగ నావుడున్.

54. వ. అవ్విభుండు.

55. తే. అన్యవర్ణుండు దీనుఁ డీయనకు [1]నెట్లు
గూఁతు నీవచ్చు నని మదిఁ గుత్స వుట్టి
యీఁడ ప్రార్థన మఖల మై యేఁగి యజ్ఞ
సమయమున నగ్ని దనమూ ర్తి సంహరించె.

56. క. కని యజ్ఞపతి ఋత్విజు
లును దానును వెఱఁగుపడి విలోపము వాటి
ల్లెనొకో కర్మగతుల నని
మనమున నూహించి భవ్యమంత్రముఖ[1]రులై.

---

51. 1. వీళ్ళన నరుల తోడి - స; వీళ్ళను వరునితోడి - ఇ. ఉ. ఏ, ఓ. ల; నిండ్లనుఁ బరుల - శ

55. 1. గూతు నెట్టు లీవచ్చునని మది యెరగించి - ఊ. మ. ల. ష.

56. 1. రులై - వీ. శ. ష. పెక్కు ప్రతులు, రుడై - వా, చూడు. బాల - ప్రకియ - 120

57. వ. పావకునిం బ్రస్తుతించు చుండ నద్దేవుం డాభూదేవతలకు నల్లన తనతెఱం గెఱింగించిన.

58. తే. వార లానృపుతోఁ జెప్ప గారవంబు
సంతసముఁ దలకొనఁగ నయ్యింతిఁ బెండ్లి
సేసె విప్రకుమారుఁడై చెన్ను మెఱసి
యగ్ని వరియించె నచ్చెరువంద జనులు.

59. వ. ఇట్లు సుదర్శనావివాహోత్సవం బనుభవించి విభావసుండు విభాప్రభాస మానుండగుచు హుతంబులు పరిగ్రహింప దుర్యోధనుయాగంబును సుప్ర యోగం బై చెల్లెఁ బదంపడి.

60. క. అనలునకు సుదర్శనకును
జనియించె నుదాత్తగుణవిశాలుఁడు సుద
ర్శననామధేయుఁ డాన్యపుఁ
డనూనధర్మమునఁ దాల్చె నవనీభరమున్.

61. వ. ఆసమయంబున.

62. ఆ. [1]అతని కోఘవంతుఁ డనువాఁడు [2]జనియించె
నుదితయశుఁడు వాని కోఘరథుఁడు
నోఘవతియు ననఁగ నుదయించి రయ్యోఘ
వతికి నావిభుండు వరుని నరసి.

63. వ. ఒరుల మెచ్చక.

64. క. ఆలేమ సుదర్శనునకు
నాలిం గా నిచ్చె నద్దహాననందనుఁడున్
లోలతఁ గైకొని పరిణయ
కేలి నడపి విమలబుద్ధిఁ గృతనిశ్చయుఁడై.

65. వ. గృహస్థధర్మానుష్ఠానంబునన మృత్యువు జయింతు నని ప్రతిజ్ఞ సేసి యోఘవతియునుం దానును గురుక్షేత్రంబునకుం జని యందు రమణీయ

---

62. 1. అధి పుఁడోఘ - స 2. ప్రభవించె - మ. ల. శ. ష. కొన్ని ప్రతులు.

ప్రదేశంబున విశాల మగుపర్ణశాల కావించుకొని యుండె నట్టియెడ
నయ్యేలనాగతో నతం డిట్లనియె.

66. తే. అతిథిఁ బూజించు వేడ్క నా కగ్గలంబు
వెలఁది నీవును ననుకూలవృత్తిఁ దాల్చి
సొలయ కప్పని నడపఁగా వలయుఁ బూని
యే నిచట నున్న యప్పుడు లేనియపుడు.

67. క. అతిథిజనులు దమతమవాం
ఛితము లనుభవించునట్లు సేయం గనినం
గృతకృత్యతఁ బొందరె గృహ
పతియును గృహిణియును [1]ధర్మభారమువలనన్.

68. క. అతిథి నినుఁ [1]గోరెనేనియు
[2]మతిఁ గింకిరిపడక యోలమాసగొనక నీ
వతనికిఁ బ్రియంబు సల్పుము
సతికిం బతివసుపు సేయఁ జను [3]నెల దియున్.

-: సుదర్శనునింటికి ధర్మదేవత యతిథియై వచ్చుట :-

సం. 13 - 2 - 48

69. క. అని యూఁది చెప్పి యొకనాఁ
డనఘు యతం [1]డిధ్మములకు నటవీస్థలికిం
జనియెడ నతిథి యొక్కఁడు
సనుదెంచిన నాసనాదిసంభావనలన్.

70. క. అతివినయంబున సమ్మో
నితుఁ జేయఁగ నాలతాంగి నెమ్మోమునఁ జూ

---

67. 1. కర్మభా (ర) వము వలనన్ - అ. ఆ. ఇ. ఈ. శ. ష. స. కొన్ని ప్రతులు.

68. 1. వచ్చి వేడిన మతిగింకిరి - ఆనం. 2. ఇచ్చట అఖండ యతి కాన్పించుచున్నది. ఈ ప్రయోగము అఖండ యతిని అంగీకరించు వారికిని నిరాకరించు వారికిని వివాదాస్పదమైనది. అప్పకవి యీ పద్యమును దేశ్యనిత్య సమాస విశ్రాంతికి ఉదాహరణముగా వేర్కొనెను. 3-266. అ. క. 3. నెల్లెడలన్ - కొన్ని ప్రతులు.

69. 1. డింధ నార్థము - శ. ష; డింధనములకు - కొన్ని ప్రతులు.

పతఁడు నిలిపి కామాతుర
మతి నైతిం బ్రియ మొనర్పు మానిని నాకున్.

71. వ. గృహస్థధర్మప్రకారంబు నీయెఱుంగని యదియే యని పలికిన నప్పరమ పతివ్రత వేఱొండు దెఱంగుల నభ్యర్థనీయంబు లయినవస్తువు లుపన్యసించిన నతం డవి యెవ్వియు నొల్ల ననుటయు.

72. క. సతి దనపతివచనంబులు
మతిఁ జొనుపుం దెంపు మాను మాన వెఱచున
య్యతిథిపనుపు సేయక ప్రో
చుతలం పలవఱుచుఁ జేయఁ జూచుం దలరున్.

73. తే. ఇట్టు లురియాడుచిత్తంబు నెట్టకేని
నాథుచెప్పినధర్మంబునకుఁ జొరంగ
నూలుకొల్పి నిర్ణయమునఁ గీలుకొన్న
లజ్జవ్రేఁగునఁబోలె వ్రాలంగ మోము.

74. క. తెఱవ యొడఁబాటుమాటం
బటివోయినగొంకుతోడ బ్రాహ్మణఁ గొని క
[1]న్మఱుఁ గగునెడకు నరిగె న
త్తటి వచ్చె సుదర్శనుండు ధరణీనాథా.

75. ఆ. వచ్చి పర్ణశాలవాకిట నిల్చి య
త్తన్విఁ బిల్చె నతిథి దాని నల్ల
నూర కుండు మనియె నువిదయు భూసుర
శాపభీతి నెలుఁగు సూపకుండె.

76. సీ. వేర్కొని పలుమాఱుఁ బిలిచి యోయనుట లే
కున్న నయ్యింటిలోఁ గన్ను వఱపి
వల్లభఁ గానక వహ్నితనూజుండు
దలఁ కొంది ప్రేముడిపలుకు వలుక

---

74. 1. న్మఱువగు - కొన్నిప్రతులు.

నతని నుద్దేశించి యతిథి నా కాతిథ్య
మొనరించుచున్నది వనిత నీవు
గృహాధర్మ్మవిదుఁడవు కినియకు మయ్య[1]మ
మ్మనుఁడు నప్పరమపుణ్యాత్మ్మకుండు

తే. నీదుకతమున నేను సమ్మోదమగ్న
మానసుఁడ నై తి నతిథులు మహితపూజ
నములు [2]గాంచినగృహాములు విమలతరము
లంధ్రు బుధు లింత యెఱుఁగుదు నట్ల నడతు

77. వ. అని పలికి వెండియు.

78. ఉ. నావచనంబు[1]నట్టుల మనంబును దీనికి సాక్షు లుర్వియుం
భావకుఁడున్ జలంబును నభంబును వాయువుఁ జంద్రసూర్యులున్
నావుడు ద్రమోసె నాకసమునన్ విశదంబుగ దివ్యవాణి సం
భావితుఁ డీతఁ డీవిభునిపల్కు నిజం బని కారవేశ్వరా.

79. ఆ. అప్పు డతిథి ప్రీతి నతనిసన్నిధి కేఁగు
దెంచి దుర్నిరీక్ష్యతేజ మడరఁ
దనదుమూర్తి యధికతరసమున్నతిఁ బొలు
పెసఁగ నిల్చి యతని కిట్టు లనియె.

80. సీ. ధర్మ్మదేవత నేను దగ నీదుచిత్తంబు
నారయ వచ్చితి ననఘ నీవు
నిశ్చలవ్రతుఁడవు నీప్రతిజ్ఞకు వోని
గలిగినఁ దెగఁజూడఁ దలఁచి తిరుగు
వెనువెంట మృత్యువు విను జయించితి దానిఁ
గామరోషాదివికారసహిత
ముగ నంతరంగంబు మున్న గెల్చితి భవ
త్సతియుఁ బవిత్ర యస్ఖలిత చరిత

---

76. 1. సుమ్మనుఁడు - వా (1968) 2. గావించు - గ. మ. వ. వీ. శ. ష. కొన్ని ప్రతులు.
78. 1. సత్యము . శ

ఆ. యొడలితోడ నీకు నూర్ధ్వలోకమునకు
నరుగ వచ్చు నెప్పు డరుగుతలఁపు
దోఁచె నప్పు [1]డిదియుఁ దోడిద యై ప్రీతి
నరుగుదెంచు ననియెఁ గురువరేణ్య.

81. వ. అని వెండియు.

82. చ. నరవర పొల్చు నోఘవతి నా నదియై జనపావనాకృతిం
బరమతపంబులోనిసగపాలను నియ్యమ యున్న సామున
న్వెరవునఁ దొంటియై నిలిచి నీకుఁ దగం బరిచర్య సేయు ని
చ్చరితము మీకు నిర్మలయశంబు నొనర్చుట కే నొనర్చితిన్.

83. వ. అని చెప్పి [1]ధర్ముండు ధవళహాయసహస్రంబు పూనిన మానసీయరథంబునం
జనియె నోఘవతి యద్దేవునిచెప్పినట్ల వర్తిల్లె సుదర్శనుండు బరమసంతోష
భరితుండయ్యెఁ బాండవాగ్రజా నీమనంబున నెక్కొఱుపు మిక్కుథయభి
ప్రాయంబు.

84. ఆ. అతిథిపూజఁ గడచినట్టిధర్మ్మవు గృహా
స్థులకు నొండు లేమి దెలుపు చున్న
యది సమస్తకిల్బిషాపహా మీయితి
హాస మిచ్చు నెల్ల యభిమతములు.

85. క. అనినఁ బితామహుతో న
జ్జనపతి బ్రాహ్మణ్య మవులజాతులు మూఁటన్
జనియించినవానికి దొర
కొనునొకొ యతివిమలకర్మ గుణ యోగమునన్.

86. వ. అని యడిగిన నతం డతని కిటనియె.

87. తే. బ్రాహ్మణత్వంబు గడు దుర్లభం బనేక
జన్మములఁ బొంది తిరుగంగ సంభవించి
నపుడు గనునది యున్నతమైనయప్ప
దంబు విను మెఱిఁగించెద దాని తెఱఁగు.

---

80. 1. డింతి తోడిదియై - మ. వీ. శ. ష. స

83. 1. ధర్మదేవత - మ. వీ. శ. ష

-: ఇంద్రమతంగసంవాదం బనునితిహాసప్రకారము :-

సం. 13-3-8 (కుంభ)

88. వ. అది యింద్రమతంగసంవాదం బనునితిహాసం బాకర్ణించిన నెఱుంగ నగుం గావున నక్కథ యుపన్యసించెద నొక్క-విప్రునికొడుకు మతంగుం డనువాఁడు యజ్ఞార్థంబై నపనికిం దండ్రిపనుపునం బోయి.

89. క. మదమునఁ బెలుచన యొకగా
డిదకొదమం గోల గొని యడిచె నడిచిన [1]నొ
వ్వోదవి తనతల్లిఁ జేరఁగ
నది సని న న్నీతఁ డడిచె నని చెప్పుటయున్.

90. వ. ఆగార్దభి దనకొదమతో వీఁడు చండాలుండు ప్రచండస్వభావుండు గాకుం డునే యనినం బూర్వజన్మకర్మవిశేషంబునం దిర్యగ్జాతిభాషావిదుం డగుట నవ్విప్రపుత్రుం డప్పల్కులు విని యిది దూషణభాషణంబు గాదు నిరూపణా లాపంబై యున్నది యట్లు గావున మాలతనంబు గలుగ నేర్చు నని నిశ్చ యించి యగ్గాఁడిదకడకుం బోయి.

91. క. తనకుం జండాలత వ
చ్చినకారణ మడిగి దానిచేతం గంద
ర్పునిచెయిది మంగలికి నిజ
జననికిఁ బొం దగుట విని విషాదముతోడన్.

92. వ. తనపోయెడుపనికిం బోవక మరలి సదనంబునకుం జని జనకున కత్తెఱం గెల్ల నెఱింగించి యతనితో శూద్రబీజంబున బ్రాహ్మణియందు జన్మించిన వాఁడు చండాలుం డగుటకు సందియం బేమి గార్దభి శాపజాత గా నోపు నది యున్నరూప పలికె బ్రాహ్మణ్యంబు దపంబున సంపాదించెదం గాక యని [1]పల్కి వీడ్కొని వనంబునకుం బోయి.

93. క. పరమతప మాచరింపఁగ
సురపతి వొడచూపి యడుగు సువ్రత నీకున్

---

89. 1. నొప్పొదవి - కొన్ని ప్రతులు. ఇత్వసంధి
92. 1. చెప్పి - కొన్ని ప్రతులు.

వర మిచ్చెద ననిన ధరా
మరత్వ మి మ్మనియె నతఁడు మది ముద మొదవన్.

94. చ. అనవుడు బ్రాహ్మణత్వము మహా త్త్వ మెఱుంగవ యన్యజాతి కం
దునె యది యొండు వేఁడు మది దోఁచిన మే లనియు బలారి వాఁ
డనితరసాధ్యమైనతప మష్ఠలితంబుగఁ జేయు చుండెదం
జనుము మహోత్మ నీ వనిన సస్మితుఁడై యతఁ డేఁగె నేఁగినన్.

95. వ. మతంగుం డేకపాదంబున నూరేండ్లు తపంబు సేసిన నింద్రుండు గ్రమ్మఱి వచ్చి.

96. తే. ఏను వల దని చెప్పిన మాన వెటు
పరమదుర్లభపద మాసపడి కరంబు
మేలితప మాచరించె చండాలుఁ డిట్టి
దాన నళియించు నిది నీకుఁ దగదు విడువు.

97. వ. విను మి త్తెఱంగుతపంబునకుఁ బదిమడుంగులు సేసి చండాలుండు శూద్రుం డగు నూఱుమడుంగు లనుష్ఠించి శూద్రుండు వై శ్యుండగు వేయుమడుంగు [1]లాచరించి వై శ్యుండు క్షత్త్రియుం డగు నప్పుణ్యాచరణంబునకుఁ బదివేలు మడుంగులు నిర్వ ర్తించి క్షత్త్రియుండు దుర్బ్రాహ్మణుం డగు నానియ మంబునకు లక్షమడుంగులు సల్పి శమదమసత్యాహింసల నమాత్సర్యంబున నార్యబ్రాహ్మణహృదయంబులు సదయంబులు గావించి దుర్బ్రాహ్మణుండు సదాబ్రాహ్మణుం డగు నిట్లు బ్రాహ్మణ్యం బలఁతులం బడయవచ్చునే పడ సియు నది సెడకుండ నడప శక్యం బగునే యనేకజన్మంబుల నొకప్పుడు బ్రాహ్మ[2]ణజన్మంబు నొందియుం గొందఱు ధనవాంఛావిషయలౌల్యాదులం దదాచారంబు దిగ విడిచి చెడుదు రిట్టిమహాపదంబు గోరి నిన్ను నీవ యేల వినాశంబు నొందించుకొనియెద వీతహోనిష్ఠ సాలించి తగునది యొక్క వరంబు వేఁడు మనియె ననిన వాఁ డూరు కున్న నాఖండలుం డరిగె వెండియు.

98. క. అంగుష మొకటి మోపి మ
తంగుడు నూఱేండ్లు సేసెఁ దపము నియతిమై

---

97. 1. లొనర్చి - అ. అ. ఇ. ఈ, గ. ట. జ. వ 2. ణ్యంబు నొందియు - న
3

నంగము[1]తో లస్థులతో
సంగతముగఁ దోఁప వెక్కసముగా నరముల్.

99. ఆ. ఇట్లు సేసి శ క్తి యొల్లను గడచన్న
నతఁడు నేల ప్రాలె నతిరయమున
వచ్చి యమరఁ బట్టి వాసవుఁ డక్కట
నీకుఁ జెప్పనయ్య నెమ్మి నేను.

100. వ. ఉత్తి్రయాదులచేతనుం బట్టు వడనిబ్రాహ్మ[1]ణశార్దూలంబుతోడి మేలంబు దక్కుము నీకు నొక్కవరం బిచ్చెదం గైకొను మని పల్కుటయు నతం డొడంబడినం బరమాదరంబున.

101. ఆ. చండదేవుఁ డనఁ బ్రశ స్తి వహించి సు
స్త్రీలు పూజనంబు నేయఁ గామ
రూపధారి వై నిరూపింప విహగభా
వంబు గల్గి ప్రమదవ ర్తి వగుమ.

102. క. అని వర మిచ్చి మహేంద్రుఁడు
సనియె ననిన విని యజాతశత్రుఁడు గాంగే
యునితో బ్రాహ్మణ్యము వెఱ
జనులకుఁ బొందంగ ని ట్లశక్యం బేనిన్.

-: విశ్వామిత్రునకు బ్రాహ్మణ్యంబు గలిగినతెఱంగు :-

సం. 13-3_1

103. వ. విశ్వామిత్రుం డెట్లు వొందె న త్తెఱం గెఱింగింపవే యని యడిగిన నన్నర దేవునకు దేవవ్రతుం డిట్లనియె.

104. సీ. జాహ్నవీదేవికి జనకుఁడై వెలసిన
జహ్ను నీకులమున సంభవించె
గాధి నాఁ బ్రకటభూకాఁతుఁడాతనిపు త్తి
యగుసత్యవతి దన కాలిఁ గాఁగ

---

98. 1. లోనస్థులతో - అ. ఆ. ఈ. మ. వీ. ష. స

100. 1. ణ్యం బసాధ్యంబు, బ్రాహ్మణ్యంబను శార్దూలముతోడి - మ. వీ. శ. ష

నిమ్మని యర్థించె నమ్మహీశ్వరు ఋచీ
కుం డనుముని భృగుకులవరేణ్యుఁ
డతని కీ నొల్ల కప్పతి దనకూఁతున
కుంకువగాఁ జెప్పె నొక్కకర్ణ

తే. మసితమై తెలుపారెడుహారులు వేయి
మానితమై భార్గవుండు దేరఁ బూని వరుణుఁ
గానఁ జని యవ్విధముమోటకనుల వేఁడె
నాతఁ డిచ్చుట కొడఁబడి యతనితోడ.

105. క. నీవలసినప్పు డట్టిహ
యావలి ప్రభవించు నెచటనైన ననవుడున్
దీవించి యరిగి యమ్మ్మని
దేవతటినియుత్తరంపుఁదీరమునఁ దగన్.

106. వ నియతుండై తలంచినతక్షణంబ గాధిచెప్పినచందం బగుగుఱ్ఱంబులు వేయునుం బుడమి పొలిచి నిలిచె దానం గన్యాకుబ్జంబున కనతిదూరం బగు తత్ప్రదేశం బశ్వతీర్థం [1]బనం బరఁగె నమ్మునికుమారుం డత్తురంగంబుల నిచ్చిన నచ్చెరు వును సంతోషంబును శాపభయంబు[1]ను హృదయంబున ముప్పిరిగొనం దన పుత్త్రికి నుంకువగా నియ్యకొని.

107. తే. గాధి యమ్మునిపుత్త్రి శీఘ్రమునఁ బెండ్లి
నేసె నిట్లు వరించి ఋచీకుఁ డధిక
సమ్మదమున గృహస్థధర్మమ్ము నడపు
చుండి సంతానకాంక్ష నయ్యువిదతోడ.

108. వ. నీకుం బుత్రోత్పత్తి గావింపం జాలుచగవు సంపాదించెద ననియెఁ దొల్లి దానితల్లి దనయల్లునిమహానుభావం బెఱుఁగుటంజేసి యాసత్యవతితో నాకుం దనయుండు గలు[1]గ దయ సేయునట్లుగాఁ బుణ్యకర్త యగునీభర్తం బ్రార్థింపు మనినయది గావున నమ్మాట యమ్మద్దియ యతనికిం జెప్పిన నప్పరమ ధర్మపరుండు.

---

106. 1. బననెగడె - కొన్ని ప్రతులు 2. ను హృదయంబున ముప్పిరి - కొన్ని ప్రతులు; ను ముప్పిరి - వా. వీ. శ. ష

108. 1. గునట్లుగా దపంబు సేయుటకైపుణ్యా - మ. శ. ష

109. తే. రెండుచరు వు లొనర్చి యొక్కండు బ్రాహ్మ
ణత్వ మత్యుజ్జ్వలముగ నొనర్ప నొకటి
రాజభావంబు నధికతీవ్రముగఁ జేయఁ
జాలునట్లుగ నిజతపశ్శ క్తిఁ జేసె.

110. వ. ఇట్లు గావించి యారెంటిని సత్యవతికిం జూపి తత్ప్రభావంబు వేఱువేఱ యుపన్యసించి ఋత్తి్వం బయినచరువు మీతల్లి కిచ్చి [1]బ్రాహ్మం బయిన దాని నీవు వుచ్చికొనుము ఋతుకాలంబున నీతల్లి యశ్వత్థంబును నీ వుదుంబరంబును నాలింగనంబు సేసి భ క్తితో మీమీ చరువు లుపయోగించు గించునది యని నియోగించె వారియుపయోగంబుసమయంబున విధివశం బునఁ జేసి.

111. క. చరువులు నమ్మని చెప్పిన
తరువులు వీడ్వడియె సుతకుఁ దల్లికి న ట్ల
య్యిరువురు నుపయోగింపఁగఁ
గరువులు దత్తత్ప్రకార[1]కలితము లయ్యెన్.

112. వ. దివ్యబోధ మహనీయుండు గావున.

113. ఆ. చ్యవననందనుండు సత్యవతీగర్భ
భంగి నూచి యకట బ్రాహ్మణుండు
గాఁడు తరుణి నీదుకడుపులోపలిబిడ్డ
క్రూరుఁడై నరాచకొడుకు గాని.

114. వ. అని పల్కి చరుతరువ్యత్యాసంబున నట్లగుట దేటపడం జెప్పిన నబ్భోటి యత్యంతవిషాదవేదనాదూయమానమానసయై.

115. క. నీకుం బుట్టెడుకొడుకు వి
వేకనిధీ బ్రాహ్మణత్వవిరహితుఁ డైనన్
లోకము మెచ్చునె యట్టులు
గా కుండఁగఁ జేయు తపము గౌరవ మొప్పన్.

116. తే. నాకు నివ్వర మిమ్మని నమ్ర యగుడు
వీఁడు బ్రాహ్మణుఁడగుఁ గాక వీనికొడుకు

---

110. 1. బ్రాహ్మణ్యంబైన - కొన్ని ప్రతులు.
111. 1. గర్భములయ్యెన్ - ఐ.

నందు రాజత్వసంపద యతిశయిల్లు
ననియెఁ గరుణార్ద్రచిత్తుఁడై యత్తపస్వి.

117. వ. అట్లమ్మునిఁ యావ[1]హించుటకతంబున సత్యవతీపుత్రపౌత్త్రులై నజమదగ్నిపరశురాములు ప్రగమంబున బ్రహ్మఋత్తేజోవిరాజితులయిరి గాధిభార్యకు జనియించి విశ్వామిత్రుండు.

118. క. నరనాథుం డై యుండియు
జరుతరుగుణసంక్రమమున సద్బ్రాహ్మణతా
స్ఫురణంబు వడసెఁ దపమును
గర మధికం బతనియందుఁ గలిగెఁ గుమారా.

-: వీతహవ్యుం డనురాజునకు బ్రాహ్మణత్వంబు గలిగిన ప్రకారము :-

నం. 13 - 8 - 1(కుంభ)

119. వ. అనిన విని ధర్మజుండు వీతహవ్యుం డనురాజు బ్రాహ్మణత్వంబుఁ బడసె ననిన విందు నత్తెఱం గెఱింగింపు మనవుడు నతనికి శంతననందనుం డిట్లనియె మనుసంభవుడై న[1]శర్యాతియన్వయంబున హైహయుం డనునొక్కజనపతి జనియించి వత్సదేశాధీశుం డయి పొలిచె నతనికి వీతహవ్యనామంబునుం గలిగియుండుఁ దదీయభార్యలు పదుంద్రు వారలు వీరులుం బ్రబలులు నగు పుత్త్రుల నూర్వురఁ గాంచి రమ్మహారథులు విక్రమకుతూహలంబున.

120. సీ. [1]హర్యశ్వుఁ గాశీశు నాజికిఁ బిలిపించి
యొక్కయుమ్మడి లావు నుక్క మెఱయఁ
బొదివి చంపిరి వాని పుత్త్రుండు పట్టంబు
గట్టె సుదేవుండు గ్రమ్మఱంగ

---

117. 1. హించిన కతంబున - ఊ. ఓ. క. చ. వ. శ

119. 1. నంయాతి - శ. ష. వెక్క ప్రతులు; యయాతి - వ. భండార్కరు ప్రతియందును చిత్రశాలా ప్రతియందును వీతహవ్యుని వృత్తాంతము లేదు. కుంభకోణ ప్రతియందును, వి. వి. యస్. శాస్త్రి ప్రతియందును మాత్రమే యీ వృత్తాంతము కన్పించుచున్నది. వి. వి. యస్ ప్రతియందు ప్రధాన పాఠమున శర్యాతివేరు లేదు. పాదసూచికయందు శయ్యాతి అని ఈయబడినది. కుంభకోణప్రతియందు శర్యాతి అనియే కలదు.
13-8-7. సంయాతి అను పేరునకు మూలము తెలియలేదు.

120. 1. హరిదశ్వ - అ. ఈ. ఊ. చ. వ. శ. ష: హర్యశ్వు - ల.

నురవడి నరిగి యద్దరణీశు ననిఁ దెగఁ
జూచి రా హైహాయసుతులు గడిమి
నాతనినందనుఁ డగుదివోదాసుండు
రాజైన నమ్మహీరమణుమీఁద

ఆ. నడచి వారు ఘనరణం బొనరించి సై
న్యంబుఁ ద్రుంచి రోడి యతఁడు వాటి
ప్రకటసంయమిని భరద్వాజమునిఁ గని
యధికభ క్తి నతని నాశ్రయించి.

121. క. తనకులము వీతహావ్యుని
తనయులచేఁ ద్రుంపఁబడుట దగ నెఱిఁగింపన్
విని యతఁ డోడకు నీకొక
తనయునిఁ గల్పింతు రిపువిదారణనిపుణున్.

122. వ. అని పుత్రకామేష్టి సేసినం బ్రభవించినపుత్రుం డప్పుడ పదుమూఁ డేండ్లప్రాయంబువాఁ డయ్యెఁ బ్రతర్ధననామధేయుం డగునక్కుమారుం డమ్మహాత్మునియనుగ్రహంబున వేదంబులు ధనుర్వేదంబును వేగంబ యధిగమించి.

123. చ. మని కృప నావహింపఁగ సముజ్జ్వలతేజముఁ బొంది ప్రీతిమై
జనకుఁడు యౌవరాజ్యపదసంగతుఁ జేసినఁ బేర్చి యవ్విభుం
డనుమతి సేయ నెత్తి చని యాజిముఖంబున వీతహవ్యనం
దనతతి నెల్ల గీ టడఁచె దర్ప మెలర్పఁగ నశ్రమంబునన్.

124. క. తనయులఁ దెగటార్చి వడిం
దనమీఁదం గవిసినం బ్రతర్దను[1]శౌర్యం
బున కలికి వీతహవ్యుం
డనయము వెసఁ బాఱె భృగువునాశ్రమమునకున్.

125. ఆ. పాటి భీతి దోఁపఁ బల్క నమ్మునిఁ తన
దై నశిష్యసమితి లోన నునిచె

---

124. 1. తేజంబున - శ ష

నతనిఁ గాశిరాజసుతుఁడును వెనువెంటఁ
దగిలి యచటి కరిగి తగువిధమున.

128. క. మునిపతికిని వినయము సే
సిన నిట రాకకుఁ గతంబు సెప్పు మనియె న
జ్జనవంద్యుఁ డక్కుమారుం
డనఘా మధ్యస్థవృత్తివై వినవలయున్.

127. వ. అని పలికి తమకులంబు వీతహవ్యునికొడుకులచేత నశించినవిధంబును దాను వారల నందఱ ప్రమందించుటయును వీతహవ్యుం డాహవంబునం దనకు నోడి పాఱుటయును జెప్పి మునీంద్రా యీ రా జిట వచ్చె నాతనిం బొలియించు టకై వచ్చితి ననిన నత్తపోధనసత్తముండు.

128. క. విను మిచ్చట నృపకులసం
జనితుఁడు లేఁ డింతయుం బ్రభస్తమహీదే
వనికాయమ కనుఁగొను మని
తనశిష్యప్రతతిఁ జూచె దయ చిగురొత్తన్.

129. వ. చూపినం జూచి.

130. ఆ. అతఁడు నగుచు భృగునియడుగల కెఱఁగి మ
హాత్మ దీన నేఁ గృతార్థవృత్తి
నైతిఁ బగతు నిట్లు జాతికిం బెడఁబాపి
గాసి గాఁగఁ జేయఁ గంటిఁ గాన.

131. క. కలుగునె యమోఘ మగునీ
పలుకున కనృతత్వ మేను బనివినియెద న
న్నలఘుకృపఁ జూడు మని తగఁ
బలికిన మని ప్రీతి నానృపతి పిడొక్కలిచెన్.

132. ఆ. వీతహవ్యుఁడును మహాతపస్సంది ప్తుఁ
డై నయమ్మునీంద్రు నప్రతర్క్య
భంగి భాషణమున బ్రాహ్మణుఁడై గృత్స
మదసమాఖ్యుఁ గాంచె మహితసుతుని.

133. వ. తత్పుత్రపౌత్రక్రమంబున [1]సుతేజసుండును వర్చసుండును నిహావ్యుండును వితత్యుండును సత్యుండును సంతుండును శ్రవసుండును దమసుండును బ్రకాశుండును వాగీంద్రుండును [2]బ్రమతియును రురుండును [3]సముదుండును శునకుండును శౌనకుండును నన మహోద్వీజులు జన్మించి రిట్లు విద్యామౌక్తికశ్రేణివంశం బగు మునివంశంబునకు మూలం బయి యవ్వీత హావ్యుండు భవ్య[4]కీర్తి వడసెఁ బాండవాగ్రజా యింక నెయ్యది యడిగెద వడుగు మనుటయు నతండు దైవంబును బౌరుషంబును నను రెంటియందు నెయ్యది యధికంబు సెప్పు మనిన నప్పురుషవరుండు దొల్లి యిట్ల వసిష్ఠుండు బ్రహ్మ నడిగిన నమ్మహాత్ముం డుపదేశించిన వాక్యంబులయర్థంబు లుపన్యసించెద నాకర్ణింపు మని యిట్లనియె.

-: *భీష్ముండు ధర్మరాజునకు దైవపౌరుషంబుల తెఱం గెఱింగించుట* :-

నం. 13_6_1

134. క. శ్రేత్రంబు పురుషకారము
ధాత్రీ[1]శ్వర బీజ మరయ దైవము రెండున్
సూత్రపడఁ గూడెనేనిం
శ్రీత్రం బగుఁ గర్మకరుఁడు ఫలమున కెందున్.

135. క. 1విను పురుషుఁడు గావింపని
పనులకు దైవ మది యెట్లు ఫల మొనరించున్
జనములు గార్యము నడపఁగ
ననుకూలత నిచ్చుఁగాక యయ్యెఫలముల్.

136. తే. పౌరుషమ్ము దైవంబుతోడ్పాటు లేక
ఫలముఁ బొందంగ నేరదు పార్థివేంద్ర
విత్తు సహకారి గాకున్న రిత్తనేల
వంధ్య మగుఁ గాక తా ఫలవంత మగునె.

---

133. 1. వైనసుడు - కొన్నిప్రతులు. 2. బ్రీతిమంతుండును - కొన్ని ప్రతులు 3. వెక్కు ప్రతులలో యీ పేరు లేదు 4. కీర్తి - వెక్కుప్రతులు; మూర్తి - వా

134. 1. వర - చ. వ

135. 1. విను పురుషులుగావింపని. పనులను - స

187. తే. మేలు రెండులోకంబుల మేల తెచ్చు
గీడు సేసినఁ దప్పదు కీడ యగుట
కాన పురుషవ ర్తనమున కానుకూల్య
శీల మగుదై వ మది ఫలసిద్ధిఁ జేయు.

188. క. అనలం బించుక యైనఁ బ
వనుచే వెలుఁగొందుమాడ్క వర్ధనముం బొం
దును సత్కర్మాచరణం
బున దై వము నానుకూల్యము గురుప్రవరా.

189. క. నేయి పొలు పఱిన దీవియ
మాయుకరణిఁ గర్మ[1]శుద్ధి మలిఁగిన హీన
త్వాయ త్తంబై తానును
మాయును దై వానుకూల్యమహిమ మహీశా.

140. తే. పరశురాముఁడు భృగుఁడును బలియు లోను
గాఁగ మహనీయపురుషులు గర్మసూక్ష్మ
భంగిఁ గలుషితదై వప్రభావితాత్మ
లై రి కర్మంబు దై వంబు [1]నలఁతు లెట్లు.

141. క. విను పౌరుషమును దై వము
నన రెండును గార్యఫలము నందింపఁగ నె
ట్టన కారణములు గావున
జననాయక సదృశములు విచారింపంగన్.

142. వ. అనిన విని ధర్మతనయుండు సత్కర్మంబుల నయ్యెడుఫలంబులు విన వలతు
ననుటయు నక్కరుస త్తమునకు నక్కరుపితామహుం డిట్లనియె.

143. సీ. అధ్వపరిశ్రాంతుఁ డగువింతవానికి
నన్నం బిడినఫల మట్టి దిట్టి
దనఁ బెద్ద యగ్నిసమారాధనమునకుఁ
బౌరుషశ్రేష్ఠత భవ్యదాన

---

139. 1. సిద్ధి - అ. ఈ. ఖ. చ. ట. ల. వీ. శ. ష. స. నూ
140. 1. నలఁతురెట్లు - అ. ఉ. ఎ. ఒ. ఓ. ఔ. క. వ. శ.

ములకుఁ ద త్తద్వ్యస్తువులమహామహిమలు
మౌనంబునకుఁ బరిజ్ఞానశ క్తి
యతులతపంబున కధిక భోగము లహిం
సకు రూపబలచిద్వై శ్వర్యసిద్ధి

ఆ. బ్రహ్మచర్యమునకుఁ బరమాయు వుపవాస
ములకు జి త్తశుద్ధి ఫలజలంబు
లాహరించి యునికి కాధిరాజ్యము ప త్తి
భక్షతకు దివంబు ఫలము లధిప.

144. క. శ్రుతిపఠనమునకు నర్థ
ప్రతిబోధంబునకు వరుస ఫలములు సౌఖ్య
స్థితియును సుగతియు సత్య
వ్రతమునకు ఫలంబు ము క్తి వసుధాధీశా.

145. క. ద్రుమముల దళకుసుమఫలో
ద్గమములక్రియఁ గర్మముల నొదవుఁ దత్ఫలముల్
దమతమతటిఁ గ ర్తకు భో
గ్యము [1]లై నియతిని శుభాశుభాకారములన్.

146. వ. అని చెప్పి.

147. చ. వినుము జరానుబంధమున వెండ్రుకతండముఁ బండ్లు వీనులుం
గనుఁగవయున్ జరం బొరయుఁ గాని యొకప్పుడుఁ దృష్ణ జీర్ణగా
దనయముఁ బేర్చి ప్రాణముల నన్పక పో వనిరోగ మల్పబు
ద్ధి నరులు ద్రోవ లే రది మదిం జొర నీను సుఖార్థులై బుధుల్.

148. క. పాపంబుఁ బుణ్యమును దృ
ష్ణాపరులకు దుఃఖసౌఖ్యసంపాదు లగున్
భూపాల వితృష్ణులు ని
ర్లేపు లగుట వారిఁ బొంద లే వాఫలముల్.

---

145. 1. లనగశుభాశుభమొల కారణ మొప్పన్ - శ

149. వ. అని పల్కినం శాండునందను లందఱుం [1]బ్రహ్మర్షోత్కర్షంబు నొందిరి గంగానందనుండు ధర్మనందను నుద్దేశించి యీయర్థజాతంబు మునిప్రణీతంబయి యధిగతం బైనది నీకు [2]నుపదేశించితి నీ వింక నేమి విన వలె తనవుడు నాభూవల్లభుండు నిజాశ్రయంబున కాస్పదం బయినపురుషునెడ భక్తజనంబు చరితం బెట్టిది గావలయు నని యడిగిన నతం డతని కిట్లనియె.

—:భీష్ముఁడు ధర్మజున కాశ్రయం బెప్పుడు నపరిత్యాజ్యం బని చెప్పుట:—

సం. 13-11-1 (కుంభ)

150. క. వినుఁ కాశీశ్వరుదేశం
బున నొకలుబ్ధకుఁడు వేఁటవోయినచోటన్
మనతరవిషదిగ్ధశరం
బున నేసిన మృగముఁ దప్పి భూజముఁ దాఁకెన్.

151. క. పూవులఁ గాయలఁ బెరిగిన
యావృక్షము శుష్క మయ్యె నవ్విధమున ధా
త్రీవర తదీయకోటర
మావాసము గాఁగ నొకమహోరుక ముండున్.

152. క. అది తరువువిడిచి పోవక
హృదయంబున భక్తిపేర్మి [1]నెండను గాలిన్
బెదరక ధృతిమై నయ్యెడఁ
గదలక యుండె ననుజీవిగౌరవ మెసఁగన్.

153. ఉ. దానియుదాత్తవృత్తము శతక్రతుఁ డాత్మ నెఱింగి వచ్చి బెం
డై నది యిమ్మహీజము మహోతరువుల్ ఫలవృద్ధి [1]నొంది యి
క్కాన నసేకముల్ గలుఁగగా నిటు లేటికి నిందు నిల్వ నో
మానితకీరమా యనియె మానుషభంగికరూప మొప్పగన్.

154. వ. అనిన విని యాశుకంబు.

---

149. 1. బ్రభూత హర్షోత్కర్షంబు - ఊ. చ. 2. నుపన్యసించితి - న

152. 1. నెప్పటి భంగిన్ - శ

153. 1. నొప్పి - పెక్కుప్రతులు.

155. చ. అనయముఁ బండు చుండునెడ నాశ్రయ మొప్పిన నిచ్చయెండి పో
యినతఱిఁ బాసి పోక తగ వెట్లు కృతఘ్నత గాదె యివ్విధం
బనిమిషనాథ యన్న [1]నతఁ డచ్చెరు వంది పురాకృతోపసం
జనితవిశేష మీఖగము జానుగ నన్ను నెఱింగె దీనికిన్.

156. వ. మే లొనర్చెదం గాక.

157. క. అని తలఁచి నీదుపలుకులు
విని మెచ్చితి వరము గోరు విహగో త్తమ నీ
వనిన శుకంబు మహీజం
బునకుం బేరెలమి [1]వేఁడె భూపవరేణ్యా.

158. అ. అమరవల్లభుండు నమృతసేచనమున
భూజము నకుఁ దొంటిపొల్పుకంచె
మిగుల నెలమి నేసె మేలియాశ్రితు లిట్ల
మనుతు రధిపుఁ గురుకుమారవర్య.

—:విభులకుం బాటింపవలయువారిని భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట:—

సం. 13.8.1

159. వ. అనిన నతం డెవ్వరిఁ బాటించుట విభులకు [1]వలయు నని యడిగిన నాభూ
పతికి భీష్మం డిట్లనియె.

160. సీ. జననాథ విను తపస్స్వాధ్యాయముఖకర్మ
కరణత నుభయలోకముల వళగ
తములఁ జేయఁగఁ జాలుధాత్రీసురులు మన్న
నకుఁ బాత్రములు పతి నాతి కెట్లు
రాజునకును నట్లు బ్రాహ్మణుఁ డొడయుండు
బ్రాహ్మణుం డనుమాటపావనంబు
హర్షించి శుభముల నలిగి యాపదల నిం
ద్రునకైనఁ జేయు విప్రుండు నృపతి

---

155. 1. విని యచ్చెరు వొంది - అ. ఈ. ఎ.

157. 1. గోరె - కొన్ని ప్రతులు.

159. 1. నర్హంబనియడిగిన - అ. ఈ

ఆ. గొడుకుఁబోలె నరయ గురుఁబోలెఁ గొలువంగ
నగ్నిఁబోలె నిష్ఠ నర్చితుఁడుగఁ
జేయ వలయు విప్రుఁ జెప్పెద వేదసం
వాద మేకబుద్ధి నాదరింపు.

161. వ. వేదంబులు దమలోన గోష్ఠి సేయుచున్న సమయంబున.

162. సీ. బ్రాహ్మణజాతికిఁ బరిభవం బొనరింప
మున్ను చేసిన పుణ్యములు నశించు
జపహోమముఖకర్మసంచయంబునకధి
కతరంబు విప్రముఖమున నిడుట
[1]భూసురార్చన మొకమాసంబు[2]సల్పినఁ
బాపంబు లెల్లను బాసి పోవు
నగ్ర[3]వర్ణులఁ గాంచి యాదరింపక యుండు
కంటెను గీ డొండు గలుగ దరయ

తే. నని క్రమంబున ఋగ్వేదమును యజుస్సు
సామము నథర్వణమ్మును సారభూత
భవ్యసంభాషణము [4]సేత దివ్యమునుల
వలన విందుము కౌరవకులపవిత్ర.

-: భీష్ముఁడు ధర్మజునకుఁ బరమ మైనధర్మంబు చెప్పుట :-
సం. 13_18_1 (కుంభ)

163. సీ. అని చెప్పి భీష్ముఁ డమ్మనుజేంద్రుతోఁ బర
మశ్రేష్ఠమైనధర్మంబుఁ దెలియ
వినుమని పల్కి యిట్లను మద్రనాథుండు
సత్యవతీపుత్రచరణములకు
నెఱఁగి కేలు మొగిడ్చి యెద్దాని నెఱుఁగుట
యెఱుకల కెల్లను నెక్కు డని స

---

162. 1. భూసురారాధనమున నొక్క మాసంబు పాపంబులెల్ల - గ. చ. ట. స 2. నిల్పిన - శ. ష 3. జన్మల - ఎ 4. సేయ - వ

భ క్తి క[1]సమ్మతిఁ బ్రార్థించి యడిగిన
నమ్మహాముని దయ నతనిఁ జూచి

ఆ. విష్ణు నెఱుఁగు టధికవిమలబోధము యజ్ఞ
మూ ర్తి యజ్ఞ కర్తృమూ ర్తి యజ్ఞ
కలనమూ ర్తి యజ్ఞఫలమూ ర్తి విష్ణుఁ
డతండు కృష్ణుఁ డమలతకచరిత్ర.

164. వ. అని పల్కి యమ్మహాత్ముండు వెండియు శల్యున కిట్లనుఁ గృష్ణుండు వినుచుండఁ గొందఱు బ్రాహ్మణు లతని నుపలక్షించి నాతో నిబ్బాలుండు యాదవుండై న వసుదేవునకుఁ గంసానుజయైన దేవకియందు జన్మించినవాఁడితని నీవు క్రతుపురుషుం డని కొనియాడుటకుఁ గతం బేమి యని యడిగిన నన్నారాయణుండు నగుచు నన్నుఁ గన్గొని వీరలప్రశ్నంబునకు నుత్తరంబు దగ నిత్తు గాక యనిన నద్దేవునకుం బ్రణమిల్లి యే నిట్లంటి.

165. ఆ. వేదమయుఁడువేదవేద్యుండు [1]వేదార్థ
వి త్తమప్రియుండు విష్ణుఁడీతఁ
[2]డిట్టిఁ డగుట యాత్మ నెఱుఁగుట యుత్తమ
బ్రాహ్మణత్వసిద్ధి భవ్యులార.

166. వ. అనిన విని వారలు దదాభవనం గృతకృత్యు లై రని చెప్పిన ముద్రవిభుండు మానసంబు మాలిన్యరహితంబును బ్రసాదసహితంబును నయి చరితార్థుండయ్యెఁ బాండవాగ్రజా నీకు నీయర్థంబు విజ్ఞాతం బగుట యెఱుంగుదు నై ననుం బ్రజ్ఞా [1]విశుద్ధికరణం బాచరించితి నని చెప్పుటయు నతం డత్యంత సంతుష్టాంతరంగుం డయి గరుత్మంతుండు మహానుభావుం డని విందు నవ్వి హగవిభునివృత్తాంతంబు తెఱం గెఱుంగ విన వలతు వివరింపవే యనుటయు నతం డచ్యుతు నాలోకించి యాసుపర్ణుండు నీవ కా విని యుండుదుం జెప్పెద ననవుడు నప్పుండరీకాక్షుండు వికచవదనుండై యట్ల చేయు

---

163. 1. నన్మతి - శ. కొన్ని ప్రతులు.

165. 1. వేదాంతవిత్తమ - ఏ. క. వ. 2. డిట్టి వాచ్యుడగుట - కొన్ని ప్రతులు.

166. 1. విశదకరణం - గ. ల. వ. వీ. శ. ష. కొన్ని ప్రతులు.

మిక్కు రుపతి కోర్కి దీర్చుట కర్త్తవ్యం బని పల్కిన నాదేవవ్రతుండు భూవల్ల భున కిట్లనియె

-: భీష్ముఁడు ధర్మజునకు గరుత్మంతుని చరిత్రంబు చెప్పుట :-

సం. 13_19_1 (కుంభ)

167. సీ. [1]కశ్యపుభార్యలు కద్రువ వినత నాఁ
గల రాతపస్వి వారలకు వరము
గరుఁ డిచ్చెద నన్నఁ గద్రువ వేవుర
వినత యిద్దఱ వేఁడికొనిరి సుతుల
మునియు నట్లగుఁగాక యనియెఁ బదంపడి
యండముల్ వేయును నండయుగము
వరుసన యాకద్రువకు వినతకుఁ బుట్టె
నవి కుండముల నిడి యరసి యుండి

తే. [2]రహిసహస్ర మేనూఱేండ్లు నంత నుదయ
మయ్యె నవ్వేయిగ్రుడ్డుల నధికబలముఁ
దేజమును గల్గి యాసర్పరాజి యొప్పు
చుండె నారెండు[3]విరియక యుండె మఱియు.

168. క. తనసవతి యైనకద్రువఁ
గని వగపును మత్సరంబుఁ గదరెడుమదితో

---

167. 1. అ. ఇ. ప్రతులలో గర్మ్మతంతుని వృత్తాంతము. అను రీతిని ఉపశీర్షిక కలదు. ఈ పర్వమునందు గరుత్మంతుని వృత్తాంతమునకు మూలము భండార్కరు ప్రతియందును, చిత్రశాలా ప్రతియందును కాన్పించుటలేదు. కుంభకోణ ప్రతి (13 - 19 - 1). వి. వి. యస్. శాస్త్రి ప్రతి. (13 - 12 - 1) యందును కాన్పించుచున్నది. 2. రవి సహస్రమే నూరేండ్లు - ఆ. ఏ. ఓ. క. జ. వ. శ. ఇచ్చట మూలమున ఐదు వందల సంవత్సరములనియే యున్నది.

"నిస్సరంతి తదండేభ్యః కద్రూపుత్రా భుజంగమాః"
పంచవర్ష శతేకాలే దృష్టాశ్చ సబలౌజసః - వి. వి. యస్. శాస్త్రి ప్రతి, రవి సహస్ర మే నూటేడు లంతనుదయ_అను 'శ' పాఠమున 'రల' మైత్రియు అఖండ యతియు చూడవలెను. 3. నవియక - గ. చ. వ. శ. ష

వినత గడుఁ వేగిరపడి
[1]యసీతి నొకయండ మవియ నడిచె నరేంద్రా.

169. వ. అడిచిన నందు.

170. క. పులుఁ గొక్కఁడు పూర్వాంగము
గలిగి జనియించుటయు [1]వానిఁ గని యాసతి గ
న్నుల నశ్రుజలంబులు వె
ల్లొలుకఁగ శోకమున మునుఁగునుల్లముతోడన్.

171. వ. నివ్వెఱ[1]పడి యుండ నయ్యండజంబు[2].

172. చ. ఇరువుర మేము వుట్టుదు మహీనపుమేనులతో మహాబల
స్ఫురణ వెలుంగ నవ్వెనుపుఁ బొందఁగ నీ కవియించి తిట్లు మ
త్సరమునఁ జాపలంబునను దత్పల మందుము నీసపత్నికిఁ
వరవుడ వై చరింపు మని వారని నెవ్వఁగ శాపమిచ్చినన్.

173. క. [1]వెలువెలఁ జాఱుచు వడఁకుచు
[2]నలుకుచుఁ దనమోముఁ జూచునయ్యంగనన
ప్పులుఁగు కృపఁ జూచి తల్లీ
వలవ దడల నిది విధాత్రవశ[3]మయి వచ్చెన్.

174. వ. అని వెండియు.

175. శా. ఏనూఱేండ్లకుఁ బుట్టు నాయనుఱుఁ డిం కీయున్నయండంబు నె
ట్లైనఁ ధైర్యము గల్గి కావును ప్రయత్నాసక్తమై వాఁడు ద
ర్పానూనుండు బలాభిరాముఁడు [1]మదీయస్ఫూర్తిమన్మూర్తి నీ
కానందంబుగ నీఁగు దాస్యము త్రిలోకాశ్చర్యసంపాదియై.

---

168. 1. యనియతినొక - క. వ. వీ. ష. న, యనయము నొక - శ

170. 1. దానిగని - కొన్ని ప్రతులు.

171. 1. గందియుండ - కొన్ని ప్రతులు 2. బాతల్లి కిట్లనియె - కొన్ని ప్రతులు.

173. 1. వెలవెల - క. ఖ. శ, ష. నూ. కొన్ని ప్రతులు. 2. నలయుచు - కొన్ని ప్రతులు.
3. మునవచ్చెన్ - వ. వీ. శ. ష. న

175. 1. మహీయస్ఫూర్తి - అ. ఇ. ఊ. ఎ. ఓ. చ. ల. స. మహోగ్రస్ఫూర్తి - ల. శ. ష

176. వ. అనియె నిట్లు ప్రథమపుత్రుండు వికలాంగుం డగుటకును శాపప్రా ప్తికిని బరమని[1]ర్వేదనంబు నొంది వినతయు నవ్వివాగంబు నిర్దేశించినకాలంబు[2]ప్రతీ క్షించి యయ్యండంబు రక్షించికొనియుండం దత్సమయసమాగమంబున.

177. చ. ఘనతరకంధరుండు దృఢకాయుఁడు దీప్తముఖుండు రక్తలో
చనుఁడు మహో త్తమాంగకుఁడు చారుసుసంగతపక్షసారమం
డనుఁడు పరిస్ఫుర్ద్యుతివిడంబితబాలదివాకరుండు లో
కనయనపర్వనిర్వహణకారి సుపర్ణుఁడు పుట్టె భూవరా.

178. క. ఆసమయంబున నరుణో
ద్భాసితగాత్రుండు దొలుతపట్టి [1]యరుణుఁ డు
ల్లాసి యగుచు రవిపరిచ
ర్యాసుఖ మెదఁ గోరి చనియె నంబరవీథిన్.

179. మ. జనినం బాసి [1]జనించునప్డ తనయిచ్ఛం బఱినాథుండునుం
జని పద్మోద్భవకల్పితంబు లగుభోజ్యంబుల్ శరీరంబు వ
ర్ధన మొందింపఁగ సిద్ధసాధ్యగణముల్ దన్ ముద్దు సేయంగఁ గ్రీ
డనలోలత్వమునం జరించుఁ బరితుష్టస్వాంతుఁడై యెల్లెడన్

180. వ. అక్కాలంబున వినోదంబునకై యరిగి యొక్కయెడ.

181. సీ. చంచులఁ జిగురాకుఁ జించియాడుచు నలి
[1]నెలుఁగించుగండుఁగోయిలలసొంపు
నలరుఁదేనియ గ్రోలి[2]యన్నసోలంబుల
మురియుతేఁటులనును మ్రోఁతయింపుఁ

---

176. 1. ర్వేదంబు – కొన్ని ప్రతులు 2. నిరీక్షించి – ఐ. ఖ; బుపలక్షించి – క. వ.

178. 1. యనురు డుల్లాసి – ఐ. ఓ. ఖ. వ. అనూరుడు ప్రసిద్ధరూపము.

179. 1. చరించునప్డు – ఉ. ఐ. ఔ. ఖ. జ. శ.

181. 1. నెలిగించు – ఎ. ఐ. క. ఖ. ల; ఎలిగిచ్చు, ఎలుగిచ్చు – అనిపాఠములు. 2. యొలయు సోలంబుల – వీ. ష. స. 3. దమిబండ్ల – క. వ. వీ. ష. స; దనపండ్ల – చ. వ.శ

[3]దనిపండ్డరస మాని తమలోనఁ జెలఁగుచుఁ
బలికెడురాచిల్క [4]పదువురంగుఁ
గొలఁకుల కెలఁకులఁ గూడి క్రీడించు చుం
డెడునంచతండంబునడఁ బెడంగుఁ

తే. దరఁగఁదేలుచు బూదీవఁ దగులఁబడుచు
వచ్చుచిఱుగాలిసోఁకును మెచ్చిమెచ్చి
తగిలి కొనియాడుచును వినతయుసు గద్రు
వయును మున్నీటిచేరువ వనమునందు.

182. వ. మెలఁగు చుండి రట్టియెడ

183. చ. [1]కరువునఁ బోసిరో విదునికాంతి సుధాబ్ధితరంగఁ దెచ్చి గం
డరు వొనరించిరో హరుజటాస్థలికిం దొడ వైనయేటివె
న్నురువునఁ జేసిరో యన మనోజ్ఞసితచ్ఛవి నుల్లసిల్లుసుం
దరతురగో త్తమంబు దవుదవ్వులఁ గాంచిరి చారులోచనల్.

184. వ. నిజేచ్ఛమై వచ్చినయుచ్చైశ్శ్రవంబు ని ట్లాలోకించి.

185. క. వినత హయ మింతయొప్పునె
యనూనధవళప్రభాఢ్య మై యనిపలుకన్
విని కద్రువ యపరాంగం
బున నీలిమ దోఁచె ననియె భూపవరేణ్యా.

186. చ. అనవుడు నమ్మృగాక్షి యిటు లాడితి నవ్వుల కాడితో నిజం
బునకునొ నీదుచూపునకుఁ బోలినభంగియొ చెప్పు మన్న న
వ్వనిత దరస్మితస్ఫురితవక్త్రముతో నిది యేటిమాట న
[1]ల్లనియెడ గాన రాదె [2]తెరలం బలుకం బని యేమి నావుడున్.

187. వ. వినత దెలియం జూచి.

---

4. పటురవంబు - ఐ. ఔ. క. ఖ. జ. వ.శ

183. 1. కరుగున - కొన్నిప్రతులు.

186. 1. ల్లనయది - ఈ. ఉ. ఓ. ఔ. క. వ. ష. 2. తెరలంబలుకం - క. వ. ష; మరలం బలుకం - గ. వీ. శ; తెమలంబలుకం - వా.

188. ఉ. కాదని పూని పల్కుటయుఁ గద్రువ పన్నిద మేమి దీనికి
న్వా దిది యేల రి త్త యనినన్ విని యాసతి నిక్కమేని నీ
వేది పణంబుగాఁ దలఁచి యేర్పడఁ జెప్పితి దాని కేను సం
వాదము సేయుదాన గరువంబుగ నొక్కటి నిశ్చయింపుమా.

189. వ. అనిన విని కద్రువ వినతవదనంబునఁ జూడ్కి నిలిపి.

190. తే. నీవు గెల్చిన దాస్యంబు నీకు నేను
జేయఁ గలదాన నేను గెల్చినను నీవు
[1]నాకుఁ జేయంగఁ గలదాన వీకడింది
పన్నిదము [2]సఱ మని తెగఁబాటి పలికె.

191. క. ఆపొలఁతి యట్లు వల్కిన
శాపముఁ బేరేప నరుణజననికి నుత్సా
హోపేత మయ్యెఁ జిత్తం
బాపన్నిదమునకు నేమి యనఁగల దధిపా.

192. వ. ఇట్లు వినతయుం దెంపు సేసి యత్తెఱంగున కియ్యకొనియె నయ్యిరువురుఁ బంచమహాభూతంబులు సాక్షులుగాఁ బల్క పన్నిదంబు సఱచిరి కద్రువ పతిపరిచర్యకుం గాల మయ్యె మఱి వచ్చి యశ్వంబు నాలోకింత మని నెపం బిడి యప్పటికిం జూపు దప్పించె నవ్విధంబున [1]మగిడి యరుగుదెంచిరి తద నంతరంబ.

193. సీ. కుటిలంపుఁ[1]దలఁపునఁ గొడుకుల రావించి
కద్రువ యిట్లనుఁ గన్ను నీరు
దొరఁగంగ వారలతో నబ్ధిపొంతకు
వినతయు నేనును వేడ్క నరిగి
యచ్చ తెల్పునఁ గడునభిరామ మగునొక్క
యశ్వంబు గాంచితి మవ్వధూటి

---

190. 1. నాకు దాస్యంబు నేయుము నాతియనుచు - శ 2. సరుమని - అ. ఆ. చఱుమని - ష. సూ.

192. 1 మగుడి - పెక్కుప్రతులు.

193. 1. దనమున - ఉ. ఊ. ఐ. ఒ. ఔ. ఖ, జ. వ.

గేవలధవళంబు నా విని యొడ్డార
మునకు నే నదె నల్లఁదనము గంఁటె

తే. వెనుకదెస నన్న వా దయ్యోఁ గనలి పన్ని
దంబు సఱచితి మోడిన దాస్యవృత్తి
వచ్చు సవతికి నే నెట్లు వరవుడంబు
సేయఁ దగుఁ దోఁక నల్లగా జేయ[2]రయ్య.

194. చ. అన[1]వుడు వాసుకిప్రభృతు లక్కట [2]ధర్మ్మవు గాదు నీవు సూ
చిన తెరు వట్టిగెల్పు శుభసిద్ధి యొనర్చునె యట్లుగాక య
వ్వనితయుఁ దల్లి గాదె గరువంపుఁ[3]దనంబునఁ జూడ మాకు ని
ట్లనఁ దగు[4]దమ్మ యెట్లయిన నయ్యెను బాపము సేయవచ్చునే.

195. క. ఈవిధ మెమ్మెయి నైనం
గావింపఁగ వలయు ననుట గల్గినఁ బరదే
శావాసుల మగుదుము మము
నీ వింకం దగదు తల్లి నిర్బంధింపన్.

196. క. అని రట్టియెడం గొందఱు
జననిఁ దొఱఁగి యెక్కడేనిఁ జని రాభంగిం
జనినతనూజులఁ బేర్కొని
నెనరు విడిచి యా[1]నెలంత నిష్ఠురమతియై.

-: కద్రువ దనకొడుకులకు జనమేజయునివలన నాశంబు గల్గునట్టు శపించుట:-

సం. 13 - 23 - 1 (కుంభ)

197. చ. అమృతకరాన్వయంబున మహోముని వేడ్క నరుండు పాండుభూ
రమణునిదేవి గొంతియుదరంబునఁ బుట్టి ధనంజయాదినా

---

2. రన్న - వెక్కుప్రతులు.

194. 1. విని - కొన్ని ప్రతులు 2. ధర్మము - అ. ఆ. ఇ ఈ. కొన్ని ప్రతులు. 3.దలంపున - అ. ఈ ఊ, ఎ. ఒ. ఓ. చ. జ. ల. వీ. శ. ష. స 4. నమ్మ - వెక్కు ప్రతులు

195. 1. తగి (వి) లి - కొన్ని ప్రతులు.

196. 1. లతాంగి - శ. ష

ములు వెలుంగుఁ దత్సుతునిమన్మఁడు పంభృతధర్మమైన వే
ర్మి మెఱయ నేల యేలు జనమేజయనామఁ డరా[1]త్యజయ్యఁ డై.

198. ఉ. ఆతఁడు సర్పయాగ మనునధ్వరముం గుపితాత్మఁ డై పితృ
ప్రీతిగఁ జేయఁ దద్దహనభీకరధూరిశిఖాప్రవేశసం
జాతదురంతశాపమునఁ జావఁ గలా రని శాప మిచ్చెఁ ద
త్సాతన వృత్తికిన్ వెఱచి తక్కటినాగము లాభుజంగితోన్.

119. తే. నల్లఁగాఁ జేయువార మే మెల్లభంగి
నాతురంగమపతివాల మని రయమునఁ
బోయి వాలధిరోమముల్ వొదివి నీ
రోమసంచయ మైరి కురుక్షితీశ.

200. క. కదుర్చివ గనొని సంతో
షద్దుర్చితమతి యగుచుఁ బిలిచి సవతికిఁ జూపెన్
భద్రాత్మిక యవ్వినతయుఁ
దద్దోహం బెఱుఁగ లేమి దైన్యము నొందెన్

201. క. నగుచుం గద్రువ వరవుడ
వగుముఁ విచారంబు విడచి యనుఁడు వినత య
ట్లగుఁగా కని లజ్జయుఁ బెను
వగయుఁ దొలఁగఁ ద్రోచి చేసె వరవుడము దగన్.

202. వ. ఇట్లు కపటజయంబునఁ గద్రువ సత్యవినయాదిగుణవతి యయిన వినతం
దనకు [1]దాసిం జేసికొని పరి[2]హీణంబు లయినపరిచారికాకృత్యంబుల నిత్యంబు
నలంచు చుండెం బదంపడి యప్పరమసాధ్వి దనయగ్ర[3]తనయుం డాదేశించిన
తెఱం [4]గూహించి రెండయుండంబున [5]జనియించెడుతనూజుం దలంచుచు
నాసపాటు గదిరనహృదయంబుతో దాస్యం బనాలస్యంబున [6]నడుపుచుండ.

203. ఉ. యౌవనదర్ప మంది జవ మంతకు నంతకు నగ్గలింప మై
లా వధికంబు గాఁగ నుపలాలన సేయఁగఁ బద్మసంభవుం
డావిహగో త్తముఁ డు హృదయంబున గర్వ మెలర్ప నుద్ధతుం
డై విహరింపఁ జూచి యొకయప్పుడు నారదుఁ డల్లఁ జేరినన్.

---

197. 1. తి భీముడై - పెక్కు ప్రతులు.

202. 1. దాసిగా జేసికొని - కొన్ని ప్రతులు. 2. హేయంబులైన - పి. శ. ష 3. నందనుండా
వేశించి నతెరంగూహించి - ఇ. 4. గునసహించి - క 5. జనియించెడు - శ. ష;
జనియించిన - వా. పెక్కు ప్రతులు. 6. జేయుచుండ - శ. ష

204. వ. అతఁడు భ క్తిం బ్రణమిల్లి నిల్చిన నప్పఱిపుంగవునకు నమ్మునిపుంగవుం డిట్లనియె.

205. తే. దాసిపై సవతాలికిఁ దల్లి[1]పనులు
సేసి నలఁగంగ నద్దెసఁ జింత వంత
లేక నీ విట్లు దిరుగుట లెస్స యగునె
యద్భుతోజ్జ్వలతేజ కశ్యపతనూజ.

206. చ. అనుడు వినంగనాథుఁడు మదంబకు దాస్యము రాకకుం గతం
బనఘవిచార యెద్ది దెలియన్ వినిపింపవె యన్నఁ జెప్పె న
మ్మునివరుఁ డున్నరూపు హాయముం గను టాదిగఁ గల్లుకశ్యపాం
గనలచరిత్ర [1]మాతని కఖండపరిస్ఫుటభాషణంబులన్.

207. ఉ. చెప్పినఁ గోపమున్ వగపుఁ జిత్తమునం గదురంగ మేలుమే
లప్ప హితంబు సేసెఁ జెలియల్ మను చున్నది వెంపుతోడ నం
చప్పుడ వాయువేగమున నయ్యెడకుం జని మాట యెద్దియుం
జెప్పక తల్లికిం బ్రణతి సేసె విషాదభరార్తమూర్తియై.

208. వ. కద్రువపాలికిం బోయి.

209. చ. పరమవినీతిమై నెఱఁగి బాంధవ మారఁగ నల్ల నిట్లనున్
గరుడుఁడు దారితారి వగఁ గందుచు నీచెలియల్ చరించుని
ష్ఠురవుడపుంజరిత్రమున వచ్చునే నీ కొకపేర్మి యీసతిం
గరుణ యెలర్పఁగా [1]విడువ గౌరవసంపదఁ జేయు నెంతయున్.

210. ఉ. నీకును నేను బుత్రుఁడన నెమ్మిఁ దగన్ ననుఁ జూచియైనఁ ద
ల్లి కృప సేఁత పెద్దయును లెస్స యధర్మము ధర్మ మన్వగల్
[1]నా కని యేల దాస్యకృతి నాజనయిత్రికి నివ్విధంబున
బ్రాకయు దైవకృత్యమ మనంబునఁ బొంగుదు విడ్వ గల్గినన్.

---

205. 1. పనుపు సేసి నలఁగుచు నుండంగఁ జింత - స.

206. 1. మాదటనఁండ - వ. శ. ష.

209. 1. విడువు - పెక్కు ప్రతులు

210. 1. నాకది యేల - కొన్ని ప్రతులు

211. వ. అనిన విని మొగంబు [1]ముఅకటించుకొనుచుఁ గద్రువ గరుత్మంతున కిట్లనియె.

212. మ. బలవంతుడవు నేర్పుచందములఁ జెప్పం జాలి యీరి త్తప
ల్కులఁ దేర్పం బని లేదు తల్లికి మదిం గూ ర్తేని వే పోయి లో
కులు నిన్నుం బ్రణుతింపఁ దెమ్మమృతమున్ ఘోరంపుదాస్యంబు నే
దొలఁగం జెట్టెద మీ కనంత మగుసంతోషంబు సంధిల్లఁగన్.

213. చ. అన విని దాని కియ్యకొని యప్డు సుపర్ణుఁడు వోయి కశ్యపుం
గని తనభాషణంబులును గద్రువపల్కులుఁ జెప్పి తెచ్చువాఁ
డ నమృత మెట్లు నే నని యొడంబడి వచ్చితి నన్న నాతఁ డ
త్తనయునిఁ జూచి యుల్లము ముదంబును నచ్చెరుపాటు నొందఁగన్.

214. క. అమృతంబు దుర్లభం బ
య్యమఁగుల [1]కేనియు నతిప్రయత్నంబున గు
ప్తము సేసి యుండు వాసవుఁ
డమలచరిత నీకు [2]నగునె యట్టిది దేరన్.

215. వ. వినుము.

216. చ. ఉదకము రక్తకం బగుచు నుండఁగ నుజ్జ్వలవహ్ని [1]యందునుం
బొదువఁ గృపాణశ క్తిముఖభూరితరాయుధహస్తులై బలో
న్మదులు మహోగ్రకోపులు ఘనస్థిరకాయు లనేకరాక్షసు
ల్వ్యాదిగొని కావ [2]నిన్నవలలో నమృతంబు సురక్షితస్థితిన్.

217. క. ఉండు నన విని వివాంగవి
భుం డల్లన నగుచు నీపు పుత్త్రిస్నేహా
ధ్యుండ వయి పలికి తే బలి
యుండ నుపాయజ్ఞుఁడను [1]మహోజ్జ్వల తేజా.

---

211. 1. మొరకటించు - ల

214. 1. కైనన్నతిప్ర - ల 2. నెట్టులది తేవచ్చున్ - వ: శ. ష. కొన్ని ప్రతులు.

216. 1. యెప్పుడున్ - వీ. శ. ష 2. విన్వలనిలో - ల. ష; నిశ్చలత బోయమృతంబు-వీ.శ.న.

217. 1. మహోన్నతతేజా - కొన్నిప్రతులు .

218. మ. అనుమానం బది యేల తెత్తు నమృతం బన్నం గడుం బొంగి యా
తనిఁ దాఁ గౌఁగిటఁ జేర్చి కశ్యపుఁడు పుత్రా్నిశ్చయం బట్లయే
ని నిభంబుం గమఠంబునుం గలవు వానిం దిన్న లావెక్కు నా
ఘనజంతుద్వితయంబు నీకు నెరగాఁ గల్పించితిం బోవనా.

219. వ. అనుటయు సంతోషించి గరుత్మంతుం డాగజకచ్ఛపంబు లెచ్చట నుండు నెబ్భంగివి యని యడిగిన నమ్మునీంద్రుం డవ్విహగేంద్రున కిట్లనియె.

-: కశ్యపుఁడు గరుడునకు గజకచ్ఛపంబుల తెఱం గెఱింగించుట :-

సం. 13 - 25 - 1 (కుంభ)

220. సీ. ప్రాక్పయోనిధిపొంతఁ బర్వతం బొక్కటి
ఘనశృంగకబళితాకాశ మగుచు
నురగనామంబున నొప్పు నచ్చేరువ
వసియించు నొకమహావారణంబు
దానితటంబునఁ దామరకొల నబ్ధి
ననుకరించుచు మధు[1]రాంచ్ఛవారి
సంపద సొంపారు సమదలీలల నగ్గ
జం బానగంబుపై సంచరింప
తే. మిట్టుఁ బల్లంబు గట్టును మెట్టు నొక్క
మట్టమై యది నునుపారుమహిత మైన
యక్కొలన నీరు ।దావఁగా ననుదినంబు
నరుగు నంభ్యోభవల్లభుఁ డనఘచరిత.

221. ఉ. అం దొకకచ్ఛపప్రవరుఁ డత్యధికం బగుకాయమున్ బలం
బుం దనరన్ వసించు జలముం గొనువాంఛ గజంబు వోయినం
జెందఁగ నీక సంగరముఁ జేయుఁబెనంగుచు నీరు ద్రావు గా
రుం దెగి యుండు నిట్ల పగ రోష మెలర్పఁగ నాఁడునాఁటికిన్.

222. క. విను మధు్ టభు లనియెడు
దనుజేంద్రులు కచ్ఛపంబు దంతియు నై పు

---

220. 1. రామృతంబు నంపద - వీ. శ. ష

టినవారు దమ్మెఱుంగమిఁ
బెనఁగుదు రొండొరులతోడ భీకరభంగిన్

228. క. ఒంటిమెయి నుండఁగా ము
క్కంటికి నాకచ్ఛపంబు గౌరుం బట్టం
గంట యరిది [1]యొకపటి నా
రెంటిం బొదువంగ వలయు రే వెర వారన్.

224. వ. అనువుడు వైనతేయుండు

225. ఆ. ఒకటి గొలనిలోన నుండు నొక్కటి గొండ
మీఁద సంచరించు మీరు రెంటి
నడఁగ నొక్కమాట యడరి పట్టుట కృత్య
మనియెదరు వళంబె యట్లచేయ.

226. వ. అనిన నది యట్టిద యుపాయంబు సెప్పెద నాకర్ణింపు మని యమ్మునివరుండు.

227. చ. కరిపతి నీరు ద్రావుటకుఁ గాఁ జనుదెంచిన గూర్మరాజు సం
గర మొనరించు చుండి తమకంబున నీళ్లులఁ బాసి వీఁకమై
దరి నడరంగఁ బట్టు నది తత్సమయంబున రెంటిఁ గూడ నీ
వెరవున నూఁది చిత్తమున వేగిర[1]పా టెటు లేక పొంచుమీ

228. వ. అని యుపదేశించిన వీడ్కొనుటకు వినతుం డయిన[1]తనయు నత్యాదరంబునం గనుంగొని యత్తపోధనసత్తముండు నీవు గజకచ్ఛపంబుల నాహారంబుగాఁ గొనిన నీకుం ద్రిదశాహారంబు వేర దొరకొనుటకు సందేహంబు లే దన్నుపల్కి వల్కి పరమాశీర్వాదంబు లిచ్చిన.

229. మ. విని యుత్సాహము [1]గందళింపఁగ వియద్వీథీగతుం డై విమా
ననికాయంబులు దూలఁ బఱతివితానస్ఫారదీప్తి[2]ప్రజం

---

226. 1. యొక్కపరిన రెంటిం - ల. శ. సూ; యొక్క పరియరెంటిం - వీ; యొక్కమ్మడి రెంటిం - ఱ; యొక్కవీకన రెంటిం - అ. ఈ యొకపరినారెంటిం - ష.

227. 1. పాటును లేకచఁపు మీ - ల

228. 1. తనయు - వీ. శ. ష. కొన్ని ప్రతులు; తన్ను - వా. కొన్ని ప్రతులు.

229. 1. తొంగలింప, సందడింప - అనిపాఠములు.

బినరశ్మిప్రకరంబుఁ గీడ్పఱుపఁ బక్షీంద్రుండు [2]చంచద్గతిం
జనియెం దా నురగాభిధాన మగునాహై లంబు పెందిప్పకున్.

230. క. చని యల్పశరీరుండై
తను నెఱుఁగక యుండ మెలఁగి దానోగ్రగజేం
ద్రునిఁగాంచి నీరి కది వో
యినయప్పుడు వెనుకఁ జనియె నెలిమి దలిర్పన్.

231. ఉ. దంతి సనంగ భూరిమదధారలఁగాలి యెటింగి కూర్మ మ
త్యంతసముద్ధతిం [1]గొలని కడ్డపడన్ వెస వచ్చె వచ్చినన్
దంతియు నీరువట్టున నుదగ్రపుఁగోపము సందడింప దు
ర్దాంతసముద్యమం బెసఁగ దానిపయిం గవిసెన్ మహోగ్రమై.

232. చ. కవిసి ఖరంబు లైన [1]మునికాళ్లను వ్రేయఁగ సాము [2]నీరిలో
ను వెడలకుండి కూర్మ మతనుస్థిరతీవ్రనఖంబులం బదా
గ్రవిదళనంబు సేయఁగఁ గరంబున మోఁదఁగ వారణంబు దం
తవిహతి నొంపఁ గచ్ఛపము దారుణ మయ్యె రణంబు భూవరా.

233. ఉ. ఇమ్మెయిఁ బోరి పోరి మది నేపును గోపము నగ్గలింపఁ గూ
ర్మమ్ము గడంగి నిక్వెడలి మత్తకరిన్ వడి నాక్రమింపఁగా
గ్రమ్మిన రెంటినిం బొదివి కచ్ఛపమున్ వలకాల వామపా
దమ్మున వారణంబును ముదమ్మునఁ [1]బట్టి తగిల్చె గోళ్ళులన్.

234. వ. ఇట్టు వినతపట్టి వట్టిన నవి దమయంగంబులు పొరలం బడ నడిచిపడుటయు
నతండు.

---

2. శుంభద్గతిన్ - ఇ. ఏ.స.

231. 1. గదిసి దాని నదంబున వచ్చి తాకినన్ - శ.

232. 1. మునుగాళ్ళను - న ; మునుగాళుల - అ. ఈ. చ. ఒ. ఓ. గ. చ. ష. 2. నీటిలో
-కొన్ని ప్రతులు.

233. 1. గోళ్ళతగిల్చి పట్టినన్ - కొన్ని ప్రతులు.

235. మ. వెలుచన్ గోళుల నొత్తి యగ్గజముఁ దాఁబేలుస్ [1]వసం బేది మూ
ర్ఛల నొందన్ వేసనెత్తి మేఘయుగళీసక్తోల్లసద్దైరికా
చలవై హాయసకేలియో యన నభస్సంచారియై యుబ్బున
గ్గలికన్ దవ్వుగఁ బాటి యొక్క ఘనవృక్షం బయ్యెడం దోఁచినన్.

236. ఆ. దానిమీఁద నుండి వాని రెంటిని భుజిం
పంగ మదిఁ దలంచి పంచయోజ
నములు నిడుపు గల్గు రమణీయశాఖపై
గరుడుఁ డెలమి [1]నెఱఁగెఁ గురువరేణ్య.

237. క. ఎఱఁగినయప్పెనుప్రేఁగున
విఱుగుటయును శాఖ చూచి వివాగేంద్రుఁడు గొం
దఱు మునుల నందుఁ గన్గొని
వెఱపున నాత్మీయచిత్తవృత్తిగలంగన్.

238. తే. అవనిఁ బడ నీక శాఖఁ జంచువునఁ [1]బట్టి
పట్టి వారలసుస్థితుల్ పల్లటిలక
యుండ వెరవున ధరియించి యొయ్య నెగయఁ
జూచి యవ్వాలఖిల్యులు చోద్య మంది.

239. వ. వైనతేయుం డగుట మనంబుల ననుసంధించి కరుణించి.

240. క. ఈతఁడు దక్కఁగ నొరులకు
నీతెఱఁగుబలంబు వెరవు నేల కలుగు నం
చాతరుశాఖ విడిచి చని
రాతని దీవించి యోగ్య మయ్యెడు నెడకున్.

241. వ. చనినన్ గరుత్మంతుడు సంతోషించెఁ దదనంతరంబ.

242. ఆ. విపులశాఖ నిచట విడిచిన నిచ్చటి
జంతుకులము లెల్లఁ జచ్చు నింక

---

235. 1. వెసన్ బట్టి - ఉ. ఐ. ఖ. ల. శ.
236. 1. నొరగె, నొదిగె - అని పాఠములు.
238. 1. బిగియపట్టి - క. జ. ల; బిట్టుపట్టి - ష

నేమి సేయువాఁడ నే ననునెవ్వగ
వుట్టె నవ్వివాహంగపుంగవునకు.

243. వ. అట్టియెడ.

244. తే. నిందితాచారయుత[1]ము కవిందదేశ
మంబుధిప్రాంత మీశాఖయందు విడువు
మమరవరులపం పిది విహగాధినాథ
యను నెలుంగు నభంబునం దావహిల్లె

245. క. విని సత్వరముగ నటగొని
చని యద్దేశమునఁ గల్గుజనములు మృతిఁ బొం
దనతం డాచక్కటి నా
ఘనశాఖయు నెమ్మనఁబు కలఁకయు [1]విడిచెన్.

246. వ. విడిచి [1]భరితలీలంబుగా నొక్కశైలంబువిశాలతటంబునకుం బోయి.

247. క. కరికచ్ఛపముల పెన్నె
త్తురుఁ గండలుఁ గ్రొవ్వు మెదడుఁ దుష్టిగఁ బఱీ
శ్వరుఁ డాని యధికబలబం
ధురుఁ డై యమృతమున కేఁగె దుర్దాంతగతిన్.

248. వ. ఇవ్విధంబున.

249. క. చని దానిచుట్టు మండెడు
ననలంబును జూచి తన్మహోత్తరజిహ్వాల్
దనికిన నెఱుకలు గమరునో
యనుతలఁపున బ్రహ్మఁ గాన నరిగె రయమునన్.

---

244. 1. మగుని నిషధ దేశ - టీ. చ; మగు వింధ్యదేశ - కొన్ని ప్రతులు. యతి చింత్యము, మూలము నందు 'కువిందదేశము' అని కలదు వైనతేయకువిందేషు సముద్రాంతే మహాబల పాత్యతాం శాఖినఃశాఖానహితే ధర్మ నిశ్చయాఃశ" 13 - 26 - 34 కుంభ కోణప్రతి 13 - 12 - 165. వి. వి. యస్. శాస్త్రిప్రతి ముపుళిందదేశము - వా. కొన్ని ప్రతులు.

245. 1. విడిచెన్ - కొన్నిప్రతులు.

246. 1. నలీలంబుగా - ఓ. క. వీ. శ. ష; భరిత శీలంబున నొక్క - చ.

250. వ. అరిగి తచ్చరణ పద్మంబులకుం బ్రణతుఁడై కేలు మొగిచి.

251. చ. వినతకు దాస్య [1]మొందె నొకవెంటఁ దదీయనిరాసహేతు వై
యనఘవిచార నాకు నమృతాహరణంబు [2]విధేయ మయ్యె న
ప్పనిమెయి నగ్నిచేత నగుఁబా టగు నన్వెఱతో భవద్దయా
వననిధి సాశ్రయించుటకు వచ్చితి నార్తశరణ్య కావవే.

252. వ. అనుటయు

253. చ. అతనికి వత్సలుం డగుట నంబుజగర్భుఁడు వెన్న పై పయిన్
వితతము గాఁగ జిహ్వాలకు ప్రేఁ గగునట్లుగఁ జాల వై చినం
బతగవరేణ్య [1]మ్రక్కఁబడుఁ బావకుఁ డయ్యెడఁ జొచ్చి నీదువాం
ఛితము ఫలింప సత్వగతఁ జేకొను మయ్యమృతంబు నావుడున్.

254. ఆ. ఆత్మఁ బొంగి మ్రొక్కి యతఁ డాలమందలు
పరపులై నయెడల కరిగి యరిగి
కొండయంతవెన్న గూర్చి వేగమ కొని
పోయి యమ్మహోగ్నిఁ [1]బొదువవై చి.

గరుడుఁ డింద్రుని జయించి యమృతంబు దెచ్చి కద్రువకుఁ జూపుట

సం. 13. 28 - 1 (కుంభ)

255. శా. నీరుం బాయఁగఁ జల్లి రాఁటసులయున్మేషంబు మర్దించి హ్మ
త్సారోదారుఁ డయోమయం బయినయజ్జాలంబు వే వ్రచ్చి దు
ర్వార[1]స్వైరవిహార మొప్ప నమృతగ్రాహం బొడంగూడుడుం
దారావీథి జనం దొడంగె మగుడన్ దర్పం బెలర్పన్ వడిన్.

256. వ. అంతయు నెఱింగి.

257. మ. అమరేంద్రుండు సముద్ధతిన్ వెడలి దేవానీకముల్ దోడ్పడన్
సమరక్రీడకుఁ జొచ్చి పఱిపతిచే సైన్యంబు లెల్లఁ విధూ

---

251. 1. మయ్యె - కొన్ని ప్రతులు 2. విధీయమయ్యె - ఊ. చ. శ. ష.
గమనిక:- ఈరూపము పరిశీలింపదగినది
253. 1. మ్రగ్గబడు - గ. ల. వీ శ. ష. న; చక్కనగు - వ
254. 1. బొలియ వ్రెచి - ఏ. ఐ. ళ; పొదియవ్రెచి - అ. ఇ. ఈ. ఉ. ఔ క. చ. ల. శ.
255. 1. స్మార విహార - క.వ. వీ. ష. న.

తము లై నం గనుఁ[1]గ్రేవఁ గెం పెసఁగ రౌద్రం బై నచి త్తంబుతో
డ [2]మహోదగ్రతఁ బొల్చువజ్రము నవష్టంభోగ్రుఁడై వై చినన్.

258. క. అది యొకఁడుఁ జేయఁ జాలక
విదళితశై ల మగుతనదువిలసన మచటం
గుదియుట దనకుం దెలిసిన
మద మణి [1]గిరిభేదికడకు మగుడం జనియెన్.

259. క. చేయునది లేక నిర్జర
నాయకుఁడును వెఱగుపాటునను ప్రాన్పడుచుం
బోయెం గ్రమ్మఱి ధరణీ
నాయక నిజపట్టణంబునకు దినగతిన్.

260. చ. అజునింతునుగ్రహంబున విహంగమవల్లభుఁ డట్లు సాల న
క్కజ మగుశౌర్యసంపద ప్రకాశతఁ బొందఁగఁ గేలి సల్పి యిం
ద్రజయమహోత్సవంబున నుదా త్తయశఃపరిపూరితంబు లై
త్రిజగములున్ వెలుంగ నలిఁ దెచ్చె సుధారసపూర్ణభాండమున్.

261. తే. తెచ్చి డించి కద్రువ ప్రీతిఁ దేలఁ జూపి
తల్లి చెఱ వాపికొని పొంగి చెల్లునాగ
డమున [1]మగుడ నయ్యమృతభాండంబు దాన
పుచ్చికొని యెడ గలుగంగఁ బోయి నిలిచి.

262. వ. తన్ను వెఱఁగుపడి చూచు చున్నకద్రువ నుద్దేశించి.

263. మ. జననీ నీ వమృతంబు దెమ్మనినయాసత్యోక్తి వాటించి యేఁ
జని నానావిధకర్మకర్మఠుఁడ నై సాధించి వే తెచ్చితిఁ
విను నానీయెడఁబాటు [1]సెల్లె జనులన్ విన్పించితిం దెల్లగా
వినతం దొడ్కొని పోయెదన్ మనమునన్ విభ్రాంతి లే కుండుమీ.

---

257. 1 దోయి - ఓ. వ.; 2. మహోగ్రాకృతి - ల. వీ. శ. ష స.

258. 1. బలభేది - అ

261. 1. నగుచు - ఈ. ఊ. ఎ. ఐ. ఓ. క. గ జ. ల

263 1. లెల్లజనులున్ -వీ. శ. ష. స.

264. మ. అని ధర్మస్థితితోప మాటవెర వేపారం దగం బల్కి నే
ర్పునకున్ లోకము మెచ్చఁ గద్రువకుఁ బెంపుం గీర్తియున్ మాయ సొం
పునఁ దల్లిం దనయింటి కన్పి యమృతంబుం గ్రమ్మఁగ్రక్కునం
గొని పక్షీంద్రుఁడు వోయి యింద్రుఁ డెలమిం గూరంగ నిచ్చెం దగన్.

265. వ. ఇవ్వింధంబున నౌచిత్యంబు సంస్తుత్యంబుగా నమృతం బమృతాశన పతికి నొసంగి యెసకం బెసంగు తేజంబున విరాజితుం డయి యావృత్రవైరిని సూరెల నున్న సురలను మునులను మునులను గలయం గనుంగొని.

266. చ. కొడుకులఁ బంచి తెల్పెసఁగుగుఱ్ఱమువాలమునందు నల్ల గ
ల్గెడుక్రియఁ దీర్చి పన్నిదము గెల్చినకద్రువ నేను మాటమై
నొడిచితిఁ దల్లి దాసి యగు టోర్వక తండ్రియనుజ్ఞ మీ కెదు
ర్పడిన[1]దురుద్ధతిన్ మఱచి బాంధవ [2]సత్కృతి నాదరింపుఁడీ.

267. వ. అని వెండియు.

268. క. వినుఁ డట్టులు పాపము సే
సినకద్రువసుతులఁ బొడిచి చెండుదు మత్తుం
డనితాంతోగ్రవిహారం
బునఁ దండ్రియు మీరు ధర్మమును సాతులుగన్.

269. వ. అని పలికిన నతని నందఱు నభినందించి రమ్మునులును సురలునుం బురందరుని తోడ నితనికి నొక్కవరం బొసంగ వలదే యనిన నతండు దలంచికొని దరహసితంబుతో వారల నాలోకించి మనవరంబునకు నాసపడి యెడుకొలంది వాఁడు గాఁడతండు సాక్షాద్విష్ణుండు కృష్ణుం డన భూరుఁ డనుయాదవ ధాత్రీశునకుఁ బౌత్త్రుండై లోకహితార్థంబుగాఁ జరియింపం గలవాఁ డీమూర్తియు విడువండు వివిధవర్తనంబుల వినోదించుచుండునని యెఁ దదనంత రంబ సముచితప్రకారంబున నాజంభారిని వారలను దా నామంత్రితులం జేసి.

270. సీ. అజుఁ డుపలాలింప నద్దేవుకావించు
వరభోజనంబులఁ బెరిఁగె నితఁడె

---

266. 1. మదుద్ధతిన్-ఖ. వ. 2. సత్కృప - న

ఘనకాయ [1]జవస త్త్వగజకచ్ఛపముల నొ
క్కెత్తున లీలమై నెత్తె నితఁడె
విపులభూరుహశాఖ విఱిగిన మునిహితా
ర్థంబుగాఁ జంచున దాల్చె నితఁడె
సురసేనతోఁ బురందరుని నిర్జించి యు
ద్దీప్తుఁడై యమృతంబు దెచ్చె నితఁడె

తే. తల్లిదాస్యంబు దనబాస దప్ప కుండఁ
బాపి యాసుధ మరల నప్పాకశాస
నునకు దయ నిచ్చె నీతఁడె యనుచు సిద్ధ
సాధ్యులగ్గింప [2]గరుడుఁడు సనియె మగిడి.

271 వ. అని చెప్పి భీష్ముండు.

272. క. మానవలోకకలితబహు
లానందకరఁబు నిష్కలావ్యయసుఖ సో
పానము నగు సోపర్ణా
ఖ్యానము విని పుణ్యతముఁడ వైతి నరేంద్రా.

273. వ. అనినం బాండవాగ్రజుండు సంతసించి విప్రున కెద్దియేనియు నిచ్చువాఁడుగా నొడంబడి యూనివాఁ డేమిగతిం బోవం గలవాఁ డని యడుగుటయు నతం డతనితో నొకనిదర్శనంబున నది యెఱింగించెద వినుమని యిట్లనియె.

274. సీ. ఒక్కసృగాలంబు నొకవానరంబును
బ్రీతిమైఁ గూడి వర్తించుచుండుఁ
[1]దొలుపుట్టువునమానవులును నెచ్చెలులునై
యుండుట గూర్చు నొండొంటికొక్క
యెడ నొకనాఁ డవ్వటడుతోడ నాక్రోఁతి
గటకటా నీ కిట్లు గడును హేయ
మైన పీనుఁగునంజు డాహార మైనట్టి
భవము వాటిల్లు టేపాపమునకొ

---

270. 1. బలసత్వ - కొన్నిప్రతులు 2. గరుడుండు - ఐ. ఓ. టీ. క. ఖ. ల.
274. 1. తొలిపుట్టువున - కొన్నిప్రతులు.

275. వ. అని తెలిపె నట్లగుటం జేసి యూస గొల్పి విప్రున [1]కియ్యకున్క యొప్ప దని చెప్పిన నప్పాండవాగ్రజుం డహీనగుణవర్ణనీయుం డయిన హీనవర్ణనకు మంత్రతంత్రాదు లుపదేశించుట ధర్మవిరుద్ధం బయియుండునొకో యని యడిగిన నయ్యనిమిషనదీనంద నుం డీప్రశ్నంబున కుత్తరం బగు నది యొక యితిహాసంబు గల దాకర్ణింపు మని యిట్లనియె.

—: బ్రాహ్మణుఁడు హీనవర్ణనకు వైదికమంత్రంబు లుపదేశింపఁ గూడదనుట :—

సం, 13 - 10 - 1.

276. సీ. హిమగిరిమీఁద ననేకద్విజులు దప
మాచరింపంగ నయ్యాశ్రమమున
కొక్కశూద్రుండు ధర్మోపేతుఁ డేతెంచి
యమ్మునులకు గురుఁ డగుమునీంద్రుఁ
గని కృప నుపదేశ మొనరింపవే తపో
వృత్తికై నాఁని వేఁడుటయును
జనదు వైదికము శూద్రున కుపదేశింప
నీవు శుశ్రూషమై నిలువు మనియె

తే. ననుడు వాఁడు శుశ్రూషకుఁ డై వసించె
గుడిసె యొకదెసఁ గావించికొని ముదమున
నతిథిసురపితృపూజ లత్యధికభక్తి
తోడఁ జేయుచు నొక్కింత కీడు లేక.

277. క. నియతియు వినయముఁ జూచిన
దయ పుట్టెడునట్లు గాఁగ ధర్మనిరూఢ
క్రియ లొనరింపఁగ మునిపతి
ప్రియమునఁ గనుఁగొనుటకై యరిగె నచ్చటికిన్.

278. ఆ. అరిగి యతనిచేయు నయ్యనుష్ఠానంబు
లోనఁ గానివాని మానఁ జెప్పి
యనఘ యిట్లు సేయు మని యుపదేశింపఁ
గరుణఁ బేర్మిఁ బుణ్యకర్మగతులు.

---

275. 1. కీకునికి - కొన్నిప్రతులు.

279. క. అతఁడు దానికి నతిసం
ప్రీతాత్ముం డగుచు నడపి పిదపం గాలం
బై తెగి యొకనృపునకు సం
జాతుం డయ్యెను సమస్తసద్గుణములతోన్.

280. క. మునిపతియుం దటితోడన
తనువు విడిచి యరిగి యతనితండ్రి యగుడు వి
ప్రునకుం బుట్టెన్ వేదా
ధ్యనుపమవిద్యలకు నెల్ల నావాసం బై.

281. చ. పదపడి యక్కుమారకుఁడు పట్టము గట్టి పురోహితత్వమున్
విదితవిభూతితో నొసఁగె విప్రునిపుత్త్రిన కవ్విభుండు న
వ్వోదవెడుమోముతో నతని నోరలు వాఱఁగఁ జూచు నాతఁ డె
య్యది గతమొక్కొ నవ్వునకు నంచు మదిం దలపోయు భూవరా.

282. వ. ఒక్కనాఁ డవసరంబు గాంచి యప్పురోహితుం డాభూవరునితో దేవా
నన్నుం గనినప్పుడు నవ్వుదు నావలన నేమికీడు గల దది యెటిఁంగింపవే
యిదియ నాకు వరం బని వేఁడిన నజ్జనపతి దనకు జాతిస్మరత్వంబు గలుగు
టం జేసి పూర్వజన్మంబు దెలిపి యక్కాలంబునం దనయనుష్ఠానంబున నేమేని
విహితంబు లుపదేశించుట దేటపడం బలికి శూద్రవిషయోపదేశంబునం బరమ
గతి దప్పి యిప్పాట రాజసేవాత్మకం బైనపౌరోహిత్యంబు నడపుటకై
నీకుం బుట్టువలసె నేను బుట్టు వెటిఁంగి పుట్టినవాఁడ నగుటం జేసి యెటిఁంగి
నవ్వుదు నవ్వునకుఁ గతం బింతియ కాని నీ వొండుకల్మషంబు గలవాఁడవే
మహోధర్మపరుండవు గురుండ వాదుష్కర్మంబునకుం బ్రాయశ్చిత్తంబు సేసి
కొమ్మని యనేకగోవులం గనక[1]రాసులను నొసంగిన నాభూసురోత్తముండు
పురాతనజననకృతం బగు సుకృతంబునం జిత్తంబు నిర్మలం బై యుండు
కతంబున నారాజు సెప్పినంతవట్టునుం గలవోలెఁ దనకుఁ దోఁచి[2]నం దోషి
తుండై దానంబులం దీరస్నానంబుల మటియు జపహోమాది పుణ్యవిధా
నంబులం బాపంబులు వాపికొని యీపుట్టుకొని నీఁగికొని సంయమిసంతాన
జాతుండై యెప్పటియాశ్రమంబునం దపంబాచరించి మహోపదంబు నొందెఁ

---

282. 1. రాసులను ధాన్యా జ్యాదుల నొసంగిన - శ. ష. 2. నసంతోషితుండై - శ, ష; నిర్దోషితుండై - ఒ. వ.

గావున బ్రాహ్మణక్షత్రియవైశ్యులకుం దక్కఁ దక్కటివారికి నుపదేశించి బ్రాహ్మణుండు కల్మషభాజ[3]నం బగుబ్రాహ్మణాదులకుం బరీక్షాపూర్వకం బుగా నుపదేశింప వలయునని చెప్పిన నప్పుడమిఱేఁడు లక్ష్మియెట్టిజవంబుల [4]యందు వసియించు నని యడిగిన నాదేవవ్రతుం డతని కిట్లనియె.

—: లక్ష్మీనివాసస్థానములు :—

నం. 13 - 11 - 1.

283. క. నారాయణాంకతలమున
శ్రీ రాజిల్లంగఁ జూచి చిత్తం బలివి
స్మేరం బై రుక్మిణి వి
స్తారరుచిరనయన యగుచు సంభావనతోన్.

284. వ. నీ వెట్టపురుషులయందు నెబ్భంగిభామలపాల వసియింతు వనిన నాదేవి మకర ధ్వజమాతకుం జెప్పినవాక్యంబుల యర్థంబు లుపన్యసించెద దాన నీయడిగిన [1]యది దేటపడు నాకర్ణింపుము.

285. వ. నిత్యసత్యులు శౌచనిరతులు గురుభక్తు
లప్రమత్తులు దమ [1]లమలమతులు
సత్కర్మపరులు విజ్ఞానమునఁ దపము దా
నము బ్రహ్మచర్యంబు శమమునఁ గల్గు
వారలు ప్రీతి నావసియించునిక్కడ
క్రూరు నాస్తికుఁ గృతఘ్నునిఁ గుబుద్ధి
వర్జింతు నెంగిలి వర్జించి యిల[2]వాడి
ఘటశుద్ధి గలిగిన కాంతలందు
తే. నిల్తు వల్లభప్రతికూల నిష్ఠురాత్మ
నన్యమందిరగామిని నధికనిద్ర

---

3. నుండగు - శ. ష. కొన్ని ప్రతులు 4. వలన వసించు - కొన్ని ప్రతులు.

284. 1. యర్థంబు - కొన్ని ప్రతులు.

285. 1. ల చలమతులు - శ. ష. కొన్ని ప్రతులు. 2. వాడి - శ. ష, స. వెక్కు ప్రతులు; వడి - వా. వీ.

గమనిక :— ఈ శబ్దము ఇలు + పాడి - ఇంటి ధర్మము అను రీతిని ఏర్పడినట్లు తోచును. సూర్య రాయాంధ్ర నిఘంటువు నందిది 'ఇలువడి' అనియే గ్రహింప బడినది; ఇలువాసి - ఏ.

యైనమానినిఁ దొఱఁగుదు [3]నబ్జినీత
టాకతరుషండపుష్పవాటముల నిలుతు.

288. వ. అని చెప్పెఁ దత్ప్రకారంబులు బుద్ధిగతంబులు సేసికొమ్మనినం గురుపతి పురు
షుల పురంధ్రులసంగతియందు సంస్పర్శసుఖంబు నతిశయం బెవ్వరి[1]కిం గలుగు
నని యడిగిన వియత్తటినీతనూజుం డివ్విషయంబున కొక్క యితిహాసంబు
గలదు వినుమని యిట్లనియె.

—: భంగాస్వనుఁ డనురాజు స్త్రీయై కుమారులం గాంచినప్రకారము :—

సం. 13 - 12 - 1.

287. సీ. అనఘ భంగా[1]స్వనుం డనురాజు పుత్రార్థి
యై వజ్రి కప్రియం బగుమఖంబు
సేసి పుత్రుల సవిశేషుల నూర్వురఁ
గని సంతసంబునఁ గ్రాలు చుండు
నాతఁడు వేఁటకై యరిగినచో [2]వజ్రి
దిగ్భ్రాంతి వుట్టించి తేరకాఁడు
సనునట్లు సేయ నజ్జనపతి యొక్కిన
తురగంబుతో నొంటి దూరమైన

ఆ. కానకేఁగి తృష్ణ గదిరిన నలుగడ
నరసి యొక్కపద్మసరసి గాంచి
వెన్ను మునుఁగ హయము నన్నీర దిగిచిఁ తాఁ
[3]దనివుసొంపు మిగుల మునిఁగిలేచి.

288. క. భూనాథుఁడు దృష్ణ సెడం
బానక్రియ యాచరించి భామిని యై తన్
దాన కనుంగొని విస్మయ
మూనెడుమదితోడ సరసి నొయ్యన వెడలెన్.

---

3. నబ్జి బిల్వఫలిత తరు పుష్పవాటి సంపదల - ల

286. 1. కినగ్గలం బగు - వీ. శ. ష. స.

287. 1. శ్వనుండను - వెక్కు ప్రతులు. 2. వజ్రి దిగ్భ్రమంబుట్టించి-వీ. శ. ష 3. దనువు సొంపు - శ. ష. కొన్ని ప్రతులు.

289. సీ. వెడలి చింతించి యీయెడలితో నేభంగిఁ
దురగంబుఁ నెక్కుఁదు బురజనంబు
లేను బోయినఁ జూచి యే మని తలఁతురో
పొలఁతు లే మనువారో పుత్త్రులేమి
గాఁగ నూహింతురో కానన యుండంగ
వచ్చునే పోవంగ వలయు నెట్లు
నని విచారించి పోయిన నెల్ల వారును
నాశ్చర్య మందుచు నంత నంతఁ
ఆ. గనుఁగొనంగ మంత్రిగణము రావించి ది
గ్భ్రాంతిఁ దాను బోయి పద్మ[1]సరసి
యందు మునిఁగి వనిత యగుట యెఱింగించి
రాజ్యమునఁ దనూజరాజి నిలిపి.

290. ఉ. కానకు నేఁగి తాపసులఁ గాంచి తపం బొనరింప నం దొకం
డానలినాక్షిఁ బొంది ప్రియుఁడై నడచెం గ్రమవృత్తి నందనుల్
దానికిఁ బుట్టి రిద్ధబలదర్పులు నూర్వురు వారిఁ గొంచు న
మ్మానిని పూర్వపుత్త్రికసమాజముపాలికిఁ బోయి నెమ్మితోన్.

291. వ. తనకు నొక్కతాపసుండు ప్రియుం డగుటయు వానివలన నత్తనయశతంబు
జనియించుటయు నెఱింగించి.

292. క. మగతనమునాఁడు మీరు
న్మగువతనమునపుడు వీరు [1]నాయం దుదయం
బగుటను దోడంబుట్టువు
లగుదురు ధర పంచి కుడువుఁ డందఱు ననుడున్.

293. క. భ్రాతృస్నేహము గల్గి య
రాతులు భయ మందఁగా ధరారాజ్యము సం
ప్రీతి ననుభవించిరి జను
లాతతహర్షమునఁ బొంద నందఱు నెమ్మిన్.

---

289. 1. వనము నందు - శ. ష. స. పెక్కు ప్రతులు.
292. 1. మఱి నా కుదయంబగుటను - శ. ష.

294. తే. [1]దానిఁ గని పాకశాసనుఁ డేను వీని
కహిత[2]ముగఁ జేయ నిది హితమై ఘటించె
నధికపుత్ర్రిసమృద్ధి రాజ్యాభివృద్ధి
నిమ్మహీపతి [3]సమ్మదం బినుమడించె.

295. వ. దీని విఘటింపం జేయుదు నని భూసురాకారుండై వచ్చి పూర్వులం గాంచి.

296. క. ఆరాజకుమారుల[1]మది
నీరసము జనించునట్లు లెక్కఁడిజనకుం
డేరికినేనియుఁ బుట్టిన
వారిం దోఁబుట్టువులుగ [2]వల్వం జనునే.

297. వ. అని మఱియు ననేకప్రకారంబులం జెప్పి వార లెఱుంగ కుండ నపరకుమా
రులకడకు నేఁగి [1]యితకరిమాటలమొత్తంబుల వారలచిత్తంబులను గలంచె.

298. క. అనిమిషవరుఁ డివ్విధమున
జనియింపఁగఁ జేసెఁ బగ యసంగతు లై వా
రును దెగి యొండొరువులతో
నని పెట్టుగఁ జేసి చచ్చి రందఱు నధిపా.

299. ఉ. చచ్చిన నత్తపస్వినిసన్నులు మోమును మోఁదికొంచుఁ బై
వెచ్చనికన్ననీ రడర వీడిన[1]వేనలితోడఁ బెల్చ వా
పుచ్చి తనూజులం [2]బనువఁ బొంచి కనుంగొని పోయె విప్రుఁడై
యచ్చటికిన్ సురాధిపతి యాతనిఁ జూచి లతాంగి వెక్కుచున్.

300. ఆ. కరుణ మొగమునందుఁ [1]గనుఁగొని తాను ము
న్నర్థివేఁటవోవు టాది గాఁగ

---

294. 1. దాని విని – అ. ఆ. ఖ. వీ. శ. ష 2. మొనరింప నది – ఆ కి. సంపదయును – ట. వీ. శ. ష

296. 1. మది – కొన్ని ప్రతులు. 2. వ్రాల్పందగునే – ఇ. ఉ. ఏ. ఐ; వాల్వందగునే – శ; వాల్వాంజనునే – స; పర్తిల జనునే – వీ. ష. స

297. 1. యితవరి – వ

299. 1. క్రొమ్ముడి – వ. శ. ష 2. బనవ – వీ. శ. ష

300. 1. గడకొన – అ. ఈ

సకలసుతులు నాజిఁ జచ్చుట తుదియుగఁ
గలుగువర్తనంబు దెలియఁ బలికె.

301. క. విని యతఁడే నింద్రుఁడ నా
కనిష్ట మగుక్రతువుఁ జేసి తది హేతువు గా
నినుఁ బఱచితి ని తెఱఁగున
ననుటయు సంభమసమేత మైనభయమునన్.

302. క. ఇలఁ జాఁగి మొక్కి యటు తన
యులకై సమ్మోఢబుద్ధి నొనరించితిఁ ద
[1]ప్పలఘుదయఁ జూడు నీ కేఁ
జలమునకుం బాత్రమే విశాల[2]యశోర్థి.

303. వ. అని రామయై యున్న రాజన్యుండు దైన్యంబు దోఁపం బలికిన బలసూద
నుండు ప్రసన్నుండై.

—: ఇంద్రుఁడు భంగాస్పానునకుఁ గోరినవరంబు లిచ్చి యనుగ్రహించుట :—

సం. 13 - 12 - 38.

304. సీ. ఇచ్చెదఁ గొందఱు నెత్తఱిఁ గాంచిన
తనయుల నొసఁగుదు ననిన నతఁడు
కాంతనై యుండియేఁ గనినవారల నిమ్మ
దేవ నావుఁడుఁ దొల్లి నీవు గన్న
ప్రజల [1]నే లడుగవు నిజము సెప్పుము నాకు
ననియెఁ బురందరుం డవ్విభుండు
వెడసిగ్గుపాటుతోఁ బడఁతుల కర్మిలి
బిడ్డలదెసఁ గడుఁ బెద్ద యనిన
ఆ. సత్యవాది వైతి సకలతనూజులు
బ్రదికి నెగడువారు భామినీత్వ

---

302. 1. ప్పలముదయ జూడు - ఇ. ఉ. ఏ. ఐ. ఒ. ఔ. ఖ 2. గుణాఢ్యా - క. ద; యశస్కా - అ. ఈ
304. 1. నీవడుగవు - వ

దై న్య ముడిపి పురుషతయు నిత్తు నీ కని
పాకశాసనుండు వల్కె నధిప.

305. క. విని యజ్జగతీనాథుడు
దనయుల నందఱను నీదుదయఁ బడసితి నే
వనిత నయి యిట్ల యుండెద
ననఘా యివ్వరము నొసఁగు మని పల్కుటయున్.

306. వ. విస్మితుం డై యింద్రుండు దీనికిం గతం బేమి యని యడిగిన నా[1]భంగా
స్వనుం డిట్లనియె.

307. క. సురతంబునఁ గడు నెక్కుడు
పురుషులకంటెను సుఖంబు పొలఁతులకు సురే
శ్వర యట్లగుటను నాకీ
వెరవున రమియించి నిలువ వేడుక గలిగెన్.

308. ఆ. అనిన నట్టులేని నొఁ గాక యిమ్మెయి
విపులసౌఖ్య మొంది విహరణంబు
సలిపి నిలువు మనుచు శక్రుండు సనియెు భం
గాన్వనుండుఁ బ్రీతి నట్ల యుండె.

309. వ. ఆని భీష్ముండు పాండవాగ్రజా దీన నీయడిగినయర్థంబు దెలిసికొమ్మనిన
నమ్మనుజపతి బహువిధము లగుధర్మంబులు భవత్ప్రసాదంబున వినుచున్న
వాఁడ నవి యెల్లను జన్మమరణాదిదుఃఖంబులం బాపం జాలునే యనేకజననీ
జనకులకుం బుట్టుచు సంసారచక్రంబునం దిరుగం జాల గర్భవాసం బన నరకం
బన భేదంబు గలదె సచరాచరం బై నయిజ్జగం బస్థిరం బట్లుం గాక దీని విషా
న్నంబు చందంబుగాఁ గనియెుద భవ[1]మోక్షణం బగువైష్ణవధర్మం బుపదే
శింపవే యది యీయుగంబునం దిరోహితం బగుట కృష్ణద్వైపాయనుండు
నెవ్వె మీయనుగ్రహంబుల నెటిఁగెద భవదీయచరణంబులు శరణంబుగాఁ
బ్రసన్నుండ [2]నై తి ననిప్రార్థించిన నమ్మహాత్ముండు పగతురం దెగటార్చి
వేర్చి పూజ్యం బగుసామ్రాజ్యంబు గైకొని తదీయంబు లగుసుఖంబు

---

308. 1. భంగాశ్వనుండు, భంగాశ్వకుండు - అని పాఠములు
309. 1. మోక్షంబగు - కొన్ని ప్రతులు. 2. వగుమ యని - వీ. శ. ష. వెక్కు ప్రతులు.

లనుభవించుచుండుట గీడుగాఁ జూడఁ గరుకులచూడామణి యగునీకుం జనుఁ గాక యౌవనస్థు లగు రాజ్యపదస్థుల తలంపులచొప్పె యిది మిథిలాపతి యగుజనకుండుంబోలెం బలికెద వని యుపలాలించి యమ్మహీపాలున కిట్లనియె.

310. క. పురు[1]షాతిగ యై తోఁచును
నిరూపణము సేయ నూఁది నిర్దేశింపన్
వెరవుపడక శాశ్వతసు
భరితత నిర్వాణ మనఁగఁ బడుఁ బ్రకృతి నృపా.

311. క. ప్రకృతులు పె[1]క్కన్నింటికి
[2]నకృతి యనం జనినయదియ యాద్య మహీపా
లక పురుషరూపిణియు నై
వికృతిం బొరయదు నివేకవిజ్ఞాత యగున్.

312. క. విను సంసారపథమునకు
ననురూపతఁ దోఁచుచుండ నన్యప్రకృతుల్
దనతోఁపు భవనిరాసం
బునకుం గారణము గామమునఁ [1]బిహిత మగున్.

313. క. కావునఁ గామక్రోధము
లావిర్భూతములు గానియట్లుగఁ దత్స
[1]త్త్వావేశంబునఁ [2]దనుపుము
భావం బివ్విధము విష్ణుపరతఁ గుమారా.

314. క. నృప వైష్ణవధర్మము నీ
కుపదేశించితిఁ బ్రసాదయుతుఁడ వగుచు సా

---

310 1. షాధికయై - వెక్తుప్రతులు.

311 1. క్కన్నిటికిని నకృతి - శ. ష. వెక్తుప్రతులు. 2. నకృతతయనఁ 'జనిన' నకృత యనంజనిన - స.

312 1. విహితమగున్ - అ. ఆ, ఇ. ఈ. కొన్ని ప్రతులు, గ్రోదమగున్ - ట

313 1. త్యావేశంబున - చ. ల. 2.మాన్పుము - గ.ట. ల. స. కొన్నిప్రతులు; నూన్పుము- కొన్నిపతులు; మనుపుము -స

రపుఁ[1]దెరు వగు నిది [2]గనికొని
యపగతసంసారభయుఁడ వై నడపు తగన్.

315. వ. అనిన సంప్రీతుండై ధర్మజుండు భీష్మునితోఁ దత్త్వంబులు నధ్యాత్మం బులు నధిభూతంబులు నధిదైవంబులు ననుసర్వంబునకుం గర్తయు భర్తయు హర్తయు నగుచు సకలభూతంబులుం దన్నుపజీవింపం బెంపారు వాని నెటీంగింపవే[1] యని ధర్మజుం డడుగుటయు నతనికి నమ్మహితాత్మం డి ట్లనియె.

316. క. సనకుఁడు [1]సనందనుండును
సనత్కుమారుఁడు సనత్సుజాతుఁడు నలువుర్
తనయులు బ్రహ్మకుఁ బంచముఁ
డును షష్ఠుండును వసిష్ఠుఁడును [2]శంకరుఁడున్.

317. ఆ. అనఘ విను మరీచి యనఁగ భృగుం డన
నంగిరసుఁ డనఁగ ననంతరంబ
యత్రి యనఁ బులస్త్యుఁ డనఁ బులహుం డనఁ
గ్రతు వనంగఁ బుట్టు సుతచయంబు.

318. వ. ఆసనత్సుజాతుం డంగుష్ఠప్రమాణమూర్తియుం బ్రజ్వలచనల[1]స్ఫూర్తియు నయి లోకంబుల నెందునుం జరియించుచు నొక్కనాఁడు మేరుశిఖరంబున నారదుండు సన్నిహితుం డగుటయుఁ దదీయసల్లాపసౌఖ్యం బనుభవించు చున్న యెడ నిట్లపోలె నడిగిన నారదునకు నమ్మహాయోగీశ్వరుండు సెప్పిన వాక్యంబు లితిహాసరూపంబునం జెల్లు నవి యుపన్యసించెద నవి భవత్ప్రశ్నం బున కుత్తరం బగు నాకర్ణింపుము.

---

314 1. వెరవగు - అ. ఈ. వ 2. గైకొని - శ. ష.

315 1. వేయని ధర్మజుండడుగుటయు నతనికి -శ. ష; వేయనుటయు నీతనికి - వా. పెక్కు ప్రతులు.

316 1. సనాతనుడు - న. కొన్నిప్రతులు 2. నారదుడున్ - ర. శ.

318 1. మూర్తియునయి - క

-: సనత్సుజాతుండు నారదున కుపదేశించినత త్త్వప్రకారము :-

సం. 13 - 38 - 1 (కుంభ)

319. క. దశకల్ప సహస్రంబులు
[1]నిశ యింతియ దివస [2]మిది సునిద్రారతికిన్
విశదప్రబోధమునకు
న్వశగతకాలములు విష్ణునకు విమలమతీ.

320. క. అవ్యక్తం బనఁగా దన
దివ్యాత్మన కలిగి యుండు ధీసారనిధీ
భవ్యాత్మ లభేదస్థితి
నవ్యాహతదృష్టిఁ గాంతు రయ్యమళమ్మున్.

321. వ. అప్పరమేశ్వరుండు.

322. క. రే నిద్రించుప్రభాతం
బై నఁ మేల్కని సృజించు నంబువులఁ దగం
దా నం దిడుఁ దనవీర్యము
దాన మహోండ మగు హేమతాస్ఫురితంబై.

323. వ. తదనంతరంబ

324. తే. బ్రహ్మఁ గల్పించి దానికిఁ [1]బతిఁగఁ జేయ
నమ్మహాత్మ్మఁ డహంకార మావహించి
మనసుఁ బదియింద్రియములు బుద్ధిని ఘటించి
చదలు మొదలగుభూతపంచకముఁ జేయు.

325. వ. అయ్యాకాశపవనాగ్నిజలభూము లగుభూతంబు లేనింటికి గుణంబులుగా శబ్దస్పర్శరూపరసగంధంబు లావహించుం గ్రమంబున దేవమునిదానవ గంధర్వకిన్నరనరజాతిజంతుజాలంబులం గల్పించు నన్నియు నహంకార వ్యాప్తంబు లయి యవ్యక్తసాగరంబున మగ్నోన్మగ్నంబు లగు చుండు.

---

319 1. నిశి - ఆ. ఊ. ఐ, ఓ. ఔ. క. ఖ. గ. చ. తి. వ. శ.
2. మునకు -శ

324 1 |బతిగ-శ

326. క. విభుఁ డావిష్ణుం డేత
త్ప్రభవస్థితివిలయముల శుభము నశుభంబుం
బ్రభు వై తగఁ గాంచి నడపి
విభవోజ్జ్వలకేలి సలు ఁ వినుమ మహీతా

327. తే. అంబరాదిభూతములు శబ్దాదిగుణము
లింద్రియంబు లహంకార మిద్ధతేజ
మనము బుద్ధి యవ్యక్తంబు మహితవేద
వేద్యతత్త్వంబు లీచతుర్వింశతియును.

328. వ. అధ్యాత్మాదులు సెప్పెద నాకర్ణింపుము.

329. సీ. శ్రోత్ర మధ్యాత్మంబు సూవె శబ్దం బధి
భూతంబు [1]దిక్కులు పురుషముఖ్య
యధి[2]దై వముల్ చర్మ మధ్యాత్మ మందలి
[3]సంస్పర్శ మధిభూతసంజ్ఞకంబు
దానికి నధిదై వతంబు [4]మరుత్తు నే
త్రంబు దా నధ్యాత్మకంబు రూప
మధిభూత మాదిత్యుఁ డధిదై వతము జిహ్వా
యధ్యాత్మకము రస మారయంగ
తే. దానియధిభూతముదకము దదధిదై వ
తంబు ఘ్రాణ మధ్యాత్మంబు దలఁప గంధ
మనఘ యధిభూత మగుఁ దదీయాధిదై వ
తంబు మేదిని యం[డు విద్వజ్జనమ్మ్ర.

330. వ. ఇది బుద్ధీం[ద్రియప్రపంచంబు.

---

329 1. వాయువు – శ. ష. స. పెక్కుప్రతులు; దివియును – న. ఇచ్చట మూలమిట్లున్నది.
'ఆకాశం ప్రథమం భూతంశ్రోత్రమధ్యాత్మం శబ్దోధి భూతందిశోధి దైవతం"
13_39 – 29 కుంభకోణప్రతి. 2. దైవతము – శ.ష. కొన్నిప్రతులు. 3. స్పర్శ
మధిభూత స. 4 విద్యుత్తు – ల. శ. ష. స. పెక్కుప్రతులు. 5. ముడుపతితదధి దైవ
తంబు – ల. శ. ష. స. పెక్కుప్రతులు; మప్పతిదధి – స ఇచ్చట మూలము
"ఆపశ్చతుర్థంభూతం జిహ్వాధ్యాత్మం రసోధిభూతం వరుణోధిదైవతం స్యాత్."
13 – 39. – 22 కుంభకోణప్రతి.

331. సీ. పాదపాయూపస్థ పాణివాగ్వర్గంబు
గశ్మేంద్రియము లివి నిర్మలాత్మ
యధ్యాత్మములు వాని కగు నధిభూతముల్
గంతవ్యమును విసర్గంబు [1]నోలి
నానందమును విను మనఘ కర్తవ్యవ
క్తవ్యంబు లన నధిదైవతములు
[2]వాసుమిత్ర్రిప్రజాపతిశక్రవహ్నులు
మఱి యహంకారంబు మనసు బుద్ధి

తే. పూజితాధ్యాత్మకము లధిభూతవృత్తి
వెలయు నభిమానమంతవ్యములును నిశ్చ
యంబు నధిదైవములు మేధ యమృతకరుఁడు
బ్రహ్మ మిది వేదవాక్యనిర యవిధంబు.

332. క. ఇవి యెల్ల విష్ణునం దు
ద్భవము లయముఁ బొందుచుఁడు బహుపీచిక ల
ర్ణవమునఁ బొడమి యడఁగుమా
డ్కి విశేషము గల్గ దతని[1]కిఁ విభుఁ డగుటన్.

333. క. వినుమవ్యక్తం బనఁగాఁ
జను మూలప్రకృతి పురుషచైతన్యము నె
క్కొనినం జేతన యగుచు భు
వనతంత్రం బెల్ల నడపు వైభవ మెసఁగన్.

334. ఆ. [1]అట్లు లోకకర్త యగునంబుజాతుండు
పట్టుఁగొమ్మ భావభవహారుండు

---

331 1. నోలినానందమును - వీ. శ. ష. స. పెక్కుప్రతులు. నోల్మనానందము - వా. 2. విష్ణుండు కాలుండు విధి శక్రవహ్నులు - గ; భానుమత్ర - శ. ష. పెక్కుప్రతులు; బభ్రుమత్ర - వ పాద సంపుటికి "విష్ణుడు" అధిదైవతమని కుంభకోణప్రతి, వాసుఃName of Vishnu Aptes Dictionary. 3. వేధ - కొన్నిప్రతులు.

332. 1. కి విభవమగుటన్ - ల

334. 1. ఈ పద్యము పెక్కు తాళపత్ర ప్రతులలో లేదు.

హారునియనుమతమున నఖిలాబ్జజాండంబు
లట్లు వుట్టఁ జేసి యడఁచుచుండు.

335. వ. ఇట్లు సెప్పి సనత్సుజాతుండు నారదుం జరితార్థుం జేసె ననిచెప్పి భీష్ముండు భీమాగ్రజుతో వెండియు.

336. ఉ. ఇంతకు మూలమై[1] యిరువదేనగుతత్త్వ మనంగ వేదవే
దాంతపురాణవేద్యుఁ డగునప్పురుషుండు వెలుంగు వాఁడ కా
లాంతకుఁ డై నయచ్యుతుఁ డనంతుఁడు యోగిజనాంతరంగవి
శ్రాంతుఁడు విష్ణుఁ డద్వయుఁ డసంగుఁడు గౌరవవంశదీపకా.

337. వ. అనిన విని యజాతశత్రుండు సరిత్ప్రత్తృనితో నియతు లయి యగ్నులు దమయంద సమాహితంబులు సేసికొని మహితాత్ములు నిజాత్మల నప్పర మాత్మ నెట్టివానిం గా భావింతు రెఱిఁగింపవే యనుటయు నతనికి భీష్ముం డిట్లనియె.

338. క. అమృతోత్పత్తిసమయమున
నమరులకును దానవులకు ననివాటిలె నం
దమరులు డప్పిం జేడ్పడి
కమలభవుని నాశ్రయింపఁ గా నియతిమెయిన్.

339. వ. అతండు నారాయణు నాత్మయందు నిలిపి.

340. తే. భక్తవత్సల పరమాత్మ పద్మనేత్ర
సర్వభూతమ హేశ ఋక్సామయజురు
పాస్య సాధుసంరక్షణ పరవివోర
సురలు రిపులచే [1]నలఁగిరి శరణ మగుము.

341. వ. అని సంస్తుతిపూర్వకంబుగాఁ బ్రార్థించె నట్టియెడ.

342. క. జలదస్వనసన్నిభమై
యెలుఁ గొక్కటి సదలఁ జెలఁగె నే నిదె మిమ్మున్

---

336. 1. మైనహరి యెప్పుడు నీకు విధేయుడైన వేదాంత - శ. ష

340. 1. నలిగిరి - కొన్నిప్రతులు.

గెలిపింపఁగ [1]వచ్చితి నను
విలసద్వర్ణములు గాఢవిశదంబులు గాన్.

343. వ. తదనంతరంబ యకుంఠితవిక్రముం డగువై కుంఠుండు.

344. క. గరుడారోహణలీలా
సరభసుఁడై చక్రగదలు శార్ఙ్గముఁ జంచ
త్కరముల వెలుంగ నడరి య
సురగణములఁ ద్రుంచె సురలు చోద్యం బందన్.

345. వ. ఇట్లు [1]నిర్జించి తత్క్షణంబ యతం డంతర్ధానంబు నొందిన సంతసంబును నచ్చెరువును బెనంగొనుడెందంబులతో బృందారకబృందంబు లిమ్మహోత్మ్రం డెవ్వం డేమిభంగివాఁ డెఱింగింపవే యని యడిగిన నజుం డితండు విష్ణుండు వైకుంఠాభిధానంబగు మూర్తివిశేషంబున విహరించె విష్ణునివిధం బిట్టి దని యెఱుంగను నెఱింగింపను శక్యం బగునే యయిన నొక్క తెఱంగునం దెలిపెదునట్టియితిహాసంబు గలదు వినుం డని పలికి వినిపించె ధర్మనందనా యానిర్మలవాక్యంబు లుపన్యసించెద దాన నీ యడిగినయర్థంబు దేటపడు నాకర్ణింపుము.

-:గరుత్మంతుండు మునులకు విష్ణుదేవుని మహిమాతిశయంబు సెప్పుట:-
(సం. 13-4(-) కుంభ)

346. సీ. హిమగిరిమీఁద ననేకమునీం|దులు
సిద్ధులుఁ గూడి గోష్ఠిసుఖంబు
ననుభవింపఁగ లీల నచటికి వచ్చి సు
పర్ణుండు వారికిఁ [1]బ్రణతుఁ [2]డగుడు
వా రభినందించి గారవంబున సుఖా
సీనుఁ గావించి యర్చించి ప్రీతి

---

342. 1. వచ్చెద - ఊ. వీ. శ. ష

345. 1. వినోదించి - అ. ఆ. ఇ. ఈ. చ. ల. కొన్నిప్రతులు.

346. 1. ప్రణుతిజేయ - ఇ 2. డగుచు - కొన్నిప్రతులు.

నతనితో సల్లాప మాచరించుచు నుండి
[3]యొక్కటి యడిగెద ముజ్జ్వలాత్మ్ర

తే. యనిన నాతండు ధన్యుండ నై తి మీర
లెద్ది యడిగెద రేను నాయెఱింగినంత
యతులమతులార చెప్పెద ననుడు వార
లెలమి నన్వీహగేం ద్రున కిట్టు లనిరి.

347. క. ప్రియభక్తుం[1]డవు భక్త
ప్రియుఁడును విష్ణుండు నీవు ప్రియుఁడై భక్తుం
డయి వ_ం తావిభుకడ
దయఁ దెలియఁగఁ జెప్పవే యతనితెఱఁ గెల్లన్.

348. వ. అని యడిగిన నతండు వారల కిట్లనియె.

349. క. స్థూలప్రకార[1]మున నీ
త్రై)లోక్యము గా[2]వఁ బూని దయ చిగురొ త్తన్
లీ[3]లఁ బ్రవర్తింపఁగ మన
మాలోకింతు మది గనుట యన వచ్చునొకో.

350. ఉ. ఏనును మీరు నేల మఱి యెవ్వరు దక్షులు విష్ణుచందమున్
బూని యెఱుం[1]గ నవ్విభుఁడు భూరిదయారతి నాకు నేర్పడం
దాను మహోద్భుతంపుఁజరితంబులు సూపుచు భాషణామృతం
బానఁగఁ జేసె [2]నాచెవుల నవ్విధమున్ దెలియంగఁ జెప్పెదన్.

351. సీ. అమరేం ద్రు నిర్జించి యమృతంబు గొనిపోవు
నప్పుడు వీతెంచె నాకసమున

---

3. యొక్కటి - కొన్నిప్రతులు.

347. 1. డు ను - కొన్నిప్రతులు.

349. 1. మగుని త్రైలోక్య - శ. ష. 2. వనతడు - అ. ఆ. ఇ. ఈ. కొన్నిప్రతులు.
3. ల వినోదింపగ - శ. ష.

350. 1. గరావిభుడు - వ. 2 వీనులకు నవ్విధమున్ - గ.

మెచ్చితి విహగేంద్ర యిచ్చెద వరము నీ
కనుమాట యది విని హర్ష మెసఁగ
నెవ్వరో 1యెఱుఁగ ని న్నెఱిఁగించి మఱి వర
మిమ్మంటి దానికి నెలమి నగుచు
గాలంబుతోఁ గూడఁగా నెఱిఁగెదవు వా
హనమువు గమ్మ్ర నాకనుచుఁ బురుషుఁ

తే. డొక్కఁ డుజ్జ్వలతేజోమయుండు దోఁచి
జరయు మరణంబు లేక యసురుల సురల
నోర్వఁ జాలినబలముతో నుల్లసిల్లు
మని వరం బిచ్చె నిచ్చిన నధికభక్తి

352. వ. 1విను దండప్రణామం బాచరించి.

353. క. నీవాహన మయ్యెద రథ
మీ వెక్కినఁ గీతు వై వహింతుఁ 1బెనుపు నా
కీవరము నిచ్చి మనుపము
నావుడు నవుఁ గాక యని మనఃప్రియ మెసఁగన్.

354. వ. పలికి యంతర్హితుం డయ్యె నంత సుతసంబు నచ్చెరువునున్ బెరయుమనం
బుతో మదీయజనకునిపాలికిం జని యీవృత్తాంతం బెఱిఁగించిన నతఁడు వికసిల్లుచు నావదనంబు వీక్షించి ధన్యుండ వైతి వమ్మహాత్ముండు నారాయణుండు నీవలనియనుగ్రహంబున సల్లాపసౌఖ్యంబుఁ బ్రసాదించెఁ దపంబున నేకయోగసమాధి నవలంబించి యేను దన్నెఱుంగుటం గోరి యూరాధించిన నాకు నీలశ్వేతపీతారుణ 1పింగళంబును బహూదరపాదపాణిశిరోనేత్రంబును నైనదివ్యగాత్రంబు సూపి సంగంబు గలయంతరంగంబున నన్నెఱుంగ వచ్చునే నిస్సంగుండవై యెఱిఁగెదవుగాక యనిమె నట్టియవ్విశ్వరూపునకు శాశ్వతపరిచర్య సేయంగలవాఁడ వగుటం గృతార్థతం

---

351. 1. మిమ్ము నా కెఱిగించి – వీ. శ. ష.

352. 1. ఏనుం బ్రాణాయానుం బాచరించి – ల.

353. 1. నెలమి – కొన్నిప్రతులు.

354. 1. పిశంగంబును – ఎ

బొందితి బదరికాశ్రమంబున కరిగి యచ్చట సకలలోకసేవ్యుం డగునాభ
వ్యమూ ర్తి సేవింపు మని యానతిచ్చిన నయ్యెడకు ముదంబునం బొదలు
చుంబోయి.

355. సీ. అచట నారాయణు నచ్యుతు హరిఁ బుండ
రీకాక్షు గోవిందు లోకజనకుఁ
గని భ క్తిఁ బ్రణమిల్లి వినుతి సేయంగఁ బీ
తాంబరకలితమై యష్టభుజము
శంఖచక్రగదాసిశార్ఙ్గధరంబు[1]ను
నై నరూపము దాల్చి యవ్విభుండు
సిఱునవ్వుతోడ వచ్చితి మేలు సేసితి
రమ్మంచుఁ దా నుత్తరంపుఁదూరు
తే. దెసకు నల్లన పోవఁ బెంపెసఁగఁ గడఁగి
పాఱవలయు నా కెమ్మెయి బహు సహస్ర
[2]యోజనంబులు నని వితతోజ్జ్వలాగ్ని
యద్భుతముగ ననింధన[3]మై వెలుంగ.

356. వ. కని యప్పావకుం బావకద్యుతి యగునమ్మహాయోగి ప్రవేశించి యందు
శివాసహితుండై శివుఁడు దపంబు[1]సేయఁ దదీయ[2]సంవిత్సౌఖ్యం బనుభవించి
యయ్యనలంబు గడచి యరుగుచుండ నేనును [3]బరిశ్రమాభిభూతుండ నగుచు
విడువక వెనుకఁ బోవుచుండిడి నిట్లు మఱియునుం బెద్దయు దవ్వు సని
యద్దేవుండు భాస్కరకిరణంబులకుం బ్రవేశంబు లేనిమహాతమంబు సొచ్చె
నచ్చటం జూడ్కి నెడి మూఢత్వంబు నొంది.

357. క. ఆదేవుఁ జిత్తమున నిడి
యాదిపురుష కరుణ నన్ను నరయు మెచటి[1]కో

---

355. 1. లుసభయహస్తము - శ. ష. 2. యోజనములని చని - స. 3. మయ్యు వెలుగ - కొన్నిప్రతులు.

356. 1. సేయునట్లు దోఁచెఁ దదీయ సందర్శన సౌఖ్యం బనుభవించి యయ్యనలంబు - శ.ష. 2. సందర్శన సౌఖ్యంబు - ఊ. వీ 3. బరిశ్రమాభిభూతుండ - ట. శ. ష. కొన్ని ప్రతులు.

357. 1. కింబోదు గతి యెద్దియనఁగా - వీ. శ. ష. స. కొన్నిప్రతులు.

యేది గతియొ నా కనఁగా
నీదెస రమ్మనుచుఁ దీపుఁజెలుఁగుం జూపెన్.

358. క. మది ఖేదము మై డప్పియుఁ
గదిరిన నే శరణు వేఁడఁగాఁ దమ మెల్లం
దుది వోయి లేక తక్కెను
హృదయానందకర మైనయెడయై యుండెన్.

359. తే. పట్టపగలింటిసూర్యుని[1]పగిది నతఁడు
దోచెఁ సూర్యేందుతారకద్యుతుల కచటు
గోచరము గాదు దేవతాకోటి యాది
యైనజంతువులకు నగమ్యస్థలంబు.

360. క. దుందుభినిస్వనములు నా
నందనమృదుమధుగీతనాదములుఁ జెవిం
బొందె మకరందబిందు
స్యంది[1]కమలసుభగ[2]నదులు నచ్చటఁ దోఁచెన్.

361. క. సురలకు నిమ్మొయిఁ [1]దేజ
స్స్ఫురణము లే దన్న యట్టిపొలుపున వెలుఁగన్
నరులం గొందఱఁ గాంచితిఁ
దరుణులనుం గంటి నద్భుత[2]తమాకృతులన్.

362. తే. వారు పూజ లొనర్పంగ గారవంపుఁ
జూడ్కి నద్దేవుఁ డాదఱఁ జూచు చరిగె
మఱియు నట తత్ప్రదేశంబు మహితవహ్ని
మయతఁ జేసి భయంకర మయి వెలింగె.

363. వ. అచ్చట నే నతనిం గానక.

---

359. 1. భం గి_ ఆ. ఉ. ఔ. వ.

360. 1. త కమలాకరములు నచ్చట దోచెన్ _ శ. ఏ. సరసులచ్చటఁ దోచెన్ _ వీ. ష.

361. 1. జేతస్స్ఫురణము _ వీ. శ. ష. స. 2. రమాకృతులన్ - అ. ఆ. ఇ. ఈ. ఎ. క. గ. ఙ. ట. వ. శ.

364. క. భ్రమ గొని యద్దేవునిఁ జి
త్తమునం దిడి శరణు శరణు దయఁ గావుము న
న్నమితైశ్వర్య యనుడు శీ
తమధురలలితాకృతముగఁ దా ని ట్లనియెన్.

365. క. నిను నే మఱతునె నీ దగు
జనకునిచే నన్ను విని సు[1]సంగతమతి వై
చనుదెంచు టే నెఱుంగనె
వినతాసుత యిందు రమ్ము విడువుము భయమున్.

366. వ. నన్నుం గానమికిం [1]గలంక వలవదు.

367. క. మమకారాహంకారము
ల మతిం జొరనీక నిశ్చలం బగు[1]చూడ్కిన్
[2]సమవేతరూప నన్నున్
భమభరితాత్మకులుం గంద్రు పారవిచారా.

368. తే. నీవు నామీఁదివేడుక నెఱయ నిష్ఠ
తోడఁ దలఁచుట మామకస్థూలరూప
దర్శివై యుండు దని నన్ను దయ దల్పి
గారవించిన ననలంబుక్రందు వాసె.

369. వ. ఇవ్విధంబున సుఖం జేసి నను గెలిపించుకొని మఱియు దవ్వు సని యాకా
శంబున కెగసిన నేనుం [1]దోన తగిలి పోవ నంతర్ధానంబు సేసె నిట రమ్మను
నెలుంగ యాధారంబుగా నాచక్కటికిం బోయి.

370. క. కమనీయహంనకులసం
గమశోభిత మైనయొక్కకమలాకరముం
బ్రమదమున దాన వవగా
హము సేయుచు నున్నతన్ను నిచటం గంటిన్.

---

365. 1. సంయుతమతివై - ఒ. ట. ల. వ.
366. 1. వగవ వలదు - కొన్నిప్రతులు.
367. 1. దృష్టిన్ - వీ. శ. ష. 2. సముపేతరూపు - వీ. శ. ష.
369. 1. తోడన - కొన్నిప్రతులు.

371. క. నాదిక్కు గనుంగొని తా
నాదమురనఁ బిల్చె నేను నచటికిఁ జని యం
దా దేవునిఁ గానమికి వి
షా[1]దం బందుమదితోడఁ జంచలదృష్టిన్.

372. చ. కలయఁగఁ జూడ నద్భుతము గాఁగ ననేక[1]శతాగ్నిహోత్రముల్
వెలుఁగుట గాన వచ్చె బహువేదరవంబులు వింటిఁ దత్ప్రి
క్తలఁ బొడగాన నట్టియెడ దారుణరూపసుపర్ణసంఘముల్
బలువిడి నాపయిం గవిసె భ్రాంతుఁడ నైతి భయంబు వెంపునన్.

373 ఆ. అట్లు భయముఁ బొంది యచ్యుత శివ సహ
స్రాత వేదమయ యనాదినిధన
త్రిభువనైకనాథ తినయన గోవింద
పద్మనాభ హర కృపావిధేయ.

374. క. అని మఱియుఁ బెక్కు పేళ్లన్
వినుతించుచు శరణు వేఁడి వినతశిరస్కుం
డును ముకళీకృతహస్తుం
[1]డును నై యే నుండ దేవుఁడు ప్రసాదమునన్.

375 క. తనుఁ [1]జూపి యోడ కోడకు
వినతాసుత యనియె నపుడు వినుఁడే మొదలం
గనిన బదరికాశ్రమ మ
య్యె నచటు విష్ణునిప్రభావ మే మనవచ్చున్.

376. ఉ. అప్పర మేశ్వరుండు లలితాష్టభుజం బగురూపు దాల్చి తా
నెప్పటియట్ల విల్చెఁ గని యేను మనంబున నద్భుతంబుతో
మప్పిరియైనకౌతుకము మోదము నెక్కొన నాకు సత్కృపం
జెప్పెడుఁ గాక యెట్లు నని చేరితి నంజలి మౌళిఁ జేర్చుచున్.

---

371. 1. దముగల మనసుతోడ జంచల - వీ. శ. ష.

372. 1. హుతాగ్ని - వ.

374. 1. డనునై.....డతిశయకరుణన్ - వీ. శ. ష. స.

375. 1. ననుజూచి — వీ. శ. ష. స. కొన్నిప్రతులు

377. వ. చేరి వినయావనతుండ నయి దేవా యేను భవత్పాదభక్తుండ నేని నీదయకు [1]భాజనంబ నేని నాకు వినం దగు నేని దురధిగమసారం బై నభవదీయ ప్రకారం బిట్టి దని యెఱుంగునట్లుగా [2]జెప్పవే యనిన నాసర్వలోకశర ణ్యుండు గారుణ్యామృతమయం బై నచూడ్కి నామీద నొలయ నిట్లనియె.

-: విష్ణుదేవుఁడు గరుత్మంతున కుపదేశించిన యాత్మతత్త్వ ప్రకారము :-

నం 13 - 43 - 1. (కుంభ)

378. సీ. అనిమిషగంధర్వదనుజు లాదిగ నెవ్వ
రును విను నాయున్న రూ పెఱుంగ
రఖిలభూతములు నాయం దుద్భవించు వ
ర్తించు లయించు వర్తింప నేను
వానివళంబున [1]వసియింతు సర్వంబు
నందును నాతత్త్వ మధిగమింప
నగు నగ్నియాత్మ సమాహితంబుగఁ జేయఁ
గామవర్జిత మహంకారవిముఖ

తే. మజడ మపరిగ్రహం బహింసానుమోది
క్రోధరహితంబు నిర్మలబోధయుతము
నిత్యతృప్తంబు శాంతంబు సత్యభక్తి
యైనచిత్తంబు గలనియతాత్మకులము.

379. వ. సాంఖ్యయోగయుక్తులు బహిర్దర్శనులై నిశ్చయరహితులై రేని నస్మదీయ తత్త్వంబు గాన నేర రది మోహపంకమగ్ను లగువారికి నుపవాసంబుల నియమంబుల వ్రతంబుల నెఱుఁగ శక్యంబు గా దేకాంతికధ్యానపరుల కెఱుంగుట గలుగు రజస్తమోదూషితంబు గాక కేవలసత్త్వాధిష్ఠితం బయిన జ్ఞానంబున ను న్నవలంబించునది సూక్ష్మశరణి వాసుదేవసంకర్షణ ప్రద్యు మ్నానిరుద్ధనామంబులం జతుర్విధంబుల విభక్తుండనై ప్రాణులయం దాత్మ బుద్ధ్యహంకారమనోరూపవ్యాపకత్వంబు నొంది యుండుదు నిట్టిది మదీయ

---

377. 1. భాజనుండనేని, పాత్రుండనేని - అని పాఠములు. 2. ప్రసాదింపవే యనిన - వీ శ. ష. స.

378. 1. వర్తింతు - స.

స్థూలప్రకారంబు గళ్యపనందనా నీవు మన్మనస్కుండవు మద్భక్తుండవు మత్పరాయణుండవున్నై మత్స్వరూపవేది వగు మనియె నని చెప్పి సుపర్ణుండు.

380. క. పురుషవరులార యద్భుత
తర మగుహరిదివ్యచేష్టితము నాఁ ద
శ్కరుణం దోఁచినయట్టిది
పరిపాటిని మీకుఁ దేటపఱచితి భక్తిన్.

381. వ. అనిన విని యమ్మునిసిద్ధజనంబులు పరమాదరంబున నప్పక్షిదేవు దీవించి యామంత్రణంబు సేసి హర్షోత్కర్షంబునం జిత్తంబులు జొత్తిల్లఁ దమలోన.

382. సీ. అక్కజం బగుచున్న యిక్కథ యిఁకనిచే
వి ని కృతార్థుల మైతి మనిరి మఱియుఁ
బుణ్యమాయుష్యంబు భూతిప్రదము భక్తి
వినినవిప్రుఁడు వేదవిద్య వెంపు
నృపవై శ్యశూద్రు లనుపసూనజయధన
సౌఖ్యంబులను గండు సర్వజనుల
కివఁగరసిద్ధుల కిది సాధనం బగు
ననిపల్కి యాత్రేచ్ఛఁ జనిరి దీని

తే. బ్రహ్మ సుతులకుఁ జెప్పినభంగి వసువు
లవనిసురు లయి వచ్చి మాయమ్మసాల
నున్ననాక్ష్ణఁ జెప్పి రయ్యున్నరూపు
నీకుఁ జెప్పితిఁ గురుకులన్నపవరేణ్య.

383. వ. అని చెప్పి దేవవ్రతుండు వెండియు నిట్లనుఁ బాండవాగ్రజా వైకుంఠసుపర్ణ సంవాదం బగునీయాఖ్యానంబునకు నభిప్రాయం బాకర్ణింపుము.

384. తే. వివిధసంకల్పయజ్ఞసుల్ విడిచి యాత్మ
యందు నిష్ఠమై నగ్ని సమూహితముగఁ
జేసి నిస్స్పృహుఁడై విష్ణుఁ జిత్తవృత్తిఁ
జేర్చువాఁ డవ్యయస్థితిఁ జేరనేర్చు.

385. వ. అని యిట్లు భీష్ముండు విష్ణుస్వరూపజ్ఞానప్రకారం బితిహాసరూపంబున ధర్మజునకుం జెప్పె నని చెప్పిన నప్పురుషవరులయడుగులును జెప్పులును

లోకహితంబులై యింత యొప్పి యుండునే యట మీఁదిసంభాషణవిశేషం
బులు సెప్పు మని యడుగుటయు.

386. చ. మునిహృదయాబ్జ[1] శాంతిమధుమోదవినోదిమరాళ [2]గాఢచ
క్రనివాతశూలనిర్మథితరాక్షసయూథ నితాంతభక్తిభా
వనరమణీయ వేదపరి[3]వాదనిరర్గళసేవనీయ ని
త్యనిరుపమాననిర్మలనిరంజనఖేలన [4]ధర్మపాలనా.

387. క. సదయాపాంగా పరిణా
మదశాసంగమనిరాస మధురతమాంగా
మదళోకరహితచేత
స్సదనా సంజనితసముపసంహృతమదనా.

388. మాలిని. గరుడవృషపతాకా కల్పితాశేషలోకా
సురపరిషదుపాస్యా శుద్ధసంవిద్వికాస్యా
పరమమహిమసీమా భవ్యకారుణ్యధామా
నిరతిశయగుణాలీ నిష్కలానందశాలీ.

గద్యము:- ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధాగ్రాహనవిరాజి
తికవనసోమయాజిప్రణీతంబైన శ్రీమహాభారతంబున నానుశాసనికపర్వం
బునందుఁ బ్రథమాశ్వాసము.

---

386. 1. భృంగ - శ. ష; సంగ - వ. 2. నాథ - ఆ. ఇ. ఈ. చ. జ. ట. ల. వ. శ. ష. కొన్నిప్రతులు. 3. పాల, వార - అని పాఠములు. 4. భక్త - కొన్ని ప్రతులు.

శ్రీ మ దా ం ధ్ర మ హా భా ర త ము

ఆనుశాసనిక పర్వము - ద్వితీయాశ్వాసము

1. క. శ్రీమయవఱ స్థలగౌ
రీమయవానూర్ధ బంధురీకృతసౌంద
ర్యామృతరసకీర్తనవి
ద్యామయ నిగమాంత[1]వేద్య హరిహరనాథా.

అష్టావక్రుం డనుమునికుమారు చరిత్రము

సం. 13_19_10

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు నారాయణ స్వరూపనిరూపణప్రకారంబు విని యజాతశత్రుండు సంజాత[1]ప్రీతుండై పితామహుతోఁ గన్యాదానంబునకు వరుం డెట్టివాఁడు గావలయు ననుటయు నక్కురువంశవరుం డీవిషయంబున నొక్కయితిహాసంబు గలదు వినుమని యమ్మానవపతి యాననం బాలోకించి.

3. సీ. అనఘ యష్టావక్రుఁ డనుబ్రహ్మచారి స
త్తముఁడు వదాన్యుఁ డన్తాపసో త్త
మునికూఁతు సుప్రభ యనుకన్యఁ బెండ్లి గాఁ
గోరి యాశని నడుగుటయు నతఁడు
నీవు యోగ్యుండవు నీ కిత్తు నాపుత్రి
నంతకు ను త్తర మరిగి రమ్మ్ము

---

1. 1. వాక్య - అ. ఆ. ఇ. ఈ. కొన్నిప్రతులు; భవ్య - శ.

2. 1. ప్రీతియై - కొన్నిప్రతులు.

నావుడు సంయమినందునుం డెందుల
కరుగుదు నేపని యాచరింతుఁ

తే. బనుపు మనుడు వదాన్యుండు ధనదుపురము
గడచి హిమగిరి కరుగుము మృడునిగ ూఁచి
గిరిజ తప మొనరించె నగ్గిరితటమునఁ
దత్ప్రదేశంబు పుణ్యంబు దానియందు.

4. క. ఆడుచుఁ బాడుచు గుణములు
గూడి [1]చరింపంగ గిరిజకుం బ్రియముగఁ దా
వేడుక నమ్మృడుఁ డెప్పుడుఁ
గ్రీడించుచు నుండు మునులు గీ ర్తింపంగన్.

5. ఆ. అది పవిత్రదేశ [1]మచ్చటు సూచుచుఁ
గడచి చనఁగ నీపకాననంబు
గానవచ్చు నందుఁ [2]గట్టిప్రాయము [3]నది
పుణ్యమూ ర్తి యమలబుద్ధి యో ర్తు.

6. క. వసియించు నమ్ముదితఁ బ్రియ
మస లారఁగఁ గాంచి వచ్చినప్పుడ ప్రమదం
బెసఁగంగఁ బెండ్లి సే సెద
నసదృశరూపగుణవ ర్తనాన్వయవిద్యా.

7. సీ. అనిన వష్టావక్రుఁ డట్ల కాకని చని
బాహుదాతీరభూభాగవ ర్తి
యై రాత్రి గడిపి ధనాధీశుప్రోలికి
నరుగంగ నతఁ డమ్మహాత్ముఁ రాక
విని యెదురేతెంచి వినయంబుతోడఁ దో
డ్కొనిపోయి మహితపూజన మొనర్చి
యూర్వశి రంభ తిలో త్తమ మొదలగు
నప్సరోవ[1]నితలయాటపాట

---

4. 1. వినోదింప - అ. ఈ.
5. 1. మచ్చోటు - అ. వీ. శ. ష. నూ, 2. కడిది ప్రాయము - ఐ. ఓ. ఖ. జ. ట; కడిమి ప్రాయము - ఏ. శి. సతి - ఇ; గల - ఐ. ఔ. ఖ. ష.
7. 1. గణముల - ఆ. ఇ. ఏ.

ల

దు నిల్చె

లే కభిమతప్ర

వత్సరంబు.

డు నీకేమి సేయవలయుం జేసెదం జెప్పు మనిన నతండును

సంపన్నంబ నీవు నిత్యసంపద నున్నతుండవై యుండు మే

మనిపతి సెప్పినపనికై పోయెద నీతోడి వేడుక నిల్చితి నింతియ

కభ్యర్థనీయం బొండు లేదని పల్క యట వోయి.

ళ. సీ. హిమశైలతట మెక్కి యాశ్వగక్రీడన
స్థలిఁ గాంచి ప్రొక్కి ప్రదక్షిణముగఁ
జని యట యరుగంగ మునివరు చెప్పిన
[1]కడిమిలేమ్రాఁకులయడవి దోఁచె
దానిఁ బ్రవేశింపఁ గా నందు మణిహేమ
మయచిత్రరమ్యహర్మ్యను లనేక
ములు గానవచ్చె నుజ్జ్వలసమున్నతరమ్య
హర్మ్యంబు వానిలో నధికవిభవ

తే. సారమై యున్నఁ జూచి తద్ద్వారభూమిఁ
జేరి [2]లోనికిఁ దనపేరు సెప్పి పుచ్చఁ
గన్యకలు [3]పఱతెంచిరి కాంతిరూప
విలసనము లొప్పఁ గొందఱు వినయ మెసఁగ.

10. వ. పఱతెంచి పర[1]మాదరంబునం దోడ్కొని పోవునప్పు డప్సాలంతులయెప్పు సూడ్కులకుం జిత్తంబునకు వేడ్కలు సేయం జాలినను లోలత్వరాహిత్యంబున నత్యుదాత్తుం డగుచుం జని యభ్యంతర మందిరంబున వివిధరత్న రశ్మివిరాజితంబై నపర్యంకంబున నార్యమూర్తియు ధవళవసనాంగరాగయు రుచిరాభరణభూషితయుఁ బ్రౌఢవయస్కయు నగునొక్కవనితం గని

---

9. 1. కడనీపమ్రాకుల యడవి - ఉ. వీ. శ. ష. (సమాసము పరిశీలింపదగినది); కడపమ్రాకుల వేరు టడవి - వీ. స; కడప వెన్నాగికుల - ఊ. ఓ. క. చ. 2. వారికి కొన్నిప్రతులు. 3. పాఱుతెంచిరి - వీ. శ. ష.

10. 1. మానందంబున - వీ. శ. ష.

మే[2]లయ్యెడు [3]మనుచు నిలిచిన
కుచుం బ్రత్యుత్థానంబు సేసి.

11. క. [1]అమ్మునివరు నాపర్యం
కమ్మునయిం బ్రీతి నునిచి గారవమునఁ బా
ద్యమ్మును నర్ఘ్యము శ్రుతివిహి
తమ్మైనవిధమున నిచ్చి [2]తత్పార్శ్వమునన్.

12. వ. [1]తానును వేఱొక్కసెజ్జం గూర్చుండె నమ్మని గలయం [illegible] యక్కన్నియల విభ్రమవికారంబులు దనలోచనంబులకు గోచరంబు లగుటకు నొల్లక యిమ్మదవతీజనంబు లిచ్చట నేల యనిన నక్కాంత యక్కన్యల నెల్లం బోవం బనిచి సముచితసల్లాపంబులు సేయుచుండి రాత్రి యగుటయు.

-: ఉత్తరదిశ యష్టావక్రుని చిత్తశుద్ధి బరీక్షించుట :-

సం. 13 - 20 - 50

13. క. [1]సీతయ్యె ననుచు నల్లన
యాతనిశయనమున కరిగి యతఁ డెఱ యూఁగా
నాతల్పంబున నొకదెసఁ
బ్రీ[2]తహృదయయై శయించెఁ బృథ్వీనాథా.

14. క. పదపడి నయమున మెయిమెయిఁ
గదియించి లతాంగి చిక్కఁ గౌఁగిటఁ జేర్పం
గదలనిచి త్తము [1]గలిగియు
మద మేమియు లేక యతఁడు భ్రమాసై యుండెన్.

---

2. లయ్యెడమనుచు - కొన్నిప్రతులు. 3. మనుచు దీవించి నిలిచి - కొన్నిప్రతులు. 4. రమ్మని-కొన్నిప్రతులు

11. 1. అమ్ముద్దియముని పర్యంకమ్ము - ఒ. క. వ. 2. తాత్పర్యమునన్ - ఏ. ఓ. పీ. శ. ష. స.

12. 1. తానును వేఱొక - పెక్కుప్రతులు; వేఱొక్క - వా. 2. తోడికన్నియల - పీ శ. ష.

13. 1. భీతయ్యెనను చు - ఒ. క. 2. తిన్ శయనించియుండె - వ. శ. ష.

14. 1. తోడుతమద - కొన్నిప్రతులు; కలియని - ఆ.

15. ఆ. అట్టు లున్నఁ జూచి య త్తన్వి మగవారు
భోగపరులు వాల్మి పొ లఁతులందుఁ
గలుగు నవ్విధంబు గాక యేఁ గోరంగ
ననుభవింప కునికి [1]యగునె నీకు.

16. క. సంపదయు దివ్యభోగము
లింపారఁ బరిగ్రహింపుఁ డే మిధన మై
పం పొనరించెద ననుఁ గా
రింపక కైకొని [1]వరింపరే యిచ్చోటన్.

17. సీ. అనిన నష్టావక్రుఁ డతిదూష్య మగుపర
దా[1]రాభిగమనంబు దగదు శూద్ర
సతియైన నధికదోషంబు బ్రాహ్మణపత్ని
యగునేనిఁ బాతక మప్రమేయ
మటియును గాక నే నష్టలితబ్రహ్మ
చర్యంబునందుండి భార్యఁ గోరి
యున్నాఁడ ననుడు నీయొప్పునఁ దగిలితి
వనితలు గామా ర్తివశతఁ బొంది

తే. వంశహాని దలంపరు వరున కలుక
రాత్మజులఁ జూడ రగ్రజు ననుజుఁ గొనరు
పురుషశతకంబుసంగమంబునను దృ ప్తి
సనరు దీని విచారింపు మనియె నువిద.

18. వ. అనిన నమ్మునివరుండు.

19. క. ఇది యేటికార్యముగ నా
మది కెక్కఁగఁ జెప్పి దిట్టిమాటలుఁ గలవే
మదవృ త్తి మాను మేఁ బో
యెద నావుడు నామృగాక్షి యెలన వ్వొలయన్.

---

15. 1. యకట తగునె, యనఘ తగునె - అని పాఠములు; తగునె నీకు-వ (యతి తప్పినది) నాథ తగునె - శ (అఖండయతిగా సమన్వయింపవలెను).

16. 1. వసింపరే; వసింపవే; సుఖింపరే - అని పాఠములు.

17. 1. రదర్శనమును - అ ఈ. ఒ. ట; రమర్శనమును - ఉ ఐ. ఔ. ఖ. చ.

20. తే. కార్య మగుట[1]యు నరిగెదుగాక పిదప
నిల్వ మంతకు ననుటయు నీవు నన్నొ
గదియ కుండెదవేని నిచ్చెద సధర్మ
వృత్తివగు మని వారించె నత్తపస్వి.

21. వ. ఇట్లు వారించి యిది శాపంబున [1]ముదుకుదనంబు [illegible]ొందినబృందారకసుందరి
గావలయు నట్లయ్యెం గాక ండె దీనితెఱంగు నాకెఱు[illegible]తంబై నంగాలోచిత
యని యాత్మ నూహించి యూర కుండె నంత ప్రభ[illegible]స్నానీయోదవ
కృత్యంబులు దీర్చు మని పలికి యప్పాలంతి యుత్తమ[illegible]
బులు దెచ్చి య మ్మునియనుజ్ఞ వడసి మృదుకరతలంబుల మేను దొడసి
కృతస్నానుం జేసి యతండు సంధ్యావందనాగ్నికార్యంబు లాచరించిన
మృతోపమానంబులగు నన్నపానంబుల నతనిం దృప్తుం గావించి
యుచితసంభాషణంబులం బ్రొద్దువుచ్చి నిశాసమయం బగుటయు శయ[3]నంబు
నకు బిలిచిన నాసుశ్లోకుండు రాకున్న నేనుం గన్యక స్ఖలితబ్రహ్మచర్యం
బునన చూవె పరిణతవయస్క నయితి స్వతంత్ర నై యుండుదుం బాణి
గ్రహణమహోత్సవం బనుభవింపు మని పలికిన నమ్మహాత్ముం డిట్లనియె.

22. తే. బాల్యమునం దండ్రి యౌవనప్రా ప్తి మగఁడు
వార్ధకంబునం దనయుఁడు వామనయన
నరసి [1]నడపన కా కెందు నంగనలకు
వలసినట్టులు సేయఁగా వచ్చు నెట్లు

23. వ. కావున నీవు ని న్నిచ్చినం బరిగ్రహించుట పాడిగా దనుసమయంబునం
జూడఁ జూడ నచ్చెడియ సుభగయౌవనసుందరాంగియు మనోహరవిలాస
భంగిము నయ్యె నై నను దానియందుఁ దగులనిచిత్తంబుతో నత్తపోధన
కుమారుండు.

---

20. 1. యెఱింగెదుగాక - శ. కొన్నిప్రతులు.

21. 1. ముదుకుదనంబు - ఔ. న. 2. స్నానపానీయ - ల. శ. ష. 3. న తలంబునకు - కొన్ని ప్రతులు.

22. 1. రక్షించువా రెందు నంగనలకు - ఐ. ఓ. ఔ. క. ఖ. జ. వ; నడుపగా నెందును సంగనలకు - శ. ష: నడువుటగా కెందునంగనలకు - ఆ.

24. క. ఈ[1]యన్యాయవ ర్తనము లే
లా యున్న నిజంబు నీతలంపును నిన్నుం
దో యజలోచన చెప్పుము
పో యెదఁ బనులు గల వనిచి పుచ్చుము నన్నున్.

25. సీ. అనవుడుఁ బ్రీతుఁడై యనఘు ని న్నారయు
తలఁపునఁ జూవె వదాన్యుఁ డిందుఁ
బు త్తెంచె నేను నీయు త్తరదిశఁ జుమ్మి
నినిష్ఠఁ గాంచితి దీన నతఁడు
నిను మెచ్చు నాదెస మనమునఁ బ్రియ మొందు
మరుగుము సుప్రభాపరిణయమున
కినిన నద్దేవికి వినతుఁడై వీడ్కొని
యరిగి యమ్మునిపతి యాత్మఁ గనియుఁ

తే. దన్ను నడుగంగ సకలవృత్తంబుఁ జెప్పి
యతనిపు త్రికఁ బెండ్లియై యతులధర్మ
భోగగౌరవ[2]కీర్తులఁ బొంది జగతి
నతిశయిల్లె నష్టావక్రుఁ డధిపముఖ్య.

26 వ. అని యష్టావక్రదిశాసంవాదంబు సెప్పిన విని యప్పాండవాగ్రజుండు మునులవలన శూద్రజాతిభామలయందుఁ బ్రభవించిన వారికి బ్రహ్మర్షిత్వంబు గల్గుట యది యెట్లొకో యని వితర్కింతు నత్తెఱంగు నా కెఱింగింపవే యని యనిమిషనదీనందను నడుగుటయు నక్కురుపతికిఁ గరుపితామహుం డిట్లనియె.

27. సీ. నాలుగుజాతులనాతులు విప్రున
కాంద్రుఁగాఁ గైకొన నగు నృపునకుఁ
దనకులంబున నట తక్కువ కులములు
రెంటను బరిణయశ్రీ [1]వహింపఁ

---

24. 1. యధమవర్తన - ఆ.

25. 1. వరుడాత్మ - కొన్నిప్రతులు. 2. దీప్తులు - ఐ. ఔ. ఖ. గ.

27. 1. వరింప - వీ. శ. ష. న.

జను వైశ్యునకు నాత్మజాతి శూద్రాన్వయం
బునఁ బెండ్లిగాఁ దగు భూపవర్య
శూద్రున కవ్వాంబు శూద్రకన్యకఁ బెండ్లి
యగుటయు నిది వివాహప్రకార

ఆ. కథితధర్మ మిట్టిగతిఁ దప్పి ప్రతిలోమ
సరణియైనఁ గల్గు సంకరంబు
తల్లి[3]యెట్టికులము దానికులంబ యా
సన్నుతానులోమసంభవునకు.

28. వ. ఇది సకలజనసామాన్యం బయినతెఱంగు విశేషించి మునిసత్తములయుత్తమ తపోజ్ఞానవిద్యాప్రభావంబులంజేసి తదీయబీజసంజాతులు యోని యెద్ది యైనను బ్రాహ్మణుల యగుదురు మహోత్తమక్షత్రియులు ననులోమవృత్తినాత్మ ప్రభావంబు[1]లంజేసి నిజబీజసంజనితులకుఁ దమకులంబ కలిగింపం జాలుదురు [2]నీవు వియోనిజాతు లని శంకించి యడిగితివి వారల [3]యేల పశు యోని జాతులు నయోనిజాతులును లోనుగా సద్ద్విజులును రాజవరులు నగుట గన్నది గాదె కావున ముని[4]వరుల నృపవరులవలనం గలిగినజన్మంబు లెల్లను బీజప్రధానంబులై యతిశయిల్లు వినుము వసిష్ఠుండు ఋశ్యశృంగుం డగస్త్యుండు సత్య[5]వత్యుద్భవుం డగుకృష్ణద్వైపాయనుండు మందపాలనందనులు మఱియు ద్రోణకృపాదులుం బ్రభవించినభంగులు నిందుమ కాదె వార లెట్టివారయి రెఱుంగవే యివ్విషయంబున మనువాక్యంబు గల దాకర్ణింపుము.

29. క. మునిజనుల నదుల సిద్ధుల
జనంబులు బుద్ధివృత్తిఁ జర్చింపఁగ నె
వ్వని[1]కిన్ వళంబుగా వవి
తనతనయైనట్లు యై యుదాత్తతఁ బొందున్.

---

2. కన్యకసతియగుట-కొన్నిప్రతులు. 3. కేదికులము-వీ. శ. ష. న. కొన్నిప్రతులు.

28. 1. లంజేసినిజ - కొన్నిప్రతులు; లనిజ- వా. కొన్నిప్రతులు. 2. నీవు శూద్రాదివియోని- వీ. 3. యేలయోనిజాతులు - శ. ప. న. 4. పతుల - కొన్నిప్రతులు. 5. వతి తత్సోదరుండగు కృష్ణ - కొన్నిప్రతులు. సత్యవతికి కృష్ణద్వైపాయనుడు సోదరు డనుటకు ఆకరము లేదు.

29. 1. కిందలంబు - వీ. శ. ష.

30. వ. అనిన విని యుధిష్ఠిరుండు.

31. ఆ. అనఘ దానపాత్ర మగుట విప్రుఁడు లింగి
యైననో యలింగుఁ డై చరించు
టనో యెఱుంగఁ జెప్పు మనవుడు గాంగేయుఁ
డిట్టు లనియె నమ్మహీశ్వరునకు.

-: భీష్ముఁడు ధర్మరాజునకు దానపాత్రభూతులతె ఱం గెఱిఁగించుట :-

సం. 13. 23 - 1

32. క. విను సద్ద్విజుండు నిజవ
ర్తనమునఁ జరియించు చున్న దానార్హత్వం
బున [1]వెలుఁగు లింగియైనను
మనుజేంద్ర యలింగవృత్తి మహితుం డేనిన్.

33. వ. అనుటయుఁ బాండవాగ్రజుండు.

34. తే. శ్రద్ధ సాలంగఁ గల్గినజనము లిచ్చు
భూరిదానముల్ దురితంబుఁ [1]బొంద నేర
వేయెడల నని తలఁచెద నేను బుద్ధి
ననుడు నాతని కతఁ డిట్టు లను నృపాల.

35. క. నరవర [1]దుర్దాంతు లయినఁ
బరిపూతులు శ్రద్ధ గల్గు భవ్యులుఁ దారా
దర మొప్ప నిచ్చుదానము
దురితహరమ కాక కీడు దొడరునె యెందున్.

36. సీ. అనుడు ధర్మాత్మజుఁ డతనితో నై వకా
ర్యమునప్డు విప్రుని నతిపరీక్ష
తునిఁ జేయ వలయునే యనఘ పైతృకమువి
ధంబున నన్న నాతండు నీవు

---

32. 1. వెలయు - వీ. ళ. ష. స.
34. 1. బొరయనేర - ఒ. ఔ. వ.
35. 1. యుదాత్తులైనన్ - వ.

దలఁచినయట్టిద తగవు నావుడు నాన్న
పాలుం డపూర్వసంబంధిసూరి
యాజితపోనిత్యులందు సత్పాత్రము
లెవ్వార లనుటయు నింతవట్టు

తే. వారు సత్పాత్రముల వంశవర్య ధర్మ
భాషణమ కాని తత్క్రియాపరత లేని
యట్టివానికి నరుఁడు హేమాదు లిచ్చి
పొరయుఁ బదియేండ్లు నరకానుభూతి ననియె.

37. వ. అని భీష్ముండు వెండియు.

38. క. ధర[1]ణియుఁ గాశ్యపై శ్వా
నరమార్కండేయు లోలిన జగద్ధిత వా
క్పరులై రొక్కెడ వారొక
మరి గోష్ఠినిరతి నుండి మనుజాధీశా.

39. వ. అవ్వాక్యంబు లాకర్ణింపుము.

40. క. ఘనతర మగు[1]హ్రీ గౌరవ
మున మునిఁగినఁ జాప మఖిలమును రూపు సెడుం
బెనుపునయగ్గలికఁ బొగడు
గనినపయోరాశిఁ [2]బడ్డగడ్డయుఁబోలెన్.

41. తే. సత్కులంబునఁ బుట్టుట సకలవేద
ములుఁ బురాణంబులును శాస్త్రములును జదువు
టయును సద్గతిఁ జేయఁ బ్రౌఢములు గావు
శీలసామగ్రి లేని దుశ్చేష్టితునకు.

42. ఆ. పలుసదువులు సదివి పండిత[1]మానియై
తనదువిద్య నొరుల ఘనయశంబుఁ

---

38. 1. ణింగాశ్యప - ఒ. క. గ. చ. ల. వీ. శ. శర. ష. స. సూ.

40. 1. హ్రద్గౌరవమున - ఆ. ఈ. ఎ. ఒ. క. గ. జ. ట. ల 2. బడిన - కొన్ని ప్రతులు.

42. 1. మాన్యుడై - ఆ. ఐ. ఓ; ఔ. ఖ.

[2]దూలపుచ్చునట్టి దుష్టాత్మకుని బ్రహ్మ
హత్య వొందు సందియంబు లేదు.

43. తే. వాజిమేధముల్ వే యొక్కవలనఁ బెట్టి
యలఘుసత్యంబు దక్కటిపలనియందు
నిల్పి తులఁదూఁపఁగాఁ సత్మనిష్ఠలోని
యర్ధమున కెత్తు వచ్చె నయ్యధ్వరములు.

44 వ. అని యిట్లు వర్తిల్లునాలుగువాక్యంబులుం జెప్పిం.

45. తే. బ్రహ్మచర్యంబుకంటెను బరము మద్య
మాంసములు రెండు నుడుగుట మనుజనాథ
లోకయాత్ర వాటించు చలో[1]లుపతయు
శమముఁ గల్గి వర్తించుట శౌచవిధము.

46. వ. అనిన విని యజాతశత్రుండు ధర్మంబు నర్థంబును గామంబును నాచరించు
కాలంబు లెఱింగింపవే యనుటయు నాప[1]గేయుం డతని కిట్లనియె.

47. తే. రేపకడయును బగలును మాపు వరుస
నర్థధర్మకామంబుల నాచరింప
వలయు వానియం దాసక్తి వలదు సక్తిఁ
డయ్యెనేనియు ధర్మాభి[1]నిరతి.

48. వ. అని మఱియును.

49. క. విను గురుపూజనవిప్రా
ర్చనము లధికపుణ్యములు ధరావల్లభ వి
ప్రుని నిందించుటయును న.
గ్నిని వేదము విడచుటయును గిల్బిషతమముల్.

---

2. దూలునట్లు నేయుదుష్టాత్మునకు - ఆ. ఇ. ఉ. ఏ. కొన్ని ప్రతులు.

45. 1. పత్వశమము గల్గి - శ. ష. స. వెక్కు ప్రతులు.

46. 1. గాతన యుండిట్లనియె - వెక్కు ప్రతులు.

47. 1. నిరతి - ఉ. ఔ: వ. వీ. శ. న; రతిని - వా.

50. సీ. ఆనుటయు ధర్మనందనుఁడు దానంబుల
కెవ్వరు ప్రాతంబు [1]లేర్పరింపు
మనిన సద్ధర్మ్ములు నక్రోధనులు సత్య
రతులు దాంతులును ధీరత్వయుతులు
నిజకర్మనిరతులు విజితేంద్రియులు నర్వ
భూతహితులు నలఁబ్దులును శుచులు
దానపాత్రములు వేదంబు సాంగంబుగాఁ
[2]జదివి షట్కర్మనిష్ఠలఁ [3]దొడంగి

తే. తత్త్వవిదు లై నబ్రాహ్మణోత్తముల కీగి
విను సహస్రగుణంబగు విశ్రుతశ్రు
తంబుఁ బ్రజ్ఞయు శీలవృత్తములుఁ గలుగు
వారి కిచ్చుట వంశవిస్తారకంబు.

51. వ. అని నిర్దేశించి భీష్మ్ముండు వెండియు.

52. ఆ. ఔగ్యుఁ డై నవిప్రుఁడొకరుండు నంతృప్తిఁ
బొంద నధికతృప్తిఁ బొందు దేవ
వితతి మునిసమూహపితృసమాజములు న
ట్లగుట వెదకి తెచ్చునది విశిష్టు.

53. వ. అనిన విని కౌంతేయాగ్రజుం డతనితో దేవపితృమనుష్యపూ[1]జలకాలంబు
లెఱిఁగింపవే యనుటయు నతండు.

54. క. నృపవర పూర్వాహ్ణంబును
నపరాహ్ణము దేవపితృసమారాధనవి
ధ్యుపదిష్టకాలములు మ
ధ్యపుసమయము మానుషార్చనాహ్ణం [1]బరయన్.

55. వ. అని చెప్పి మఱియు నట్లనియె.

---

50. 1. లెఱుఁగ జెప్పు - వి. శ. ష. 2. జదివియుసత్కర్మసమితి దగిలి- క ళ. జరించి- వ. వీ; జరించు - శ. ష.

53. 1. జనకాలంబు - వెక్కు- ప్రతులు.

54. 1. బెందున్ - కొన్ని ప్రతులు.

56. సి. నరనాథ కాలహీనంబును నశుచిసం
స్పృష్టంబుఁ బరిభు క్తశేషమును న
మంత్రకంబును వీతతంత్రంబుఁ గీటకే
శప్రదుష్టంబు రాతుసులు గొఱ్ఱెడు
మాననీయద్రవ్యమేనియు సుర పితృ
కియల దురాత్మకు లయినవారు
గుడిచిన నట్ల యక్కుఁడుపులఁ జొనుపక
మత్తుని జడుని నున్మత్తుఁ బతితుఁ

తే. [1]గ్లీబుఁ గుష్ఠి దేవలకుఁ జికిత్సకుని[2]ని
వీతనియము నపస్మారి శ్విత్రి రాజ
యక్ష్మయుతుని నర్తకుని గాయకుని సోమ
విక్రయుని వేదవిక్రయు విడువవలయు.

57. ఆ. వడ్డి కిచ్చి కుడుచువాఁడు ననగ్నియుఁ
[1]ఘ్రాణివిక్రయమున బ్రదుకు వతఁడు
దైవపిత్ర్యములకుఁ దగరు సంధ్యోపాస
నములు లేనివారు నరవరేణ్య.

58. వ. అనిన విని ధర్మనందనుండు శంతనునందనునితో దైవపిత్ర్యంబులగుదానంబు లకు నుత్తమపాత్రంబు లెవ్వ రెఱింగింపవే యనియడుగుటయు నతం డతని కిట్లనియె.

-: దైవపిత్ర్యంబు లగుదానంబులకుఁ బాత్రభూతుల నిరూపించుట :-

సం. 13 - 24 - 49

59. సీ. భోజనార్థులఁ [1]దుష్టిఁ బొందించునతఁడును
దెరువాటువలనఁ దస్కరులచేతఁ

---

56. 1. గుష్ఠ్లగీబుని దేవలకుని చికిత్స కుని నపస్మారిశ్లలుగృత ఘ్మునినిరాజ - వీ. శ. ష. న.
2. నశీకనియము - ఉ. ఐ. ఈ పాఠమున యతి సమన్వయమగుట లేదు. మూలము నందు ఇట్లునద్ని "చికిత్సకా దేవలకా వృథానియమధారిణఃి" 13 - 23 - 14. చిత్ర శాలాప్రతి.

57. 1. బాడి యమ్మికొనుచు బ్రతుకు నతడు - క; బాడి విక్రయమున బ్రతుకునతడు - ఎ.

59. 1. దృప్తి బొందించునతఁడు - ఆ. ఈ. ఎ ఒ. గ.

జే టొంది ధనము వాంఛించునతండు వ్ర
తంబున కుద్యాపనంబు సేయుఁ
దలఁచి యర్థించునతండును గురుఁ దల్లి
దండ్రుల [2]సంక్లిష్టదారపుత్రు
లనుబ్రోవఁ బడునతండును మహావ్యాధి[3]ని
రాసంబు సేయంగ నాసచేయు

తే. నతఁడు నిష్పాపుఁ డైనధరామరుండు
నెపుడు భిక్షయ బ్రదుకగునేని నట్టి
యతఁడు దైవపిత్ర్యములకు నతిశయంబు
గల్గు పాత్రంబులగుదురు కారవేంద్ర.

60. వ. అని చెప్పి మఱియు నిట్లనియె

61. సీ. సత్రంబు సాలయుఁ జలిపందిరియు రచ్చ
కొట్టము వ్రచ్చుట గురుజనముల
నిందించు టాగమనింద దడీయ వి
క్రయవిధి దద్విలేఖనము గొండి
యము సంధిభేదన మన్య కర్మోపజీ
వన మకృతజ్ఞత [1]పారదార
వృత్తిమంత్రసుశాస్త్రవిధ్వంసనము మద
లోల ననాథను బాల వృద్ధఁ

తే. దాపసిని భీతి వంచనఁ దలరఁ జేయు
టతిథిపుత్రభృత్యులకు నాహారకలన
మాచరింపక కుడుచుట యార్యకోటి
నిరయ హేతువులుగఁ జెప్పు నృపవరేణ్య.

62. సీ. విషశస్త్రకేశముల్ విక్రయించుట శస్త్ర
ములచేత కన్యాజనులను విప్ర

---

2 సంశ్లిష్ట - వ. శి. నాశంబు సేయంగ నాసనేయు - ల (ఇచ్చట అఖండ యతి చూడవలెను); నిరూపంబు - వా. నిరాసంబు - అ. ఇ. ఎ. ఏ. ఔ. గ. జ. ట. వ. శ. ష.

61 1. పారదార - శ. ష. స. కొన్ని. ప్రతులు; వాసదార - వా. కొన్ని ప్రతులు.

తతిని గోగణమును దటీసి పోవుట యుపా
ధ్యాయు సభ క్తికుం డైనభృత్య
విడుపుమార్గముఁ గ్రంపనడిచి కొయ్యలుప్రాఁతి
చెఱుచుట నరకంబుసేయు నంద్రు
నేరమి లేఁయు నెప మిడి యర్థంబు
గొనురాజుఁ బ్రజరతు వినికి గలిగి

తే. యాచరింపనివిభుఁడును నప్పనంబు
పలుకుబడి దప్పి కొనియెడుపతియు గోవు
ముక్కుఁ [1]గుట్టెడువాఁడుఁ దన్మిష్కభాతి
యగునతండు నధోగతి కరుగువారు.

63. సీ. ధర్మంబు భయమున దారిద్ర్యసంబాధ
మున రోగమును బాపములుఁ దొఱంగఁ
జేఁతకునైనఁ జేసిన దేవకార్యార్థ
పశుహింసనంబును బరమతపము
శ్రుశ్రూషయును గల్గి శ్రుతము సంపాదించి
యప్రతిగ్రాహకుఁ డైన మద్య
మాంసపరస్త్రీసమాగమవై ముఖ్య
మున నాశ్రమస్థులఁ దనకులంబు

తే. వారి భరియించినను హేమవస్త్రమంది
రాన్నపానంబు లొసంగిన నాశ్రయంబు
దీనులకు నిచ్చినను హింస మానినను స
మంచితస్వర్గలక్ష్మి సిద్ధించు నంద్రు.

64. సీ. రచ్చకొట్టంబు నారామంబుఁ గూపంబుఁ
బ్రపయుఁ గావించుట భయభర్త
కోటి గాచుట కన్య గోవు వాహనము దా
సుని దాసి నిచ్చుట దనకుఁ గీడు
నేసిన సైఁచుట చెలులఁ జుట్టంబులఁ
బ్రోచుట పెక్కండ్ర [1]పొంచెఁ గార్య

---

62. 1. గట్టెడువాడు - వ
64 1. పొగుడు - వీ. న.

మునఁ బరాక్రమమున ధనమునఁ దా నల
జడిపాటు దుష్కర్మసరణిఁ బొరయ

ఆ. కునికి నాకలోకమునకు నిచ్చెన లగు
నెక్కులమునఁ బుట్టిరేని బహుసు
తుండు నతకృపాన్వితుండు వేయునెలలపై
బ్రతికినతఁడుఁ గంద్రు బ్రతిదశపదము.

65. వ. అని నిర్దేశించి.

66. ఆ. నరకవాసకారణము నెఱిఁగించితిఁ
బుణ్యలోక హేతుభూతములును
దేటపడఁగఁ జెప్పితిని గురుసంతతి
శ్రేష్ఠ యింక నేమి సెప్పవలయు.

67. వ. అడుగు మనినం గొంతేయపూర్వజుండు శాంతనవుతో బ్రహ్మహత్యాస
మంబు లని కొందఱు గొన్నికర్మంబు లుగ్గడింతురు హింస లేకయు నట్ల
య్యెడునవి యెయ్యవి వాని నేర్పడ నెఱిఁగింపవే యనుటయు నతండతని
కిట్లనియె.

68. సీ. దివ్యబోధాఢ్య వేదవ్యాసముని[1]నాథు
నడిగితి నొక్కనాఁ డధికభక్తి
నిట్లని యాసంయమీంద్రుండు గృప నాకు
నెఱిఁగించె ననఘ నా యెఱిఁగినట్టి
విధము లెఱిఁగింతు వినుము విప్రునిఁ గృశు
నామంత్రితునిఁ జేసి యతఁడు గుడువ
వచ్చినఁ జెట్టమి వరకులంబును సార
విద్యయుఁ గలవిప్రవృత్తి గొనుట

తే. నీరు ప్రదావంగ గోవు లేతేర విఘ్న
మాచరించుట బధిరపంగ్వంధధనము
లపహరించుట వేదశాస్త్రాదినింద
బ్రహ్మహత్య లెట్టట్టుల పౌరవేంద్ర.

69. తే. అలుకఁ బురి నూర వనమున నగ్ని యిడుట
పాపశీలతమై బొంకి బ్రాహ్మణునకు

---

68. 1. వరు - కొన్ని ప్రతులు.

నధికతర మగుశోకంబు [1]నావహించు
టంచితాచార బ్రహ్మహత్యాసమములు.

70. తే. రూపగుణశీలముల ననురూపుఁ డై న
వరుని కీక కన్నియఁ దన[1]వలసినట్లు
తగనివానికి నిచ్చుట ధర్మదేవ
తాతనూభవ బహ్మహాల్యాసమంబు.

-: భీష్ముఁడు ధర్మరాజునకుఁ బుణ్యతీర్థవిశేషంబుల నెఱిఁగించుట :-

సం. 13 - 26 - 1

71. వ. అనిన విని యజాతశత్రుండు గంగాపుత్త్రుతోఁ బుణ్యతీర్థవిశేషంబులు విన వలతుం జెప్పవే యనుటయు నమ్మహీపతికి నమ్మహితాత్ముం డిట్లనియెఁ దొల్లి గౌతముం డడుగ [1]నంగిరసుండు దీర్థంబులు గొన్నింటిప్రకారంబు సెప్పె నప్పరిపాటి సెప్పెద నాకర్ణింపుము.

72. సీ. [1]స ప్తదినంబులు చంద్రభాగను వితస్తను నూర్మిమాలినిఁ దగ వసించి
యాహారవిరహితుం డై యుండ మునిసమానుం డగుఁ గాశ్మీరమండలమున
నదులు గొన్ని మహావనము సొచ్చి పాఱు దివంబు సిద్ధించుఁ దదంబుసేఁ
బుష్కరమ్మునఁ బ్రభాసమును నై మిశము నింద్ర మార్గంబు దేవికాస్వర్గబిందు

తే. లును సమవగాహనంబున జనుల సప్త
రస్రమేతవిమానవర్తనుల జేయు
నవనినాథ హిరణ్యబిందువుఁ గుశేశ
యంబు నెల్ల పాపంబుల నపనయించు.

---

69. 1. నాచరించుట - ఆ. ఏ; నావహించుడంచితాచార - కొన్ని ప్రతులు.
70. 1. వలచినట్లు - కొన్ని ప్రతులు; తలచినట్లు - వ,
71. 1. నంగీరసుండ - ల వెక్కుతాళపత్ర ప్రతులు. కాని దీని సాధుత్వము విచార్యము.
72. 1. ఈ పుణ్యతీర్థములను గూర్చి భండార్కరుప్రతి చిత్రశాలప్రతి, కుంభకోణప్రతి, వి. వి. యన్. శాస్త్రి ప్రతి. వీనియందు వెక్కు భేదములు కన్పించుచున్నవి.

73. వ. గంధమాదన [1]సంగత మైనయింద్రతోయయుం [2]గురంగదేశగత యగుకర తోయయుం ద్రిరాత్రోపవాసోపేతస్నాతకులకు నశ్వమేధఫలింబు గలుగం జేయు.

74. తే. కనఖలమున గంగాద్వారమునను నీల
భూధరమునఁ [1]గుశావర్తమునను బిల్వ
కమున సుస్నాతుఁడై పాతకములు దొఱఁగి
నాకలోకవిహారంబు నరుఁడు వొందు.

75. క. భాగీరథి యెచట నుద
గ్భాగమునకు శివుని నెలవుప్రాంతమునఁ జనున్
ధీగణ్య యచట నెలకు స
మాగతు లగుసురలుఁ గం ద్రనాహారవిధిన్.

76, సీ. ఆహార ముడిగి [1]మహాశ్రమంబున నగ్ని
హోత్రియై యొకమాస ముండి నరుఁడు
సకలసిద్ధులు మహాశ్చర్యంబుగాఁ గను
జననాథ భృగుతుంగ మనుమహాత్రా
దమ్మున వాసరత్రయ ముపవాసియై
బ్రహ్మనధంబు పాపంబుఁ దొఱఁగు
వినుము కన్యా[2]కూపమున [3]సాగ్నిహోత్రత
నున్నఁ గీర్తితుఁ డగు నుభయలోక

తే. ములను [4]సుందరికాహ్రదంబునను దగఁగ
సకృదుపస్పర్శనము చేసి చారుమూర్తి
యై జనించు వైమానిక మనఁగఁ బరఁగు
భవ్యతీర్థంబు సేవించి పడయు దివము.

77. తే, కృతికాంగారసంసేవ గిల్బిషములఁ
బాపి నాకంబుఁ జేర్చు విపాశఁ ద్రిదివ

---

73. 1. శైలసంకలితమైన - వ శ. ష. 2. కుళింద, కళింద కళింగ - అని పాఠములు.

74. 1. కుశావర్తమునను - ఒ. వ

76. 1. బింబాశ్రమంబున - శ వ. న. కొన్ని ప్రతులు. 2. కుబ్జమున - ఈ. ఊ. ఒ. ఓ. క. చ. జ. వ. శ. ష. 3. నగ్నిహోత్రత - గ. ల. కొన్ని ప్రతులు 4. పుండరికా హ్రదంబున - వ

సములు గాలికాశ్రయ బ్రహ్మచర్యనియతి
తోడ సేవింప జన్మంబు దొఱంగు నరుఁడు.

78. క. స్నానముఁ బితృతర్పణమును
మానితగుణ కృ ష్ణికాశ్రమంబున నియతిన్
మానవులు సేసి శివుకొలు
వానందాత్మకతఁ గాంతు రంద్రు మనీంద్రుల్

79. తే. ద్రోణశర్మపదంబున రూఢ మైన
తీర్థమును శర స్తంబ ంబు దేవదారు
వనముఁ దమ్ము సేవించిన మనుజు నెట్టి
వాని నైనను నప్పరోవనిఁ జేయుఁ.

80. తే. చిత్రకూటజనస్థానసేవనములు
రాజఁ డ్మి నోసఁగు వీతభోజనత్వ
మహితవృత్తు డై శ్యామాశ్రమమున నొక్క
పఱుమున్న నంత[1]ర్ధ్యాన[2]ఫలము గలుగు.

81. క. విమలమతిం గౌశికవా
లమున ననావోఁమౌన లంపటుఁ డై యు
న్న మనుజుఁ డిరువదియొక్కది
నములం బరమగతిసాధనశ్రీ నొందన్.

82. సీ. పేర్చుమతంగవాపిక నేకరాత్రంబు
నిలిచి సిద్ధుం డగు నెల వసించి
నై మిశంబునఁ బొందు నరవర పురుష మే
ధఫలంబు నట్టివిదంబ యున్న
లావనంబునఁ జేయఁగా నిను మశ్వమే
ధంబుఫలంబు నర్థంబుఁ బడయు
నరుఁడు గంగాయమునాసంగమమ్మునఁ
గాలాంజనం బన్నై లసునను

---

80. 1. ర్థానఫలము - పెక్కుప్రతులు 2. పదము గలుగు - కొన్ని ప్రతులు.

తే. నియతి నాచరితస్నానుఁ డయి విము క్తి
తెరువు గాంచు వైవస్వతతీర్థసేవఁ
దీర్థభూతత్వ మొందు విధేయచి త్త
వృత్తిఁ గౌశవవంశపవిత్రచరిత

83. ఆ. విను ప్రయాగమునకుఁ జనుదెంచు గోత్ర
యంబు దశసహస్రకంబుఁ దీర్థ
ములు నరేంద్రదర్శనమున నందునెలనాళ్లు
లున్ననరుఁడు ము క్తి కొడయఁ డంద్రు.

84. క. విను గంగను బ్రహ్మశిరం
బనుతీర్థమునందు నెల నిరాహారతమై
నునికిని మర్త్యం డమృతాం
శుని[1]లోకంబున మహోయశుం డై యుండున్.

85. సీ. అనఘ యష్టావక్రమును [1]గలవింకము
దేవహ్రదము బ్రహ్మభావ మొసఁగు
నాచరితస్నానుఁ డగుమర్త్యునకు నర్వ
శీకృ త్తికాయోగ[2]సిద్ధకీ ర్తి
యైన[2]లౌహిత్యంబునందు సుస్నాతుఁ డై
పుండరీకాధ్వరమ న ఫలంబుఁ
బొందు రామహ్రదంబున నిరాహారుఁ డై
పండ్రెండుదినములు భరితనియతి

తే. నున్న సకలకల్మషములు నుజ్జగించి
నరుఁడు నిరోభజనత నెలనాళ్లు దా మ
హాహ్రదావాసియై జమదగ్ని గన్న
పుణ్యలోకంబుఁ గను మునిగణ్యుఁ డగుచు.

---

84. 1. లోకమునందు పొందు సుస్థిరయశుఁ డై - ఐ. ఔ. ఖ.

85. 1. కపోతంబును - శ. ష. పెక్కుప్రతులు 2. కార్తిక్యంబునందు - ఆ. ఉ. ఎ. ఐ. ఔ. ఖ; సాంభోజ్యంబునందు - ల.

86. క. వినువింధ్యంబున నొకనెల
తనుతాపము నోర్చి చేయుతపమున జనరం
జన సర్వప్రాయశ్చి
త్తనిరూఢిం బొంది నరుఁడు ధర్మజ్ఞుఁ డగున్.

87. సీ. నర్మద నాడి భూనాథనందనుఁడగు
జంబుమార్గంబున సంయతాత్మఁ
డై మాసములు మూఁడు నట యొక్కనాఁడును
నిలిచిన సర్వసిద్ధులను బొందుఁ
గోకాముఖము నీరఁ గ్రుంకి తండులికా
శ్రమమునకుఁ జని వల్కలము ధరించి
శాకభోజనుఁ డయి శాంతియై నున్నన
న్నెలవున నున్నకన్నెలు పదుంద్ర
తే. కధిపుఁ డై యజరామరుం డయి సుఖించుఁ
గుల్యయందుఁ ద్రిరాత్రమ్ము గుడుపు దక్కి
శాచియై యఘమర్షణజపము సేసి
యశ్వమేధఫలముఁ బొందు ననఘ నరుఁడు.

88. వ. ఆర్ష్టిసేనాశ్రమంబున నుజ్జానకస్నాతుండై మర్త్యుం డఖిలపాపంబులం దొఱంగుఁ బిండారకంబున నేకరాత్రంబు నిలిచి యగ్నిష్టోమఫలంబుం బడయు ధర్మారణ్యంబున బ్రహ్మసరస్సు సేవించి పౌండరీకఫలప్రాప్తిఁ గాంచు.

89. చ. జనకుఁడు గౌరిఁ గన్వినుము శంకరుమామ హిమాద్రి సర్వర
త్నినికరవిశ్వపుణ్యభవనంబు ప్రశాంతత నందు నిల్చి స
న్మునిగణసేవనంబుఁ దపమున్ నడపంగ నరుండు సిద్ధుఁడై
వినుతికి నెక్కుఁ బొందు నరవిందభవాంతికవాససంపదన్.

90. క. వినుతీర్థసేవ గామం
బును గ్రోధము మదము లోభమును జేరనినె
మ్మనము గలిగి నడప వలయు
ననఘా ఫలసిద్ధి దాన నగుఁ బురుషునకున్.

91. క. [1]దమమును దపము నహింసయు
శమమును తీర్థముల వాన శౌచాతిశయం
బమలగుణ కల్గు ర్తి త్తజ
లమలం దోఁగిన శుచిత్వలాభము గలదే.

92. క. దొరకొనినివానిఁ గోరక
దొరకొనినందున మమత్వతుష్టహృదయతం
బొరయక విగతస్పృహ లగు
పురుషులు శుచు లెల తీర్థములు వారలకున్.

93. ఆ. అరయ దుర్గమములు నతివిషమంబులు
నై నతీర్థములు ధరాధినాథ
యధికభ క్తియు క్తి నాత్మఁ దలంచినఁ
జాలు నరులకల్మషములు వాయు

94. క. జనవరతీర్థవిధాశం
సన మగునీపుణ్యవాక్యచయము పవిత్రం
బనుపమము మాననీయం
బనిమిషపదవీప్రదము రహస్యము సుమ్మీ.

95. క. అనుగతుఁ డగుశిష్యునకుం
దనసుతునకుఁ జుట్టమునకు ధరణీసురము
ఖ్యనియతి[1]పదద్విజాతుల
కను దగ నెఱిఁగించునది యకుంఠితకరుణన్.

96. క. నరవర గౌతమునకు నం
గిరసుఁడు సెప్పినది యిది యకిల్బిషబుద్ధిం
బరిపాటిఁ బఠించినఁ ద
త్వరత వినిన నపుడ పాయుఁ బాపము లెల్లన్.

97. క. మనులకు జన్యం బిది స
ద్వినుతముఁ బఠించు విమలాత్మలకున్

---

91. 1. 91, 92 పద్యములు కొన్ని తాళపత్ర ప్రతులలో విడువబడినవి కాని వీనికి మూలమున్నది. "కామంక్రోధంచ లోభంచ యోజిత్వా తీర్థమావసేత్ నతేత కించిన్న ప్రాప్తతీర్థాభిగమనా దృవేత్"

95. 1. వరద్విజాతులకును - కొన్నిప్రతులు.

విను జాతిస్మరణముతో
జననం బతిపుణ్యపురుషసంతతిఁ గలుగున్.

-: అత్రిప్రముఖమహర్షులు శరతల్పగతుఁ డైనభీష్ముఁ జూడ వచ్చుట :-
సం. 13 - 27 - 1

98. వ. అని చెప్పె నయ్యవసరంబునం బుణ్యవిశేషగణ్యుం డైనయగ్గాంగేయుం డట్లు గాండీవిశరంబులు శయ్యగా వీరశయనంబున నునికి నతని వీడ్కొం పనత్రియు ఎసిష్ఠుండును భృంగుండును బులహుండును బులస్త్యుండును క్రతుపు నంగిరసుండును నగస్త్యుండును గణ్వుండును గౌతముండును విశ్వామిత్రుం డును జమదగ్నియు మొద లయినమహామునులు శిష్యవ్రాతంబుతో నేతెంచి తవఃప్రభావస్ఫురితప్రభాపూరంబు భూనభోంతరంబున సంతతంబు లగుచుండ నిలిచియద్దేవవ్రతునియున్న తెఱంగుగలయం గనుంగొనిరి పాండవు లాశ్చర్య భరితచిత్తు లగుచు నత్తపోధనవర్యులం బ్రస్తుతించుచుం బ్రణమిల్లి రప్పు డప్ప రమసంయము లంతర్ధానంబుసేసి రక్కొఱవులు నక్కురుపితామహుండును దారును వారలమాహాత్మ్యంబు లుగ్గడించుచుఁ దద్విషయం బైనసంభాషణం బొనర్చిరి తదనంతరంబ.

99. తే. తాతపాదపద్మములు మస్తకము సోఁక
వినతుఁ డై ధర్మతనయుఁ డే జనపదంబు
లేనగంబు లేనదులు పుణ్యానుభావ
సమధికత్వంబు గలయవి జనవరేణ్య.

100. వ. అని యడుగుటయు.

-: భీష్ముఁడు ధర్మజునకు గంగాప్రభావంబు సెప్పుట :-
సం. 13 -27- 19

101. సీ. అతనికి నాతఁ డిట్లను నివ్విషయమునఁ
గల దితిహాస మొకండు దాని
వివరింతు నీకుంభవృత్తిపరుం డగు
నొకవిప్రునింటికి నొక్క సిద్ధుఁ
డతిథి యై వచ్చిన నాతిథ్య మొనరించి

యతనితో సల్లాప మాచరింప
నమ్మహో[1]త్ముండు నీయడిగినయట్టుల
యాసిద్ధ నడిగిన నతఁడు సెప్పె

తే. నఘ యెవ్వానినడుముగా నరిగెఁ బావ
నాంబుపూర భాగీరథి యట్టిదేశ
భూధరాదిపదార్థముల్ పుణ్యతమము
లట్లు గాకయు గంగ[2]మహా త్త వినుము.

102. తే. త్రిపథగా సేవనమున సిద్ధించునట్టి
గతి జనములకు నియతకల్పితము లయ్యు
నధ్వరంబును బ్రహ్మచర్యంబుఁ దపము
సంపరిత్యాగమును జేయఁ జాల వనఘ.

103. క. మే నించుక సోఁకిన గం
గానదితోయములు జనులకల్మషకోటిం
బో నడిచి పురందరలో
కానందముఁ బొందఁ జేయు నాగమవేది.

104. క. మును పాపము లెన్ని యొన
ర్చినఁ బిదపను గంగ నాడఁ జీఁకటి రవి దో
చిన విరియుగతి విరియు న
య్యనఘుఁ డిలాతలము [1]దొఱఁగి యమరత నొందున్.

105. తే. ఎన్ని యేఁడులు మనుజుని యెమ్మ గంగ
వారియం దుండు నన్ని వేల్వాఁస్సరములు
నాకలోకమహాసుఖశ్రీకి నాథ
[1]డుక్తుఁడై యుండు నిర్మలచిత్తవృత్తి.

106. సీ. అనఘ సోమము లేనియధ్వరంబును శశి
లేనిరాత్రియు రవి లేనినభము

---

101. 1. ద్విజుడునీ - పెక్కుప్రతులు. 2. మహత్తు - కొన్నిప్రతులు.

104. 1. విడిచి - పెక్కుప్రతులు

105. 1. డుక్తుడైయుండు - ఆ ఉ. ఎ. ఏ. ఐ. ఓ. క. ఖ. ల. స; డత్తియుండును - చ. వ. వీ. ష. స; డుత్తుడై యుండును - వా.

నాత్మధర్మము లేనియాత్మసంబును బుష్ప
సంపద లేనిభూజమునుబోలె
హీనత నొందు గంగానది లేనిదే
శంబు చాంద్రాయణశతము లైన
గంగాపయఃపానకరణంబు గావించు
నిర్మలత్వముఁ జేయనేర వగ్ని

ఆ. యందుఁ బడినదూది యట్లగు గంగావ
గాహనమునఁ బాతకంబు ఖిల
భూతములకు దుఃఖములు[1] వాపికొనుటకు
సేవిధములు గంగ కీడు గావు.

107. క. శరణంబు లేనిజనులకుఁ
బరమశరణ మంద్రు మునులు భాగీరథి ని
ర్జరులకు నమృతమూట్టుల
నరులకు గంగాజలం బనఁగ నే విందున్.

108. క. తలపై జాహ్నవివాలుక
యలికికొనిన ఫాలతటిఁ దవంతర్మృత్సం
కలితముఁ జేసినఁ బాపం
బులు దొలఁగు సుపర్ణుఁ గనినభుజగములక్రియన్.

109. క. గంగాతరంగశీకర
సంగత మగుమారుతమున సద్యస్స్పర్శం
బంగీకరించు నెవ్వఁడు
భంగపఱచు నతఁడు ఘోరపాపచయ బున్.

110. తే. ఇవుల నేడుదరంబుల నవుల నేడు
దరములను బిశ్వనగ్నంబు నగుఁడు గంగ
నాడి ముచిఁ జేయుఁ జూచిన యంతయాత్రఁ
బాచు వజ్ర్మకాయజపాపతతుల

111. తే. వినిన వేడుక సేసినఁ గనినఁ జేసి
నంటినను రెండుకులములయందుఁ గలుగు

---

106. 1. లదాపికొనుట, లబాచికొనుట - అని పాఠములు.

పిత్రృగణంబుల నెల్ల సద్గతికిఁ బుచ్చు
గంగ యెటు సేయునో యవగాహనమున.

112. క. విను గంగ గంగ యను కీ
ర్తనములతో నొండునీటఁ దగ మునిఁగినయ
జ్జనులు దురితములఁ దొఱఁగుదు
రని యార్యులు సెప్ప విందు నంచితచరితా.

113. సీ. అనఘ చూడ సమర్థుఁ డగువాఁడు జాహ్నవిఁ
జూడకయున్నఁ బశుప్రతిముఁడు
నంధసమానుండు నగు నింద్రుఁ డాదిగా
సురలు గోరెడుగంగ నరుల గోర
వలదె చేకుఱునపవర్గ ముత్క్రమణకా
లంబున గంగఁ దలంచి రేని
రాజభయంబుఁ జోరభయంబుఁ బాపభ
యంబును భూతభయంబు లోను

ఆ. గాఁగఁ గలుగు భయనికాయంబు గంగాప్ర
శంసనమునఁ బాయు శంభుఁ డర్థి
నతులపుణ్య మైనయద్దేని దివినుండి
రా ధరింపఁడే శిర స్థలమున.

114. తే. మూఁడుపథములఁ జని లోకములకు మూఁటి
నుజ్జ్వలాలంకృతియుఁ బెంపు నొసఁగినట్టి
యమలతరమూర్తి యగుదేవి నాశ్రయించు
వాఁడు కృతకృత్యుఁ డిది నిక్కువము [1]కృతాత్మ్ర.

115. క. జనులకు నింద్రుఁడు గ్రహములఁ
కినుఁడును [1]దారలకు నోషధీశుఁడపోలెన్
మనుజోత్తమ కడునెక్కుడు
వినుము నదులకెల్ల జాహ్నవి మహత్త్వమునన్.

---

114. 1. మహాత్మ - వెక్కుప్రతులు

115. 1. దారలకు నోష - వీ. శ. ష. వెక్కుప్రతులు; బితరులకు నోష - వా. వీ.

116. ఆ. సగరన్యపతిపుత్త్రిచయము మునీంద్రశా
పమున భస్మమై యపారదురిత
[1]కల్మషంబుఁ బొందఁగా గంగ నిజజల
సేక మొసఁగి యనిచె నాకమునకు.

117. ఆ. దేవతలఁ జిత్రతపమునఁ దెలిచి గంగఁ
బ్రచురపౌరుషుఁ డగుభగీరథుఁడు దనదు
పూర్వులై నసగరన్యపపుత్రులకు ను
దాత్తగతికయి తెచ్చె నిద్ధరణి కనఘ.

118. ఆ. విష్ణుపదమువలన విమునివలన సూర్య్య
వలన మేరురూపకలితుఁ డైన
విష్ణువలనఁ ద్రిపురవిజయిమౌళివలన
నుండి హిమనగమున నొలసె గంగ.

119. క. విను తత్పగభావంబున
[1]మనంబు నిశ్చలత వొంద మనుజుఁడు శరణం
బని యాశ్రయింప జాహ్నవి
సనాతనపదోపలబ్ధిసంపద నొసఁగున్.

120. వ. అని చెప్పి సిద్ధుండు వెండియు.

121. క. ఏ నెఱిఁగినంత నెప్పితిఁ
గాని [1]యనంతమహిమంబు గంగాగుణసం
తానంబు శతానందము
ఖానిమిషప్రవకీర్త్య మనఘచరిత్రా.

122. క. మేరువుమణులును వారిధి
వారి కణంబులను నెన్న వడు వగు గంగా
స్నాగుణంబులు తగుఁ
భ్యారూఢంబుగఁ జేత [1]యతులవివేకా.

---

1 6, 1. కశ్మలంబు - కొన్నిప్రతులు.
119. 1. మనమున - కొన్నిప్రతులు.
121. 1. యమేయపుమహిమ - వీ. శ. షఁ
122. 1. యలవడదనఘా - అ. ఈ.

123. వ. అని పలికి యిట్లనియె.

124. ఆ. వేడ్క నీకు నేను వివరించినట్టియా
జాహ్నవీగుణములు సంతతంబు
మనసు వాక్కు దనువు ననఁ గలసాధన
ముల భజింపు భక్తిపూర్వకముగ.

125. తే. అట్టులైన గంగాప్రసాదాతిశయము
వలన సిద్ధుండ వై త్రిభువనములందు
నర్చనీయసంక్రీడ[1]న మవిహతముగ
సంచరించు మా[2]హాత్మ్యంబు సంభవించు.

126. క. నిజధర్మనిరతుఁ డై తను
భజించుసజ్జనునిచిత్తపద్మము గృపఁ దా
భజియింప గంగ యతనిం
బ్రజనితచిరసౌఖ్యఁ జేయుఁ బావనచరితా.

127. వ. అని యిట్లు గంగాగుణంబు లమ్మహోద్విజునకు వివరించి యాసిద్ధుండు గగన గమనంబునం జనియె నవ్విప్రోత్తముండు నియతచిత్తుండై గంగాసేవనం బాచరించి యనన్య[1]సులభ యగుసిద్ధిం బడసెఁ బాండవాగ్రజా నీవును గంగా భజనంబునం బరమశుభంబు నొందుము.

128. క. అని చెప్పి శాంతనవుఁ డి
ట్లను గంగాస్తోత్రసహిత మై పరఁగినయి
వ్వినుతేతిహాసముఁ బఠిం
చిన వినినను రుజలు వాయుఁ [1]జెంద వఘుంబుల్.

129. క. అనిన విని యన్న రేంద్రుం
డనుజనహితముగఁ బ్రభూతహర్ష సమ-న్వి
లనకలనా[1]సంవేశిత
మనస్కుఁడై యాతనికి నమస్కృతి సేసెన్.

---

125. 1. నమవహితముగ - ఉ. ఏ వ. శ. ష. 2. హత్వంబు - ఈ ఓ. వ.
127. 1. సులభంబగు అ. ఈ. ఎ.
128. 1. జెందు శుభంబుల్ - వీ. శ. ష. కొన్నిప్రతులు.
129. 1. సంసేవిత - ఉ. వ.

130. వ. ఇట్లు పరమహర్షంబునం బ్రణతుండై ధర్మజుండు మందాకినీతనయతో నెవ్వరు సర్వజనపూజ్యు లెఱింగింపవే భవద్వచనామృతంబునఁ దృప్తిసనక యడిగెద ననిన నమ్మహాత్ముండు వాసుదేవనారదసంవాదం [1]బనునితిహాసంబు వినుము నీయడిగినయర్థంబు దానం దేటపడియెడు ననిపలికి యతనికిట్లనియె.

-: వాసుదేవ నారద సంవాదప్రకారము :-

సం. 13 - 66 - 1 కుంభ

131. క. తనకడకు నారదుఁడువ
చ్చిన సత్కారము దగంగఁ జేసి ముకుందుం
డును సమధికబహుమానం
బున నెవ్వారలకు నీవు మ్రొక్కుదు చెపుమా.

132. వ. అనిన నద్దేవర్షి యద్దేవకీనందనున కిట్లనియె.

133. సీ. వరుణు సమీరణుఁ దరణిఁ బర్జన్యుని
సప్తార్చి నీశాను షణ్ముఖుని మ
హోలఖ్మి విష్ణుని నజు బృహస్పతిఁ జంద్రు
జలముల భూమి నెజ్జనము లెపుడు
నతిభక్తి సేవింతు రట్టివారలకు నే
మ్రొక్కుదు వేదపరులుఁ దపోధ
నులు దేవతాపూజనులు భూమిదనధ్యా
గోదానశీలరు నాదరంబు

ఆ. గల్గి యతిథిపూజ గావించువారలుఁ
బిత్రసమర్చకులును భిక్షితాన్న
పూతశాంతభావములు గలవారు స
త్యవ్రతులను బూజ్యు లనఘు నాకు.

134. క. వినుత త్రివర్గనిరతులు
ననహంకారమమకారు లగుజనులు సువ
ర్ణ[1]యుతులు నలోలురు బో
ధనులు నమస్కార్యు లార్ద్రధ వినుతాకున్.

---

130. 1. బగు నితిహాసంబు - కొన్నిప్రతులు.

134. 1. నియతులును నలోలురు ననసూయులు వందనీయులగుదురు (నాకున్) వీ.శ.ష.న.

135. క. నీవును మత్సంపూజ్యుఁ
నావలిఁ జిత్తమున నెటిఁగి యర్చనమునుఁ సం
సేవనము నడువ భూరిశు
భావహ మగు నవ్విధము యాపదసింహా.

136. వ. అనియెం గావునఁ గుంతీ
తనయాగ్రజ నీవు నివ్విధము[1]ల జనములం
గొనియాడుము వారలు శో
భనము లొసంగుదు రఘుంబుఁ బాపుదురు కృపన్.

137. వ. అనిన విని యమ్మహీశ్వరుం డమ్మహితాత్మున కిట్లనియె.

138. క. జనపతులకుఁ గర్తవ్యము
లనేకములు గలవు వానియన్నిటిలోనన్
వినుతప్రధానకృత్యం
బనఘచరిత చెప్పవే దయం దెలియంగన్.

139. క. అనుటయు నతనికి నతఁ డి
ట్లను సామ్రాజ్యాభిషిక్తుఁ డై నన్నృపతికిన్
విను కర్తవ్యతమం బగు
పని బ్రాహ్మణపూజనంబు భవ్యవిచారా.

140. క. భూనాథ విప్రులు సమా
ధానంబున నున్నఁ బొదలు ధరణి శుభముల్
మానగ్ల్లా లగుట వారికి
మానన లేకున్న న[1]డఁగు మనుజాధీశా.

141. క. దైవంబు నదైవముఁగ న
దైవము దైవముఁగఁ జేయ ధరణీవిభుల్
భూవర శక్తులు విను వా
రేవానికిఁ గూర్తు రతఁ డధీశత నొందున్.

---

136. 1. జనులదగం - కొన్నిప్రతులు.

140. 1. నలుకమనుజా - శ. ష.

142. క. కోపమునఁ బ్రసాదంబున
[1]నాపదయును సంపదయును నప్పుడ తే వా
రోపుదు రింద్రున కైనను
శాపానుగ్రహము లాసుచరితులలీలల్.

143. క. ద్రవిడ కళిం గాశీనర
యవన శక పుళింద నృపతు లవనిసురపరా
భవమునఁ గాదే ధరణీ
ధవ పొందిరి తొల్లి శూద్రతాద్వైన్యంబున్.

144. క. సోమాత్మకు లీశ్వరతా
శ్రీమహితులు సర్వసౌఖ్య[1]సిద్ధికరులు గో
బ్రాహ్మరులు వారి నెప్పుడు
భూమీశ్వర పూజనములఁ [2]బోషింపు తగన్.

145. క. వినుశాచారుం డగుని
బ్రునకు సభక్తికము గాఁగ భోజన మిడినన్
విను దేవపిత్రుసమూహము
లనూనపరితృప్తిఁ బొందు [1]నతులచరిత్రా.

-: వాసుదేవ నారద సంవాదప్రకారము :-

సం. 13 - 66 - 1 (కుంభ)

146. వ. అని చెప్పి భీష్ముం డాభూపతితో వెండియు నిట్లను భూసురవిషయం బై వాసుదేవునకుం బృథివికి సంవాదంబు గలిగె నది యితిహాసరూపంబునఁ జెల్లు దానిఁ జెప్పెద నాకర్ణింపుము వాసుదేవుం డొక్కసమయంబునం బృథ్వి నాలోకించి.

147. క. లోకజనని వగుటన్ నిను
నోకాశ్యపి యడుగవలయు నొక్కటి దెలియన్

---

142. 1. నాపత్సంపదలు రెండునప్పుడ - వీ. శ.ష.

144. 1. సిద్ధిఁరులు - వా. 2. బొందింపు తగన్ - కొన్నిప్రతులు.

145. 1. నమలవిచేకా - వ.

నాకుం జెపుమా పాపము
లేకృత్యము సేసి గెలుతు రెల్ల జనములున్.

148. ఆ. అనినఁ బృథివి యిట్టు లను విప్రసేవను
విప్రపూజనమున విప్రహితవి
ధానమునను బాపతతి నోర్చు మానవ
ప్రతతి యెందు నివి నృపాలుపనులు.

149. ఆ. అమరవిభుని భగసహస్రచిహ్ననిఁగాఁగఁ
జేసినదియు నేత్రభాసురుండు
గా నొనర్చినదియుఁ గమలాతు విప్రున
ల్కయుఁ బ్రసాదసంపదయును గావె.

150. క. అనిన విని మెచ్చి పృథివిం
గొనియాడె రథాంగపాణి గురునృపవర నీ
వనిశంబు మిగుల నుతిమ
న్ననలను విప్రులకుఁ బ్రియ మొనర్పుము కృపతోన్.

151. క. అని మఱియు శాంతనవుఁ డి
ట్లను జననంబునన విప్రు నధిప మహోత్సా
గునిఁ గాఁ జెప్పుదు రార్యులు
జనులకు వంద్యంబు లతనిచరణాంబుజముల్.

152. వ. బ్రాహ్మణుల సృజియించి బ్రహ్మ వారలతోఁ జెప్పినవిధం బాకర్ణింపుము.

153. ఆ. అరయ మీకుఁ గృత్య మన్యంబు లే దాత్మ
కర్మ మూఁది [1]యుక్తధర్మనిరతి
బ్రహ్మగోపనంబుఁ బాటింపుఁ డవ్విధ
మధికశోభనంబు నావహించు.

154. వ. బ్రాహ్మణ్యం బెల్ల [1]వర్ణంబులకుఁ [2]దారకంబు బ్రాహ్మణుఁడైనఁ శ్రీఁ దప్పస్వాధ్యాయంబుల వెలుంగం జేయుం డనియె నట్లు గావున రాజులకు బ్రహ్మవచనపరిపాలనంబు ప్రధానకర్తవ్యంబని చెప్పి వె డియు.

---

153. 1. నిత్యధర్మనిరతి - ఆ. క. వ.

154. 1. బ్రహ్మంబులకు - న. 2. కునుత్తారకంబు - కొన్నిప్రతులు.

155. ఆ. అగ్ని నంట హిమవదచలంబుఁ గదలుప
గంగఁ గట్ట వచ్చుఁ గాని విప్రు
రాజిఁ బరిభవింప రాదు విప్రులకొల్వు
కల్పవృక్షసేవకరణి యధిప.

156. వ. ఏతద్విషయం బై నది శక్రశంబరసంవాదం బనునీతిహాసంబు గలదు వినుము శక్రుండు జటాసురనందనుం డై నశంబరుకడకుం బోయి తదీయగోష్ఠి నుండి యతనితో నీ వేమిట నున్నతిం బొంది యుండు దనిన నతం డతని కిట్లనియె.

157. క. అలుకయు నసూయయును వి
ప్రులయెడ[1]లే వనఘ వారిఁ బ్రోతుం గాతున్
సొలయఁ దదీయారాధన
ముల కట్టులు గావునన్ విభూతి వహింతున్.

158. వ. దేవాసురయుద్ధంబున విప్రానుగ్రహంబు దేవతల గెలిపించుట గని మజ్జన కుండు సోమునితో భూమిసురులు మహానుభావులు గదే యనుటయు నమ్మహితాత్ముం డతని కిట్లను వారలు తపస్స్వాధ్యాయసిద్ధులై యుండుదురు వారి తెఱం గాకర్ణింపుము.

159. ఆ. అప్రవాసి యైనయవనీసురుని యుద్ధ
శాలి గానిధరణిపాలు నురగ
ముల బిలాంధకారమున నడంచినయట్లు
మెఱయ నీక భూమి ప్రింగు నండ్రు.

160. క. దాని నెఱింగి గృహంబున
మానిత మగుచదువునందు మనసు గొలుప కెం
దేనిఁ జని చదువుదురు శ్రుతు
లా[1]సంఖ్యమునకుఁ దపస్వి లగుదురు విప్రుల్.

161. వ. కావున వారలు సర్వాధికులు వారలయెడ బహుసూనావమానంబు లెట్టి వారికి శుభాశుభంబుల నొందించుటకు సందియంబు[1]లే దనిన సోమునివాక్యం

---

157. 1. లేదనఘ - కొన్నిప్రతులు.
160. 1. నందంబున - వీ శ. ష.
161 1. వలవదనిన - ఒ.

బులు[2] వాటించి మజ్జనకుండు విప్రజనంబులం బూజించి [3]తేజిష్ణుం డయ్యే నేనుం దదాచారంబునం బెంపు వడసితి నని పలుకఁటయు నయ్యసురేంద్రుని వచనంబులూఁది సురేంద్రుండు [4]భూసురులకుం బరితోషంబుగావించి సవిశేషసమున్నతిం బొందె నని చెప్పిన విని గాంగేయునితోఁ గాంతేయాగ్రజుం డపూర్వచిరసమాశ్రితదూరాగతులలోన నధికతమం బగుపాత్రం బెవ్వరని యడిగిన నప్పుడమిఱేనికి నప్పురుషవరుం డిట్లనియె.

162. క. చెలులుం [1]జుట్టలు సంబం
ధులు బుత్విజులును బురోహితులుఁ దగుపాత్రం
బులు హింసాక్రోధేర్ష్యా
దులు లేనిజనంబు లై న దురితవిదూరా.

163. క. దూరాగతులు నపూర్వులుఁ
గౌరవకులముఖ్య పూజఁ గనుటకు నర్హుల్
సారాచారము విద్యా
గౌరవముం గలుగఁ [1]జూపు కరణీయ మగున్.

164. క. ఈమూఁడు తెఱంగులజను
[1]లామెయిఁ జూచినను నశుచు లై నను బాత్ర
శ్రీమహితుల నిజభృత్య
స్తోమము జీవనము నడపి చుమ్మీ యీగుల్.

165. క. అనిన విని ధర్మసుతుఁ డి
ట్లను శంతనుసుతునితోడ నఘకోటికి నె
ల్లను మూలము వనితల య
జ్ఞనములతెఱఁ గెఱుఁగఁ జెప్పు చాతుర్యనిధీ.

---

2. లాదరించి - ఒ. క. 3. తేజస్వియయ్యె - ఆ. ఈ; తేజ స్కుండు - ఒ. క. వ. 4. భూసురేంద్రులకు - కొన్నిప్రతులు; భూసురులకుం - వీ, శ. ష; భూవరులకుం - వా.

162. 1. జుట్టంబులు విందులు - ఉ. ఎ. ఔ. ఖ.

163. 1. పూజకర - ఐ. ఒ. క. ఖ. వ.

164. 1. లేమెయి జూచినను నశుచులేనియు-శ. ష.

నారదపంచచూడాసంవాదం బనునితిహాసము

సం. 13 - 38 - 1.

168. వ. అనుటయు నతం డతని కిట్లనియె నతివలు నీచెప్పినట్టివార దీనికి నారదపంచచూడాసంవాదం బనం బరఁగునితిహాసంబు గలదు వనితాస్వభావవిషయంబయి యుండు దాని నాకర్ణింపుము దేవమునివరుం డగునారదుం డెందునుం జరించుచుండి పంచచూడ యను నచ్చరలేమ నొక్కెడం గాంచి.

167. క. ఏ నొక్కటి యడిగెదఁ జెపు
మా నళినదళాక్షి యనుడు మాకొలఁదులప
లై క్కన సదుత్తర మిచ్చెద
నానతి యి మ్మ్రనియె నది ప్రియం [1]బెసఁగంగన్.

168. వ. [1]అనుటయు నతండు.

169. క. వనితాస్వభావ మిట్టిది
యని తెలియం జెవ్వు మనుడు నల్లనగుచు న
వ్వనిత తగునయ్య వనితకు
వనితలదుశ్చేష్టితములు వాక్రువ్వంగన్.

170. క. అనిన విని నిక్క మాడిన
విను తప్పించుకయు లేదు వివరింపు నిజం
బని మును వల్కిన నయ్యం
గన యతనికి నిట్టు లనియెఁ గౌరవముఖ్యా.

171. వ. స్త్రీస్వభావంబులు నీ వెఱుంగనియవి లేవైనను జెప్పెద నవధరింపుము

172. క. కులమును సమ్మాన్యతయును
గలిగి యొనిభార్య యై సగౌరవలీల
మెలఁగుచు వెలిఁ జరియించు
నలన వఁసినట్ల యే మనం గల దనఘా.

---

167. 1. బెసలారన్ - కొన్నిప్రతులు.

168. 1. అనుటయు నాదమహాముని యిట్లనియె - శ. ష; అనుటయు నతండు - వెక్కుప్రతులు; అనుటయు - వా. వీ.

173. వ. అని పల్క వెండియు.

174. సీ. యోషిజ్జనంబులు దోషంబులకు నెల్ల
మూలంబు వారల నేల చెప్ప
నడిగితి గానఁ గన్నంత నెవ్వెదవిను
పురుషులమేలిమి పొలఁతు లెఱుఁగ
రది గాక నిర్లజ్జలై కుత్సితుల భజి
యింతురు కదిసినయంతఁ జేసి
వర్జనీయులు లేరు వారల కెవ్వరు
దండభీతిన పాడి దప్పకునికి

ఆ. యగ్ని కాష్ఠముల మహోంబుధి యేఱుల
నంతకుండు భూతసంతతులను
వనజముఖులు పురుషులను దృప్తిఁబొందుట
గలుగదంధ్రు కోవిదులు మునీంద్ర.

175. క. కల దొకరహ్య[1]గోపన
మలఘుమతీ వినుము పురుషు నన్యుం గనినం
బొలఁతులకు నేమి నెప్పుదుఁ
గలుగుఁ బదనుతోడికళలు గామగృహమువన్.

176. వ. అని వెండియు.

177. క. కడుచుట కట్టుట పూయుట
తొడుగుటయును వివిధధనతతులు గూడుట యె
క్కుడు వేడ్కసేయఁ జాలవు
పడఁతికి బరపురుషుఁ గవయఁ బాఱుటవోలెన్.

178. వ. అని చెప్పిన విని నారదుండు నిజంబు పల్క తని పంచచూడ ననిపి నిజేచ్ఛం జనియె నని చెప్పిన విని ధర్మజుండు సుందరీజనంబులఁ గాచుతెఱం గెఱిం గింపవే యని యడిగిన నాపగాతనూజుం డతని కిట్లను వారు మయశంబరాది రాక్షసులమాయలం గడచినమతకంబులు గలిగి నిరూపింప రాక యుండుదు రదియునుంగాక వేఱొక్కవిశేషం బాకర్ణింపుము.

---

175. 1. దోషమమల - కొన్నిపతులు.

179. తే. తొల్లి నిర్దోషచి త్తత నెల్ల జనులు
[1]వలచినప్పుడ దేవశ్వవై భవంబు
నొందఁ జాలి యుండుదురు మాయోపయు క్తి
వనితలకు లేక సాధ్వులై యునికిఁ జేసి.

180. వ. దానికి దివిజు లసూయాగ్రస్తులై కమలయోనిం గానం జని నిజచి త్తప్రకా
రం బెఱింగించిన నతం డతివల మాయావతులం గావించి వారికిఁ గామం
బగ్గలంబుగాఁ జేసినం బురుషులు వారిచిక్కులం బడి రోషాదిదుర్గుణదూషితు
లగుటం జేసి విగతానుభావులై రి దేవతలును బ్రియం బంది రట్లు గావున.

181. క. వనితలు మాయావిను లై
యనిరూపితచి త్తవృ త్తి నంచితరతుం
బనుపడ కుండదు రైనను
వినినది కథ యొకటి నీకు [1]వినిపింతుఁ దగన్.

దేవశర్మ యనుమునివరుభార్య రుచియనుదానిచరిత్రము

సం. 13 - 40 - 1.

182. వ. దేవశర్మ యనుమునిభార్య రుచి యనునంగన సర్వాంగసుందరియై యుండుఁ
దదీయరూపాతియంబు దేవగంధర్వాదులకు[1]ను లోచనీయంబు.

183. క. అతఁ డొకనాఁ డొకయెడ కొక
క్రతువున కుపదర్శనంబు గావింపఁగఁ బో
వుతలంపు వుట్టి వికస
న్మతి యగుతనశిష్యు విపులనామకునిఁ దగన్.

184. వ. పిలిచి యేకాంతంబున నతని కిట్లనియె.

185. క. రుచి నెపుడు వేచితిరుగును
శచీవిభుఁడు దాని నెఱిఁగి సంరక్షణ మే

---

179. 1. వలసినప్పుడ - కొన్నిప్రతులు
181. 1. వినుపింతు - పెక్కుప్రతులు
182. 1. ననుభావనీయంబు - కొన్నిప్రతులు.

నుచితంబుగ నొనరింతు వి
కచకమలనిభాస్యఁ జేరఁ [1]గానఁ డతండున్.

188. తే. నాకుఁ గ్రతువు సేయింపఁ జనంగ వలసి
యున్నయది పర[1]దారసముత్సుకుండు
శ|కుఁ డటు గాన రుచికి రక్షావిధాన
మాచరింపుము నీవు దృఢావధాన.

187. క. అనిన విని యట్లు సేసెద
నని విపులుఁడు గురునితోడ నమ్రవిభుం డే
యనువునఁ జొచ్చునొకో పర
వనితాహరణమున కనియె వసుధాధీశా.

188. క. అనుటయు ననేకమాయలు
వొనరుపఁగా నేర్చు రూపములు వెక్కులు గై
కొనుఁ బఱిమృగాదిత్వము
లొనరఁగ నవి నియతి నరసి యుండఁగ వలయున్.

189. క. రుచిమీఁదం గన్నిడి యా
శచీవిభుఁడు దిరుగు విను మసంశయము సుమీ
యిచటికి నాతఁడు వచ్చుట
యచలిత[1]మతి నమ్మృగాక్షి నరయఁగ వలయున్.

190. క. అని యప్పగించి యాగం
బున కమ్మని సనియె నవ్విపులుఁడును జిత్తం
బున నవధానము దృఢముగ
వనితం గానికొని యుండె వసుధాధీశా.

191. వ. అట్లుండి యొక్క[1]యనువు విచారించుకొని.

---

185. 1. గానండతడున్ - శ. ష. కొన్నిప్రతులు.

186. 1. దారాసముత్సుకుండు - ఇ. ఐ. క. వ. శ వ.
(దారాసంగ్రహంబుధరణీశరతిపుత్ర) నన్నయ - సభాపర్వము.

189. 1. మతివైమృగాక్షి. - ఒ. క. వ.

191. 1. వెరవు, తెరగు - అనిపాఠములు.

192. క. ఆవేశించెద యోగ
ప్రావీణ్యంబున మునీంద్రుభార్యం దప్పే
యావిశ్రుతాత్మమనమున
కీవిజ్ఞానంబు దోఁచు నేవెఱు వేలా.

194. వ. అని వితర్కించి యమ్మునిచాతుర్యకారుణ్యంబు లూఁది శంక దక్కి యకొక్కమ్మ కింత నంత నాసీనుండై యుచితకథ లొక్కింతసేపు సెల్లించి యోగమాయాబలంబునం జేసి నడపుటయు.

194. ఆ. పవనుఁ డాకసమునఁ బరఁగువిధంబున
నమ్మృగాక్షితనువునందుఁ గలయ
విపులునాత్మ దగఁ బ్రవేశించె నవ్వధూ
రత్నమునకు నెఱుఁగ రాకయుండ.

195. వ. ఇట్లు ప్రవేశించి యయోగివరునాత్మ యన్నాతిచైతన్యంబు జడంబుగాఁ జేసికొని యుండె నట్టియెడం బురందరుం డతిసుందరం బగునాకారంబు దాల్చి యచ్చటికి వచ్చి వివులునిశరీరంబు సూచి నిద్రితునింగాఁ దలచుచు నున్మదుం డగుటంజేసి యొండు పరికింపక మునిపత్నిం జేర వచ్చి.

196. క. నీవు కతంబుగ నా దగు
భావంబును భావభవుఁడు వఱచుట యరయం
గావలదే యని పలికిన
భూవర యప్పాలఁతి మూఢబుద్ధిత్వమునన్.

197, క. సముచితముగఁ బ్రత్యుత్థా
నము సేయను దగినపలుకునకుఁ జొరఁగను నే
రమి నూక కున్ననుం దమ
కము పెంపున నతఁడు మటీయుఁ గమలాననతోన్.

198. క. ఏ నమ రేంద్రుఁడ నాదగు
మానమునుఁ [1]గామశిఖి గ్రాఁచె మానిని దడయం
గా నేల నన్నుఁ దగ స
మ్మానింపుము నీకు సిగ్గుమా టిం కేలా.

---

198. 1. గామాగ్ని గ్రాచె - ఆ. ఉ ఎ. ఐ. ఔ ఖ.

199. వ. అనుటయు న త్తన్వితనువున నున్న విపులుండు దనయోగమాయం జేసి
యవ్వనిత వాసవునితో నీకు నిందు రాఁ బని యేమి యని పలికి పరవళ
యగునట్లుగాఁ జేసినం జూచి యతండు వ్రీడాభయభరితచిత్తుం డయ్యె
నయ్యవసరంబున.

200. ఉ. అమ్మునిశిష్యుఁ డయ్యువిదయంగము వాసి నిజాంగవ ర్తియై
యమ్మరుదీశుతో మఱచి తా మును మూఁడినయబ్బగాంకిత
త్వ మ్మొకభంగి నీఁగు టిది దై వతసంయమి సేవనీయభా
వమ్మ గలట్టినీకుఁ దగవా యిసి[1]రో యని పల్కి వెండియున్.

201. తే. అవిజితేంద్రియబల కుత్సితాత్మ నీచ
యెట్లు పాపంబు దొడరుట కియ్యకొంటి
నాదుగురునికోపాగ్నిచే నీదుదేవ
గణవిభుత్వమహోన్నతి గ్రాఁగిపోదె.

202. వ. అనిన విని దివ్యబోధంబున విపులునిఁ యోగబలంబు తెఱం గెఱింగి వెలవెలం
బాఱునబ్బలవై రి నాలోకించి య త్తపోధ[1]నుండు.

203. క. ఏ నొల్లఁ గాక భస్మము
గా నిన్నుం జూతునే వికారీ యనుడుం
దా నెదురుపలుక కంత
ర్ధానము వెసఁ జేసె నతఁడు ధరణీనాథా.

204. వ. తదనంతరంబ విపులుండు రుచిం బ్రబుద్ధం జేసెఁ బదంపడి దేవశర్మ వచ్చిన
నాశిష్యోత్తముండు వినయాచారంబు నడిపి యేకాంతంబున నమ్మునితోడ.

205. తే. నాకపతి యిచ్చటికి వచ్చి నాకతమునఁ
జిక్కువడి మది భయమును సిగ్గు గదురఁ
జనియె ననవుడు నాతఁడు సంతసిల్లి
యభిమతం బగువర మిచ్చె నధిపవర్య.

---

200. 1. పొమ్మని - ఔ క. ఖ. స.

202. 1. నవర్యుండు, నసత్తముండు - అనిపాఠములు.

208. వ. ఇచ్చినం బ్రీతుండై యవ్విపులుండు విపులతపం బాచ[1]రించె దేవశర్మయు దేవేంద్రునివలనిశంక దక్కి సుఖం బుండె నొక్కనాఁ డయ్యాశ్రమంబు చక్కటిచదల దేవాంగన యోర్తు వోవ దానిచేతనుండి ప్రిఁతి భూరిపుష్ప దామంబు.

207. ఆ. దివ్యపరిమళంబు నవ్యవికాసంబు
నుల్లసిల్ల వచ్చి యుర్విఁ బడినఁ
గాంచి రుచి యుదీర్ణ కౌతుకచిత్తయై
దానిఁ బుచ్చికొనియె మానవేంద్ర.

208. ఆ. తదవ[1]సరంబున నంగాధీశ్వరుం డగుచిత్రరథుం డయ్యాశ్రమంబున కరుగు దెంచె నతనిదేవియు రుచియుఁ దోడంబుట్టువు లగుటంజేసి నిజగృహంబునం గలిగిన యుత్సవంబున కతండు రుచిసహితంబుగా దేవశర్మం బ్రార్థించి పిలి చినఁ జంపానగరంబున కరుగుచుండి రుచి గై సేసి యద్దివ్యకుసుమదామం బునం గేశకలాపంబలంకరించుకొనినం దత్సుగంధసమాచారంబు నడపి తదృగిని దదీయకుసుమపరిమళంబునకు నచ్చెరు వంది.

209. వ. ఇట్టిసౌరభంబు నెన్నఁడు నెఱుఁగ ని
ప్పువ్వు లెచటఁ గలిగెఁ బువ్వుఁ[1]బోఁడి
యనినఁ గలిగె నస్మదాశ్రమంబున నని
పలికి దేవశర్మపాలి కరిగి.

210. వ. రుచి యప్పువ్వులకుం దనచెలియలు వేడుకపడుట యెఱింగించిన నమ్మ హానుభావుండు విపులుని రావించి యత్తెఱంగు దేటపడం బలికి యిట్టికుసు మంబులు గొని రావలయు నని పలికిన నతం డప్పువ్వులు గనినచోటు రుచి నడిగి చెప్పించుకొని గురుప్రభావంబును నిజశక్తియు మాఁద యప్పని పూని చనియె దైవికం బయి యచ్చట నెప్పటిచందంబు పప్పదామం బున్నం బుచ్చికొని వచ్చునప్పు డొక్కయెడ నారీపురుషులొండుయుగళంబులు వట్టికొని చక్రభ్రమణభంగిఁ దిరుగుచుండి యొక క్షొక్షణగతి యొప్ప దని పలికి కాలుదొడరితి కడువేగ తిరిగి తని వివాదంబు పుట్టి యం దొకం

---

208. 1. రింపుచువర్తించె - కొన్నిప్రతులు.

208. 1. నంతరంబున - కొన్నిప్రతులు.

209. 1. బోణి - కొన్నిప్రతులు.

డేనట్లు సేసితినేనిం బరలోకంబున విపులునిచన్నగతికిం జనుదు నని శపథంబు
సేసిన నమ్మాట వినుచు వివులుం డట సనం జన మటీయు మార్గంబున
నార్వురు జూదం బాడుచుండ వాడైన నొకం డట్ల [1]యొట్టిడిన నప్పులుకు
నాకర్ణించి యత్తపోధనుండు చిత్తంబున విషాదంబు గదుర నేమిదోషంబు
సేసితినొకో యని విచారించి రుచిశరీరంబునందుఁ బ్రవేశించుట గురునకు
నెఱింగింపమి గా నోపునని తలంచుచు నరుగుదెంచి యక్కుసుమమాలిక
యొప్పించినం గైకొని యమ్మునివరుండు మఱఁదలి కొసంగి [2]సంతోషం
బొలయించెఁ దదనంతరంబ తమయంత నున్నయవసరంబున నగ్గురుం
డాశిష్యునితో నిట్లనియె.

211. క. తెరువున నొకమిథునము జూ
దరులను గనుఁగొంటి నీ వధర్మము నీయం
దరసి కనినవాడై పలి
కిరి వారల నెఱుఁగుదే యకిల్బిషచరితా.

212. తే నీవు రుచిఁగాచునప్పటినిపుణవృత్తి
నాకు నెఱిఁగింపకునికి యన్యాయముగఁ ద
లంచిరో కాక దానిఁ గల్మషము గాఁగ
నేను దలఁచిన శాప మీనెట్లు నీకు

213. వ, అప్పని [1]పాపంబు గాకుండ వరం బిచ్చితి నది మఱవు మమ్మిథునం బహో
రాత్రంబు లయ్యార్వురు ఋతువు లని పలికిన గురునిబోధంబునకు నాశ్చ
ర్యంబును ప్రసాదంబునకుఁ బ్రమోదంబునుం బొందుశిష్యునితో నతండు
వెండియు.

214. తే. దినము రాత్రియు ఋతువులు మనుజుచేయు
సుకృతమును దుష్కృతంబును జూచు చుండు
గాని యెంతరహస్యపుఁ గార్య మైన
నొరు లెఱుంగరు నన్నని యునికి [1]మోస.

---

210. 1. సుడివిస - ఎ. వీ. శ. ష ;యొడ్డాడిన. యొడ్డిన - అనిపాఠములు.
2. సంతసంబొనర్చె శ. ష.

213. 1. దోషంబు - ఏ. శ. ష.

214. 1. దగదు - ల. వీ. ష.

215. వ. అని మఱియును.

216. క. స్త్రీరత్న సూత్ను మి వ
శ్లేషాపునన్నై న వంశహీనత మమ్మ్రుం
జేరక యుండం దగఁ బరి
హారము సేసి తది యేల యవగుణ మయ్యెన్.

217. వ. దానితెఱంగు నాకెఱింగింప కున్న నేమి యనుపలుకు వలికి దేవశర్మ విపులు నుల్లం [1]బూఱడిల్లం జేసె నవ్వధూవరులను విపులుండును బుణ్య లోకంబులు వడసిరి పాండవాగ్రజా తెఱవలతెఱం గెఱింగించితి వారి రక్షించుటయు ని ట్లరిదిపై యుండు నని చెప్పి భీష్ముండు.

218. క. పలువురు క్రీడింతురు భూ
వలయాధిప యరయ మంచివారును గల ర
క్కు లధర్మ[1]వతులకతమున
నిల[2]నిరపాయత్వ మొంది యెసకం బెసఁగున్.

219. క. స్త్రీపాతివ్రత్యము గలిగిన
నాతి యనఁగ దైవ మన జనస్తుత వేఱే
యాతతధర్మార్థసుఖ
ఖ్యాతులు సదాభార్యవలనఁ గాదే కలుగున్.

-: భీష్ముఁడు ధర్మజునకు గాంధర్వాదివివాహంబులతెఱఁ గెఱింగించుట :-

సం. 13-14-1

220. వ. అనిన విని యజ్జనపతి జాహ్నవీనందనుతోఁ గన్యావరణప్రకారంబు విచారణీయం బైనకృత్యంబు దానితెఱం గెఱింగింపవే యనుటయు నతం డతని కిట్లనియె.

221. క. కులమును శీలము విద్యయుఁ
గలవానిం బిలిచి ప్రీతిఁ గన్నియ నీఁగా

---

217. 1. బుల్లసిల్లంజేసె - ఒ. క. వ.

218. 1. సరుల - కొన్నిప్రతులు 2. యనపాయత్వమొంది - ఒ. క

వలంకు నుదక[1]ప్రదానా
కలితంబుగ [2]బ్రాహ్మకర్మగతి యిది యధిపా.

222. ఆ. ఛా త్రిమంద్రు బుధులు గన్య పురుషుఁగోర
నతఁడుఁ గన్యమీఁద నాసనేయ
నచల మగుపరస్పరానురాగము గని
ప్రమద మెసఁగఁ జేయుపరిణయంబు.

223. క. కన్ను మనంబును దనిసినఁ
గన్నియ యెవ్వానిఁ గోరు గాంధర్వం బా
యన్ను నతని కిచ్చుట వెల
వన్నుట యాసురము సూవె పౌరవముఖ్యా.

224. క. బలిమి మెయి వరుఁడు గన్నెకుఁ
గలవారిం బొడిచి కరము క్రౌర్యంబున న
ప్పాలఁతుక దుఃఖింపగఁ వా
రలు వొగులఁగఁ దెచ్చికొనుట రాక్షసము నృపా.

225. వ. ఇట్లు చెప్పంబడునట్టి.

226. ఆ. అయిదుదెఱఁగులందు నారయ మూఁడువి
ధములు ధర్మకృతులు ధర్మపుత
యాసురంబు రాక్షసాహ్వాయంబును ధర్మ
దూరసంవిధాన దూషితములు.

227. తే. మాతృపితృహీన యైనను భ్రాతృరహిత
భావ మొందిన నబ్బాల పరిణయార్థ
వరణమున కర్హ గా దని కురుకులాగ్ర
గణ్య చెపుదురు పరిణయకల్పవిదులు.

228. ఆ. ఆత్మజాతియందు నవులజాతులు రెంటఁ
బ్రగమవివాహ మొప్పు బ్రాహ్మణునకు
ననఘ శూద్ర[1]వనితయందు నాతని కప
త్యంబు గలిమి పాప మనియుఁ గలదు.

---

221. 1. ప్రధారాకలితంబుగా - శ. ష. కొన్నిప్రతులు. 2. బ్రాహ్మ్య - ల. శ. ష. కొన్ని ప్రతులు.

228. 1. సతివలన నాతనికినప - వెక్కుప్రతులు.

229. తే. రాజునకు రాజవంశజరమణియైన
వెనుక వైశ్య వరించుట విహితవిధము
వైశ్యునకు శూద్రునకుఁ దమవంశమువలన
పరిణయంబు గాఁ దగు [1]నరపాలవర్య.

230. వ. రాజునకు వైశ్యునకును శూద్రకన్యావరణంబు సేయుటయును గలిగియుండు నని చెప్పిన విని యక్కొంతెయాగ్రజుండు శాంతనవుతో బ్రాహ్మణునకు శూద్రజాతియందు భార్యాపరిగ్రహంబు సేయం దగు నని విందు నతనికి భార్యలు మువ్వు రని నిర్దేశించితి రది యెట్లొకో యనుటయు నతం డమ్మహీపతి కిట్లనియె.

231. ఆ. అనఘ విషమ మైనయట్టికార్యంబు వా
టిలినఁ జూచి పెద్ద వలచియైన
లోభమునను శూద్రఁ దా భార్యఁ గాఁ గొను
విప్రుఁ డధికపాపవృత్తిగామి.

232. వ. అవ్విధంబు నొక్కొక్కయెడం గల్గి దూష్యంబు గాక చెల్లు నని చెప్పి వెండియు.

233. క. ధరణీసురగాజవణి
క్తరణులకను విప్రువలనఁ గల్గినతనయుల్
కురునాథా ద్విజు లనఁగాఁ
బరఁగుదు రది లేదు శూద్రభామ[1]సుతులకున్.

234. వ. అనవుడు ధర్మపుత్త్రుండు భూసురునివలన నాలుగుజాతుల[1]నాతులకును బ్రసూతులై నసుతులకును నతనిధనంబునందు భాగం బెట్లుండు నని యడిగిన.

235. సీ. విను జనమేజయమనుజేంద్ర యమ్మేది
నీశ్వరుతో భీష్ముఁ డిట్టు లనియె
బ్రాహ్మణునర్థంబు పదిపాళ్లుగాఁ జేయ
నాలుగు [1]బ్రాహ్మణినందనుండు

---

229. 1. నండు పరమమునులు-శ. ష.
233. 1. సుతుకున్-కొన్నిప్రతులు.
234. 1. కాంతులకును - కొన్నిప్రతులు.
235. 1. బ్రాహ్మణీనంద - ఎ వీ. ష. సూ

ఱత్రియాత్మజుఁడు భాగములు మూఁడును వైశ్య
తనయుండు రెండు శూద్రాతనూజుఁ
డొకపాలు గొనుటకు నొడయులు తుదివాఁడు
[2]వలఁచి పెట్టఁగఁ గొనువాఁడు గాని

ఆ. తండ్రితోడఁ ద్రివిధతనయులతోడను
దనదుభాగమునకుఁ బెనఁగి కొనఁగఁ
దగదు వారలకును దగదు నిర్ధయతఁ ద
ద్ధనమభాగ మిక తార కుడువ.

238. వ. అనిన విని పాండవాగ్రజుండు దక్కినవర్ణంబులవారిధనంబు లెట్లుగాఁగల యవి సెప్పు మనుటయు ననిమిషనదీనందనుం డతని కిట్లనియె.

237. సీ. ఱత్రియుధనము భాగము లెనిమిది సేయ
భూపాలవైశ్యుల పుత్రికలకు
శూద్రపుత్రికకును సుతులై నయట్టివా
రోలి నాలుగు మూఁడు నొక్కటియును
గొనువారు [1]పాళ్లులు కురుముఖ్య వైశ్యుని
సొమ్మున వైశ్యకు సూనుఁడైన
యతఁడు నాలుగును శూద్రాత్మజుఁ డొకటియుఁ
గాఁగ నైదుగ నంశకములుగొండ్రు

ఆ. పెనఁగి కొనఁగఁ దగమి విను శూద్రకొడుకున
కెందుఁ గలదు వాని కీక కుడువఁ
గామియును సమంబ యేనిజాతులవారి
కయిన నిట్లు దెలియు మంశకృతులు.

238. తే. ఆలు నిజజాతియందు శూద్రాలి కెల్ల
సమములఁ బంచికొండ్రు భాగముల శూద్ర
తనయు లెందఱు గల్గినఁ ద్రిధనము
ధర్మసంగ్రహతత్పర ధర్మతనయ.

---

2. పంచివెట్టగ - టీ. ఐ. జౌ. ఖ. శ.

237. 1. పాళ్ళుగాకురు - కొన్నిప్రతులు.

239. వ. అని నిర్దేశించి వెండియు.

240. క. విను హవ్యకవ్యములు మ
జ్జనభోజనములును విప్రజాతివనిత దాఁ
బనిసేయ నడపునది య
ప్పనులకుఁ బెఱసతులు గామి బ్రాహ్మణుఁడు నృపా.

-: భీష్ముఁడు ధర్మజున కౌరసాదిపుత్ర్తభేదంబు తెఱంగు సెప్పుట :-

సం 13_49_1

241 వ. అనిన విని యుధిష్ఠిరుండు.

242. క. కొడుకులు ఙహువిధు [1]లని యె
ప్పుడు విందును వారితెఱఁగు పురుషవరా యే
ర్పడఁ జెప్పవలయు నాకని
యడిగిన గాంగేయుఁ డిట్టు లను నాతనితోన్.

243. తే. పరమసంస్కృత యగునాత్మ భార్యయందు
ధర్మవిధిఁ గలిగించిన తనయుఁ డనఁగఁ
దాన యౌరసుఁ డనునభిధాన మొప్పఁ
బరఁగు నుత్తముఁ డాతఁడు ప్రథముఁ డధిప.

244. తే. తగినవరునకు నిచ్చిన తనదుదుహితఁ
గనినపుత్రు నయ్వురువ్వరు వినఁగ నియ్య
కొనఁగ వీఁడు నాకొడుకనఁ గొడుకు వాని
పేరు పుత్రికాపుత్రుండు పౌరవేంద్ర.

245. తే. ధర్మపథమునఁ బనిచినఁ దనదుపత్ని
యర్హపురుషసంగతిఁ గన్నయాత్మజుండు
క్షేత్రజుం డనఁగా నిజపుత్రభావ
మొందు ధర్మప్రపంచాభినందితాత్మ.

246. క. జననీజనకు లుదకదా
ననిరూఢము గాఁగ నిచ్చినం బడసినను

---

242. 1. లగుటెప్పుడు - ఉ. ఊ. ఐ. ఒ. గ. కొన్నిప్రతులు.

దను పేరు [1]దత్రిముం డని
మునిజనములు సెప్పుదురు విమోహావిదూరా.

247. ఆ. తల్లిఁ దండ్రిఁ బాసి తనయంత నెచ్చట
నేనిఁ దిరుగునట్టివానిఁ జూచి
యాత్మసదృశుఁ డైనయాత్మజుఁ జేకొ
నంగఁ గృత్రిముం డనంగఁ బరఁగు.

248. తే. ఎవ్వనికిఁ బుట్టెనేనియు నెఱుఁగకుండ
నొక్కనికిఁ బరభార్యయం దుదయమైన
సూనుఁ డాభార్యగలవానిసుతుఁడు వాని
పేరు గూఢజుఁ డన[1]బడుఁ గౌరవేంద్ర.

249. క. విను తల్లిదండ్రు లొల్లక
తనయుని విడిచిన నొరుండు దనకుఁ దనయుఁ గాఁ
గొని నెమ్మి నడప నపవి
ద్ధనాముఁ డగు వాఁడు విమలధర్మప్రవణా.

250. ఆ. పెండ్లి గాక మున్నపితృగృహంబునఁ గన్య
సూనుఁ గనిన వినుము దానిఁ జేసి
కొనినయతని కతఁడుగొడు కగుఁ గానీన
నామకమునఁ బరఁగు నరవరేణ్య.

251. క. విను గర్భిణి యగు నెఱుఁగక
యును నెఱిఁగియుఁ బెండ్లియైన నుదయించిననం
దనుఁ డావరునకుఁ గొడు కగు
జననాథ [1]సహోధుఁ డనఁగఁజను నండ్రు బుధుల్.

252. తే. విభునిఁ దాను దొఱంగిన వెఱఁది విభుఁడు
విడిచి నట్టిసుమధ్యమ విధవ యతఁ

---

246. 1. దత్తకుండని - చ. వ. శ. ష. స. కొన్నిప్రతులు. దత్రిముడు అనగా "మాతా పితా వాదద్యాతాంయమద్భిః పుత్రమూపదిసదృశంప్రీతిసం యుక్తం సజ్ఞేయోదత్రిమః" మను స్మృతి(చూ. ఆశ్వేనిఘంటువు)

248. 1. దగు,జను - అనిపాఠములు.

251. 1. సహేతుడఁన - శ

తాత్వదశ నెవ్వనికిగనఁ దనయుఁ డాతఁ
డతనికొడుకు పౌనర్భవుం డనఁగఁ బరఁగు.

253. క. జననీజనకులు లేకు
న్నను వాకలు దన్ను విడచినం దాన తనుఁ
దనయుఁడుగ నొరుల కిచ్చిన
ననఘా యాతండు సను స్వయందత్తుఁ డనన్.

254. ఆ. తల్లిదండ్రు లమ్మఁ దనయుఁగా నొక్కరుఁ
డాత్మసదృశజన్మఁడై నవాని
విలిచికొనినఁ బాండ[1] వేయమహా త్తర
యక్కుమారుఁ గ్రీతుఁ డండ్రు బుధులు.

255. క. అని భీష్ముఁడు వెండియు ని
ట్లను నాపన్నిరువురను ధరాధిప యోగ్య
త్వనిరూఢ లెల్లకర్మం
బున కౌరసుఁడందులోన ముఖ్యుం డరయన్.

256. ఉ. వానిన పోలు నండ్రు బుధవర్యులు కౌరవనాథ పుత్రికా
సూనుఁ దక్కునీ వినినసూనులు యోగ్యత గాంతు రుత్తమం
బై నకులద్వయంబును సమాగత మై విధి వత్ర్పయోగతా
నూనత గల్గినేని నిగమోదితకర్మకలాపయుక్తికిన్.

—: చ్యవన నహుష సంవాదం బనునితిహాసము :—

సం. 13.50-1

257. వ. అనిన విని ధర్మజుండు [1]సంవాసంబునను దర్శనంబునను బుట్టెడిస్నేహంబు లెట్టిని వానిని గోవులమాహాత్మ్యంబును నెఱుంగ వలతుం జెప్పవే యని యడిగిన నప్పుడమిజేనికి భీష్మం డిట్లనియె.

258. సీ. చ్యవనుని నహుషుని సంవాద మితిహాస
మై చెల్లు జగమున ననఘ నీకుఁ

---

254. 1. వేయాగ్రసంజాత - వీ శ. ష.

257. 1. సహవాసంబునను - పెక్కుప్రతులు.

దానిఁ జెప్పెద విను దాన నీయడిగిన
యర్థముల్ దెలియు మహాత్మఁ డైన
భార్గవచ్యవనుండు భాగీరథీయము
నలు [1]గూడినెడ కేఁగి యఘనిష్ఠఁ
గ్రుంకి సుస్థిరుఁ డయి కూర్చుండి యతులస
మాధిపతుం డయి మత్స్యకులము
ఆ. దనదు చుట్టు మెలఁగఁ దనవునఁ జెందంగ
మూఁకొనఁగఁ గృపయు ముదముఁ గదుర
భావవృత్తితోడఁ బం[2]డెండువర్ష ము
లుండె నట్టు లుండ నొక్కనాఁడు.

269. క. జాలముల వలల నచ్చటి
మీలఁ దిరుగుచుండి యయ్యమేయోగ్రతప
శ్శీలునిఁ గూడఁగఁ దిగిచి భ
యాలోలమానస్కు లగుచు నమ్మునిపతిన్.

260. ఆ. [1]చాఁగి [2]మొక్కి తప్పు[2]సేఁపు మెఱుంగమి
నింత పుట్టె సంయమీంద్ర మమ్మఁ
బరమకరుణఁ జూచి పనుపుము దీనికి
నేమి సేయువార మింక ననుడు.

261. క. జలచరములపై నర్మిలి
గలిగెడుమదిఁ దాల్చి చేర్చి కారుణ్యము బో
యలమీఁద నించుకేనియు
నలుక వొడము నీక యుండె నతఁ డవిక్రియుఁడై.

262. వ. ఏటిదరికిం దిగువంబడినమీలదెఱ వారికిఁ జూపి వారితోడ.

262. తే. వీనితోడిసంవాసంబు మానసమునఁ
జాల నర్మిలిఁ జెనిచె నిమ్మీలతోడఁ
గూడఁ బ్రాణంబు విడచుట గూడదంచ్రై
జనులు గావున నటు సేయుఁ డనఘులారా.

---

258. 1. గూడనెడ - శ. ష. వెక్కుప్రతులు.

260. 1. సాగిమ్రొక్కి - శ.ష. వెక్కుప్రరులు. 2. సైరింపు మెరుగము - కొన్నిప్రతులు.

264. వ. తగినతెఱంగు సెప్పెద వినుండు.

265. క. ఇమ్మిలను నన్నను మీ
రమ్మిగొనుఁడు సేయువెలల కనుటయుఁ గడుళీ
ఘ్రమ్మున నహుషుకడకుఁ జని
యమ్మునిఁ తెఱఁ గెల్ల జెప్పి రలుకుచు బోయల్.

266. వ చెప్పిన భయంబును సంభ్రమంబును బెనంగొన నమ్మనుజపతి మంత్రి పురో హితసహితంబుగా నప్పగమునిపాలికిం జనుదెంచి సాష్టాంగదండప్రణా మంబు సేసి బోయలు సేసినయపరాధంబు నేమిభంగి నీఁగువాఁడ ననివిన్న వించిన నద్దయాళుం డిట్లనియె.

267. క. బోయలు నిజకులధర్మము
సేయుట యపరాధ మగునె చెప్పెద విను వీ
రాయాపడిరి వీరికి
నాయెడలికిఁ దగినవెల జనస్తుత యీవే.

268. క. అనుటయు మునివరుమనమునఁ
గినుకొక యొకింతయును లేమికిం బ్రీతుం డై
జనపతి గిరాతులకు నిం
డని పనిచెను వేయుమూడ లాత్మసచివులన్.

269 వ. పనిచిన యప్పాలకులు విని యమ్మని యమ్మనుజవిభునితోఁ దగ వెఱఁగి యిత్తుగా కనవుడు నప్పుడమిఱే డు పదివేలు సెప్పిన నప్పరమసంయమి యప్పటిమాటయ యాఁపిన నారాజు లతి యుగ్గడించె దానికిం దపస్వి ముంద టిపలుక పలికిన నతండు కోటి యిమ్మనియె నమ్మాటకు నమ్మహాత్ముండు.

270. క. తలవిరి వెలదగఁగ బో
యల కీ పలదయ్య యనిన నన్నరపతి వా
రల కిల సగ మిచ్చెద నని
పలికిన నప్పాలకు ద్రోపు వడ ముని వల్కెన్.

---

263. 1. కొకయించుకయు - కొన్నిప్రతులు. 2 వేయిమూద - ల. సూ.

269. 1. యిండనియె - అ. ఈ. ఉ. ఐ. ఔ. ల.

270. 1. తలచివెస - వ

271. ఆ. రాజు దనదుసకలరాజ్యంబు బోయల
కిత్తు ననుఁడు నమ్మునీశ్వరుండు
నీవు మంత్రివరులు నెయ్యురుఁ దలపోసి
యుచితమైన మూల్య మొసఁగు మనియె.

272. వ. అనిన విని విషాదంబుతో నహుషుం డవులం జని సచివులుం దానును నింక నేమి సేయు[1]వాఁడ నని చింతిల్లుచున్న సమయంబున నయ్యెడకు గవిజాతుం డనుసంయమి సనుదెంచి వారలతో మీరు చింత విడువుఁ డే నిమ్మునిపతి మూల్యంబు నిశ్చయించెద ననుటయు నయ్యవనీవిభుం డప్పరివారం బింత టితో నాపత్పయోధి మునుంగ కుండునట్లుగా నన్నుం గావ వే యనుపలుకు వలికిన నతం డతని కిట్లనియె.

273. తే. గోవునకు బ్రాహ్మణులకును గుల మొకండ
కమలజుఁడు రెండుదెఱఁగులు గా నొనర్చె
హావికిఁ బూర్వంబు గారణ మఖిలమంత్ర
ముల కధిష్ఠాన మపరంబు భూపవర్య.

274. క. వివిధాగమాశ్రయం బగు
నవనీదేవునకు మూల్యమని వాక్రుచ్చన్
శివునకును [1]గాదు ధరణీ
ధవ గోవును నట్టిదగుటఁ దగునది యొసఁగన్.

275, తే. అనినఁ బ్రియ మంది నృపతి సంయమిసమీప
మునకు వచ్చి మహాభాగ వనుఁ గృపార్ద్ర
దృష్టిఁ జూడుము భవదీయదేహమునకు
నింతవెల యన వచ్చునే [1]యేరికైన.

276. క. మునినాథ గోవు నిచ్చెద
ననవుడు వికచముఖుఁడగుచు ననుగుణమూల్యం
బున సంప్రీతిం బొందితి
నని భృగుకులముఖ్యుఁ డిట్టులను నహుషునితోన్.

---

272. 1. వారమని - శ. ష. కొన్నిప్రతులు.
274. 1. రాదు - శ. ష. వెకుఁప్రతులు.
275. 1. యెవ్వరికిని - కొన్నిప్రతులు.

277. క. గో వగ్నిమయ మమృతమయ
మో వసుధాధీశ వినుము హోమవిధాన
శ్రీ వాహిని [1]నిచ్చెన త్రిద
శా వాసంబునకుఁ బూజ్య మమరుల కైనన్.

278. చ. అని యిటు లేర్పడం బలికి యాతలఁ పెంతయు మేలు గోవు ని
మ్మనఘచరిత్ర యన్న విభుఁ డట్టుల చేసిన బోయ లప్డు నె
మ్మనములు మోద మంద గరిమంబున భార్గవ ఁజేరి మమ్మఁ గ
న్గొనినది యాదిగాఁ గరుణ గూ రెద వొక్కటి విన్నవింతుమే.

279. క. అని ప్రీతిఁ బలికి యమ్మని
యనుజ్ఞఁ గొని మమ్మఁ గావు మక్కటికమునం
గొన వయ్య గోవు మాచే
నన విని మొగమాట మనము నార్ద్రితఁ బెనుపన్.

280. తే. వేఁడి[1]కొనినట్టికృపణుపై వాఁడిచూడ్కి
యరయ నాశీవిషము చూపునట్ల కాన
చేయఁ బ్రార్థనా[2]భంగంబు మియభీష్ట
మాచరించెద నని గోవు నతఁడు గొనియె.

281. వ. కొని యంత నిటువక.

282. తే. దర్శనప్రీతి వారిపైఁ దగుల మీల
వలని యర్మిలి మనము[1]న దళముకొనఁగ
మీరు మీలును సమ్మోద మార దివికి
నేఁగుఁ డని పల్కి భావుగ్గండెల్ల వినఁగ.

283. వ. పలికిన దక్షణంబ.

284. తే. మీనములు[1]ఁ దారుఁ దనువులతోన నెగసి
నాకలోకంబునకుఁ బోవ నహుషన్యపతి

---

277. 1. నిచ్చినద్రిదశ - వ. శ. ష. కొన్నిప్రతులు.
280. 1. కాననిక్పణుపై - అ. ఇ. ఈ. క. గ. శ. కొన్నిప్రతులు. 2. భావంబు - శ. ష.
282. 1. నందలమ కొనగ - వీ. శ. ష. వెక్కుప్రతులు.
284. 1. లువారుదనువుల - కొన్నిప్రతులు.

సపరివారంబుఁ గాఁగ నాశ్చర్యపూర
మగ్నమానసుఁ డయి యుండె మానవేంద్ర.

285. వ. అప్పుడు.

286. క. చ్యవనుఁడు గవిజాతుఁడు న
య్యవనీశ్వరుఁ బిల్చి వరము లడుగుము రెండీఁ
దివిరితి మనుఁడు నతఁడు మీ
యవిరళసం[1]ప్రీతికంబె నర్థము గలదే.

287. తే. అనిన విని యగ్గలంబై న యాదరమున
వారు ధర్మపరత్వంబు వాసవాభ
వైభవము [1]నయ్యెడుమ నీకు వంశపావ
నాత్మ యనుచు నంతర్హితులై రి వత్స.

288. క. మది నద్భుతంబుఁ బ్రమదముఁ
బొదఁగ నమ్మునులమహిమఁ బొగడుచుఁ జనియెం
దదనంతరంబ పతి నిజ
సదనమునకు నెల్ల జనులు సమ్మద మందన్.

289. వ. అని చెప్పి భీష్ముండు.

290. క. వినిపించితి సంవాసం
బున ధర్మనమునను జిత్తమున నధికస్నే
హనిరూఢి గల్గటయు గో
వునందుఁ గలగౌరవముఁ జెవుల కిం పెసఁగఁ.

—: వ్యాసన ఋషిక సంవాదం బనునితిహాసము :—

సం. 13 - 12 - 1

291. వ. అనిన విని యక్కురువంశవర్యుం డాధర్మధుర్యునితో నాకు నొక్కటి వినుటకుం గుతూహలం బెప్పుడుం గల్గి యుండు నుగా [1]బ్రాహ్మనిధి యైన

---

286. 1. ప్రియముకందెనన్యమొకలదే - స; ప్రియముకందెనర్థముకలదే - అ. ఈ. ఉ. ఓ.ల.

287. 1. నయ్యెద (ము) మనీకు - ఊ ఓ. ల. కొన్నిప్రతులు.

291. 1. బ్రహ్మనిధియైన - పెక్కుప్రతులు.

భార్గవాన్వయంబునం జిత్రతర[2]క్షా త్రచరిత్రుం డగుపరశురాముండు జని
యించుటయు ను త్తమక్షత్రియత్వమహోష్మలం బై నకుశికకులంబునం
బరమబ్రాహ్మణ్యవిశ్రుతుం డై నవిశ్వామిత్రుం డుదయించుటయును నది
యెట్లొకో యనుచుండుదుఁ దొల్లియుఁ గొంత వింటి నిస్సంశయంబు గాదు
మహాత్మ మదీయచిత్తాయ త్తంబుగా న త్తెఱం గెఱింగింపవే యనుటయు
నయ్యనిమిషనదీనందనుండు గుంతీనందనాగ్రజుతోడం జ్యవనకుశికసంవాదం
బనుసితిహాసంబు వినుము దాన భవత్సంశయంబు వాయుఁ జ్యవనుండు నిజ
వంశంబునకుం గుశికకులంబు గారణంబుగా సంకరంబు గలుగఁ గలయది
యని యెఱింగి యక్కుశికకులంబునకు నుత్పాతం బాపాదింపం గోరి కుశిక
భూపాలుపాలికిం జనిన నతండు.

292. క. భార్యాసహితముగా న
య్యార్యవరుని కనుగుణంపుటర్చన విధివ
[1]చ్చర్యాపూర్వముగ వినయ
ధుర్యత వెలయంగఁ జేసె దోహాల [2]మమరన్.

293. క. పూజితునిఁ జేసి యతనికి
రాజవరుం డిట్టు లనియె రాజ్యవిభుత్వ
భ్రాజిష్ణుఁడవై భృత్యుని
యోజను ననుఁ నడిపి యేలు మిర్వి మునీంద్రా.

294. క. ఏమును భార్యయు బంధులు
నానా[1]జనసహితముగ సనాథతఁ గని య
ల్లెనం బెంపుం బొరయం
గా నీకుఁ బ్రమోద మొందఁ గైకొను మమ్మున్.

295. చ. అన విని యమ్మునిప్రవరుఁ డాతని కిట్లను రాజ్యకాంక్ష నా
మనమున లేదు సద్వ్రితము మానితవృత్తిఁ జరించువాఁడ నై
జనవర వచ్చినాఁడఁ బరి[1]చారము నీవును నీపురోహితుం
గొనకొని చేయఁగా వలయుఁ గోరిక యింతియ తీర్పు మోపినన్.

---

2 క్షత్రమహిమాచరితుండగు - జల. శ. ష.కొన్ని ప్రతులు.

292. 1. ర్చ్యాపూర్వముగ - ఓ. ఓ. చ. ల. 2. మలరన్ - కొన్నిప్రతులు.

294. 1 ధన, విధ -అనిపాఠములు.

295. 1. చర్యలు - అ. ఈ.

296. వ. అనిన విని యాదంపతులు [1]ముదమ్మునం బొదలి యట్లు చేయువార మనిరి తదనంతరంబ.

297. క. అమ్మునిన భ్యంతరసద
నమ్మునకుం గొని విభుండు నాతియుఁ దానున్
సమ్మోదమ్మునఁ జని హ్యా
ద్యమ్మగునొకచోటు సూపి యాతనితోడన్.

298. ఆ. అనఘ యిచట నుండు మని పల్క మృదులత
ల్పంబు నంచితాసనంబు నచటఁ
బెట్టఁ బనిచి యేము ప్రీతి నొనర్చెద
మిష్టభంగిఁ బనుపుఁ డెన్ది యైన.

299. వ. అనియె నంత నినుం డపరిగిరి [1]గడచనినం గాలోచితకృత్యంబు లాచరించి యమ్మహాత్ముం డాహారం బడిగిన నమ్మహీపతి మహితభోజనంబున నతనిం దృప్తునిం గావించిన.

300. ఆ. అతఁడు సెజ్జఁ జేరి యధిపుతో నియ్యెడ
నిద్రవోదు నేను నృపవరేణ్య
మీరు నిదుర దక్కి మెలపున నాచర
ణంబు లొత్తు చునికి నాకుఁ బ్రియము.

301. క. ఏ నై మేల్కనునంతకుఁ
భూనాయకవర్య నన్ను బోధింపకుఁ డీ
మానినియు నీవు నని ని
ద్రానిరతుం డయ్యె వారుఁ దద్దయుభక్తిన్.

302. తే. కుడుపు నిదురయు వర్జించి యడుగు లొత్తు
చుండి రమ్మునివల్లభుఁ డొక్కప్రక్క
నచలగాత్రుఁ డై నిద్రింప నద్భుతముగ
దినము లిరువదియొక్కటి సనియె నధిప.

---

296. 1. ముదంబునం - పెక్కుప్రతులు.

299. 1. గడచినం - కొన్నిప్రతులు.

303. వ. ఇరువదిరెండవనాఁ డమ్మునివరుండు దనయంతన మేల్కొని.

304. క. ఇలు వెడలిపోయె నేమియుఁ
బలుకక యాదంపతులును బరమశ్రాంతా
త్ములగుచు వెనుకన చనిర
క్కులపతి యించుకయు సరకు గొనఁ డవ్విధమున్.

305. ఆ. అట్లు వారివలన నాదరకహితుఁడై
పురవరంబు వెడలి పోయి పోయి
యతఁడు సూడఁజూడ నంతశ్శ్రాంతుం[1]డై నఁ
బతియుఁ సతియు మూర్ఛపాలువడిరి.

306. క. కొంతవడిఁ దెప్పటి[1]యెద
నెంతయు వగ నూనఁ బురికి నేతెంచి గృహా
భ్యంతరము సొచ్చి కని ర
య్యింతియును విభుండు సమ్మునీశ్వరు నెజ్జన్.

307. వ. మును నిద్రించుప్రక్క దక్క యొందుప్రక్క నిద్రించుభార్గవు నట్లు గాంచి సంతోషించి పరిశ్రాంతి [1]దిగఁ ద్రావి యెప్పటిచొప్పున నడుగు లొత్తుచుండ మఱియు దినంబు లిరువదియొక్కటి సనినం బ్రబుద్ధుండై.

308. సీ. అతఁడు తైలాభ్యంగ మడిగినఁ బతి
కమ్మనూనియ దెప్పించి మేను శికము
నభ్యక్తములు సేయ నమ్మని సెడ నాడి
యంతశ్శ్రాంతుం డయ్యె నపఘటికఁ
దోఁచి వికారంబు దొడరక యున్న
రాజును దేవులను గని సుముఖుఁడగుచు
నాచరితస్నానుఁ డగుటయు వారు
మహోష్ణ బులగు శివాన్నపాన

---

305. 1. డమ్మె - కొన్నిప్రతులు

306. 1. యొదలెంతయు - ఇ. ఈ. ఏ. ఐ; యెపలెంతయు - శ. ష.

307. 1 డిగ్గద్రావి - కొన్నిప్రతులు.

ఆ. ములు ఘటించి కుడువఁ బిలిచినఁ జని వాని
నెల్లఁ గాంచి యొక్కఁ డేనిఁ బోయె
వార [1]లడలు గదుర నూర్ధక యుండి రా
పగలు రేయుఁ గురున్నృపాలవర్య.

309. వ. ఆభృగువంశవరుండు

310. సీ. వేగినఁ బొడసూపి వేగంబ యరదంబు
వన్నింపు నీవు నీశామినియు వ
హింపఁగా రథికత యెసఁగఁ గాంచనరత్న
గోహయముల యాచకులకు నిచ్చు
చును జనవలయు నాకనుడు భూపతి తేరు
సమకట్టి దాపట[1]ఁ జామ దాను
వలపటఁ బూని యావస్తువు లెల్లను
గొని వచ్చి యీ మంత్రి జనులఁ బనుప

తే. నెక్కి వారల నాసంయమీశ్వరుండు
నిశితతర మగు మునికోల నెత్తు [2]రొలుక
మోపుచును దీనకోటికి నాపదార్థ
చయము నెడ నెడ నొసఁగుచుఁ జనుచునుండె.

311. వ. నెక్కుదినంబు లాహారనిద్రలు [1]లేమి డప్పిఁదూలు నమ్మహీపాలు నమ్మ
హిషి నమ్మని ములకోలపోట్ల నట్లు పూచినమోదువులచందంబు నొం
దింపఁ జూచి జనంబు లల్లన తమలోన నిట్టితపోమహిమయుం గలదేయిది
యన్యాయ్యం బని యలుగను దగవు వలుకను దేఱిచూడను రా దయ్యెడు
నీదంపతుల ధీరత్వంబును నిష్ఠాపరత్వంబును నింత యొప్పునే దుర్వహం
బగుభారంబు నిర్వికారులయి వహించుచున్నవా రనుచు నుమ్మలించుచుఁ
బరివేష్టించి చనం జ్యవనుండు పురంబు వెడలి వారిమనంబుల వికారంబులు
గానక యచ్చెరువును మెచ్చును బెనంగొను హృదయంబుతో నరదంబు

---

308. 1. లడరు - ఆ. ఊ. ఏ. ఖ. గ; లదరు క

310. 1. టనతియు - ఇ. ఏ. జ. ల. వీ. శ. ష. న 2. రురు - న

311 1. లేమింజేసి దప్పితూలు - అ. ఆ. శ. ష. పెక్కుప్రతులు.

డిగ్గి వారలశిరంబులం గట్టిన పగ్గంబులు విడిచి శరీరంబులు కరంబున [2]సంస్పర్శించి యజ్ఞపతి యానం బాలోకించి [3]డస్సితిగదే వరం బిచ్చెద వగపు దక్కి పురంబునకుం [4]జను మేను గంగాతీరవనంబున వ్రతచర్యా శేషంబు నిర్వహించెద నీవు మహీషిసహితంబుగా నెల్లి నాకడకుం జను దెమ్మని పలుకు టయు నాకు వగపెక్కడి [5]దని పలికి యవ్విభుండు.

312. క. తనతనువు వనిత మేనును
గనుఁగొని యచ్చెరువు ముదముఁ గడలుకొనఁగ న
మ్మునితో భవత్ప్రభావముఁ
గొనియాడఁగఁ దరమె మాకు గురుతరకరుణా.

313. వ. అని వెండియు.

314. తే. శ్రమము లేదు శ్రతోదవ్రణములు లేవు
నాతియును నేను నెలజవ్వనంబుఁ గంటి
మిది మహోద్భుతతర మందుమే భవన్మ
హిను భా[1]వత్వ మేమి సేయుదు మునీంద్ర.

315. వ. అని సవినయంబుగాఁ దానును దేవియు దండప్రణామంబులు సేసి యాసం యమివరు వీడ్కొని సాద్భుతచిత్తులై న సకలజనులుం బరివేష్టింపఁ బురంబుఁ బ్రవేశించి ప్రమోదమయమూర్తులగుచు దివస[1]వర్తనంబును రాత్రి చర్యయుం గడపి సూర్యోదయం బగుటయు.

316. క. వారలు ప్రాతస్స్నమయా
చారంబులు నడపి భక్తిసంపద [1]లొడవన్
గారవమున మునినిర్ధి
ష్టారణ్యమ్మునకుఁ బోయి రవనీనాథా.

317. ఆ. అచట మణిమయంబు నతిసుందరము దివ్య
సదననిభమునగు విశాలరమ్య
హర్మ్యమున్నఁ జూచి యచ్చెరువందుచి
త్తములతోడఁజనఁగ దానిచుట్టు.

---

2. నప్పళించి - ఐ. ఔ. ఖ. 3. డస్సితిరిగదే - కొన్నిప్రతులు 4. జనుండేను - కొన్నిప్రతులు 5. యదియని - కొన్నిప్రతులు

314. 1. వంబు సేమననగు - అ. ఇ ఈ. ఏ. వీ. శ ష. స

315. 1. సార్థంబునురాత్రి - ఉ. ఐ. ఔ. ఖ.

316. 1. పొదలన్, లొరయన్ - అనిపాఠములు.

-: చ్యవనుఁడు దనయోగబలంబున గుశికునకు నాకలోకంబు సూపుట :-

నం. 13-54-1

318. సీ. స్వాధ్యాయసంగీతసాహిత్యవర్తన
మానినీయము లగుమండపములు
గోకిలశుకభృంగకులనాదముల నభి
రామంబు లైన యారామములును
హంససారసరవాత్యంతమనోజ్ఞంబు
లై సొంపుమిగులుపద్మాకరములుఁ
జారుమయూర కేకాకుతకలితంబు
లగుచు నొప్పారు క్రీడాచలములు

తే. వీనులకుఁ జూడ్కులకు నింపు వెల్లిగొల్ప
నేర్పుగలిగిన విభవంబు నెఱయ మెఱయఁ
గరము విలసిల్లు చునికి నాకంబు వేడ్క
నయ్యెడకుఁ గాపువచ్చిన యట్టులుండె.

319. క. సురలును గంధర్వులు న
ప్సరోనికాయములు వివిధ సరసవిహారా
దరలీలల నం దెడనెడఁ
జరించుచుండిరి నితాంత సమ్మోదమునన్.

320. తే. అవ్విధంబున కాఁగాఁ నంగనయుఁను
మనము లద్భుతరసమున మునుఁగుచుండ
గలయొకో యిది నిక్క-మ కానినాఁడు
మిగుల ననుభవగోచర మగునె యిట్లు.

321. వ. అని యెండియు.

322. క. ఉత్తరకురుభూమియె లో
కోత్తర మగునట్టినాక మొకో తనువులతో
నిత్తాపసవరునికరుణ
నిత్తెఱఁగున సంభవించె నిచ్చోటు సొఁన్.

323. వ. అనుచు నమ్మహనీయ హర్మ్యంబు సొచ్చి యందు మణిమయ పర్యంకంబునం
బవ్వళించి యున్న యప్పరమమునిం గని రపరిమితాణంబున నతం డంతర్ధానంబు

సేసెనతనితోడన యామేడయు మున్నుగన్న యశేషవిశేషంబులును
నదృశ్యంబులయ్యె నయ్యిరువురు నిట్టట్టు మెలంగి యక్కాన నొక్కెడ
[1]గౌశబ్యసీసమాసీనుండును జపపరుండును నైన యాసంయమివరు వాలో
కించి రట్లు గావించి భూవిభుండు భార్యతో నిట్లనియె.

321. తే. ఉవిద మునియోగబల మిట్టు లుండునేయ
నూనరాజ్యంబు సుఖంబు మానవులకు
బ్రాహ్మణత్వంబుఁ దపము దుర్లభము తపము
కలిమిఁ జేయుచు నున్నాఁడు వలసినట్లు.

325. చ. అనునెడ నిందు రం డని సమాదర మొప్పఁగ వారిఁ బిల్చె న
మ్మని [1]నరనాథుఁడుఁ సతియు మోడ్చినచేతులతోడఁ జేరఁగాఁ
జని ధరఁ జాఁగి బ్రొక్కుటయు సంయమి దీవన లిచ్చి రాజునా
ననమున సుప్రసన్ననయనప్రభ పర్వఁగ నెమ్మి నిట్లనున్.

326. ఆ. మనసు నింద్రియములు మసుజేంద్ర యింత వ
శ్యంబులగునె నీకు నరయఁ గీడొ
కింతయైన లేమ సంతస మండతి
నిత్తు వరము వేఁడు మెద్దియైన.

327. క. అనిన విని యగ్నికల్పుఁడ
వనఁ జనునీమది ప్రసన్న మగునట్లులుగా
మునిజనవంద్యా కోల్వం
గనుకంటెను మిగుల [1]మేలు గలదే కోరన్.

328. వ. ఆని పలికి కుశికుండు వెండియు.

329. తే. ఒకటి యడిగెదఁ గృప చిగు రొత్తఁ జెప్ప
వలయు మీరు మాయింటికి వచ్చి యొక్క
ప్రక్కక్రిందుగ నిరువదియొక్కదినము
లనఘ నిద్రించి తది మొద లైననీపు.

---

323. 1. గౌశేయుబ్యనేసమా - ఆ. ఇ. జ. ల. శ. కొన్నిప్రతులు.

325. 1. యపనీశుడున్ - వీ. శ. ష. స.

327. 1. పరముకలదే - వీ. శ.ష. స.

330. క. చరితం బద్భుతము మునీ
శ్వర డీనికిఁగారణము విచారమున కగో
చర మెఱిఁగింపు మనుడు నా
ధరణీవల్లభునితో [1]నతం డిట్లనియెన్.

331. వ. సురలు మునులు సుర జ్యేష్ఠుంగొలిచి యుండం బ్రసంగవశంబున నప్పర మేష్ఠి వారలతో భృగుకుశికవంశంబులకు బ్రహ్మఋత్త్రింబులు తడంబడి సంకరంబు వాటిల్లు నని చెప్పె నప్పు డే నచ్చటనుండి వినుటంజేసి యాసంకరంబున కోర్వక మీయన్వయంబు నిర్మూలంబు సేయువాఁడ నయి వ్రతంబునెపం బిడి భవద్గృహంబు సొచ్చి యిన్నిపోకలం బోయితి నలసి డస్సి యెప్పు డేని మీర లడ్డమాడుదు రప్పుడ ళపింతు నిట్టిద నాయె త్తికోలు మీయందు ధైర్య హానియు శోకంబును గోపంబును లేమిని మెచ్చి వరం బిచ్చియుం దనివి సనక తనువులతోడన మిరు నాకలోకం బాలోకించునట్లుగా నీగంగాతీరంబున సంఘటించితి దానింగని నరేంద్రత్వంబుదెస నుదాసీనభావంబు నొంది బ్రాహ్మ ణ్యంబునందు సస్పృహుండవై తదియెఱుఁగుదు నీకు మూఁడవవాఁడు బ్రహ్మతేజోదీప్తుం డయి జనియించు వరంబు వేఁడు మనుటయు నమ్మానవ పతి దీనికంటెను గడచినవరంబును గలదే మదీయసంతానంబు బ్రహ్మత్వ ప్రాప్తమహత్త్వనిరూఢంబును గాఢధర్మతత్పరంబునుంగా ననుగ్రహింపు మనిన నమ్మునిని యట్ల యయ్యెడు మూఅడుము నీదుమనుమండు త్రిలోక పూజనీయుండని పల్కిన నప్పతి వాఁ డేనికతంబున బ్రాహ్మణుం డగు నత్తెఱం గెఱిఁగింపవే యనవుడు నత్తాపసోత్తముండు విను మస్మద్వంశం బున [1]ఋచీకుం డనువాఁడు జన్మించి నీతనయుండైన గాధియనియెడు వాని పుత్రి భార్యఁగాఁ బరిగ్రహించు నత్తపోధనుండు తననండనుం డగు జమదగ్నియందు సమస్తధనుర్వేదంబును నావహించు నవ్విశేషంబు తత్పుత్త్రునందు ఫలియించు నదియంతయు సకలక్షత్త్రియక్షయకారి యైన దైవంబుకృత్యంబు దానివలన ఋచీకగాధివధూజనానుష్ఠానపరివర్తనంబు గలుగు నదికారణంబుగా నుగ్రక్షత్త్రధర్మ్ం డగు పరశురాముండు జమ దగ్నికిం బరమబ్రాహ్మణ్యగణ్యం డయినవిశ్వామిత్రుండు గాధికి జని

---

330. 1. డఁదానిట్లనియెన్ వీ. శ. ష

331. 1. రుచీకుండనువాడు - శ. ష. పెక్కుప్రతులు

యింతురు బ్రహ్మాపలుకు సత్యంబ యుష్మదన్వయంబు భార్గవకులసంబంధం
బున జనశ్లాఘనీయం బయి వెలయం గలయది యేను దీర్ఘంబునకుం జనియెద
నీవు సుఖివై యుండుమని చెప్పుటయు నప్పుడమిఱేఁడు భార్యాసహితం
బుగ సవిశేషవినయం బగువందనం బాచరించి వీడ్కొని చనియెఁ జ్యవ
నుండును నిజేచ్ఛం జనియె నిది పరశురామవిశ్వామిత్ర జన్మప్రకారంబు.

—: భీష్ముఁడు ధర్మజునకు దానవిశేషముల నెఱిఁగించుట :—

నం. 13 -92 - 28 (కుంభ)

332. క. అని కురుపితామహుఁడు సె
ప్పిన విని ధర్మాత్మజుండు ప్రియమందుచు నా
తనితో దానవిశేషము
లనఘా యెఱిఁగింపుమనుడు నతఁ డిట్లనియెన్.

333. సీ. కాంస్యోపదోహయుఁ గాంచనచారుశృం
గయు ధవళాంబరకలితయును స
దక్షిణయును నయి తగుగోవుఁ బాత్రత్వ
భవ్యవిప్రునకు సద్భక్తితోడ
నిచ్చినదానికి నెన్నిరోమములన్ని
దివ్యవత్సరములుఁ ద్రిదశలోక
మున వసింతురు కులంబున యేడుతరముల
జనముల సుగతికి ననుతు రధిప

ఆ. కన్యభూమిగృహము కనక మన్నము జల
మంబరంబు శయన మాసనంబు
వాహనంబు విప్రునకు నీగి లో
కములు రెంట సౌఖ్యకారి యండ్రు.

334. క. అనిన విని పాండవాగ్రజుఁ
డనఘా యిన్నింటికంటె నధికంబగుదా
ని నెఱిఁగింపు మనుడు న
జ్జనపతి కిట్లను నతఁడు ప్రసన్నాత్మకుఁడై.

335. తే. అర్థి గోరినవస్తువు లర్థితోడ
నీగి యెల్ల దానములకు నెక్కు డరయ
నఖిలభూతమ్ములకు నభయంబు నిచ్చు
టంతకంచెను మేలందు రార్యజనులు.

336. వ. అని చెప్పి విను మని మఱియు నిట్లనియె.

337. తే. వీరశయనంబు మేలంద్రు వీనికంచె
మఱియుఁ గొన్నింటికంచెను మనుజనాథ
దానముల కావు వెక్కిన దానిఁ బోల
లేవు పుణ్యకర్మములలో నేవియైన.

338. వ. అనుటయు ధర్మజుండు తమ్ములదెసం గనుంగొనిన వార లతని చిత్తంబెఱింగి
రణమరణస్తుతి సేయ నతండు సమరంబునం జచ్చిన బంధుమిత్రజ్ఞాతిజనంబుల
వలనిశోకంబు వదలి వాహినీనందను వాక్యంబు లభినందించె నాదేవవ్రతుండు
వెండియు.

339. క. అరియెన దీనుఁడె తను
శరణంబని వేఁడినం బ్రసన్నాత్మత న
ప్పురుషునికోరిక దీర్చినఁ
బురుషో త్తముఁ డందు రతనిఁ బురుషవరేణ్యా.

340. క. అడుగక యున్నను నాలిం
గొడుకుల రక్షింప లేక కుశిలపడుచు నె
ప్పుడుఁ బేవతనము గలనరు
నెడ రుడువఁగ వలయునది మహితగుణ మనఘా.

341. క. నిజదారపరులు సంతత
యజనరతులుఁ గామరోషహాంతలు నగుస
ద్ద్విజుల నరసి ధనమిచ్చుట
త్రిజగత్పూజ్య మగునంద్రు ధీరవిచారా.

342. వ. అనినం శాంతదాగ్రజుండు యాచనాయాచనంబులలో నెయ్యది దానార్హం
బగునని యడిగిన నతనికిఁ బితామహుం డిటనియె.

343. చ. అడిగిన నిచ్చుకంచెను నయాచకుఁగాఁగ నెఱింగి యిచ్చు చె
క్కుడు ఫల మిచ్చు దానవిధికోవిద వేఁడుట సావు వేఁడగాఁ

బడుటది పెద్దసావు దగుప్రార్థన పూర్ణము సేయునాతఁ డా
యడిగినవానిఁ దన్నును దయారతిఁ గావఁగఁ జాలువాఁ డగున్.

344. వ. అనిన విని యుధిష్ఠిరుం డతని కిట్లనియె.

345. క. దానము యజ్ఞక్రియ నాఁ
గా నతులితధర్మనిధులు గల వందు ధరి
త్రీనాథోత్తమ యధికఫ
లానూనం బై వెలుంగు నది యెయ్యదియో.

346. వ. విన వలతుం జెప్పవే యని యడిగిన నయ్యనిమిషనదీనందనుం డప్పాండు నందనాగ్రజున కిట్లనియె.

347. ఉ. భూసురకోటికిన్ వినయపూర్వముగా ధనధాన్యగోమణి
శ్మాశలిలాన్న ముఖ్యములు సమ్మతి నీగి సుయజ్ఞ మాసనో
ద్భాసిత [1]సత్క్రియన్ నడపుభవ్యుఁడు యజ్ఞములందతంబులుం
జేసినపుణ్యముం బడయుఁ జేయుము దానము లోపి నిత్యమున్.

348. క. అనవుడు నాతనితో ని
ట్లను గుంతీతనయముఖ్య డనఘా పెక్కుల్
వినఁబడు దానము లధికం
బునఁ దగిఁయెడు దాన మెద్ది యన్నిటిలోనన్.

349. వ. అని యడిగిన నయ్యాపగాసూనుం డమ్మానవపతి కిట్లనియె.

—: భూదానమహిమాభివర్ణనము :—

సం. 18-61-!

350. క. దానము లన్నిటికినిభూ
దానం బెక్కుడు సమస్త ధాన్యములుఁ బ్రభూ
తానేక వస్త్రధనర
త్నానూనత్వమును భూమి [1]నవుటకతమునన్.

351. క. కనకము రజతము వస్త్రం
బును ధాన్యము వివిధరత్నములు నిచ్చినయ

---

347. 1. సత్క్రియల్ - కొన్నిప్రతులు.

350. 1. నగుట - పెక్కుప్రతులు.

వ్వినుతఫలంబుల నెల్లను
గను ను త్తమభూమిదానక ర్త నరేంద్రా.

352. సీ. భూమి కెంతాయువు భూదానక ర్తయు
నంతకాలము సుఖమందుచుండు
నమరలోకంబున నల్పమైనను భూమి
యిచ్చిన బహుభూమి యేలు నతఁడు
రాజు విశేషించి రణమృతి యొందెను
భూదాన క ర్తృత్వ పుణ్య మొందెఁ
బడయంగ వలయుఁ బాపఁగ నోపు
బ్రహ్మహత్యాది పాతకములనై న భూమి

తే. దాన మెంత పాపాత్ముచే నై న భూమి
గొనినఁ గల్మష మొందదు వినుము మహిత
మైన భూదాన విధియును నశ్వమేధ
యాగ[1]మును సదృశంబు లం ద్రాదిమునులు.

353. క. దారిద్ర్యముచేఁ గుందుచు
నేరిని నడుగంగఁ బోవ కెంతయుఁ గృశతం
గూరిన విప్రున కుర్వర
వారిని దయ [1]నీగిఫలము వాగ్గోచర మే.

354. తే. యాగక ర్తయు శాంతుండు నై న యట్టి
విప్రుఁ బ్రార్థించియైన నుర్వీప్రతిగ్ర
హంబు సేయించు టత్యధికంబు భూమి
దానవిధివిశేషంబులలోన నెల్ల.

355. క. విను మర్హుఁడై న విప్రున
కనఘా [1]గోచర్మమాత్ర యగు మేదిని ని
చ్చినఁ బోనియట్టిపాపము
నినుపొడుపునఁ బెడనితమము నెందును [2]గలవే.

---

352. 1 మునకుసదృశమందు రాదిమునులు - ఓ. శ. ష. స.

353. 1. నిచ్చుఫలము - ఆ.

355. 1. గోచరణమాత్రయగు - ఆ. ఈ. ఐ. ఖ. 2. గలదే - పెక్కుప్రతులు.

356. క. ఆజిపా్రిప్తమృతులుగురు
పూజకులును మఱియు నెట్టి పుణ్యాత్మకులున్
రాజో త్తమ భూదాన
బ్రాజిష్ణునిఁ బోల రంద్రు పరమమునీంద్రుల్.

357. వ. అని చెప్పి భీష్ముండు వెండియు నిట్లను భూదేవి జనులకు హితంబుగా నానతిచ్చిన వాక్యంబులు [1]భూగీత లనంబరఁగు వాని విని పరశురాముండు భూదానపరుం డయ్యె నని విందుము పాండవాగ్రజా యవి నీ వాకర్ణింపుము.

358. క. నను నిండు రెండులోకము
లను జెడని యశస్సుఖంబులం బడయఁగఁ గో
రినయట్లయినను దీనికి
[1]నెన లేవు సుఁడీ తలంప నేధర్మములున్.

359. చ. ఇతరులదాన[1]మేనిఁ దమ యీగియ యేనిని నన్ను మార్తు రే
మతి నరకాధివాసగతి మాన్పఁ దలంచుట గల్గినఁ సమం
చితముగ భక్తినిచ్చుట కుశీలత మార్చుట నాకు హర్ష భా
సితయుఁ బరాభవవ్యథయుఁ జేత సుఁడీ యిదె చాటిచెప్పెదన్.

360. క. వినుఁ డుభయలోకముల మే
లొనరింతుం గీడొకింతయును నిలువఁగ నీ
క నిరాసంబు నొనర్తును
నను నిచ్చిన నెట్టిదుర్జ నములకు నైనన్.

361. వ. అనియె నని యవ్వాక్యంబు లుపన్యసించి దేవవ్రతుం డన్నరదేవో త్తము నకు మఱియుం జెప్పు నవ్విషయంబున నింద్రుం డడుగ బృహస్పతి సెప్పిన వచనంబులు వినుము చెప్పెద.

362. ఆ. భూమి రత్నగర్భ పురుహూత యటుగాన
కలుగు భూమిదాన ఫ లయెన
వాని కశ్వహా స్తిపనితాది సర్వర
త్నములు [1]నిచ్చునట్టి యమితఫలము.

---

357. 1. భూమిగీతంబులు - పెక్కుప్రతులు.

358. 1. నెనయవుసుండీతలంపనేధర్మంబుల్ - ఎ. డొ. ఖ; నెనగావు - వ

359. 1. మైన - కొన్నిప్రతులు.

362. 1. నిచ్చినట్టి - కొన్నిప్రతులు.

863. క. వసుదాయిని యైనవసుధ
నొసఁగి నతనిఁ దన్న తన్న యొసఁగె ననుచు సం
తసపడు భూతము లన్నియు
నసమానము భూమిదాన మమరాధీశా.

864. క. విను రాజులకు నవశ్యం
బును జేయఁగవలయు నధికభూదానము రా
జనువాఁ డఘముల[1]కాకర
మనఘా యిది దక్కనొంట నది [2]వ్యయమగునే.

865. ఆ. పూర్వద త్తయైన భూమి నెవ్వఁడు వుచ్చి
కొనియె నతఁడు తనదు కులమువారి
నిరువదొక్కతరము నరకవాసులఁ జేయు
దాను [1]నడుము గాఁగ ధర్మ[2]నిరత.

866. క. మును దా విప్రున కిచ్చెద
నని భువి యీకుండుకంటె నధికపుఁబాపం
బును నడుగ కిచ్చుటకు మిగి
లిన వుణ్యము నెందు నరయలే వంద్రు బుధుల్.

867. వ. అనిన విని యజాతశత్రుండు సురనదీపుత్త్రితో దానపరులయినమానవు
లకు దాతవ్యంబు లగువానివిశేషంబు లెఱింగింపవే యనుటయు నతం డన్న
కనకపానీయప్రముఖంబు లై నపదార్థంబుల విశేషంబులు గల వవి యెఱిం
గించెద నొక్కనాఁ డన్నఁబువిషయం బై నదానంబు ప్రకారంబు.

868. క. ఏ నడుగఁగ నారదమని
మానితముగఁ జెప్పినట్టి మాటలు సువ్య
క్తా నూనవృత్తిఁ జెప్పెద
భూనాయక [1]యేకచిత్తమున వినువానిన్.

---

864. 1. ప్రోవగుననఘా - శ. ష. 2. ప్రయమగునె -కొన్నిప్రతులు.

865. 1. మున్నుగాగ - అ. ఇ. ఈ. వ. శ. ష. స. 'దశపూర్వేషామ్ - దశాపరేషామ్'అను వాక్యమున్నదికాన "నడుముగాగ "అనుపాఠమే సమీచీనముగా నున్నది. 2. తనయ- కొన్నిప్రతులు.

868. 1. నియత చిత్తమున - ఈ. చ.

369. క. మునులును దివిజులు నన్నము
వినుతింతురు లోకతంత్రవిధి గ్రతువులఁ ద
క్కును గల సర్వము నన్నం
బున నడచుం గాన యన్నము విశిష్ట మిఁకన్.

370. ఆ. అన్నదానసదృశ మగుదాన మెందు
నెన్నఁడును లేదు గావునను విధేయ
మన్నదాన మధికయత్న [1]పూతంబుగా
బూని దానిచేఁత పుణ్య[2]తమము.

371. సీ. ప్రాణంబులకు [1]విధారక మన్న మింటి జ
నంబున కుడిగి యైనను సుభక్తి
నతిథిఁ బెట్టుట యధికపుణ్యము శ్రాంతు
వృద్ధుఁ దాపసు బాలు వికలు వనితఁ
గడపఁగా దాకఁలి గదిరి యర్థించిన
గృహమేధి [2]కవమతి గినుక దగదు
కాలంబుతోఁ గుక్క మాలఁడు దుది గాఁగ
నాఁకొని వచ్చిన ననుగుణముగ

ఆ. నాచరింపవలయు నాహారకల్పన
మునుల దేవపితృసముత్కరముల
నన్నదాన విధుల నాదరంబుగఁ బ్రియ
మొందఁ జేఁత బోల వొండు విధులు.

372. క. కులమును విద్యయు వృత్తము
నలఘుమతి యన్నమిడుటకై యడుగంగా
వలవదు విప్రుని [1]నాదర
మలరంగా నిడుట లెస్స యడిగినమాత్రన్

373. వ. అని వెండియు.

---

370. 1. పూర్వంబుగ - ల 2. మనఘు - కొన్నిప్రతులు.
371. 1. నుధారక - కొన్నిప్రతులు 2. వారితోగినియదగదు - ఉ. ల
372. 1. నుదరంబలరంగా - న

374. తే. అజుఁడు కల్పాదియం దన్న మమ్మృత మనియె
నన్నహీని బలాధికునై న దుర్బ
లాత్ముఁగాఁ జేయుఁ గావున నన్నభు క్తి
సకలధాతు వృద్ధికి నయి జనము గోరు.

375. క. అని యతఁడు పల్కి ననియును
విని యన్నము నవినయముగ విప్రాదులకున్
మనుజేశ యిడుదు నీవును
మన మలరఁగఁ బెట్టుమి సమ స్తజనులకున్

376. ఆ. అన్నమిడిన మణిమయావాసశయ్యాస
నములు నమృతభోజనంబు వ్యాద్య
మాల్యలేపనములు మహనీయ మహిళాను
భవముఁ జిరత నొందు దివమునందు.

-: నక్షత్రదాన మహిమాతిశయ నిరూపణము :-

సం. 13-63-1

377. వ. అనిన విని యుధిష్ఠిరుండు నక్షత్రవిషయంబు లై నదానంబుల తెఱిఁగెఱిఁ గింపవే యనుటయు నిట్లు దేవకీదేవి యడుగ నన్నారీరత్నంబునకు నారదుండు సెప్పిన వాక్యంబులయర్థంబు లుపన్యసించెద నాకర్ణింపుము.

378. సీ. [1]కా ర్తెఁ బాయసమజ్జగర్భనితార మా
షములు మాంసమ్ము నంజంగఁ గలుగు
నన్నంబు శశితారయందు గోవార్ద్ధి న
దితి తారఁబులగంబు దీపుగలయు
నట్టులు గురుతార నధిప సువర్ణమా
ల్లేష[2]రూప్యము మఖఁజెల్లు నుప్పు
తిలలు భగుం డధిదేవతయగుతారఁ
జెఱుకుఁదేనియ నుపాసి క్తమైన

---

378. 1. కర్త్యబాయన - ఉ. ఊ. వ. వీ. న. 2. రౌప్యము - కొన్నిప్రతులు

తే. భ క్తము త్తరఫల్గునిఁ బాలతోడ
షాష్టికాన్నంబు రవితార సకరిరథము
చి త్తనాఁడు శ్రీగంధపుఁజెక్క స్వాతిఁ
దనకుఁ బ్రియమైన యది మేలు దానమునకు.

379. సీ. అనఘ విశాఖ నెద్దనురాధఁ బై చిర
వినుజ్యేష్ఠఁదగఁ గటి వేముగూర్చి
ముల్లంగి మూల సన్మూలఫలంబుఁ బూ
ర్వాషాఢఁ[1] బెరువు త్తరాఖ్యమైన
యూషాఢ మాఱికార్ద్రిన్నంబు హరివసు
జలతారకములఁ గంబళము గుజ్జు
లమరినబండియు యవలఁ బూర్వో త్తరా
భాద్ర[2]పౌష్ణాశ్వినీభరణులందు

తే. గ్రొవ్వుగలమేకనంజుడు గొటియయెఱచి
కంచుకుండతో మొద వశ్వకలితశకట
మతులతిలధేను [3]లీఁ బాడి యఖిలతార
కముల నీగులు నూర్ధ్వలోకములఁ జేయు.

380. వ. అని యెటింగించి యమ్మానవపతితో నమ్మాననీయుం డిట్లనియె.

381. క. అలఘుతరసకలకామ్యం
బుల నిచ్చినయట్టిమహిత పుణ్యంబై తా
వెలుఁగుఁ గనక మిచ్చుట యని
పలికెం గర్మజ్ఞుఁ డత్రి పరహితచరితా.

382. తే. కనక మాయుఃప్రదంబు పావనము భావ
శుద్ధి నొనరించు దాతకు సుప్రతమున
వేడ్కతో దాని నిచ్చుట వేఱుపొగడ
నేల యనియె హరిశ్చంద్రుఁ డిద్ధతేజ.

383. క. పానీయదాన ముత్తమ
దానంబని యఖిలధర్మ త త్త్వద్ధపరి

---

379. 1. బెరుగు - కొన్నిప్రతులు 2. పూషాశ్వినీ - వీ. శ.ష. వెక్కుప్రతులు. 3.వీదగునఖిల - శ

జ్ఞానానూనుం డగుమను
మానవపతి సెవ్వె నృపసమాజవరేణ్యా.

884. క. కావునఁ జెఱువులు సూతులు
భావులుఁ గొలఁకులును నెపుడుఁ బౌరవవర్యా
కావింపవలయు నవి గడుఁ
భావనములు పుణ్యలోకభాగిత నిచ్చున్.

885. క. అనఘా యెవ్వనికావిం
చిన సలిలాశయమునందుఁ జెలఁగుచు గోవుల్
గొనునీరాతనివంశం
బున కవి గావించు నూర్ధ్వభువన(పా ప్తిన్.

886. తే. ఆఁక లేక యెవ్వానిజలాశయమున
మండువేసవియందును మనుజకోటి
యవభృథస్నానపానంబు లాచరించు
నతఁడు వొందఁడు విభమ[1]దుర్గాభిగతులు.

887. క. యాగాదికర్మ్ములకుప
యోగింపబడుటఁ జేసి యు త్తమము ఘృతం
భాగురువస్తువునిచ్చుట
యాగములకు నగ్నికిం బ్రియంబై యుండున్.

888. తే. గరగ లొసఁగిననరుడు భూసురు లొనర్చు
నాచమనముఖ కర్మ్ంబులందు షష్ఠ
భాగఫల మొందు నెగడికిఁ బ్రాచనమున
కిందనము లిచ్చి ధనముల నెసక మెసఁగు.

889. ఆ. ఛ త్త్రిమిచ్చికాంచుఁ బుత్త్రిలఁ బురుషుండు
సకలకామ్యదానసమము శకట
మిచ్చు టనఘ చెప్పులిచ్చినఁ గంటకు
లై న రిపులఁద్రొక్కి [1]యతఁడు దిరుగు.

---

886. 1. దుర్గాది గతులు - వెక్కుప్రతులు
889. 1. యడచి తిరుగు - కొన్నిప్రతులు.

390. క. తిలలు పితృభోజ్యములుగా
జలజభవుఁడు సేసెఁ బితృనిచయ మలరఁ గడుం
దిల లిచ్చిన శుచు లగుదురు
దొలఁగుం బర్వసురతాది దోషములెల్లన్.

391. తే దివ్యమునిం యగుకాశ్యవుభవ్యగాత్ర
ము ల జనించి [1]భవ్యంబులై తిలలు వెలయు
నట్లుగావునఁ దత్కృతయజన మఖిల
వస్తుయజనంబుతో సరివచ్చు నండ్రు.

392 క. తిలదాన మఖిలదానం
బులకంబె విశిష్ట మెల్ల మునులును నియతిం
దిల లర్హ్యము లగుపాత్రం
బుల కిచ్చియ కాదె పెంపు వొందిరి వత్సా.

393. వ. అని చెప్పి యాపగాతనయుం డొకవిశేషంబు విని[1]పింపవలసి ధర్మ్మజున కిట్టనియె.

394. ఉ. దానము లాదిగాఁ గలుగుధర్మము లెల్లను జేఁతకున్ నిజా
ధీనపుఁజోటు గావలయు దేవతలన్ మునులుం జతుర్ముఖుం
గానఁగఁ బోయి యజ్ఞముఖకర్మసమాచరణార్థమై తదీ
యానుమతిం దగం బడసి యయ్యయిచోటుల నాచరింపరే.

395. క. కాననము గిరులు నదులును
నానాతీర్థములు భూజనంబుల కెల్లన్
భూనుత సాధారణములు
వానను ధర్మ్ములుసేయవచ్చు నిజేచ్ఛన్.

396. ఆ. అధిప నామనమునయందుఁ దోఁచినయది
యాచరింపవలయు నర్థమగుటఁ
జేసి దీని నీకుఁ జెప్పితి గోదాన
శస్తమహిమ వినుము విస్తరింతు.

---

391. 1. దివ్యంబులై - కొన్నిప్రతులు.

393. 1. పింపందలంచి - కొన్నిప్రతులు.

397. సీ. గోవులెక్కుడు తపోభావితాత్మ్మలకంటె
ననినఁ దద్గౌరవంబునకు మేర
గలదె సత్యాఖ్యలోకంబున నవిసోమ
సంగతత్వంబున సంచరించు
వినుతహోమములకెల్లను బాలుఁ బెరువు నే
యును నిచ్చుఁ [1]గర్భనంబునకు నొదవుఁ
దోలు శృంగంబులు వాలంబు రోమచ
యము శకృన్మూత్రము లఖిలవ ర్త

ఆ. నముల కుపచరించు శ్రమము శీతాతప
వ్యథయు లేమి నెపుడు నతిభరంపుఁ
బనులు నేయు గోవు బ్రాహ్మణుఁ డన నేక
త త్త్వ మగుటఁ బరపదంబుఁగాంచు.

398. క. గోవుల విప్రుల కిచ్చిన
నేవిషమపుగతులఁ బొరయ కేరికి నరుగం
గా వశము గానిలోకము
లావాసంబులుగ నిలుతు రతిసుఖవృ త్తిన్.

399. క. గోవులపా లమృతంబని
దేవేంద్రుఁడు సెవ్పెఁ గాన ధీరత్వనిధీ
గోవు నొసఁగ నమృతము స
ద్భావంబున నిచ్చినట్టి ఫల [1]మొడఁగూడున్.

400. తే. అనఘ గోవులు ప్రాణంబులని సమ స్త
మునులు సెప్పుదు రట్లుగావునఁ దలంపఁ
బ్రాణదానవిధాన సంప్రా ప్తమైన
ఫలము గోదానక ర్తకుఁ గలుగుఁ జూవె.

401. క. క్రూరునకు నా స్తికునకు దు
రాచారంబున కిచ్చినం బరమదుఃఖమునుం

---

397. 1. గర్భనంబు - పెక్కుప్రతులు.

399. 1. మొనగూడున్ - పెక్కుప్రతులు.

గూడును గోవది దాతను
నారకిఁ [1]జేయుం బరీక్షణము గడు వలయున్.

402. ఆ. గొడ్డు బడుగుఁ దెవులుగొంటుఁ గ్రేవెడలిన
దాని నెచ్చకేని నూనమైన
యట్టిదాని నొకట నాయాసపడియున్న
దాని నీగు గోప్రదానవిదులు.

403. క. విను పుణ్యలోకముల [1]కా
వనఘా విప్రులకు గోచయంబులఁ బెక్కి
చ్చిన వవి దాతకు మోక్షం
బును జేయఁగఁజాలు నండ్రు పూర్వాచార్యుల్.

404. వ. అని చెప్పి గాంగేయుం డన్న పానీయదాన ఫలాతిశయంబులు వెండియు వినిపింప వేడ్కసేసి యవ్విభున కిట్లనియె.

405. సీ. అధిప యింకను విను మన్నంబు జలమును
నిచ్చట [1]యీవులకెల్ల నెక్కు
డగుట నేఁ జెప్పెద నమృతసుధా[2]స్వధా
నామముల్ సురలందు నాగకులము
నందును బితృకోటియందును వర్తిల్లు
నన్నంబునకు నోలినట్లుఁ గాక
యది ప్రాణ మండ్రు మహాత్ములు గావున
దానిఁ బెట్టుట ప్రాణదాన సమము

తే. విను విశేషించి [3]తత్పాకమునకు జలము
పాత్రయము చంద్రునకుఁ బుట్టఁ బట్టునయ్యె
జలము చంద్రుండుగాఁడె యోషధులఁ బ్రోచుఁ
గాన యుత్తమ మన్నంబుకంటె జలము.

406. వ. అని పలికి మఱియును.

407. క. తనకుఁ గలయట్టి యన్నము
నన సురపితృపూజనములు నరునకు నడపం

---

401. 1. జేయు వరిరక్షణముగడు - ఎ. వ.

403. 1. కాదనఘా, కాకనఘా - అనిపాఠములు.

405. 1. యీగులకెల్ల - పెక్కుప్రతులు 2. ద్వయనామముల్ - ఐ.ఖ. శి. తద్దానమునకు జ.

జను నతిథితర్పణము దా
నన తగ నొనరించువాఁడు నరవరముఖ్యా.

408. వ. అని నిర్దేశించి తిలదానం బత్యాదరణీయ ంబని ప్రసంగించి యది వినినది
యైనను నేమి తద్విషయంబున కొక్కయితివోసంబు గలదు చెప్పెద విను
మని పలికి యనిమిషనదీనందనుండు కుంతీనందనాగ్రజుతో నిట్లనియె.

—: తిలదానవిషయక యమబ్రాహ్మణ సంవాదము :—

సం. 13_67_1

409. సీ. మధ్యదేశమున గ్రామంబు విద్వజ్జన
[1]బహులమై యొక్కటి పర్ణశాల
యనుపేర నొప్పారు నందుల విప్రుని
శర్మనామునిఁ బ్రీతి జముఁడు పిలువఁ
బనిచి దానములకెల్లను దిలదాన మె
క్కుడు తిలలకుఁ బితృకోటి వేడ్క
నేయుఁ బాపంబులు నెందవు తిలభక్షిఁ
బుణ్యకర్తృత్వంబు బుద్ధిఁ గోరు

తే. దేనిఁ దిల లెప్డు విప్రుల కిమ్మొభక్తి
ననిడెడు వస్త్రదీపము లీగి యతులదాన
మనఘ చీరల దివియల నమర పితృస
మర్చనము సేఁత పరమధర్మ మని చెప్పె.

410. వ. అని యిట్లు యమబ్రాహ్మణ సంవాదంబు వినిపించి శాంతనవుం డమ్మ
హీకాంతు నాననంబు సవిశేషాదరంబున నాలోకించి.

411. క. విను పృథివియును సరస్వతి
యును గోవును దానవిధికి నొక్కంతలుగా
విని యుండుదు వీనిం బో
లినదాతవ్యములు నొండు లేవని విందున్.

---

409. 1. భరితమై - కొన్నిప్రతులు.

412. ఆ. రాజముఖ్య తగు సరస్వతి శిష్యున
కొసఁగ భూమిదాన మూర్జితముగఁ
జేసినట్టి ఫలము సిద్ధించు ధేనువు
నిచ్చుటయును భూమి నిచ్చినట్ల

413. క. అనయముఁ గొంచెపువెలకుం
గొనవచ్చును సారభూత గోవును దానం
బున ఫల మధికము దానము
గొసినాతఁడు సుఖము దాన గొనుఁ జేసేతన్.

414. ఆ. దేవపితృసమర్చనావాసములు గోశ
కృత్వలేపనమునఁ గీ ర్తనీయ
శుచితఁ బడయు ననిన సువ్రత గోవుల
భూరిమహిమ వేఱ పొగడ నేల.

415. తే కుడుపునకు [1]ముంద రొడ్డుల గోవునకు స
మంచితగ్రాసమిష్టి నిత్యంబు వేఁడు
గాల మిచ్చిన నతఁ డెల్ల కామ్యములును
బ్రాహ్మణుల కర్థి నొసఁగిన ఫలము వడయు.

416. క. గోదాన [1]విధము సుపథగ
మై దాతకు నెల్ల మేలు నాపాదించున్
వేదప్రియ యది దురితో
త్పాదక మగు నాతనికి విపథగత మైనన్.

—: నృగచరిత్రము :—
సం. 13_69-1

417. తే. దుష్టమైన గోదానంబు గష్టవృత్తిఁ
దెచ్చె నృగనాముఁడగు జగతీవిభునకు
నత్తెఱం గితిహాసమై యవనిఁ బరఁగు
వినుము సెప్పెద దాని వివేకధుర్య.

---

415. 1. ముందరొక్కండ్ల - కొన్నిప్రతులు.
416. 1. ఫలము -వ. వీ. ష.

418. క. ద్వారవతి నొక్క నూతం
దోరపుఁదను వక్కజ మగు తొండనొకటి న
చ్చేరువ మెలఁగు జనులు గని
నీ రిది గలఁగించు నిట్ల నిలిచెన యేనిన్.

419. క. అని బలుఁమోకులు వేగమ
కొని వచ్చి తగిల్చి లావు గొని [1]తిగువఁగ నా
ఘనజంతు వచలితంబై
యునికికి విస్మయము నొందు నుల్లంబులతోన్.

420. తే. కృష్ణుపాలికిఁ బోయి యక్కీ ర్తి మన్న
తెఱఁగు సెప్పినఁ జని దానిఁ దిగిచె వెడల
నమ్మహాత్ముఁ డెఱింగియు నర్థితోడ
నడుగ నది యేను నృగుఁడఁ జుమ్మనియె ననఘ

421. వ. అనిన విని యద్దేవుండు నీ వనేక గోసహస్రంబుల విప్రజనంబుల కిచ్చితని విందు మిట్టి [1]దుర్జన్మంబు నీ కేల వాటిల్లె నను టంయు నమ్మనుజవల్ల భుండు.

422. సీ. ఉత్తమ బ్రాహ్మణుం డొకనికి నొక్కనాఁ
డొక గోవు నిచ్చితి నుల్ల మలర
నతఁడును గొనిపోయె నది మేఁత కర్థిమా
కదుపులలోపలఁ గలసి వచ్చె
గోవుల మఱియును గోపాలకులు దాన
విధికినై తెచ్చుచో విధివశమున
వానిలో నదియును వచ్చి[1]న నెఱుఁగక
దానంబుసేసితి దాని మున్ను

ఆ. గొనిన యతఁడు దడవి కని యిది నాదుగో
వనియెఁ బిదపఁ గొనిన యతఁడు పెనఁగి
నాకు నృపతి యొసఁగె నా నిద్దఱకు వా
దైన నన్నుఁ గాన వరుగుదెంచి.

---

419. 1. త్రివ్వగ, త్రివ్వగ - అనిపాఠములు.
421. 1. దుర్దశంబు - ఒ. క. వ.
422. 1. నఁగొనక - శ. ష.

423. వ. తమ ముందటితెఱం గెఱింగించి.

424. క. ఇచ్చినవారల కొనఁగా
వచ్చిన నడ్డంబు గలదె వసుధాధిప యం
చిచ్చఁ గడు నొచ్చి పలికిరి
వెచ్చని నిట్టూర్పు [1]లడర విప్రు లిరువురున్.

425. వ. మఱియుం బొడముమాటల నమ్మొదవుపోకడ నాకుఁ దెల్లంబగుటయు.

426. ఉ. దానికి నేను జిత్తమునఁ దాపము నొందుచు మున్ను గొన్నయ
మ్మానితవిప్రు వేఁడికొని మంచివి గోవులు నీకు నూఱువే
యైనను నిచ్చెదన్ [1]విడువవయ్య మహీసురవర్య నెమ్మి న
ద్దేనువు నన్న నాస్యమున దీనత దోఁపఁగ నాతఁ డిట్లనున్.

427. తే. పాలు గడుఁబెక్కు దాని సభాము లెస్స
వెయ్య కర్మిలి గలదు మత్ప్రియసుతుండు
పాల కేడ్చినయపుడ చన్పట్టనిచ్చు
నేది ప్రొద్దైన నట్టిగో వెందుఁగలదు.

428. క. శ్రీవోలె నింటిలో నా
గోవుండఁగఁ జూతుఁగాని కోటిమొదవులుం
గావు సరి దాని కని భూ
దేవుఁడు వోవుటయు నేను దీనత దోఁపన్.

429. చ. కనకము ధేనువుల్ మణినికాయము లిచ్చెద నేమియైనఁ ద
క్కును మది కిష్టమైనయది గోరుము గోవున కంచుఁజేరి త
క్కిన ధరణీసుపర్వునకుఁ గీడ్పడి యెమ్మెయి వేఁడికొన్న నేఁ
గొన భవదీయరాజ్యమును గుత్సితవృత్తికి నియ్యకొందునే.

430. తే. అనియెఁ గాని నామాట గైకొనఁడ యాతఁ
డట్టియెడఁ గాలవళగతి యావహిల్లి
యమునికడ కేఁగ నాతోడ నతఁడు వికచ
నలినలోచన యిట్లని పలికెఁ బ్రీతి.

---

424. 1. గదుర, నిగుడ, లెసగ – అనిపాఠములు.
426. 1. విడువుమయ్య – శ. ష. కొన్నిప్రతులు.

431. చ. జనవర పుణ్యకర్మము లసంఖ్యము లీవొనరించి తొక్క ని
ప్రునిధన మజ్ఞతం గొనుటఁ బొందె సకల్బిష భావ మల్ప మి
ట్లొనరిన రెంట నయ్యెడు మహోన్నతి దుర్గతులందు మున్ను నీ
చనునెడ యెద్ది నావుడు [1]నసౌఖ్యపుఁజో టని సమ్మతించితిన్.

432. ఆ. అట్టు లియ్యకొనిన యాఋణమాత్ర మ
స్తకము క్రిందుగాఁగ ధరణిఁ బడఁగ
వలసె నపుడు వింటి నలఘుకృపార్ద్ర[1]వ
ర్ణాలికలిత మైనయముని పలుకు.

433. వ. అది యెయ్యది యంచేని.

434. తే. వాసుదేవుఁ డనేక సంవత్సరముల
కధిప నీ యున్నచోటికి నరుగుదెంచి
యుద్ధరించు నిన్నట నిత్యసిద్ధసౌఖ్య
మైన లోకమునకుఁ జను దనఘ నీవు.

435. వ. ఇట్లు వినుచు నిలాతలంబునం బడి కృకలాసత్వంబు నొంది చరియించు చుండి నేఁడు దైవదత్తం బయిన చిత్త వర్తనంబునం జేసి యిక్ష్వాపంబునకు వచ్చిన యపరఋణంబునం గృకలాసంబులకు లేని మేని [1]పెం పాహిావల్లిన నుల్లంబు సవిస్మయం బగుచునుండ యమప్రసాదంబున నెప్పుడును మాయని పరిజ్ఞానంబు వర్తిల్ల నున్నంతం బరమయోగీంద్ర కావ్యం బగునీ భవ్య సన్నిధి దొరకొనియె నని పలికె నప్పు డప్పుడమి జేనికిఁ బూర్వాచరిత పుణ్యకర్మానురూపం బగురూపం బావిర్భవించిన దానికిం బ్రమోదభరితుం డై యతండు.

—: నృగుఁడు శ్రీకృష్ణ వలనం బాపవిముక్తుఁడై పుణ్యలోకమునకుఁ బోవుట :—

సం. 13-69-23

436. తే. దేవ నీ దగుకారుణ్యదృష్టి యమృత
పూరమును బోలె నామీఁద [1]బ్రొలయుటయును

---

431. 1 బొరయుట, మెదలుట - అనిపాఠములు.
431. 1. నసహ్యపు జోటని సమ్మతించితిన్ - స
432. 1. వర్ణావలీఢ యైన యముని - అ. ఈ.
435. 1. సొంపావ హిల్లిన - ఇ వీ. శ. ష.

దీనదళ వాసె భవదనుజ్ఞానిరూఢి
నేను జనియెద [2]నంచితస్థానమునకు.

437. క. అని సవినయప్రణామం
బున నారాధించి వృష్ణిపుంగవుఁ దగ వీ
డ్కొని యాసృగుఁడు విమానం
బున నుత్తమలోకమునకుఁ బోయె నరేంద్రా.

438. వ. ఇవ్విధంబున.

439. క. భరితానందుఁ డగుచు నృగుఁ
డరిగిన లోకహితకారియై కృష్ణుఁడు ని
ర్భరమధుర [1]తాతిహృద్యా
క్షరంబుఁగా నిట్టు లనియెఁ గౌరవముఖ్యా.

440. క. ధరణీసుర ధనహరణము
దురితతమము నృపున కధికదోషము నృగగో
[1]హరణక్రియ విప్రస్వా
హరణము భూపాలవరున కాపదఁ దెచ్చున్.

441. వ. అనియె నివ్వాక్యంబులు నీకుం జెప్పవలవ దైన నితిహాసావసానవర్తి యగుటం
జేసి వినిపించితి నని చెప్పి యప్పాండవాగ్రజుతో భీష్ముండు వెండియు.

442. క. సత్సంగతి [1]సజ్జనులకు
నుత్సవ మొనరించు నృగున కున్నతిఁ ద్రిజగ
ద్వత్సలుఁ డగుకృష్ణుండు స
ముత్సుకతం [2]జేరఁ జనుట యొసఁగిన మాడ్కిన్.

443. వ. అని పలికి మఱియును.

444. క. దానము సమగ్రఫలదము
భూనాయక గోవునెడ వి[1]బుద్ధిత్వము గీ

---

2. నంచిత - శ. ష. వెక్కుప్రతులు; సంచిత - వా.

439. 1. తాది హృద్యాక్షరములుగా - వీ. శ. ష.

440. 1. హరణముక్రియ - వీ. శ. ష వెక్కుప్రతులు.

442. 1. జనములకు మహోత్సవ - ఆ. ఇ. ఎ. వీ. శ. ష. 2. అపముక్తియొసగిన - ఎ.

444. 1. బుద్ధిత్వము - కొన్నిప్రతులు; బుద్ధత్వము - వా

డై నది గావున గోస
మ్మానన మేమఱక యుండు మది యేప్రొద్దున్.

445. వ. అనిన విని ధర్మజుండు గోవులయెడ విరుద్ధాచరణంబున నయ్యెడు దురితంబు తెఱం గెఱింగించితి గోదానఫలవిశేషం బింకను వినవలతుం జెప్పవే యను టయు ననిమిషనదీనందనుం డివ్విషయంబున నై నది యొక్క యితిహాసంబు గల దాకర్ణింపు మని యతని కిట్లనియె.

-:గోప్రభావవిషయకం బగునౌద్దాలకి పుత్రచరిత్రము:-

సం. 13-70-1

446. సీ. [1]అనఘుఁ డౌద్దాలకి యనుమహాముని దన
తనయునిఁ బిలిచి యిధ్మములు దర్భ
కట్టయు జలపూర్ణకలశంబుఁ బువ్వులు
మఱచి వచ్చితి నేటి[2]మడఁ గుమార
గొనిరమ్మ వేగంబ చని యన్న[3]నాచికే
తాహ్వాయుం డగునతం డరుగునంత
వాహిని పొంగిన [4]వట్టోడి యవి వోయెఁ
గానక యాతండు క్రమ్మఱంగ

ఆ. నరుగుదెంచి కాన ననుటయు నాఁకలి
దనదుకర్మ పై [5]కృతంబు సేఁపఁ
జాలకలిగి యోరి జముఁ జూడఁ బొమ్మని
శాప మిచ్చెఁ దండ్రి భూపవర్య.

---

446. 1. శ్వేతకేతుండను విశ్రుతముని-వీ. శ. ష. పెక్కు-ప్రతులుకాని మూలమునందు ఔద్దాలకి అనియే కలదు.
"ఋషిరౌద్దాలకి ర్దీక్షామ్ ఉపగమ్య తతస్సుతమ్" భండార్కరు ప్రతి (13-70_2) వి. వి. యస్ శాస్త్రిప్రతి 14-60_2. 2. మడుగునోర - శ. ష. నూ; మడుగువార - ట; దరికుమార-ఊ. ఈపాఠమున సాధురేఫ శకటరేఫములయతిసాంకర్యము కనబడు చున్నది. 3. సాభికేత - ఇ. ఏ. శ.ష. ఇట్టిపాఠమెచ్చటను కనబడలేదు 4. వట్టొత్తి; వట్టొడ్డి - అనిపాఠములు 5. కృతము సహింప -వీ. శ. ష. పెక్కు-ప్రతులు

447. వ. ఇట్లు శపియించిన నబ్బాలకుండు గేలు[1]మోడ్చి ఫాలంబున మోపికొనుచుం బ్రసన్నుండ వగు మని పలుకు వలుక(గా(జేతనారహితుం డై పడుటయు నమ్మునివరుండు.

448. క. కను(గొని పశ్చాత్తాపం
బున నుల్లం బెరియ నిట్లు పుత్రకు నే నే
పని కై చేసితి విగతా
సుని(గా నని మూర్ఛ మును(గుచుం బడియె ధరన్.

449. వ. పడి యొక్కింత సేపునకుం దేఱి [1]తనయుం దేఱిచూచి యబ్రు లొలుక [2]నబ్బా లకు నురంబున మొగంబు మోపి చేష్ట దక్కియుండ నద్దినశేషంబును నయ్యా మినియును జనియె సూర్యోదయసమయంబున.

450. ఆ. అతనికన్న నీర నాప్లుతం బై నయా
శవము చేతనించి చలన మొంది
యెలమి న త్తపస్వి యూఁఛించుచుండ(గ
న్దెఱచె నిట్లు మగుడ(దెలివినొంది.

451. క. తను(గను(గొని యెడి సుతుతో
మునిపతి యిట్లనియె(బుణ్యముల [1]ప్రో(కవు నీ
వనఘు చని పుణ్యలోకము(
గని మత్పుణ్యమున రాక గలిగెను మగుడన్.

452. క. నీదగు తనువున దివ్యా
మోదము సాంద్ర మయి సోడుముట్టెడు నత్యా
హ్లాద మహోశ్చర్యసము
త్పాది యగుచు నీగతాగతములం జెపుమా.

453. వ. అనిన విని యమ్మునిపతికిం బ్రణమిల్లి యక్కుమారుం డిట్లనియె.

454. సీ. నీయాజ్ఞ(జని కమనీయ విశాల మై
మణిమయత్వంబున మహిత మగుచు

---

447. 1. మొగిడ్చి -కొన్ని ప్రతులు.
449. 1. తనయుదెసంజూచి - వీ. స. 2. నద్దారకు - అ. ఇ. ఊ. ఒ. ఓ. చ.
451. 1. ప్రోవవు - కొన్నిప్రతులు.

వెలిఁగెడు సమవ ర్తి కొలువుకూటముఁ బ్రవే
శించితి నాతఁడు సేరఁ బిలిచి
యంచితాసనము వెట్టించి భవద్గౌర
వాతిశయంబున నర్ఘ్యముఖ్య
పరిపూజనముల సంభావించె నతనితో
నేలోకమున వసియించువాఁడ

తే. ననఘ యీనతి యిమ్మ్రి నా కంటి ననిన
నీవు సావవు నీతండ్రి నిన్ను జమునిఁ
జూడఁ బొమ్మ్రని పనిచినఁ జూచి తంద
యరుగు మమ్మ్రినివగ వేద ననియె నతఁడు.

455. వ. అనుటయు నట్లకాక మగిడిపోయెద నీకడకు వచ్చితి ధర్మ్రనుయుండ వగు నిన్ను దర్శించితిం బుణ్యలోకంబులు దర్శింప వేడ్క వుట్టెడుఁ జూపవే యని విన్నవించిన.

456. ఉ. అంచితవాహనాకలితయానముఁ దేరఁగఁ బంచి నన్ను నె
క్కించి సహోధిరూఢుఁ డయి కేల్ దనకేల నమర్చి సత్కథా
సంచయవ ర్తనుం డగుచుఁ జారుముఖాబ్జవికాస మొప్ప వ
ర్తించుచుఁ బుణ్యలోకములు ప్రీతి యెలర్పఁగ నాకుఁ జూపినన్.

457. తే. నయనములకుఁ జిత్తమున కానంద మెసఁగు
నట్టి మణి[1]గేహవాపికోద్యానములను
బరమ భక్ష్యభోజ్యాత్మకగిరులు హృద్య
దుగ్ధఘృతమయ ఘనసరిత్తులును గంటి.

458. వ. మఱియు గంధమాల్య దివ్యాంబరాభరణప్రముఖంబులగు భోగయోగ్య పదార్థంబులు మహారాసులై యుండ నాలోకించితి నీలోకంబు లేపుణ్యంబులు సేసినజనుల కనుభావ్యంబు లని యడిగితి నడిగిన ధర్మ్రరా జిట్టిట్టివారి వని యెఱింగించి యిందధికవిభవంబు లైన యట్టిమానీయ స్థానంబులు గోదానంబు లాచరించినవారలయవి భక్ష్యభోజ్యగిరులును దుగ్ధఘృతనదులును వారివ యని చెప్పి వెండియు.

---

457. 1. మయవాటికోద్యానములును - స

459. క. మానితపాత్రము సదను
స్థానంబును ప్రీతిభ క్తి సంపన్నతలున్
ధేనువు మేలిమియుం గల
దానముఫల మిట్టి దనఁగఁ దరమె యజునకున్.

460. తే. బలము లేఁ ప్రాయమును రూపుఁ గలుగునట్టి
[1]గనపయెద్దు సద్ధర్మవిప్రునకు నిచ్చి
నతఁడు సద్విధి గోదాన మాచరించి
నతని పడసినగతిఁ గాంచు ననఘచరిత.

461. క. గోవులు సూర్యుని యుజ్జ్వల
గోవుల యట్లగుటఁ జేసి గోదానపరుల్
భూవినుతా సూర్యసదృశు
లై వెలుఁగుదు రిట్ల చెప్పు నాగమఫణితుల్.

462. క. అని పలికి వీడుకొలిపిన
మునివర యజమునిచరణముల కెఱఁగి ముదం
బున వచ్చితి ననె జనకుని
మన మానందరసపూరమయతం [1]బొంగన్.

-: ఇంద్రునకు బ్రహ్మ సెప్పిన గోదాన విషయక వాక్యము :-

సం. 13-71-5

463. వ. అని చెప్పిన కుంతీతనయాగ్రజుండు గోదానకర్త లెందేని[1]వసింతు రాలోకం బెట్టి దెఱిఁగింపు మనిన నన్నరదేవునితో దేవవ్రతుండు దీనికి బ్రహ్మవాక్యం బులు గల విట్ల యింద్రుం డడిగిన నతనికి బ్రహ్మ యిట్లనియె.

464. ఆ. అడిగి మేలుసేసి తాలోక మెవ్వరు
నెఱుఁగ కునికిఁ దెల్ల మేను సుప్ర

---

460. 1. ఘనపయెద్దు - శ. ష. అర్థము విచార్యము; ఘనత - కొన్నిప్రతులు.

462. 1. జెఁదెన్ - కొన్నిప్రతులు.

463. 1. వసియింతురాలోకం - కొన్నిప్రతులు.

తాత్ములైన మునులు నతుల పాతివ్రత్య
సతులు నెఱుఁగుదుము విశాలచి త్త.

465. క. విను మయ్యెడఁ గాలక్రమ
మును డప్పియు రోగములును ముదిమియు [1]లేవ
వ్వినుతస్థానం బవ్యయ
మును గేవల సారసంప్రమోదకరంబున్.

466. వ. దానిపేరు గోలోకంబు.

467. క. గురుశుశ్రూషకలును స
త్యరతులు శమదమ వినిర్మలాత్ములు దుర్భ
ద్యరహితులును నిల్లు రను
త్తర మెగునచ్చోట గోప్రదానపరులతోన్.

468. వ. అని వెండియు.

469. ఉ. రాయధనంబు సంగర విధాసముపార్జితముఁ సధర్మకో
పాయసమాహితంబును శుభప్రతిపాదన లబ్ధముఁ మరు
న్నాయక వెండియుం గలుగు నాయపుఁ జొప్పుల సొమ్ములుం దగుఁ
గోయజనార్థసత్క్రియలకుం బెఱుసొమ్ముల నైనఁ గీడగున్.

470. క. విను గోలోకంబును గడ
చిన లోకము గలుగ రూఁది చెప్పెదఁ బుణ్యం
బును గోప్రధానవిధి మిగి
లిన యట్టిది వత్స యొండు లే దరయంగన్.

471. తే. ఆగమాధ్యయనంబు వ్రతాభిరతియు
నై జకర్మశీలము గురుపూజనంబు
మాతృపితృరక్షణముఁ బాత్రమహిమ లప్ర
తర్క్యఫల[1]దాయి యైన గోదాన విధికి.

472. క. అని నిర్దేశించిన న
వ్వనరుహ సంభవుని దివ్యవాక్యంబులు నె

---

465. 1. లేదవ్వినుత - కొన్నిప్రతులు

471. 1. ధామమైన - ఇ. ఓ. క: దానమైన - ల. కొన్నిప్రతులు.

మ్మానమున నిడి గోయజ్ఞము
లనూనవిధి నడపె నింద్రుఁ డమలచరిత్రా.

473. క. నీవును నవధానముతో
గోవుల మన్నింపు పాత్రకోటి కొసఁగు స
త్సేవిత పుణ్యాచరిత్రము
లావెరవునఁ బోల వెన్ని యైనఁ గుమారా.

474. క. అని యిట్లు గోవిశేషము
లనేకభంగులను బాండవాగ్రజునకు శం
తనుసుతుఁడు సెప్పె నన విని
మునివర యే భంగి వాకంములు మఱి సెల్లెన్.

475. వ. అని యడుగుటయు.

476. శా. ధర్మాధర్మ[1]విదూరనీతి పరవిద్వచ్ఛ్రుతయోగీ జగ
న్నిర్మాణస్థితితంత్ర సంహరణ ధూర్ణి ర్వాహరాగీ మహా
శర్మాపాదనపాదపద్మ సుతపస్వాధ్యాయసద్మా మనో
తర్మద్రాలతికా ఫలత్వలసితా దాంతిస్ఫుటోద్భాసితా.

477. క. ప్రమదవిషాదాదిద్వం
ద్వములా[1]విహితాంతరంగవాసా విశ్వా
గమవేద్యసముల్లాసా
శమరమ్యవి[2]భాస నియమజనితవికాసా.

478. మాలిని. అకలుషహృదయాంతర్యాగ సం[1]సిద్ధిమూర్తి
వికృతిదశకపట్క[2]స్వీకృతి ప్రౌఢవర్తి
సకృపలసదపాంగోత్సార్యమాణాశితార్తి
సకలనిగమచూడాచారు రంగైకవర్తి.

గద్యము. ఇది శ్రీమదుభయ కవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధరాజి
తిక్కనసోమయాజి ప్రణీతంబైన శ్రీమహాభారతంబున నానుశాసనిక
పర్వంబునందు ద్వితీయాశ్వాసము.

---

474. 1. శాంతనవుండు నెవ్వె - వ. వీ. శ. ష. న.

476. 1. నిరూఢి - కొన్నిప్రతులు.

477. 1. విహితాంతరంగ - వెక్కుప్రతులు. 2. ధాన, భావ - అనిపాఠములు.

478. 1. వేద్య - వీ: సిద్ధ - క. చ. ల వా. (1965) శ. ష. 2. స్వీకృత - శ. ష. కొన్ని ప్రతులు.

శ్రీ మ దా ం ధ్ర మ హా భా ర త ము

ఆనుశాసనిక పర్వము - తృతీయాశ్వాసము

—o—o—

[1]శ్రీమహిమ దానకరుణా
[2]భూమోద్భాసి బహునామ పుణ్యస్తోమా
[3]రామహృదయధామ విత
ర్క్ష మేయవిభూతిసీమ వారిహరనాథా.

—: ధర్మజునకు భీష్ముం డనుశ్లేయంబులఁ జెప్పుట :—

సం. 13 - 74 - 1.

2. వ. దేవా వై శంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు గోవుల[1]మహిమ భావంబు [2]విని పాండవాగ్రజుండు భీష్మునితో ధర్మంబులు తేటపడ ననుగ్ర హించుచుం బయిలోట వాపి నన్నుం గలిపికొని కృపకు భాజనంబుగాఁ జేయుటం జేసి కొంకక యింకను నడిగెదఁ దాత్పర్యంబున ననుష్ఠింపవలయు నవి యెయ్యవి యెఱింగింపవే యనుటయు నతనితో నతండు.

3. సీ. విను నియమంబును వేద[1]పాఠంబుఁద
ద్ధరణంబు దమము నధ్యాపనంబు
నప్రతిగ్రహమును నాత్మీయకర్మని
ష్ఠయు సకలేంద్రియజయము సత్య

---

1. 1. శ్రీమహిమూదానకరుణ - అ ఇ. ఐ. ఓ. ఔ. ఖ; శ్రీమహిమాధానకరణ - ఈ; శ్రీమహిమారాధనకర - ఒ; శ్రీమహితదాన - న. 2. భూమోద్భాసితసనామ - ఇ. ఉ. శ. ష. న. 3. రామదయాధామ - అ. ఈ; రామజయోద్ధామవిత - ఎ.

2. 1. మహానుభావత్వంబు - ఈ. 2. వినిన - అ. ఉ. ఓ.

3. 1. పాఠము తదుద్ధరణంబు - ఆ. ఎ; పాఠంబు నుద్ధరణంబు - ఉ.

నిరతియు[2] శ్రుతదానపరతయు బ్రహ్మ వ
ర్యముఁ బితృశుశ్రూషణమును మాతృ
శుశ్రూషణము గురుశుశ్రూషణము నను
కంపయు గోవ్రతసంపదయును

ఆ. వత్స యాచరింపవలయునట్టివి యని
పలుకుటయును నానృపాల[3]వరుఁడు
గోప్రదానవిధి యకుంఠిత[4]కృప నాకు
నెఱుఁగఁ జెప్పవే సమిద్ధ[5]బుద్ధి.

4. వ. అని యడిగిన యక్కుఱుపతికిం గురుపితామహుం డి ట్లనియె.

5. ఆ. తనియ మేసి నీరు ద్రావి మందకు వచ్చి
సౌఖ్య మెసఁగఁ బసులు శయన మొంది
యుండ నచట [1]నియతి నుండి మాంధాతృండు
పరమభక్తి నమరగురునిఁ దలఁచి.

6. వ. ఇట్ల యడుగం [1]గలవాఁడై కరంబులు మొగిచి బహువిధంబులం బ్రస్తుతించిన నాపురుహూతపురోహితుండు ప్రత్యక్షం బగుటయు నప్పుడమిఱేఁ డమ్మహాత్ముని పాదంబులకుం బ్రణమిల్లి యడిగిన నద్దేవగురుం డన్నరదేవోత్తమున కి ట్లనియె.

—: బృహస్పతి మాంధాతకుఁ దెలిపిన గోదానవిధి ప్రకారము :—

నం. 13_75_4

7. ఆ. పుణ్యదినమునందు భూసురానుజ్ఞతో
నుపవసించి గోవు లున్నమంద
కరిగి పరమనియతి నయ్యహోరాత్ర మ
గ్గోష్ఠమున వసించి నిష్ఠతోడ.

---

2. యుఁగృతదాస-ఒ. ఓ. క; ఁగృపాదాన - ఎ. 3. కుండు - అ. ఈ. 4. వ్రత-ఉ; మతి - ఎ. 5. చరిత, తేజ - అనిపాఠములు.

5. 1. నిలచియుండి - అ. ఈ.

6. 1. దలంచిన వాఁడై కరంబులు - ఐ. ఔ. ఖ.

8. వ. మఱునాఁడు.

9. ఆ. సంగవాభిధానసతాఁకలమునఁ దన
యిచ్చుగోవుఁ [1]బేర నెలమిఁ బిలిచి
యజుఁడు కరుణఁ జెప్పినట్టి యవ్వాక్యర
త్నముఁ బఠించునది యుదాత్తచరిత.

10. ఆ. తల్లి గోవు వృషము దండ్రి గర్భప్రదే
శంబు దివము [1]ధరణి సంప్రతిష్ఠ
యని పఠించి యోగ్యుఁడగువిప్రు నర్చించి
పలుకవలయు నీగి కలిమి దెలియ.

11. వ. తదనంతరంబ.

12. క. సారములగుగోవులు [1]మ
ద్ఘోర [2]సకలకల్మషములఁ [3]ద్రుంచును సౌమ్య
త్వా[4]రూఢంబులు శాశ్వత
సారోదారపద మిచ్చి సౌఖ్యముఁ [5]జేకూర్చున్.

13. క. అనిపలికి గోవు నిచ్చితి
ననుచు నుదకధారఁ బ్రీతి నవిప్రుకరం
బునఁ బోయవలయు నర్ఘ్యం
బనిచెప్పుదు రజ్జలంబు [1]నాదిమునీంద్రుల్.

14 క. విను [1]శిష్యుఁడు వ్రతశీలుం
డనఘుఁడు శాంతుండు దాంతుఁ డక్రోధనుఁ డీ

---

9. 1. జేత - ల.

10. 1. దలఁప - ఔ. ఖ.

12. 1. మద్ఘారి - ఎ. ఔ. 2. నరక - ఉ. ఊ. 3. ద్రుంచుచు - అ. ఈ. ఊ. ల.
4. రూఢములై - కొన్నిప్రతులు. 5. జేయున్ - ఊ. చ.

13. 1. లాదిమునీంద్రుల్ - ఒ. వీ. శ. ష.

14. 1. విప్రుడు - కొన్నిప్రతులు.

వినుత ప్రదానవిధికిని
జననాథవరేణ్య యెఱుఁగు [2]సత్పాత్రంబుల్.

15. ఆ. ఇవ్విధమున గోవు నిచ్చినయాతండు
చంద్రలోక[1]వసనసౌఖ్య మొందు
ని సురేంద్రమంత్రి యమ్మహీపాలతో
నాదరమున నిట్టు లనియె మఱియు.

16. ఉ. మానవుఁ డోపి యాశ్వయుజమాసము [1]రెండవునట్టమిం దగం
బూని దినత్రయంబు పరి[2]పూజితగోష్ఠతలంబునఁ ప్రతా
ధీనతఁ బెండ యన్నమును ధేనువుమూత్రముఁ [3]బాలుఁ బానముం
గా నియతిఁ వసించి బహుకామ్యఫలంబులఁ బొందు భూవరా.

17. వ. అని చెప్పె నట్లు బృహస్పతి నిర్దేశించినతెఱంగున మాంధాతృండు మహీ
సురులకు గోవుల నిచ్చి యుభయలోకంబులను [1]వినుతుం డయి వెలింగె
నవ్విధం బెఱింగె గోప్రదానపరులై న భరతదిలీప[2]భగీరథదాశరథిప్రభృతిభూప
తులు పుణ్యలోకంబులు వడసిరి పాండవాగ్రజా నీవును దేవగురూపదిష్టంబు
[3]లయిన యివ్వాక్యంబులు భావగతంబులు సేసికొని గోవిషయవిధిజ్ఞుండవై
విప్రోత్తములకు నుత్తమగోప్రచయంబుల నిమ్మనిన నమ్మనుమందు [4]తాతకుం
బ్రీతిం[5]బ్రణామంబు సేసిన నమ్మహాత్ముండు వెండియు నవ్విభున కిట్లనియె.

18. క. రేపకడ నీరు ద్రావక
మేపు గొనక [1]మున్న గోవు మిక్కిలి భక్తిఁ
భూపాల యిచ్చునది ది
వ్యాపార[2]సుఖంబుఁ బడయ నాత్మఁ దలఁచినన్.

---

2. సత్పాత్రముగన్ - ఆ.

15. 1. వాససౌఖ్య, భవనసౌఖ్య, వసతిసౌఖ్య - అనిపాఠములు.

16. 1. రెండవయష్టమి - కొన్నిప్రతులు. 2. పూరిత-వ. కొన్నిప్రతులు. 3. నెయ్యిపాలునుం - ఎ. ఓ. క; పాలునెయ్యునుం - వ.

17. 1. వినతుండై వెలింగె - చెక్కుప్రతులు. 2. దశరథదాశరథి-వెక్కుప్రతులు; 3. లైన - వెక్కుప్రతులు. 4. తాతకుఁబ్రణామంబు - కొన్నిప్రతులు 5. బ్రణమిల్లిన - ఆ. వీ. శ. ప.

18. 1 యున్న - కొన్నిప్రతులు. 2. సుఖంబుసడయ - కొన్నిప్రతులు.

19. క. మొదవులలో నెల్లఁ గపిల
మొదవు [1]వరిష్ఠంబు రాజముఖ్య నియతిమై
నది విప్రున కిచ్చు టరయఁ
దుది దానంబులకు నఱకు దురితాటవులన్.

20. వ. అనిన విని కౌంతేయాగ్రజుండు కపిలగోవున కీవిశేషం బెట్లు గలిగె నెటిం
గింపవే యనుటయుఁ గాంగేయుం డతని కిట్లనియె.

-: గోవులకుఁ గపిలత్వంబు సిద్ధించిన ప్రకారము :-

సం. 13-76-21

21. సీ. దేనత లాఁకొని దేవతాజ్యేష్ఠునిఁ
గానంగఁ బోవ నాకమలజన్మఁ
డమృత మిచ్చిన ముద మారఁగాఁ ద్రావఁ ద
త్సురభిత్వసంపద సురభి వుట్టె
నది సౌరభేయుల నధిప చయుత్పాదించె
నొకయప్పు డిమగిరియుపరితల మ
లంకరించుచు నవి శంక యించుక లేక
యున్నెడ వానిలో నొకటి లేఁగ

తే. చన్నుగుడువఁ దదాస్యనిష్యండమాన
మైనదుగ్ధఫేనము పవమాననిహతిఁ
దూలి తప[1] మ్రగముగఁ జేయు భూలిమౌళిఁ
బడిన నద్దేవుఁ డధికకోపంబు గదుర.

22. క. చిచ్చఱ కన్నదరు లెగయ
విచ్చినఁ గపిలత్వ మొందె విబుధప్రకరం
బుచ్చెరు వందుచుఁ గన్గొన
నచ్చెరువ సౌరభేయు లమలచరిత్రా.

---

19. 1. విశేషంబు - ఒ. క. వ; విశిష్టంబు - ల.

21. 1. మ్రగగతినేయు - ఒ

23 క. అవి బిట్టు [1]బెదరఁ [2]దక్కటి
యవియు [3]నదరి బెదరె నిట్టు లగ్గోవులు వా
ఱె వెసను సోమునిపాలికి
నవనీశ్వర దాని నెఱిఁగి యజుఁ డేతెంచెన్.

24. సీ. ఏతెంచి [1]నిభృతిమై నీశ్వరు చరణాంబు
జములకు [2]నెఱఁగి హ స్తములు[3] మొగిచి
యమృతసి క్తుఁడ వై తి వఖలేశ గోవుల
కెంగిలి లే దిందుఁ డెట్టు లమృత
మొసఁగు నట్టుల గోవులొసఁగు దుగ్ధంబులఁ
దద్వత్సపీతదుగ్ధంబుఁ ఋచియ
కాన కోపము దక్కి కరుణింపు మనియెక్క
కమనీయ వృషభంబుఁ గప్ప మిచ్చె

తే. శివుఁడు ప్రియ మంది దానిఁ గేతువును వాహ
నంబుఁగాఁ జేసి సకలజనంబు [4]నెలమి
వృషభకేతనుఁ డనియును వృషభవాహ
నుం [5]డనియుఁ బేర్కొనఁగ నొప్పి యుండె నధిప.

25. వ. ఇట్లు ప్రసన్నుం డయి గోసంచారం బెందునుం గలుగునట్లుగా [1]ననుగ్ర
హించిన [2]నా[3]సౌరభేయీసముదయంబు మగుడ నన్నగంబునకు వచ్చి
విచ్చలవిడి వ ర్తింపం జూచి తనచూపునం గపిల లయినగోవులకుం [4]దక్కిన
వర్ణంబుల గోవులకంటె ను త్తమత్వంబు గలుగ వరం బిచ్చి [5]విరించిని ష్ఠ్రొలపె
నట్లుగావునం గపిలగో ప్రదానంబు గోదాన[6]కల్పంబున కంతకు నధికంబనిచెప్పి.

26. క. ఈకపిలాఖ్యానము సు
శ్లోకము దీనిపఠనంబు శ్రుతముఁ గలిమలో
ద్రేకంబుఁ జాచి సుతుల న
నేకధనంబులను బెంపు నిచ్చు నరేంద్రా.

---

23. 1. బెదరె - కొన్నిప్రతులు. 2. దక్కిన - అ. ఈ. 3. నువసి - ఇ. శ.

24. 1. ప్రీతిమై - కొన్నిప్రతులు. 2. మ్రొక్కి హ స్తములు - కొన్నిప్రతులు. 3. మోడ్చి - కొన్నిప్రతులు. 4. లెలమి - కొన్నిప్రతులు. 5. డనుచు - ఐ. ఔ. ఖ.

25. 1. వరంబిచ్చి - ఐ. ఔ. ఖ. 2. నాచేరుపసౌర - ఇ. ఏ. 3. సౌరభేయ - చ. కొన్ని ప్రతులు. 4. దక్కటి - కొన్నిప్రతులు. 5. దీవించి వీడ్కొలివె - అ. ఈ. క. 6. కలాపంబంతకు - పెక్కుప్రతులు.

27. **వ.** అనిన విని ధర్మపుత్రుండును దమ్ములును సమ్మోదంబు నొంది భీష్మునకుం బ్రణమిల్లి గోప్రదానంబులు విధిసంపన్నంబులుగాఁ జేయువాఁడై మనంబులం బూని రప్పితామహుం డప్పాండవాగ్రజునుద్దేశించి వెండియు ని ట్లనియె.

28. **సీ.** సౌదాసుఁ డనఁగ నిక్ష్వాకుకులంబున
జనియించె నాతఁడు మునివరేణ్యుఁ
డైనవసిష్ఠుని నాత్మపురోహితు
వినతుఁడైయడిగెఁ బవిత్ర మెద్ది
యని దానికాదరమతిశయిల్లఁగ నమ్మ
హా[1]త్ముఁ డిట్లనియెఁ బుణ్యాత్మ వినుము
గోవు పవిత్రంబు గోవు మావిర్జన్మ
భూమి గో వరయఁగా భూతములకు

తే. నెల్ల నాధారభూత[2]మౌ నీడ్యవస్తు
వతులలక్ష్మికి మూల మత్యంతదురిత
జలనిధికి నోడ నిర్జరసద్మమునకు
[3]ననఘ నిచ్చెన సురలకు మనికిపట్టు.

29. **వ.** అని చెప్పి మఱియును.

30. **క.** పదియును నూఱును వేయును
మొదవులు గలవారు దానములు గా నొకటిం
బదియింటి నూటి నిచ్చిన
[1]నదియు నడియు నడియు సదృశమగుఫలమునెడన్.

31. **క.** వినుఁ గోవులను బ్రభాతం
బునఁ దలఁచుట తద్గుణములు వొగడుట భక్తిం
గనుఁగొనుట యధికపుణ్యము
లని యెఱిఁగించు జనములకు నాగమఫణితుల్.

32. **ఆ.** కిల్బిషంబు గోశకృన్మూత్రముల కేవ
పడుట సకలమాంసభక్షి కైన

---

28. 1. మునియనియె బుణ్యాత్మ - ఎ. 2. మైయొడ్యవస్తు. మైయెనఁగువస్తు - అని పాఠములు. 3. నకఁగ. ననుప, అని పాఠములు.

30. 1. నదియును నదియును సమానమగు - శ.

ఘోరపాప మంధ్రు గోమాంసభక్షణ
మబ్జసంభవాదు లైన సురలు.

33. క. జనములు దుస్స్వప్నంబులు
గని గోకీర్తనము సేయఁగాఁ దద్దురితం
బునఁ బొరయరు గోమయయుత
వినుతాంబుస్నాన మతిపవిత్రం [1]బనఘా.

34. చ. సురభులు సౌరభేయులును సుస్థితి నాకడ నుండుఁ గాత మేఁ
గరము వినీతి గోగణముఁ గన్గొనుచుండెద నర్థి గోసము
త్కరమును నన్ను నెప్డుఁ గనుఁగావుత [1]మం చెద గోవులం దలం
తురు బుధబోధితుల్ భయము దోఁచినచోటులఁ దత్ప్ర[1]శాంతికై.

35. వ. అని నిర్దేశించి వెండియు నమ్మునీంద్రుం డానరేంద్రున కిట్లనియె.

36. క. అరుణధవళ మేచకధూ
సరవర్ణాకలిత గోవిషయదానంబుల్
ఖరకర సురపాగ్నిపవన
వరలోకసుఖముల నిచ్చు వసుధాధీశా.

37. క. విను తక్కినవర్ణంబులు
జనవర గంధర్వసిద్ధసాధ్యాదినివా
స నితాంతసౌఖ్యదములగు
ననిమిషయోషిత్ప్రియత్వ మన్నియు నిచ్చున్,

38. క. ధేనుప్రమాణయగు తిల
ధేనువు నిచ్చిన నరుండు దీప్తుం డగుఁ బు
ణ్యానూనలోకసంవా
సానందోన్నతిఁ జరించు నపతిహతుఁడై.

39. క. బహు[1]రూప విశ్వ[2]రూపక
మహితసురూపత్వ దివ్యమహిమ గలుగు గో

---

33. 1. బధిపా - కొన్నిప్రతులు.

34. 1, మంచును - ఎ. ఔ; యంచును - ఐ. ఖ. 2 శాంతికిన్ - ఎ. గ.

39. 1. వీర్య - ఇ. ఏ. 2. మంగళ - శ.

మహనీయమూర్తి మన్మతి
సహితమగుం[3]గాత మనుట [4]సంపదలొసఁగున్.

40. క. అని మునిచెప్పిన సొదా
సనరేంద్రుఁడు గోప్రదాన[1]సక్తాత్ముండై
యనితర సులభావ్యయ[2]సుఖ
[3]జనకస్థానంబు వడసె జనసంస్తుత్యా.

41. క. అని గంగాపుత్రుఁడు గో
వినుతమహిమఁ దెలియఁజెప్ప విని ధర్మసుతుం
డనఘచరిత్రా [1]యిట్లుం
డునె గోవులవెంపు నావుడుం దగ మఱియున్.

42. వ. అమ్మహాత్ముండమ్మహీపతితో గోవిశేషం బింకను విను మని యి ట్లనియె.

—: వేదవ్యాసముని శుకునకుఁ దెలిపిన గోప్రభావప్రకారము :—

సం. 13-80-6

43. పీ. సర్వజ్ఞుఁ డగుపరాశరనందనుని పాద
[1]పద్మంబులకు [2]దృఢభ[3]క్తినెఱిఁగి
యతని నందనుఁడు [4]సమంచితమతియును
నవుశుకుం డెల్ల వస్తువులకంటె
నధికతమంబును యజ్ఞమూలంబును
నగునది యెయ్యది యతులకరుణ
నాకెఱిఁగింపవే నావుడు నమ్మహా
తాత్ముఁడి ట్లిదము మహానుభావ

తే. మనఘ యెందు నెక్కాలము నవ్యవస్తు
వులకు లే దరయంగ గోవులకుఁ దక్కఁ
బుణ్య[5]తమతయు యాగవిభూతి[6]మూల
కారణత్వంబు [7]వానిక కాక [8]కలవె.

44. క. అని చెప్పి మఱియు నిట్లను విను
గోవులు పరమనియతి వేధఁ గొలువ నె
మ్మన మలర నతఁడుగ నుఁగొని
మును వానికి లేనిశృంగములు గల్పించెన్.

---

41. 1. యిట్లుండును - వా; యిట్లుండునె - పెక్కుప్రతులు.

43. 1. పంకజంబులకునుభక్తి - ఓ. 2. నతి - ఊ. వ. శి. ప్రమొక్కి - ఇ. ఏ. 4. నంచిత మతియును నగుశుకుడెల్లపుణ్యావస్తువులకంటె-కొన్నిప్రతులు. 5. తరమును,తమమును-అనిపాఠములు. 6. దాన-అ. ఈ. 7. వానికె - కొన్నిప్రతులు. భారతమునందు ఏవార్థకమునవానికిఁగాక-'అ'మాత్రమే కనబడును. వీ.శ.ష. 8. కలదె-కొన్నిప్రతులు.

45. వ. అట్లు కొమ్మ లొసఁగి సురమునిలోకంబు నాలోకించి.

46. చ. పరమపవిత్రముల్ యజనభాజనముల్ దము విన్నఁ జూచినన్
దురిత[1]చయంబులం దొలఁగఁ ద్రోవఁగఁ జాలు బ్రధానకర్త కు
త్తరగతిలాభవై భవము తంగెటిజున్నుగఁ జేయుగోవు లె
వ్వరు దగ వీనిఁ గొల్తు రనివారణఁ జొత్తురు వారు నాకమున్.

47. వ. అనియె[1] గోవ్రలపావనత్వంబు వి శేషించి చెప్పెద వినుము.

48. సీ. అమలాత్మ గోవుమూత్రముఁ బాలునేయిని
బానార్హ్మగు పెండతోన వరుస
[1]మూఁడుదినంబులు [2]మునుద్రావి మఱిమూఁడు
దివసంబులందు వాయువు భుజించి
యవలు నుగ్గుగ ధేనునివహంబు ద్రొక్కించి
వెలవ నత్తెఱఁగు నూకలన కాఁచి
నెలలు మూఁడత్యంతనియతి నాహారంబు
గొన బ్రహ్మహత్యఁ బోలినవి యైనఁ

తే. బాయుఁ బాపముల్ దివిజు లీపావనక్రి
యా[3]విధానంబుననకాదె యసురగణము
గెలిచి రావులనేయి విప్రులకు నీగి
దాని వ్రేల్చుట [4]ద్రావు టుదాత్తతరము.

49. క. విమలాంబువుల నుపస్ప
ర్శము నిర్వర్తించి గోప్రచయమధ్యమునన్
దమయుతముగ గోమతిచి
త్తమున[1] జపించిన [2]శుచిత్వధన [3]మొడఁగూడున్,

50. తే. అగ్నిసన్నిధి గోనిచయంబునడుమ
బ్రాహ్మణులపాల గోమతీపఠన మాచ
రించినను విన్నఁ గోర్కి సిద్ధించు గోవుఁ
గడచినట్టిది లేదు జగత్త్రయమున.

---

46. 1. భయంబులన్ - ఈ. ఊ. చ. వీ. శ. ష.

47. 1. యగ్గోవుల - కొన్నిప్రతుల.

48. 1. మూఁడేసిదినములు-స. కొన్నిప్రతులు; మూఁడేనిదినములు - స. 2. యొగి - ఎ.క. వ. 3. నిధానంబున - వా. 4. ద్రావుటు(డు)త్తారకములు - స. కొన్నిప్రతులు.

49. 1. నఁబఠించిన - ఊ. ఎ. 2. శుభత్వధనమొనగూడున్ - గ. 3. మొనగూడున్ - కొన్నిప్రతులు.

51. క. అని యిట్లుపన్యసించిన
జనకవచనరచన గల్గు సార మఖిలముం
గని శుకుఁడు గోసమారా
ధనతత్పరచిత్తుఁ డయ్యె ధర్మతనూజా.

52. వ. అనిన విని పాండవాగ్రజుండు బ్రహ్మ విశ్వంబునకు విభుండు తదీయస్థానంబు నకు మీఁదు గోలోకం బని విందు నట్లుగాఁ గతం బేమి యని[1]యడుగుటయు నాపగాతనయుం డతని నాదరభరితుం డగుచు నాలోకించి వినుము వివరించెద విశ్వకర్మ తపోనియతుండయి యజ్ఞార్థంబును మోక్షార్థంబునుంగా నమృత మయమూర్తియుఁ గామరూపిణియు నగు సురభి యనుకన్యకం దనమ నోవృత్తిం గల్పించి మహాతేజోమయుండగు నొక్కపురుషుని సృజియించిన దేదీప్యమానుండగునాతం డతిమనోహరాకృతి యగునయ్యతివం గనుంగొని కామమోహితుం డయియూర్తి నొందుటయు నఖిలలోక[2]పావనుండైన చతు రాననుండు సన్నిహితుండై మార్తో భవ యని పలికి యతని యూర్తత్వం బుడిపి తనపల్కుకారణంబుగా మార్తాండనామం బొసంగి యన్నారీరత్నంబు నిచ్చి యన్నెలంతకు నీకును జనియించిన యపత్యంబులు యూగాపవర్గార్థ కీరజనకంబులై మదీయలోకంబునకు నుపరిభాగంబున వర్తింప వరం బిచ్చితి ననియె [3]నట్లొందినయయ్యిరువురకునుం బ్రభవించిన సౌరభేయీకులం బాకమలాసను నిర్దేశించినట్టిదై సురాసురప్రముఖనిఖిలజనంబులకు నమ స్కార్యంబును సపర్యాభాజనంబును నయి రాజిల్లు నని చెప్పి వెండియు.

53. క. అది కారణముగ గోవులు
తుది ముట్టిన పెంపు గలిగి దురితహారగుణా
[1]స్పద మయి తమ్మ సభక్తిక
[2]హృదయులగుచుఁ గొలుచువారి కిష్టము లొసఁగున్.

54. క. అని చెప్పినఁ బాండున్నృపతి
తనయుఁడు మార్తాండసురభిదాంపత్యమున
మును పుట్టిన ప్రజ యెయ్యది
విన వలతు మహాత్మ చెప్పవే నా కనుడున్.

---

52. 1. యడిగిన - పెక్కుప్రతులు. 2. పాలకుండగు, పాలకుండైన - అనిపాఠములు. నట్లొ ప్పిన - అ. ఈ. ఉ. ఊ

53. 1. స్పదములయి తము - వీ. శ. ష. 2. హృదయ తదగఁగొలుచు - ఉ. ఊ.

55. వ. భీష్మం డిట్లనియె.

56. తే. తపము పెంపున సురభి మార్తాండువలన
ధరణినాథ యేకాదశాత్మజులఁ బడసె
నిగమసంకీర్తనీయులు నిఖిలలోక
పతులు వారు బ్రాహ్మణులకుఁ [1]బ్రకృతి సుమ్ము.

57. వ. వారల నేకాదశ[1]రుద్రులంగా నెఱుంగుము.

58. తరు. అనఘాత్మ యజపాదుఁడన నహిర్బుధ్న్యుఁడనఁ గడు విలసిల్లి త్ర్యంబకుఁ డీతఁ
డనఁగ వృషాకపి యన నొప్పి శంభుఁ డనుపేరి పెంపున నమరి కపాలి
యనఁగ రైవతుఁ డన నతులానుభావ మతిశయిల్లఁగ హరుఁ డన బహురూపుఁ
డనఁ గీర్తిఁగని యుగ్రుఁ డన విశ్వరూపుఁడన బేర్చి యా[1]రుద్రు లర్చితు లైరి.

59. వ. [1]తదనంతరంబ [2]సౌరభేయీ[3]ప్రచయంబు ప్రభవించె నగ్గోకులంబు [4]విశేషం
బాకర్ణింపుము.

60. సీ. ఆననంబునను జిహ్వాను శృంగముల బల
వైరిరంధ్రంబుల మారుతుండు
కకుదంబునందు శ్రీకంఠుడు పదముల
యందు మరుద్గణ మనఘ కుక్షి
వహ్ని చన్నుల సరస్వతి[1]పెండఁ బంచిత
మున లక్ష్మియును గీర్తియును గ్రమమును
రుధిరంబునందుఁ జంద్రుఁడు హృదయంబున
భగుఁ డనుదేవత పాల వేధ

తే. [2]వెండ్రుకలయం దనుష్టానవితతి దోఁక
ధర్ముఁ డడుల సూర్యుండు చర్మమునఁ[3]ద

---

56. 1. బతులు - ఆ.

57. 1. రుద్రులనియెఱుం - కొన్నిప్రతులు.

58. 1. రుద్రులంచితులైరి - కొన్నిప్రతులు.

59. 1. అనంతరంబ - పెక్కుప్రతులు. 2. సౌరభేయ - కొన్నిప్రతులు 3. ప్రపంచంబు, సముదయంబు - అనిపాఠములు. 4. విశేషంబువినుము - ఐ. ఔ. ఖ. ల.

60. 1. వేఁడ - ఔ. ఉ. వ. 2. వెండ్రుకలయంచు - పెక్కుప్రతులు. 3. ననుబరఁగు భూమియుమతిసంధిపట్ల - ఉ. ఊ.

పంబు సిద్ధితేజము సంధిపట్ల [4]సిద్ధు
లునికి గల[5]దఁటె గోవు నేమనఁగ వచ్చు.

61. వ. మఱియు నొక్కటి యక్కజంబగునది గోమహ[1]భావప్రకటంబయిన యితి
హాసంబు సెప్పెద వినుము.

—: సుమిత్రుఁడను మునిచే శోషింపఁబడిన గోవుల ప్రభావము :—

సం. 13_120_1. (కుంభ)

62. తే. త్రిశిఖరం బను పేరి ధాత్రీ[1]ధరమును
పాంతమున రుద్రకల్పితంబై న కూల
హాభిధానకల్లోలిని శోభితోప
[2]కంఠమై యొప్పుఁ ద త్తీరకాననమున.

63. వ. భృగువంశసంభవు లగు [1]సంయమీశ్వరులు గొంద ఱాశ్రమంబులు గావించు
కొని తపఃపరులై యుండుదు రందు సుమిత్రుం డనుపేరం బరఁగి పరమా
చారభవ్యుం డగునొక్క భార్గవునకు నంగిరసుం డనునొక్కమహోద్విజుండు
సఖ్యంబునను సౌజన్యంబునను గోశర్కర యొసంగిన నమ్మునిని తనగోవు
నయోషధి మేపి పోషించిన నది సుపుష్టయు సుస్వరయు సురూపయు నై
యొక్కవృషభంబుపొందు వడసి గర్భిణియై మిథునంబు నీనిన.

64. క. అమ్మిథునము బహుసంతా
న మ్మయ్యెం బెరిఁగి క్రమమునను గోనిచయం
బిమ్మెయిఁ బెక్కుసహస్రము
లమ్మునికిం గల్గె గోవు లతఁడును వానిన్.

65. తే. [1]వేడ్కఁ జూచుచు నెప్పుడు వెనుకఁ[2]దిరిగి
మేపు నీరును గలచోటి కోపి [3]వెలిచి

---

4. నబ్ధులు-అ. ఈ. 5. వటె,దట్టె, వట్టె,వట్టి, అనిపాఠములు.

61. 1. భావంబు - ఆ. ఉ. ఎ. ఐ. క. ఖ. వ.

62. 1. ధరంబు ప్రాంతమున - ఆ. ఇ. ఏ. వ. శ. ష. 2. కాంతమై - ఏ. శ. ష.

63. 1. సంయమివరులు - పెక్కుప్రతులు.

65. 1. వేట్క - ఇట్టి రూపము తాళపత్రప్రతులందు కనిపించుచుండును. 2. దగిలి - కొన్ని ప్రతులు; దిరుగు - శ. ష. 3. వెనిచి, విల్చి, వెనిచి - అని పాఠములు వెనుచు అనురూపము కాన్పించలేదు.

పాలు గ్రేపులు గుడువ సప్రమదుఁ డగుచు
దాను గో స్తన ఫేనంబు గ్రావి యుండు.

66. క. దాననచేసి యతనికిఁ
ఫేనపుఁ డనునామ మొసఁగెఁ బ్రియమున మునిస
[1]మ్మానితుఁ డగు గౌతముఁ డి
ట్లానిర్మలబుద్ధి గోసమారాధకుఁ డై.

67. వ. వర్తిల్లుచుండ నొక్క-నాఁడు కామరూపిణు లగుగోవులు కొన్ని కాంతా కారంబులు గైకొని కమనీయం[1]బగు కొలన జలక్రీడలు సలుపుచుండఁ దోడి ధేనువు లచ్చట[2]మెలంగి కనుంగొని మి రెవ్వ రని మానుషభాషణంబుల నడి గిన నయ్యంగనాజనంబులు.

68. తే. ఏము గోవుల మనవుడు నిట్టియద్భు
తానుభావంబు మీకెట్టు లావహిల్లె
[1]ననిన విని వానితోడ నయ్యతివ లిట్టు
లనిరి మా తెఱఁ గేర్పడ వినుఁడు మీరు.

69. వ. హవ్యకవ్యాంబులకు నతిథిపూజనంబులకు నిజాహారంబులకు సద్ద్విజావలి సంతో షింప నింపారుపాలు వారికిం గురియుదుము కృషి[1]క్రియాసర్వనిర్వ ర్తనంబు లకు మాపుత్తు[2]లం బనుతు మాసుకృతంబుల నివ్వి శేషంబులు గలిగె మాకును గోలోకంబును సులభంబు మీ రాసు[2]కర్మంబులు సూచి [3]యసూయ [4]సేయు దురు గావున.

70. క. [1]క్రేపులు తో రా దుర్గతిఁ
ద్రోపింపఁ[2]గలార యిట్టి భావిచరిత ము

---

66. 1. మ్మానితమతియగు గౌతముఁడా నిర్మల - ఉ.

67. 1. బైన నొక్క-కొలన, బగునొక్క-కొలన - అని పాఠములు. 2. మెలంగుచుండి కనుం గొని - ఓ. ఓ, క. వ; మెలంగివారింగనుంగొని - అ. ఈ.

68. 1. ననిఁగొనవివానితోడ - కొన్ని ప్రతులు.

69. 1. క్రియాదిసర్వ - ఐ. ఖ: క్రియానివర్తనంబున(ల)కు - కొన్ని ప్రతులు 2. సుకృతం బులు - ఎ. ఏ. ఓ. ట. 3. యసహ్యంబు - ఓ. క. 4. పడుదురు - ఆ.

70. 1. క్రేపులును మీరు దగగతి, క్రేపులును మీరు దుర్గతి, క్రేపులు మీరలు దుర్గతి - అని పాఠములు. 2. గలారలిట్టి - కొన్ని ప్రతులు.

ద్దీషితబోధమునం గని
మీపై కృపఁ జెప్పవలసె మీకుం దెలియన్.

71. వ. అసుటయు నగ్గోవులు దీనాననలై.

72. క. గోవులకును [1]గోవులు గతి
గావున మీ రరసి సుగతి గలుగు[2]తెరువు మా
కేవిధినై నను జెప్పం
గా వలదే [3]యనిన నట్ల కాకని వారల్.

73. తే. రంతిదేవుండు వేవత్సరములు సేయు
నధ్వరమునకుఁ బశువులై యరుగుఁ డతఁడు
విశసనము సేయ గోలోకవిభవ మొందఁ
గాంతు రని నెమ్మిఁ బల్కిన [1]సంతసిల్లి.

74. సీ. అగ్గోవు లవ్విభు నధర్వంబునకుఁ బో
నుత్సహించుటయు నం దొక్కగోవు
మనము సుమిత్తు[1]నిధన మాతఁ డనుమతి
సేయక యెట్లుమోఁ జెల్లు ననిన
నాతనిఁ జంపుద మతఁడును గోలోక
మున[1] కేఁగుదెంచుఁ గా కని కడంగి
చని మునిఁ దేటీచూడను జాల [2]కంతంత
నతిభీతిఁ గ్రమ్మఁజీ యరుగుటయును

తే. గొన్ని కపిలధేనువు లతిక్రూరచిత్త
లేము వధియించెదము మాకు నేమి మేలు
సేయువారలు దగ మీరు సెప్పుఁ డనిన
నన్ని మొదవులు నేక [3]వాక్యత్వ మొంది.

75. ఆ. సకలవర్ణ ధేను సమితికి నెల్లను
గపిలగోవు శ్రేష్ఠ గాఁగఁ గపిల

---

72. 1. గోవుల, గోవులె - అని పాఠములు. 2. వెరవు, తెఱఁగు - అని పాఠములు,
3. యనుడు - కొన్ని ప్రతులు.

73. 1. సంతసించి - ఐ. ఖ.

74. 1. కరుగుదెంచు - ఎ. 2. కెంతయు - ఉ. 3. వాక్యంబునొంది - ఆ. ఎ. ఔ.

నీగి గోశతంబు నిచ్చిన యట్లుగా
వరము మీకు నిచ్చువార [1]మనియె.

76. వ. అనిన విని కరంబు ప్రియంబునం గామరూపిణులై న యగ్గోవులు రూపాంత రంబులు గైకొని యాభ్రుగువంశవర్యులపాలికిం బోయి యేము గోమాతలము నీదగు గోసమారాధనంబునకు మెచ్చి వరం బిచ్చువారమై వచ్చితి మిష్టం బెయ్యది యడుగు మనుటయు నమ్మునిని యిప్పటియట్ల యెల్లప్పుడును గోవులవలన భక్తిస్నేహంబులు గలుగ నిం డనియె నమ్మాటకు నవి యట్ల యయ్యెడు గాక యని పలికి వెండియు నిట్లనియె.

77. క. ఈలోకం బేటికి మన
గోలోకంబునకు రమ్ము కులవర యనుడుం
జాలుదునే [1]మద్గోర
క్ష్నాలి విడిచి యందు రాక కని ముని వల్కెన్.

78. క. విని యాధేనువు లాతని
తను వాకసమునకు నె ది తమ యోగబలం
బునఁ జైతన్యముఁ బాపి య
వనిమీఁదఁ గళేబరంబు[1]వై చి రయమునన్.

79. క. కొమ్ములఁ గాళ్లం బిండిగఁ
గ్రుమ్మి [1]మగిడి పోయి పూసగ్రుచ్చిన[2]గతి ముఁ
తమ్మిం బనిచినగోవుల
కమ్మునితెఱఁగెల్లఁ జెప్పి హర్ష మొనర్చెన్.

80. వ. గోలోకంబునకు ముఖ్యులగుగోమాత లంతయు నెటింగి తమకడకుం జనుదెం చిన సుమిత్తు నాదరించి సుదతులై విహరించినగోవులు మొదలుగా సకల గోవులతెఱంగు నతని కెటింగించి నీకు నిది మేల కాక యని పలికి యతనిం

---

75. 1. మనిరి - ఆ. ఏ. క. గ. వ.

77. 1. గోగణరత్నాలి - ఇ. ఏ.

78. 1. వైచె - ఆ.

79. 1. మగుడి - వెక్కు ప్రతులు. 2. యట్లున్, రీతిన్ - అని పాఠములు.

బ్రీతునిం జేసి బ్రహ్మ[1]ఘాతిక లయిన యన్ని గోవుల[2]కును మీవంశం బఱుచి వదనం బయ్యెడు మని శాపంబి[3]చ్చిన నాధేనువులు రంతి[4]దేవుపాలికిం బోయి సుగతి వేఁడి తమ్ముం బఱువులంగా [5]విశసింపుమని [6]మానుషభాషణంబులం బ్రార్థించుటయు.

81. క. మిమ్ముఁ దెగఁ జూచి సద్గతి
కెమ్మెయిఁ బోవంగ నేర్తు నే నని వినయా
ర్ద్రిమ్మగ బ్రొక్కుఁ బలికిన
నమ్మానవపతికి [1]నిట్టులను నగ్గోవుల్.

82. క. [1]జ్ఞానుల యీపనికై నినుఁ
గానఁగఁ బుత్తెంచి రట్లు గావున సుమనో
మానితగతి నీకును నగు
భానునిభా నీ యళంబుఁ బరఁగు జగములన్.

83. క. నావుడు మిలోపల నొక
గోవై నను మోహ[1]వశతఁ గూరుటయు మఖం
బావేళఁ బరిసమాప్తము
గా వలయును వినుఁడు సమయకల్పన దెలియన్.

84. క. అని యవ్విభుండు వలికిన
విని గోవులు సమ్మతింప విశసించుచు వే
ల్చె నతఁడు యజ్ఞానలమున
ననేకగోచయములం బ్రమాకలనమునన్.

85. క. ఒకనాఁడు గో వొకటి లేఁ
గకుఁ జన్నిచ్చుచును దానిఁ గనుఁగొని నీ విం

---

80. 1. ఘాతకులైన, ఘాతినులైన - అని పాఠములు. 2. కతంబున మీవంశంబఱుచి - ఉ. ఊ. 3. బిచ్చెనంత నద్ధేనువులు, బిచ్చెనాధేనువులు - అని పాఠములు. 4. దేవుని కడకుం - వా. దేవునిపాలికి - అ.గ.ల.వ వీ.శ. ష. 5. హింసింపుమని - ఊ. 6. మానుషాకారంబులం - ఓ.

81. 1. గోవులనియెనరేంద్రా - శ. ష.

82. 1. జ్ఞానులు నినునీపని కైకానఁగ - ఓ.

83. 1. పరత - కొన్ని ప్రతులు.

కకటా యెక్కడఁ జేరెద
వకృపులు వచ్చెదరు చంప నని పల్కుటయున్.

—: గోవులు రంతిదేవు యజ్ఞపశువులై గోలోకంబునకుఁ బోవుట :—

సం. 13-123-26 (కుంభ)

88. వ. మహానుభావుండు గావున నప్పలుకులు విని రంతిదేవుం డయ్యాగంబు సుప్ర యోగంబుగా సమాప్తంబు గావించెఁ గొన్నిగోవులు కడమ వడి పుడమిన నిలిచె నధ్వరోపయోగంబు వడసిన గోగణంబులు గోలోకంబునకుం [1]బ్రమో దంబునం బోయెఁ దదీయ చర్మాస్థిశ్రేణులు [2]తటంబులై తనరం బ్రభూత రక్తమేదఃపంక్లేదంబు లేఁ[3]పాటి చర్మణ్వతి యనుపేరం బరఁగెనారంతిదేవభూ పతియును యజ్ఞసమృద్ధుండై వృద్ధశ్రవునితోడి సంఖ్యం[4]బునం బొలిచి యష్టయ[5]నాకంబున సుశోకుండై యుండె ఘేనపాఖ్యుండును గోలోకంబున శాశ్వతుండై వసించె నని చెప్పి భీష్ముండు వెండియు.

87. సీ. మానవనాథ యీనఘేపాఖ్యానంబు
బదరికాశ్రమమున బాదరాయ
ణుఁడు ప్రీతి నారాయణునకుఁ జెప్పిన నమ్మ
హాత్ముఁడు గోయజనార్థియగుచు
నిది గొనియాడంగ విదితమై జగమునఁ
బరఁగెఁ బుణ్యతమంబు పావనంబు
దీనిఁ బఠించిన వీనుల నించిన దుఃత
[1]వర్గంబులఁ బొరయ వలదు

తే. పూరున్నృపకుల[2]భూషణ [3]పూతచరిత
నీవు నతిభక్తి గలుగుము గోవులందుఁ

---

86. 1. బ్రమదంబునం - కొన్ని ప్రతులు. 2. దట్టంబై దట్టంబులై - అని పాఠములు. 3. క్రవ్యంబులేఁపై - అ. ఈ; పూరంబులేఁపై - శ. 4. బొనరిచి, బొనర్చి - అని పాఠములు. 5. లోకంబున - కొన్ని ప్రతులు.

87. 1. దుర్గంబుల - ఇ. ఈ. ఉ. ఊ; వర్గంబుల దొరఁగునంద్రు - శ. ష. 2. భూషిత-ఓ. 3. పుణ్య - ఆ. ఎ. ఓ.

బరమనియతి నీతంత్రంబు పఠనవిధియు
నేతదాకర్ణనంబును నెపుడుఁ జలుపు.

88. క. అనిన విని యట్లు చేసెద
ననఘా గోమహిమ యిట్టు లాకర్ణింపం
గనియును [1]దనివి సనదు నా
మన మింకను జెప్పు నీ విమలవాక్యములన్.

89. క. అని ధర్మతనయుఁ డడిగిన
ననయంబుఁ బ్రియంబుఁ బొంది యమరనదీనం
దనుఁ డిట్లను సత్యవతీ
తనయునివాక్యములు నెపెప్పెదను [1]వినుము నృపా.

90. ఆ. గోవిశేష మర్థి నీవు న న్నడిగిన
యట్ల శుకుఁడు దండ్రి నడగె దాని
కాత్మఁ [1]బ్రియముఁ బొంది యామహాసంయమి
యాసుబుది కిట్టు లనియె నధిప.

91. సీ. స్థావరజంగమాత్మకమైన భూతజా
లంబు సుస్థితి గోగణంబు నాశ్ర
యమునన తత్సంభవమును గోవుల యంద
యవి మూలసంతాన మజున కట్లుఁ
[1]గాక [2]సిద్ధులసాధ్యగణములమాతలి
ట్లగుట యెఱింగిన [3]యతఁడు బ్రహ్మ
[4]లోక గోలోకాది [5]లోకాంతరములకుఁ
దనయింటి కరుగుచందమున నరుగుఁ

---

88. 1. దృప్తి (స) చనదు - పెక్కు ప్రతులు.

89. 1. వినుమనఘా - కొన్ని ప్రతులు.

90. 1. సంతసిల్లియామహా - ఆ.

91. 1. గాఁగ, గాన - అని పాఠములు. 2. సిద్ధులు సాధ్యగణములు - అ. ఎ. 3. యవియు - క. 4. లోకంబులావిగా లోకంబులకు నెల్ల - ఎ. 5. లోకోత్తరములకు - స. కొన్ని ప్రతులు.

తే. బరమగతిఁ గోరువారలు పాదముష్టి
యష్టివాక్చిత్తముల గోవు నభిభవింప
కుండ వలయు నివ్విద్యఁ బదోగ్మదభవుండు
సెవ్పె నది యాత్మపావన శిష్టసేవ్య.

92. క. పావన మని శ్రుతి సెప్పిన
యేవస్తువు నాశ్రయించి యెక్కు డయిరి భూ
తావలులకు [1]సుర లట్టిది
గోవు తదీయ మగు మహామకున్ గుటీ గలదే.

93. క. వీణాకాహళవేణు
క్వాణప్రతిమములు ధేనువర్గధ్వను ల
క్షీణసుకృతంబు నిర్మల
వాణి తదాకర్ణనంబు వర్ణనవిధమున్.

94. క. క్షీరము దధియును ఘృతము సు
ధారూపములగుట [1]దేవతాప్రీణనయ
జ్ఞారంభంబులు విమలా
చారా గోదోహనైకసాధ్యము లయ్యెన్.

95. ఆ. శ్రుతులు నౌపనిషదసూక్తులు గోస్వరూ
పంబు లని సరోజభవుఁడు సెవ్పె
ధర్మపరత పరమతపము మహోధ్వర
మనఁగఁ బరఁగు గోసమర్చనంబు.

96. క. ఈవాక్యంబులు భూదే
వావలిసన్నిధిఁ బఠించునాతఁడు పుణ్యం
డై వెలయు విన్నవారలు
పావనగుణ తత్క్షణంబ పాతు రఘములన్.

97. తే. [1]గోఘృతంబు ప్రాశించియు గోకరీష
సువిహితస్నానుఁ డయ్యు భూదివిజుఁ డధిక

---

92. 1. సురలిట్టిది - కొన్నిప్రతులు; సురలివ్విధి - ఒ.

94. 1. దేవతాప్రియములు యజ్ఞా - ఆ. దేవతా ప్రేరణయజ్ఞా - ఈ.

97. 1. గోఘృతంబుపాసించియు - కొన్నిప్రతులు.

భ క్తి నిత్యంబు గోమతీపఠన [2]మాచ
రించియును గల్మషముల నిర్జించు ననఘ.

98. చ. అనిమిషులున్ మహోమునులు నయ్యయి వెంపులు గోమతిం బఠిం
చిన సుకృతంబునం గనిరి శ్రీయును శత్రుజయంబుఁ బేర్మియుం
[1]దనయసమృద్ధియుం గలుగుఁ దత్పఠనంబున [2]బంధుకోటిబం
[3]ధనమునఁ బాయు మార్గమునఁ[4]దప్పు మృగార్తియుఁ జోరబాధయున్.

99. వ. అనిన విని యమ్మునిపతికి శుకుం డిట్లనియె.

—: వేదవ్యాసముని శుకునకుఁ జెప్పిన కపిలగోమహానుభావము :—

సం. 13 - 126 - 2 (కుంభ)

100. క. తమజాతికిఁ దగుకర్మ
ఱుమతలు లేకున్నయట్టిజనములు గపిలా
సమధికపూజన తద్దా
నము లొనరింతు రవి[1]వాచు నాదురితములన్.

101. సీ. అనుటయు సందియం బదియేల కపిలఁ బూ
జించినఁ బ్రీతి నిచ్చినను జెడని
యఘములుఁ గల్గునే యనియెఁ బరాశర
తనయుఁ డవ్వాక్యంబు విని తదీయ
తనయుండు గపిల కంతటివెంపు రాఁ గతం
బేమి నావుడు నమ్మునీశ్వరుండు
విను మని యిట్లను ననిమిషసంఘంబు
నొకకారణమునఁ బావకుఁడు మొఱఁగి

ఆ. యరిగి తనదుగు ప్తి యర్థించి గోవుల
నాశ్రయించె ననియు నగ్నిగోప

---

2. మాచరించుటయు - ఐ. ఔ.

98. 1. త (ద) నుజ - కొన్నిప్రతులు. 2. భక్తకోటి, బద్ధకోటి, బంధకోటి - అనిపాఠములు. 3. ధనమును - వెక్కు ప్రతులు. 4. దల్గు - అ. ఇ. క. ల. వ.

00. 1. వాపు, పాచు - అని పాఠములు.

నంబు నేసె నవ్విధంబున శిఖి యున్కఁ
సుర లెఱింగి రెల్ల[1]చోటు నరసి.

102. వ. ఎఱింగి కూడుకొని గోవులకడకు వచ్చి వానితో నగ్ని దాఁచుట యఖిలజగ
జ్జనంబులకు నహితంబు సేయుట గాదె చూపకుండుట దగ దని పలుకుటయుఁ
బుయిలోడి గోవు లప్పావకుం జూపిన నాసుపర్వులు సంతోషించి వానికి
వరం బీవలయు నని యవ్వాయుసఖుం బ్రార్థించిన నతండు దా నగ్గోవుల
యందు డాఁగి యుండ నవి కపిలచ్ఛాయం బ్రాపించి యునికిం గనుంగొని
గోవులకెల్లను గపిల యెక్కు డగుటయుం దదీయారాధనంబునుం దద్దానంబు
నుం బుణ్యతమంబు లై దురితంబుల దమియించి యుత్తమలోకంబుల నిచ్చు
టయు వరంబులుగా నిచ్చె నని చెప్పి వెండియు.

103. తే. కపిల యిచ్చిన వానిన కాదు [1]నిజము
[2]కొన్న వానిని బుణ్యాత్మ[3]కుఁడుగఁ జేయు
నీవుఁ గపిలాసమర్చనానిరత మాన
సుండ వగు నెంతయును మేలు సువ్రతాత్మ.

104. వ. అని చెప్పుటయు నప్పరమమునీశ్వరుతో నమ్మునికుమారవరుండు గపిలా
లఱుణం బెఱింగింపవే యనిన నతం డతని కిట్లనియె.

105. తే. కర్ణశృంగాఖురనాసికాపుటములు
గపిలములు గుత్తుకయును ముష్కములు గపిల
[1]పట్టు లొందు నెం దేనొకపట్టు కపిల
మైనఁ గపితాత్వగుణమున కదియ చాలు.

106. క. మే నెల్లఁ గపిల మైనను
దానిం జెప్పంగ[1]నేల తగదు కపిలలన్
మానితగుణ పిదికి కుడువఁ
గా[2]నేబలికె నఁ [3]గాక కటఁ బెఱికకున్.

---

101. 1. చోట్ల - అ. ఈ వీ.

103. 1. వినుము - వెక్కుప్రతులు. 2. కొనిన - అ. ఎ. ఒ; కనిన - అ. ఈ. 3. కలితుఁ - అ ఈ; కునిగఁ - బ. క. వీ; కులుగఁ - శ.

105. 1. పట్టులెందును నందొకపట్టు - కొన్నిప్రతులు.

106. 1. వలదు - అ. ఈ. ఉ. ఊ. ఒ. ఓ. 2. నేపనికైన - వెక్కుప్రతులు. 3. గాడి గట్టంబరగున్ - కొన్నిప్రతులు.

107. ఆ. కాలఁ గేలఁ గోలఁ గపిల దండించిన
నరక వాసమునకు నరుగవలయుఁ
బూరి నీరు లెస్స యూరసి యగ్గోవు
సత్కరింప సుగతి సంభవించు.

108. క. అనఘ కపిలా ప్రదానం
బునకు ఫలం బిట్టిదనఁగఁ బోలునె కమలా
సనుఁడు మహానంద ప్రద
మని వెఱచుచుఁ జెప్పె దాని నట యేమందున్.

109. వ. అని వెండియు.

110. క. వసుధామరగాయ త్రీ
[1]వసంతములు సత్యగోసువర్ణంబులు నే
కసముద్భవంబు లని తా
పసవర్యులచేత విందుఁ [2]బావనచరితా.

111. క. కావున భూమియుఁ గనకము
గోవును దానార్హ వస్తుకోటికి నెల్లన్
ధీవినుతా యెక్కు డగుట
నీ విమలోదాత్తబుద్ధి నెలవు కొలుపుమీ.

112. క. అని మునిపతి సెప్పినఁ ద
త్తనయుఁడు ప్రియ మందె ననుడు ధర్మసుతుం డే
విని యుండుదు సిరి గోమయ
మున నుండుట దాని కెద్ది మూల మగు నొకో.

—: గోశ్రీసంవాదము :—

సం. 13-81-2

113. వ. అనుటయు గాంగేయుండు గోశ్రీసంవాదం బనునితిహాసంబు వినుమ య్యర్థంబు దేటపడు నని పలికి యిట్లనియె.

---

110. 1. వసుమతులును - ఏ. 2. బ్రస్తుతచరితా - ఉ. ఊ.

114. సీ. సిరి ధేనువులలోని కరిగిన నెవ్వత
వని [1]యవి యడిగిన నమ్మహాత్మ
శ్రీ నేను మీలో వసింపఁగా వచ్చితి
ననవుడుఁ జంచల వై న నిన్ను
నొల్లము మాలోన[2]ననుపఁగా ననియె న
గ్గోవులు దాని కద్దేవి వగచి
[4]యేను బాసిన సర్వదానవకులముఁ
[5]గీడ్పడియెఁ బొందినసురల్ ప్రభుతనొంది

తే. రేను వచ్చుట గోరి కాడే తపంబు
లాచరింతురు నన్నిట్లు [6]లభిభవించు
[7]టుఅవె మీ కన్న న|ధువ మొల్ల మనుట
[8]యభిభవమె నీకుఁ[9]బోలిన యచటి కరుగు.

115. క. అని గోవులు వలికిన సిరి
విని మీచే నిట్లు పరిభవింపఁగఁ బడి యేఁ
జనిన నను నెవ్వరును గై
కొనరు శరణ[1]మగుఁడు వేఁడికొనియెద మిమ్మున్.

116. తే. మిసమీపమునం దున్క మేలు దాని
నిండు నా కని [1]యడిగిన నెంతయేని
నాదరంబున నగ్గోవు లంతవటుఁ
గూడి యిట్లను లక్ష్మికిఁ గురువరేణ్య.

117. క. మామూత్రపురీషంబులు
భామా వేదంబు లెఱుఁగు [1]పావనములు నీ

---

114. 1. యడుగుటయును నమ్మ - ఆ. 2. ననుపంగ - వెక్కుప్రతులు. 3. దానికిఁ గుంది - ఏ. 4. యేనువాసిన[1] - కొన్నిప్రతులు. 5. గీడ్వడియె - కొన్నిప్రతులు 6. లపహసింప వెరవె - ఆ. ష; డురువె - అ. ఈ. శ; టురవె - ఒ. ఔ. క. ఈ శబ్దము నూ. నిఘంటువున ఉభయరేఫముగను అత్వమధ్యముగను కనబడుచున్నది. 7. టుఅవె 8. అభిభరమె - ఒ. వ. 9. దోచిన - ఐ. ఖ.

115. 1. మగుట - కొన్నిప్రతులు.

116. 1. వేడిననెంత, పల్కుననెంత, యాడిననెంత - అని పాఠములు.

117. 1. పావనమగుటన్ నీవీయేవి - ఆ

వీ మేలివస్తువులఁ[2] బ్రియ
ధామమ వై యుండు మింపు [3]దలకొన మాకున్.

118. తే. అనుటయును సిరి నాదువుణ్యమునఁ జేసి
కంటిఁ బడయంగ మీ యనుగ్రహము ననుచు
నట్లు వసియించె నిది గోమయప్రభావ
మూల మిట్టిది గోవునమోఘమహిమ.

119. వ. మఱియు నొక్కవిశేషంబు సెప్పెద నాకర్ణింపుము.

120. ఆ. సురభి తపము సేయ సరసిజాసనుఁడు ప్ర
త్యక్షమై మనోరథంబు సెప్పు
మిచ్చుకొతుకమున వచ్చితి ననవుడు
నిట్టు లనియె నది మహీశవర్య.

121. క. మీ రిట్లు ప్రసన్నమతిన్
గారవమున వచ్చినంతకంటెను [1]మే లేఁ
గోరంగ వలయునట్టిది
[2]కారుణికప్రథమగణ్య కలదే నాకున్.

122. వ. [1]అనిన నత్యంతసంతుష్టస్వాంతుండై సురజ్యేష్ఠుండు సురభిం జూచి సురలో కాది దివ్యలోకంబుల కెల్లను గోలోకంబు మీఁదుగా వరం బిత్తుం గాక యని తలంచి యన్విశేషంబు[2] మున్న తనవలన సిద్ధం బగుట సంస్మృతిగోచరం బగుటయు.

123. తే. గోవులకు మేలు సేయంగఁ గోరు నాదు
చిత్తమున [1]మద్వరంబున [2]సిద్ధమైన
[3]తెఱఁగ యొలసె [4]దైవిక మయి దీనివెంప
యావహించెద నని యిచ్చె నవ్వరంబు.

---

2. లుప్తియధామములై యుండు - లుప్తియధామములుగ నుండు - అనిపాఠములు.
3. దఱుకొత్తంగాన్ - కొన్నిప్రతులు

121. 1. మేలై - కొన్నిప్రతులు. 2. కారుణ్యప్రథమగణ్య - ఏ. వ.

122. 1. అనినవిని సంతుష్ట - కొన్నిప్రతులు. 2.బటమున్న - కొన్నిప్రతులు.

123. 1. నుండవరమునసిద్ధమైన - ఆ. 2. ప్రసిద్ధమైన - వీ. శ. ష. 3. తెఱఁగువలనె - కొన్నిప్రతులు. 4. దైవికమైనదీని - ఒ.

124. క. వనరుహసంభవుఁ డత్తెఱఁ
గునఁ దనలోకంబుకంటె గోలోకము స
జ్జనవినుతచరిత మీఁదై
యునికి వెలుఁగఁ జేసె నది మహోజ్వల మయ్యెన్.

125. వ. అని చెప్పి.

126. క. గోవిషయవాక్యపఠన
శ్రావణసంశ్రవణములు ధరావర యాయు
శ్శ్రీవిభవకీర్తి సుగతిస
మావహములు దత్పరుండ వగు మిక్కథలన్.

127. వ. అనిన విని కౌంతేయాగ్రజుండు శాంతనవుతో మహాత్మ గోవులమాహా త్మ్యంబు దేటపడం బెక్కుభంగులం జెప్పి నన్నుం గృతార్థుం జేసితి సర్వ యజ్ఞంబులందును [1]దాతవ్యం బత్యంతంబు సువర్ణం బని విందు వేదంబులు సువర్ణదక్షిణేతి వై యని చెప్పెడు భూమియు గోవులుఁ గాంచనంబును నీవిషయంబులై న దానంబులు నుత్తమంబు లని వేదవ్యాసువచనంబుకలిమి నీవ చెప్పితి సువర్ణవిశేషంబు విన[2]వలతుం జెప్పవే యనుటయు నతం డతని కిట్లనియె.

—: భీష్ముఁడు ధర్మజునకు సువర్ణదాన మహిమాతిశయంబు సెప్పుట :—

సం. 13-83-6

128. సీ. శంతనునృపతి లోకాంతరగతుఁడై న
నిను తదీయశ్రాద్ధవిధి యొనర్పఁ
బూని గంగాద్వారమున కేఁగి మాతల్లి
గంగ [1]సాహాయ్యంబు గారవమున
నాచరింపంగఁ గ్రియాకలాపం బెల్ల
నడపఁ బిండప్రదానంబు సమయ
మగుటయు దర్భవిన్యాస మొనర్ప నం
దంగుళీయక కంకణాంగదములఁ

---

127. 1. దాతవ్యంబు సువర్ణంబని - పెక్కుప్రతులు. 2. వలతునానతీవే - ఉ. టీ. వ.

128. 1. సహాయంబు - పెక్కుప్రతులు

ఆ. గాంతమైన యొక్కకరము వొడమి యఱి
వేయి సాఁచుటంయును జి త్త మద్భు
తంబుఁ బొంద దానిఁ దప్పక చూచి య
య్యధిపుబాహు వగుట నాత్మ నెఱిఁగి.

129. క. జనకుఁడు వేడుకఁ జే సా
చిన యంతన సంతసిల్లి చేతం బిండం
బనుమానింపక యేఁ బె
ట్టిన శాస్త్రవిధాన1గతి ఘటింపమి వచ్చున్.

130. తే. పిత్కరంబునఁ బిండంబు పెట్టు మనదు
శాస్త్ర మాచిత మగు కుశా స్తరణమునన
పెట్టఁ జెప్పు నట్లగుట నేఁ బెట్టఁ జేత
నని మనంబునఁ దలఁచి వచనము సేసి.

131. క. అనులంబగు కుశసం స్తర
ణమునం బిండంబు వెట్టినం దోఁచినహ
స్త మదృశ్య మయ్యె మత్పితృ
సమితి ముదము మోములం దెసఁగఁ బొడసూపెన్.

132. క. పొడసూపి ధర్మమార్గం
బెఱపక నీవిట్లు పిండ మిడుటకు హార్ష ం
బడరినఁ జనుదెంచితి 1మె
క్కుడు తృ ప్తిం బొందితిమి 2ప్రగుణ్యచరిత్రా.

133. వ. అని పలికి వెండియు.

134. క. 1భూమికి గోవులకునునై
హేమ మిడుట య గ్నిదీయహితమును దేవ
స్తోమప్రియముం బావన
తామహనీయంబుఁ జుమ్ము ధర్మవిధిజ్ఞా.

---

129. 1. విధి - అ. ఈ. ఎ.

132. 1. మిక్కుడ - ఖ. గ. ఘ. 2. సుగుణచారిత్రా - అ. ఓ. క. చ;

134. 1. భూమికిఁగాగోవులకైహేమ - పెక్కుప్రతులు.

135. క. పావనము సువర్ణము వం
శావలికిం దనకు నిర్మలాత్మత నిచ్చున్
నీ వది యెటీఁగి సకలయ
జ్ఞావసరములను సువర్ణ[1]యాజివ యగుమీ.

136. క. అని చెప్పి చనిన నాదగు
మనము సువర్ణ ప్రదానమహిమ కెలయఁ ద
ద్వినుతానుష్ఠానపర
త్వనిరూఢుఁడ నైతి నేను ధర్మతనూజా.

137. వ. అని[1]పలికి యాభూనల్ల ఖునితో భీష్ముండు వెండియు నిట్లను నిది యేను గనినది సువర్ణ దానంబుమహిమ మటీయును వినినదియునుం గల దాకర్ణింపుము.

138. సీ. పరశురాముఁడు గిన్క నిరువదియొక్క మా
ఱుదయుఁడై రాజుల వెదకి వెదకి
వధియించి కృప వుట్టి వాజిమేధంబు ప్రా
యశ్చిత్తంబుగఁ జేసి [1]యంతఁ దనివి
నకవసిష్ఠాదిమునివరేణ్యులఁ గూర్చి
కల్మషపంకంబు [2]గడిగి పురుషు
నత్యంతవిమలఁజేయంగ నెయ్యదియో పు
ననిన వసిష్ఠుఁ డిట్లనియె నతని

ఆ. కనఘు విను సువర్ణ మగ్నిమయంబు దే
వతలు నగ్నిమయత నతిశయిల్లు
వారు గావునను సువర్ణదానంబు దే
వతల నీగి యట్ల శ్రుతులు సెప్పు.

139. క. కావున సువర్ణ మసదృశ
పావనతాస్పదము దాని భక్తి మెయిన్ వి
ప్రావలి కిచ్చినయతనికిఁ
బావనతం గొఱఁత గలదె పావనమూర్తీ.

---

135. 1. యాజివిగమ్మి - ఓ.

137. 1. చెప్పి -కొన్నిప్రతులు.

138. 1. యందుఁ దనివి - ఐ ఔ. ఖ; యంతనింపు - ఎ. క. 2. గడివి - శ. ష.

-: వసిష్ఠుండు పరశురామునకుఁ జెప్పిన సువర్ణమహిమము :-

సం. 13-83-40

140. వ. ఏను బ్రహ్మాముఖంబున వినినది సువర్ణవిషయం బైన విశేషం బొక్కటి యెఱింగించెద నవహితుండవై వినుమని పలికి యమ్మునిపతి యమ్మహాత్మున కిటనియె.

141. క. గిరిజయు గిరిశుఁడును నొం
డొరువులకై తప మొనర్చి [1]యొకకులొకళ్లన్
బెర[2]యం బడసి పరమసుఖ
భరితాత్మకు లై రి జగము [3]ప్రమదం[4]బందన్.

142. వ. కొండొకకాలంబునకు నయ్యాదిమగ్నహాస్థునితేజం బాపరమగ్నహిణినిమి త్తంబుగా రేతోధాతురూపంబునం [1]బ్రసన్నంబై యమ్మహేశ్వరు మానస వృత్తిం జేసి యగ్నియందు నిలిచియుండ నత్తజీం దారకుం డను నొక్క రక్కసుచేతం బెక్కువిధంబుల బాధలం బడి యనిమిషులును మునులును గమలయోనిం గానం జని యద్దానవుఁడు దము [2]బటిచినపాఁటెల్ల నెఱిం గించిన నద్దేవుండు వారితో దిని నెఱింగి యేను మున్న మీకు శోభనం బయ్యెడు [3]తెఱంగు సమకట్టినవాఁడ మీ రగ్ని[4]నాశ్రయించి మాకు [5]శుభంబు సేయవలయు నని సంప్రార్థనంబు సేయునది యతండు కర్తవ్యం బెఱుంగు నరుగుం డని నియోగించిన సంతోషించి యట్ల చేసెద మని యవ్విధాత పిడ్కొనివార లగ్నికడకుం బోవ నుత్సహించి.

143. సి. ఆతనియున్నెడ [1]యూరసికొని చను
నప్పు డాతండు నిద్రాతిశయము
నూని [2]ప్రచ్ఛన్నుఁడై యుండుట వారలు
[3]గానక యున్నంతఁ గప్ప యొకటి

---

141. 1. యొక్కరొకళ్లన్, - ఈ. ఏ. 2. యబడసి పరమ సుఖాచరితాత్మకులై 3జగమునమ్మ దమొందన్. ఉ. 3. ప్రణుతింపంగన్-గ. 4. బెనఁగన్, బొందన్. - అనిపాఠములు.

142. 1. బ్రహ్మలనంబై, బ్రహ్మలితంబై, అనిపాఠములు. 2. బఱచు - పెక్కుప్రతులు. 3. విధం బు - అ. ఈ. 4. నారాధించి - ఆ. ఐ. 5. శోభనంబు - ఓ.

143. 1. నారసికొని, కారసికొని,-అనిపాఠములు 2. ప్రచ్ఛన్న విధాను డైయుండుట గాననేరక యున్న-ఐ. ఔ 3. గాననేరకయున్న - కొన్నిప్రతులు.

యగ్ని పాతాళంబునం దున్కయెటిఁగింప
నప్పావకుఁడు డాఁగి పిప్పలమున
కేఁగెడునెడ శాప మిచ్చెజిహ్వాస్ఫూర్తి
లేక [4]రసాలి వివేక[5]మెడలి
తే [6]యుండెడుమ కప్ప లని[7]బొక్క లెండ నెండి
చచ్చియును నీరు వచ్చినఁ జావు బొంకు
సేసి యెలుఁగులు[8]సెలఁగఁగఁ జెలఁగ వరము
వారు కప్పల కిచ్చి రవార్యతేజ.

144. వ. ఇవ్విధంబున విబుధులు మునులు నమ్మండూకంబుమఱుకువ యుడిపి మటియును.

145. క. అనలుని నన్వేషింపఁగ
వనగజ మొక్కండు రావివలను [1]చతురతం
గనుగీటి చూప వా ర
వ్వనస్పతిం జేరఁ జనఁగ వారని యలుకన్.

146. వ. అయ్యగ్నిదేవుండు గజంబులకు జిహ్వా దిరుగం బడ శపించుచు శమీ[1]గర్భ నివాసి యయ్యె నది మొదలుగా నగ్నికి శమిగర్భంబునం దుత్పత్తి గలిగె నద్ది విజులునుదాపసులును గజంబులు ప్రతీపజిహ్వాంబు లయ్యును సర్వరసజ్ఞానంబు గలిగి మాననీయంబులగువరంబులం జేసి రాజితంబు లగునట్లుగా ననుగ్రహించి యగ్గజంబువిషాదంబు [2]మాన్చి రంత నొక్కశుకం బెటిఁంగింప శమిగర్భంబున నగ్నియునికి యెటిఁంగి యందఱుం గ్రందుకొనం గడువేగంబునం బొదివి కొనిన నిదుర సెడుటకుం గోపించి.

147. ఆ. జిహ్వా [1]మరలఁబడఁగఁ జిలుకల నగ్నిశ
పించె సురల సెవుల కించునట్టి

---

4. రసాతి – ఐ. ఒ. ఔ. ఖ. 5. ముడిగి – ఎ. 6. యుండెడము – శ. కొన్ని ప్రతులు. 7. ప్రక్కలెంద –అ, ఈ; బ్రొక్కలెంద – శ. ష. కొన్నితాళపత్రప్రతులు. బ్రొక్కరూపము.
సూ. నిఘంటువులోకానరాలేదు. 8. మెరయగ, సెదరంగ అనిపాఠములు.

145. 1. సురుకుం – ఉ. ఊ.

146. 1. గర్భవాని – పెక్కుప్రతులు. 2. మాన్చియొక్క – పెక్కుప్రతులు.

147. 1. దిరుగ – ఉ. ఊ. ఓ. చ.వ.

పలుకు వానికొసఁగి చిలుక నానందింపఁ
జేసి యాకృశానుఁ జేరఁ జనిన.

148. వ. అతండు వారి నాలోకించి మీవచ్చినకార్యం బేమి యని యడిగిన వారుఁ [1]దారకదై త్యుచేయుబాధ లెఱింగించి వాఁ డేమియుపాయంబునం దెగ టాఱు నత్తెఱం గాపాదింపు మని నిన్నుం బ్రార్థింప వచ్చితి మని పలికి వెండియు.

149. క. మాకుం గుశలము గోరుము
నీకును మే [1]లివ్విధంబు నీదుమహిమ యీ
[2]లోకంబు లెల్ల మనములఁ
జేకొని [3]కీ ర్తించునట్లు సేయుము కరుణన్.

150. సీ. అనినఁ బ్రసన్నత [1]నట్లులు సేసెద
నూఱడుం డని వారి నూఱడించి
తనయందు వెలుఁగు శంభునివీర్య మిడియె గం
గాగర్భరూపంబు గాఁగ నాతఁ
[2]డది యతిపరివృద్ధ మగుటయు [3]ధరియింప
నోర్వక నిర్జరపర్వతంబు
తటమున శరవణ[4]స్థంబుగా గంగయు
త్సృష్ట మొనర్ప నాశిఖరి[5]సతరు

తే. వల్లరీగుల్మ[6]కముగ సువర్ణమయత
వెలుఁగ బాలుఁడై వెలిఁగె నవ్వీరగర్భ
మచ్చటికి [7]వచ్చి కృత్తిక లార్వ్వురను మ
దీయపుత్త్రికుఁ డనుచు నెత్తికొని రనఘ.

148, 1. దారకాసురుండు చేయు - అ. ఈ.

149. 1. లవ్విధంబు - కొన్నిప్రతులు; లెవ్విధంబు - ల 2. లోకంబుననిలివినయదిచేకొనిమము నిర్వంహింపఁజేయుముకరుణన్ - ఎ 3. వర్తించు - ఏ. ల. శ.

150. 1. నట్లు(ట్లు) చేసెద - కొన్నిప్రతులు. 2. డడిభారమగుటయు నయ్యింతి ధరియింప - ఉ. ఊ. వ; డతిభారమగుటయు నయ్యింతిధరియింప - ఓ; డదియంతనతిభారమగుటయు - ఖ. 3. భరియింప - ఆ. ఖ. వ. 4. స్తంభంబుగాఁగ సంసిద్ధియొనర్ప - క. వ. 5. విటవి - ఉ. ఊ. 6. యుగ్మ సువర్ణ - అ. ఈ. 7. కృత్తికలువచ్చిరార్వ్వురను - చ.

151. వ. ఇ త్తెఱఁగున నొక్కట నె త్తికొనుటయు నక్కుమారుండును షణ్ముఖుండై యొక్క పెట్ట సకలకృ త్తికా స్తన్యపానం బాచరించె నట్లగ్ని సంభయ గాంగేయ కా ర్తికేయత్వంబు లొందిన యయ్యిందుమౌళితేజంబు పదంపడి బ్రహ్మాది దేవతలు పూజింప దేవసేనాధిపతిత్వంబునంబేర్చి యర్చిర్మహిత యయిన మహా శ క్తిం దారకుం బరిమార్చి బృందారకమునిబృందంబుల కానందం బొనర్చె నని యిట్లప్పరమముని పరశురామునకుం జెప్పి పురహరుం డగు నప్పురు షుండు హిరణ్మయుం డగుటయు [1]నద్దేవదేవుండు దాన తనూభవుండై తో చుటయుం దథావిధ రేతోధారణంబున పహ్నాహిరణ్యాత్మక రేతోమూ ర్తియై హిరణ్య[2]రేతుం డనం జనుటయు నతండు [3]తద్రేతఃకలనంబునం దన్మయుం డగుటంజేసి పురహాగునకు వహ్నా రేతుం డను నభిధానంబు గలుగుటయుం దేటపఱచి యవ్విధంబున రూపవంతంబై నది గావున సువర్ణంబు జాతురూప నామకంబై పరఁగుటయు నెఱింగించి.

152. క. మహితాత్మక యేతాదృశ
మహిమంబు సువర్ణ మది సమంచితతేజో
మహనీయము తద్దానము
మహ త్త్వ మా[1]శివుఁడ యెఱుఁగు మాకుం జూడన్.

153. వ. అవ్విశేషంబున నశేషకల్మషంబులం బాసి నరుండు విధూమత్వంబున వెలుంగు [1]శుచియునుంబోలె శుచిత్వ సంపద సొంపారం బెంపారునని [2]యుపదేశించె నవ్వసిష్ఠమునివరువచనంబు లూఁది యసుందాదరవర్ణనీయుండై సువర్ణదాన పరంపర లాచరించి.

154. క. ఆరాముండు శుచిత్వ
శ్రీరాజితుఁ డయ్యె నట్లు సేయుము నీవుం
గౌరవముఖ్యా యది [1]భవ
పారావారమున[2]యానపాత్రము సుమ్మీ.

---

151. 1. శివునకాదేవుండు - అ. ఈ; నప్పురుషుండుతానతనయుండై తోచు - ఉ ఊ. ఐ. ఔ. ఖ. చ. 2. రేతుఁడగుటయునతండు - చ. 3. తద్రేతఃస్థలనంబున - ఎ. వీ. శ.ష.

152. 1. శివుఁడెఱుంగు - కొన్నిప్రతులు.

153. 1. శిఖియునుంబోలె - కొన్నిప్రతులు. 2. యుపదేశించిన - కొన్నిప్రతులు.

154. 1. యింపారగభవసింధు పోతపాత్రమునుమ్మీ - ఎ. ఓ. చ. 2. పోతపాత్రము - కొన్ని ప్రతుల. పోతభావము - శ. ష.

155. క. అని యనిమిషతటినీ|పియ
తనయుఁడు సెప్పుటయు ధర్మతనయుఁడు హృదయం
బునఁ బ్రమదము నిండార న
తనితో నతిభ_క్తి వినయ[1]ధామం బగుచున్.

156. వ. పితృయజ్ఞప్రకారం బెఱింగింపవే యనుటయు [1]నక్కురువరుఁ డన్నరనాథున కిట్లనియె.

157. క. పితృపూజ [1]సమగ్ర్యము గై_
వతపూజనమునకు మనుజవల్ల భ పితృదే
వతలఁ గొనియాడుదురు దే
వత లాదిగఁ గల్గునెల్ల [2]వారును భ క్తిన్.

158. వ. విశేషించి మనుష్యులకుఁ బితృసమారాధనంబు సర్వశుభసాధనంబు.

-: భీష్ముఁడు ధర్మజునకుఁ బితృపూజావిధానం బెఱింగించుట :-

సం. 13-87-3

159. క. అమవస నమవసఁ బితృయ
జ్ఞముఁ దగఁ బిండప్రదానసహితముగా భ
క్తి మెయిం జేయునతఁడు ని
త్యముఁ జేసినవాఁడ యగు సమంచితచరితా.

160. వ. పితృయజ్ఞంబున[1]కుఁ దిథివిశేషంబు సెప్పెద.

161. సీ. పాడ్యమిఁ బితృయజ్ఞపరుఁ డైనఁ జారుకాం
తాపతి విదియఁ గాంతలకుఁ దండ్రి

---

155. 1. ధాముండగుచున్, తత్పరుఁడగుచున్ - అనిపాఠములు.

156. 1. నక్కురువంశవరుండన్నర, నక్కురుపితామహుండానర, నక్కురునాథుండన్నర - అనిపాఠములు.

157. 1 సమగ్రము - ఆ. ల. శ. 2. వారలు - కొన్నిప్రతులు.

160. 1. కుఁగలతిథి, కుఁగల విధి - అనిపాఠములు

తదియను జవితిని దా[1]వాజిధనకుండు
[2]పశుభాగి పంచమి బహుసుతుండు
షష్ఠి[3]భానాత్ముండు స ప్తమిఁ గృషిభాగి
యష్టమి వాణిజ్య[4]పుష్టుఁడు వసు
గజధర్మ[5]విష్ణుచి త్తజతిథులం
దేకశతజంతువులను గోచయము గుప్య

కే. ములును దగ బ్రహ్మవర్చస్వి పు త్త్రికులును
ధనముగలవాఁడు విను చతుర్థి రణ్ణై క
భాగి పున్నమ నమవస భవ్యసర్వ
కామ్యఫలభాగి యగుఁ జువ్వె కౌరవేంద్ర.

162. క. అపరం బగుపఱుంబును
నపరాహ్ణము మేలు పితృ[1]సమర్చనమున కా
ద్యప్రఁ దిథి దశమి చతుర్ద శి
నృపవర యప్పఱుమునను నింద్యతఁ బొరయున్.

163. క. అనిన విని ధర్మసూనుం
డనమా [1]యెద్దానఁ బితృసమర్చన మొనరిం
చిన నధిక[2]ఫలంబగు న
వ్వినుతద్రవ్యములఁ జెప్పవే తెలియంగన్.

164. వ. అనుటయు దేవవ్రతుం డతని కిట్లనియె.

165. క. తిలపాయసఘృతములు పితృ
కలనములకు నుత్తమములు గవ్యంబు మహా
ఫల మెద్దియైన [1]మత్స్యం
బులు మాంసము విహితవిధిఁ బ్రభూతఫలంబుల్.

---

161. 1. వందిజనకుండు - శ. ష. స. పెక్కుప్రతులు 2. వసుభాగి- ల. 3 హితాత్ముండు- ఆ. ఏ. ఓ; హీనాత్ముఁడు - ఎ. గ. చ. జ. ట. ల. న. 4. పుష్టుఁడురగ ధర్మ - పెక్కుప్రతులు. 5. శివార్కచిత్త, శీలార్క చిత్త - అనిపాఠములు.

162. 1. సమారాధనకా - ఐ. ఖ.

163. 1. యెవ్వాన - కొన్నిప్రతులు. 2. ఫలదమగు - ల; ఫలమునొందును వినవలతునునాకుఁ జెప్పవే తెలియంగన్ - వీ. శ. ష.

165. 1. మద్యంబులు - వ.

[illegible] డ్డంబునెఱిగండ
మృగమునందలి పలలంబు మేకమాంస
మొక్కఁ డొకటికి ఫలమున నెక్కు డండ్రు
పితృసమర్చనవిదులైన పెద్ద లధిప.

167. వ. నక్షత్రవిశేషం బాకర్ణింపుము.

168. సీ. కార్తెఁ బైత్రక మగుకర్మ మొనర్ప ని
శ్చలితుత రోహిణిఁ బుత్రలబ్ధి
శశితారకమున [1]నోజఃప్రాప్తి యార్ద్రిఁగ్రూ
రపువర్తనము పునర్వసువునందుఁ
గృషిఫలోదయ మనిమిషగురు తారసు
పుష్టి యాశ్లేష నుత్కృష్టవీర
తనుజలాభము మఘఁ దనకులమున పెంపు
పుబ్బ సౌభాగ్యవిస్ఫూర్తిసిద్ధి

తే. యర్యమునితారఁ బెక్కపత్యములు పుట్టు
హస్తమునఁ గర్మసఫలత యవులతార
సుందరాకారయుతు లగుసుతులఁ గనుట
యనిలతార వాణిజ్యవర్ధనము గలుగు.

169. సీ. వినుము విశాఖ సత్తనయబహుత్వ మ
నూరాధ [1]రాజాధికార మైంద్ర
మునఁ బ్రభుత్వముపెంపు మూలఁ బూర్వాషాఢ
నారోగ్యమును నుత్తమాతిశయము
నుత్తరాషాఢ శోకోదయరహితత్వ
మభిజిత్తునందు విద్యాభియుక్తి
[2]శ్రవణకాలమునఁ బరమగతిసిద్ధి ధ
నిష్ఠ రాజ్యము జలనిధిపతార

తే. మొదలుగాఁ దారకంబులు మూఁట నఖిల
కార్యఫలములు [3]సదజావికములు గోవు

---

168. 1. నూర్జప్రాప్తి - ఇ. ఏ.

169. 1. రాజ్యాధికార - ఐ. 2. శ్రవణంబునందుఁ బరమగతి - ఆ. 3. సంజ్ఞాదికములు - అ. ఈ; సద్భావికములు - ఆ. ఉ ఐ. ఔ. ఖ.

లవుల మూఁటను గుప్య[4]వృద్ధ్యశ్వకాయు
వులు శుచి శ్రాద్ధక ర్తకుఁ గలుగు నధిప.

170. వ. అనిన నవ్వుడమిజేఁ డప్పురుషవరునిం బితృపూజనంబులకుఁ బాత్రంబు లెట్టివి గావలయు నని యడిగిన నయ్యమరనదీనందనుం డిట్లనియె.

171. క. [1]దై వికకృత్యంబులకును భూవర
భూసురుల సూక్ష్ముగ శోధింపం
గా వలదు గాని పితృపూ[2]
జావిధికిఁ బరీక్ష వలయు సమ్యగ్భంగిన్.

172. వ. కావున నీ వడిగి మేలు సేసి తాకర్ణింపుము.

173. తే. కులవయోరూపశీలవిద్యల నుదాత్త
లనఁగఁ దగువారు పం క్తిపావనులు తద్గు
ణమ్ము లారయ లేని[1]జనములు పం క్తి
దూషకులు పైతృకమునకు [2]దోషదూర.

174. వ. మఱియును బం క్తిదూషకులం జెప్పెద నాకర్ణింపుము.

175. సీ. జూదరి గరదుండు వేదంబు సదువని
వాఁడు వడ్డికి నిచ్చువాఁడు గాయ
[1]కుండు గ్రామముపనిఁ గుడుచు నాతఁడు గృహా
దాహి కుష్ఠము గల తనువునాతఁ
డఱుఁదెవుల్ గొన్నాతఁ డఖిలవస్తువులఁను
నమ్మెడు[2]నతఁడు సోమమ్ము విక్ర

---

4. వృద్ధ్యతిశయాయువులు - న. పెక్కుప్రతులు ప్రీత్యతిశయాయువులు - వ; ఈపాఠమున రేఫసంయుక్తమునకు ముందక్షరమును లఘువుగా గ్రహింపవలెను. చిత్యతిశయాయువులు - వ; పిత్రతిశయా యువులు-చ. వ; విధ్యతిశయాయువులు-ఆ. ఇ.

171. 1. దైవతకృత్యంబులకు-వ; దైవతకార్యంబులకు - ఎ. క. 2. పూజావళికి - బొ. గ.

173. 1. జనంబులెల్లదూషకులు - అ. ఈ. ఎ. క. 2. దురితదూర, దోషరహిత - అని పాఠములు.

175. 1. కుఁడునుగ్రామము పనినడపు (గడపు) నాతఁడు - అనిపాఠములు. 2. వాడు - కొన్నిప్రతులు.

[3]యించినయతఁ డబ్ధిసంచార[4]లాభోప
జీవకుం డుర్వీశసేవకుండు
తే. భార్యయును దాను బుత్రులఁ బంచికొన్న
వాఁడు పసులఁ బెక్కేలెడువాఁడు కపట
కృత్యముల [5]ముచ్చిమిని శిల్పకృతుల బ్రదుకు
వారు పం క్తిదూషకు లండ్రు పౌరవేంద్ర.

176. వ. అని చెప్పి వెండియు.

177. క. తలఁ జీరసుట్టియును జె
ప్పులు దొడిగియుఁ జేసినట్టి భోజనము ఫలం
బలఘుచరిత పద్మజుఁ డసు
రల[1]భాగం బని విధించెఁ [2]బ్రకటఫణితులన్.

178. తే. పలుదెఱంగుల వంటకంబులఁ బ్రమాద
జాతమై యశుచిత్వంబు సంభవించి
నప్పు డసురలు గొండ్రు క్రియాఫలంబుఁ
దిలల[1]పైఁ జల్ల నశుచిత దొలఁగు నండ్రు.

179. క. శాంతుఁడు సువ్రతశీలుఁడు
దాంతుం డధ్యాపకుండు దయగలవాఁ డ
త్యంతప్రబోధసంప
ద్వంతుఁడు [1]పావనులు [2]భూపవర పంక్తులకున్.

180. క. వ్యాకరణధర్మశాస్త్రవి
వేకములుఁ బురాణ[1]జాతవేదిత్వము బ్ర
హ్మైకత్వబోధనము నధి
పా కలిగినవారు పం క్తిపావనులు [2]గడున్.

---

3. యించినవాఁడబ్ధి, యించెడివాఁడబ్ధి. యించువాడునునబ్ధి- ఆనిపాఠములు. 4. లాభంబు నేయువాఁడుర్వీశ-అ. ఈ.లాభోపజీవితుండుర్వీశ -గ. 5.ముచ్చిముల-కొన్నిప్రతులు.

177. 1. భాగంబుగ - కొన్నిప్రతులు. 2. బ్రస్ఫుటఫణితిన్ - అ. ఈ.

178. 1. పైనల్క, పైనొల్క - అనిపాఠములు

179. 1. పావనుఁడు - అ. ఈ. క. శ. 2. భూమివర - ఆ. ఇ. ఓ. క.

180. 1. బోధ, తత్వ, శాస్త్ర, జాల - అనిపాఠములు. 2. తగన్ - అ. ఆ. ఈ.

181. తే. మేలిగుణములు గనియు నమిత్రజనము
శ్రాద్ధపాత్రంబుఁ జేయంగఁ జన దమిత్ర
[1]ద త్తమైనది భస్మహుతంబుఁ [2]జొట
నిడినవిత్తునుబోలె నై[3] చెడునృపాల.

182. క. మునుముట్ట నెఱిఁగి శ్రాద్ధ
మెనకుం గె కొనుట మేలు భూసురునిం గె
కొని యరసి కాఁ డనిన నా
తని యుమ్మలికంబు సెఱచు ధార్మికు నైనన్.

183. క. ఈతెఱఁగు లెల్ల నెఱిఁగి సు
నీతంబుగ శ్రాద్ధ మధికనియతి నడపుని
ర్ధూతదురితుండు నడచుఁ బ్రి
యాతిశయం బెసఁగ దేవయానమున నృపా.

184. వ. అని చెప్పి శాంతనవుండు కౌంతేయాగ్రజుతో [1]మఱియు నిట్లను బ్రహ్మ మానస పుత్రుండగు నత్రిమునీంద్రువంశంబునకుం దొడ వగు దత్తాత్రేయ నందనుండు నిమినామధేయుం డగు సంయమికొడుకు శ్రీమంతుం డను పేరివాఁడు మృతుం డగుటయు.

185 క. నిమి యక్కుమారునకు శ్రా
ద్ధము సేయుచు నుండి భక్తిఁ దలఁచినఁ గృప న
త్రిమునీంద్రుఁడు వచ్చి క్రియా
సమీక్షణము సేసె మది నెసఁగునర్మిలితోన్.

186. వ. [1]అట్లు పావకక్రియాకలాపం బనుసంధించి యాసంయమివరుండు.

—: అత్రిమహాముని నిమి కెఱిఁగించిన శ్రాద్ధక్రియావిశేషము :—

సం. 13-91_3.

187. ఆ. పరిగృహీతులై న బ్రాహ్మణుల్ పం క్తి[1]పా
వనవరి[2]షు లగుట వారి కిడిన

---

181. 1. దత్తయైనది - వా; దత్తమైనది - వెక్కుప్రతులు. 2. జవుట - కొన్నిప్రతులు. 3. నెల్లడ - అ, ఈ.

184. 1. వెండియు - ఆ. ఊ.

186. 1. అట్లతనికి. అట్లునివాప క్రియా, అట్లతనివైతృకక్రియా, - అనిపాఠములు.

187. 1. పావనులునర్హులగుట, పావనులఁబెద్దలగుట - అనిపాఠములు 2 గరిషులగుట - వెక్కుప్రతులు

దర్భవిష్టరములు దక్షిణావర్తంబు
లగుటఁ గ్రియలు దిల[3]సమగ్ర లగుట.

188. క. అమలినతర దర్భన్యా
సము లెందును దక్షిణంబు సాఁగ నిడినయ
గ్రములు గలిగి యుండుట మం
త్రము ల[2]య్యెవిధుల కంచితముగ నడచుటన్.

189. ఆ. మునగ యుల్లి యడవిమునగ దుర్మాంసము
లానుగమ్మ్ము మలినమైనయుప్పు
కటీయ జీలకఱ్ఱు కటీవేము గురుజ యిం
గువ ప్రవర్జనీయకోటి యగుట.

190. క. ఋనకంబు రజస్వలయగు
వనిత పతితుఁ డంత్యజాతివాఁ డాక్రియపఁ
బ్టున కే[1]యిది తవులఁ జేరక
చనఁ జేయుట [2]నుగ్గడించి సంభావించెన్.

191. క. కావున శ్రాద్ధక్రియలకు
భూవల్లభ యట్టిభంగి పూజ్యత నిచ్చుం
దా వినిపించెం బితృదే
వావలి నత్రి నిజవంశుఁ డగు నిమికిఁ దగన్.

192. వ. అత్తెఱం గెఱింగించెద నత్రి నిమితో నిట్లను శ్రాద్ధంబున నర్యమవరుణ సోమాగ్నులకు భాగంబులు బ్రహ్మ గల్పించె[1]విశ్వలగు దేవతలు పితృదేవత లతోఁ గూడం దత్క్రియోప[2]యోగ్యతం దోఁతురు వారలకును భాగకల్పనం బొనరించె దేవతలయందుఁ గొంద అశీనూష్మపు లయిన మహాభాగులం బితృత్వ నిర్దేశంబున నేర్పరించె నవ్విరించి వివరించిననామంబులు నెఱ్ఱెద వినుము

శి. సమగ్రమగుట - ఈ. ఉ. ఊ. ఎ. శ.

190. 1. కెడరవుటం, కేతిరువు (న) ల. కెద్దరువుల, కేదరువుల - అనిపాఠములు. 2. యుగ్గడించి - పెక్కుప్రతులు.

192. 1. విశ్వలగు - పెక్కుప్రతులు. 2. యోగ్యులై తోతురు. - పెక్కుప్రతులు. శి. సూక్ష్మరూపులైన, సూక్ష్మపురుషులైన - అనిపాఠములు.

బలుండు ధృతి విపాప్మండు పుణ్యకృత్తు పావనుండు పార్ష్ణి షేముండు సమూహుండు దివ్యసానువు వివస్వంతుండు వీర్యవంతుండు హ్రీమంతుండు కీ ర్తి వంతుండు కృతుండు విద్యుద్వర్చసుండు సోమవర్చసుండు సూర్యశ్రీ సోమపుండు సూర్యసావిత్రుండు దత్తాత్మండు పుండరీయకుం డుష్ణినా భుండు నభోదుండు విశ్వాయువు దీ ప్తిచమూహారుండు సురేశుండు వ్యోమారి శంకరుండు భవుం డీశుండు క ర్తకృతి దకుండు భువనుండు దివ్యకర్మకృత్తు గణితుండు పంచవీర్యుం డాదిత్యుండు రశ్మిమంతుండు స ప్త కృత్తు సోమపూర్వుండు విశ్వకృత్తు కవి యనుగో ప్త సుగో ప్త న ప్త యీశ్వ రుండు జితాత్మండు మునివీర్యుండు దీ ప్తరోముండు భయంకరుం డను కర్మండు ప్రతీతుండు ప్రదాత యంశుమంతుండు శై లాభుండు పరమక్రోధి ధీరోష్ణి భూపతి ప్రజుండు వజ్రి వరి వీరలు భాగార్హా లని చెప్పి వెండియు.

193. క. గిరి వన దుర్గములందును
సరిదు త్తరణంబునపుడు శ్రాద్ధవిధిసమా
చరణసమయంబున వీరిం
బరికీ ర్తించిన[1]యతండు వడయు శుభంబుల్.

194. ఆ. పూరిపంటప్రాలు [1]నారుగబియ్యంబు
[2]జంబువునఫలంబు శ్రాద్ధ[3]కృతికిఁ
గావు తుమ్మ నేడ్వఁ గాదు శ్రాద్ధక్రియా
చరణసమయములఁ బ్రశాంతి వలయు.

195. వ. అనియునుం జెప్పె నని చెప్పి సరిత్సానుండు ధర్మజుతో మఱియు నిట్లనియె.

196. సీ. ఒకతఱి మునివర్యు లొక్కటఁ బెక్కండ్రు
శ్రాద్ధముల్ సేయ భోజ్యములు పెక్కు
లనుభవించుటఁ దమ కజుగమి పుట్టుట
యును బితృదేవతల్ సనిరి సోము

---

193. 1. నరుండు - గ.

194. 1. నారి(కె)క - పెక్కుప్రతులు. 2. జంబుఫలచయంబు, జంబుఫలమునూనె - అనిపా ఠములు. 3. విధికి - పెక్కుప్రతులు

కడ కట్లు సని తమ [1]కాటీయ సెప్పిన
నతఁడు పద్మజుపాలి కరుగుఁ డనియె
వా రట్ల కా కని బోరన నరిగి ప
ద్మజునిఁ గాంచి యజీర్ణదళ యెఱుంగ

తే. విన్నవించినఁ దనయొద్ద వెలుఁగుచున్న
యగ్నిఁ జూపి [2]యిక్కీ డితఁ డపహరించు
ననిన నగ్ని మత్సహితులై [3]కొనిన నఱుఁగఁ
జేయువాఁడ నాహారముల్ [4]సిద్ధ మదియు.

197. క. అని పలికినఁ బితృదేవత
లనలుఁడు ముఖ్యుఁడుగ నెపుడు నాహారంబుల్
గొని సుఖజీ[1]ర్ణ్యానందం
బు నొందుదురు సూవె భరతభూపవరేణ్యా.

198. క. కావున సాగ్నికుఁ డయి తగ
నేవాఁ డొనరించు శ్రాద్ధ మిడ్యం బది సం
భావింతురు వెద్దయుఁ బితృ
దేవత లసురలకు రాదు [1]తేటీయుఁ జూడన్.

199. ఆ. అనఘ పితృపితామహప్రపితామహ
పూజనములు[1] శిష్టపూర్వకముగఁ
జేయవలయు నియతి దాయ దొడ్డినజన్ని
దంబుతోడ భక్తిధామ మగుచు.

200. తే. పిండసంబంధమునఁ జాయుఁ బ్రేతభావ
[1]మది సుగతి నిచ్చు గయఁ బిండ మట్లు గాన
నరుగునో గయ కొకఁ డె న నని కదా య
నేకపుత్త్రులఁ గోరుదు రిద్ధచరిత.

---

197. 1. చరణానందంబు - వెక్కుప్రతులు.

198. 1. తెలియంజూడన్ - కొన్నిప్రతులు.

199. 1. గనిష్ఠ, గరిష్ఠ, లునిష్ఠ, లునిష్ట-అనిపాఠములు.

200. 1. మతిసుగతి - వ. వెక్కుప్రతులు.

201. క. గౌరి యగుకన్య వరదా
[1]నారూఢం జేత నీల[2]మైన వృషభమున్
గారవమున విడుపునుదం
బారంగాఁ జేయుఁ బితృచయముచి త్తములన్.

202. క. [1]శ్రాద్ధంబుప్రకారంబును
వృద్ధాచార్యోక్తభంగి వివరించితి నీ
బుద్ధిం దోఁచినదాని స
మిద్ధగుణోదార యదుగు మెయ్యది యైనన్.

203. క. అని నిర్జరాపగానం
దనుండు పలుకుటయుఁ బ్రియము దళుకొ త్తఁగఁ బాం
డు[1]నృపాలు నగ్రనందనుఁ
డనూననినయమున నమ్మహామతితోడన్.

204. క. తప మని యార్యులు సెప్పుదు
రపవాసవ్రతము నదియె యొండు గలదొ సా
రపుఁ దపము తెఱఁగు నాకం
గృప నెఱిఁగింపుము విధూతకిల్బిష యనుడున్.

205. ఆ. అమ్మహాత్ముఁ డిట్టు లనుఁ బెక్కుదివసంబు
లుపవసించి యునికి తపము చొప్పె
దాన విను తపస్వి గానేరఁ డది యాత్మ
[1]ఘాత మగుట నరుఁడు గౌరవేంద్ర.

206. క. సత్యంబు బ్రహ్మచర్యము
నిత్యశుచిత మౌన మతులనియమము దయ శు
ద్ధత్యాగంబుఁ దపస్సం
పత్త్యాకృతు లండ్రు బుధులు పౌరవముఖ్యా.

---

201. 1. నారూఢతఁజేసి – పెక్కుప్రతులు. 2. మగు – ఇ. ఏ. ఐ. ఔ. ఖ.

202. 1. శ్రాద్ధకియావిధమెల్లను – అ. ఈ.
ఇచ్చటరేపసంయుక్తాక్షర పూర్వము(క్రి)లఘువుగా చదువవలెను.

203. 1. నృపాల నంద నాగ్రజుఁడనూన – ఇ. ఉ. ఏ. ఐ. ఔ. ఖ.

205. 1. పూతమగుటనరుఁడు భూపవర్య – అ. ఈ.

207. వ. అనిన విని కురుపతి కురుపితామహునితో మహాత్మా దానశీలుని యప్రతి గ్రాహకుని విశేషం బెట్టిది యెఱింగింపు మనవుడు నాదేవవ్రతుం డీవిష యంబునకు సప్తర్షివృషాదర్భిసంవాదం బనునితిహాసంబు గల దని చెప్పి యమ్మనుజపతి కిటనియె.

—: సప్తర్షివృషాదర్భి సంవాదం బనునితిహాసంబు ప్రకారము :—

సం. 13-91-4

208. తే. కశ్యపాత్రి విశ్వామిత్ర గౌతములును
వసు భరద్వాజజమదగ్నులును వసిష్ఠుఁ
డును జగంబుల నెల్లఁ బేరొక్కనిన ఋషులు
వారి సప్తర్షిగణ మండ్రు కౌరవేంద్ర.

209. వ. వసిష్ఠునిదేవి యగు నరుంధతి యెందును నతనితోడన తిరుగు నయ్యం దఱకుం బరిచారికయై [1]గండ యను చేడియ వర్తించుఁ దద్వల్లభుం డగు పశుసఖుండును వారలకుం బరిచారకత్వం బాచరించు నప్పదుంద్రును దప శ్చరణపరులై ధరణిం జరించుచుండ నత్యంత[2]ఘోర యగు ననావృష్టి దోఁచి జీవసాధనంబు లగు పదార్థంబులు దుర్లభంబులై జనంబులకుఁ బ్రాణంబులు రక్షించుకొనుట దుష్కరంబై చె[3]ల్లెం గశ్యపాదులు నతిక్షుధార్తులై యాహారం బన్వేషించునెడ శిబిసూనుండైన యాజ్యనామధేయుండు తొల్లి యజ్ఞ[4]దక్షిణార్థంబుగాఁ దనకొడుకు నీలుం డనువాని బుత్విగ్జనంబుల కిచ్చినం దద్వ్యళగతి నుండి కాలం బగుటయు [5]మృతి నొందినం దదీయశవంబు.

210. క. సొదవై నుండఁగ వారలు
పదుంద్రునుం జూచి దాని భక్షింపంగా
మదిఁ గోరి చేరి చుట్టుం
బొదివిన సమయమునఁ [1]గాటిపొంత తెరువునన్.

---

209. 1. చండ - పెక్కుప్రతులు. 2. ఘోరంబగు కొన్నిప్రతులు. 3. చెల్లఁగాశ్య - అ. ఈ ఏ; చెల్లెఁగాశ్య - ఆ. ఏ. ఔ.శ. ష. 4. రక్షణార్థంబుగా - ఓ.క. 5. మృతింబొందిన పెక్కుప్రతులు.

210. 1. కాడి - ఆ. ఇ.

211. లే. వేఁట వోయి మరలి విభుఁ డొక్కరుఁడు వృషా
దర్భినాముఁ [1]డతులదానపరుఁడు
పోయి పోయి కాంచి పోవక [2]నిలిచి య
మ్మునులతోడ నధికవినయ మెసఁగ.

212. క. మి [1]రాఁకలిపెల్లున నా
హారంబుగ శవముఁ [2]గొనుట కడరితి రితి రి ల్లే
లా [3]రం డిచ్చెద [4]మీ కా
హారంబులు వలసినట్టి వని తా మటియున్.

213. క. బహువిధము[1]ల ధాన్యములును
బహురసవర్గములు మీకు [2]భ క్తి నొసఁగెదన్
బహుతురగశకటగోగణ
బహుళ[3]బహుగ్రామములును బహుమ[4]తి నిత్తున్.

214. వ. [1]అనిన వార లతని కిట్లనిరి.

215. తే. రాజవర రాజు దెసఁ [1]బ్రతిగ్రహము [2]విషముఁ
గల్లుఁ గాఁ జూతు మిట్టులు గాంచి యున్న
యట్టి మాకు నీ విచ్చెద ననుట మావి
ధం బెఱుంగమి యింతియ తప్పు గాదు.

216. క. అనుడు విషాదముతోడం
జని కృత్రిమవనఫలములు సమకట్టి తగన్
జనపతి మంత్రుల ఋషులకుఁ
గొనిపోం డని [1]పంప వా రకుంఠితభ క్తిన్.

217. వ. వానిం దెచ్చి యమ్మహాత్ములకు సమర్పించిన.

---

211. 1. డడిక - ఈ. ఓ. చ. వ. 2. మరలి - ఆ.

212. 1. రాఁకటి - అ. ఆ. ఉ. ఖ. ల. 2. గొనుట కైయుండఁగనేలా - అ. ఈ. 3. గండేని చ్చెదనాహారంబులు - ఆ. క. గ. చ. వ. 4. నేనాహారంబులు - కొన్నిప్రతులు.

213. 1. ధనధాన్యములును-ఈ 2. బ్రౌఢి - అ.ఈ. 3. మహా - ఈ ఓ. 4. గతి - ఇ.ఏ.శ.

214. 1. అనినవినివారలతని - వెక్కుప్రతులు.

215. 1. బరిగహము - ఆ. ఇ. ఉ. ఐ. ఓ. ఖ. ల. వ. 2. మద్య ఘటముఁగా - ఐ. ఔ. ఖ.

216. 1. పనుప, పలుక - అనిపాఠములు.

218. ఆ. వాకు పట్టి చూచి వానిఁ బ్రేఁగున హేమ
గర్భకంబు లగుట గాంచి [1]నవ్వి
పుచ్చుకొనక యున్నఁ [2]బోయి భూపతికి [3]న
త్తెఱఁ గమాత్యకోటి యెఱుఁగఁ జెప్పె.

219. క. విని యతఁడు రాజసంబునఁ
గనలు వొడమి కృత్తివేల్వఁగాఁ దగువారిం
బనిచిన [1]నప్పుడు హోమం
బున రాతుసి యోర్తు వుట్టె భూపవరేణ్యా.

220. వ. పుట్టి యప్పుడమిఱేని [1]ముందట నిలిచి పనియేమి పనుపు [2]మనిన నతండు ప్రీతుండై కశ్యపాదులం గనుపుగొట్టు మని పనిచిన నది వార లున్నెడ రోసి పోయె [3]నంతకు మున్న వారు వనంబున [4]మూలంబులు ఫలంబులు వెదకి తిరుగుచుండ శునస్సఖుం డను పరివ్రాజకుండు వచ్చి వారిం గని వందనంబు సేసిన వార లభినందించి రతండు నమ్మునులం గలసి [5]యేకార్థుండై సంచరించె నట్లు చరించు నమ్మహాత్ము లతి[6]క్షుధాన్వితులై తామర[7]తూండ్లు వుచ్చికొని నమలఁటకై యొక్క నలినాకరంబునకు సత్వరగతి నరుగుచు నున్న నా రక్కసి యక్కొలని కడ్డంబుగాఁ బోయి పొడసూపి నిలిచిన.

221. క. ఈ కమలవనముచేరువ
నేకార్యము నేయఁ [1]జూచె దీవెవ్వత వం
చాకొలను సొరఁగ [2]నమ్మునిఁ
లోకము నేరుటయు [3]నచ్చెలువ యెలుఁ గెసఁగన్.

---

218. 1. యవియు - వీ.న. 2. భూమిపతికిని నత్తెఱ - ఐ. ఖ. 3. నత్తెఱఁగుమంత్రికోటి - ఉ. ఊ. చ. వ.

219. 1. నప్పటి - ఎ. ఖ. శ.

220. 1. ముంగల - ఐ. 2. మనుటయు-ఉ. 3. నంతకమున్న - కొన్నిప్రతులు; నంతకుమున్న - అ. ఈ. క. 4. ఫలమూలంబులువెదకి - వెక్కుప్రతులు. 5. యెందునుంజరించెనట్లు - ఆ. ఐ. ఔ. ఖ. 6. క్షుధార్తులై కొన్నిప్రతులు. 7. తూళ్ళు - ఐ. ఖ.

221. 1. జూచితెవ్వతె పనియంబా - ఓ; జూచెదెవ్వతెవీవం - ఆ. ఐ.ఖ. 2. నమ్మునులేకోద్ధృతివో (బో)వమెలఁతయెలుఁగెసఁగంగన్ - ఆ. ఐ. ఔ. ఖ. 3. నమ్మెలఁత - వెక్కుప్రతులు.

—: వృషాదర్భి పుత్తెంచినకృత్తి ఋనస్సఖునిచే మృతిఁబొందుట :—

సం. 13-95-48

222. వ. [1]ఏ నెవ్వత[2]నై తి నేమి యిక్కొలని కావలియున్నదాన ననుటయు నమ్మ్ర నులు [3]వల్లనై [4]యూఁకట నలందురి యుపజీవింప నొండేమియు [5]లేమిం జేసి యీసరోవరంబున బిసంబులు వెఱికికొని భఱించువార మై వచ్చితి మనిన నవ్వనిత మీమిపేళ్లు సెప్పి మఱి పద్మవనంబుఁ [6]బ్రవేశించువా రని పలికిన నప్పరమముములన్నా తి యాతుధానియగుటయుం గృత్తి యగుటయు వధింప వచ్చినది యగుటయు నెఱింగి కశ్యపుఁడు లగు పదుంద్రును దానికి [7]దుర్భోధత్వంబు దోఁచునట్లుగా నిర్వచనసహితంబుగాఁ దమనామంబులు సెప్పి [8]రప్పావవర్తన వెఱఁగుపడి యుండ ఋనస్సఖుండు దనయభిధానం [9]బభివ్యక్తంబుగా నుగ్గడించినం [10]గృత్తి నీపేరు దెలియంజెప్ప విది యేమి యనవుడు నతండు తెటపడంజెప్పి యుండం జెప్ప వనియెద విట్లంట తప్పు గాదె యిట్టి యుద్ధండవు[11] మంత్రిదండంబుపాలు వడుమని బ్రహ్మదండ[12]నిభం బగు [13]నిజ [14]హస్తగత దండంబున దాని శిరంబు [15]బెట్టు బ్రేయుచుఁ బాప కర్మ్మరాలా పడుము [16]భస్మంబ వగు మని నిష్ఠురాక్షరంబుగా నిర్దేశించిన దుర్దశ యగుచుం బడి యూరక్కసి భస్మ్మ[17]భూతయయ్యె నప్పు డప్పదునొక్కం ద్రునుం బ్రమోదంబునం [18]బయోజషండంబు సొచ్చి.

223. తే. బిసము లాదట నందఱుఁ బెఱికి రొంపి
వోవ నీటఁ [1]దెమల్చి [2]మోపుగ నమర్చి
తీరమునఁ బెట్టి నియమముల్ [3]దీర్పఁ జొచ్చి
తీర్చి [4]యూఁకలి దముఁ గోసి తినఁగఁ గూడి.

---

222. 1. ఏనెవ్వతి - కొన్నిప్రతులు. 2. నైననేమి, నైననునేమి.-అనిపాఠములు. 3. వెల్లైన- కొన్నిప్రతులు. 4యూఁకలి - కొన్నిపతులు. 5. లేమిఁదెలిసి-ఎ. క. 6. బ్రవేశింపుడ ని- ఎ. క. 7. దుర్భరత్వంబు - ఔ. 8. రవ్వామవర్తన - ఇ ఔ. ఖ. శ. ష. 9. బవ్యక్తంబుగా - అ. ఈ. ఒ. ఓ. క. 10. నగ్గొంతి నక్కృత్తి - అని పాఠములు. 11.వృత్తిదండంబు-కొన్నిప్రతులు; వృత్తివిమర్దండంబు - ఉ.ఊ. 12. సదృశంబగు- ఎ. 13. తన - శ. ష. 14. హస్తదండంబున - అ. ఈ. ఉ. ఊ. ఒ. ఓ. శ. 15.బిట్టు - అ. ఉ. ఊ. 16. భస్మంబగుమని - కొన్నిప్రతులు; భస్మంబుగమ్మని - అ. ఈ. ఓ. 17. భూతంబయ్యె - అ. ఎ. ఓ. క. 18. గాసారంబు సొచ్చి - ఐ. ఔ. ఖ.

223. 1. విదల్చి, విదిల్చి, వెడల్చి - అనిపాఠములు. 2. కోపుగ-స 3. తెలివితోనుదీర్చి-ఎ. 4. యూఁకటబిసములు దినఁగ - ఆ.

224. క. కొలను వెడలి బిసము లిడిన
నెలవునకుం బోయి యచట [1]నిగిడించిన చూ
డ్కుల కవి దోఁపక యున్నను
గలయం బరికించి యెట్లుఁ గానక తమలోన్.

225. వ. ఒండొరుల శంకించి శపథంబులు వలుకుదుము గాక యని నిశ్చయించి ఋన
స్నుఖుని వినువానింగాఁ జేసికొని రప్పు డత్రి యిట్లనియె.

226. తే. మొదవుఁ దన్నుట రవియభిముఖత దనకుఁ
గలుగ మూత్రపురీషమోక్షణము సేఁత
యధ్యయన మనధ్యయనము నందు నడపు
[1]టగు బిసంబులు ముచ్చిలి నట్టులైన.

227. వ. అనుటయు వసిష్ఠుండు.

228. క. శ్రుతి సదువమి సన్న్యాస
స్థితిఁ గాముకుఁ డగుట గుక్కఁ జేకొని తిరుగన్
మతి రోయమి నయ్యెడు దు
ర్గతి [1]తూఁడులు ముచ్చిలించు కష్టునకు నగున్.

229. వ. అని వెండియు

230. క. సుత నమ్మికొనుట శరణా
గతుఁ జేకొనకునికి నిచ్చుకారుణికుదరి
ద్రతఁ జూచియు వేఁడుట నగు
గతి బిసములు [1]దాఁచికొనుట గల్గినఁ గల్గున్.

231. వ. అనియెఁ దదనంతరంబ.

232. చ. పలలవృథోపభుక్తి [1]సభఁ బఱుముఁ [2]బలుకుట దుష్టదాన ము
గ్మలి దివసంబునం గవయుకష్టత విప్రజనంబు [3]లుబ్ధతా

---

224. 1. నిగుడించిన - వెక్కుప్రతులు.
226. 1. డగు - అ. ఇ. ఈ. ఉ. ఒ. వ. ష.
228. 1. తూండ్లును - ఎ. ఒ; బిసములు - ఓ చ. ల.
230. 1. డాఁచి - ఉ. వీ. శ. ష.
232. 1. యరిపక్షము - అ. ఆ. ఈ. కరి (సాక్షి) పక్షము - ఇ. ఊ. గ. ట. శ. ష. న.
2. పట్టుట - అ. ఈ; వల్కుట - కొన్నిప్రతులు. 3. లన్వృథా, దుర్బలా, లబ్ధితా - అని పాఠములు.

కులితముఁ జేత యెల్లసరకుం గొని యమ్ముట[4]కాదె తూఁడుతీఁ
గలపొది మ్రుచ్చిలించు టని [5]కశ్యపసంయమి వల్కె భూవరా.

233. వ. పదంపడి.

234. క. జ్ఞాతులయెడ గోవులయెడ
గోతులయెడ ధర్మమెడలి క్రూరుఁ డగుట కా
ర్యాతుర విప్రోపేక్షా
నీతి బిసము లపహారంచునిపుణత యరయన్.

235. క. అని [1]పలికి భరద్వాజుం
డను మఱియు హావిస్ను గ్రంప నగ్ని నిడుట యొ
జ్జ [2]నధఃకరించి చదువుట
యను నివి సరి యౌ బిసాపహరణంబునకున్.

236. వ. అని పలుకుటయు.

237. తే. [1]ముట్టునను భార్యఁ గవయుట మూత్రమును బు
రీషమును నీర విడుపు విద్వేషయు క్తి
యోషిదుపజీవనము మృణాళోత్కరంబు
మ్రుచ్చిలుట [2]బోలు కల్మషములె తలంప.

238. క. అని జమదగ్ని మఱియు ని
ట్లను ననోన్యాతిథిత్వ మసహాయపువై
రనిరూఢి పాఁడిమొదవుం
గనలి [1]యడుచు [2]టీడె బిసనికరచోరతకున్.

239. వ. అనవుడు గౌతముండు.

---

4. సుమ్ము - ఆ. ఏ. కాశ్యప - కొన్నిప్రతులు; కాశ్యపి - ఊ.

235. 1. పలికె - శ. ష. 2. నుధిక్కరించి - అ. ఆ. ఈ. గ. వ. శ. ష. ; నుతక్కరించి - ఇ. ఏ. ఐ; నుతస్కరించి-ఓ. ఖ.

237. 1. ముట్టుపొరిభార్య - ఈ. ఉ.ఊ; ముట్టుతోభార్య - ఎ. ఏ. 2. వోలుకల్మషములు తలంప - స.

238. 1. యడఁచుటనరి - ఆ; యడఁచు టిదియె - అ. ఈ; 2. టీడు - వీ. శ. ష. కొన్ని ప్రతులు

240. క. [1]ధృత[2]వేదత్యజనానల
వితతి వృథా త్యాగసోమవిక్రయ వృషలీ
పతితా [3]దుర్గ్రామ[4]జీ
వితలు బిస[5]స్తేయ కష్టవృత్తికి నెనయే.

241. వ. అని నిర్దేశించిన విశ్వామిత్రుం డిట్లనియె.

242. క. [1]తగు[2]భృత్యులఁ బ్రోవ కునికి
[3]దగని [4]భటులఁ బ్రోవు కపట[5]ధార్మికవృత్తిన్
జగతీపతిఁ గొల్చుట తె
ల్సఁగఁ బోలఁగ నేర్చునే బిస [6]స్తైన్యంబున్.

243. వ. నావుడు నరుంధతి [1]యల్ల నవ్వుచు.

244. క. సతతంబు నత్త దూఱుటఁ
బతియెడ [1]దుశ్చిత్త యగుటఁ బరమాన్నము నొ
క్కత సేవించుట నగు దు
ర్గతి బిసములు [2]డాఁచి కొన్న [3]కష్టకుఁ గలుగున్.

245. సీ. అనుడు వంటకము సేసిన యింతి తా మున్ను
గుడుచుట [1]పనియెడఁ [2]గుటిల యగుట
[3]బొంకులు వలుకుట పుత్తిక వెలగొని
యిచ్చుట సుజనుల కెగ్గు సేఁత

---

240. 1. స్మృతి - ఇ. ఏ; శ్రుతి - చ; ధృతి - ల 2 వేదాధ్యయనానలవితతి - ఏ.
3. దుఃఖోపాజీవితలు, దుష్కాపాజీవితలు;దుష్టోపాజీవితలు - శ. ష. సమున్నగుప్రతులపాఠములు. 4. జీవితులు - కొన్నిప్రతులు. 5. స్తైన్య - ఈ. ఉ.

242. 1. తగ - అ. ఈ ఔ. 2. భృత్యుని .. ఉ. ఊ. చ. ల. శి. తగని - వెక్కుప్రతులు.
4. భటుని - ఉ ఊ. ఒ. ఓ. 5. ధార్మికతధృతిన్ - ఎ. క; ధార్మికతంత్రిన్ - వ. 6. స్తేయంబున్ - వెక్కుప్రతులు.

243. 1. యల్లన - వెక్కుప్రతులు.

244. 1. దుశ్చరిత - కొన్నిప్రతులు. 2. దాఁచి- కొన్నిప్రతులు; దాఁచుకొన్న - ఏ. చ. 3. కష్టులకునగున్ - అ. ఈ

245. 1. పతియెడ - ఉ. ల. 2. గుతిలపడుట - స శి. బొంకువల్కుటయును - ఐ. ఔ. ఖ

యెట్టిదుర్గతిఁ [4]దెచ్చు[5]నట్టిద కల్లు బి
సావలి మ్రుచ్చి[6]నట్టు లై న
నిట్లు గాకయుఁ బుట్టు వెల్లి దాస్యంబు నీఁ
గకపోవు నక్కొఁడు గలనిక్ష్ట
తే. యనియె [7]గండ యసంతాను డగుట గర్భ
దాసుఁ డగుట దరిద్రత్వతప్తుఁ డగుట
చెందుఁ దూఁడులకట్టమ్రుచ్చిలిన[8]కష్ట
నరువి కనిపల్కుఁ బళుసఖనాముఁ డధిప.

246. వ. అని యి ట్లందఱుం దన కభిముఖులై పలికిరి వారితోఁ జనస్సఖుం డిట్లనియె.

247. క. ఛందో[1]జ్ఞునకై నను దన
నందన నధ్వరధురీణునకు[2]నై నను నా
[3]నందముగ [4]నిచ్చుటం బో
లుం దూఁడులకట్ట మ్రుచ్చిలుట దలపోయన్.

248. తే. [1]అనిన నయ్యందఱును బుణ్యకర్మ
మనఘ శపథంబు[2]నకు విషయముగ నీవు
వలికి తటు గాన బిసలతాప్రతతి నపహా
రించినాఁడవు మమ్మఁ గారింప కిమ్మ.

249. సీ. అనిన నిక్కం బిది యందఱు నొండొరు
నే మనియెదరో[1] [2]వీ రిబిసముల
పొది యేను[3]దాఁచి చూచెద నని [4]దాఁచితి
[5]నిదె కొనుఁ డని [6]దాని నిచ్చి [7]మీకు

---

4. నిచ్చు - అ. ఈ. 5. నట్టిదిగలుగు - వెక్కు ప్రతులు 6. నట్టిదైన - ఆ. ఐ. ఖ. 7. జండ, జండి - అనిపాఠములు. 8. దుష్టనరుని - వెక్కు ప్రతులు

247. 1. గురువునకైనను - ఐ. ఖ. వ; గురుకైననుదన - ఉ. ఔ. 2. నేనియు - వెక్కు ప్రతులు 3. నందమున - ఉ. ఊ. ఐ. ఖ. 4. నిచ్చుటను - కొన్ని ప్రతులు.

248. 1. అనుడు, అనఁగ - అనిపాఠములు. 2. మైవిషయముగ - ఉ. ఊ. చ. వ.

249. 1. రొకొయీబిసముల - వ. 2. మీరీబిసముల - కొన్ని ప్రతులు. 3. డాఁచి - కొన్ని ప్రతులు. 4. డాఁచితి - కొన్ని ప్రతులు. 5. నిటిగొనుఁడని. - ఆ. ఈ. గ. 6. వారికిచ్చి - ఎ. క; వానికిచ్చి - ఏ. వ. 7. మిమ్ము - ఊ.

నలిగి వధించుటకై హోమవహ్నిఁ బు
ట్టించి [8]వృషాదర్భ పంచేఁ[9]గృత్తి
నది[10]మున్న కాంచి రక్షార్థి[11]నై వచ్చి యా
రక్కసిఁ జంపితి నిక్కమునకు

ఆ. వాసవుండ లోభవర్జనముభవ
త్సద్గుణములఁ జేసి శాశ్వతంపు
నెలవు గలిగె రండు నెగయుండు పుణ్యాలో
కముల[12] కని సమాదరమునఁ బలికె.

250. వ. అట్లు పలుకుటయు.

251. చ. అనయముఁ బ్రీతిఁ బొంది మును [1]లట్టుల చేసెద మంచు నింద్రు ప
జ్ఞన తగ నేఁగి దేవపరిషత్పరిపూజ్యపదస్థులై వెలిం
గి నిఖిలలోక నిత్య పరికీర్తిత మూర్తుల నొప్పి [2]రింతయు
న్వినుమపరిగ్రహంబు మహనీయత నై నది సూవె భూవరా.

252. క. కావున లోభము విడుచుట
కేవియు సరి[1]గావు గుణము లీగుణము మహీ
దేవునకు వలయుఁ బెద్దయు
నీవిధమున కమరసంఘ మెంతయు మెచ్చున్.

253. వ. అని చెప్పి భీష్ముండు వెండియు.

254. ఉ. ఈయితిహాస మార్యసభ నెవ్వఁడు [1]సమ్మతిఁ జెప్పు వాఁడు దీ
ర్ఘాయువు శ్రీయు ధర్మము సమంచితకీర్తియు వృద్ధిఁ [2]బొంద సౌ
ఖ్యాయతనాత్మఁడై మను సురావలియుం బితృకోటియుం [3]బ్రియ
[4]శ్రీ యలరారఁ గీడతనిఁ జెందక యుండఁగఁ జేయు నెయ్యెడన్.

అ ర. యాతఁడుకృత్తిఁ బంచెననియె-అ. ఈ 9. గృత్య-ఉ.ఊ. ఐ. ఓ. 10.మున్ను గాంచి - ఉ. ఊ. ఎ. క. 11. యై - అ. ఈ. ఓ. ఔ. ఖ. 12. నకని - వెక్కు-ప్రతులు.

251. 1. లట్లన - కొన్నిప్రతులు. 2. రెంతయున్ - కొన్నిప్రతులు; రంతయున్ - అ ఈ. ల.

252. 1. రావు - ఈ.

254. 1. సన్మతి - వెక్కుప్రతులు. 2. బొందు, బొంది-అనిపాఠములు. 3. బ్రియ బై యలరారం గీడతని - నందకయుండఁగ ఐ. ఔ. ఖ. 4. శ్రీయలరంగ - ల.

—: ఉపానద్ధాన విషయక సూర్య జమదగ్ని సంవాదము :—

సం. 13-97-వ.

255. వ. అనిన విని యజాతశత్రుండు [1]శంతనుపుత్త్ర)తోఁ బిత్ర్యకార్యాదులయందు గొడుగులుఁ జెప్పులు నిడుట యు త్తమప్రకారం బని చెప్పుదురు వానివి శే షంబు తెఱంగెఱిఁగింపవే యనుటయు నమ్మహాత్ముం డమ్మహీపతి కిట్లను సూర్యజమదగ్నిసంవాదం బనునితిహాసంబు వినుము దాన నీయడిగిన[2]యది తేటపడు జమదగ్ని మహాముని క్రీడార్థియై శరాసనంబు ధరించి రేణుకాదేవి బాణంబుల కట్టఁ గొని తనతోడం జనుదేర [3]నివాసంబు[4]వెడలి [5]యొక్కబయల నయ్యంపపొది నిలువ [6]వై పించికొని దూరాపాతనం బాచరింప నిక్కసుమ కోమలి సని యమ్మ[7]లేటికొని వచ్చి యిచ్చుచుండు.

256. తే. [1]ఇవ్విధమున వినోదింప వినుఁడు గగన
మధ్యగతుఁ డయ్యె నప్పు డమ్మగువ యమ్మ
[2]లేటి తేరంగఁ బోయి యొక్కింత దడసి
యరుగుదెంచిన నాతఁ డయ్యబల తోడ.

257. క. లోలాక్షి యచట [1]నిమ్మరి
యేల తడసి తనుడుఁ బేర్చు నినుతేజమునన్
నేలకు వేఁడిమి [2]దనికినఁ
జాలవ వెసఁ ద్రొక్కఁ [3]దలయుఁ జాలఁ దపించెన్.

258. క. ఇమ్మొయి నలంగి యొకవ్య
తమ్మున క్రీనీడ నిలిచి చను[1]దెంచుట నా

---

255. 1. శంతన - వెక్కుప్రతులు. 2. యర్థంబు - అ. ఈ. ఏ. ఒ. వ. 3. నిజనివాసంబు - వ. 4. వెలువడి-ఆ.ఐ. ఔ. ఖ. 5. యొక్కయెడనయ్యంప-ఉ. ఊ. ఏ. ఒ. వ. 6. వైపుకొని - ల; వైపించుకొని - ఆ. ఇ. ఊ. ఎ. ఏ. ఓ. క. వ. ; వైచుకొని - గ. 7. వెటికికొని - ల.

256. 1. ఇవ్విధంబునఁగ్రీడింప - వీ. శ. ష; ఇవ్విధంబున విహరింప - వ 2. లేటికొనితేరఁ బోయి - ఉ. ఊ. చ. వ.

257. 1. గ్రుమ్మరి. ద్రిమ్మరి, నీవది - అనిపాఠములు. 2. సూపిన - అ. ఈ. 3. దనువు, వలయు - అనిపాఠములు.

258. 1. దేరఁగ - ఆ.

[2]కిమ్మరి దడయ వలసె నని
యమ్మద్దియ సెప్పెఁ జెమట యడరఁగ మేనన్.

259 క. విని [1]యేమేమి నొంచెనె
యినుఁడు నినుం దత్పలంబు నిష్పుడ కుడువం
గనియెడుఁ గా కస్త్రోనల
మునఁ బొదివెద నతని ననియె ముని కోపమునన్.

260. ఉ. దాని నెఱింగి భూసురతఁ దాల్చి వెసం జనుదెంచి యర్కుఁ డ
మ్మానితసంయమిం గని యమత్సరభావము దోఁప రోషమున్
మానుము నావుడుం బలుకు మానుము నీ వటు వాయు మేసెదన్
భానుని నేలఁ గూల నని పల్కె మునీంద్రుఁడు శోణి[1]తాక్షుఁడై.

261. చ. పలికిన బ్రాహ్మణుం డొదుఁగఁ బాఱక నిల్చి మునీంద్ర [1]యిట్టు లి
ట్టల మగు క్రూరవృత్తికిఁ గడంగుదురే సవిత్రుండు రశ్ముల
జల మొసఁగంగ నోషధుల సంపద హవ్య[2]మహత్త్వ మొంది వే
ల్పులకు బలంబు [3]నిచ్చు నది లుప్తము గాదె యతండు నొచ్చినన్.

262. చ. [1]అనినను శాంతి లేమికి భయం బెదఁ గూరఁగ బ్రెమొక్కి యాతఁ డే
[2]నినుఁడ సహింపు నావలన నెగ్గులు [3]గల్గినయేని [4]నీకు నె
మ్మనము దయామయం బని సమ స్త[5]జగంబులు [6]సంస్తుతింపఁ గా
విని ముద [7]మందుదున్ శరణువేఁడెదఁ గావుము న న్మనీశ్వరా.

263. చ. అనినఁ [1]బ్రశాంతుఁ డై తపను నాభృగుముఖ్యుఁడు ప్రీతిగారవిం
చినఁ బ్రమదంబునన్ గొడుగుఁ జెప్పులు మానసవృత్తిఁ దెచ్చి య

---

2. కిమ్మెయి - ఆ. ఎ. ఒ. క.గ. వ.

259. 1. యేమీనినునొంచెనె -క.

260. 1. తాస్యుఁడై - వ.

261. 1. యిట్టియిట్టల - ఇ. ఎ. ఒ. 2. మయత్వ - స. కొన్నిప్రతులు. 3. దెచ్చునది, లిచ్చునది - అనిపాఠములు.

262. 1. అనుటయు - ఆ. 2. నినుఁడు - ఇ ఈ. క. 3. గల్గెయేని - ఒ. 4. నీదు - వెక్కుప్రతులు. 5. జనంబును, జనంబులు - అనిపాఠములు. 6. సన్నుతింపఁగా - ఆ. క. 7. మందెదన్. మందుచున్ - అనిపాఠములు.

263. 1. బ్రశాంత చిత్తుఁడయి యాభృగు - ఆ.

మ్మునికడఁ బెట్టి యత్తగణి ము న్నివి లే వనిపల్క దీన మై
దనుకదు [2]పేనఁ బాదములఁ దాఁకదు నాదగు[3]వేఁడి యేమియున్.

264. మ. నయ మి ట్లారఁగ నాతపత్రము నుపానద్ద్వంద్వముం జూపి చె
పి్ప యపూర్వం బగుసృష్టి ఖేలనమునం [1]బెంపారు నవ్వస్తువుల్
[2]దయ సద్విప్రున కీగి యైహికసు[3]ఖౌదా త్త్యంబు నాముష్మిక
ప్రియమున్ దాతకు స్థిరంబులుగఁ గల్పించున్ మునీం(ద్రో త్తమా.

265. మ. అనిన మో మలర దినేశ్వరునిఁ దా నామం(త్రితుం జేసి య
మ్మునిశార్దూలుఁడు వల్లభాసహితుఁడై మోదంబునం దేలుచుం
జని యె నాఁడు జనంబు లెల్లను ప్రహర్షం బందుచు వానిఁ గై
కొని రవ్వస్తువు లిట్టి వేర్పడఁగ నీకుం జెప్పితిన్ భూవరా.

266. చ. దినకరచి త్త సృష్టము లు దివ్యమునీశ్వరలాలితంబు లీ
వినుతపదా ర్థముల్ గరుణ [1]విప్రునకున్ యతిసాధు[2]వృద్ధ స
జ్జనులకు నిమ్మ [3]నీ వది సుసారపు[4]ధర్మము [5]సూవె దానఁ గ
ల్గును [6]విను గోకులాకలితలోకము [7]లోనగు పుణ్యలోకముల్.

267. క. దాన ప్రవణయుపాన
ద్ధానంబును నాతపత్ర[1]దానము సురస
[2]మ్మానన[3]భాజనము లగుట
నానా[4]బుధజనులచే వినం బడు నెపుడున్.

268. క. అనిన విని పాండు[1]భూవర
తన[2] యొత్తముఁ డిట్టు లనియెఁ దాతకు భూద్రుం

---

2. దీన - కొన్నిప్రతులు. 3. వేఁడిమేమియున్ - వెక్కుప్రతులు.

264. 1. బెంపారియీవస్తువుల్, బెంపారెనివ్వస్తువుల్ - అనిపాఠములు. 2. దయతో విప్రులకీగి - ఆ. ఐ. ఔ. ఖ. 3. శుభౌదాత్యంబు, శుభోదాత్తంబు - అనిపాఠములు

266. 1. విప్రులకున్ - వెక్కు ప్రతులు. 2. శిష్టరిక్త - అనిపాఠములు 3. నీవధివ - వెక్కు ప్రతులు; నీవనఘ - ఐ. ఖ. 4. ధర్మువు -ఓ. 5. సువ్వె - ఒ. 6. తుది-ఎ; దుది-క. వ; గను - శ. 7. లోనుగ, లాదిగ - అనిపాఠములు.

267. 1. దానంబు(ను) లుస - అ. ఈ, క. 2. న్మానన, న్మానస - అనిపాఠములు. 3. సేవితము - ఉ. ఊ. 4. విధ - ఆ. ఎ. ఓ. క. వ.

268. 1. భూపతి - క. వ. 2. యాగ్రజుఁడిట్టు - ఆ.

డనఘూ యెమ్మెయి చరితం
బున నిహాపర పరమసౌఖ్యములఁ జెందఁ గనున్.

269. వ. అనుటయు నతం డతని కి ట్లనియె.

-: భూద్రున కవశ్యానుష్ఠేయం బైన ధర్మంబు నిరూపించుట :-
సం. 13-146-4 (కుంభ)

270. క. లోకహితార్థంబుగ ముని
లోకో త్తముఁ డాత్మ శిష్యలోకమునకు సు
శ్లోకుఁడు పరాశరుఁడు ధ
ర్మాకారము లెఱుఁగఁ జెప్పె నంచితచరితా.

271. వ. అవ్వాక్యంబులు సెప్పెద నందు భవత్ప్రశ్నవిషయం బయిన యర్థంబు నవ
గతం బగు నాకర్ణింపుము.

272. సీ. కరుణాఢ్యుఁ డగు పరాశరమునివరుఁడు [1]శి
ష్యులకు నిట్లను నింద్రియోత్కరంబు
గెలిచి యంతశ్శత్రుకుల మైన కామాది
వర్గంబు నోర్చి గర్వంబు వదలి
త్రైవర్ణికులయెడ భావంబు భక్తిమ
యంబుగా శుశ్రూష యాచరించి
భూద్రుఁ డైహిక[2]సుఖసుగతులఁ బడయు [3]వే
దాధీతతపముల [4]నాచరించె

ఆ. నేని [5]నుభయలోకహీనాత్ముఁ డగు భూమి
సురనృపాలవైశ్య [6]భూద్రులకును
నధ్యయనము [7]బలసమగ్రత వాణిజ్య
మనుచరత్వ మధికధనము లరయ.

---

3. పరసౌఖ్యములను బొందంగఁగనున్, పరసౌఖ్యములను బొందంగల్గున్(గాంచున్)-అని పాఠములు.

272. 1. శిష్య (న) ల కిట్టులను - అ. ఈ. ఇ. ఏ. ఐ. క. ల. 2. శుభ - పెక్కుప్రతులు
3. వేదాదిష్టతపముల - పెక్కుప్రతులు; వేదాదిష్ట తపముల (గుణముల) - ఊ. చ. వ;
4. కప్పళించె - పెక్కుప్రతులు. 5. యుభయ - కొన్నిప్రతులు. 6. భూద్రజనుల కధ్యయనము - అ. 7, రక్షయలఘువాణిజ్యం బుననుచరత్వ - ఐ. ఖ.

273. క. ఇవి శాస్త్ర[1]దృష్టమార్గము
లవనిసుర[2]ప్రభృతు లీసదా[2]చారంబుల్
సు[3]విహితములుగా [4]నడపిన
భువనద్వయమునను బడయఁ బోలుం బెంపుల్ .

274. తే. ఇట్లుగా కాశ్మధర్మంబు లెడల విడిచి
వర్ణములు నాలుగింట నెవ్వార లైన
దొలఁగఁ ద్రొక్కినఁ [1]బాటిల్లు [2]దుష్టగతులు
[3]మన్నకాలంబు పదపడి చన్నయపుడు.

275. వ. అని పలికి శౌచవిధి యెఱింగింపం దలంచి యిట్లనియె.

276. క. మూత్రపురీ[1]షోత్సృష్టికి
రాత్రి పగలు దక్షిణో త్తరదిశాముఖతా
[2]సూత్రణము వలయునది సం
ధ్యా[3]త్రయమును [4]ను త్తరంబు యగు నప్పనికిన్.

277. క. పలుక వలదు శౌచక్రియ
సలుపక మును సలుపునపుడు జలములు దొడలం
జిలుకుట యొప్పదు మృత్తిక
వలయు నపానంబునఁ ద్రివారంబు లిడన్ .

278. క. గుదతలము నొవ్వఁ దోమినఁ
గదురును రోగంబు [1]లేపగంధాపగమ
ప్రద మగు కొలఁదిన శౌచము
సదురుగ నాచెప్పినట్ల సలుపఁగ వలయున్.

---

273. 1. దృష్టి - కొన్నిప్రతులు 2. చారములన్ - ఐ.ఔ.ఖ; చారమునన్ ఆ. 3. విదితము - ఔ. ఖ. 4 నడచిన - ఐ. ఔ. ఖ.

274. 1. గడగును, గలుగును - అనిపాఠములు. 2. దుష్టతయును - ఓ. 3. మున్ను -ఐ. ఖ.

276. 1. షోత్సృష్టము, షోత్సర్జము - అని పాఠములు. 2. సూత్రమువలయు నధిప సంధ్యా - ఔ; సూత్రమువలయు నృపతి సంధ్యా - ఐ. ఖ 3. త్రయమున - వెక్కుప్రతులు. 4. నుత్తరంబుగను, నుత్తరంబుదగు, నుత్తరంబతగు-అని పాఠములు.

278. 1. గానకల్మషరహితంబొదవంగఁ దగినరీతిని - ఔ, ఖ; గానకల్మషరహితంబొదవగఁ గడగిన రీతిని - ఉ.

279. తే. అంబరంబున శౌచజలంబు వడుట
చెట్ట శౌచ మల్లల్లన చేఁత మేలు
వామకరశుద్ధి దొ ల్తఁ ద్రివారమృ త్తి
కాకలనమునఁ[1]దద్ద చేయంగ వలయు.

280. క. కుడిచేతఁ బిదప డాచేఁ
గడిగి [1]పొరిన్ స ప్తమృ త్తికాకలనమునం
గడుగునది కరయుగము మఱి
కడుగ[2]వలయు గుహ్య మల్పకమృదాకలనన్.

281. క. ఇమ్మెయి గుహ్యాతలము శు
ద్ధమ్ముగ నొనరించి కేల్ పదంపడి జలధౌ
తమ్ముగఁజేసి సముత్థా
నమ్ము పిదపఁ బాదశోధనము సేయఁ దగున్.

282. క. జనములు సూచుచు నుండఁగఁ
జనదు మలము మూత్రమును విసర్జింపఁగ న
ప్పనులకు శౌచాచరణం
బునకు నవశ్యంబు నోలములు గావలయున్.

283. క. ఆపత్సమయంబున శౌ
చాపాదన మిట్టిభంగి [1]నబ్బమి [2]మలసం
శేపనగంధము వోవఁ గ్రి
యాపరుఁడై చేయునది మృదా[3]కలనంబున్.

284. సీ. బుద్బుద విరహితంబుగ వారిఁ గరమున
[1]గొనకొని పొరి డెందమునకుఁ జేరు

---

279. 1. గైసేఁత గాఁగ వలయు - ఐ. ఖ.
280. 1. పొదివి - ఆ. ఇ. 2. వలయు నల్పమృత్తికన్ మేఢ్రంబున్- ఉ. ఊ. ఐ. ఔ. ఖ.
283. 1. సల్పక - అఖండయతిగా చూడదగును. ఆ. 2. వలనన్ తాపనము దన్నుజోక గ్రియా - ఐ; వలనన్ లేపనగంధమువోవగ్రియా - ఔ. 3. కలనమునన్ - కొన్ని ప్రతులు.
284. 1. గొని చల్లి, గొని పొరింబొరి - అని పాఠములు; గొని కొన్ని పోసిడెందమునఁ జేరు - స; మిన (న్ప) వగింజొగి మున్గుననువుదోఁచు-ఐ. ఔ. ఖ. న.

నటుగ నిశ్శబ్దమై యుండ ముమ్మాఱు
ద్రాని యిన్మాఱు తిర్యగ్విధమున
నాస్యంబు దొడసి నీ రంధ్రముల శిరమునఁ
బ్రోఁచి యోష్ఠసంపుటము ముట్టి
నాసికాపుటములు నయనముల్ సెవులు మూఁ
పులు హృదయము నాభితలము మౌళి

ఆ. ముట్టవలయు హస్తములు పాదయుగమధ్య
గతములుగ నుదఙ్ముఖత్వ మొండెఁ
బ్రాఙ్ముఖత్వమొండెఁ [2]బ్రాపించి యిమ్మెయి
నాచమనము సేయు టార్యమతము.

285. సీ. [1]ముమ్మాటిజలపానమున నోలి ఋగ్యజు
స్సామవేదంబులు [2]సంతసిల్లుఁ
దొలితొలి వక్త్రంబు దొడయ నధర్వహ
ర్షంబును రెండవుసారె ధర్మ
శాస్త్ర[3]దోషేతిహాస ప్రమోదపురాణ
సంప్రీతులును గల్గుఁ జరణయుగముఁ
బ్రోఁపఁ బుండరీకాక్షుండు ప్రియమందు
నయనంబు లంటిన నలినహితుఁడు

తే. సమ్మదంబునఁ దేలు నాచమనసంప్ర
యోగ మిట్టిది వస్త్రయజ్ఞోపవీత
[4]ధరణముల నన్న పానతంత్రముల మున్న
సేసి పిదపను నిది యనుష్ఠింప వలయు.

286. తే. ఆస్యశుద్ధి యొనర్చిన [1]యపుడు వోక
భక్ష్య భోజ్యాలవంబులు పండ్ల [2]నడుమ

---

2. బాటించి - పెక్కుప్రతులు.

285. 1. ముమ్మాటు, ముమ్మాఱు - అని పాఠములు. 2. సంతసించు - ఆ. ఇ. ఏ. ఓ. గ. ల. 3. తోషేతిహాస-వీ. శ. ష. కొన్నిప్రతులు. 4. ధారణము నన్న - ఐ. ఖ; ధర్మము (న) ల - ఆ. ఈ

286. 1. యప్పుడొక్క-భక్ష్య - వ. స. 2. యెడల - పెక్కు ప్రతులు.

నిలిచి పదపడి పోవుట గలిగెనేని
నాచమన మాత్రణంబ చేయంగ వలయు.

287. వ. [1]శౌచవిధి సమ స్త వర్ణ సామాన్యధర్మంబు [2]శూద్రునకు వాచమనం బోష పుటం బొకమరి ప్రోక్షించుకొనుటయు దానిం గరంబున నడ్డం బొకమరి దొడయుటయు నింతియ.

288. క. తా ను శుచిత్వం బేమిట
నై నను నేమఱక నియతి నతులిత శుశ్రూ
షా[1]నిరతుండై [2]శూద్రుఁడు
మానిత[3]విప్రులకు నోడి మనఁగా వలయున్.

289. సీ. అవనీసురుఁడు జపయజ్ఞాఁ డధ్యయనోప
జీవి తప[1]శ్శోభి భూవరుండు
ప్రారంభయజ్ఞుఁడు పరమదండోప[2]జీ
వకుఁడు పాల[3]శోభి వైశ్యుఁ డమల
హవ్యయజ్ఞుఁడు [4]విక్రయాజీవి యాతిథ్య
పరిశోభి శూద్రుండు పరిచరత్వ
యజ్ఞుండు శుశ్రూషణా[5]జీవి దత్తత్వ
శోభి యట్టులు గాని చొప్పు లఖిల

ఆ. వర్ణ జాతులకు నవశ్యంబు [6]నాలవ
వాని కెమ్మెయిం ద్రివర్ణ భ క్తి
వలయు నడప యతులవలన విశేషించి
నిత్యభజనపరత కృత్య మరయ.

---

287. 1. కావున నిదిసమస్త - ఉ. ఊ. ల. వ. 2. తంత్ర - ఏ.

288. 1. నియతుండై శూద్రుడు - ఏ. 2. శూద్రుం డానియమముతోడ నుండుటర్హం బరయన్ - ఆ. 3. దీప్తులకు - ల.

289. 1. శౌచి - కొన్ని ప్రతులు. 2. జీవనుఁడు - అ. ఈ. ఓ. 3. శౌచి - ఔ 4. విక్రయను జీవి - ఐ. ఖ 5. భివిచక్షతాశోభి - ఐ. ఖ. 6. నాలవు, నాల్గవ, నాలువ - అని పాఠములు.

290. క. యతిసర్వాశ్రమచరణ
స్థితులకు నుత్కృష్టుఁ డతని [1]తెరు వూఁదిన శ
క్తత గలిగిన వారు శ్రుతి
స్మృతి విహితాచారు లగుట మే లరయంగన్.

291. సీ. [1]ప్రియవాదితయును శాంతియును దాంతియు ననా
లస్యంబు నతులశీలంబుఁ గలిగి
నా కిది వలయు [2]దిన సుదుస్తరంబును
ఘోరంబునైన సంసారజలధిఁ
గడతు నే వని భిక్షుకజనంబులకు నెవ్వి
హితము లప్పనులు సంతతముఁ జేయు
చడుగు లొత్తుచు [3]నిష్ట మడుగుచు [4]నీచత
ననుచరించుచు ధర్మమున నుపార్జి

ఆ. తంబు లై నయట్టి ద్రవ్యసంచయములఁ
దృప్తి సేసి దేహగుప్తి నడపి
పగలు [5]రేయు నాక పరిచర్య [6]నొనరించి
శూద్రుఁ డిహపరముల సుఖమునడయు.

292. క. [1]దానోపవాసముల స
న్మానితగతి లేదు శూద్రునకు యతిదెస స
[2]మ్మాననమునఁ [3]దత్పూజా
ధీనరతిం గాని యెన్ని తెరువులఁ జూడన్.

---

290. 1. తెరువుందన - అ. ఔ. ఖ. చ; తెరువూఁ దన - ఉ. ఐ. ఒ. ఓ. గ; తెరువూఁదక - ఎ. క.

291. 1. కారితయు - ఐ. 2. దీనను దుస్త - పెక్కు ప్రతులు. 3. నిష్ఠయుడుగక - అ; నిష్ఠమడుఁగుచు - వా. పెక్కు ప్రతులు; నిష్టమడుగుచు - గ. చ. శ. ష. స. 4. నమ్మోదమొనరించుచును ధర్మ - ఉ. ఊ. ఓ. 5. రేయి, రేయ - కొన్ని ప్రతులు; రేయనాక - ఐ. ఓ; శ. 6. లొనరించి, యొనరించి - అని పాఠములు.

292. 1. ధ్యానో - అ. ఈ. 2. న్మానితమగు, న్మానంబున - అని పాఠములు. 3. దత్పూజ న ధీ నిరతిం - అ. ఈ. ఉ.

293. తే. తెరువు(1దప్పి తూ(గాడుచు నరుగు2దెంచు
యతి(గనుంగొని మనమున 3నడలు వొడమ
నెదురుకొని 4డప్పి దీర్చి సమ్మదము సే(త
5శూద్రునకు ధర్మవిధి యని శ్రుతులు సెప్పు.

294. చ. యతి రుజ(బొందినం దొఱ(గ నౌషధకృత్యము(బథ్యమై సమం
చిత మగునట్టి భోజనము సేర్చుటయున్ మలమూ|తముల్ జుగు
ప్సితములు గానిభంగి గలచి త్తము తో జలకార్య మోపి వ
ర్ణిత1ముగ(జే(తయుం గల చరిత్రము శూద్రున కిచ్చు సద్గతిన్.

295. క. ఏ విధమున 1నోపిన యతి
భావము దుఃఖంబు వాపుపని సాదర చే
తోవృత్తి(బూని చేయం
గా వలయును శూద్రు(2డది సుగతి 3నొందించున్.

—: సర్వావర్ణ సామాన్యధర్మ నిరూపణప్రకారము :—

సం. 13-152_1 (కుంభ)

296. వ. అని చెప్పి సర్వజాతిసామాన్యంబు లగు ధర్మంబు లెఱిం గించు నాదరంబున నమ్మునివరుం డిట్లనియె.

297. సీ. పరధనంబుల కాసపడక యొడ్లను దన
యట్లకా(జూచుచు నఖిలవస్తు
వులు(దో(చు నడ(గు వీచుల 1చందమున మెఱుం
గులభంగి నని 2కనికొనుచు నెందు

---

293. 1. నడచి - ఉ. ఊ. చ. వ. 2. చున్న - ఖ. 3. నరలువొడమ, నడరు వొడమ - అని పాఠములు. 4. దవ్వి - పెక్కుప్రతులు. 5. శూద్రులకు - ఐ. ఖ. వ.

294. 1. మగు జేతయుం - ఊ.

295. 1. నైనను - అ. ఈ; మోసిన - ఇ. 2. డిది, డతి-అనిపాఠములు. 3. కొందించున్ - పెక్కుప్రతులు.

297. 1 బంధమున - ఐ ఔ ఖ. 2. గనుగొనుచు - ఈ ఖ. వీ

నాసక్తి లేక [3]భూతాలిపై దయ గల్గి
నడచుట హిత[4]ముతో నడనుచుఁ జేసి
వది[5]మేల చేయుట చదురు గీ డవళతఁ
దొడరఁ బ్రాయశ్చి త్తదోహాలమున
తే. వేగ తొలఁగించు [6]టొప్పెడు వెరవ యెమ్మి
లేనిజంతువుఁ జంపి త్రిస్నానములను
ద్వాదశప్రాణసంయమ నాదరమున
నొక్క యుపవాసమునఁ బాపయు క్తి వాయు.

298. ఆ. అస్థి గలిగి హీనమగు జంతువై నఁ ద
ద్విగుణవృ త్తి వఁయుఁ బ్రగుణజంతు
వునకు నలుమడించుకొనునది నరమాత్ర
హింస యష్టగుణకృతీహఁ బాయు.

299. క. హీననరునట్ల గుఱ్ఱము
నేనుఁగును మనుష్యవధ మనేకాద్దికభి
ఱా[1]నిరతి ప్రభృతిసుక
ర్మానుష్ఠానములఁ గాని యఱుగ దలఁతులన్.

300. తే. కల్లు ద్రావుట గురు[1]తల్పగమన మధిక
పాతకము లివి ప్రాణముల్ వాయుఁ బెట్టి
చేయుప్రతికారములఁ గాని చెడవు గోధ[2]
రాద్యధిక దానములనై న నఱుగవం|డు.

301. క. ఇవి యెఱిఁగి యెప్పుడుఁ బరలో
కవిభీతి మనంబునందుఁ గల్గి సకలభూ
తవిషయదయ నూనినయ
ట్టివాఁడు గీ డెల్లఁ బోసడిచి మే లొందున్.

---

8. భూతాళి - ఈ. ఊ. ఓ. 4. దానడుచు, గానడుచు - అని పాఠములు. 5. మేలు సేయుట-వెక్కుప్రతులు. 6. డొప్పెడు-ఇ.ఉ.ఏ.ఒ.ఔ. (భావార్థమున డు వర్ణకము)

299. 1. నిరతి ప్రకృతి - అ. ఈ. ఏ. వీ; నిరతిం బ్రకృతి - శ. ష.

300. 1. పత్ని - ఆ. ఎ. క; 2. ధరాత్యధిక, ధనాద్యధిక - అని పాఠములు.

302. క. ఈనెటిఁ [1]గనికొని భూద్రుం
డైనను గ్రమవృత్తినవ్యయం బగుపదముం
గానం బడయుట గల్గును
వానికి [2]నియమములత్రోవ వలవక యునికిన్.

303. వ. అని [1]నిర్దేశించి యరిష్టంబు [2]లెఱిఁగింప ననుకంప వుట్టుటయు.

304. సీ. పురుషు హిరణ్మయు నరుఁ డెవ్వఁ డుత్తర
మునఁ గాంచు దక్షిణముఖత నుండ.
నతనికి వర్షత్రయమున మృత్యువు వచ్చు
రవిమండలంబు నిష్ప్రభముగాఁగఁ
గనిన [1]రెండేఁడులఁ గౌముదిఁ దననీడఁ
దూఁటు సూచిన నొక్కయేఁట నది వి
మౌళియై యున్న షణ్మాసమాత్రంబునఁ
గర్ణముల్ గరములఁ గదియ మూసి
ఆ. కొనినయపుడు మ్రోఁత వినకున్న నెలనాళ్ళఁ
గర్ణములును నాసికయును బట్టు
గదల వికృతవర్ణకత పండ్లఁ గన్నులఁ
గలుగ నాఁడ మరణ మెలయు నంద్రు.

305. వ అట్లు వర్తిల్లునరిష్టంబులం [1]దెయ్యని దోఁచినం గలంకం బొరయనియంతరం
గంబుతోడఁ దృష్ణా[2]కలితం బైన సంసారంబునందలి [3]యాసంగంబు వదలి హృద
యంబేకాగ్రంబు [4]గావించి [5]మునీంద్ర నిర్మలధ్యానకర్మంబులం దగిలి యుండె
నేనిం[6]గాలాంతకప్రసాదంబు వడయుఁ [7]దెలివు[8]కొఅంతం గాలగోచరత్వంబు

---

302. 1. గైకొని - ఉ. ఒ ల. వ వీ. శ. ష. స; గనుగొని - ఈ. ఊ. ఐ. ఖ. గ. వ.
2. నియమంబులొండు - అ. ఈ; నియమములతోడి, నియమముల తొట్రు - అని పాఠములు.

303. 1 యెటింగించి - ఆ. 2, లు వివరింప - ఆ.

304. 1. రెండేండ్లకు - ఓ. వ; రెండేండ్లను - వ.

305. 1. దెయ్యది - ఉ. ఊ. ఓ. ఔ. క. చ. ల. 2. కృతంబైన - పెక్కుప్రతులు; వ్యతం బైన - ఆ. ఓ. శి. వ్యాసంగంబు - అ. ఈ. ష. 4. గావించికొని, గావించుకొని - అని పాఠములు. 5. మునీంద్ర నిర్దిష్ట నిర్మలధ్యాన - పెక్కుప్రతులు. 6. గాలాంతర అ. ఇ. ఈ. 7. దెలివి - కొన్నిప్రతులు. 8. కొంత - ఏ. ఓ.

నొంది వైశ్య [9]రాజన్య విప్రకులంబులం దత్తద్విధసంపత్సమృద్ధంబులుఁ
బ్రబుద్ధంబులు నగు వంశంబులం గ్రమంబున జన్మించి.

306. క. అద్యైకకర్మంబుల దెస
నెయ్యం [1]బెసలారఁ గలిగి [2]నియమనిరూఢుం
డియ్యన యన సుకృతంబుల
నయ్యెడు సౌఖ్యంబు నిహమునందుఁ బరమునన్.

307. తే. [1]అనుభవించుచు గమనంబు [2]నాగమనము
[3]నాచరించుచు బ్రహ్మసభాంత మైన
పుణ్యలోకనికాయంబుఁ బొంది యెల్ల
నెటోఁగి యూహించి యి ట్లని యెదఁ దలంచు.

308. క. ఇవి యెల్ల నశాశ్వతములు
భవమరణాకలితములును బటుసంసారో
ద్భవదుఃఖ యు క్తములు సుఖ
లవయుతములు వీనియందు [1]లౌల్యం బేలా.

309. వ. అని తలంచి యపునర్భవకారియు [1]ననధికంబును నచలంబును నగుధర్మంబు
గోరుచుండు నకృతకర్మఫలంబు నొందను గృతకర్మఫలంబు [2]దొఅంగను
నెవ్వరికి వశంబు గామి ధ్రువం బగుటఁజేసి కృతకర్మవిశేషంబున నతండు
వాసవాది వరిష్ఠసహావాసంబున వర్తించి.

310. తే. పుణ్యఫల[1]కాలమున యంతమున నితాంత
సంప్రబుద్ధ జనంబు వంశమునఁబుట్టి
బ్రహ్మ[2]సంస్కారములనెల్లఁ బడసి యతిథి
దేవపితృ[3]కోటులకుఁ బరితృప్తి సేసి.

---

9. రాజవిప్ర - అ. ఈ

306. 1. బలరార - వ. నూ. 2. నీతినిరూఢుం, నీతినిరూఢిం, నిరతినిరూఢుం - అని పాఠములు; నిత్యవిధిజ్ఞు - అ. న; నీతివిధిజ్ఞు-అ. వ.

307. 1. అనుచుఁ బలుకుచు - అ. ఈ. 2. లాగమ - ఏ. క. 3. లాచరించుచు - ఏ క.

308. 1. లౌల్యము లే లా - ఎ. ఐ. ఔ. క. ఖ.

309. 1. నదీనదంబు, నధీనంబును - అని పాఠములు. 2. దొలంగను - అ. ఈ. వ.

310 1. గౌరవమునంతమున, గారవమునంతమున - అనిపాఠములు. 2. సంస్కారయోగము బడసి-ఉ, ఊ ల, 3. కోట్లకును - కొన్ని ప్రతులు,

311. తే. భార్య పుత్త్రా లాదిగఁ గల పాశసంచ
యంబు నిరసించి యతిధర్మ మాచరించి
యిలు వెడలి గురుశుశ్రూష నలఘుసాంఖ్య
యోగశాస్త్రరహస్యైక యోగ మొంది.

312. సీ. పుణ్యంబులై న యరణ్యంబులను శూన్య
గృహముల దేవతాగృహములందు
[1]గుహలను నిలుచుచుఁ గుడుపు బిక్ష [2]నొనర్చి
యొక[3]చోటమరుగక యొల్లమియును
వలపును [4]నెడలి నిర్ద్వంద్వత వాటించి
మమత యహంకృతి మాని నిత్య
తృప్తాత్ముఁడును జనాధీనత్వరహితుండు
నై గమ్యదిశ యొక్కఁ డనఁగ లేక
ఆ. మెలఁగుచుండి పక్వఫలము [5]దొడిమఁ బాయు
పగిది గుణచయంబుఁ బాసి యక్ష
యంబు నచలమును నిరామయంబును నగు
పదముఁ [6]జెందు శుద్ధభావ మెసఁగ.

313. వ. అని చెప్పి.

314. క. భిక్షుకుఁ డిమ్మెయి [1]నీడముఁ
బఱి [2]విడుచునట్లు మాయఁ[3]బాసి యభేద్యం
బగుర [4]మనుత త్త్వంబును
సాక్షాత్కృతిఁ [5]గూర్చి నిలుచు శాశ్వతపదవిన్.

315. వ. అమ్మహానుభావుండు సంసారసాగరంబు గడచుటయు కా దాశ్రితులనుం గడపం జాలి యుండు.

---

312. 1. గుహలలోనిల్చుచు - ఆ; 2.యొనర్చి, మొనర్చి-అని పాఠములు. 3. చోటుమరుగక, చోటనరుగక - అని పాఠములు 4. నెడల - కొన్నిప్రతులు. 5. దోడను - అ. ఈ; తొడిమె - ఐ. ఖ. 6. నొందు - ఉ. ఊ. ఓ.

314. 1. సతిసుతపక్షములన్‌విడచి - ఆ. 2. విడిచినట్లు - అ. ఈ. ఐ. ఒ. క; విడుచుమాడ్కి - వ. 3. బాచి - ఉ. ఐ. క, 4. మమ్మత త్త్వంబున-ఉ. ఊ. ఓ. చ; మగుత త్త్వంబు న - ఐ. 5. గూర్చు - ఏ. ఒ.

316. ఉ. కావున భీతుఁ డైంది ప్రియ[1]కారిత శూద్రుఁడు [2]గొల్చునేని సం
భావితుఁ డైన యాతనికృపారసశీమాని తదీయ సంగవి
ద్రావితకల్మషుం డయి చిర[4]క్రమవృత్తిత [5]నూయి గ్రొచ్చి నీర్
వావిరి గన్నయట్టులు శివం బగుతత్త్వము గాంచు నెమ్మెయిన్.

317. తే. అఖిలజనులకుఁ బరమపదాభిలాష
వృత్తి సామాన్య [1]యది యొండువెంట శూద్ర
జనములకు నెట్లు వొరలిన సఫల గాదు
[2]దాని భిక్షుకసేవ [3]సత్ఫలతఁ గూర్చు.

—: పరాశరముని ప్రణీతధర్మవిశేషంబు భీష్ముండు ధర్మజునకుం జెప్పుట :—

సం. 13-153-1 (కుంభ)

318. తే. వర్ణముల కెల్ల నింద్రియవ్యాప్తినిగ్ర
హంబు వలయు [1]నియ్యది గన్నయంతఁ దృప్తిఁ
[2]బొందు [3]యెం డాసపడ కున్న నొందు సాధు
జనులు [4]వెదుకు ననామయ[5]సత్పదంబు.

319. తే. పరమమైన యీధర్మంబు వట్టి పాప
మోను లగుకామినులు వైశ్యులును శూద్రు
లును సుగతి గాంతు రనిన సజ్జన[1]తఁ బరగు
బ్రాహ్మణులకు రాజులకును బ్రాఁతె సుగతి.

---

316. 1. కాంక్షను - ఎ. క. 2. గొల్చెనేని - ఆ. ఎ. ఓ. ఓ. క. జ. వ. 3. మూఁది, మూని మాన-అని పాఠములు. 4. క్రమవృత్తత - ఆ. ఎ. వా. కొన్నిప్రతులు; శ్రమవృత్తిత - శ. ష. శ్రమవృత్తినగ్రహించివిద్యా విదుగన్న. శినంబగు శ; (ఈపాఠమునయతి భంగము) 5. నూతిద్రవ్వి - అ. ఈ; నుయ్యిగొచ్చి - ఉ. ఊ. ఎ. ఓ. క; నూయి ద్రచ్చి-ష; నూయిగొల్చి - ఖ. చ.

317. 1. మది - కొన్నిప్రతులు. 2. పరమ -ఒ 3. తద్ధనత, తత్పరత, తత్త్వముల, తత్ఫలత -అని పాఠములు.

318. 1. నెయ్యిడి - పెక్కుప్రతులు. 2. బొంది - పెక్కుప్రతులు. 3. యెందాస - ఈ. ఔ; యందాస - ల. 4. గోరుననామయ - ఆ.ఐ.ఔ.ఖ. 5. నత్పథంబు - కొన్నిప్రతులు.

319. 1. నుతులగు -అ. ఈ.

320. వ. అని చెప్పి వెండియు.

321. సీ. బోధమఱీణపాపునకుఁ గల్గదు [1]సద్గు
రుండు సెప్పంగ [2]సంశ్రుతము లైన
పనులఁ బాపంబులు వాసిన నిర్మల
జ్ఞానోదయం బగు దాన గర్వ
ముదయింప వచ్చిన నుడుపంగ వలయు గ
ర్వంబున గురుసమారాధనంబు
వడలిన నాబోధవైభవ మెడలిన
యంతటఁ బోక కీ డావసాల్లుఁ
ఆ. బరమబోధమునకు ఫల ముపశాంతిగా
నెఱిఁగి యెంతబోధ మెక్కు డయ్యె
నంతశాంతుఁ డగుచు ననవరతంబును
గురునిఁ గొలిచి [3]మేలు పురుషుఁ డొందు.

322. సీ. రఱించునది యుదరంబు శిశ్నము ధృతిఁ
బాణి పాదములు ధృక్పాటవములు
వినుఁ డింద్రియంబుల మనమును మనము[1]న
బుద్ధి నిశ్చలనఁ బ్రబోధవికచ
హృదయస్థుఁడై ధూమ [2]మెసలిన శిఖివోలె
[3]వెలుఁగు దేవునిఁ జూచు వెరవు గలుగు
యుక్తుండు గా కేల యొదవు మహోగ్రుఁ
గనుట [4]యుక్తాత్ముండు గనును [5]భక్తి
తే. నట్టిభంగికిఁ [6]జాలినయట్టిఁ డైన
విశ్రుతి షోడశకంబును బ్రకృతిసప్త

---

321. 1. సద్గురుండూఁదిచెప్పంగ శ్రుతము - ఉ. ఊ. వ; సద్గురు డుపదేశింవగ శ్రుతము-ల. 2. విశ్రుత, సుశ్రుత - అని పాఠములు. 3. మేలు - వెక్కు-ప్రతులు.

322. 1. సద్బుద్ధి - కొన్ని-ప్రతులు. 2. మెగసిన - శ 3. మెలగు - ఆ. గమనిక - ఈపాఠమునమెలఁగు - వెరవు అనుచోట-రకు యతి చెల్లింపబడినది. 4. యేకాంతుండు-ఆ. ఐ. ఔ; యేకాత్ముఁడు ఖ; యు క్తాత్ముఁడగును సుభక్తి - అ. ఈ. 5. సుభక్తి - వెక్కు-ప్రతులు 6. జాలనియెట్టిదైన - వెక్కు-ప్రతులు; జాలనియట్టిదేని - ఐ. వ

కంబు మూలప్రకృతిఁ జిత్తకలన నరయ
వికృతియును బ్రకృతియుఁ గాని విభునిఁ గాంచు.

323. క. ఇది సాంఖ్యానము దీనిని
మది కలవడఁ జేసికొనుచు మఱవక గురుని
ర్మ్మదుఁడై కొలువఁగ గేవల
పదము నతనికరుణఁ బెంపు ప్రకటము సేయున్.

324. తే. భిక్షు భావంబుఁ బొంది యీశిక్ష యూఁది
మెలఁగు నహ్నత బ్రహ్మర్షికులకుఁ గలదు
శూద్రునకు భిక్షుసంసర్గసులభ మమల
పదము వానికి భిక్షుతఁ బరఁగఁ జనదు.

325. క. పరమజ్ఞానుల [1]యొద్దను
బరగిన నజ్ఞుఁడును బోధభరితుఁ డగునిరం
తర మేరు సమీపస్థితి
హిరణ్యరుచిఁ [2]గాక మెసక మెసఁగిన[3]పగిదిన్.

326. క. గురుశుశ్రూషామహిమం
గరుణఁ జతుర్వర్ణహితముగా నిమ్మాడ్కిం
బరివర్ణితంబు సేసెం
బరాశరమునీశ్వరుండు పౌరవముఖ్యా.

327. వ. అని సకలధర్మోపదేశధుర్యుండైన భీష్ముండు పరాశరమునివర్య వాక్య సంచయంబు నెప్పినం బరితుష్టుం డయి పరమవినయంబునం బాండవాగ్రజుం డక్కురుకులాగ్రగణ్యుతో నరులు సురలకు వంద్య లగువారును గల రని విందు వారల వర్తనం బెట్టి దెఱింగింపు మనిన నతం డతని కిట్లనియె.

328. సీ. ఇట్లు మాతలి యమరేంద్రుని నడిగిన
ధర్మార్థకామముల్ ధర్మ[1]చరిత

---

325. 1. యందుంబరఁగిన, యొద్దంబరఁగిన - అనిపాఠములు. 2. గాంచియెనక - ఆ.
3. భంగిన్ - కొన్నిప్రతులు.

328. 1. ముఖ్య; వృత్తి - అనిపాఠములు.

వ ర్తనఁ జెల్లించువారు వామాక్షులు
గోరఁగాఁ దగు రూపగుణసమృద్ధి
గలిగియుఁ వర్జితకాము లయ్యెడువారు
విద్యాధనైశ్వర్యవిషయ[2]గర్వ
విరహితు లగువారు విజితేంద్రియులు నిజ
దారతృప్తులుఁ దపోధనము గాఢ
తే. తత్పరతఁ గూర్చు ఘనులు సత్యవ్రతులును
బరమశౌచులు బహుకార్యపరత లేని
గూఢధర్ములు సన్న్యాసకోవిదులును
దనకు నభివంద్య లగుట యతండు సెప్పె.

329. వ. అనిన విని ధర్మతనయుండు తటాకనిర్మాణరూపం బగు ధర్మంబు విశేషంబు
విన వలతుం జెప్పవే యనుటయు ననిమిషనదీనందనుం డాదరభరితుండై.

-: భీష్ముఁడు ధర్మజునకుఁ దటాకనిర్మాణ ఫలవిశేషంబు సెప్పుట :-

సం. 13-92-1

330. సీ. దేవ తిర్యఙ్నరస్థావరాశ్రయము త
టాకంబు వినుమట్లుఁ గాక యందు
గోకులంబులు నీరు గొని [1]దానికర్త కు
లము నెల్లఁ బుణ్యలోకమున కనుచు
నీలోకమున శ్రీయు నెక్కుడు కీర్తియు
నతనికిఁ జేయు వర్షాగమమున
సీతున వేసవిఁ జెలువులో నీరున్న
నగ్ని[2]హోత్రాదిమయజ్ఞాజ
ఆ. వేయఫలము లోలి నాయన కగుఁ గట్టఁ
దగినతరువు లిడిన సుగతి గలుగు
నిహసుఖంబుఁ బొందు విహగాది బహుభూత
వాససౌఖ్య మతఁడు నేసెఁ గావ.

---

2. వర్గ - ఉ

330. 1. దానికంతకులము - స 2. త్రాదిక - ఆ. ఊ. ఐ. ఓ చ.

331. క. సలిలాశయములు చేసిన
నలఘుప్రియ [1]మందుఁ బితృచయము లూర్ధ్వగతుల్
గలుఁగును దానం దమ కను
తలఁపున నది గోరుచుండు ధర్మ్మతనూజా.

332. తే. ఛాయ నతిథివర్గంబుఁ బుష్పముల సురగ
ణంబుఁ [1]బండులఁ బితృనివహంబుఁ బ్రమద
మందఁ జేయు వృక్షంబు ల ట్లగుట వృక్ష
రోపణక్రియ మేటి ధర్మ్మవు కుమార.

333. క. అనిన విని ప్రీతుఁడై య
జ్జనవిభుఁడు గృహస్థధర్మ్మ సాకల్యజ్ఞా
ననిరూఢి నాదుచి త్తం
బున నొలయింపు భవదీయ పుణ్యఫణితులన్.

334. క. అనవుడుఁ డాత యలరి య
మ్మనుమనితో నిట్టు లనియె మహిమయును విష్ణం
డును జేసిన సంవాదము
విను మది నీ కోర్కిఁ దీర్చు విశ్రుతకీర్తి.

335. తే. నన్ను నీ వడిగినయట్లు వెన్నుఁ డర్థి
బుజ్జవంబులు మున్నుగ భూమిదేవి
నడిగె దానికిఁ బ్రియ మంది యమ్మహీను
భావ యిట్లని[1]చెప్పెఁ దద్భావ మలర.

336. క. దేవా హుతవహాపరిచ
ర్యావిధి యొనరించి బలిసమాచరణము భ

---

331. 1. మొందు -అ. ఈ; బంధు - ఉ. ఔ.

332. 1. బండ్లను - కొన్నిప్రతులు.

335. 1 పలికె - ఉ. ఊ.

క్ర్యావేళంబునఁ జేయఁగ
దై వతసంఘంబు [1]సమ్మదంబునఁ దేలున్.

337. తే. అన్నమున దుగ్ధమునఁ బండ్లనై న మూల
కోటినై నను [1]దనుపారు నీటనై న
నిత్యమును జేయునది పితృకృత్య మోపి
వై శ్వదేవ మవశ్యనిర్వాహ్య మనఘ.

338. క. ఆచేత పిదప దానం
బాచరణీయంబు శక్తి కనుగుణముగ భి
క్షాచర్య సేయు విప్రుల
వేచి యిడఁగ వలయు [1]నెవుడు వేగమ భిక్షుల్.

339. తే. అప్పటికి వారు లేకున్న [1]నగ్ర మగ్ని
ముఖమునందై న నిదునది [2]సఖుల బంధు
[3]జనుల నతిథుల గురుల భోజనవిధాన
తృప్తులుగఁ జేసి బలివిధిఁ దీర్పవలయు.

340. వ. బలు లు[1]భయప్రకారంబులు వానియందు ధర్మ్మధర్మ్మౌషధి వనరభోజనాది విషయం బై న శ్రౌతబలి యేను మున్ను నిర్దేశించిన యది యిప్పుడు చెప్పిన యది పశుపక్షిచండాల ప్రభృతిగోచరం బగు స్మార్తబలి యని నిర్దేశించి వెండియు.

341. ఆ. విను గృహస్థధర్మ్ము[1]విధ మిది యీభంగి
నడపి పిదప భోజనంబు సేయ
వలయు విప్రుఁ డట్టివాఁ డొందు నివాపర
సౌఖ్యసంపదలఁ బ్రబళ స్తచరిత.

---

336. 1. సమ్ముదంబున - ఆ.
337. 1. దనివార - అ. ఈ; దనుపార - ఒ. ఖ.
338. 1. నవుడు - కొన్నిప్రతులు.
339. 1. నన్నమగ్ని - న. కొన్నిప్రతులు. 2. యఖిల- ఓ. 3. జనులు-డొ వా.వి. ష;జనుల-పెక్కుప్రతులు.
340. 1. బహు - ఎ క.
341. 1. విధీయిది - కొన్నిప్రతులు.

342. క. అని చెప్పినఁ గృష్ణుఁడు నె
మ్మన మలర గృహస్థవిధిసమాచరణము ని
ష్ఠ నడపెఁ గర్మశ్రద్ధా
ఘన నీవును [1]నట్లనడపు గార్హస్థ్యంబున్.

343. క. అది దురితనిరాసము న
భ్యుద[1]యానందంబుఁ జేయుఁ బుణ్యయశస్సం
పద నిచ్చు నూర్ధ్వలోక
ప్రదమగు [2]దాని గొనియాఁడు భరత[3]వరేణ్యా.

344. వ. అని యిట్లు భీష్ముండు భీమాగ్రజునకుఁ గృహస్థధర్మప్రకారం బెఱింగించె [1]నని చెప్పుటయు నపాఖ్యానవకులోత్తముల సంప్రశ్నోత్తరంబులు మఱి యెత్తెఱంగునం జెల్లెం జెప్పవే [2]యనుటయు.

345. చ. అపగత కామరోషహృద[1]యాంతరఖేలన[2]కల్య నిర్జపా
జప మహితవ్రతైక [3]పర[4]సంగ ధురాధికలౌల్య చంద్రమ
స్తపనమయూఖ కౌస్తుభనితాంతరుచిస్ఫురితాస్థిదామదీ
ప్తిపటలచారువక్ష మునిధీస్ఫుటభావిత దేవసేవితా.

346. క. సత్త్వాధిష్ఠాన కృతశు
భ త్త్వప్రకటాభిధాన భక్తాధీనా
[1]త త్త్వం పదార్థరూపా
[2]త త్త్వసదనదీప ధూతదై త్యాటోపా.

---

342. 1. నడపునెమ్మిగార్హ్య - ఙ.

343. 1. యాకరమందఁజేయు - అ. ఈ; యానయనంబుఁజేయు - ఉ. ఊ. ఏ. శ. ష; యానందములుచేయు - ఐ. ఖ. 2. కొనియాడుదాని - ఎ. క. శ్రీవరా - ఎ.

344. 1. నని జనమేజయునకు వైశంపాయనుండు చెప్పిన నప్పారవ - వీ. శ. ష. 2. యని యడుగుటయు - పెక్కుప్రతులు.

345. 1. యాంతక - గ. 2. నిర్భరార్జవా, నిర్భరాజ్యతా-అనిపాఠములు; కల్యనిర్భరా-ఆ. వీ. ష. 3. విధి - ష; వర - ఎ; 4. సంగమరాజిత-ఆ. ఈ; సంగదురాధిక - బ; సంగమరాధిక-ఇ. ఉ. ఏ. శ. ష.

346. 1. తత్వపదార్థనిరూపా - ఆ. ఇ. ఎ. ఐ. ష. 2. తత్త్వావనదీన - ఎ. ఓ.

847. మాలిని. జగదవనవినోదా [1]సత్యజాతప్రమోదా
సగుణ[2]విగుణభంగీ సంయ[3]మారామ[4]సంగీ
విగతవికృతమూర్తి విశ్వ[5]భూతప్రవర్తి
సుగమ[6]గహనభూమా సోమ[7]పించాభి[8]రామా.

గద్యము :- ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతంబైన శ్రీమహాభారతంబున నానుశాసనిక పర్వంబునందుఁ దృతీయాశ్వాసము.

---

847. 1. నిత్య - ఆ. ఏ. గ. ష. 2. విమల - చ. 3. మారాధ - చ. 4. భంగీ-ఏ. ఐ. ఔ. ఖ. గ. 5. రూప - ఇ; లోక - శ. ష. స. 6. నిగమ - ఆ; గహన- ఒ. 7. బంధా భిరామా-చ. 8. దామా; - జ; ధామా - ఓ

భీర

శ్రీ మదాంధ్ర మహాభారతము

ఆనుశాసనిక పర్వము - చతుర్థాశ్వాసము

—o—o—

1. క. శ్రీపరమ [1]మహిమ నిశ్చల
తాపాదన కేళికౌతుకాతిశయ మనో
వ్యాపార నిరూఢస్తు
త్యాపాంగ విలాస[2]లలిత హరిహరనాథా.

-: ధూపదీపనై వేద్యాంబుల ఫలవిశేషము భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట :-

నం. 13-155-1 (కుంభ)

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

3. తే. అట్లు గృహమేధిధర్మ్మతత్త్వావగమము
దనకుఁ గలుగంగఁ జేసినతాత కెఱఁగి
మనుమఁ డూర్జితభక్తియు వినయగౌర
వంబు సమధికతావైభవంబుఁ బొంద.

4. వ. మహాత్మా సుమనోధూపదీపనైవేద్యంబు లుత్తమంబు లగుపూజాసాధనంబు లని వానిం గొని దేవతలం బూజింతురు తద్విశేషం బెఱింగింపవే యని యడుగుటయు నతం డాదరభరితుం డయి దీని శుక్రుండు బలిదానవేంద్రునకు బలి మనువునకు మనువు [1]సువర్ణం డనుతపోధనునకు సువర్ణుండు నారదునకుం జెప్పి రప్పరమమునినాకుం జెప్పె నత్తెఱంగు సెప్పెద వాకర్ణింపు మని పలికి యప్పుడనిఁజేని కిట్లనియె.

---

1. 1. మహిత - కొన్నిప్రతులు. 2 లసిత - కొన్నిప్రతులు

5. సీ. ఓషధు లమృత మయ్యు త్తమవస్తుసం
తతిలోనఁ బుష్పవంతములు మేలు
పుష్పముల్ గొని సురపూజ లొనర్చిన
మానవులకు మంచిమనసు గలుగు
నట్లు గావున సుమనోభిధానము పుష్ప
ముల కయ్యెఁ దద్ద్రవ్యపూజ లిచ్చు
నరులకోర్కులు సుమనస్కతఁ దీర్చుట
నమరులు సుమనస్కు లనఁగఁ జనిరి

ఆ. కంపురూపుఁ దెలుపుఁ గలిగి యకంటక
భూరుహోదులందుఁ బుట్టినట్టి
పుష్పములఁ బ్రియంబుఁ బొంది కైకొండ్రు ని
ర్జరులు పూజనములఁ గురువరేణ్య.

6. క. నలినంబులు [1]జాజులునుం
దులసీదళములుఁ బ్రభూతతోషము గీర్వా
ణులకుం జేయును యజ్ఞా
దులకు జలోద్భవము లెల్ల ద్రుష్టి యొనర్చున్.

7. క అరుణంబులును సకంటక
తరుభవములుఁ గటుకగంధధామములు నొన
ర్తురు శాత్రవాభిచారిక
కరణమున నధర్వమాంత్రికతఁ గుసుమంబుల్.

8. తే. భూతరక్షోగణములకు భూపవర్య
తీక్ష్ణగంధపుష్పంబులు తృప్తిఁ జేయు
[1]నలుపుఁ దెలుపుఁ గలిగి పరిమళకాంతి
భరితములు నగుపువ్వులు నరుల మెచ్చు.

9. క. విను దేవాలయమునఁ బితృ
వసమునఁ బుట్టుకుసుమములు వలదు వివాహం

---

6. 1. జాదులు - కొన్ని ప్రతులు.

8. 1. నలపదీపువంచి పరిమళ - అ. ఇ. న. సూ. కొన్నిప్రతులు.

బునకును శాంతికపౌష్టిక
వనితాజనరంజనాదివ్రతనములకున్.

10. తే. కుసుమములగంధమున దేవకోటి వాని
దర్శంబున యక్షులు దదుపభోగ
మున భుజంగప్రతాన మీమూఁడుదెఱఁగు
లను మనుష్యులు ప్రియ మందు టనఘ కలుగు.

11. క. దేవత లర్హాకుసుమపూ
జావిధిఁ బ్రియమంది యపుడ జనుల[1]యెడల సం
భావించి వారికోర్కులు
గావింతురు సఫలములగఁ గౌరవనాథా.

12. తే. సల్లకీజాతనిర్యాస మెల్లదేవ
తలకు మే లంతకంటె గుగ్గిలము లెస్స
[1]యగలు గంధర్వయక్షోరగాదులకుఁ బ్రి
యంబు ధూపదానమునెడ నధిపవర్య.

13. వ. ధూపదానంబులయందు నధికతరంబు కర్పూరధూపం బని చెప్పి మటీయును.

14. క. సమధురము గటువును దీ
ష్ణము నగుగంధములధూపకలన వరుస హ్యా
ద్యములు సురయక్షరక్ష
స్సమితులకును దత్ప్రకారజాతులకు నృపా.

15. తే. తగినయట్టి ధూపము దేవతలకు నిచ్చి
పరమపుష్టియు నాయువుఁ బడయుఁ గర్త
యక్షగంధర్వపన్నగరాక్షసులును
ధూపమున మెచ్చి కోర్కు లిత్తురు [1]కుమార.

16. క. మలయజము నగలు మటీయుం
గలుగు సురభివస్తువులు నికామప్రియదం

---

11. 1. నుదగసంభా - శ. ష. కొన్నిప్రతులు.
12. 1. యగరుగంధర్వ - శ. ష. కొన్నిప్రతులు.
15. 1. నృపాల - కొన్నిప్రతులు.

జాతు లెల్ల దీపసన్నిధి నడఁగు న
ట్లగుట దీపదాన మధిక ఫలము.

18. క. ఆలోకదాన మన భూ
పాల పరఁగు దీప మిగి భావము సద్ధ
ర్మాలోకనశీలం బగు
నాలెస్స యొనర్చినట్టియతనికి నధిపా.

19. తే. ఘృతము సోమి వ_ర్తి నిక్షిప్తయగుట
దగ సమర్పించి పెంచుట ధరణినాథ
కానియవి దీపదానవిధానమునఁ బ్ర
కాశవస్తువు దృఢదీ_ప్తికముగ వలయు.

20. వ. అని వెండియు

21. క. ఒరు లిచ్చిన దీపం బప
హరించి తత్పాతకమున నంధుం డగు భూ
వర [1]రథ్యాసభగుడిపై
గిరి దీపం బిడి విభూతికిం బాత్ర మగున్.

22. తే. ఆలనేయి ముఖ్యము మహిషాదిమేష
జనితఘృతములుఁ దై లంబు మనుజనాథ
మధ్యమము లగు మేదోస్థిమాంసరసము
లరయ నింద్యముల్ దీపసమర్పణమున.

---

16. 1. వాహ్యాళిక - జ

17. 1. తార్చనపుడుదాకినీభూత - ష; తార్చనపుదుభాకినీభూత–న. (?) 2. దానవ - కొన్ని ప్రతులు

21. 1. నభగుడిపైలోపలగిరి - శ ష స

23. క. ద్యోతిస్నాలోక్యకులో
ద్యోతనమహిత ప్రకాశయోగంబులు పు
త్తా) తెచ్చు దీపదానము
దాత కొసఁగు నమరపూజిత[1]సుఖత్వంబున్.

24. క. దేవతలకు నగ్రపుసం
భావన నుపహార మిచ్చి పదపడి కుడువం
గా వలయు నట్టు సేయని
ధీవిరహితుఁ డసుర యగుట దెల్లం బధిపా.

25. వ. కావున.

26. క. తనయింటఁ గలుగునన్నము
మును దేవతలకు నివేద్యముగఁ జేసి ప్రణా
మనియమసహితసమర్పణ
మునఁ గృతకృత్యుఁడుగ వలయుఁ బురుషుం డనఘా.

27. వ. పూజకుండు భక్తిసంపన్నుం డయి యొనర్చిన.

28. క. తిలపిష్టము దధిదుగ్ధం
బులు మఱియును ధూపములును బుణ్యపరిమళం
బులు నగుపదార్థములు విబు
ధులకుం బ్రియ మొసఁగు బలివిధులఁ గురుముఖ్యా.

29. క. ఉపహార[1]సమర్చకుఁడగు
సుపురుషు గృహాదైవతములు శుభములఁ గూర్చుఁ
నృపవర తత్కర్మరహితుఁ
గృపలేక నితాంతవిఫలకృత్యం బేయున్.

30. ఆ. రక్తమాంససహితభక్తపిండముల ను
ల్లసితలోహితాక్తలాజములను
సురను బలి యొనర్ప నురగయక్షాసుర
ప్రముఖభూతములు శుభంబు లొసఁగు.

---

23. 1. శుచిత్వంబునన్ - శ. ష. పెక్కుప్రతులు.

29. 1. మర్చకుడగు - కొన్నిప్రతులు.

81. క. సౌమ్యాసౌమ్యబలుఁబు వినుసౌమ్యాసౌమ్యప్రకారజనకకృత్యంబుల్
సౌమ్యనృపో త్తమ యయ్యెయ
కామ్యముఁ ద త్తత్పూజ్యకరణిం జేయున్.

82. క. అగ్రపదాయి వర్ణ సమగ్రుఁడు బలయుతుఁడు బుద్ధిమంతుడు లోకా
నుగ్రహపాత్రము శాత్రవ
నిగ్రహశక్తుండుఁ ద త్త్వనిష్ఠుండు నగున్.

83. వ. అనిన విని యజాతశత్రుండు గంగాపుత్త్రితో సుమనోధూపదీపబలిప్రదా నంబులఫలవిశేషంబు లింకను విన వలతుం జెప్పవే యనుటయు నప్పురుష వరుం డాకురువంశవరున కిట్లను నహుషు వృత్తాంతంబున నది విస్పష్టం బగు వినుము చెప్పెద.

-: భీష్ముఁడు ధర్మజునకు నహుషుని ధూపదీపదానవిశేషంబు చెప్పుట :-

సం. 13_156-1 (కుంభ)

84. సీ. నహుషుఁడు భూపాలనము సేయుచుండి రా
జసమించుకయు లేక స త్త్వనిష్ఠఁ
బుష్పంబులను ధూపముల దీపముల నివే
ద్యంబుల నమరుల కర్చ లిచ్చుఁ
బితృసంతతికి [1]దీనఁ బ్రీతి యొనర్చు రా
ఋషయఋభూతభుజంగమాది
తర్పణంబులు నర్హతానిగూఢములుగా
నివి గొని యొనరించు నిట్లు నిత్య
తే. నిరతిఁ జెల్లించి తత్ఫలపరిణతి ప్ర
దీప్తతేజోవిశేషసంప్రాప్తదేవ
రాజ్యుఁడై సురమునిగణపూజ్యభావ
మహిమఁ బొందియు దీనిఁ దా మఱవఁ డధిప

85. క. సురలఁ బితృదేవతలఁ ద
త్పరతను ము న్నెట్టులట్ల పన్నుగ సమ్య

---

84. 1. వినుబీతి - కొన్నిపతులు.

కల్పితృప్రులఁ గాఁ జేయుం
బరమకుసుమ ధూపదీప బలిదానములన్.

86. తే. దానఁ జేసి తదీయమహానుభావ
మంతకంతకు నగ్గల మగుట కతనఁ
దగిదె ముని[1]వరవాహనత్వంబు నమ్మ
హోద్యుతికి వేయు నేల [2]యవద్యరహిత.

87. క. విను [1]మనుజేంద్రుల కెవ్వరి
కిని లేని విశేష మతనికిం గలుగుట గ
ర్వనిరూఢి నొంది దుర్వా
ర్తనపరుఁడై యాతఁ డజగరత్వముఁ బొందెన్.

88. వ. అట్టియెడఁ బూర్వంబునం జేసిన పుష్పాదిదాన పుణ్యవిశేషంబుల మహానుభావంబు వలన నవ్వసుమతీశ్వరు శపించిన మునీశ్వరుండు సదయుండయి శాప మోక్షంబు నిర్దేశించెఁ దత్ఫల విశేషంబునన యశేషదోష నిరసననిపుణుండవగు నీవప్పుణ్యానుష్ఠానంబున కొదవి తని చెప్పి వెండియు.

89. తే. పాండవాగ్రజ నహుషుండు బ్రహ్మశాప
వాత్మ[1]గృహమున కరిగినయట్ల యరిగె
నట్టిపెంపును జనవిభుం డవ్విశిష్ట
దానఫలమునఁ జూవె పొందంగఁ[2] బడసె.

40. క. అని పలికి భీష్మ్ఁ డిట్లను
విను మెందును దీపదానవిధి మే లనిశం
బును జేయ నూర్ధ్వలోకం
బును గర్తకుఁ బరమదివ్యబోధము నిచ్చున్.

41. క. ఎన్ని [1]నిమిషములు దై వత
సన్నిధి వెలుఁగంగఁ జేయు జనుఁడు ప్రదీపం

---

86. 1. వాహ.ోల్లనత్వంబు - ఉ. ఐ. ఖ. 2. యవంధ్యచరిత - ఐ. ఒ. ఓ.ఔ. కొన్నిప్రతులు
87. 1. మమరేంద్రుల - వెక్క్-ప్రతులు.
89. 1. పురమున - ఊ. చ. 2. గఁగాంచె - వీ. శ. ష. స.
41. 1. నిమిషములు - వీ. వా. (1965) శ. ష; నిముషములు - వెక్క్-ప్రతులు.

బన్నిసురవత్సరములు సు
ఖోన్నతి సన్నుతుల నాతఁ డొప్పు దివమునన్.

42. క. అనిన విని ధర్మజుఁడు శం
తను తనయునితోడ విప్రధనము నపహారిం
చిన యాతఁ డేగతిఁ జను
ననుటయు నతఁ డిట్టు లనియె నన్నరపతికిన్.

43. క. దురితము లనేకములు గల
వరయఁగ లోకమున వానియన్నిటికంటెన్
ధరణిసురధనము పాపపుఁ
దెరువునఁ గొనుటధిక మంధ్రు ధీరవిచారా.

44. క. భూసురధనాపహరణము
చేసినఁ గులనాశమగుట సిద్ధము దానం
జేసి యగును జండాల
[1]త్వాసంగము నపరభవము నందు నరేంద్రా.

45. వ. ఒక్కయితివోసంబు సెప్పెద నాకర్ణింపుము.

46. ఆ. ఉత్తర్బంధుఁ డనఁగఁ గల డొక్కనరపతి
యతఁడు మాలవాని నధికదుఃఖ
భాగిఁ గాంచె గాలిఁ బఱచువిప్రక్షేత్ర
తలము రేణువునకుఁ [1]దలఁగి చనఁగ.

47. క. కని యీధూళికిఁ గడు [1]రో
సినకారణ మేమి యనుఁడుఁ జెప్పె నతని కి
ట్లని యమ్మాలఁడు దొలు[2]బా
మున నే నొక విప్రకొడుక మునులు నుతింపన్.

48. ఆ. పరమనిష్ఠతోడ బ్రహ్మచర్యవ్రత
మాచరింతు భిక్షితాన్న మొక్క

---

44. 1. త్వాసంగతియపర - వీ. శ. ష.
46. 1. దొలగి - అ. ఈ. ఉ. ఊ. ఐ.
47. 1. వెరచినకారణమేమి - ఏ. 2. భవమున - ఏ.

నాఁడు వేడ్కఁ బుణ్యానదితీరమున భుజిం
పంగఁ దలఁచి చనఁగఁ బాప మడరి.

49, క. ధరణీదేవక్షేత్రము
పరాగపటలంబు బహుళపవనంబుగతిం
బరగి నరనాథ నా దగు
కరంబు నన్నమునఁ బట్టెఁ గడుసాంద్రముగన్.

50. క. ఆధూళితోడఁ గుడిచిన
నీదుర్జన్మంబు వచ్చె నిది యెఱిఁగెడు సం
వేదనము పూర్వపుణ్యఫ
లోదయమునఁ గలిగె నిన్న నొకకల గంటిన్.

51. వ. దానిం జెప్పెద నవధరింపుము.

52. క. ఒక విప్రవరుఁడు ననుఁ గని
యకటకటా యనుచు నిలిచి యడలకు మీదుఃఖ
కలాపమెల్ల వాయును
సకలంబును శత్రబాంధుసంవాదమునన్.

53. క. అనియె నని చెప్పి వీడ్కొని
చని మృతుఁడై తొంటి బహుళ సత్కర్మంబుల్
దను నుత్తమపదమునకుం
గొనిపోయిన నిత్యసౌఖ్యకుండై యుండెన్.

54. వ. అనిన విని యజాతశత్రుండు గంగాపుత్త్రితో నాకలోకం బేకప్రకారమనో
హారియై యుండునో బహుప్రకారప్రమోది యై వెలుంగునో యెఱింగింపవే
యనుటయు నతండు పుణ్యకర్మంబు లనేకవిధంబులు గావే కావునం దత్త
దనురూపానేకస్థానంబై నాకంబు నిశ్శ్రేయంబును నస్తోకసుఖకరంబును నై
కరం బొప్పుచుండు గౌతమశతక్రతుసంవాదం బను నితిహాసంబు వినుమది
భవదీయప్రశ్నంబునకుఁ బ్రాదేశవిశదీకరణం బగు నుత్తరం బై యుండెడు
గౌతముం డనుమహాద్విజుండు వనంబునం దపంబు సేయుచుండి శుండాల
శిశువుం దల్లి లేనిదాని నొక్కడం గని కారుణ్యంబు వొడమి పుత్త్రినిం బోలెఁ
బెనిచె నయ్యేనికకొదమ కాలక్రమంబున మేటియేనుం గయి మెలంగుచుండె

నక్కాలంబున భూపాలనంబు సేయుధృతరాష్ట్రుం డను రాజునాకారంబు దాల్చి నాకపతి యయ్యెడకు వచ్చి యవ్వారణపతిం బట్టి తనకుం గొని పోవువాఁడై దీని నా కిమ్మని యమ్మునిపతి నడుగుటయు నతండు.

55. తే. ఇధ్మములు దెచ్చి యిచ్చు నేనిచట లేని
సమయమునఁ గాఁచు నీపర్ణశాల మర్త్య
బుద్ధియుత మిది యీదంతిఁ బుత్త్రిఁబోలెఁ
బెనిచినాఁడ నీ కీఁ జాల మనుజనాథ.

-: ఇంద్రునకు మతంగమహాముని తోనైన సంవాదము :-

సం. 13_159_11 (కుంభ)

56. వ. అనుటయు నాకృత్రిమజనవిభుండు.

57. చ. మునులకు నేనుఁ గేటికి నమూల్యపుగోవులఁ బుచ్చికొమ్మ్ము వే
యనఘ పసిండి నీవలసినంతయు నిచ్చెద నన్న శైశవం
బున నిది తల్లి లేకునికిఁ బుట్టిన యక్కటికంబు పెంపునం
బెనుచుటఁ జేసి దీనిపయిఁ బ్రేమము నామదిఁ గల్గు భూవరా.

58. క. కావున నొల్లను బదివే
ల్గోవుల నిచ్చినను నిష్కకోటి యొసఁగినం
బోవయ్య యేను మొఱి యిడఁ
గా వావిరిఁ గొనఁగఁ దగునె కరిపతి నీకున్.

59. క. అని మునిపతి వలికిన న
జ్జనపతి వాహనము గాఁగ సామజముం గై
కొనఁ దగదె రాజునకు ని
ట్లనఁ దగునే నీకు విడువ హస్తిఁ బ్రియమునన్.

60. వ. అని రాజసంబు దోఁపం బలుకుటయు నప్పరమద్విజుండు పుయిలోట దక్కి యిట్లనియె.

61. తే. పుణ్య[1]కర్మ్ములు హర్షంబుఁ బొందఁ గనుట
పాపకర్మ్ములు శోకార్తిపాలు వడుట

---

61. 1. కర్మములో - ఇ. ఎ. ఓ. టీ. పొ.

యెచటఁ గల్గు నజ్ఞుసభ కేఁగుదెమ్మ్ము
దంతి నచ్చట నిచ్చెద ధరణినాథ.

82. వ. అనుటయు నతండు.

83. సీ. వినుము నా స్తికు లగు జనులుఁ బాపాత్మకు
లును గాక యేను వత్తునే మునీంద్ర
యచటికి నన్న నయ్యముఁడు పుణ్యుఁడు తదీ
యాదరం బొప్పదే యనియె విప్రుఁ
డమ్మాట కవ్విభుం [1]డప్పఁ బ్రోచునతండుఁ
దల్లికిఁ దండ్రి కత్యంతభ క్తి
గలవాఁడు నమ్మేలు గను నందు రానొల్ల
నని పల్కెఁ బల్కిన న త్తపస్వి

తే. రమ్మ మందాకినికిఁ ద త్తటమ్మ్మపొంత
హ స్తి విడిచెద ననుమాట యాడ నాతఁ
డతిథి శిష్టాన్న భోజులు నప్రతిగ్ర
హులును గం ద్రడి సరకు సేయుదునే [2]యచటు.

84. క. [1]అనినను ముని మేరువనం
బున నీ కొప్పింతు గజముఁ బోద మనుడు న
జ్జననాథవరేణ్యుం డా
తని మోమునఁ జూడ్క నిగుడ దరహాసముతోన్.

85. క. మృదువులు సత్యోపేతులు
సదయులు భూతహితులందుఁ జను జనములు నా
కది యేల వేడ్క నిదె వ
చ్చెద నొండొక మంచిచోటు సెప్పు మనవుడున్.

86. క. నారదమునినాయకుని వి
హారస్థల మైన వనమునం దిచ్చెద నీ
వారణము నచటు కిన్నర
ధీరమ్యం బప్సరోమతిప్రియ మనఘా.

---

83. 1. దవ్వ్రబ్రోచు - ఉ. 2. నేను - ఎ క.

84. 1. అనవినిముని - కొన్నిప్రతులు.

67. సీ. అనిన గౌతముపల్కు విని గీతనృత్యాది
చతురులై దేవతాసన్మనీంద్ర
హర్ష ంబు గావించునట్టివా రచ్చటి
కరుగుదు రేనొల్ల నచ్చ టనియె
నరపతి యు త్తరకురుభూము లనిమిష
కమనీయములు సర్వకామ్యవర్షి
యగు నందు వాసవుఁ డట వచ్చి కరి నొప్పఁ
గొను మని పలికె నమ్మునివరుండు

తే. గామహింసారహితులకుఁ గాక నాకుఁ
దరమె తత్ప్రదేశం బని దర్పఫణితి
నాడెఁ బతి దాని కాభూసురాగ్రగణ్యఁ
డిందుగృహమున నిత్తు ర మ్మిభము ననుడు.

68. క. దాన[1]రతులు నటులా
దాన విముఖు లందుఁ బోవుతరముజనులు నా
కానెలవు సెలవు లే దని
మానవపతి పలుక ముని సమధురవచనుఁడై .

69. వ. అన్నరనాథుతోడ.

70. సీ. రవిపాల నిచ్చెద రమ్మి కుంజరముఁ జే
కొనుటకు ననిన నజ్జనవిభుండు
నుతతపస్స్వాధ్యాయరతులకు [1]గంతవ్య
మచ్చోటు నాకేల యనుడు వరుణు
పురఁ గుంభిఁ గై కొను పొద మన్న మునిఁ జూచి
యగ్నిహోత్రము సిట్టి యజనములును
గలవా రరుగుదురు గాక యన్నెల వొల్ల
నని యాడె భూపతి యతని కాతఁ

---

73. 1. పరులు - ఆ. ఇ. ఏ. ఓ.

70. 1. గర్తవ్యమచ్చోటు - పెక్కుప్రతులు.

తే. డింభ్రుకడ మ ర్త్యకోటికి నిష్ట మచట
గౌరు నీ కిత్తు నని చెప్పె [2]శూరయాజి
[3]వేదిశతవర్ష పురుషులు వోదు రందు
దాని నేఁ గోర నని పల్కె ధరణివిభుఁడు.

71. వ. పలికిన నప్పరమతపోధనుండు.

72. క. రదిఁ గొను మచ్చోటను వే
పొద ప్రాజాపత్యలోకమున కనవుడు నా
కది యేల యశ్వమేధుల
పద మనియెం బతి తపస్వి పతి యాతనితోన్.

73. చ. అపగతమోహశోక మగునట్టిది గోగణలోక మిత్తు మ
ద్వివరు నందు నీ కనిన దీర్ఘ [1]నిషేవులు గోప్రదానవు
ణ్యపరులు బ్రహ్మచర్యనియమాధ్యులు నచ్చటి కేఁగువారు దా
నిపయిఁ బ్రియంబు నాదు మది నెక్కొన దక్కడ కేల వచ్చెదన్.

74. సీ. అని ధృతరాష్ట్రుఁ డాడిన ముని శీతోష్ణ
సుఖదుఃఖమిత్రారిముఖములై న
బహువిధద్వంద్వముల్ పరఁగవు బ్రహ్మలో
కమున నయ్యెడ సామజము హరింతు
గాని ర మ్మనుడు నమ్మానవపతి యసం
గులుఁ గృతాత్ములు వ్రతాచలితమతులు
నధ్యాత్మనిరతులు నందుఁ బోదురు గాక
[1]యచ్చటు గాన శక్యంబె నాకు

తే. నవనిసురవర్య యన రాజు నతఁడు సూచి
మునిమహత్తరుఁ డే నిన్ను ననిమిషేంద్రుఁ
గా నెఱింగితి నెల్లలోకములఁ దిరుగు
దెచట నైనఁ బొందదు గదా యెగ్గు నిన్ను.

75. చ. అనవుడు ప్రమోక్ష యింద్రుఁడు మహాత్మ మతంగజహేతువాదవ
ర్తను ననుఁ బంపు నీపనుపు దక్కని చెనెద నన్నఁ బుత్రుఁ డీ

---

2. సూరియాజి - శ. ష. న. కొన్నిప్రతులు 3. వేదశతవర్షపురుషులు - కొన్నిప్రతులు; వేదవరశాంతపురుషులు - కొన్నిపతులు.

73. 1. నిషేవ్యులు - శ. ష. వెక్కుప్రతులు.

74. 1. యచ్చట రా ను శక్యంబె నాకు - శ. ష. వెక్కుప్రతులు.

వనకరి నాకు సాధుజనవత్సల యిమ్ము కరంబు నెమ్మి దీ
ని ననియె సాంత్వనంబుగ మునిప్రవరుండు గులప్రదీపకా.

76. వ. అనిన విని యింద్రుం డిట్లనియె.

77. తే. కరి చెలంగి నీమీఁదఁ బుష్కరము సాఁచి
మూరుకొనియెడు నడుగులమ్రోల నిల్చి
ముద్దు గురి[1]యుచుఁ బలుమఱు మ్రొక్కు నిట్టి
దాని ని న్నేల పాపుము మాననీయ.

78. మ. ననుఁ నే డాఁచెద నన్న నేబుధుఁ గానం జాల రఱీణబో
ధనసంప త్తి నెఱింగి తేర్పడ మునీంద్రా రండు నీవున్ భవ
త్తనయుం డీకరియున్ నితాంతసుఖనిత్యం బై న నాకంబునం
దనపాయస్థితి మత్సఖత్వమునఁ బెంపారం బ్రవ ర్తింపఁగన్.

79. ఆ. అనుడు సంతసిల్లి యట్ల కాక నిన న
మ్మునివరుండుఁ గరియు మున్ను గాఁగ
నేఁగె దివమునకు మహేం ద్రుడు సమ్మోద
భరితుఁ డగుచుఁ గురునృపాలవర్య.

80. క. అనిన విని భీష్మ్మతో న
జ్జనపతి యి ట్లనియెఁ దపము సారపుధర్మం
బని యూఁది మీరు సెప్పుదు
రనఘా లే కుండునే తదధిక ం[1]బొకఁడున్.

81. వ, అనుటయు నాదేవవ్రతుం డానరదేవో త్తము నర్మిలి నాలోకించి.

—: భగీరథునకు బ్రహ్మతోనైన సంవాదప్రకారము :—

సం. 13-160-1 (కుంభ)

82. సీ. వినుము ధర్మము లెల్ల వినుతకృత్యంబుల
తప మెన్ని యెన్నఁగా ధర్మమెందుఁ

---

77. 1. యించు, నెడు, నెడి - అనిపాఠములు

80. 1. బెందున్ - కొన్నిపఠులు.

గలదు తపం బనఁగా నియతాశన
త్వను భగీరథుఁడు పద్మజునిసభకు
వరిగిన నతనితో నద్దేవుఁ డిందుల
కతులనిర్మలతప మాచరింప
కరుగుదేరంగ నెవ్వరికిని రా దెట్లు
వచ్చితో యనిన నవ్వసుమతీశుఁ

తే. డేను గోదానములును భూదానములును
గన్యకాదానములుఁ దీర్థకలనములును
రాజసూయాశ్వమేధాధ్వరములుఁ బెక్కు
సేసినాఁడ వచ్చుట దానఁ జేసి కాదు.

83. మ. అవనీదేవత లొక్కెడం గ్రతునిధివ్యాసక్తులై యుండఁ ద
త్ర్పవిఘాతంబులు దోఁచె నేను రణసంరంభంబునఁ వారి కు
త్సవ మొందించితి వానిఁ బాపి ముద మందఁ వారు నఁ బ్రహ్మపా
ల వరిష్ఠావ్యయసౌఖ్య మొందు మని లీలం జెప్పినఁ వచ్చితిఁ.

84. తే. ఆఁకలియు నీరువట్టును నావరింప
కేను విపులపని సేసి యిట్టిమహిమఁ
గంటి నియతాశనత్వమ కాక తప మ
నంగ వే ఱొండె ధర్మాభినంద్యహృదయ.

85. చ. అనుటయు బ్రహ్మ యవ్విభున కర్చన లిచ్చి తగంగ గారవిం
చె నధిప నీపు విప్రుల భజింపుము సంయమితాశనుండవై
యని దివిశాపగాసుతుఁడు సావకభాషణవృత్తిఁ జెప్పిన
న్వాని ముద మంది ధర్మజుఁడు నెమ్మి దలిర్పఁగ నమ్మహాత్ముతోన్.

86. క. పురుషుఁడు శతాయు వనుశ్రుతి
పురుషవరా బాలుఁడైనఁ బొందుమరు మృతిం
జిర మగు నేమిట నాయు వ
చిరమగు నెద్దానఁ దెలియఁ జెప్పుము కరుణన్.

87. వ. అనుటయు నయ్యాభి ధర్మవేది [1]యవ్విభున కిట్లనియె.

---

87. 1. యగుభీష్ముండవ్విభున - వీ. శ. ష.

88. తే. అనఘ యాచార మాయువుఁ బెనుచు నదియ
కాదు శ్రీయును గీర్తియుం గలుగఁ జేయు
విను దురాచారుఁ డాయువు పెనుపుఁబొందఁ
డతని [1]సర్వభూతంబులు నభిభవించు.

89. క. కావున నాచారపరత
భూవర మేల్ సాధుజనులు వోవు తెఱువు సం
భావించుట యాచారము
దా వర్ణాశ్రమ సమర్హతం బరఁగు నృపా.

90. ఆ. గురునిమాట సరకు గొనమి దుశ్శీలత
[1]పిట్ట పుడుక గోరు పిసుకఁ ద్రుంపఁ
గఱవ మరుగు టుదయకాలా స్తమయసమ
యముల భానుఁ జూచు టాయు వడఁచు

91. క. విను క్రోధంబును హింసయు
నన్యతంబును లేమి సంధ్యాలై నం దదుపా
సనము సురపూజనము రే
పొనరించుట చిరతరాయు వొనరించు నృపా.

92. క. పరదారగమన మొప్పదు
పురుషున కది యెల్ల పాపములకంటె నరే
శ్వరవర యాయుస్సంక్షయ
కరంబు దద్వర్జనంబు గడుమే లరయన్.

93. క. పర[1]దారలయందును సఖి
గురువృద్ధనృపాల బాలకుల బాంధవ భూ

---

88. 1. నఖిల భూతంబులు-వీ. శ. ష. కొన్నిప్రతులు.

90. 1. నొరుని వనిత గోరు టుట్రమీలను గని నేర యుడయ - టీ. ఎ.ఐ ఓ. ఔ. క. ఖ. పిట్ట వుడుక గోరు పిసుకద్రుంపగఱ వ.వా. (క్రమాలంకారముగా చూడవలెను) పిట్ట-బెడ్డ, లోష్టము - ఆంధ్రశబ్దరత్నాకరము. ఇచ్చటమూలము "లోష్టమర్దీ తృణచ్ఛేదీనఖ ఖాదీచయోనరః నిత్యా చ్ఛిష్టః సంకుసుకోనేహాయుర్విందతే మహత్" 13_161_15. కుంభకోణ ప్రతి

93. 1. దారములందును - శ. ష. కొన్నిప్రతులు.

సురవైద్య భృత్యబుధకా
గరికులసతు లాయువునకుఁ గముఁ జేటనఘా.

94. వ. అని చెప్పి.

95. క. మేలివి కీడివి యని భూ
పాలకయేఁ జెప్పినట్టిపను లెఱుఁగుము నీ
వోలిన యాయువుఁ బెరుపం
జాలు ననియు నపహరింప శక్తము లనియున్.

96. తే. తగనియది యెద్ది యైన వ్రతంబు పూని
మాన [1]నోచిన నాయువు [2]మాల్పకుండు
నంతటన పోవ దాయువత్యంతవృద్ధిఁ
జేయుఁ దగినది సేసినఁ జెప్ప నేల.

97. వ. అని పరిభాషించి.

98. క. దేవగృహాముకడ వీథిని
గోవాటమునందు రచ్చకొట్టమునొంతఁ
భూవర సస్యములను వి
ష్ఠావిసృజన మొప్ప దండ్రు చారిత్రవిదుల్.

99. ఆ. ప్రాఙ్ముఖుండు నార్ద్రపాదుండు నై భోజ
నంబుసేత మే లనంగ విందు
నిలిచి యుండి కుడుపు నింద్య మమ్మెయి మూత్ర
సర్జనంబుఁ బాపసరణి యండ్రు.

100. క. అనలము గోవును బ్రాహ్మణుఁ
జన దెంగిలితోడ ముట్టఁ జంద్రార్కులఁ జూ
డను నమ్మెయిఁ దగ దాసన
మును గాస్యము ననఘ భిన్నములు వర్జ్యంబుల్.

101. ఆ. వృద్ధు వచ్చునపుడు విను బాలుప్రాణంబు
లెగయఁ[1]జూచి యతని కెరుక [2]లేచి

---

96. 1. నోసిన - వెక్కటిపుస్తకము 2. మాన్పకుండు - గ.

101. 1. జూచుచుని కెరుక చూచి - సూ; జూచునని కెరుక - వెక్కటిపుస్తకములు 2. వేచి - విశేష.

ప్రణతిఁ జేసెనేనిఁ [3]బాదునఁ బడి యవి
డొంటియట్ల నిలుచు దురితదూర.

102. తే. అధ్యయనమున మస్తకం బంటుటయును
నిద్రయును నశుచితోడ నింద్యకోటి
శిరముఁ గ్రోఁకంగఁ దగ దిరుచేత మస్త
కంబు తైలంబు బూయఁగాఁ గాదు మేన.

103. సీ. వైరనిర్బంధంబు వలవదు గురునితో
నతఁడు కోపించిన ననుసరించి
తీర్చుట మేలు నిందించుట గురునెడ
నన్యత మాడుట యాయు వపహరించు
విప్రగోస్త్రీయవృద్ధదుర్బలభార
వహగర్భిణులకు నీ వలయుఁ దెరువు
మాన్యభూదేవుని మంగళంబుల వన
స్పతులను వలగొని చనఁగ వలయుఁ

తే. బంచదశిని జతుర్దశిఁ బద్మమి త్రి
వసుతిథుల జన్మతిథులందు వలయు బ్రహ్మ
చర్య మడుగు లొండొంటితోఁ జనదు తోమ
దోషములు గొండియముఁ గ్రూరభాషణంబు.

104. తే. అంగహీను దరిద్రు విద్యావిహీను
రూపహీనునిఁ దెగడుట పాప మంద్రు
వేదదేవతానిందలు [1]వేతనార్థ
కముగ జోస్యంబు నడపుట కల్మషములు.

105. సీ. దంతధావనము మూత్రపురీషసర్జనం
బులు మౌనియై చేయ వలయు నుభయ
సంధ్యల నిద్రింపఁ జనదు తండ్రికి రేపు
మ్రొక్కి యాచార్యవిప్రులకు వరుస

---

3. బాటునపడి - వెక్కుప్రతులు

104. 1. వేదవిక్రయంబునపుట కల్మషమంద్రుబుధులు - కొన్నిప్రతులు.

మటి ప్రొక్కునది వీరి కెఱఁగుట దక్క దే
వార్చనంబునకు మున్ననూకడకుఁ
జనఁ గాదు గర్భిణీసం యోగ మెవ్వరు
పరిణయంబునకు మున్ సురతసుఖము

తే. దనుభవించిన నవకీర్ణయందు రట్టి
యఘము వోవుఁ ప్రాయశ్చిత్త మాచరింప
నుత్తరము పడమర దలయుఁగ శయింపఁ
దగదు శీర్ణతల్పంబు నిద్రయును గీడు.

106. క. సితపీతంబులు ధార్యము
లతులమతీ కుసుమకోటియందుఁ గృతస్నా
నత [1]రే పాపము శుచిత
చ్యుతుఁ డగు సుస్నాతుఁడేని నొడలు [2] దొడసినన్.

107. తే. నీళ్ల నాడక మును పూఁత నిందితంబు
చీర తడి[1]తో విదిర్చుట సెట్ట యెరులు
గట్టి విడిచిన వస్త్రంబు గట్టఁ గాదు
మడతమార్చు టొప్పదు[2] కడుమాపు డైన.

108. క. వలవదు వటపిప్పలముల
పలములు నమలంగ మేడిపండ్లును దగ దా
వుల మేఁకల నెమికుల యెఱు
చులు[1]ఁ గానివి యవిహితంపుఁజోటుల నధిపా.

109. క. విను [1]మొరుచూచిస మూచూ
చినభోజ్యము నింద్య మన్యచిత్తముతోడం
గొనఁ దగ దాహారము పొ
త్తునఁ గుడుచుట యఘము గూడు దూషించుటయున్.

---

106. 1. చేబావునుశుచి - శ. 2. దుషినన్ - వెక్కుప్రతులు. పద్యార్థమువిశదముకాలేదు

107. 1. తోడదీర్చుట - గ 2. కురుమావునైన - అ. ఒ. ఓ. జ. శ. ష స.

108. 1. లట్లకావవిహితంపుజోటుల - వీ. శ. ష.

109. 1. మాచూచిన - కొన్నిప్రతులు.

110. క. చేతఁ గొని యుప్పు నమలుట
రాతి[1]పయిని నుప్పుగొనుట రాత్రి దధిమధూ
పేతంబుగఁ గుడుచుట ధ
శ్మేతరములు రేయి సక్తు వెగ్గు నరేంద్రా.

111. క. ఒకళులు సూచినయది వా
రికిఁ బెట్టక నమలుటయును బ్రీతిం దనపం
క్తికిఁ దెచ్చినచుట్టలు వే
ఱొకభంగిం గుడువఁ గుడుపు నుఱు విషభు క్తిన్.

112. క. నేయి మధువు సక్తువు దధి
పాయసము జలంబు భుక్తపరిశిష్టము భూ
నాయక యేరికి [1]నిడఁ దగ
దాయువు వెంపారఁ గోరు టాత్మఁ [2]గలిగినన్.

113. తే. అంగుళాగ్రములో చిటికెనలందు మొదళు
లనఘ దేవర్షి తీర్థము లనఁగఁ బరఁగు
వరుస వరకేలియుప్పలవాయి పైతృ
కంపుఁదీర్థఁబు తర్పణకార్యమునకు.

114. క. ఆచమనపూర్వకంబుగ
నాచరణీయంబు సర్వ మగు తర్పణమున్
వాచఃపరుషత క్రోధం
బాచారవిధిజ్ఞు లఘము లండ్రు కుమారా.

115. క. దినమున సురతం బెయ్యెడఁ
జనదు చెడిపఁ గన్యఁ గపయ జనదు పతిత నం
టనిదాని నగ్నఁ జూడం
జన దమిసిన వార్పకునికి సఱుతుఁ డైనన్.

116. ఆ. అట్టి[1]యెడలఁ దనకు నాచమనము దొర
కొనక యున్న సూర్యుఁ గనుచుఁ బ్రణవ

---

110. 1. రివైయుప్పుగొనుట - ఇ. ఈ. ఓ. వీ. చ.
112. 1. నింపగదాయుపు - కొన్నిప్రతులు 2. గలిగినన్ - అ. ఈ.
116. 1. అట్టివేళయందునాచమనము - బి. బౌ. ఖ.

కలనతోడఁ గూడ వలచెవి ముట్టుట
కుచిత నిచ్చు నండ్రు సూరిజనులు.

117. ఆ. భగిని గురుని మిత్రుఁ బండితు [1]వంశజుఁ
బేవ వడినఁ దెచ్చి ప్రియముతోడఁ
దనగృహమునకల్మి కనురూపముగఁ బ్రోపు
పెనుపు సేయు నాయువునకు సిరికి.

118. క. పారావతములు శుకములు
శారికలును బుష్పలతయు జనవర పసిఁడిం
దారమున నై నముట్టులు
నారయ గృహమంగళంబు లాదర్శములున్.

119. తే. గ్రువ్వ గ్రద్ద దివ్యారుపుఁ బ్రువ్వ గూబ
యిల్లు సొచ్చిన శాంతి సేయింప వలయుఁ
జదువుఁ గుడుపును [1]సంధెలఁ జనము రాత్రి
యైనఁ బితృకార్యములు సేయు టఘముఁ జేయు.

120. క. కులమును రూపము శీలముఁ
గలకన్య వరించి యందుఁ గనిన యపత్యం
బులకుఁ దగ నడపునది మం
గళములు గృతదై వపైత్రకక్రియుఁ డగుచున్.

121. తే. వలయుఁ బ్రాఙ్ముఖోదఙ్ముఖత్వముల నొకటి
తారకంబులుఁ దిథులును వారములును
జోస్య లెఱిఁగించినవి మేలు సుప్రతైక
[1]లోల మంగలిపనికిని దై లమునకు.

122. క. వినుము సపిండీకరణ
మ్మున నేకోద్దిష్టమునను భోజనవిధి వ
ర్జన మొప్పు నామతింపక
చన దామెతఁ గుడువఁ బోవ [1]సజ్జనవినుతా.

---

117. 1. వభ్యుని, వైద్యుని - అనిపాఠములు.
119. 1. సంధ్యల, సంజల - అనిపాఠములు.
121. 1. శీల - పీ. శ. శర. ష.
122. 1. సద్వ్రత్తనిధీ - పెక్కుప్రతులు.

123. క. తల్లికిఁ దండ్రికి సుతులకు
నెల్ల విధంబులను వలయు హితములు సెప్పక
మల్లకుఁడు గాక కగ్గము
[1]సల్లభ్యము గాఁగఁ జూచి సౌజన్యనిధీ.

124. సీ. ఈ త్రియుం డశ్వంబు గజమును రథమును
నెక్కు నేర్పులు గడుఁ బెక్కు గఱచి
నానాయుధాభ్యాసనై పుణంబునఁ బొల్చి
యుద్ధతంత్రములకు నోహటింప
కుండెడుమది బేర్చి దండనీతికి బోధ
కం బగునట్టి శాస్త్రంబు మొదలు
గాఁగ గాంధర్వంబుఁ గామతంత్రంబు లో
నుగ శాస్త్రముల నెల్లఁ దగినభంగి

ఆ. నలవరించి మున్న యధ్యయనంబునఁ
జొరవ గలిగి ధర్మచరణవేది
యై ప్రజాభీకథు యధ్వరకరణంబు
వలను మెఱసి నడవవలయు నధిప.

125. క. విను వర్ణాచారంబుల
ననఘ యిచటఁ దెలుపఁ దొడఁగ నై నను మును లీ
పను లాయుర్వృద్ధికరము
లనుట కతన వలసె నీకు నై చెప్పంగన్.

126. సీ. అధిప రజస్వల నంటుట కల్మష
మాచరితస్నాన యైనపతిఁ జ
తురదినంబున దోషాపమయమునఁ
[1]జెందంగఁ దగు నంద్రు గొన భార్య
[2]లేనవునాఁ డొంద నింతియు షష్ఠావా
మునఁ బొంద మగవాఁడు బుట్టు వినుము

---

123. 1. సల్లాపముగాగ - ట. శ. శర. ష. స. కొన్నిపతులు

126. 1. బొందంగ - కొన్నిపతులు. 2. లేనవ - వీ. శ. ష. కొన్నిప్రతులు.

మటీయును సమవిషమము లగుదివసంబు
లం దోలిఁ బురుషుండు నంగనయును
తే. సంభవింతు రిట్టులు షోడశంబు దాఁక
నెల్లనాఁడును బుతుశ క్తి యెడల కుండ
నెట్టికార్యము గల్గిన బుతుమతీస
మాగమము దప్ప నీ కున్ననాయువెక్కు.

127. క. విను మాచార మవశ్యం
బును నడపఁగ వలయు ధర్మమున కది మూలం
బనఘా ధర్మం బాయువుఁ
బెనుచును లక్ష్మిని యశంబుఁ బెం పొందించున్.

128. తే. ఇన్నియాచారములలోన నెక్కు డంద్రు
సకలభూతంబులందును సదయుఁ డగుట
యాదిమును లట్లు గావున నఖలవర్ణ
ములకు దయ కల్మి వెద్దయు వలయు గుణము.

129. క. ఈయాచారాధ్యాయం
బాయుశ్శ్రీకీర్తికారి యగుఁ బాపంబుల్
వాయం జేయును బృథివీ
వాయక సద్భక్తిఁ జదివినను దగ వినినన్.

130. తే. అనినఁ బ్రీతుఁడై పాండునృపాగ్రతనయుఁ
డమరతటినీతనూజుతో నన్నదమ్ము
లేమి విధమునఁ దమలోన నెనసి నడచు
వార లెటుఁగింపు మనుటయు గారవమున.

131. వ. అతం డతని కిట్లనియె.

132. క. విను భక్తియు వెఱపుఁ గలిగి
యనుజన్మ్ములు పెద్దవాని నారాధింపఁ
జనవర యతండుఁ దమ్ముల
గొనియాడన్ సిరికిఁ బట్టగుచు రుజ్వులై.

183. క. అనుఁ డొకఁడు వెంగలి యై
నను [1]దప్పెడుఁ గాని పెద్దనకుఁ గార్యజ్ఞా
ననిరూఢి లేక తక్కిన
ననుజన్ములు సిక్కు వడుదు రవనీనాథా.

184. చ. జనవర యన్నదమ్ములు ప్రసన్నమతిం గలకల్మి పంచి కు
డ్చిన వినుతించు లోకములు శ్రీయుఁ బొరింబొరిఁ బెంపు నొందు లో
భనిరతిఁ బెద్ద కాసపడి పాడి దొఱంగినఁ బ్రాణగొడ్డపుం
బను లగు నవ్విధంబు మన[1]పడ్డది గాదె జగం బెఱుంగఁగన్.

185. తే. తండ్రి పిమ్మట నన్నయ తండ్రి పిన్న
వారలకు నెల్ల నాతనివనిత తల్లి
తల్లి కడచన్న నని చెప్పి తాత మఱియు
మనుమనికి నిట్టు లను నభిమన్యుపౌత్త్రి.

186. క. మానవనాయక యగ్రజుఁ
డై నను ననుజన్మఁ[1]డేని నన్యాయంబుం
బూని సహోదరులకుఁ గీ
డైన నతఁడు దండ్యుఁ [2]డఁదు రవనీపతికిన్.

187. వ. అని సహోదర ప్రకారంబు సెప్పి వెండియు.

188. క. విను మప్పఁ దల్లియట్లుగఁ
గొని నడపఁగ వలయుఁ జన్న గుడిపి వెనిచె నె
వ్వనిత యదియు నాతనికిని
జననీసమ[1] యంద్రు బుధులు సౌజన్యనిధీ.

189. క. జనకుం డధికుఁ డుపాధ్యా
యునకుఁ బదిమడుంగు లెక్క డుర్వినాథా

---

183. 1. దప్పదుగాని - అ. ఆ. శ. ష. కొన్ని ప్రతులు

184. 1. పద్ధతిగాదె - ఐ. ఖ.

186. 1. డెన - కొన్ని ప్రతులు 2. డండురవనీ - నూ; డండ్రునవనీ - శ. ష. కొన్ని ప్రతులు.

188 1. మంబండు - కొన్ని ప్రతులు.

జనకునకు దశగుణంబులు
జనని గురుత్వమున నిది ప్రశస్తము శ్రుతులన్.

140. క. జననీజనకులచే నగు
జననం శాగమము దను విషయ మని చెప్పఁ
విను మాచార్యువలన నొం
దిన పుట్ట జరామరంబు దివ్యంబు నగున్.

141. వ. కావున గౌరవంబున నాచార్యుండు సర్వాధి[1]కుండు.

142. క. అని యిట్లు సుప్రసంగం
బున గురుజన శారతమ్యములు సెప్పినఁ దా
విని శంతనుతనయుఁ కి
ట్లనుఁ శాండునృపాగ్రతనయుఁ డతులిత భక్తిన్.

148. క. భూసురులకు నృపులకు నుప
వాసము దగుఁ గాని యన్యవర్ణులకుఁ దదీ
యాసక్తి గలిమి వెద్దయు
దోసం బని విందు ధర్మధుర్యస్వాంతా.

-: భీష్ముఁడు ధర్మరాజున కుపవాసవిధివిశేషంబు సెప్పుట :-

సం. 13-163-8 (కుంభ)

144. వ. ఉపవాసవిధియోగ్యతయును దత్ఫల విశేషంబును విన వలతుం జెప్పవే యను టయు నప్పురుషవరుం డప్పుడమిఱేనితో దీని నీవు న న్నడిగినట్లు యే నంగి రసు నడిగిన నమ్మునిపతి నాకుం [1]జెప్పె న త్తెఱఁగుఁ జెప్పెద నాకర్ణింపు మని పలికి యిటనియె.

145. క. రాత్రిత్రయంబు బ్రహ్మ
[1]క్షత్రియులకు నుపవసింపఁ జనుఁ దదధికముఁ

---

141. 1. కారుండు - కొన్నిప్రతులు

144. 1. జెప్పినట్టునీకెరిఁగించెద - ఉ. చ.

145. 1. క్షత్రమునకు - ఉ, ఊ. ఒ. ఐ. ఓ. ఔ. చ. స

గాత్రస్థితిఁ దప్పింపని
[2]మాత్ర నయిన మేలు కురుసమూజవరేణ్యా.

146. క. విను వైశ్యులకును శూద్రుల
కును నాలుగు గుడుపు లుడుగు కొలఁదికి మిగులం
జన దుపవసింప నుపవా
స నిరూఢత వెంపు కల్మషము వారలకున్.

147. ఆ. పౌర్ణమాసిఁ బూర్వపడాష్టమీచతు
ర్దశుల నుభయపక్షవశత వచ్చు
షష్ఠిఁ బంచమిని సునిష్ఠమై నుపవాస
మున్న వివిధశుభము లొలయు నంధ్రు.

148. సీ. ఏకభుక్తవ్రత మెంతయు నిష్ఠ మా
సం బెల్ల నడపిన సద్ద్విజుండు
సుభగాకృతియు రూపశోభితాంగనయు స
త్సుతులును ధనధాన్యతతులు భోగ
ములు సద్గుణంబులు భూరియశంబును
మొదలైన బహుశుభంబులకుఁ బాత్ర
మగు నేఁడుకాల మయ్యుతులవ్రతము సల్పి
యఖిల భూలోక సౌఖ్యములుఁ ద్రిదివ

తే. మోదమును గంధ్రు రెండును మూఁడు నాల్గు
నిక్రమంబున నోపిన శ్లొక్క నట్టి
దినము లెడ వెట్టి కుడుచుచు ధృతి నొకేఁడు
[1]నడపువారలతెఱఁగు లేర్పడఁగ వినుము.

149. క. ఎక్కుడు దినముల [1]శుభములు
నెక్కు నఖిలవై భవములు నెక్కు[2]దినమునం

---

2. మాత్రమయిన - ఊ ఎ. ఐ. ఔ. చ; మాతతయిన - న

143. 1. గడపువారు - అ. ఆ. కొన్నిప్రతులు.

149. 1. సుఖములునెక్కు - ఉ. ఊ. ఒ. ఓ. గ. చ. 2. దినమునం - ఉ. ఏ. ఐ. వీ. శ. ష.

డక్కక యుండెడుకాలము
నెక్కుమహోత్మతయు నెక్కు నిభపురనాథా.

150. తే. వత్సరంబెల్ల బఱోపవాసనియతిఁ
గడపునతనికిఁ బుణ్యలోకంబు లెల్ల
వాసభూములు మాసోపవాసవృత్తి
యైన బ్రహ్మలోకంబు సౌఖ్యంబు గలుగు.

151. ఆ. ఎంతనిష్ఠ గలిగె నేనియు మాసంబు
లోనియంద యొక్కఁడైనదినము
లధిప యుపవసింప నగుఁ గాని మాసాధి
కోపవాసవృత్తి పాప మండ్రు.

152. వ. యుగసామర్థ్యంబుననుం బురుషు మహానుభావ విశేషంబుననుం జేసి యుప
వాసవ్రతంబు మహాధికకాలకృతం బయినను గీడుం జేయక యత్యంత [1]ఫల
ప్రదంబై యుండు.

153. తే. మాతకును వేదమునకు ధర్మంబునకును
బర[1]ము లగుగురుశాస్త్రలాభములు లేవు
తపము లే దుపవాసవ్రతంబుకంటె
నధిక మైనది యండ్రు మహాత్మ లనఘ.

154. తే. పావనంబులలోనెల్ల బ్రాహ్మణుండు
పరమపావన మను శ్రుతి పొగడవేండ్ర
యట్లు గావున భూదేవతార్చనంబు
భక్తి[1]సంభృతముగ నడపంగ వలయు.

155. వ. అప్ర[1]సక్తం బైనను నియర్థంబు విన వలయు నట్టిది గావునం జెప్పితి నని పలికి
వెండియు.

---

152. 1. ప్రమదమైయుండు - అ. ఈ.
153. 1. మమగునట్టిశాస్త్ర - ఓ
154 1. సంప్రీతముగ - ఆ. ఇ. ఈ. ఏ
155. 1. ప్రసంగంబైనను - ఇ. ఏ. ఐ. ఒ. ఓ. ఔ. శ; ప్రశస్తంబైనను - అ. ఆ. ఈ. ఉ. ఎ. గ; ప్రస్తుతంబైనను - క

156. చ. అనళననిష్ఠ ఁ జేసి సుర లాదిమునుల్ మహితానుభావు లై
రనఘు సహస్రవర్ష సమనంతరకల్పిత మైనయేకభు
క్త నియమ తంత్రముఁ నడపి గాధితనూజుఁడు బ్రాహ్మణత్వముం
గనియె మహోపవాసములఁగాని [1]ఫలంబులు లేవు భూవరా.

157. క. కావున నుపవాసవ్రత
సేవనము శరీరమునకుఁ జిత్తంబునకుం
బావన మైహిక మహిమయు
దేవనిలయసుఖము [1]నివ్విధిఁ సమకూరున్.

158. క. పరమ మగునీవ్రతమున కం
గిరసుఁడు దర్శకుఁడు దత్సగీతవిధమునఁ
నరు లెవ్వరు దర్శకు లగు
దురు వారిం బొరయ వేమి[1]దుఃఖములు నృపా.

159. క. ఈతంత్రంబు పఠించినఁ
బ్రీతి వినినఁ బాయు బహుదురితములు తిర్య
గ్జాతులభాష లెటోఁగెడు
నాతెలి వగు నపరభవమునందు నరులకున్.

160. వ. అనిన విని ధర్మజుండు సర్వధర్మజ్ఞానమాననీయునితో యజ్ఞకర్త యగుట మేలని మీరు పెక్కెడలం జెప్పితిరి యజ్ఞంబు ధనధాన్యవిభవ సహాయ సంపన్నులకుం దక్కం దక్కటివారలకుం జేయ శక్యంబు గామి దెల్లం బెల్ల వారికి ననుష్ఠింప నయ్యెడునట్టిపుణ్యకర్మం బెయ్యది యుపదేశింపవే యను టయు నమ్మహీపతికి నమ్మహితాత్ముం డి ట్లనియె.

161. క. నరవర యర్థంబులునుం
బరివారము లేకయును శుభస్థితిఁ జేయఁ
దొరకొని[1] యుండుట గని యం
గిరసుం డుపవాసముం బ్రకీర్తించెఁ దగన్.

---

156. 1. పదంబులు – ఔ. క. ఖ. గ. ట. స.
157. 1. నిచ్చుధీరవిచారా – శ. ష. స
158. 1. దురితములు నృపా – ఎ. ఓ. క
161. 1. నుపనిగాదేయంగిర – అ. ఈ. ఉ. ఊ. ఎ. గ. చ. జ. కొన్నిపతులు.

162. క. ఉపవాసాయాసంబును
నృపముఖ్యా దుస్సహాముగ నీవు దలఁచి య
జ్ఞపరత్వను దుర్ఘట మను
నెప మిడి యి ట్లడిగి తని మనీషం గంటిన్.

163. వ. అనశనవ్రతంబులందును జులుకనితెఱం గెఱింగించెద.

164. చ. పగలును రేయుఁ గుడ్చి జలపావము లోనుగఁ గుడ్చునప్డు తు
ష్టిగ నొనరించి మర్త్యుఁ డొకటిఁ నడుమఁ మఱి యెప్డు నంట కే
మిగతిని శాపముం బొరయమిం దలకొల్పుచు హోమకార్యముం
దగుమెయిఁ జేయుచున్న విను తంగెటిజు న్నగు నూర్ధ్వలోకముల్.

165. వ. ఇది మేలితెఱంగు గొందఱు దుష్కరంబుగాఁ దలంతు రట్టివారలు దమ
యోపినభంగుల నంగిరసుం డుపదేశించినయుపవాసవ్రతవిశేషంబు లనుష్ఠించు
వా రని చెప్పిన నప్పారవో త్తముం డయ్యు త్తమబోధనిధికి నమస్కరించి
యధ్యాత్మక విద్యాబోధకప్రకారంబు లగువాక్యసంచయంబులు వెక్కెడలం
గృష్ణద్వైపాయనాదిమునీంద్రులును గృష్ణుండును నాకర్ణింప నుపన్యసించితిరి
కృష్ణశ్రోతృత్వంబు మహోత్తమంబు గృష్ణుని యున్నరూ వెఱుంగుటయు
నత్యంతసంభావనీయంబు.

166. ఆ. ఎవ్వఁ డెఱుఁగఁ బడిన నెఱుఁగంగఁ బాలివి
యైన యెల్ల యవియు నవగతంబు
లగుట యీపరాశరాత్మజుఁ డాశ్రిత
కోటి కర్థిఁ గృష్ణుఁ గుఱిచి చెప్పె.

167. క. కావున నధ్యాత్మకవా
క్యావలికిం జేరుగడ మహోమహిమపదం
బై విలసిల్లెడుఁ గృష్ణుఁడ
యే వినఁగా వలతు నమ్మహితవాక్యంబుల్.

168. వ. అనిపలికి యింకను నధ్యాత్మవిద్యావివరణంబు లగువాక్యంబు లనుగహింప
వలయు నని సంప్రార్థనఁ బు సేసిన నప్పార్థివాగ్రగణ్యుతో నక్కురువరేణ్యుం
డు హారసనత్కుమారసంవాదంబు సెప్పెద నది యధ్యాత్మవిద్యోపకార
ప్రకారంబు లై నయుపన్యాసంబుల నొప్పియుండు విను మని యిట్లనియె.

-: హరసత్కుమార సంవాద ప్రకారము :-

సం. 13_165_5 (కుంభ)

169. చ. హారుఁడు సనత్కుమారుకడ కర్థి మెయిం జనుదేర నమ్మునీ
శ్వరుఁడు చితాసనాదు లుపచారవిధిజ్ఞతఁ దా నొనర్చి యా
దరభరితాత్ముఁడై యభిమతం బగుకార్య మనుగ్రహింపు త
త్పరమతి నిర్వహింతుఁ దగ దానిఁ ద్రిలోచన మృత్యుమోచనా.

170. తే. అనిన నీతోడి గోష్ఠికి నర్థి పుట్టి
యరుగుదెంచితిఁ దమ్ముఁడ యని ప్రమోద
మెసఁగఁ బల్కి యప్పరమేశుఁ డిట్టులనియె
నఖలలోకార్చితుం డగునతనితోడ.

171. క. ధ్యానమున దర్శనీయం
బైనది యేవస్తు వెన్ని యనఘచరిత స
మ్మానితతత్త్వంబులు [1]సం
ధ్యానము యోగంబు నెట్టిగతులం జెల్లున్.

172. వ. చెప్పుము మటీయు నధ్యాత్మవిషయంబు లగువిశేషంబులును వివరింపు మను
టయు సయ్యంభోజసంభవుం [1]డయ్యభవున కి ట్లనియె.

173. క. అరయఁగఁ దత్త్వము లనునవి
యిరువదినా ల్గంద్రు గొంద టిభ[1]దనుజవారా
యిరువదిమూఁ డనుటయుఁ గల
దిరువదియే నంద్రు [2]వానిఁ దె ట్లనినన్.

174. క. ఇరువదిమూఁ డనువార
ల్గిరిజేశ్వర ప్రాకృతుల్ మలిమసవిధ మ
త్తెరువు మనోబుద్ధులు వా
రరయఁగ నొక్కండ యం[1]డు రది య ట్లుండెన్.

---

171. 1. సాంఖ్యనము - ఈ. ఉ. ఎ. ఐ. ఓ. చ.

172. 1. డప్పరమాత్మునకిట్లనియె - వీ. శ. ష.

173. 1. దైత్యహరా - కొన్నిప్రతులు 2. గణుతికెక్కవరుసతోన్ - ఐ. ఔ. ఖ.

174. 1. యండ్రునదియట్టుండెన్ - అ. ఆ. ఈ. ఉ. ఔ. గ. కొన్నిప్రతులు.

175. క. ఇరువదినా ల్గనువారలు
నరసి మనళ్ళుద్ధి బుద్ధి యనుకాన్పున న
ప్పరుసునఁ బలికెద రేఁ గను
తెరువున వినుతత్త్వవిధము దేవస్తుత్యా.

176. తే. పంచవింశ మధిష్ఠానభావ మొంది
విలసనము నిచ్చుఁ దగఁ జతుర్వింశతికిని
దన్న కని తనయంద డిందంగ జేయు
దాన నప్పిండుగలయవి లేనియదియు.

177. వ. చతుర్వింశతితత్త్వంబులు వివరించెద.

178. తే. అవధరింపుము భూతంబు లయిదుఁ దద్గు
ణములుఁ బది యింద్రియములు మనంబు బుద్ధి
యును మహేశ యహంకారమును బ్రకృతియు
నాఁగఁ దత్త్వంబు లిరువదినాల్గు వొలుచు.

179. వ. ఆ చతుర్వింశతితతత్త్వంబుల నధిష్ఠించి యుండుతత్త్వంబు నిర్దేశించెద.

180. క. దేహం బని [1]యెడ నెరవున
నూహించును బుధుఁడు దాన నుండుం గాష్ఠ
స్వాహాప్రియుక్రియఁ బురుషుఁడు
సోఽహమనినకాన్పు రుద్ర యతనిఁ గను టగున్.

181. క. ఈనెటి నిలుచుట గలుగదు
[1]మానేర్ష్యావంతు లైనమానవులకు ని
ష్ఠానూన తపోవర్తకు లైనను
గార్హస్థ్య బహుముఖాత్మకు లగుటన్.

182. వ. శ్రుతి పురుషు నమృతార్థతత్వం బనియు బ్రహ్మం బనియు నిర్దేశించి.

183. తే. అన్నితత్త్వంబులకు నమృతార్థతత్త్వ
మెక్కు డది యీశ్వరంబు ననీశ్వరంబు

---

180. 1. యెడివెరవున,యెట్టివెరవున - న.

181. 1. మానజ్యావంతులైన - కొన్నిప్రతులు.

[1]సత్యపాకంబు నతిరహస్యంబు దానిఁ
గనిన మృత్యుజాలము చిక్కఁ గడవ వచ్చు.

184. క. అనమ యనులోమమునఁ దోఁ
పును బతిలోమమున లయము వొందుటయును గ
ల్గును సర్వతత్త్వముల కవి
[1]యెనయిక బ్రహ్మమునఁ గలయు చేకత్వ మగున్.

185. తే. ఉత్తమశ్రద్ధ లేకున్నఁ జిత్తమేక
ముఖముగా కున్న నింద్రియముల జయింప
కున్న వేదంబు చదువకయున్న నతని
కీపరిజ్ఞాన మీఁ దగ [1]దిద్ధచరిత.

186. వ. అని చెప్పి తదనంతరంబ యధ్యాత్మంబుల నధిభూతంబుల నధిదైవతంబుల నుపన్యసించె నాసనత్కుమారుండు తత్ప్రపంచంబు నారదునకుం జెప్పుట యేను నీ కెఱింగించి యప్పరిపాటి నిన్ను మున్న వినిపించితి ధర్మనందనా యమ్మునిపతి మఱియు నప్పుకుపతితో నిట్లనియె.

187. ఆ. సకల జంతువులకు సామాన్య మధ్యాత్మ
మాదిగాఁగఁ గల్గు నంతవట్టు
నిట్లు గాఁగ నెఱుఁగు టెఱుఁగుట యొండుమై
గనుట యెఱుక గాదు కామ[1]దమన.

188. క. విను మధ్యాత్మప్ర[1]భృతులు
గనిరే ము న్నమరదనుజగంధర్వులనుం
గనుటయుఁ గల్గునె బ్రహ్మం
బున యున్న నిజంబు [2]తత్త్వబోధం బసదే.

---

183. 1. సత్యపాకంబు - ఇ. ఔ. క.

184. 1. యెనయఁగ - శ. ష. కొన్నిప్రతులు.

185. 1. దీద్యచరిత - ఎ. ఐ. ఖ.

187. 1. మధన - ఆ. ఇ. ఏ.

188. 1. భృతుల, కృతుల - అనిపాఠములు. 2. తత్త్వబోధంబసదే - ఆ. ఉ. ఒ. జ; తత్త్వబోధమును సువ్వె (సుండి) - కొన్నిప్రతులు.

189 క. ఓంకారవాచ్య మది యన
హాంకారనిరూఢభావనారాధ్యము ని
ష్కంక మఖిత మనుష్ణము
శంకర మఖిలంబుఁ దృషాహారము శివా.

190. తే. అప్రమేయ మవిజ్ఞేయ మచల మాది
విరహితంబు నితాంతంబు విమల [1]మవ్య
యంబు పుండరీకాక్ష మనఘవిషయ
మచ్యుతము సదసత్పరమైక్యభాసి.

191. క. అది నారాయణుఁ డొకనికి
విదిత మతనివలన సురలు వివిధమునులు ని
ర్మదసిద్ధసాధ్యగణములు
[1]మొదలగునర్హ్యుల సుబోధ[2]సులపొల మయ్యెన్.

192. వ. అట్లయిన నాతత్త్వంబు దృశ్యత్వంబునిరూఢంబు గా దెట్లనిన వినుము బంధ
విముక్తుండు గదా కనువాఁడు.

193. చ. స్మరహర పొందు నింద్రియసమాజయుగంబు మనంబు బుద్ధియుం
బరువడిమై నహంకరణబంధము వాసినజీవుఁ దత్సము
త్కరసహితంబుగా నతఁడు దాఁ బరతత్త్వమునందు లీనతం
బొరయును దాని నెవ్వరు ప్ర[1]బోధముగాఁ గనువారు సెప్పుమా.

194 క. భూతము లన్నియు నడఁగిన
యాతటిఁ దనుఁ దాన కనుచు నంజనరహిత
శ్వాతిశయ మెసఁగ [1]వెలిఁగెడు
నాతెలి వాతత్త్వమునకు నమరు మహేశా.

---

190. 1. మద్వ్యయంబు - కొన్నిప్రతులు.

191. 1. పొదవికిసంబోధములకు బొలమైయుండున్-ఉ; మొదలుగనర్హ్యుల - అ. ఈ. ఊ. ఓ. ఔ. చ. 2. మూలంబయ్యెన్ - ఐ. ఖ.

193. 1. భోధఘనాకనువారు - కొన్నిప్రతులు.

194. 1. మెలగెడు - అ. ఈ

195. ఆ. అని సనత్కుమారుఁ డభవుతో మఱియు ని
ట్లనియె దేహ[1]వర్తులై న దైవ
తముల నెల్ల [2]నాదరమున నాకర్ణింపు
మేర్పరింతు [3]యోగహితము గోరి.

-: సనత్కుమారుఁడు శివునకు దేహాంతర్గత దైవతములం దెలుపుట :-

సం. 13-167-1 (కుంభ)

196. సీ. జిహ్వాసోముఁడు వాణిశిఖిప్రాణమున గాడ్పు
దానంబునందు శతహ్రదాళి
వ్యాన స్తనాంతరవ ర్తులై పర్జన్య
గగనముల్ బలమునఁ గౌశికుండు
మతి నపానమున సమానంబునందు నీ
శానమిత్రా స్సరస్సమితు లతు
లందు సూర్యుఁడు మేన సంఘు[1]లఁ జెవి భూమి
ధరణిధరుండు దిక్తి యుపస్థ

తే. మునఁ బ్రజాపతి బుద్ధియం దనఘ బ్రహ్మ
యుండు నింతకు [2]బుధ్యమానుం డనంగ
వెలుఁగునాత్మ యధిష్ఠాత వినుప్రబుద్ధుఁ
డన నబుద్ధుండు నా నొప్పు నతఁడు మఱియు.

197. క. ఈదైవతముల నన్నిటి
నాదరమునఁ గనుచు యోగి యచలిత[1]నిష్ఠన్
వేద[2]మయా మూర్ధగతుం
డై దశుతవేర్మి నిలుపుఁ బ్రాణము లచటన్.

---

195. 1. వంతులైన - ఉ. వ; వ ర్తనాదిదైవ - అ. ఈ. 2. సాదరముగ - ఆ. ఇ. ఈ. ఉ. ఎ. చ. జ. 3. యోగిహితము - కొన్నిప్రతులు.

196. 1. లందునుభూమి - కొన్నిప్రతులు. 2. బోధ్యమానుండనంగ - ఎ. ష; బోష్యమాను - ఆ. ఇ. శ; లబ్ధమాను - అ. ఈ.

197. 1. దృష్టిన్ - ఈ. వ. 2. మయాయూర్ధ్వగతుండై - అ. ఆ. ఈ; మయోర్ధ్వగతుండై ప్రాదక్షత - న.

198. తే. [1]అపుడు బుధ్యమానుఁ గనునవ్వరిష్ఠ
త త్త్వ మవ్య క్త మంద్రు తద్దర్శియగు బ్ర
బుద్ధుఁ డాతని నతని నబుద్ధుఁ డెఱుఁగు
చుండు నివి యాత్మదశ లతఁ డొకఁడ యనఘ.

199. క. ఇన్విధము గాంచుయోగికి
నెవ్వరు సరి గారు యతు లనేకు [1]లచలఁ లై
యవ్వస్తువు గోరుదు రది
ద వ్వోరులకు యోగితతికిఁ దక్క మ హేశా.

200. ఆ. ఉరుఁడు నఱురుండుఁ [1]బరుఁడును నందు ర
వ్వినుతదశలఁ బంచవింశకుఁడు ప్ర
బుద్ధనాముఁ డతఁ డబుద్ధునిఁ [2]గనుఁ బురు
షవిధముగను బ్రకృతిసంగ మెఱుఁగు.

201. క. విను షడ్వింశుఁ డబుద్ధుం
డనఁ జను వాఙ్మనసములకు నందక యునికిం
దనుఁ గా నాత త్త్వంబుం
గనిన ప్రబుద్ధుండ యతఁడు కామధ్వంసీ.

202. క. వేఱుగఁ గనినం బ్రకృతికిఁ
జూఱ విడిచినట్ల తనము సజ్ఞానము న
క్కాఱు విడిచి తనకంచెను
మీఱ నొకటి లేమి గాన్పమెయికొనవలయున్.

203. వ. అని చెప్పి.

204. తే. [1]త త్త్వమునఁ గల్గు మూఁడవస్థలను దెల్లి
ముగ భవద్భవ్యసన్నిధి నిగదనమునఁ
[2]గూర్చు టఖిలేశ నీ వెఱుంగుటయు నాకు
నెల్ల యోగి జనంబులు నెఱుఁగుటయ్యె.

198, 1. అనఘబోధ్య - ఆ

199. 1. లుచరులై - ఊ చ; లుచెలువె - ఐ.

200. 1. సంతుష్టుడనియెడువినుత - ఉ. ఊ. 2. గనియెఁ బూర్ణవిధము - న

204. 1. స్థానమునగల్గు - ల 2. గూర్చుడఖిలేశ - వెక్కుప్రతులు.

205. వ. అని పలికి మునిజనకృత్యంబులు వివరించెద నవధరింపు మనుమాటయు సువ్యక్తంబుగా నాడి [1]యాక్రీడాతపప్వికి నప్పరమ[2]యళస్వి యిట్లనియె.

206 క. ముని వనమున భూన్యాలయ
మున నైన గుహాని[1]కేతనమున నేని[2]ని నా
సనబంధధీరుఁడై మన
మునఁ గొని యింద్రియముల విషయమునఁ బెడఁబాపున్.

207. క. గురునుపదేశము నడపుం
బురహర విణ్మాత్రవేగముల నాఁకలితోఁ
బొరయుఁ డయ్యభ్యసనము
గురవుగ నాహార మెపుడుఁ గొనఁ డేచవులన్.

208. క. కుడిచిన యప్పుడు యోగము
దొడఁగుటయును ఎలదు మనసు దూలక యుండన్
మృడ వినుము బుద్ధిఁ గొని యె
క్కుడునిష్ఠను వలయు దానిఁ గుదియింపంగన్.

209. క. అది గుదిసిన విజ్ఞానము
గదలక నిర్వాతదీపకాంతియుఁ బోలెం
బొదలును జిత్తంబును నుప
లదశాసంప్రాప్తి నిశ్చలం బగు దానన్.

210. తే. అనఘ నిర్జననిశ్శబ్దమైనయట్ల
చోట హృదయస్థుఁ డగుదేవుఁ జూచుపనికి
వలయు లేకున్న శబ్దసంకలిత మేని
సజ్జనాన్వితస్థల మార్యసమ్మతంబు.

211. క. వినుతమును నిస్తమముఁ జే
తనారహితచేతనాసుధామయతాస్థా
ననిరూఢము నగు తత్త్వము
గను నిన్నియుఁ గలుగు యోగి కరుణామూర్తీ.

---

205. 1. యప్పరమాత్మునకు-వీ. శ. ష. 2. తపస్వి - ఉ. చ. ట. వీ. శ. ష,

206 1. నికాయమునసేని - ఐ. 2. యునా - కొన్నిప్రతులు.

212. క. మదనహరా యోగనిరత
లది గని దుఃఖములఁ దొఱఁగి యజరామరతా
స్పద మగునెలవుల నిలుతురు
పొదలుదు రణిమాది[1]చయవిభూతి[2]పదమునన్.

218. వ. అని మఱియును

214 తే. యక్షగంధర్వసిద్ధసాధ్యాదిభూత
కోటికంటెను మిగిలి యోగులు నిజేచ్ఛఁ
బరఁగుదురు భవ్యయోగతత్పరుల మేము
నిట్టు లగుట యోగీశ నీ[1]యెఱుఁగుపనియ.

215. వ. అని నిజసహజన్మ లయిన సనకసందన[1]సనత్సుజాతులం దలఁపించినవాఁడయి వెండియు.

216. తే. [1]యోగధర్మంబుకంటెను నుత్తమంబు
గలుగ నేరదు ధర్మ మొక్కటియు నపున
రాగమం బగుపదమున కరయ నిడియ
మేటినిచ్చెన సంయమికోటి కెల్ల.

217. క. యోగంబుతెఱఁగు సెప్పితి
భోగివరాభరణ సాంఖ్యమును జెప్పెదఁ ద
[1]ద్భాగు లగునైష్ఠికులు భవ
సాగరమం గడతు రైక్యసంబోధమునన్.

—: సనత్కుమారుడు రుద్రునకు సాంఖ్యయోగంబుతెఱంగెఱింగించుట :—

సం. 13-168-1 (కుంభ)

218. వ. కావున నత్యాదరంబున నాకర్ణింపు మని పలికి యి ట్లనియె.

---

212. 1. వర, గుణ, పర - అని పాఠములు. 2. చయమునన్ - వెక్కుప్రతులు.

214. 1. యెటిఁగినదియ - వీ. శ.

215. 1. సనాతులందలపించిన - కొన్నిప్రతులు.

216. 1. యోగిధర్మంబుకంటె - ఆ. ఉ. ఏ.

217. 1. ద్భోగులగు - ఇ. ఏ శ ష.

219. ఆ. ఇంద్రియములకంబె నీశాన మన మహం
కారత త్త్వ మంతకంబె దాని
కంబె బుద్ధి బుద్ధికంబెఁ బ్రకృతి యొక్కు
[1]డిన్నిటికిని బురుషుఁ డెక్కు డరయ.

220. తే. అంబరాదిభూతములు శబ్దాదిగుణము
లింద్రియము లిరుదెఱఁగు బాలేందుమౌళి
మన [1]మహంకారబుద్ధు లి ట్లొనరి ప్రకృతిఁ
గలయఁ దత్త్వచతుర్వింశకత్వ మొందు.

221. క. చేతనుఁ డగుపురుషుని ని
శ్చేతన యగుప్రకృతి యొం ది చేతనతాప్ర
స్ఫీత యగుం [1]బెఱుత త్త్వము
లాత త్త్వం బనుమహోద్ధి యందలితరఁగల్ .

222. క. గుణములఁ బొందఁడు పురుషుఁడు
గుణహితాప్రకృతి యిచ్చు గుణములఁ[1]కెలమిన్
గుణములు దానను గుణులై
గుణిత్వ మానిర్గుణాత్మకున కొలయించున్.

223. తే. వీని నెల్ల న[1]సతోక్కటిఁగా నెఱింగి
కొనుచుఁ బ్రకృతి నుపేక్షించి తనకుఁ దాన
కాని యొం డెద్దియును లేమి గాంచినపుడు
పురుషుఁ డపగతధూమాగ్నిఁ బోలి వెలుఁగు.

224. తే. అట్లు గాక యహంకార మావహిల్లి
ప్రకృతి దా నని సృష్టికిఁ బ్రళయమునకుఁ

---

219. 1. డన్నిటికినిబురుషుఁడధి కుఁడరయ-అ. ఈ. ఉ. ఊ. ఎ. ఐ. చ. జ. ట. ల.

220. 1. సహంకారము - ఏ. వీ. శ

221. 1. బరతత్వము - పెక్కుప్రతులు.

222. 1. కెలమిన్ - పెక్కుప్రతులు; కెల్లన్ - ప; కెమే - వా

223. 1. సునొక్కటిగా - అ. ఈ.

గర్తయైన వికారాత్మకత్వ మొందుఁ
బ్రకృతివికృతులు గాని యాప్రభువు [1]నపుడు.

225. క. ధృతి పూనమిఁ బ్రకృతికి వశ
గతుఁ డగుచుఁ దమోమయత్వకలితం బగున
వ్వితతా[1]సుఖితత్వము సుఖ
మతిఁ బురుషుం డనుభవించు మదనధ్వంసీ.

226. క. నేరిమి దాని నుపేక్షం
జేరుప షడ్వింశభావసిద్ధిఁ బొరయు గా
రీరమణ పంచవింశుఁడు
సారామల[1]నిపుణమతిఁ బ్రసన్నాత్మకుఁడై.

227. క. [1]సత్వాశ్రయమునఁ బురుషుఁడు
దత్వాశ్రయమునను [2]సత్వతత్వములవివే
కిత్వాలేపత్వము లన
వి త్వము జిత్వంబు నొందు విశ్వాధారా.

228. క. నానాత్వైకత్వముల
జ్ఞానజ్ఞానజము ల[1]నపజయ కంత్రు బుధుల్
వాని నవిద్యయుఁ విద్యయుఁ
గా నివి విను పంచవింశకస్థావస్థల్.

229. క. విద్యామయ షడ్వింశుఁడు
విద్యావిద్యావిభేదావిరహితుఁ డజరుం
డాద్యుఁ డనంతుం డచ్యుతుఁ
డద్యతనుఁ డనాది కేవలాత్మకుఁ డరయన్.

---

224. 1. నడపు - న

225. 1. సుఖత్వమునుసుఖమతి - వెక్కుప్రతులు.

226. 1. నిసర్గహ్రప్రసన్నాత్మకుడై - అ ఈ

227. 1. నత్వానాశ్రయపురుషుడు, సత్వాశ్రయుడును, నసత్త్వములైకర్తృత్వాలేప - న; తత్వం బుచేతసత్వాసుతత్వాశ్రయమునను - ఉ. 2. నత్వతత్వములైకర్తృత్వాలేపత్వ - అ. ఈ ఊ. ఎ; సర్వత్వములైక్యత్వా - ఆ. ఐ; వీతతత్వరుడైకర్తృత్వాలేప - ఏ. శ.

224. 1. నవవయమ్మడుబుధుల్ - కొన్నిప్రతులు

230. ఆ అని యుపన్యసించి యమ్మునిపతి యను
శంభుతోడ మటియు సాంఖ్యయోగ
నిష్ఠమానసుల కరిష్టపరిజ్ఞాన
వైభవాతిశయము వలసి యుండు.

231. వ. ఎట్లనిన దృష్టాదిష్టవిక్రియు లయి యాసుకృతు లవిచ్ఛిన్నాత్మానుసంధానంబు నం దదీయదురవస్థం ద్రోవం జాలుదు రరిష్టంబు లవధరింపు మనుపలుకు వలికి వాని నెల్లను వివరించెద నని పరాశరసంయమీశ్వరుండు శిష్యుల కుపదేశించినవిధంబులై యుండు నంతవట్టును మును నీవాకర్ణించి తని యమ్మునివరుండు మటియు నమ్మహాదేవుతో నరిష్టంబులం గాంచి యోగిజనంబులు సర్వాంగ[1]ధారణసహితంబును బరమహితంబును నగు ననేకత్వాకలనకృత్యంబున మృత్యువు జయింతు రని నిర్దేశించి.

232. క. జలమున [1]మీను నుదుంబర
ఫలమున మశకములుఁ బోలెఁ బ్రకృతిం దా ని
మ్మూలనునికి దెలిసి వేర్వా
టులవఱిచినపురుషుఁ డవ్యయత్వముఁ బొందున్.

233. తే. కమలదళమున నున్నజలమువిధమునఁ
బ్రకృతి[1]నుండి తదీయసంబంధవికృతి
లేనితనుఁ గని వెలుఁగు [2]నిర్లేపనిశ్చ
లాజరామకపదవి జీవాహ్వయుండు.

234. ఆ. ప్రకృతి నిట్లు వాసి పంచవింశుండు ష
డ్వింశభావ మొంది విమలశివని
రంజనస్వరూపుఁ డై వెలుఁ గొందు న
త్తెఱఁగు ముక్తి యంద్రు దేవదేవ.

235. క. ఈ పరిబోధం [1]బభవా
కాపిల[2] మస్మద్గురుండు గపిలుఁ డతని శి

---

231. 1. ధారణోపసహితంబును - కొన్నిప్రతులు.
232. 2. మీనముదుంబర - ఊ. ఏ. ఐ. ల. శ. ష.
233. 1. నొంది - ఊ. ఎ. ఏ. 2. నిర్లేపనీశ్వరాజరామగపదవి - ల.
235. 1. బుభవా - ల 2. లమునిసద్గురుండు - ల

ఋాపరిణతి బహుశిష్యులు
దీపితవిజ్ఞాను లైరి దృఢనిశ్చయతన్.

236. క. ఏనును శిష్యుల కీవి
జ్ఞానము నెక్కుండ్రకుం బ్రసన్నమతిని గా
ధానూనంబుగఁ దెలిపితి
మానిత మది దివ్యమునిసమాజముచేతన్.

237. వ. గార్గ్యగౌతమకాత్యాయనాదులు దీననచేసి దీప్త[1]బోధులయి [2]పీతాతంకులును విజ్వరులును నిర్లేపులును నిర్భరానందులు నైరని చెప్పి వెండియు నిట్లనియె.

238, క. సంగము బంధమఱిని
స్సంగత మోక్షంబు బహునిచారము లేలా
పింగజటాజూటకలిత
గంగాబాలేందుమహిత గౌరీసహితా.

239. క. ఆని యిట్లు శివునకును న
మ్మునిని విజ్ఞాపించి గగనమున కెగసి వెసం
జనియె శివుండును నిజది
వ్యనిరర్గళచిత్త[1]పథవిహారుం డయ్యెన్.

240. క. అని చెప్పిన భీష్మున కి
ట్లను ధర్మతనూజుఁ డెక్కుడైనయుచిత్వం
బొనరింపఁ జాలు తీర్థం
బనఘా యెఱిఁగింపవే దయం [1]దెల్పుముగన్.

241. సీ. అనవుడు నాతఁ డమ్మునిజనవల్లభుతోడ
వినుము తీర్థము లెల్లవియును మేల
స్సత్యాభిధానమై శౌచాతిశయముఁ జే
యఁగఁ జాలు మానసం బైన తీర్థ

---

237. 1. బోధనలై - చ. వ. 2. నిరాతంకులును - ఇ. ఊ. ఎ. ల.

239. 1. విధవిహారుం - ఎ. ఏ. ఐ. చ. జ. ల.

240 1. దెలియుంగన్ - కొన్నిపసుఁ

మది ధృతి యనుమహాహ్రదమున శోభిల్లు
దమము రజస్సును [1]దటీయ ద్రోచి
కొనుచు [2]సత్వము నూత గొని చొచ్చి యాచరి
తస్నానుడై శుచిత్వమున వెలుగు

ఆ. నరుడు వీతరాగపరిహృతేంద్రియదృఢ
వ్రతల[3]సద్వివేకు లతిశయిల్లు
విమలతీర్థములు సవినయత వారల
జెందుటయును దీర్థసిద్ధి యధిప.

242. క. దమమును దపము నహింసయు
శమమును దీర్థములు వాన శౌచాతిశయం
బమలగుణ కలుగు రి త్తజ
లములం దోగిన శుచిత్వలాభము గలదే.

243. వ. అని వెండియు.

244. క. దొరకొనని వాని గోరక
దొరకొనినందును మమత్వ[1]తుష్టహృదయతం
బొరయక విగతస్పృహు లగు
పురుషులు శుచు లేల తీర్థములు వారలకున్.

245. క అనిన బ్రియ మంది తాతకు
మనుమడు ప్రణమిల్లి బోధమహితా యేవ
ర్తనమున నుత్తమపదమం
గను [1]నం ద్రది యెఱుగ జెప్పు కరుణ దలిర్పన్.

246. వ. మృతుండు మేను విడిచి యెయ్యది సహాయంబుగా జను నదియును విన
వలతు నని యడిగిన నమ్మహానుభావుం డాభూవల్లభున కిట్లనియె.

247. క. నీయడిగిన [1]గూఢములగు
నీయర్థము లెఱుగ జెప్ప నింద్యగురుడు గా

---

241. 1. దలగద్రోచి - కొన్నిప్రతులు. 2. సత్వమునూత - ఈ. ఊ. చ. వ; సత్యమునూత - వా. కొన్నిప్రతులు. 3. హసద్వివేకు - ఇ. ఏ. స.

245. 1. నరుదడియెరుగ - పెక్కుప్రతులు

247. 1. రూఢములగు - వీ. శీ. ప. స.

కేయెడల నొరుఁడు [2]గలఁడే
యాయన యిట వచ్చు నిపుడు యడుగుము ప్రీతిన్.

248. క. అనుసమయంబున నయ్యెడ
ఖనిమిషగురుఁ [1]డరుగుదెంచె నతనికిఁ గుంతీ
తనయాగ్రజుండుఁ దమ్ములు
జనపతులును గేళవుండు సద్భక్తి మెయిన్.

249. వ. ఎదురొక్కని ప్రణామపూర్వకంబుగా సముచితోచారంబులం బ్రీతాత్ముం జేసి యాసీనుండై [1]యున్నెడం గురుపతి యగ్గురునిం గుఱపితామహు నడిగిన యట్ల యడిగిన నతం డతని కిట్లనియె.

250. ఆ. తనకుఁ దాన కలఁడు జననంబునప్పుడు
మరణమునను సుగతినరకములను
దల్లి దండ్రి దక్కఁ నెల్ల బంధులు శరీ
రంబు ననుగమించి క్రమ్మఱుదురు.

251. క. ఉత్తమపథంబు ధర్మా
యత్తము ధర్మంబు మృతుల [1]కధిప సహాయం
బెత్తెఱఁగున ధర్మక్రియఁ
జిత్తంబునఁ జేర్పవలయు జీవించుతఱిన్.

252. క. అది లేని[1]వాఁడు నరకా
స్పదుఁ డగు నటు గాన ధర్మపరుఁ డగుటయ యొ
ప్పిదము మనుజునకు నేఁ జె
ప్పెద మఱియును వలయు[2]వానిఁ బ్రీతి నడుగుమీ.

253. వ. అనిన నజ్జనపతి శరీరంబు విడిచి చనియెడుజీవుని ధర్మం బెట్లనుగమించు ననుటయు నయ్యాంగిరసుండు.

---

2. గలుగునెయాయన - అ. ఆ. ఇ ఈ ఊ. ఎ. ఏ. ఐ. ల.

248. 1. డేగుదెంచె - అ. ఈ. వ.

249. 1. యున్నయెడ - కొన్నిప్రతులు.

251. 1. కధిక, కతుల - అనిపాఠములు.

252. 1. నాతు - ఉ. ఖ. ల. వ. 2. దానిబ్రీతి - కొన్నిప్రతులు.

254. తే. భూతపంచకళ క్తులు బుద్ధియును స
ధర్మకంబుగ జీవునితోఁ దగిలి యయుగు
ననుఁడు రేతఃప్రకార మె ట్లనియె నృపతి
యతని కి ట్లని చెప్పె నయ్యమరమంత్రి.

255. తే. దేహగతభూప్రభృతిపంచదేవతలును
మనసు నన్నసంతృప్తిఁ బొందిన నృపాల
కల్గు రేతస్సు పురుషుండుఁ గామినియును
బొందఁగా నది గర్భత్వ మొందుఁ జువ్వె.

256. వ. అని చెప్పి మఱియును.

257. తే. పుణ్యపాపానుగుణభంగిఁ బుట్టి సౌఖ్య
దుఃఖమయ[1]సంసరణమునఁ [2]దొడరునరుఁడు
వినుము కేవ ధర్మవర్తన సుఖైక
[3]భాజ[4]నత నొందు ధర్మైకపరత మేలు.

258. క. జనవర కృమిగర్దభముఖ
జననంబులఁ బొంది నరకసంవాసముఁ జెం
దు నధఃపాపాత్ముం డగు
మనుజుఁడు కర్మవిశేషమహిమఁ దెలిపెదన్.

259. క. జననీజనక గురులయెడ
నొనరించినమేలుఁ గీడు నొదవించు సుఖం
బునకును దుఃఖమునకు నిం
తని కొలఁది యిడన్ వళంబె యజునకు నైనన్.

260. క. మాతృపితృగురులు దక్కఁగ
నే తెరువునఁ బాప మొలసె నేనియు దానిం
బాతురు ప్రాయశ్చిత్తో
ద్యతులు దద్విషయమైనఁ జెం దల్పములన్

261. క. కొలు చపహరించు నన్నరుఁ
డెలుకయుఁ బండియును నైన యీదుర్జనసం

---

257. 1. సంస్మరణ - అ. ఈ. 2 దొడగు - అ. ఈ. 3. భావనత - చ. 4. నమునొందు - ఇ. ఉ. ఏ. ఒ. వ

బులఁ బొందు నంతఁ బాపము,
వొలియక యాతనిఁ గుక్కపుట్టువుఁ గల్గున్.

262. క. పరదారగమనదోషము
వరుసన వృకకంకగృధ్రవలిముఖశవభు
క్షిరతంబు లె న భవములఁ
బొరయించుం గృమియుఁ గాఁగఁ బుట్టించుఁ దుఁన్.

263. సీ. తనయ నొక్కని కిచ్చి మనసు మరలఁబడి
యన్యున కిచ్చినయట్టివాఁడు
కృమి యగు దేవకార్యము, సేసి మఱి పైతృ
కంబు సేయక భోజనంబు సేయు
నతఁడు కాకం బగు నన్నఁ దిట్టినఁ గొంచ
పై పుట్టు బ్రహ్మకులాభిజాతఁ
గవసి శూద్రుఁడు నరకపుగుంటపుర్వగు
నంతకుకింకరు లంటఁ బటి

తే. కట్టికొని పోయి కోసియుఁ గాల్చియును గృ
తఘ్ను నుగ్రకంటకసముదయముమీఁదఁ
గ్రంద నదిమియు మఱియు దుఃఖములఁ బెట్టు
తెఱఁగు లెన్ని యన్నింటను బఱతు రధిప.

264. క. ధనవాంఛ నిరాయుధుఁ జం
పిన గాడిద మొదలు గాఁగఁ బెక్కులు తిర్య
గ్జననంబులఁ బొందును శ
స్త్రనిహతిఁ దోడ్తోడ మరణదశ వాటిల్లున్.

265. ఆ. 1ఆఁడుదానిఁ జంపినతఁ డేకవింశతి
దూష్యనరకవాసదుఃఖ మొందు
నన్నదిపయోఘృతాపూపహారణముల్
మఱికాదికీటమయత సేయ్చ.

---

262. 1. వానరశవ - ల
263. 1. ప్రుష్వగు - ఇ, ఱు. ఒ. ఔ. క.
265. 1. ఆటవాని - కొన్నిప్రతులు.

266. ఆ. ఫలము నినుము వెండిఁ బసిఁడి మ్రుచ్చిలికొన్నఁ
గ్రోఁతివాయసంబు గ్రువ్వ[1]నీచ
[2]కృమియు నగు సదంబరము వారించిన శ
జనన మొందు నరుఁడు మనుజనాథ.

267. తే. నమ్మి యిల్లడ వెట్టినసొమ్మఁ గొనిన
మీను లోనగునీచపు యోనులందుఁ
బుట్టు గంధవస్తువులు గొన్నట్టివాఁడు
వినుము మఱుపుట్టువునఁ జుంచుతనము నొందు.

268. తే. వనిత లీపాపములు సేసి వానివాని
పత్నులై జనియింతురు పాపభీతిఁ
దెరువు దప్పక నడచిననరులు సౌఖ్య
మందుదురు రెండులోకంబులందు నధిప.

269. వ. అని చెప్పి యిట్లనియె నేనుం గొన్ని దెఱంగు లెఱింగించితి మఱియు ననేక పదార్థాపహరణంబులకు బహువిధంబు లగుఫలంబులు వాటిల్లు వానినెల్లను శాస్త్రాంతరశ్రవణంబున నెఱింగెదు గాక యని విని యక్కురుపతి బృహస్పతితోఁ బాపంబులు బాపికొనుతెఱం గెఱిఁగింపవే యనుటయు నతండతని కిట్లనియె.

270. క. విను దానంబులఁ బాపము
లనఘా చెడు దానములకు నన్నిటికిని స
జ్జనసేవ్య యన్నదానము
మును లధికం బండ్రు పాపములఁ [1]బాపునెడన్.

271. క. న్యాయార్జిత మగునన్నము
వేయింటికిఁ బెట్ట వలయు విప్రజనము హా
ర్షాయత్తంబుగ దానం
బాయనిపాపములుఁ గలవె పావకముఖ్యా

272. తే. తిరిసి యేనియు నన్నంబు దెచ్చి శిథిలు
లై న విప్రులయాఁకలి నపహరించు

---

266. 1. చెనఁటి - ఉ వీ. శ. ష. 2. క్రియ - వెఱ్ఱిప్రతులు.
270. 1. లనెడబాపున్ - ఎ. క.

పురుషుఁ డూర్ధ్వలోకంబుల పురుషవరుల
కర్చనీయుఁడై వెలుఁగుచు నంద యుండు.

273. క. వేదాధ్యయనార్థప్రతి
పాదనమున విప్రవరుఁడు బ్రహ్మవిషయస
ద్భూదానంబుల నరపతి
యేదురితములైనఁ గొరవేశ్వర పాచున్.

274. తే. నేర్చి యలజడిఁ బడిన వాణిజ్యవిధులఁ
బడసి వైశ్యుఁ డన్నం బిడి పడయు సుగతి
[1]చచ్చునంతలు వడి సిరి దెచ్చికొని చ
తుర్థు లన్నంబు వెట్టి కాంతురు దివంబు.

275. తే. దివము వంధ్యంబు గా కుండఁ దివిరి యన్న
పానదానంబు [1]లోదవినభంగిఁ జేసి
మఱి భుజించుటఁ బోలెడుమహితధర్మ
కార్య మొండొకఁ డెందును గలదె యరయ.

276. తే. అన్నదానంబు ధర్మంబు లన్నిటికిని
ముఖ్య మింత యెఱుఁగు కురుముఖ్య యనుఁడు
ననిమిషాధిపమంత్రికి నమ్మహీశుఁ
డి ట్లనియె భక్తి[1]వినయంబు లెసక మెసఁగ.

277. క. ధ్యానం బింద్రియవృత్తుల
మానించు [1]టహింస గురుసమర్చనవిధి ని
ర్వ్యానుష్ఠానము దప మను
వీనఁ బరమసేవ్య మెద్ది వినఁగా వలతున్.

278. వ. వినిపింపు మనిన నమ్మహోత్ముండు.

---

274. 1. వచ్చినంతలు - ఇ, ఒ. ఔ; చచ్చినంతలు - కొన్నిప్రతులు.

275. 1. లోవినభంగి - ఊ. ఎ.

276. 1. విషయంబు - ల

277. 1. డహింస - అ. ఇ. ఎ. ఔ. వ.

279. క. ఈయాఁబును మంచితెరువు
లై యుండు నహింస యున్నయెదిటికిఁ బవి
త్రాయతన మట్లు గాకయు
నేయు త్తమధర్మములను నిది వెలిఁగించుఁ.

280. వ. అని పలికి యామం|తణంబు సేసి వాసవమంత్రి యమరనగరంబునకుం జనియెఁ దదనంతరంబ.

281. ఆ. ధర్మనందనుఁడు పితామహుతో సర్వ
దేవతలును భూమిదేవతలును
మునివరులు నహింస గొనియాడుదురు దాని
తెఱఁగు సెప్పు నాకుఁ దేటపడఁగ.

282. వ. అనుటయు నమ్మహానీయుం డమ్మనుజపతిం బరమాదరంబున నాలోకించి.

-: భీష్ముఁడు ధర్మజునకు నహింసాస్వరూప నిరూపణంబు సేయుట :-

నం. 13 - 176 - 6 - (కుంభ)

283. ఆ. దంతియడుగులోనఁ దక్కినజంతుచ
యంబు నడుగులెల్ల నడఁగియుండు
నట్ల ధర్మకోటు లన్నియు లో నగు
నిద్దగుణ యహింస కింత నిజము.

284. వ. అదియును.

285. క. అరయఁగ నాలుగువిధములఁ
బరఁగుఁ జతుష్పాదవృ త్తిఁ బరఁ[1]గిన గోవుఁ
దొరయుచు నం దొకఁ[2]డెడలిన
నరవర సద్ధర్మవ ర్తనము గుంటు వడున్.

286. తే. మనసునను వాక్కునను గాయమునను హింస
నడపు మాంసంబు దినుటతో నాలు గయ్యెఁ
దెఱఁగు లవి సువ్వె హింస వ ర్తింపఁ జేయుఁ
గాన కడుఁ గీడు మాంసభక్షణము దలఁప.

287. క. ఈనాలుగుదెఱఁగులఁ దగ
మానుట యేఁ జెప్పినట్టి మహితాహింసా

---

285. 1. గెడుగోవున్ - వెక్కుప్రతులు. 2. డొదవిన - ఐ. ఖ; దెడలిన - ఓ. ఖ. వ.

నూనచతుర్విధములు మాం
సానేకరుచిప్రమగ్నుఁ డది యెు ట్లుడుగున్.

288. క. కావున మాంసముపై ఁదగు
లేవిధమున నుడుగుటయ యహింసారూపం
బై వఱలుఁ భూమీ భూపర
నావుడు నక్కురువిభుఁడు వినయమయుఁ డగుచున్.

289. వ. మాంసంబు పితృదేవతలకుం బ్రియుంబు [1]శ్రాద్ధంబు మాంసముఖ్యంబుగా నడపవలయు నని చెప్పుదురు వధింపక మాంసలాభం బెట్లు గలుగు ననుటయు ననిమిషనదీనందనుం డానరనాథున కి ట్లనియె.

290. తే. వాజిమేధంబుకంటెను బూజనీయ
కర్మ మందురు మాంసభక్షణము విడుపు
వినుము చంపుటయును జంపఁ బనుచుటయును
గల్మషంబుల కెల్ల నగ్గలము లధిప.

291. క. పితృకార్యయజ్ఞముఖముల
శ్రుతిచోదితహింసఁ గీడు సొర నేరదు వి
శ్రుతగుణ మాంసముచవి గో
రి తినం బ్రాణిఁ దెగటార్చుక్రియఁ బాప మగున్.

292. క. తను నమలినవాని నములు
నని మాంసము తెఱఁగు సెప్పు నాగమములు గా
వునఁ దద్భక్షణ ముడిగిన
ననఘ [1]తపంబునకుఁ జాలు నది యొక్కండున్.

293. క. జనవర మాంసముచవిఁ గడ
చినచవు లరయంగ లేమిఁ జేసి చవి యెఱిం
గినవాఁ డది యుడిగిన నా
తని దేవసమానుఁ డంద్రు ధర్మనిధిజ్ఞుల్.

---

289. 1. వైతృకంబు - ఆ. ఉ. ఖా.

292. 1. త్వంబునకు - వెక్కుప్రతులు.

294. ఉ. ప్రాణను ఘాతనుం గలదె మాంసము ప్రాణులమేనఁ గాక య
మ్మే[1]నుల నొంచునప్డు తమ మే[2]నులు సోఁకిన మాత్ర నె ట్లగున్
దానిఁ దలంపఁగా వలదె తా నది మానిన హింస లన్నియున్
మానవె యంచు నుత్తముఁడు మాంసము మాను దయార్ద్రచిత్తుఁడై.

295. ఆ. మాంస మూన కునికి మనుజేశ ప్రాణివ
ధాభిరతి దొఱంగు టగుటఁ జేసి
యట్టివాని కభయ మఖిలభూతంబుల
వలన నెపుడు నెందుఁ గలిమి నిజము.

296. క. స్వాయం[1]భువుఁ డనుమనువును
నీయర్థము నెప్పె లోకహితముగ మార్కం
డేయాదులు మాంస ముడుగు
[2]టాయుశ్శ్రీరూపకారి యగు నని రధిపా.

297. క. విను మాంసము గోరునరుఁడు
దనుజుఁడ చూవె మును దేవతలు మాంసంబుం
దిను టుడిగి కాదె దానవ
జనితభయముఁ [1]బోవఁ ద్రోవఁ జాలిరి వశ్యా.

298. క. దానము ధర్మము దప మి
జ్ఞానిష యనంగఁ గల్గు సత్క్రియ లెల్లన్
మానవనాథ యహింసా
మూనాకృతు లండ్రు శ్రుతుల మూనిన పెద్దల్.

299. క. శతవర్ష దుష్కరతపః
కృతి నంజుడు దినమి నగు సుకృత మిని రెండున్
మతిఁ దలఁప నొక్కరూ పని
శ్రుతివేదులు సెప్పుదురు కురుక్షితినాథా.

300. క. తపముల దానంబుల బ్ర
హ్మపురినివాసంబు దప్ప దన రాదు జనా

---

294. 1. నులునొచ్చునప్డు ఉ. ఔ. క. 2. ననుశస్త్రమసోక - ఆ. ఉ. ఔ.
296. 1. భుండైన మనువునీయ - వెక్కుప్రతులు. 2. డాయుశ్శ్రీరూప- ఇ. ఉ. ఓ. ఓ. ఔ. ల.
297. 1. దొలగ్రదోవ జాలిరి - ఓ

ధిప మాంసము నమలని పు
ణ్యపురుషునకు సులభ మందు రానెల వార్యుల్.

301. తే. అధిప యాషాఢముఖ్యంబు లై ననెలలు
నాలుగింటను మాంసంబు నమల కుడుగు
[1]టాయురారోగ్యబలకీ ర్తు లనుఫలములు
నాలుగింటిని నిచ్చు నన్నరున కంద్రు.

302. ఆ. సగరనలదిలీపసృగభగీరథముఖ్య
నృపులు వార్షికంపు నెలలు నాల్గు
మాంసభక్షణంబు మానుట నుభయలో
కంబులందుఁ బెంపుఁ గాంచి రంద్రు.

303. వ. అనిన విని యజాతశత్రుండు శంతనుపుత్రుతో నిమ్మెయి మహానీయం బయిన మాంసవర్జనంబు వాటించి తక్కినయపూపాదులు ఫలప్రభృతులునగు భక్ష్యంబు [1]లాచరించి యేలవర్తింప రెల్లజనంబులు ననుటయు.

—:మాంసభక్షణమందలి రుచివిశేషంబు మానుట దుష్కరం బని చెప్పుట:—

నం. 13-173-7 (కుంభ)

304. సీ. అతనికి నతఁ డిట్టు లను మాం[1]సముల చవి
మరగినవారికి మాన వళ మె
యట్లు గాకయు సురతాస క్తునకు బల
మొలయు నధ్వశ్రాంతుఁ డుల్లసిల్లు
ఋతము శీఘ్రమున లోపిత మగుఁ గృశునకుఁ
బుష్టి వేగమ వచ్చు భూపవర్య
విను మాంసభక్ష[2]ణంబున నపూపఫలాదు
[3]లం దవ్విశేషంబు లరయఁ గలవె

---

301. 1. డాయురారోగ్య - కొన్నిప్రతులు.
302. 1. వార్షికంబునెలలు - కొన్నిప్రతులు,
303. 1. లుపయోగించి - ఐ. ఖ
304. 1. మునచవి - కొన్నిప్రతులు 2. ణమునగాక నత్పల తతులందు నట్టివిధంబుగలదే - ఔ.
3. లను దద్విశేషంబు - కొన్నిప్రతులు

తే. మాంస మానినదోషంబు మహితదాన
విధులఁ బాయు దివిజపిత్ర్య[4]విధివిశిష్ట
మై నయెఱుఁ గీ డొలయదు యజ్ఞములకుఁ
బఱువిధానంబు వేదంబుపనుపు గాన.

305. **వ.** ఇట్లు[1]గాన నంజుడు నమలుటయు నధికదోషంబులు [2]గానియెడలునుం గలిగి యుండు నగస్త్యుండు రాజులకు వేఁట విధించెం గావునం గుతూహలంబుఁ గోపంబు ననియెడు భావంబులం బొరయక లోకరక్షణార్థంబుగాఁ గ్రూర మృగవధంబును స్వ[3]హస్తవిక్రమార్జితమాంసంబున దేవపిత్ర్యప్రీణనం బొనర్చుటకుం గాఁ బశుమృగమారణంబును జేయుభూనాయకుండు దురి తలం బొరయ కుండు విశేషంబు వినుము.

306. **ఆ.** అన్యమాంసమున నిజాంగమాంసంబుఁ బో
షింతు ననుటకంటెఁ [1]జెట్ట లేదు
మాంసభక్షణంబు మానుటకంటెను
మేలు లేదు కర్మజాలకమున.

307. **తే.** మాంసభక్షణదోషంబు మాను దాన
మహిమ ననుటయు మాంసంబు మఱి భుజింప
కున్నఁ జూవె ధర్మము లెవ్వియును దలంప
దయకు సదృశంబులే కురుధరణినాథ.

308. **తే.** ఆత్మసదృశత [1]ప్రాణభయంబునందుఁ
ప్రాణులకు నెల్లఁ గని మాంసభక్షణంబు
మాను దయ నార్ద్ర మానసుండైన పురుషుఁ
డాతనికి బ్రహ్మలోకాదు లాటపట్టు.

309. **క.** భూతముల కలుగునతనికి
భూత[1]ము లఖిలములు నలుగు భూతహితార్థి

---

4. తథివిశేష -ల; ఏధిశేష- వెక్కు-ప్రతు

305. 1. గావుననంజుడు, గాకయునంజుడు - అనిపాఠములు. 2. లేదనికొన్ని యెడలునుం - అ. ఆ. ఓ. వ. 3. భుజవిక్రమా - ఊ. ఏ.

306. 1. జెడ్డలెదు - అ.

308. 1, ప్రాణిచయంబునందు అ. ఊ. ఏ. ల

309. 1. తతికభయ - ల. వెక్కు-ప్రతులు.

భూత[1]ముల కభయ మిచ్చిన
పూతాత్మున కభయ మిచ్చు భూతావలియున్.

310. ఆ. దానమును దపంబు ధర్మంబు యజ్ఞంబు
శౌచమంత్రతంత్రసత్యములును
బుధు లహింసరూపములు గాఁగఁ జెప్పుట
నెల్లకల్మి సుమ్మహింసకలిమి.

311. క. నరనాథ యహింసాగుణ
పరిగణనము గొంతమాత్రఁ బలికితి ధర్మో
త్తర యగు నహింసమేలిమి
యరయం గడుఁ బెద్ద దాని నలవఱపు మదిన్.

312. ఆ. అనిన సంతసిల్లి యమ్మహీపతి తాత
కధికభక్తి మ్రొక్కి యస్మదీయ
సంగరంబునందుఁ జచ్చినవారల
కేది గతియొ నాకు నెఱుఁగఁ [1]జెప్పు.

313. క. బ్రదుకు[1]ను జావును సుఖదుఃఖ
ములుగా జంతుకోటి కరుణాముద్రఁ
మదిఁ దలచుఁ బ్రాణలాభము
వదలు టరిది గాన నట్టివారి నడిగితిన్.

314. క. అనుటయు లెస్సఁ[1]గఁ దలఁచితి
విను మొకకీటంబునకును వేద[2]వ్యాసం
బున లోకహిత మొనర్చిన
మునికి నయినసత్కథనము మునినుతచరితా.

315. వ. దాన నీయడిగినయర్థంబు తెల్లం బగు నని పలికి భీష్మం డిట్లనియె.

316, క. శకటపథంబునఁ గీటం
బొకటి వెసం బాఱుఁ గాంచె యోగీంద్రుఁడు జం

---

312. 1. జెపుమ - ఒ. వ. శ. ష
313. 1. టయుఁ జావుసుఖ - అ. ఈ. ఎ. ఏ, ఒ. చ. ల. వ. శ. ష.
314. 1. గనడిగితి-వ 2. రహస్యంబున - ల

తుకలాపమానసదశా
ప్రకారసంవేది బాదరాయణుఁ డధిపా.

317. వ. కాంచి నిరూపించి యాకృష్ణద్వైపాయనుం డక్కోటంబుతో నీవు భయంబున రయం బెసఁగం బాఱెదవు కారణం బేమి యని యడగిన నది యమ్మునీం ద్రున కిట్లనియె.

318. తే. తెప్ప దెరలంగ బండు లేతెంచుచున్న
యవి మహాత్మ తన్నేమిజాతారవములుఁ
గడఁక నెడ్లను దటిమి రొప్పెడునరాలి
యులివు విని యుల్లమునఁ గడునులుకు వుట్టి.

319. వ. బ్రతుకు[1]ను జావును బరమసుఖంబును నత్యంతదుఃఖంబునుం గాదె కావున.

320. క. క్రందున మేను [1]సిదియు ననుఁ
గొందలపా టొంది ప్రాణగొడ్డ మగుటఁ ద
ప్పం దొలఁగఁ బాఱెదను మునీ
బృందారక [2]యసదె ప్రాణభీతి దలంపన్.

321. చ. అన విని దాని[1]కిట్టి లను నమ్మహితాత్మకుఁ డెంత లెస్స నీ
మనికి దలంప నింద్రియ సమాజసుఖంబులఁ బొందఁ గీటము
ల్గను టది లేదు దుఃఖబహుళం బిది యీయెడ లేల చావు నీ
కనయము సౌఖ్యకారి యగు న త్తెఱఁ గీవు దలంచి చూడుమా.

322. వ. అనుటయు నక్కోటంబు.

323. తే. అనఘ కీటంబులకు విషయజము లైన
సౌఖ్యములఁ బొంద లే దను చదువు గలదె
వినుము తమతమ తెరువుల ననుభవింపఁ
గలదు చావును భీతికిఁ గారణంబు.

---

319. 1. పరమసుఖంబును జావత్యంత - వీ. శ. ష. స
320. 1. చదియు - ఐ. ఒ. చ. వ. శ. ష. 2. యరుదె - ఊ. ఏ. వ; యనుదె - అ. ల
321. 1. కిట్లనియె - అ. ఈ. ఏ.

324. వ. నీవు నామనం బరసి తింతియ కాక యింత యెఱుంగవే యది యట్లుండె నాతెఱం గవధరింపు మేను దొలుమేన నొక్క భూద్రుండ ధనవంతుండ.

325. సీ. ఆచారహీనత యతిలోభ మన్యాధ
నాపేక్ష క్రూరత యవినయంబు
మొదలె నదురుణంబులకు నెల ను నెల
వై యుండి మాతకు నధికభ క్తిఁ
బ్రీతి యెప్పుడు నొనరింతు బ్రాహ్మణమాత్రుఁ
డతిథి యొక్కరుఁ డొకయప్పుడరుగు
దెంచిన నతనిఁ బూజించితి నది కార
ణముగ జాతిస్మరణంబు గలిగె.

తే. మంచికర్మము సుఖము నొందించు టిపుడు
గాన వచ్చె మునీశ్వర కరుణ నాకు
న త్తెఱం గెఱిఁగింపవే యతివిశదము
గాఁగ ననవుఁడు నాతండు గారవమున.

326. వ. ఆజంతువుం గనుంగొని నీవు సెప్పనేల దుష్కర్మకోటివలనం గీటంబ వగు నెటోంగితి భవదాచరితంబులైన సత్కర్మంబులుం గాంచితి నమ్మేలునకు [1]సంతోషించి కాదె నీతో సంభాషించితి మదీయతపోవిశేషంబున నీదయిన కీటత్వం బపనయించెద విషాదం [2]బపనయింపుము తపోబలంబును గడచిన బలంబులుం గలవే మనుష్యజన్మంబు నొంది మే లొనర్చెద ననుకోర్కి నీకుం బుట్టుట మేలు మానవులకుం గర్మ[3]భూమికృతంబు లైన సదసత్కర్మం బులం జూవె దేవతలును గీటంబులు నగుట వాటిల్లెడు నని పలికి వెండియు.

327. క. సుకృతము లమ్మొయిఁ గల్గుట
నకట [1]జనిస్మృతియుఁ గల్గె నస్మత్సంద
ర్శకతయు నీకు నొదవె నో
డకు మున్నతపదము నిచ్చుటకు మెయికొంటిన్.

---

326. 1. నమ్మతించి- అ 2. బునొందకుతపో - ఎ 3. భూతిమిశ్రితంబులైన సత్కర్మంబులం జూవె-ల

327. 1. జనపీతిగలిగె - అ. ఓ; జనిశ్రుతియు గలిగె నస్మత్సాన్నిధ్యకళయు నీకునొదవె - ల

228. వ. అ త్తెఱం [1]గాకర్ణింపుము.

-: వేదవ్యాసుఁడు గీటుంబునకు ను త్తమజన్మములు గలుగ ననుగ్రహించుట :-

సం. 13-180-1 (కుంభ)

329. ఆ. నీచ శూద్ర వైశ్య నృప జన్మములఁ గ్రమ
వృ_తి నొందు మెపుడుఁ జి_త్తమునకుఁ
బు ట్టెఱుంగునట్టిపోడిమి నొసఁగితి
ధర్మపరుఁడ వగుదు దానఁ జేసి.

330. క. అని సాత్యవతేయుఁడు గృప
నెనసి సుధాధారఁ బోలు నీఱుణముం ద
త్తనువున నిగిడించిన న
మ్మునిపతిఁ గీ_ర్తించె భూతములు ప్రీతములై.

331. క. అక్కటంబును భ_క్తి
మ్రొక్కి శిరం బతనిపాదముల మోపి మనం
బెక్కుడు [1]ప్రమోదమునఁ గడుఁ
జొక్కఁగఁ దదనంతరమ యసువులం [2]దొఱఁగెన్.

332. వ. కారుణికత్వధుర్యుం డగు నప్పారాశర్యుం డట్లవలీల మేలొనర్చి కీటంబుం గృతా[1]ర్థ ంబుం జేసి నిజేచ్ఛం జనియె నదియు నమ్మహానుభావునిర్దేశించిన తెఱంగున జనియించుచు ననేకపుణ్యంబు లాచరించుచు నృపజన్మంబునం బూజ్యంబై నరాజ్యంబు నొంది.

333. సీ. ఏనుంగు లెక్కఁ వె క్కేనుంగు లిరుగడ
రా దురంగంబుల [1]రమణ యొప్ప
గొడుగు[2]లుం బడగలు ముడివడ [3]గాయక
వంది[4]పాఠకుల రవంబు లెసఁగ
భూషణంబుల రత్నపుం[5]జంబుదీ ప్తులు
దిక్కుల నెల్లను దీఁటుకొనఁగ

---

328. 1. గెరిగించెద - ల

331. 1. ప్రమదంబున - ఎ. వ. 2. దొరఁగెన్ - శ. ష (సాధురేఫరూపము)

332. 1. ర్థత్వంబుంజేసి - అ. ఐ. ఒ. వ. శ. ష.

333. 1. రవణమొప్ప - ష. న. 2. లునుదరిండ్లు - స; నుదరిండ్లు - అర్థము విచార్యము. శ. ర లో ఈపదములేదు; లుంజామరల్ - అ. ఓ. 3. వెల్లెడ - వీ. శ. వ. 4. మాగధుల - ఏ; 5. జవిప్రదీప్తులు - వీ. శ. ష.

సామంతోకవిజనసీమంతినీముఖ
పరివారవై భవస్ఫురణ మలర

తే. దేవపతివోలె సాత్యవతేయునాజ్ఞ
మమున కేతెంచి తత్పాదకమల మాత్మ
ముకుటసంగతముగఁ జాఁగి మ్రొక్కఁ గరుణ
నాతఁ డెత్తి తన్మస్తక మక్కునేర్చె.

334. వ. ఇట్లాద్యరంబున సంభావించి శిష్యజనంబు నియోగించి.

335. క. రాజన్యసముచితం బగు
పూజావిధి యాచరించి పురుషోత్తమ నీ
విజన్మంబున సన్మని
రాజికి వెఱఁ గగుతపశ్చరణ మొంద వనా.

336. క. గోవులకై యొండెను వి
ప్రావలికై యొండె నిర్భరాహవకేలీ
ప్రావీణ్యము మెఱసి విడువు
నీ వసువులు దాన నధికనిర్మలత యగున్.

337. వ. ఇట్లు నిష్కల్మషత్వంబు సిద్ధించిన.

338. క. ధరణీసురజననమహిమ
దొరకొను నీ కని విధించి దుర్దాంతరిపు
స్ఫురణహరణపరిణతు న
న్నరపతి వీడ్కొల్పె మునిజనంబులు వొగడన్.

339. తే. అతఁడు నానందసంభరితాంతరంగుఁ
డగుచు దండప్రణామంబు లాచరించి
యరిగి యమ్మునిచెప్పినయట్ల చేసి
భూమిసురజన్మలాభంబుఁ బొందె నధిప.

340. వ. ఇవ్విధంబున సద్ద్విజుండై.

---

6. పరిజన - శ

341. క. పుణ్య స్థలముల నెల్లన
గణ్యము లగుయూపములు ప్రకాశములుగఁ గ
ర్మణ్యతయు వివిధరత్న హి
రణ్యాదికదానములను బ్రస్తుతి కెక్కన్.

342. తే. అధ్వరంబు లనేకంబు లాచరించి
యతఁడు మఱియును బాదరాయణునిఁ గాంచె
సదయచిత్తత నప్పరాశరసుతుండు
వీడుకొలుపంగఁ జని యయోవిభవ మెసఁగ.

343. క. వ్రతశీలతఁ బరఁగి తుదిన్
శతమఖునకు [1]నగ్గలంపుసఖు[2]డై యమరా
ర్చితసంస్తుతభవ్యపద
స్థితి నవ్యయపరమసౌఖ్యసిద్ధిం దనరెన్.

344. వ. అని చెప్పి భీష్ముండు.

345. క. మనుజేంద్ర కురుక్షేత్రం
బున నద్భుతఘోరసమరమున నమ్మాడ్కిం
దనువులు దొఱఁగిననృపులకు
ననంతసుఖగతు[1]లు గల్గు టనుమానంబే.

346. వ. భవదీయబంధు లందఱు నూర్ధ్వలోకప్రాప్తు[1]ల నీ వమియు ననుమానింపకు మని పలికినం బాండవాగ్రజుండు పరమసంతోషభరితాంతఃకరణుండై సుర సరితూనుతో విద్యాతపోదానంబులలో నెయ్యది [2]విశేషం బెఱింగింపవే యనుటయు నమ్మహీపతి నమ్మహామతి గౌరవంబునం గనుంగొని.

347. తే. వ్యాసమైత్రేయపుణ్యసంవాద మనఘ
వినిన నీప్రశ్నమున కది విశదమైన
యుత్తరం బగు నేకాగ్రచిత్తవృత్తి
వగుమ నీ వని పల్కి యిట్లనిరొ నధిప.

---

341. 1. స్థానములెల్ల - ఈ. ఉ. ఏ. ఓ. చ. ల.
343. 1. ననుగలంపు సఖుడై - ఈ. ఏ. ఐ. ల. 2. డయ్యనురార్చిత - ల.
345. 1. లగుట, యుననుమానంబె - ఏ. ఓ. చ. ల.
346. 1. లైరి నీవేమి - ల. 2. విశిష్టంబెఱిం - అ. ఐ. చ. ల

-: వ్యాసమైత్రేయసంవాదము భీష్ముఁడు ధర్మరాజునకుఁ జెప్పుట :-

సం. 13-182-1 (కుంభ)

348. సీ. వ్యాసమునీంద్రుండు వారాణసీపురి
కరిగి ముఁ మైత్రేయుఁ డచట మునికి
నాతనియున్నెడ కప్రకాశతఁ జన్న
నెఱిఁగి యమ్మహితాత్ముఁ డెఱిఁగి భ క్తిఁ
బూజించి యుత్కృష్టభోజనంబునఁ దృ ప్తి
సేసిన నధికవికాసరుచిర
ముఖుఁడై న యమ్మహాముని జూచి మోద మ
గ్గల మయి మీయందుఁ గానఁ బడియెఁ

తే. గారణం బేమొకో యని గారవమున
వాతఁ డడిగిన నతఁ డధికాదరమునఁ
దపము శ్రుత మాదిగాఁ గల ధర్మకోటి
లోన నెల్లను నధికంబు దాన మనియె.

349. వ. అని మఱియును.

350. క. దానార్హవస్తువులలో
మానిత మన్నంబ యన్నమయము లసువులున్
మేనుఁ దదీయబలంబును
గాన బుధులు దానిఁ దద్ద గైకొం|డు మదిన్.

351. క. తప ముల్లమకల్మషముల
నపగతములఁ జేయు విద్య కాస్పద మగు నా
తపసి మహితదానంబున
నుపచిత మగు విద్య దపము నుత్కర్షించున్.

352. క. కాన తపంబును విద్యయు
దానోదా త్తప్రవర్ధితంబులు విద్యా
నూనత్వం బచ్యుతుఁ గను
దానికి దీపంబు సద్వ్రతప్రవణులకున్.

353. ఉ. కావున నన్నదానమునఁ గా కెటు లుండు మహాప్రమోద మ
త్యావిలచి త్తుఁ డై నను మహా త్తరదానమునఁ విశుద్ధస

ద్భావతనొందు నిక్క మని పల్కె నరేంద్ర తపంబు విద్యయున్
దై వతపూజనీయములు దానము వానికిఁ [1]బోషకం బగున్.

854. క. అని శాంతనవుఁడు సెప్పిన
విని కాంతేయాగ్రజుండు విమలమతీ యం
గనలసమాచారంబులు
వినంగ నే వలతుఁ జెప్పవే [1]తెలియంగన్.

855. వ. అనిన నతండు కై కేయీశాండిలీసంవాదం[1]బున నిది దెల్లం బగుం జెప్పెద
విను [2]మని యి ట్లనియె.

856. తే. సుమన యనియెడు కై కేయి యమరపురము
నందు శాండిలిఁ గని భవ్యమైన దివ్య
పదవి యేవ ర్తనమునఁ జొప్పడియె నీకు
నతివ చెప్పుము నా కని యడిగె నధిప.

857. వ. అని యడిగిన నా[1]యమ కయ్యంగన యి ట్లనియె.

858. సీ. [1]మామకు న త్తకు [2]మార్పల్క దేవపి
త్రతిథిపూజనములయందు సొలయ
నిలు[3]వడిఁ దలవాకి లెప్పుడు నెఱుఁగక
[4]పెలుచ నవ్వక శుద్ధి వెలయ విప్ర
భిక్షు [5]యోపిక గల్గి పెట్టుచు వ ర్తింతు
వలయు కార్యములకు [6]వెలఁది మగుడఁ

---

353. 1. బోధకంబగున్ - అ. రీ. వీ. ష;పోషణంబగున్ - వ

354. 1. తేటపడన్ - కొన్నిప్రతులు.

355 1. బనునితిహాసంబుగలదువినుమని - వీ. శ. ష. 2. మనిపలికి యిట్లనియె - కొన్నిప్రతులు

357. 1. సుమనకు - జ

358. 1. ఇచ్చట సత్యాద్రౌపదీ సంవాదము చూడదగును. ఆరణ్య - 5. 291 2. మార్వల్క- కొన్నిప్రతులు. 3. వాసి - ఉ. ల. శ. ష. స; వాడి - ఇది 'ఇలు+పాడి' యగును వ, వెక్కుప్రతులు 4. వెలితిచెప్పక - ఐ. ఖ. 5. లెక్కటియేన - చ. జ. వ, శ. స. కొన్నిప్రతులు; లెప్పుడునేన - ఉ; లెక్కడియనవెట్టు - ల. 6. నొలసి, వెడవి- అని పాఠములు.

బతి వచ్చునప్పుడు భ క్తియు వేడ్కయుఁ
బొదల నాసనపాద్యములను [7]సుముఖ

ఆ. భావమునను సేవ [8]వాటింతు బిడ్డల
శిక్ష వదలఁ దిట్టఁ జెట్టఁ గనియు
నాకు వేఱ ప్రియ మనఁగ లేదు పతి మెచ్చు
వంటకములు చవిగ వండి యిడుదు.

359. చ. వరుఁ డొకవెంట నెన్నఁడు ప్రవాసగతుం డగు నాఁటఁ గోలె న
ప్పురుషుఁడు వచ్చునంతకును బూవులు పూఁతలు మేలిచీర లా
భరణము లెక్కుడుం జవులపాకవిశేషము [1]లాదరింప నే
ప్పరుసుసఁ [2]గొల్చుఁ గూడు[3]రువబంధులకుం దగ నెమ్మి సల్పుదున్.

360. క. గోవులు మొదలగు తిర్య
గ్జీవుల సుఖవృత్తు లరసి చెల్లింతు గృహా
శ్రీవర్తనంబునకుఁ బతి
భావము సంకటపడంగఁ బలుక నొకటియున్.

361. తే. [1]అగ్ని యోపి రక్షింతు రహస్యమైన
దాని వెలిపుచ్చ గర్భంబు దాల్చి యున్న
యప్పుడు వాచవు లెల్లను నవులఁ బెట్టి
దాని కెయ్యవి [2]పథ్యముల్ వానిఁ గొందు.

362. క. అని చెప్పి యట్టిచందం
బున నడచిన సతికి లోకములు [1]రెండును సౌ
ఖ్యనిరూఢి [2]యొసఁగుఁ బొగడొం
దు నరుంధతివోలె నవ్వధూటి నరేంద్రా.

363. క. నృప యీ యాఖ్యానము ప
ర్వపుదినమున భక్తిఁ జదువువారలు వినుఁ పు

---

7. సుఖము - ఉ. ఔ. ల. 8. పాటింతు, గావింతు - అనిపాఠములు

359. 1. లాచరింప - ఎ. క. ఖ. వ. 2. గొల్చి - వ. వీ. స 3. గురుబంధులకుం - వ. వీ. శ. ష. స.

361. 1. అన్ని - అ. ఈ. ల. 2. వథ్యంబుదాని - కొన్నిప్రతులు.

362. 1. రెంటను - ఆ. ఐ. ఖ. వ. 2. యొసగు - ఉ. ఖ. చ.

ణ్యపురుషులును నాయుర్మీ
లపరిమితము [1]లొంది యమరు లగుదురు పిదపన్.

364. వ. అనిన నిని ధర్మనందనుండు సర్వశాస్త్రసారంబై శ్రేష్ఠం బగు నమ్మహేయం బెయ్యది పితామహా యనుగ్రహింపు మని యభ్యర్థించిన నాపగేయుండును కృపావిధేయుం డై నారదపుండరీకసంవాదం [1]బాకర్ణింపుము దాన నీయడగిన యర్థంబు దెలియును దీరపరుండును జపతత్పరుండును బుండరీకాభిధానుండు నైన మహాద్విజుం డొక్కఁడొడ నారదమహామునిం గని భక్తిం బ్రణతుండై యిత్తెఱంగునన యడుగ నతం డతని కిట్లనియె.

—:నారదపుండరీకసంవాదం బనుపరమేతిహాసప్రకారము:—

సం. 13-186-1 (కుంభ)

365. సీ. పరమేష్ఠి చెప్పిన పరధర్మం బల్ప
ఫణితి మహార్థంబు భవ్యమతికి
శ్రోతవ్యమును బరిజ్ఞాతవ్యమును దాని
విను ప్రకృతికిఁ బర మనఁగఁ బడిన
యిరువదే నగుతత్వ మరయుంగ జీవాత్మఁ
డాతండ సర్వ భూతాత్మకుండు
నరుఁ డన వెలుఁగు నప్పురుషునివలనన
కలిగి నారము లన వెలసినట్టి
తే. యన్యతత్వంబు లతనికి నయన మగుట
నతఁడు నారాయణుం డన నతిశయిల్లు
విశ్వమును దనయంద యావిర్భవింప
విలయమొంద నద్దేవుండు విభుతఁ బొల్చు.

366. క. పరమబ్రహ్మం బనఁగాఁ
బరతత్త్వంబనఁగ బరమపద మనఁగా నీ
శ్వరుఁ డన విష్ణుఁ డన జగ
ద్భరి[1]తత నారాయణుండు దా వెలుఁ గొందున్.

---

363. 1. బొంది యునికియమరును పిదపన్ - ల.

364. 1. బనునితిహాసం బాకర్ణింపుము - ల.

366. 1. తుడు - ఱో. ఏ.

367. ఆ. అతఁడు వాసుదేవుఁ డన నాత్మ యనఁగ వే
దాంతవాక్యబోధ్యుఁడై వెలుంగు
[1]నరున కప్పదములు నామాంతరంబు ల
ర్థాంతరంబు లేనియట్టి వనఘ.

368. ఆ. సర్వశాస్త్రవాక్యసమితి నాలోకించి
మఱియు దృఢవిచారమహిమఁ దెలిసి
నిశ్చయింపఁ బడియె నిష్ఠ నారాయణు
నెపుడుఁ దలఁప వలయు నిది యొకండ.

369. వ. కావున.

370. క. పరమాణుశ్లేయం బిది
నరోత్తమా నీవు నెపుడు నారాయణుఁ ద
త్పరతఁ దలఁపు చొగకు సవి
స్తరశాస్త్రార్థముల క్రందుఁ దలపోఁతలకున్

371. క. విను మొకయించుక సే యై
నను నారాయణునిఁ దలఁచినను సుగతిఁ గనున్.
మనుజుఁ డనిన మది నెప్పుడు
నునిచినయాతనికి క్రాఁతే యుత్తమధిషణా.

372. క. [1]ప్రణవయుత నమోనారా
యణాయ యను నష్టరాలి [2]నంతప్రాప్తి
ఋణమున జిహ్వాకుఁ దెచ్చినఁ
బ్రణవార్థం బై న [3]పదముఁ బడయుదురు నరుల.

373. క. నారాయణపదవాచ్యం
బారయ బ్రహ్మాంబు దాని ననిశము వినియుఁ
సారమతిం దలఁచియు నిం
పారఁగఁ బొగడియు రమించు టతులహిత మగున్.

367, 1. నరునకప్ప –అ, ఈ. ఉ. ఊ. ఎ.ఓ.చ. వి శ. ష; నరులకప్ప - వా. కొన్నిప్రతులు.

372, 1. ప్రణవయుతనమో - అ. ఈ. ఊ ఎ. ఓ. ఔ. క. చ; ప్రణుతయగు - వా. వీ శ. ష. కొన్నిప్రతులు. 2. నంత్యప్రాప్తి - ఆ ఓ. క. ష. శి. పరము - ల.

374. తే. [1]విండు నా రా యణపరా యణుండు పా త
కముల గెలిచి వెలుంగుఁ గాదు తన్ను
నా శ్రయించినవారికి నతుల మైన
వెలుఁగు నొసఁగంగఁ జాలఁ[2] వేధచేత.

375. క. చతరా శమములలోపల
నతులమతి యొందు నిలిచి నతనికి భ క్తిఁ
మతిఁ గేళవుఁ గూర్పక స
ద్గతి పెఱకర్మముల నేల కల్గఁగ నేర్చున్.

376. క. కను టరిది యొండు[1]మెయి వి
ష్ణుని భ క్తిం గనుము నీవు సువ్రత యద్దే
వుని వినుము భ క్తవత్సలుఁ
డనునామము గలిమి దృశ్యుఁ డగు భక్తులకున్.

377. క. అని నారదుఁ డుపదేశిం
చిన [1]నా నై ష్ఠికుఁడు నియతచిత్తుం డై వి
ష్ణుని నర్చించు సభ క్తిక
మననవిశేషమున నెపుడు మనుజాధీశా.

378. తే. శంఖచక్రగదాధరు [1]శార్ఙ్గిఁ బుండ
రీకదళసన్నిభాక్షుఁ గిరీటకుండ
లాభిరాము శ్రీవత్ససంశోభివక్షుఁ
గౌస్తుభోజ్జ్వలుఁ గలలోనఁ గను నతండు.

379. క. చిరకాలంబున సాధ్యా
త్కరణంబును గల్గు దానఁ గానని[1]పదమున్
బొరయనిశుభమున్ గలవే
కుధవర నీవు నతిభ క్తిఁ గొలువుము విష్ణున్.

---

374. 1. విందు - ఖ. ల. 2. వివేకచరిత - ఓ.
376. 1. మై - కొన్నిప్రతులు.
377. 1. నాతండధిక వినయచిత్తుండై - ల.
378. 1. చారుపుండరీక - అ. ఇ. ఈ. ఎ. ఏ. క. ఐ. ఖ. ల.
379. 1. పథమున్ - ఊ. న.

380. క. అనిన విని హర్ష పూరం
బునఁ జి త్తము దేల ధర్మపు త్రుం డాళం
[1]తనుసుతునకుఁ బ్రణమిల్లెం
దనువునఁ బులకాంకుర ప్రతతి [2]జాదుకొనన్.

381. వ. ప్రణమిల్లి యతనితో దానప్రియ వచనంబుల రెంటియందును నధిక రంజనం బెయ్యది చెప్పవే యనుటయు నద్దేవవ్రతుం డన్నరదే ర్థోత్తమున కిట్లను రెండును మంచి తెఱంగుల యెఱిచందం బెఱిఁగి నడుపునది దానంబు రంజకం బగుటం దెలుప వలవదు సామవాదంబు [1]గుణంబు దెల్లం బగునట్టి యితిహాసంబు వినుము చెప్పెద బుద్ధిసంపన్నుం డగు నొక్క బ్రాహ్మణుండు విజనం బగువనంబునం గార్య[2]వశంబున మెలంగఁ దన్మాంసం బాహారంబు గొనుట కయి దారుణుం డగు దానవుం డతనిం బట్టికొనిన సాంత్వనభాషణంబులు ప్రయోగించువాఁ డయి యన్విప్రుండు గలంకయుఁ గొందలంబును లేనిడెందంబుతో నద్దానవు నానవంబు గనుంగొనిన నాధైర్యధుర్యుం గనుంగొని తడీయం బగు నుదాత్త త్వంబునం జిత్తంబు రంజిల్లి యద్దనుజుం డద్దరాదివిజునితో మడీయం బగు ప్రశ్నంబునకు సదుత్తరం బిచ్చి తేని నిన్ను నిడిచెద ననుపలుకు పలికి తనశరీరంబు డయ్యుటకు వెలుకం బాఱుటకుం గారణం బేమి యని యడిగిన నమ్మహీ సురవరుండు [3]వేగిరపడక కొండొకసేపు విచారించి మహాపురుషా నీయట్టి కృపాపరుం డడుగం దోఁచినతెఱంగునం జెప్పుట మేలు కాదె యాకర్ణింపు మని [4]సౌముఖ్యంబు నొంది.

---

380. 1. తనసుతు - ల. శ. వెక్కుపతులు. "శంతను" శబ్దముకొ ంతవిచారణచేయదగియున్న ది. మహాభారత నామానుక్రమణికయందు ఈశబ్దము 'శాంతను' అనియున్న ది. తెనుగులో ఇది ఆదిదీర్ఘముగా లేదు.ఆప్టేనిఘంటువు నందిది శంతను అనియేయున్న ది. శంతనుని కుమారుడు శాంతనవుడు అనగా భీష్ముడు.తెనుగు నందిది ఉకారాంతమా అకారాంతమా యని సందేహము కలిగించుచున్న ది. ఉకారాంతమైనచో శంతనుడు, శంతనువు అని రెండురూపములు రావలసియుండగా శంతనుడు అనురూపమే కన్పించును. శంతనువు అనురూపము లేదు. మను వటు, శబ్దములకు 'డుజ్'రాదు. అట్లే శంతను శబ్దమునకు 'వు' వర్ణాంతత లేదని యెంచవలెను. 2 పాదుకొనన్ - ఆ. ఈ. ఏ. క. చ.

381. 1 కరుణంబు - ఒ. ష. న. 2. సంశయంబున - ల. 3. వెరగుపడక - కొన్నిప్రతులు 4. సఖ్యంబు నొంది -ల

382. సీ. చుట్టాల నీ దగుచెట్టతనంబునఁ
బాసి పశ్చాత్తాపపరుఁడ వగుట
లేమి గల్గిన దుర్ల భామేయధనములు
గోరుట మొగమోటగూరి యొరుని
చేఁ బడ్డ నిన్ను గెల్చితి నని యాతఁ డు
బ్బుట కృప నుపకారమునకుఁ బాత్ర
ముగ నీవు చేసిన పురుషుఁ డామేల్ దన
యలఘు పౌరుషమునఁ గలిగె ననుట

ఆ. కుమతిజనులు నీదుగుణములు గొనియాడ
సిగ్గువడుచు బుధులచేతఁ బొగడు
గాన మరుగు చునికి వీనిలో నొక్కటఁ
గార్శ్యపాండురతలు గలుఁగు [1]ననఘ.

383. వ. అని వెండియు.

384. సీ. ఉచితంబుగా నెఱి నుగ్గడించినమాట
సభ యియ్యకొనమి వల్లభకు నీదు
తప్పు తెల్లం బయి తాపంబుఁ బొందంగఁ
దేర్పంగ నేరక [1]తిప్పికొనుట
నీసొమ్మునకు నొరుఁ డాసించుచుండంగ
దానిఁ దగరఁ డలఁచు చునికి
దులువ పిమ్మట నిన్ను దూషించుపలుకులు
[1]కులజులు నిజముగాఁ గొనుట నీవు

తే. మానుషంబుల నడపంగ మాయకానిఁ
గాఁగఁ జెలులు గాంచుట వగకఁ మిపేర్మి
దాని వెలిపుచ్చ [2]నోపమి వీన నొకటఁ
గార్శ్యపాండురత్వంబులు గలుగు ననఘ.

385. వ. అని మఱియును.

---

382. 1, నధివ-ల

384. 1. జనములు - కొస్పి[పతులు. 2. దోపమిదీన నొకట - ల.

386. సీ. భార్యపుత్త్రికుఁ డల్లుఁ డార్యవృత్తము లేమిఁ
గ్రుమ్మరించుట జనకుండు దల్లి
సోదరుల్ నవయుట యుర్వీసురుని గోవుఁ
దొలుమేనఁ జంపుట దుష్టబుద్ధి
భూసురదేవార్థములు పుచ్చికొనుట య
ర్థము గోలుపోక బాంధవులచావు
శాలిశు మొగమోటఁ బనిగొనఁగాఁ దన
యళమున కంతరాయంబు గలిమి

తే. పెద్దకాలంబు యత్నసంపీడ నొంది
చెల్లఁజేసినపని యొక్కపొల్లపగతు
చే నసిద్ధతఁ బొందుట వీన నొకటఁ
గార్శ్యపాండురత్వంబులు గలుగు ననఘ.

387. క. అని యి ట్లౌర్వుడఁ జెప్పిన
విని యద్దనుజపతి మెచ్చి విడిచెం గుంతీ
తనయాగ్రజ భూసురసాం
త్వన మిట్టిది యడుగు మింక [1]వలసినదానిన్.

388. వ. అనిన నజాతశత్రుండు గంగాపుత్త్రవదనంబునం జూడ్కి నిలిపి [1]మోడ్చిన కరంబులు శిరంబునం గదియించి.

389. తే. మమ్ము సంసారవార్ధి [1]పారమ్ముఁ జేర్చు
యానపాత్రంబు నీకరుణాతిశయము
యఖిలకల్మషములఁ బాపునట్టిదాని
వినఁగఁ గోరెద నొకపురావృత్త మనఘ.

390. క. మునిమనుజపతులసన్నిధి
నిను నీకృష్ణుఁడు మాననీయచరిత వే
డ్క నుపాసించుచు నున్నాఁ
డ ను త్తమప్రీతి [1]దాని నాకర్ణింపన్.

---

387. 1. వలచిన వానిన్ - కొన్నిప్రతులు.
388. 1. మొగిడ్చిన - ల.
389. 1. తీరమ్ము - ఈ. ఏ. ఐ. ఖ.
390. 1. నీత డాకర్ణింపన్ - ల. కొన్నిప్రతులు.

391. క. సమ్మోదమ్మున నేనుం
దమ్ములునుం దేల సత్క-థాకథ[1]నపర
త్వ మ్మాదరింపు మునివ
ర్గమ్మ నృపచయమ్మ్ం బులక రాజి వహిం పన్.

392. వ. అనుటయు భీష్మ్ండు.

393. క. పుణ్యం బగునితిహా స మ
గణ్యగుణా నీకుం జెప్పం గను [1]సుక్పతముం గా
రుణ్యనిధి సర్వలోకళ
రణ్యుండు గృష్ణుండు విను వరంబుం బడసితిన్.

394. క. పారాళర్యాదిమునులు
నీరాజన్యులను వినికి యెంతకు లే ది
గారాము నాకుం బర మో
దారపదావా ప్తి గాదే ధర్మతనూజా.

395. వ. నీయడిగిన యట్టిదానికి నొకయితివా సంబుగల దది యుమామ హేశ్వరసంవాదం బనం బరగుం బౌరవో త్తమా యప్పురావృ త్తంబు ప్రవ ర్తించుటకుం గతం బై నకథ మున్ను నెపి మటి దానిం జెప్పిన నొప్పి యుండుం గావున నప్పరిపాటిం జెప్పెద నవధానపరుండ వయి యాకర్ణింపు మని పలికి హరికిం బరమభ క్తిం బ్రణమిల్లి యప్పాండవముఖ్య[1]ముఖచంద్రచంద్రికం దనవి లోచనచకోరంబు లాన నమ్మానన పతికి నమ్మాననీయమతి యి ట్లనియె.

—:భీష్ముడు ధర్మజున కు శ్రీకృష్ణునిచరిత్రంబు చెప్పుట:—

396. క. తనయునిం బడయుటకై తప
మొనరింపంగ రుక్మిణియు సముత్సుకవృ త్తిం

---

391. 1. నమునన్ మమ్మాదరింపు - ల.

393. 1. మమతలు కారుణ్య - ల.

395. 1. ముఖచంద్ర చంద్రి - ల; ముఖచంద్రి - వా. పెక్కుప్రతులు.

దనతో రాఁ దుహినాద్రికిఁ
జనియెం గృష్ణుండు మునులు సంతస మందన్.

397. వ. ఇట్లు[1]చని ద్వాదశవార్షిక వ్రత[1]క్లిష్టుండై యున్నకృష్టుం గాన మునీంద్రులు నారదపర్వతవ్యాసవాల్మీకిదేవలకాశ్యపప్రభృతులు శిష్యవర్గంబుతో వచ్చిన వారలం బాద్యాసనాదిసముచితార్చనంబుల సంభావించిన వార లద్దేవునిం బరివేష్టించి పుణ్యగోష్ఠి నడపుచున్న సమయంబున.

398. తే. అతని ముఖమున వెడలి మహాగ్ని యమ్మ
హీధరము విపినంబుల నేర్చేఁ బఱి
మృగయుతంబుగ సిద్ధసాధ్యగణములు
సమాకులత్వంబుఁ బొందఁ బెల్లడరి యధిప.

399. క. ఆ కృష్ణుఁడు నిజసౌమ్యా
లోకనమున నాశిఖిని [1]మలుఁగఁ జేసెం బూ
ర్వాకారత నవ్వనము ని
రాకులతం బొల్చె నది మహోద్భుత మయ్యెన్.

400. తే. దాని కమ్మును లెల్లఁ జిత్తమున భయము
విస్మయంబును బెనఁగొన వెఱఁగుపాటు
గదిరి చిత్రరూపంబులకరణి నుండ
వారిఁ గన్గొని రుక్మిణీవల్లభుండు.

401. వ. మీ రియనలంబు తెఱం గేమిగా [1]నెఱింగితి రున్నరూ పెఱింగింపవలయు ననుటయు వారలు సభక్తికంబు లగు చిత్తంబులతోడ.

402. క. దేవా విశ్వము గలుఁగుట
నీవలనన యడఁగుటయును నీయంద భవ

---

397. 1. నిష్ఠుండైయున్న - ల. వీ. శ. ష. స. కొన్నిప్రతులు.

399. 1. నులుగ - శ. ర; ములుగు- సూ. ఈపాఠమున వాక్యార్థముసరిగా అన్వయించుటలేదు.

401. 1. భావించితిరి యున్నరూపు - ల.

ద్భావాధీనమ సకల
స్థావరజంగమసమాహిత[1]త్వం బెల్లన్.

403. తే. నీవు మమ్ము బోధింపఁగా నేర్తు గాక
యిమ్మహానలస్ఫురణంబు నిట్టి దనఁగ
నేము నేర్తుమె యేమియో యెఱుఁగకునికిఁ
గాదె నివ్వెఱపడితిమి కమలనాభ.

404. వ. అనుటయు భవదీయచేతఃప్రసన్నత[1] గాదె జగంబుల వర్తనంబులకు నాధారంబు.

405. క. కావున మీకుం బ్రియముగ
నీవహ్ని తెఱంగు దెలియ [1]నెఱిఁగించెదఁ జి
త్తావిలత విడువుఁ డని కమ
లావరుఁ డి ట్లనియె వారలకుఁ[2] గురువర్యా.

406. క. ఒకదానవుఁడు జగన్నా
శకుఁ డిత్తటిఁ గలఁడు వానిఁ జంపుట కేఁ బూ
నక యునికి గలిగె వాఁ డ
స్త్రకళావిదుఁ డగుట నాకతంబున నగుటన్.

407. క. కడుఁ గ్రొవ్వి వాఁడు లోకము
నుడుకులఁ బెట్టంగ [1]విసివి యుగ్రతపమునం
గొడుకుఁ బడసి యద్ధనుజునిఁ
బొడవడఁగింపం దలంచి భూరివ్రతమున్.

408. చ. సడప మదాత్మ యగ్ని యయి నావదనంబున నిర్గమించి యె
క్కుడు[1]పడి పద్మగర్భకడకుం జనె నమ్మహితుండు మన్మథుం

---

402. 1. తంబెల్లగనన్ - అ. ఈ.
404. 1. తచూ వె - ల. శ. ష. కొన్నిప్రతులు.
405. 1. నేజెప్పెదజి - పెక్కుప్రతులు. 2. కువంశవరా - పెక్కుప్రతులు; కువరదుండై - ఉ. ల; కుమధురోక్తిన్ - ఊ. కుధీరవరా - ఓ.
407. 1. గదిరి, గవిసి - అనిపాఠములు.
408. 1. వడిపద్మ - శ. ష. కొన్నిప్రతులు

గొడుకుగఁ బంచి వే తను మగుడ్పఁగ వచ్చేఁ గడంగి పోవున
ప్పుడు వన మేర్చె నేను గృపఁ బూర్వవిధం బొడఁగూడఁ జూచితిన్.

409. వ. ఇది యద్దహానంబు తెఱఁ గని చెప్పి యప్పరమపురుషుం డమ్మునివరులతో మఱియును.

410. సీ. లోకత్రయంబున మీకు నవిదితంబు
లేదు త్రికాలసంవేదులార
యుత్తమంబగుపురావృత్తంబు చెప్పి కృ
తార్థుఁ జేయుండు న న్ననిన వాఁడు
సవినయంబుగఁ గృతాంజలు లయి మ మ్మింత
పెద్ద సేయుదె నీవు పెద్దలకును
బెద్ద వయత్నసంభృతజగ త్త్రయుఁడవు
విశ్వప్రకార[1]సంవిదుఁడ వేము

తే. నీయెఱుంగని యితిహాస మేఁటిగమున
నెఱిఁగి చెప్పుదు మనవుడుఁ జిఱుతనగవు
మోమునకుఁ జెన్ను సేయ నమ్మౌరహారుండు
వారలకు నిట్టు లనుఁ గురువంశవర్య.

411. క. మానుషయోని జనించితిఁ
గాన మదీయ మగుబుద్ధిగౌరవము దదీ
యానుగుణతోవపహితము
గా నెఱుఁగుఁడు మీరు నెప్పుకత విను [1]టసదే.

412. చ. అనుటయు వార లందఱు ప్రియంబున దానికి నియ్యకొన్న నె
మ్మనములతోడ నీపనికి మాన్యచరిత్రుఁడు నారదుండ త
క్కిన పెఱవారు చాలరు ప్రకీర్త్యవివేకుఁడు కృష్ణుఁ డర్థితో
వినఁగఁ బురాతనం బయినవృత్తము నమ్మని చెప్పుటొ [1]ప్పగున్.

---

410. 1. శసంవిదుడ - కొన్ని|పతులు; రైకవిదుడ వాని - ల.

411. 1. టరుదె - కొన్ని|పతులు.

412. 1. టొవ్వెడున్, డొవ్వెడున్ - అనిపాఠములు.

413. చ. అని తగ నేకవాక్యతఁ బ్రియంబున నాతనితోడ నీవు మున్
కనినది విన్నయట్టిది ప్రకామకుతూహలచిత్తుఁ డైనకృ
ష్ణుని వినిపింపు నావుడు మనోజ్ఞకథాకథనంబునందు వే
డ్క నిగుడ నమ్మునీంద్రుఁడు వికాసము[1]నన్ మొగ ముల్లసిల్లఁగన్.

-: ఉమామహేశ్వర సంవాదంబను నితిహాసము :-

సం. 13-215-1 (కుంభ)

414. క. నారాయణసోహార్ద్రో
దారత్వవిభూతి మున్న తనకుఁ గలిమి న
న్నారాయణుని మనోరథ
మారం [1]బూరించె శంకరాంబికలకథన్.

415. వ. అత్తెఱంగు వివరించెద నట్లు సమస్తసంయమిసంఘంబును బ్రస్తుతిపూర్వకం
బుగా నియోగింపం బ్రియంబునం బురాతనకథా కథనంబునకుం బూని
యద్దేవముని యద్దేవకీనందనునకు వందనం బాచరించి తద[1]భివందనంబు
వడసి యవ్విభున కి ట్లనియె.

416. తే. తీర్థభజనంబునకు నెందుఁ దిరుగుచుండి
యిత్తుషారనగంబున కేను వచ్చి
కంటి రమణీయ మగుకేళి[1]కావనంబు
సకలతరువల్లరిగుల్మచారు[2]తలము.

417. క. కోకిలకులగంధర్వా
నీకధ్వను లెనసి బెరసి నిగుడఁగ నమరీ
లోకభ్రమరీమండలి
కా[1]కలకలనాదములును గలసి చెలంగన్.-

---

413. మోమునదొంగలింపగన్ - ఊ. చ.

414. 1. బూజించె - ల. కొన్నిప్రతులు,

415. 1. దభివాదనంబు - స; దనుమతంబు - ఎ. ఒ. ఓ. క.

416. 1. కాననంబు - ల. 2. తరము - పెక్కుప్రతులు.

417. 1. కలనాదముల పొందు గలిగి చెలంగన్-కొన్నిప్రతులు.

418. వ. ఒప్పునవ్వనంబునం గనక[1]స్థలంబున శార్దూల చర్మ వసన భుజగాభరణ భసితాంగ రాగ [2]విరచితాలంకార చారుదివ్యదేహుం డగు మహాదేవుండు సురసిద్ధసాధ్య విద్యాధర మునిపుంగవ భూతగణపరివృతుం డయి యున్న నప్పేరోలగంబున నేనును సముచితప్రకారంబున నయ్య[3]నిరూపణీయప్రకారుం గొల్చి యుండితి నట్టిసమయంబున.

419. సీ. పుణ్యాంగనాకారములు దాల్చి పుణ్యాన
దీనివహంబులు దిశలు గొల్చి
చనుదేర శంకరసదృశపరిష్కార
కల్యాణతనువై న గౌరి వచ్చి
వెనుకదిక్కున మెలుపునఁ జేరి మోమున
కలఁతి నవ్వినునుడిచెలువు నొసఁగఁ
దమ్మిజేకుల నుల్లస మ్మాడు తనమృదు
కరయుగ్మ[1]మునను శంకరునినేత్ర
ఆ. యుగ్మమల్ల మూసి యున్నంత లోక మ
నర్కచంద్రతారకాగ్ని యై మ
హాంధకారమగ్న మగుటయు సంక్షోభ
మందె భూత[2]సముదయంబు లెల్ల.

420. ఉ. అప్పుడు ఫాలలోచనము నప్పరమేశుఁడు విచ్చె విచ్చినం
గప్పిఁ దదగ్నిజిహ్వాలు నగం బఖిలంబును గౌరిదేవి య
ట్లొప్పమి తండ్రి కైనఁ గని యుల్లము బెగ్గిల నీశునంఘ్రులం
గప్పఁగ మౌళిభూషణముకాంతి ప్రణామము సేసెఁ జేసినన్.

421. ఆ. హరుఁడు కరుణఁ జూడ నాహామవన్నగ
దాహ ముడిగి శోభితత్వ [1]మొలసె
నార్య పరమవిస్మయముఁ బొంది యాపర్వ
భువన[2]కర్తతోడ సవినయముగ.

---

418. 1. తటంబున - చ. 2. విలసితాలంకార - ఎ. ఐ. ఖ. శి. ణిమాద్యష్టరూప రమణీయ - శ. ష. స.
419. 1. కమునశంకరుని - పెక్కుపతులు. 2. సంచయంబుల్లె - ల.
421. 1. మొందె - ఉ. ఔ. 2. భర్తతోడ - ల పెక్కుపతులు

422. సీ. నిటలంబుకను దెఱచుటకుఁ గారణ మేమి
సర్వేశ యిది రహస్యంబు గాక
యున్నేనిఁ జెప్పవే యన్న నద్దేవుండు
కాంత నీ కెఱిఁగింపఁ గానియట్టి
పని యొందుఁ గల్గునే వినుము లోకాత్మక
త్వము నాకుఁ గల్గుటవలనఁ జేసి
న న్నేది యొందిన నన్నిలోకంబుల
నది యొందుఁ గాన నాయంబకములు

. నీవు మూఁ యఁగఁ దిమిరంబు నిఖిలలోక
చయముఁ గప్పిన భూతము ల్‌ భయముఁ బొందె
నీకరంబులు ద్రోవక చీఁకటియును
జెఱచుటకు ఫాలనేత్రంబు దెఱువ వలసె.

423. వ. అనిన విని యంబిక తనకు నడుగవలయునట్టివి యడుగుటకు [1]నది యవసరంబు
గాఁ గనికొని యక్కఁపర్ది కిట్లనియె.

424. క. నాలుగుముఖములు నీకు
న్నాలనయన కలుగఁ గారణం బేమి మధు
శ్రీలాలిత్యాస్పదవా
క్యాలీకలనమున నాకు నానతి యీవే.

425. వ. అనిని విని యమ్మహాదేవికి న[1]ద్దేవుం డిట్లను దైత్యులు సుందోపసుంద లన
నిర్వురు[2] గలరు వార[3]లవార్య భుజవీర్య శౌర్యసంపన్నులు నస్త్రశస్త్రావధ్యు
లునై యుండుదురు వారలవినాశంబునకై మయుండు లోకంబులం
గల[4] యొప్పులం దెల్ల నుత్తమసారంబులు దిలప్రమాణంబు లాహరించి
యొక్కకామినిం గావించి తిలోత్తమ యనుపే రిడి నాకడకుం దెచ్చిన
నచ్చెలువ నాకుం బ్రదక్షిణంబుగా వచ్చునెడ నే నిది దేవకార్యంబు సేయ
[5]నోపుఁ బో మ్మను తలంపుతో నత్తరుణి తరిగిన దిక్కుదిక్కున కొక్కొక్క
మొగంబు దాల్చి దానిం బరీక్షించితి నాఁటం [6]గోలెఁ జతుర్ముఖుండనై
యుండుదు.

---

423. 1. నిదిసమయంబని-వీ. శ. ప స.

425. 1. నమ్మహాదేంవుడిట్లను-అ. ఈ; నద్దేవదేవుడిట్లను-ఉ. ఖ. వీ. శ. ష. 2. రుదైత్యులు గలరు - ఇ. ఏ. ఐ వీ. శ. ష. 3. లవార్యశౌర్యులు భుజవీర్య సంపన్నులు - శ.ష. 4. యొప్పిదం బులందెల్ల - ఊ. ఏ. నోపు నాకోయను - వీ. శ. ప. 6. దొడంగి - కొన్నిప్రతులు.

426. చ. అన విని గౌరి నీకు భువనాధిప కంఠమునందుఁ గప్పు గ
ల్గినకత మేమి నాకు నెఱిఁగింపుము నావుడు దేవదై త్య్య లం
బునిధి సుధార్థమై తరువఁ బుట్టి విషంబు త్రిలోకభీకరం
బనితరసాధ్యమై యొదవె[1] న త్తటిఁ దాల్చితి దానిఁ గుత్తుకన్.

427, తే. అటు కంఠంబునందు మహావిషంబుఁ
దాల్ప నీలతగల్గిన దానఁ జేసి
కమలజాది[1]సురులు నీలకంఠుఁ డనుచు
ననుఁ గొనియాడి రప్పుడు నలినవదన.

428. వ. అని చెప్పి శంకరుం డింక నేమి యడుగ వల తడుగు మనుటయుఁ[1] బార్వతి పినాకం బెల్లయాయుధంబులకంఱె మెచ్చి పట్టుదు దినికిం గతం బెయ్యది యని యడిగిన నామృడుం డామృడాని కి ట్లనియె.

429. సీ. ఆదియుగంబున నబల కణ్వుం డను
సంయమి తపము నిష్ఠానిరూఢి
మెయిఁ జేయఁ బెరిఁగె వల్మీకంబు తనువు ము
[1]నుంగ నప్పుట్ట వేణువును బుట్టె
విను లోకసామాన్యఘనత [2]గాకుండ ము
హోద్భుతాయామంబు నధిక మైన
పరిణాహమును గల్గె బ్రహ్మ యమ్మునికిఁ బ్ర
త్యక్షమై వర మిచ్చె నతనిమీఁదఁ
ఆ. బెరిఁగి యున్న వెదురు గర మర్థిఁ దాఁ బుచ్చి
కొని జగద్ధితంబు గోరి చేసె
నాకు [3] విష్ణునకుఁ బినాశకశార్ఙ్గము ల్గ
ఖండమున నొలర్చె గాండివంబు.

---

426. 1. వునత్తరి - కొన్నిప్రతులు.
427. 1. నురలు - ఇ. ఊ. ఎ. ఏ. ఐ. ఒ. ఔ. క. ఖ. శ.
ఇది సంస్కృత సమాస గతమై యుండుటచేత కమలజాదినురులు అనియేకావలెను 'నురలు' అనుట విచార్యము.
428. 1. యుఁ బినాకంబెల్ల-వా. వీ. శ. ష; యుఁ బార్వతి వినాకంబెల్ల - పెక్కుప్రతులు.
429. 1. నుగగప్పటయునువేణువును - స. 2. గాకందు - పెక్కుప్రతులు. 3. గృష్ణనకు - ల.

430. వ. ఇవ్విధంబున విండ్లు మూఁడు గావించి లోకహితం బాచరించి యవ్వీరించి యమ్మ్మాఁడవవిల్లు దాఁ గైకొని తనలోకంబునకుం జనియె నిది పినాకంబు సంభావనీయంబైన తెఱం గని చెప్పిన.

431. క. విని గిరితనూజ పెఱవా
హనముల నొల్లక వృషంబు నఖలేశ్వర నె
మ్మనమునఁ గైకొని యెక్కుఁడు
వినఁగా నే వలతుఁ జెప్పవే [1]కారణమున్.

432. వ. అనిన నద్దేవుఁ డమ్మహాదేవి కిటనియె.

433. సీ. హిమవన్నగంబునం దేను లోకహితార్థ
మైన మహాతప మాచరింప
గోవులు చుట్టుఁ దేఁకువ [1]సెడి తిరిగి నన్
సంకటపెట్టినఁ బంకజాక్షి
కోపించి మూడ సంతాపాకులత్వంబుఁ
బొందె గోకుల మరవిందభవుఁడు
నమరులుఁ జనుదెంచి ప్రార్థించి వృషముఁ గా
నిక యిచ్చి కరుణ జనింపఁ బలికి

తే. నాకు గోపతి యనియెడు నామ మిచ్చి
రపుడు [2]గోబాధ మాన్చి రయ్యమలవృషము
వాహనముఁ గేతువును గా శివప్రచార
మాచరింతు నెల్లెడ నది యాది గాఁగ.

434. వ. అనుటయు నంబిక యప్పరమేశుతో నీవు పరమశుచులును రమణీయంబులు నగు నివాసంబుల వసియింపక యశుచియు గేశాస్థికపాలదుర్గంధదుర్దర్శంబు నై నశ్మశానంబున నునికిఁ గతం బేమి యనిన నతం డిట్లనియె.

-: శివుఁడు పార్వతికిఁ దనశ్మశానవాసతకుఁ గారణంబు చెప్పుట :-

సం. 13-207-1 (కుంభ)

435. ఉ. క్రూరపుభూతముల్ జనుల ఘోరవిధంబుల ముట్టి యెప్పుడున్
మారణ మాచరింపఁగ సమస్త[1]జనంబులు నాశమొందఁగా
వారిజసంభవుం డెజిఁగి వచ్చి ననుం దగఁ గాంచి తత్ప్రీతి
కారము సేఁతకై వినయగౌరవ మొప్పఁగ వేఁడె వేఁడినన్.

---

431. 1. కరుణమెయిన్ - ఆ. ఉ. ఔ.
433. 1. లేకచేరినన్ - ఇ. ఏ. వి శ. ష. 2. గోగణముబ్బెనయ్యమల - ల.
435. 1. జగంబులు. - అ. ల.

436. వ. [1]నిశ్చితంబుగా నొక్కొడ నుండి లోకంబులు రక్షింపవలయు నని తలంచితి నట్టి యెడ.

437. తే. మోక్షపరులు శుచి[1]స్థానముగఁ బ్రశంస
సేయుదురు విజనత్వవిశేష మెఱిఁగి
కాని [2]యింపై శ్మశానంబు మానసమున
నొలసెఁ గావున నయ్యెడ నునికి గలిగె.

438. చ. అచటన యుండి లోకముల నన్నిటి వాత్మఁ[1]దలంచి రక్ష సే
యుచు విహరింతు భూతచయ మొక్కటఁ గూడి చరించుచున్కికిం
బ్రచురకుతూహలుండ నయి రాగముఁ బొందుదు నట్లు గాన నా
[2]కచటు నివాస మయ్యె విను మన్యతలంబులు దానిఁ బోలునే.

439. తే. అనిన భసితాంగరాగంబు నస్సఫణధ
రాభరణములుఁ బరశుశూలాయుధములు
నై మహోగ్రత భీకర మైనరూప
మభవ యేల కై కొంటి వీవనియె గిరిజ.

440. వ. అనుటయు నమ్మహేశ్వరుం డాపరమేశ్వరితోడ.

441. సీ. లోకస్వరూపంబు లోలాక్షి రెండు వి
ధమ్ములు శీత [1]ముష్ణమ్ము నాఁగఁ
జను నివి రెంటను సకలంబు గ్రథిత మై
యుండు సౌమ్యాగ్నేయ యోగకలిత
మఖిలజగంబు సౌమ్యము విష్ణుఁ డాగ్నేయ
మేను [2]వహింతు మయ్యురుదెఱంగు
[3]లెనయుటఁ గొని భరియింతు నీవిశ్వంబుఁ
గావున నాగ్నేయభావ[4]రూఢ

---

436. 1. అదికారణంబున నయ్యెడ నునికి గలిగె - ఆ.

437. 1. స్థానముగ - ఆ. ఈ. ఏ. ల. 2. యిట్టి - ల.

438. 1. నెరింగి-కొన్నిప్రతులు. 2. కచట - కొన్నిప్రతులు.

440. 1. తోనిట్లనియె - ఆ.

441. 1. మూగష్మమ్మునా - ఆ ఎ. 2. ధరింతు - వెక్కుప్రతులు. 3. నెనయుట - కొన్ని ప్రతులు.

తే. యైన యాకృతి లోకహితారముగ వ
హించినాఁడ నిం కెయ్యది యీవు నన్ను
నడిగె దడుగుము నావుఁడు నార్య సోముఁ
దలఁ బ్రియంబున నేటికిఁ దాల్చి తనియె.

442. చ. అనవుఁడు దక్షుయజ్ఞమున కల్గిననాఁడు సురాలి కేను బీ
డన మొనరించుచోట వికటంబుగ సోమునిమేను ద్రొక్కఁగా
నను [1]శరణంబు వేఁడిన మనంబున నక్కటికంబు [2]వుట్టి చే
సిన దురితంబు సోము నిటు సేయక పో దని మౌళిఁ దాల్చితిన్.

443. చ. అన విని కొల్చియున్న మును లందఱు నీకు దయావిశేషము
న్మనముల మెచ్చి పొంగి యభినందనపూర్వము గాఁగ భక్తియున్
వినయము నుల్లసిల్లఁ బదివేల విధంబులఁ బ్రస్తుతించి ర
య్యనుపమధాము గౌరి సమయం బిది నా కని మోడ్పుఁ[1]గేలితోన్.

444. తే. లోలలోచనదీప్తులు బాలచంద్ర
భూషణుని[1] వదనంబునఁ బొలయ మునుల
మానసంబులు సంప్రీతి నూన సాంత్వ
[2]నస్వరంబున ని ట్లను నలిన[3]నాభ.

445. క. వర్ణాశ్రమధర్మము లభి
వర్ణింపుము వేదనిరతవత్సల యవి నా
కర్ణములతో నఖిలజన
కర్ణంబులఁ బొంది పుణ్యకర్తృత యొసఁగున్.

446. వ. అనియె నని యిట్లు గౌరి లోకహితారంబుగా వర్ణాశ్రమధర్మంబులు పరమే
శ్వరు నడుగుటయు నారదమునిఁ కృష్ణునకుం జెప్పినతెఱంగు భీష్ముండు
ధర్మ[1]జునకుఁ జెప్పుట యుపన్యసించిన నాక[2]ర్ణించి.

---

442. 1. నభయంబు - ఊ. ఓ. 2. బుచ్చి నేసిన - ఆ.

443. 1. గేలుతోన్ - ల. కొన్నిప్రతులు.

444. 1. పదాంబుజమున బొలయ - ఐ. ఖ; కొప్పునం ప్రీతి బొలయ - ఔ. 2. స్వనంబున ఆ. ఇ. ఊ. ఎ. ఏ. ఐ. 3. నేత్ర, వదన - అని పాఠములు.

446. 1. తనయునకు - ల. వెక్కుప్రతులు 2. ర్ణించి జనమేజయుండు వైశంపాయనుతోడ-ఐ. ఖ.

447. క. మునివర నాదగుచిత్తం
బునఁ గౌతూహలము చాల మొలతెంచి తలి
ర్పున [1]నెలరాఁ రెడు నేర్పడ
[2]వినిపింపుము మీఁదికథ సవిస్తారముగన్.

448. వ. అని యడుగుటయు.

449. మ. [1]స్ఫుట [2]తత్త్వోదయ సంభృ[3]తైక మధురా భూతైక రఙ్ఞా[4]ధురా
తటినీఫించమనోజ్ఞ మౌళిలలితా [5]దాంతాత్మ [6]సంకీలితా
త్రుటితా[7]పత్వ సమున్న తాశ్రితజనా దూరాంజనాస్రవతో
త్కటశీలావనలోల దివ్యహృదయా ధర్మప్ర[8]సన్నోన్నదయా.

450. క. దేహాభిమానసంభృత
మోహత మోనిరసనాభిముఖభూరివే
కాహీన మహోత త్త్వస
మాహిత చిన్మాత్రరూప మధురిమ సుభగా.

451. మాలిని. త్వరితనిహితగాఢధ్యాయి సమ్మోద[1]వాదా
స్ఫుర[2]దరి దృఢ శూలస్ఫూర్తి సంశ[3]స్తహస్తా
తరణిశశిమయతోయ్వదారతాచిత్రనేత్రా
పరమనియతినిష్ఠా భవ్యహృత్పద్మసద్మ.

గద్యము : ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతంబైన శ్రీమహాభారతంబున నానుశాసనికపర్వంబు
నందుఁ జతుర్థాశ్వాసము.

---

447. 1. నలరారెడు - వీ. శ. ష వెక్కుప్రతులు. 2. వినువింపు - కొన్నిప్రతులు.

449. 1. స్ఫుటితత్త్వామల సంభృత్తైక్య మధురా - స; స్ఫుటితత్వద్వయ - అ. ఈ.
2. తత్వంపద ఏ. ఐ. ఖ. శ ష. 3. తైక్య మధురా - అ, ఉ. ఊ. చ. ల.
4. సుధా-అ ఈ 5. దాంతత్వ సంకీలితా-ఊ 7. సర్వసమున్నత.అ.ఈ.సంకల్పితా-చ
8. తాపోపయా - ఆ. ఎ; ధర్మప్రసంపద్ధయా - స; ధర్మప్రతీపాలయా - స; ధర్మాత్మ
సమ్యగ్ధయా - ఐ. ఖ.

451. 1. నాదా - ల; పాదా. - అ. ఆ. ఈ. ఔ. క. ఖ. 2. దతిధృఢ - కొన్నిప్రతులు
3. సక్త హస్తా - ష.

శ్రీ మ దా ం ధ్ర మ హా భా ర త మ ు

ఆనుశాసనిక పర్వము - పంచవ ాశ్వాసము

—o—o—

1. క. [1]శ్రీకాళీత్వాదర సు
శోకాలోకన విలాస [2]సుస్థిర[3]భవనా
శోకము[4]దాద్యవధూతి
వ్యాకోశవివేకభవన హరిహకనాథా.

-: శివుఁడు పార్వతికి వర్ణాశ్రమాచారంబులతెఱఁగెఱిఁగించుట :-

సం. 13-123-23 (అను. 1 - 15)

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కి టనియె.

3. తే. అట్లు గంగాత్మజుండు ధర్మాత్మజునకుఁ
జెప్పి యటమఁ గౌరవశ్రేష పద్మ
నాభుతో నవ్విధంబున నారసుండు
పార్వతీదేవిప్రశ్న ముపన్యసించి.

4. వ. ఇటనియె నప్పర్వతరాజపుత్రి ప్రార్థించిన నప్పరమేశ్వరుండు పరమాదర
భరితుండై .

---

1. 1. శ్రీకారత్వాదర-జ; శ్రీకారిత్వాదర-ఇ. ఉ. ఊ. ఓ. ఔ. శ. ష. స; శ్రీకుధరభవాదర-ఐ. ఖ; శ్రీకరవర సుశ్లోకశ్లోకాలోకనవిలాస - ఏ. శ్రీకారిత్వత్పటుస శ్లోకా - అ. ఈ.
2. సుస్థిత - ఓ. చ. జ. ఞ. విలసల్లోక అ. ఈ;భువనా శ్లోక - జ;భువనాలోక - కొన్ని ప్రతులు. 4. దాత్తవధూత వ్యాకోచ, దాత్త విభూతి వ్యాకోచ, దావ్యయ దూతివ్యాకోచ దావ్యవధూతివ్యాకోచ అనిపాఠము లు.

5. సీ. అజుఁడు ముఁ లోకహితార్థంబుగా బ్రాహ్మ
ణులను సృజించి రాజులను వైశ్య
లను శూద్రులను గ్రమం బొనర్పంగఁ గల్పించె
నాజాతులకు నోలి నతనిముఖము
బాహులు నూరులుఁ బదములు సంభవ
స్థానంబు లగుట[1]యుఁ దారతమ్య
భాగిను లగు[2]నని పార్వతి [3]కాతండు
తత్తదాచరణీయధర్మములును

ఆ. వినుము విస్తరించె విప్రులు లోకధా
రకులు వారియెడఁ బరాభవంబు
సేఁత యెల్ల చేటుఁ జేయు సమ్మానదా
నములు సకలశోభనము [4]నొనర్చు.

6. చ. ప్రియ [1]మటీయజ్ఞు నేనియు దరిద్రుని[2]నేనియు [3]విప్రుఁ గందఁజేఁ
త యుభయలోకసౌఖ్యములు [4]దవ్వుగఁ జేయుఁ దదీయ మైననిం
దయు ననుఁ బెట్టుదిట్టుట యధర్మత నాతనిసొమ్ము పుచ్చికొం
[5]టయును మదర్థముం గొనుట డాఁపక చెప్పితి [6]నిక్క మింతయున్.

7. వ. అని పలికి యి ట్లనియె.

8. సీ. అధ్యయనంబును యజనంబు దానంబు
నధ్యాపనంబును యాజనముఁ బ్ర
తిగ్రహంబును బ్రశాంతియుఁ దపస్సత్యశౌ
చంబులు విప్రధర్మంబు లాప
దలఁ దక్క నతనికి వలవదు వాణిజ్య
మగ్ని [1]కార్యంబు శూద్రాన్నవర్జ
నము నిజదారసంగమనియమంబును
నిరుగ్రొద్దు గుడుపును హింసలేమి

---

5. 1. దత్తారతమ్య - పెక్కుప్రతులు. 2. టది,నవి - అనిపాఠములు. 3. యాభంగి, యడుగంగ- అనిపాఠములు. 4. లొనర్చు - పెక్కుప్రతులు.

6. 1. మతి - జ. 2. నైనను - పెక్కుప్రతులు. 3. విప్రుకెగ్గు (నగాగమలోపము)- ఎ. ఒ. క; విప్రుఁగుంద - అ. ఈ. ఐ ఖ. జ. 4. దప్పఁగ - ఎ. ఒ. తప్పఁగ - శ. ష. 5. టయునవి పాపముల్ - ఉ. ఔ. 6. దోషమింతయున్ - స; నీకునింతయున్ - ఏ.

8. 1. కృత్యముమానుట నుచితంబునిజదార - ఉ. ఐ. ఔ. ఖ. ఈ పాఠము చివరివరకును నిర్వహింపబడుటలేదు.

ఆ. యును నివాసశుద్ధియును నతిథిప్రియ
త్వంబు బ్రాహ్మణులకు వలయుఁ దపము
[2]పేర్మి సాధనముగ ధర్మమూలముగ వా
రల సృజించెఁ గాదె నలినభవుఁడు.

9. ఆ. ఈ తృతీయులకు విప్రసంరక్ష ముఖ్యధ
ర్మంబు సరణి వారిరక్షణమునఁ
గాని బ్రదుక దమ్మహాసుభావుల పాల
నంబు సేయ శోభనంబు నొందు.

10. క. రమణీ యధ్యయనము యజ
నము దానము సాధుపోషణము దుర్జనులన్
దమియించుటయు సమస్తా
హాము [1]కల్మియు [2]ధృతియు నృపుల కగుధర్మంబుల్.

11. తే. శస్త్రజీవికయును నరిషడ్భాగ
మాహరించుటయును భృత్యనరయుటయును
బ్రజ వివాదంబు వినుచోటఁ బక్షపాతి
గామియును రాజులకుఁ గృత్యకర్మకోటి.

12. సీ. వణిజులు లోకప్రవర్తనంబుల కెల్ల
నుపకారకులు గృషియును ననేక
భంగి బేహారంబుఁ బసులఁ[1]బెంచుటయుఁ [2]గృ
త్యంబులు వారల కధ్యయనము
యజనంబు దానంబు నర్హా[3]కర్మంబులు
ద్వైవర్ణికద్విజత్వమ్మ్మకతన
నాతిథ్యములు విధేయములు వారికిఁ దిల
గంధరసముల విక్రయము దగదు

---

2. తత్సుసాధనముగ - ఉ. ఔ.

10. 1. కల్మియు నృపుల ధర్మమగుకర్మంబుల్ - ఎ;2. నృపులకర్హమగుధర్మంబుల్ - ఓ క.

12. 1. బెన్చుటయు - అ. ఈ. ఉ. శ. ష. బెంచుటయును గర్తవ్యమగువారి కధ్యయనము - ఊ; 2. ఇచ్చట అఖండయతిచెల్లుచున్నది. కృత్యమ్ములవారలకు సధ్యయనవిధియు - ఉ. ఔ. శ. ష. 3. ధర్మంబులు - కొన్నిప్రతులు; ధర్మములుత్రైవర్ణికుల్ ద్విజుల కవశ్యములగుట - ఉ. ఔ.

తే. మూఁడుజాతుల [4]శుశ్రూష మూలకార్య
గతి తదుపయు క్తి శూద్రులకలిమి నడచు
వారు శుశ్రూషకులు విప్రవందనంబు
వినయ మక్రూరు లగుట తద్విహితకృతులు.

13. క. తనతనవర ంబునకుఁ ద
గినయాచారంబు నడపి కిల్బిషరహితుం
డనఁ బరఁగు [1]నెల్ల వారికి
విను [2]మున్మను జన్మసౌఖ్యవిభవము గల్గున్.

14. వ. ఇవి వర్ణధర్మప్రకారంబు లింక నాశ్రమధర్మంబులు వివరించెద నాకర ింపు మని పలికి పార్వతికిఁ బరమేశ్వరుం డి ట్లనియె.

15. సీ. బ్రహ్మచర్యవ్రతపరమనిష్ఠయు గురు
నాశ్రయించుటయు నధ్యయన[1]కృతియు
నగ్నికార్యంబు గుర్వరసంచారంబు
భైక్షచర్యయుఁ గమలాక్షి బ్రహ్మ
చారిధర్మంబు లాశ్రమముల కెల్ల
నాశ్రయణీయమై గృహస్థత్వ మొప్పు
శౌచంబు నిజదార[2]సంతుష్టియును బంచ
యజ్ఞంబులును నిగమాభిగతియు
తే. దానహోమ[3]దయాతిథి [4]మాననములు
వలయు గృహమేధి[5]కిని వనవాసవన్య
భోజన బ్రహ్మచర్యజటాజినప్ర
ధారణములు వానప్రస్థ ధర్మకోటి.

---

4. కును శూద్రమూల, కునుశూద్రముఖ్య - అనిపాఠములు; భక్తియమ్ముల వహించి తదుపబోధితక్రియలందుఁబొదలినడచు - ఉ. ఔ.

13. 1. బెల్లవారికి - ఆ; నెవ్వఁడాతఁడు - ఊ. 2. మున్ననుజెప్పు - ఔ; మున్ననుజన్మ - ఒ. వీ.

15. 1. విధియు - పెక్కువ్రతులు; రతియు - అ. ఉ. ఔ. శ ష. 2. సంతృప్తియును - ఓ. క. 3. దయావిధి మాననములు - ఇ; దయావిధి మానసములు - ఒ; దయాతిసన్మాన సంబు - ఉ. 4. మానసములు - అ. ఆ. ఈ. ఒ ఓ. క, చ. 5. కటవినివాస - పెక్కుప్రతులు.

16. చ. కినియమి సంగవర్జన మకించన[1]భావము తాల్మి విపవా
[2]సనము ప్రశాంతి [3]యార్జవము శౌచము [4]సద్వ్రతనిష్ఠ భైతుభో
జన మిల నిద్రసేఁత కృప సంతతతత్వ్[5]విచింతనంబు మా
నిని యతిధర్ములొ ప్రకటి గణించినభంగిన యేను జెప్పితిన్.

17. వ. అని యి ట్లాశ్రమధర్మంబులు సెప్పిన విని యప్పరమేశ్వరుతోఁ భార్యతి
తపంబు తపం బనుచు మునిజనంబు లాచరింతురు దానితెఱం గెఱింగింపవే
యనిన నద్దేవుం డి ట్లనియె.

-:భీష్ముండు పార్థతికిఁ దపస్స్వారూపంబు చెప్పుట:-

సం. 13 - 580 - 15 (అను 1)

18. సీ. భోగార్థులై తపంబునకుఁ జొత్తుగుతపం
బనఁగ వానప్రస్థు లాచరించు
ధర్మంబు లింద్రియకర్మనిగ్రహముతో
నుభయకాలములను యోగసేవ
ఫలకాంక్షఁ జేత తపస్స్వారూపంబుగా
నడపి కాలంబైన నాకమునకు
నరిగి తద్భోగంబు లనుభవింతురు పుణ్య
[1]మవసిత మగుడు మర్త్యత్వ మొంద

తే. వత్తు రధికనియతి నుపవాసములను
జపముఁ బంచాగ్నిమధ్యవాసంబు గలుగు
తపముఁ[2]గల దపస్సరఃప్రియత్వం బొనర్చుఁ
గర్త కది వాఁడుఁ దుది వచ్చుఁ గాని మరలి.

19. వ. అని చెప్పి మఱియు.

---

16. 1. భావము దాల్మి - కొన్నిప్రతులు: భావముఁదాల్చి - అ. 2. సనముఁబ్రశాంతి - అ. ఐ. ఒ. ఓ. క. ఖ. శ. ష, స. 3. మార్దవము - ఆ. ఒ. 4. సుప్రవత - ఒ. క. 5. విధిన్ దపంబు - ఉ; విధిన్ బదంబు - ఔ.

18. 1. మవసానమగుడు - ఊ ఓ.చ. అపగతమగుడు-ఐ.ఖ. 2. దగదప్సరాప్రియత్వం, దగ దప్సరఃప్రయత్నం,ఫలమప్సర ప్రియత్వం, నను నప్సర ప్రియత్వం-అనిపాఠములు.

20. ఉ. ధారయుతంబుగా నడచుతాపసముఖ్య లహింస[1]పేర్మికై
కారణికత్వ మగ్గలము గల్గి తలంతురు సర్వజీవులుం
దారును నొక్కరూపుగఁ బదంపడి పుత్త్రకళత్రయుక్తిఁ బెం
పారును రూర్ధ్వలోకమున నజ్జనమున్ మఱి వచ్చుఁ గ్రమ్మఱన్.

21. వ. [1]అనిన భవాని వనవాసవ్రతవిశేషంబుఁ దదీయఫలప్రకారంబులు వేర్వఱ
నాన తీయవే యనుటయు నభవుం[2]డు [3]భరితాదరుండై.

22. సీ. ఉపవాసములు మౌన ముర్వీశయత్వ మా
సన మూర్ధ్వబాహుక[1]సాపనంబు
నియమితాహారత్వనిష్క్రమంబున
శశిమరుద్యుతువాసముల నిలుపు
గంధర్వదేవనాగస్థానముల నున్కి
యును బహుసౌఖ్యసంయుతము గాఁగ
నానాసహస్రాబ్దమాననీయంబుగఁ
గావించు సంక్షేపగణనఁ గొన్ని
తే. మహితనియతులు సెప్పితి మఱియు నేమి
వ్రతము సలిపినఁ బాపనిర్హారణ మగుటఁ
బుణ్యగతికల్మి దప్ప దరణ్యవాసి
కడుగు మింకను వలసినయట్టి వనుడు.

28. క. యాయావరుల నమరవం
ద్యా యేర్పడఁ జెప్పు[1]మనియె నంబిక దేవుం
డా[2]యమ కిట్లనుఁ దీర్థప
రాయణు లుపవాసవిధి సమధికులు వారల్.

24. వ. అది యెట్టంచేని.

---

20. 1. బర్వివై - ఎ; లేమికిన్ - ఔ.
21. 1. అనిన విని భవాని - వెక్కుప్రతులు. 2. డాదరభరితుండై - ఎ. ఒ. క; జ. 3. దయాళుండై - ఏ
22. 1. స్థానకంబు - కొన్నిప్రతులు.
23. 1. మనుడు - ఏ. 2. యుమ - ఉ

25. క. నానాతీర్థసతతసు
స్నానంబులఁ బల్ల లై నజడలును భిక్షా
నూనోపవాసకృశమగు
మేనులునై వారితపము మిక్కిలి[1]మెఱయున్.

26. క. మాసోపవాసవిధులం
జేసి తృణజధాన్య భుక్తి సెల్లింతురు వా
రే సురలకు లేనిసుఖా
వాసమ్ములఁ [1]జరితములను వఱలుదురు తుదిన్.

27. ప. అనిన విని యవ్వనిశారత్నంబు వై ఖానసులవిధంబు వివరింపు మనుటయు నవ్విరూపాక్షుండు.

28. సీ. వై ఖానసులు [1]ఖరవ్రతు లెట్టు లంచేని
శిలఁ దృణధాన్యముల్ [2]చిదుకనడచి
కొందఱు పండులఁ గొఱికి కొందఱు[3]గన్న
గుఱుముల గువ్వల తెఱఁగు దోఁప
నప్పటి కప్పటి కాననంబున వై చి
కొనికొందఱాకు లెండినవి యేఱి
కొని కొంద ఱంబువుల్ గొని కొంద ఱనిలంబు
గొంద ఱాహారంబు గొందురట్లుఁ
తే. గాక యాహారపరులును గలరు వార
లింద్రునకుఁ బూజనీయు లై యెక్కుడైన
పదవిఁ జిరకాల బహుసౌఖ్యభాగు లగుదు
రని మహేశ్వరుఁ డుమకు నిట్లనియె మఱియు.

29. వ. ఇవి యెల్లను వానప్రస్థనియమనిష్ఠాభేదంబులు తపంబు తపం బని మును లాచరింతురు దానితెఱం గెఱింగింపు మని నీవుతో ల్తనడిగిన విధంబునం దొడంగి నాచెప్పినవిధంబు లిన్నియుం దపం బను శబ్దంబున కర్థంబు లై యుండు

---

25. 1. వెలయున్ - సూ.

28. 1. జిరతరము (ల) గ - కొన్నిప్రతులు.

28. 1. షునవ్రతు - ఉ; చిరవ్రతు - ఎ; వరవ్రతు - వా. శ. ష. 2. చి (సి) దియ - కొన్నిప్రతులు. 3. ముక్కు చెఱిమల - ఉ. ఓ. ఔ. వీ. శ. ష. ళ;

నని చెప్పి యంగుష్ఠప్రమాణదేహులు మృగాజినవసనులు నిర్ద్వంద్వులు నై వాలఖిల్య లను పేరం బ్రసిద్ధులగు మునులు దినకరదీప్తులతో డంగూడి [1]వర్తించుచుండుదురు వారలతపోవై భవంబునంగాదె జగంబులు సుసిరంబు లై యున్నయవి యొండుమెయి దుర్లభంబు లై నట్టివి తపంబున సులభంబులగుం దపంబు గడచి ధర్మంబుఁ గలదే యని పలికి యాదరాతిశయంబున శివుండు నై లేంద్రతనయతో ధర్మంబులు మటీయు నెటింగించెద నవహితవై యాకర్ణింపు మని యిట్లనియె.

80. ఉ. అంబుజసూతి యేర్పడ గృహస్థ[1]సమర్హ్యముగాఁ బ్రవృత్తిధ [2]ర్మంబు నొనర్చె నార్యజనమాన్యము దానితెఱంగు చాల సూ క్ష్మం బతికాంక్ష లేక తగుకాలమునన్ సమచిత్తవృత్తి ని త్యంబును ధర్మముఖ్యముగ నరముఁ గామముఁ జల్పటొప్పగున్.

81. చ. అతఁడు నివృత్తిధర్మము ప్రయత్నమునన్ వివరించె మోక్షణో ద్యత [1]మది తత్ప్రకారములు దాంతియు భూతచయంబుపై దయా రతియును సత్మదృష్టియు విరాగత యింద్రియకోటికిన్ దృఢ [2]స్థితముగఁ జేసి యోగనిరతిం బరిశాంతి యొనర్చికొంటయున్.

82. వ. అని మఱియును.

83. తే. క్షుత్పిపాసలచేఁ గడుఁ గుందినట్టి
యతిథివచ్చినఁ బ్రియమున నతనిడపి
వోవు నట్లుగ సముచితభోజనంబు
వెట్టు టెల్లపుణ్యములకుఁ బెద్ద తలఁప.

84. క. దీనికి [1]నఖలాశ్రమసువి
ధానంబులకును గృహస్థతయ నెల వగుటన్
దానిపదాశ్రయపాలిస
మానము గా దరయ నాశ్రమం బెయ్యదియున్.

---

29. 1. వర్తించుచునతనిఁగీర్తించుచుందురు - ఊ. ఐ. ఓ. ఖ. చ.

80. 1. సధర్మముగా సమార్హ్యముగా, సమాగముగా - అనిపాఠములు. 2. ర్మంబొనరించె - ఎ. ఓ. ఓ. ఓ. క.

81. 1. మతిఁదత్ప్రకార - ఊ. ఓ. ఔ. 2. స్థితి యుగ - ఈ. ఊ. శ.

84. 1. నిఖిలాశ్రమ - కొన్నిప్రతులు; నఖిలాశ్రయ - ఓ. క.

35. క. అనవిని గృహాసునకు నే
పని ముఖ్యం బనియె గిరిజ పశుపతి జననీ
జనకారాధన మతనికి
[1]నను త్తమం బైన ధర్మ మని రూపించెన్.

36. వ. అద్దేవుండు వెండియు.

37. క. పతిభ క్తి ముఖ్యధర్మము
సతి కనవుడు దేవి నరుఁడు జననీజనకుల్
[1]మృతులై నను [2]నాతి విగత
పతిత్వమొందినను జేయుపను లెయ్యవిహో.

38. వ. అనుటయు నభవుండు వారివ ర్తనంబు లెటోంగించెద వినుమని యిట్లనియె.

39. క. దేవాతిథిపితృపూజలు
గావించుట భావశుద్ధికలిమి నరునకుఁ
దేవీ వలయును వారికి
నేవిధమున బ్రహ్మచర్య మేమఱమి తగున్.

40. వ. అని నిర్దేశించి మఱియును.

41. ఆ. పంచపర్వ సురత పరిహృతితో నిజ
దారతృప్తుఁడగుచు ధాన్యకోటి
పఱి యెలుక దినిన[1] బ్రతుకుఁగాఁ గను గృహా
పతికి నశ్వమేధఫలము గలుగు.

42. వ. అని చెప్పి.

43. ఆ. ఎచట మెలఁగె నేమి యె ట్లుండెనేమి దా
నేమిసేసెనేమి యెల్లసంగ
ములను విడిచి కుడుపువలన నియతి[1]గలు
యతికి మోక్ష[2]పీథి యాటపట్టు.

---

85. 1. ననుపమగునట్టి ధర్మమనిరూపించెన్ - అ.
37. 1. గతులైనను - వెక్కుప్రతులు 2. నారి, సతియు-అనిపాఠములు.
41. 1. పగిది - ఐ. ఖ.
43. 1. గల - వెక్కుప్రతులు. 2. విధియ, విధికి, పదవి, విధియు-అనిపాఠములు.

44. వ. అనిన విని సంప్రీత యై శైలరాజపుత్రి పురహరునితో రా జనువానికి భూజ నంబులయట్ల శరీరంబును భోజనాదులును నట్లయుండియు నతం డెల్లవారలచే మ్రొక్కు గొనుటకు నిగ్రహానుగ్రహంబులకుంజాలి సర్వాధికత్వంబున శోభిల్లు దానికిం గారణంబేమి యెఱింగింపవే యనుటయు [1]నీశానుం డిట్లనియె.

-:శివుఁడు పార్వతికి రాజత్వమహిమాతిశయంబు చెప్పుట:-

సం. 13 - అను I 15 - 875.

45. సీ. అధికపుఁ దపమునన్నైనది రాజత్వ
మట్లు గావునఁ బేర్మి నతిశయిలు
జనములచేమ్రొక్కు గొనుటకు నిగ్రహం
బునకు ననుగ్రహంబునకు శక్తుఁ
డైయుండు నతఁడు తదీయసునీతియ
[1]వినుముదమున రాజు వినయపరునిఁ
జేసి యెల్ల జనంబు శిక్షించు నిద్రియ
జయమును నరివర్గజయముఁబడయు

తే. నెఱిఁగి యుపధా విశుద్ధుల నిడునమాత్య
పదవి కనుర[2]క్త సారవద్బలముఁ బ్రోచు
హిత[3]పరుల మిత్రులుగఁ గొను నిలకు మే లొ
నర్చు దుర్గంబు రక్షించుఁ గూర్చు ధనము.

46. వ. ఇవ్విధంబున సప్తాంగసంపన్నత్వంబు నొంది.

47. క. చేయఁ డపాత్రవ్యయములు
సేయుం బాత్రవ్యయంబు సేయున్ నిజర
క్షాయత్న మెల్లతెఱఁగులఁ
బాయక ధర్మంబుసేయుఁ బాపముదొఱఁగున్.

---

44. 1. నీశ్వరుండి - ఎ. ఒ. క.

45. 1. వినుదమును, వినుమోదమున, వినుముధర్మము - అనిపాఠములు. 2. రక్తి - ఓ. ఖ. శ. ష. 3. వరుల - కొన్నిపతులు.

48. ఆ. ఆచరించు [1]దండ మక్రోధకాముఁడై
[2]చారదృషిఁజూచు శత్రుకృత్య
ములను నాత్మదేశపురపరివారవి
ధముల సత్యభాషణముల నెగడు.

49. క. ఉద్యోగము ప్రియవాదిత
విద్యాపరినిష్ఠ సంధివిగ్రహ [1]విహితా
[2]పద్యత దీనానాథవి
పద్యాపన మాజ్ఞ [3]వెరపు [4] వాటించుఁ దగన్.

50. ఆ. కయ్యమునకు నెపుడుఁ గాలు ద్రవ్యఁడు తగ
వైనరణము శూరుఁడై యొనర్చు
యజ్ఞదాన విధిపరాయణుఁ డై యుండు
నిత్తెఱంగువృత్త ముత్తమంబు.

51. క. ఈనీతులకు విరుద్ధము
లై నపనులు నరకము[1]లకు నరుగునృపతి పా
[2]పానీతదుఃఖ మొకతఱీ
మాను నొరుల కతని కెపుడు మానకయుండున్.

52. ఆ. భావశుద్ధి గలిగి [1]యీవినీతులఁ బూని
ప్రజల [2]కెవ్వఁ డతులరక్షణంబు
సేయు నట్టి[3]విభుఁడు సిరియును గీర్తియుఁ
గాంచుఁ[4]బుణ్యలోకగతియుఁ బడయు.

53. క. అనుటయు ధర్యరహస్యము
వినఁ గోరెద ననిన శాంభవికి శంభుం డి

---

48. 1. ధర్మ - కొన్నిప్రతులు. 2. చారు - ఆ. ఇ. ఉ. శ.

49. 1. ధీరో, వీతా - పరితా, నిరతా, విదితా విహితా విగతా (కొన్నిపాఠములు నిష్కృష్టార్థమునిచ్చుట లేదు) 5. పద్యత, దిత్యత, నద్యత - అనిపాఠములు.
3. వెరవు - కొన్నిప్రతులు. 4. పరిపాటించున్ - ఎ; ప్రాపించుఁదగన్ - క.

51. 1. నకు - పెక్కుప్రతులు, 2, పానుగత - ఆ. ఎ.

52. 1. భూవినుతులు వూని,పటుసితిమైపూని - అనిపాఠములు. 2. కెవ్వుడతులర- ఈ. డి. ఓ.
3. నరుఁడు - ఓ. 4. నూర్ధ్వలోక - పెక్కుప్రతులు.

ట్లనియె నహింస రహస్యం
బనఁ బరగును ధర్మజాత [1]మఖిలమునందున్.

54. వ. అనిన విని[1]యాగన్మాత యవ్విశ్వధాతతో హింసావర్జనం[2]బేజనులకుం జెల్లదని
దని చూచెద నహింసతెఱుంగెఱింగింపవే [3]యని న న్దేవుం డడిగినీతలంచినట్ల
నేలం బిపీలికాప్రముఖంబుల నాకసంబున మశకాదుల మఱియుం బేను న్ల్లి
సిరవేనులో నైన జంతువులం జంపక యెవ్వరికి మానరా దట్లు గావున.

55. చ. ఫలము దళంబునుం దొడిమఁ [1]బాయుట రాలిన[2]వానిఁగొంచు నాఁ
కలి [3]కెరసేసి గోరసముకార్యము [4]నటుల [5]నిర్వహించి బు
ద్ధులు [6]వెలి లేక [7]నిశ్చలతఁ దోయజపత్రనిభాక్షి చిత్రరూ
పులొకో యనంగ నుండు శమపుణ్యులుసూవె యహింసనా తకుల్.

56. తే. అదియశ్రుతిచేత ధర్మరహస్యమనఁగఁ
బడియె ననిచెప్పి మఱియును భవుఁడు దేవి
కిట్టులను నట్లుఁగాక యహింసతెఱఁగు
గలదు [1]వినుము విశేషించి కమలనయన.

57. తే. విధివశంబున మృతిఁబొందు వివిధజంతు
నిచయ[1]మం దనహంకారనిష్ఠుఁ డైనఁ
బురుషుఁ గల్మష మేమియుఁ బొంద[2]నేర
దెట్టు లంచేని విను మది యేర్పరింతు.

---

53. 1. మహిమలఖుందున్ – ఒ. క. (యతిచింత్యము)

54. 1. యాత్రిజగన్మాత – అ. ఈ. ఓ. 2. బెల్లజనులకు – కొన్నిప్రతులు. 3. యనుటయు – పెక్కుప్రతులు.

55. 1. వాయుచు, బాసిన, బాటున, బాయుడు – అనిపాఠములు. 2. దానదోచు – అ. ఈ. హించి – ఒ. క 6. మటిలేక – ఒ. 7. లోననిడి తోయజ – ఉ. ఋ.

56. 1. సవిశేషముగ వినుకమలనయన, సవిశేష మదివినుకమలనయన, సవిశేష మదియును గమల నయన – అనిపాఠములు.

57. 1. మఁదుసహింసావినిష్ఠుఁడైన–అ;మన్నిరహంకార నిష్ఠుఁడైన–ఉ. నేరదట్టిదేవిను చెప్పెద నవ్విధంబు – ఐ. ఖ.

58. సీ. దివియలోఁబడు [1]బ్రువ్వు [2]దివియయెత్తినవారిఁ
బాపంబువొందునే యోపి[3]దున్న
[4]నాఁగేటిమొనఁ జచ్చు నానావిధప్రాణు
లన్నరుఁ బొందునే యఘము వారు
[5]తమపనుల్ సేయ విధాతృవశమున నా
యువు దెగినట్టిజంతువులు సచ్చు
నేముసంపితి మని యించుకేనియుం నహాం
కారంబు వారికిఁ గలుగు దట్లు

ఆ. [6]గానఁజూవె వారిఁగల్మష మొందదు
పుణ్యాపాపములకు బుద్ధి మూల
మని శివుండు మఱియు ననుఁ హింసవోలెనై
యధికధర్మమైన విధము వినుము.

59. క. దైవగతిఁ జేసి తమకుం
[1]జావవలసి గోవు లొండుచా వొల్లక స
ద్భావమున రంతిదేవుని
కావించు[2] మఖమునఁ బశుతఁ గైకొని నెమ్మిన్.

60. వ. అనేకసహస్రంబు [1]లరుదెంచి.

61. క. తము విశసించుట కాభూ
రమణుని వేఁడంగ నతఁడు రాజీవాక్షీ
క్రమమున విశసింపఁగఁ జి
ర్మములు దరులు గాఁగఁ బాఱె రక్తము నదియై.

---

58. 1. వు (ఋ) ర్వు - కొన్నిప్రతులు. 2. దివ్వెయెత్తిన - అ. క; దీవెయెత్తిన - ఏ. 3. మనఁగ - అ. ఈ. 4. నాఁగలి, నాగంటి - అని పాఠములు. 5. త(ద) గు-అ.ఈ. 6. కానచువ్వె,కానసువ్వె కానూవె-అని పాఠములు.గమనిక:- 'కాన'దిక కళగాను ద్రుత ప్రకృతికముగాను ఉభయవిధములను ప్రయోగింపబడుచుండునది కాఁబట్టి వై రెండు తెఱఁగుల పాఠములును గ్రాహ్యములే.

59. 1. జావొలనిన - ఔ. 2. ముఖంబువశత, ముఖంబుచేత, ముఖముఁజూత - అనిపాఠములు.

60. 1. లరుగుదెంచి - వెక్కు-ప్రతులు.

62. క. ఆచర్మణ్వతి యనునది
[1]గోచర మై వర్ణ నమునకుం బ్రియ మగుకం
పై చవి చేయం బొలిచి య
నీచమహితసలిలమ య్యె నెత్తురు సుదతీ.

63. క. స్నా నమునఁ బానమున నా
కానందము సేయు నమ్మహానది గోసం
తానము దివికి [1]నరిగె న
మ్మానవపతిఁ జెప్పనేల మధురాలాపా.

64. క. పరబలము పైనడరి నె
త్తురు [1]వఱ్ఱులు వాఱఁ జంపుదురు దురమున న
ప్పరుసఁ దనంబును బుణ్యో
త్తర మని వేదములు సెప్పుఁ దనుతరమధ్యా.

65. క. పోరుల[1]యందలి మరణము
మారణముం బుణ్యలోక మహితమహిమకుం
గారణ మెఱుఁగు మహింసా
కారం బిట్టిదని [2]నీవ కమలదళాక్షీ.

66. సీ. అనిచెప్పి వెండియు వారుఁడు పార్వతితోడ
నిటను [1]వేఁటకునెలయు టఘము
గాదు సస్యములు మృగములచేతనళించు
జగమెల్ల నిర్మనుష్యంబు గాఁగఁ
గోరు మృగము లది కారణంబు మృగ
వాతిరాజులకు ధర్మమ య్యెనటు

---

62. 1. గోచరమై - ఓ. క. శ; గోచరమై సొంపు వెంపు గొమరారెడు కంపై చవివాయం బొలిచి - జ.

63. 1. జనఁగ - ఐ. ఔ. ఖ. శ, ష.

64. 1. బేరులువాఱ - ఆ. ఉ; వఱలుగాఁగ - ఓ; వఱదలువాఱఁ చేయుదురు రణమున-చ.

65. 1. యందుల - ఐ. ఔ. ఖ. 2. నీవు - వెక్కుప్రతులు; నీవె - శ. ష.

66. 1. వేఁటను నేయుటఘము - ఐ. ఖ.

గాక మృగములకుఁ గలుగు సద్గతి రాజు
చేమృతిఁ బొందినఁ జెలువ వినుము

తే. దండ్యు దండింప కుండు టదండ్యు దండ
నంబు గూర్చుట విప్రుమనంబు నొచ్చు
నటిపని [2]సేఁతయును వినుమనపరాధి
తనువునొంచుట సూ హింస ధరణిపతికి

67. వ. అని బోధించి.

68. క. భూసురుల కలుకవు వెట్టం
జేసి నహుషముఖ్యనృపులు చెడుట ప్రసిద్ధం
బాసురపతి విప్రునలుకఁ
గాసిఁ బడఁడె[1]తెలచి పశసేఁ గాదె నయనముల్.

69. క. కావున విప్రారాధకుఁ
డై వెలయు విభుండు రాష్ట్ర మతనిధనముసై
న్యావళి బంధులవిప్రుల
దీవనలం బొందలు నింత తెల్లము దేవీ.

70. వ. అని నిర్దేశించి కపర్ది గౌరితో వెండియు.

71. ఆ. పరమమంత్రవిధులఁ బశువులు యూపంబు
లందుఁ గట్టఁబడి మహోచిత్వ
విభవ మొందు విహితవిశసనక్రియ మేను
విడిచి దివ్యసుఖము వడయుఁ బొలఁతి.

72. క. హోమవిధులఁ దన్మాంసము
లామిషములు గాఁగ నొసఁగి యమరుల నగ్ని
ష్టోమాదులఁ బ్రోవఁగఁ బర
మామితసౌఖ్యములు గల్గు యజమానులకున్.

---

2. సేఁతయును విను మనపరాధితనువు - ఇ. శ. ష; సేత నపరాధియైన యతని తనువు - వా.

68 1. తెలిసి - కొన్ని ప్రతులు.

73. క. శ్రుతివిహితహింస [1]హింసగ
మతిఁ దలఁపఁగ రాదు మునిసమాజంబిది దు
ష్కృతతతిఁ బాపెడు పరమసు
కృతమునిఁ గొనియాడుఁ గాన గీర్వాణనుతా.

74. ఆ. అని యహింసతెఱఁగు లన్నియు నెఱిఁగించి
యింక నేమి వినఁగ నిచ్చసేసె
దనిన రుద్రునడిగె నద్రిజ జనుల[1]జీ
వనము తెఱఁగు లెల్ల [2]వనజనాభ.

75. సీ. అడిగిన నద్దేవి కద్దేవుఁ డిట్లనుఁ
గాంత మానుష్యంబు కర్మభూమి
సుఖదుఃఖ[1]మూలముల్ సురతిర్యగాత్మక
త్వంబు లట్లగుట విత్తంబువలయు
మనుజుల కెట్లన్న వినుఁ ధర్మకామముల్
విత్తసాధ్యంబులు [2]విద్య వార్త
సేవ [3]కార్షత యర్థసిద్ధికి మూలముల్
విద్యవానికి ననవద్యతయును

ఆ. [4]గర్ష కునకు నేల కాల మెఱుంగుట
జట్టికాని కేది సంభవించె
నందు విలువ మొదలు నగులాభమునునెడ
వ్యయము [5]గల్గుటయు శివప్రదములు.

76. క. పసులం బాలించునతఁడు
విసువక యేమఱక వానివిధము లెఱిఁగి ప్రో

---

73. 1. హింసాగతి మతిదలపగరాదుమునినికాయంబిది - ఉ. ఐ ఔ. ఖ. శ. ష.

74. 1. జీవనములెల్లఁ దెలుపుమనుచు నవుడు - ఓ. 2. మనుజనాథ - చ.

75. 1. భూములు - ఆ. ఎ. ఐ ఒ. ఔ. ఖ; దంబులు - ఊ. చ. 2. విత్త - ఆ. ఎ.
3. గోరుట, గావున, గామత, గర్షత, గర్షిత - అని పాఠములు; కారుత - నూ. 4. కర్ష కునకు నెద్ది కాల - జ; కర్షకునకు నెల్లఁ గాల - ఆ; కర్షతకును నేలగాల - ఈ; కర్వమునకు నేల గాల మెఱుగుటయు - చ. 5. గనుటయు - పెక్కువతులు.

చిసమర్థుం డగు [1]వెరవునఁ
బసిఁ గను సేవకుఁడు ధనముఁ [2]బడయుఁ బొగడుతోన్.

77. క. వంచనయును జాడ్యంబును
నించుకయునులేక ప్రభువునిష్టమెఱిఁగి తాఁ
బంచినపని వెరవునఁ గా
వించిన కర్మ్మకరుఁ డొందు విపులధనంబుల్.

78. వ. అని వెండియు.

79. క. [1]పరధనపరదారల నప
హరింపమియు దేవపిత్రసమారాధనముం
గరుణయు నతిథిసపర్య్యయు
గిరితనయా యెల్లవారికిం గృత్యంబుల్.

-: శివుఁడు పార్వతికి వర్ణకర్మ పరిపాకంబుల తెఱఁ గెఱిఁగించుట :-

సం. 13 - అనుI 15 - 1525.

80. వ. అనిన విని[1]యపర్ణాదేవి వర్ణంబులకర్మ్మంబులు పాకంబుఁ బొందు ప్రకారంబు చెప్పు మని యప్పరమేశ్వరు నడిగిన నతం డిట్లనియె.

81. చ. తమతమకర్మ్ములఁ దెరువుదప్పక చేసినవారు దేవలో
కమునసుఖంబు [1]వొందుదురు క్రమ్మఱి వచ్చియుఁ బూర్వజాతి[2]క
ర్మ్మమున [3]మహోర్థిఁ బొందుదురు మానిని యిమ్మెయిఁ దప్పి యెట్టికృ
త్యములఁ జరించి రజ్జనుల కట్టికులంబునఁ బుట్టు వాటిలున్.

---

76. 1. తెఱవు - ఔ. క. ఖ. 2 బడయు బొగడన్ - కొన్ని ప్రతులు; బడయం బొగడన్ - ఒ. క.

79. 1. పరధన పరదారమ్ముల, హరింప - న.

80. 1. యపర్ణ వర్ణంబుల - వెక్కు ప్రతులు.

81. 1. నొందుదురు - కొన్నిప్రతులు. 2. కర్మమున - చ. 3. నుర్వృద్ధి, నవృద్ధి, మహోర్తి - అని పాఠములు.

82 క. ఎం తెంత మేలుచేసిన
[1]నంత ంతియ కులమునెక్కు డై సమాకూరుం
గాంతా [2]విభ్రుఁడయిన న
త్యంతానంద మగులోక మతనికిఁ [3]గలుగున్.

83. వ అనిచెప్పి మఱియును.

84. ఉ. ఆపదఁ దూలపోక సిరినంది మదింపక [1]శౌర్యవృత్తిమై
బాపుల గెల్చి యార్జవము బంధు[2]జనాలికి నార్యకోటికిం
జూపుచు దీనులం గరుణఁ జూచి తగం గలమాత్రఁ బ్రోచుచుం
గోపము[3]లేక మన్కిగలుగున్ దివిజాంశమునన్ జనించినన్.

85. క. అనిన విని గౌరి కొందలు
మనుజులు సంపద[1]సుఖించి మనఁ గొందలు లే
మి నలంగి దఃఖ[2]పడుదురు
విన వలతుం గారణంబు [3]వినిపింపు శివా.

86. చ. అనుటయు శంభుఁ డిట్లను దయన్ బలిభీతముపెట్ట లేమిఁ గుం
దినచెలిఁ జుట్టముం బిలిచి దీనత వాపి [1]యపాపవృత్తిఁ జె
ల్లిన తొలుబాము గల్గునరు లెస్సగ[2]మంచు విధాత నిష్కృపా
త్ముని నతిలోభదూషితుని దుర్గతిదుఃఖితుఁ జేయుఁ బార్వతీ.

87. క. వినుమలుకయుఁ గూర్మియు లే
వనవద్యా యెజ్జనంబులందును విధికిన్
మునుసేసిన కర్మముఫల
మనుభవగోచరముసేయునంతియ తఱితోన్.

---

82. 1. నంతంతయు, నంతయు-అనిపాఠములు 2. మీవిభవంబు ననంతంతకుఁ బరమలోకమ
తనికినొదవున్ - అ. ఈ. 3. నొదవున్ - కొన్నిప్రతులు.

84. 1. శాంతవృత్తిమై - అ. ఆ. 2 జనాళికి - కొన్నిప్రతులు. 3. లేని - ఆ ఇ. ఊ. క.శ.

85. 1. వహించి - ఔ. ఖ. 2. పడుదురె - ఆ. ఇ. ఉ. ఎ. ఒ. ఔ. 3, వివరింపు -
అ. ఈ. ఓ

86. 1. యుధర్మవృత్తి. యపారవృత్తి, - అనిపాఠములు. 2. మన్నువిధాత - న.

88 వ అని[1]యెఱింగించి వెండియు

89. ఆ ధనము గలిగి యుండి ధవళాక్షి కుడవక
కట్టకుండు[1] పగమకష్టజనము
[2]లొరువులొ త్తి చెప్ప నుపకారలై తోలు
పుట్టు [3]నందు [4]మనినయట్టివారు.

90. ఆ. తమకు ధనము లేక తగుభోగముల కెవ్వ
రైననడప మను సుఖాధ్యజనులు
తొల్లి వేదవార లుల్ల మర్థుల కెప్డుఁ
బెట్టఁ గోరు[1]చుఁ డి నట్టివారు.

91. సీ. [1]ఆయాసపడ కుండ నర్థంబు చేరెడు
వారు పాత్రజనంబుఁ దార పిలిచి
తొలుమేనఁ బెట్టిన యలఘుదయా ధ్యులు
ధనసిద్ధి [2]బహులయత్న మునఁ గలుగు
మనుజులు పూర్వజన్మమ న నర్థులు దమ్మి
[3]నడుగ దాఁపకయి చ్చినట్టివార
లాయాసమునను విత్తాగమం బెడలెడు
జనులు ముందరిపుట్టువునఁగృపావి
తే. హీనులై యాచకుల నలయించి సిగప
నిడనిలోభు ము దిసి ధనేశుఁడగు న
రుండు ప్రాయంబునాఁ డీక గం డడంగి
తొంటిభవమున నీగికి దొడఁగి నతఁడు.

92. తే కలిగియుండియుఁ దెవుళులకతన భోగ
ములు భుజింపఁగలేనిమర్త్యులు గిరీంద్ర

---

88. 1. యెఱుఁగఁగ జెప్పివెండియు - అ.

89. 1. నట్టికష్ట - ఉ. ఐ చ. 2. లొరుల యొత్తి - న. ఴ. వందు - కొన్నిప్రతులు.
4. గలుగునట్టి - ఒ

90. 1. చుండు - వెక్కుప్రతులు.

91. 1. ఆయాసమునులేక యరముఁ - ఐ. ఓ. ఔ. ఖ. 2. బహుళ - అ. ఆ. ఈ. ఓ.క.
3. నడిగితాఁకఁగ నిచ్చినట్టి, నడిగినఁ దగనిచ్చినట్టి - అనిపాఠములు.

తనయ [1]తొలుమేనరోగముల్ దనికిచచ్చు
నపుడు దానంబు సేసినయట్టివారు.

93. తే. అధికసౌందర్యములు గలయట్టిజనులు
తొల్లి మాంసభోజనములఁ దొఱఁగియున్న
వారు రూపవిహీనులు దారు రూపు
గలిగి తొలుమేనఁ గొనటులఁబలికినారు

94. క. విను సౌభాగ్యసమేతుఁడు
మును నిజ[1]దారైకపరుఁడు ముందటిజన్మం
బున భార్యకుఁ బ్రీతియొన
ర్పని మనుజుఁడు సుభగతావిరహితతఁ [2]బొందున్.

95. క. అమితజ్ఞానము విజ్ఞా
నముఁ గలిగియుఁ బేదయైననరుఁడు చనినజ
న్మమున వినికి గలిగియు దా
నము తెరువునఁ బోనివాఁడు నలినదళాక్షీ.

96. క. తగుబుద్ధిలేక సంపద
మిగులఁ గలుగు నరుఁడు తొంటిమేనఁ గరుణమై
విగతప్రజ్ఞుం డయ్యెను
దగ దీనులఁ బ్రోచినతఁడు దళితాబ్జముఖీ.

97. సీ. మేధావియై [1]విన్క మిగిలివిద్యలఁబొల్చు
నరుఁడు దొల్మాటున గురునకధిక
[2]భక్తుఁ డై తన దైనపాండిత్య మొరులకుఁ
గావించువేడుక గలుగుసుజనుఁ
డభ్యసింపంగ విద్యాయుక్తి లేకుండు
నాతఁడు దొల్లి విద్యాధికత్వ

---

92. 1. తొలిమేన - ఆ. ఈ.

94. 1. దారాభిరతుఁడు - ఐ. ఖ. 2. నొందున్ - కొన్నిప్రతులు.

97. 1. వినుమేలిమి విద్యలఁ గొమరొప్పనరుఁడు మున్గురునికధిక - ఐ.ఔ.ఖ; విన్కమించి విద్యల - ఈ. 2. భక్తుఁడు - కొన్నిప్రతులు.

మున గర్వియై శిష్టజనులకు సభభంగ
మొనరించి కుందఁ జేసిన యతండు

తే. భాగ్యమును బిడ్డలును దాను బహు[3]ధనముల
భోగులై దోగములులేక పొల్చువార
[4]లమలినాచారపాత్రదానములు సత్య
కరుణలును దొంట[5]భవమునఁ [6]గలిగినారు.

98. ఆ. ఆలుబిడ్డ లొఱటులై లేమిఁ గుందుచుఁ
దెవులుచేతఁ బడుచు నవయుజనులు
మున్ను క్రోధలోభముల నాస్తికతఁ బర
పీడనంబుసేసి [1]పేర్చినారు.

99. సీ. కాంత జాత్యంధుండు [1]గన్నులు చెడుఁవాడు
తనయొప్పు మెఱయునుఁ దగిలి యొరుని
వనితఁ దొల్మేనఁ జూచిన[2]వాఁడు కర్ణరో
గార్తుండు కటుక[3]వాక్యములఁ దొల్లి
శిష్టు నొప్పించిన కష్టుండు కడుపునఁ
దెవులైన నతఁడు పూర్వభవమునందు
గరదుండు గోళ మళ్మరిని [4]శర్కరనుబా
ధితుఁ డగునరుఁ డన్యసతిని గన్య

ఆ. మహిషిగోవుఁ దురగి మదనాతురతమున్న
గవిసినాఁడు శోషి దివిరి యొరువు
లనుభవింపఁ దెచ్చుకొనిమాంసము దొంటి
పుట్టువున హరించినట్టి నీచు.

---

3. విధములు - ఉ. ట. చ. జ. వీ. 4. లమరునాత్మలఁబాత్ర - ఐ.ఔ.ఖ. 5. పుట్టున - కొన్నిప్రతులు. 6. గలుగువారు - కొన్నిప్రతులు.

98. 1. పేర్చువారు - ఊ. ఎ. ఐ. ఓ. ఖ.

99. 1. గడుసుందరుండయి తన - న. 2. పాపి - కొన్నిప్రతులు. 3. గగ్గ్యమున - అ. ఉ. ఐ. ఔ. ఖ.

100. ఆ. ఉలుము గొన్నవాఁడు తొలఁమేన నాఘాత
బంధనముల నొరల[1]ప్రన్నఁదనము
చెఱచినాఁడు పంగు [2]వొఱవగఁ గాలుసే
విఱిచి సాచుజనులఁ బఱిచినాఁడు.

101. క. పిలకాదుల గంతులచే
నలమటఁ బడువారు బడియ నడిచియు మఱిం
జలమున బొడిచియు సాధులఁ
దొలుచామున నొంచినట్టి దుష్టచరిత్రుల్.

102. ఆ. పాదరోగు లశుచిపదముల దేవాల
యములు [1]మెట్టుటయును నఁడువారిఁ
దప్పులేక క్రొవ్వితన్నుటయును దొలు
పుట్టునందుఁ గలిగినట్టివారు.

103. చ. జ్వరమున గుల్మపీడ నతిసారములఁ బలుపుండ్లుఁ మహో
దరమున వాతపి త్తకఫదారుణరోగములఁ నిరంతరా
తురులగువారు నిర్దయతఁ దొల్లి వినోదముగాఁగ జీవులం
దరమిడి [1]చంపినారు గురుఁదల్లడపెట్టినవారు పార్వతీ.

104. తే. గూనివాఁడును బిచ్చుకకుంటు[1]గుజ్జు
గొలుచు లమ్మచో[2]గ్రచ్చులుగలిపి సరకు
దూఁచిపెట్టెడుచో[3]టులఁ దూన్కిదరపి
పూర్వభవమున లాభంబుఁ బొందినారు.

105. సీ. వెఱ్ఱులుతొలుమేన వెడ్డున సాధు[1]జ
నము మోసపుచ్చి ధనంబు గొన్న

---

100. 1. ప్రల్లదమున - చ. 2. లఱవలై - కొన్నిప్రతులు; వఱపంగఁ గాల్సేయి - న.

102. 1. సొచ్చుటయు -ఔ.

103. 1. నొంచినారు - కొన్నిప్రతులు.

104. 1. గునుకు - న. 2. గ్రంచులు - న. 3. చోటను, చోట్లను - అనిపాఠములు

105. 1. జనంబు వంచించి - ఐ. ఔ. ఖ.

జను లనపత్యులు వినుతొల్లి పితృకార్య
దూరులు బాలఘూ[2]తులును జువ్వె
పొలఁతి నపుంసకుల్ పూర్వభవంబున
నెద్దుఁ బట్టినవారు నేమితప్పుఁ
బొరయకుండఁగఁ [3]గోపమునఁ [4]వృషచ్ఛేదంబు
[5]గావించినారును గామసుఖము

తే. [6]విఘ్నపఱిచిన తులువలు విధవ తొంటి
జన్మమునయందు భర్తృవంచన మొనర్చి
ధనము గూర్చిన యదియు మదంబు వేర్మి
నోడ్తుమగని హరించిన యుగ్మలియును.

106. తే. [1]ప్రయతులై పుట్టి యేవంపుఁబనులఁ గడుపుఁ
బ్రోచికొనువా రహంకారమునను గర్వ
మానమదదంభములఁ దొల్లి మాన్యజనులఁ
బరిభవించిన[2]తుచ్ఛులు పద్మనయన.

107. సీ. [1]దాసత్వమొంది యవల్పులఁ[2] దిట్టుల
నాటులఁ బడుచుండు నట్టి నీచు
లప్పాటఁ దొలుమేన నతిగర్వులై ప్రల్ల
దమ్మునఁ బెక్కండ్రఁ దప్పులేక
తిట్టియు [3]నడిచియుఁ [4]దిరిగినవార లా
[5]పొలువలపైఁ గృప గలిమి మేలు
ధనిక గృహాద్వారమునఁ [6]బ్రతిహారి ద
మ్మ్రోఁగంగనుండి దైన్యమునదుఃఖ

తే. పడుజనంబులు భోగైకపరతఁ దొల్లి
మాననీయుల కవసర మీనివారు

---

4. వృషచ్ఛేదంబు - ఐ. 5. గావించువారు - పెక్కుప్రతులు. 6. పెంపుచెఱిచిన - అ.ఈ.

106. 1. పాత్రులై - వీ. న-కొన్నిప్రతులు. భ్రాతిమెయిపుట్టి - ష. 2. తులువలు - అ. ఉ. ఔ.

107. 1. దానిత్వ - ఈ. ఊ. ఔ. చ. 2. చోట్లను బరిభవంబులు గాని బడెడునీచు - ఐ: ఖ.
3. గొట్టియు - ఒ. 4. తెగడిన -అ. 5. పొలముఁ బొవకక్కృప -.ఐ. ఔ ఖ.
6. ఫణిహారి - పెక్కుప్రతులు , బడివారు - ఓ; ఒడియారి - అ. ఈ

రాజదండితుఁ డకృతాపరాధుఁ గ్రూర
దండదూషితుఁ జేసినతండు సూవె.

108. క. విను నష్టసకలధను లగు
జనములు [1]నిశ్శేపమిడిన సరకులు దొల బా
మున మగుడ నీక నెగమిడ
కొనినట్టి యసత్యలోభకుత్సితు [2]లతివా.

109. క. తమబంధులుఁ దారునునో
క్కమరియ తెగటాఱువారు కరుణారహిత
త్యమునఁ దొలుమేన [1]వెడపగ
నమేయ నరవధముసేసినట్టి దురాత్ముల్.

110. వ. అని యెఱింగించి యీశ్వరుం డీశ్వరితో ని[1]ట్లనియె.

111. సీ. ఇంతి నాచెప్పిన యిప్పాపకర్ములం
దఱుకును నరకంబు దప్ప దందుఁ
బడుపాటు లెల్లను బడివచ్చి నరులై న
యప్పుడు వాటిల్లునట్టి తెఱఁగు
లివి యట్లుగాకయు నెక్కుడు గాని పా
పంబుల [1]మానుషభవము గలుగు
[2]నిశ్శ్రేన నమ్మేన నేకర్మమున ఫల
మైనను మానవు లనుభవింప
ఆ. రోపి మునులు దేవ[3]యోనులు నత్తను
వునన తపముఫలము లనుభవింతు
రనిన దేవి యెఱుఁగ నయ్యె మీదయఁ బెక్కు
లర్థములు గృతార్థనై తిననియె.

---

109. 1. త (ద) గదాఁపనిడిన - ఆ. ఉ ఐ. ఔ. ఖ. 2. లరయన్ -చ; లధిపా - ఇ.

109. 1. నెడపక - అ. ఓ. ఖ; వెఱవక - క; నెడవఁగ - శ.

110. 1. మఱియును - పెక్కుప్రతులు.

111. 1. మనుజభావంబు - ఒ. 2. నెశ్శ్రేన - కొన్నిప్రతులు; నశ్శ్రేన నామ్మేన నాకర్మములఫల - న నశ్శ్రేన నమ్మేన నధిక కర్మముఫల - ఓ 3. యోనుల వర్తనమును తపము - క.

112. వ. అని వెండియు నద్దేవునితో మనుజులపరజన్మంబునం గాని కర్మఫలంబు లనుభవింప రంటిరి తప్పుచేసిననరుల నరపతు లిట్టితప్పున కిట్టిదండంబనునిరూపణంబున దండించెద రని యకర్మంబుఫలం బప్పుట్టువునన యనుభవించుటగాదె యనిన గౌరికి గంగాధరుం డిట్లనియె.

113, సీ. జనపతుల్ దమరాజసంబున దండించి
నారు గా[1]నొల్లక నరులతప్పు
లకుఁ దగుదండంబు లన వారిఁ బఱతురు
తక్కొరు లెవ్వరుఁ దప్పు సేయ
వెఱచుటకై యట్టి విధి [2]మూఁడుటది పూర్వ
కర్మంబువలనన కాని యపుడు
గలిగిన తప్పునఁ గా దన్న నాదేవి
యవనీశదండితుఁ డైననరుస
తే. కఘము వాయునొ పాయదో యనిన నీశ్వ
రుండు నృపదండితుఁడు యమదండమునను
బడఁడు లేనితప్పున [3]నరుఁ బఱిచినతనిఁ
బఱుపకున్నాతనిని యమబాధ వొందు.

114. వ. అని నిర్దేశించి వెండియు.

115. క. విను తమచేసినకర్మం
బునఫలమెవ్వరికిఁ ద్రోచి పుచ్చఁగ రాదె
ట్లును గుడువక[1]పోదది యన
విని పార్వతి యిట్టులనియె విభునకుఁ గృష్ణా.

116. తే. కర్మఫలములు గుడిచినఁగాని పోవ
వంటి వానిఁ బ్రాయశ్చిత్తమపహరించు
నందు రశ్వమేధంబున నఖిలపాప
ములును జెడుననఁగా విందు భూతనాథ.

---

113. 1. కొక్కొక - ఇ. శ. ష; నొక్కొక - ఆ; కొల్లక - స; నొల్లనివారి తప్పు - ఏ
2. మూఁడుడది - ఇ. ఈ. శ. శి. నృపుఁ బఱిచినతని, నృపుఁ బఱుచు నలిని, గడుఁబ (జీ) ఱిచినతని. నొరుఁబఱిచినతని - అనియు పాఠములు.

115. 1. పోదనినను - ఉ.

117. వ. అనిపలికి యిది యెట్లొకో యనుటయు భవుండు.

118. ఆ. అతివ కామకృతంబులై న కర్మంబుల
ఫలము లనుభవింపవలయు [1]వినుమ
కామకృతముచెఱుటగలుగుఁ బ్రాయశ్చి త్త
[2]మాచరింప సంశయంబు వలదు.

119. క. కావునఁ గుడువక [1]పోలియదు
దేవాసుర[2]మునుల కైన దేవి [3]కర్మ్మ
ద్భావితఫల మీయర్థము
నీ వఁవఱపుము భవన్మనీషఁ దిరముగన్.

120. వ. అనిచెప్పి యప్సరమేశ్వరుండు వెండియు.

121. క. సుకృతముల నరుఁడు నాకము
నకుఁ జను నవి గొంచెమైన నరుఁడుయగును వా
నికి దివి కేఁగి డిగిన యత
నికి మానుష మై భవములు నెఱయం గల్గున్.

122. వ. అని నిర్దేశించి యుద్దేశరూపంబునం గర్మ్మంబుల తెఱం[1]గెఱింగించి యింక నేవి యడుగ వలతడుగు మనిన నంచిక కర్మ్మకరణంబు జంతువశంబు ప్రగహవశం [2]బునా రెండు తెఱంగులం జెప్పుదు రందెయ్యది దృఢంబని యడుగుటయు మృడుం డిట్లనియె.

123. తే. నాతి విను ప్రగహచారంబు హేతువులుగ
నశుభములు శుభములు నరుఁ డాచరించు
ప్రగహము చేయించునే తాన కాక చేఁత
కొడయుఁ డటుగాన ఫలములు గుడువవలయు.

124 వ. అనినఁ జూవనునది యేమి యని యుమ యడుగ నీశానుం డిట్లనియె.

---

118. 1. వినుము కానుకృతము చెడును కడునొప్పుకృత్యంబు నాచరింప - ఒ 2. యజ్ఞవిధుల నందియంబువలదు - ఐ. ఖ.

119. 1. పోవదు - ఐ. ఒ 2. వరులకైన - అ. ఔ. ధర్మ్మ - ఔ. అర్థము విచార్యము.

122. 1. గెఱింగించితి నింకనేమి - కొన్నిప్రతులు. 2. బని - కొన్నిప్రతులు.

125. తే. నిత్యుడాత్ముండు దేహ మనిత్య మతఁడు
ముదిమిఁ దెవులున వికృత మై యది వికలతఁ
బొందుటయు దానిఁ దొఱఁగితాఁ బోవునట్టి
దశకు మరణ మన్వేరయ్యెఁ [1]దనులతాంగి.

126. క. జీవుఁడు జీర్ణశరీరముఁ
బోవిడిచి నవంబుఁ బొందఁ బుట్టును పేరం
దా వెలయుం దద్దశ జీ
వావలివర్తించునిటు గతాగత[1]పరయై.

127. వ. అనిన విని పార్వతి శర్వునితోఁ బాలురు చచ్చుటకును వృద్ధులు పెద్దకాలంబు బ్రదుకుటకును గారణంబేమి[1]యనుడు నతండు.

128. తే. మేను జీర్ణముగాఁ జేయుఁ గాని మరణ
మొందఁ జేయదు వినుఁ కాల మెందు నరుని
పూర్వకర్మంబు లాయువుఁ [1]బొదలఁ జేయ
సన్నముగఁ జేయ బ్రదుకును జావుఁ[2] గలుగు.

129. వ. అనిచెప్పిన నాయు వేమిటం బెరుఁగు నెద్దానందఱుఁగు ననినవిని యుమకు నుమాపతి యిట్లనియె.

-: శివుఁడు పార్వతికి నాయుర్వృద్ధిక్షయంబులకుఁ గారణంబులు చెప్పుట :-

సం. 13 - అను I 15 - 2300

130. తే. క్షమయు సత్యంబుఁ గృపయు శౌచమును గురుల
వలనిభక్తియు నాయువు పొలుపు నిచ్చు
నలుకు బొంకు క్రూరత శుచితాపగమము
గురువిరోధమాయువుఁ గడుఁ [1]గుందఁ జేయు.

---

125 1. ధవళనయన - అ. ఈ.
126. 1. పదవిన్ - ఉ వి. శ. ప స.
127. 1. యనుటయునతండు - వెక్కు-ప్రతులు.
129. 1. బొందఁజేయ - ఎ. 2. వచ్చు - కొన్ని-ప్రతులు.
130. 1. గ్రుంగఁజేయు - వి. శ. ష. స.

131. తే. తపమునను బ్రహ్మచర్యవ్రతమున హితమి
తాళనమున రసాయనాభ్యాసమునను
బెరుఁగు నాయు వాక్రియలపై నరుఁడుప్రీతి
గలుగుటయుఁ బూర్వభవకృతకర్మఫలము.

132. క. తనలావున కధికమంయిన
పనిసేయు ట [1]యుక్తమును నపథ్యము నగు భో
జనములు హరించు నాయువు
వనిత యవియుఁ బూర్వకర్మవశతనకలుగున్.

133. వ. మఱియు నొక్కవిశేషంబు సెప్పెద.

134. ఆ. సుకృతు లమరలోక [1]సుచిరవాసులు నిట
దిగి చిరాయువులును నగుదు [2]రితరు
లతిచిరముగ నరకగతు లయి తుది నాయు
వల్ప మగుమనుష్యుల గుట గలుగు.

135. క. నా విని భవాని పురుష
స్త్రీవిధములు రెండుగలవు [1]త్రినయన వాన
జీవుఁడు వర్తించుతెఱఁగు
నీవేర్పడఁ జెప్పవే యనియెఁ గంసారి.

136. వ. అనిన విని మహాదేవుండు మహీధరతనయ కిట్లనియె.

137. క. తాత్వికము లైనపురుష
స్త్రీత్వంబులు లేవు పార్వతీ జీవున కా
[1]తత్వమున కహంకృతిఁ గ
ర్మిత్వ మొలసి [2]భావ్యవిధమ మెయిఁకొనుచుండున్.

---

132. 1. యుత్కటము - స. కొన్నివ్రతులు.

134. 1. సురచిర - వాసులీయిలకుడిగి చిరాయువులునునగుదు రతిదురితులు నరక - వీ. శ. స; 2. రతివ దురితముల నొనర్చి నరక నివాసులై యాయువల్ప - ఐ. ఖ.

135. 1. త్రిణయన - ఔ. క. శ. ష.

137. 1. తత్త్వమ్మున హంకృతి - ఐ. ఔ. ఖ 2. భామవిధముమెయి - ఉ. 3. కొనవలయున్, కొనఁజేయున్ - అనిపాఠములు.

138. వ. అని మఱియును.

139. ఆ. కర్మములకుఁ గర్తగాఁ డాత్మఁ డతని స
త్వను రజస్సుఁదమము [1]వాతవి త్త
కఫము లెట్లు మర్త్యకాయగతము లగు
నట్ల పొందుఁ గర్త లవియ చూవె.

140. తే. సత్య శౌచదయాదులు సాత్వికములు
రమణి లోభ[1]సంగాదులు రాజసంబు
లనృతహింసాపరత్వభయాలసత్వ
ధై ర్యహీనినిద్రాదులు తామసములు.

141. క. ఇవి నానాముఖములఁ బురు
వికారముఁ [1]బొందఁ జెయుచుంబరఁగును హై
మవతీ కావున సర్వం
బు [2]వినుము గుణకృత్య మిట్టిబోధం బొప్పన్.

142. తే. తన్వి సాత్విక రాజస తామసాత్మ
లైనవారలఁ బుణ్యలోకానుభవము
మనుజభావంబు నిరయపీడనముఁ బొందు
మోక్షలక్ష్మి నిర్గుణునకు మునుఁగ ముసరు.

143. వ. అని వెండియు

144. సీ. ఎట్టివి కర్మంబు లట్టివ నరులకు
భాశుభసం|పా ప్తు లట్లుగాక
[1]పరవి|ప్రియమున మేల్ వడయుటయును
గల్గుఁ బతిభృత్యతతిఁ బటుభ ర్తనములు
నొజ్జశిష్యులఁ దర్జనో క్తుల వెజ్జురో
గా ర్తుల నానావిధౌషధముల

---

139. 1. వాయువిత్త - కొన్ని|ప్రతులు; వాతవైత్య - ఉ. ఔ.

140. 1. ప్రముఖములు రాజనములు - ఆ.

141. 1. నొంద - కొన్ని|ప్రతులు. 2. వినుగుణత్వమునవిట్టి - ఈ.

143. 1. అనినిర్దేశించి వెండియు - వెక్కు|ప్రతులు.

144. 1. అనుర క్తి పేర్మిమై నటుమేలునగుఖంట్లుఁ బ (తి) డియును వత్సల భావకల్మి - ఉ. ఔ. (భావకల్మి?) పరమప్రియుల తమిభార్యల నేల్పడి పడిపతి భృత-క

నలమటఁ బొందింతుర వ్విధంబులచేత
లన్నియు సుకృతంబు లెఫలించు

ఆ. అని మఱీయును జెప్పు నఖిలేం[ది యో పేత
మగుజరాయుజంబు నండజంబు
నువిద [2]చోఁకు నెఱుఁగునుద్భిజ్జములు స్వేద
జములకదియుఁ జూపుసంభవించు.

145. క. నరుఁడు జరాయుజములలోఁ
దరుణీ విను ముత్తముఁడు శ్రుతములేకున్న ఈ
[1]సరినతఁడు పశువుఁగావున
వరిష్ఠమగునట్టివినికి వలచు నరునకున్.

146. క. [1]ఇరుదెఱఁగు విను తమము శా
ర్వరమును దేహజము శార్వరము దేజస్సం
స్ఫురణమునఁ బాయు శ్రుతమునఁ
బరిహృతమగు దేహజంబు పర్వతపుత్రీ.

147. ఆ. బ్రహ్మఘాతమంబుఁ బాపుటకై తపో
వ్యాప్తిఁ బడసె శ్రుతులునంగములును
గానఁ గార్యములు నకార్యంబులును వానఁ
దెలిసికొనఁగ బుద్ధికలఁక [1]దీఱు

148. తే. క్రోధకామాదులై నదుర్గుణములెల్ల
వాయుహతి మేఘపటలంబువాయు [1]పగిది

---

2. సోకు - కొన్నిప్రతులు.

145. 1. ధరణినితఁడు పశువు - ఈ; సరియతఁడుపశువు - కొన్నిప్రతులు; సరిపశువునకుం గావున - ఆ. ఉ. ఔ. శ. ష.

146. 1. ఇరుదెఱఁగు వినుత మము భాస్కరుఁడుదయంబైన యట్టిఘనతరతేజః - ఆ; ఇరు దెఱఁగు వినుతమము భాస్కరోదయంబైనయట్టి గర్వితతేజః - ఉ. ఔ; ఇరుదెఱఁగు తమ మొకటిభాస్కరోదయంబైన యజ్జగద్ధిత తేజః - ఇ. ఖ.

147. 1. దేఱు - కొన్నిప్రతులు.

148. 1. భంగి - అ.

శ్రుతముచేఁ బాయు నరులలో సురలకరణి
శ్రుతయుతులు దేజరిల్లుదు రతిశయిల్లి.

149. తే. శ్రుతము నరునిఁ బరిజ్ఞానయుతునిఁ జేయు
[1]వానిసుకృత మల్పమును ననూనఫలము
నిచ్చు నజ్ఞాని సత్కర్మ మెంత యైన
నఫల మగుఁ గాన శ్రుతవంతుఁ డగుట [2]వలయు.

150. వ. అని నిర్దేశించి సర్వేశ్వరితో సర్వజ్ఞుం డిట్లనియె.

151. సీ. మృతిఁ బొంది [1]వేగ జన్మించినఁ [2]బూర్వదై
హికము[3]లన్నియు బుద్ధి నెలయువాఁడు
జాతిస్మరుం డనఁ జను నయ్యెఱుక [4]పెద్ద
వాఁడు గాఁగాఁ జెడు వనిత వినుము
పు ట్టెఱుంగుట[5]కల్మి బోధించు[6]టకు నా స్తి
కు[7]లమును జన్మంబు గలుగు తెఱఁగుఁ
జచ్చిపోయినవారు వచ్చి యత్తను వొంది
మెలఁగు టొక్కొకచోట గలిగి యుండు

తే. నట్టితెఱఁగు వెంగలు లైన యమునిదూత
లొరులఁ [8]జని కొనిపోయినఁ గరుణతోడ
నమ్మహాత్ముండు మగిడి [9]పొ మ్మన్న నరుగు
దెంచు [10]టని నీ వెఱుంగు సందియము లేదు.

-: శివుఁడు పార్వతికి స్వాప్నాదులతెఱం గెఱిఁగించుట :-
సం. 13-అను I 15-2457

152. వ. అని తెలిపిన గౌరి కలయనునది యేమి యెఱిఁగింపవే యనుటయు నతండు

---

149. 1. దానుసుకృత మనల్ప మనూన ఫలము - న. 2. మేలు - ఓ. ఓ. క.

151. 1. మగుడ - ఐ. 2.పూర్వదేహంబున జన్మంబు లగు టెఱుంగు - ఏ. 3.లన్నరుబుద్ధి - కొన్నిప్రతులు; లతనబుద్ధి - ఆ; నుదనబుద్ధి, లనగుబుద్ధి, లుదనబుద్ధి - అనిపాఠములు
4. నెడ్డవాఁడు - న. 5. గల్గి - ఇ. ఈ. శ. 6. దగు. టయు, డగు - అనిపాఠములు
7. లుబునర్జన్మ యుక్తులు నెఱుఁగరు - అ. ఈ. 8. నవిగొని, నడికొని - అనిపాఠములు.
9. పొమ్మనఁగనరుగు - కొన్నిప్రతులు. 10. టిది, డని. టది - అనిపాఠములు.

153. ఆ. స్వప్న మనఁగ సు ప్తజనమునశ్చేష్ట
యదియుఁ గాంచు [1]నొగిన నాగతములఁ
గానఁ గలలు సూచకము లగు భావిశు
భాశుభోదయముల [2]కనుచుఁ జెప్పె.

154. వ. చెప్పిన విని భవాని భవుని [1]తోడ.

155. సీ. దై వంబొ కర్మవ ర్తనము జనంబు ను
త్సాహంబొ యనిన నతండు దై వ
మోపి కర్మంబు సేయుట లేదు దై వసం
కలన ఫలం బిచ్చుఁ గాని వినుము
దేవి పూర్వకృతంబు దై వ[1]నామకమునఁ
బరగు [2]నప్పటిచేత పౌరుషంబు
కృషివోలె నుండుఁ బౌరుషగతి [3]వర్ష
ద్వాయువు లట్ల దై వప్రకార
తే. మెఱుఁగు [4]ఖననమథనముల నెట్లు జలముఁ
జిచ్చుఁ బుట్టు నమ్మెయి నరుచేష్ట దై వ
యోగమున సిద్ధిఁ బొందు నుద్యోగరహితుఁ
డెత్తెఱంగున దై వసమృద్ధిఁ [5]బడయు.

156. క. కావున నుద్యోగంబును
దై వంబును గారణములు దామరసాక్షీ
యేవిధము[1]నఁ గర్మముల ఫ
లావాప్తికి దీన సంశయము [2]వలదు సుమీ.

157. తే. అనిన నంబిక గర్భంబు నాత్మఁ డెట్లు
చొచ్చు ననవుఁడు [1]నభవుఁడు సురతబీజ
రక్త [2]దై వముల్ సూవె కారణము లాత్మ
గర్భసంవేశనమునకుఁ గమలనయన.

---

153. 1. మనమనాగతముల - కొన్నిప్రతులు. 2. కనియు - కొన్నిప్రతులు.

154. 1. కిట్లనియె - ఆ. ఐ. ఔ. ఖ.

155. 1. మానమ్మున - ఓ. 2. నిప్పటి - కొన్నిప్రతులు. 3. వర్షంబు వాయువు(న)లట్లు-ఉ. వీ. శ. ష. 4. సమయంబు వచ్చిననెల్ల యవియుఁ జెడుచుఁబుట్టు - ఆ. ఉ. ఔ. 5. బొందు - ఐ. ఓ. ఓ. క. ఖ.

156. 1. అ - పెక్కుప్రతులు. 2. లేదు సుమీ - ఏ. ఐ. ఓ. ఖ. శ.ష.

157. 1. సుదతికి - క. 2. రేతముల్ - ఓ.

158. క. మాయారహితుఁ డహంకా
రాయత్తతఁ జూవె [1]పుట్టు వనుచెఱఁ బడి నా
నాయాసంబులఁ బడు నా
జాయతుఁడై యాత్మఁ డింత చర్చింపు [2]మదిన్.

159. సీ. అని చెప్పి దైవరహస్యంబు [1]వినుపింతు
విను మని పలికి యి ట్లనియె శివుఁడు
తొల్లి మనుష్యులు తొలుమేని కర్మంబు
[2]లెఱుఁగఁగాఁ జాలుట నెల్ల వారు
మేలు సేయఁగ ననిమిషలోకమున నధి
కం బగు సందడి గాఁగ మనుజు
లమరులై పేర్చిన నజుఁడు వేల్పుల సంక
టము [3]వాయుటకు నుపాయము దలంచి

తే. మానవుల కయ్యెఱుకకల్మి మాన్చి కామ
రోషముల నొలయించిన దోషకృతుల
వారు నరకాదిసమ్మర్దకారు[4]లగుదు
నదియుఁ గా దని చింతించి [5]యనువు గాంచి.

160. క. సరిగా నా రెండెడలకు
నరులు సనుట గోరి మనమునం గానమియుం
బరలోకవిధము శాస్త్రము
వెరవునఁ గనుటయు నొనర్చె విధి వారలకున్.

161. వ. అనినం ఋార్వతి పునర్జన్మంబు గలదు లే దనుసంశయంబుతోన [1]పొట్టుపొర లగుదురు నరులు దాని[2] తెఱంగు నిశ్చయింపవే యనుటయు నంధకారాతి యి ట్లనియె.

---

158. 1. గర్భమను - ఉ. ఐ. ఔ. ఖ. 2. తగన్ - ఆ

159. 1. వివరింతు - ఎ. 2. లెఱుఁగంగ - కొన్నిప్రతులు; నెఱుఁగఁగా - శ. ష. 3. బాపుట కు-ఎ. ఏ. ఒ. ఓ. క. 4. లగుదురదియు - ఆ. ఇ. ఓ.క. వీ. శ. ష. 5. యాత్మఁ దలఁచి - ఊ. చ.

161. 1. పుట్టుపొ (వొ) రలగుదురు, పుట్టుదురునరులు - అనిపాఠములు. 2. తెఱంగెఱింగింపవే- వీ. శ. ష. న. - కొన్నిప్రతులు.

162. క. కలదో లేదో యనియెడు
తలపోతయ కాని నిశ్చితము గాదు సురా
దులకుఁ బునర్జన్మంబుల
కలిమియు లేమియును నరులు గానమి దప్పే.

168. క. కల దది యూరక కానఁగ
నలవియె శ్రుతివాక్యసమితి యర్థంబులపై
నిలిచినశ్రద్ధం గ్రమమునఁ
దెలివొందినఁ గాక యెట్టి ధీమంతులకున్.

164. వ. అనిన విని గౌరి గంగాధరున కి ట్లనియె.

165. క. మృతు లై న[1]వారలు నిరా
కృతులై యుండుదురు వారిఁ గీనాళభట
ప్రతతి కొని చనుట యాపిత్ర
పతి శాసించు [2]టవి యెట్టిభంగులు దేవా.

166. వ. అని యడిగిన నద్దేవుం డి ట్లనియె.

167. సీ. తఱి యైన మనుజులఁ దనువులు విడిపించి
మాయాశరీరసమన్వితులుగ
నొనరించి దూతలు గొనిపోదు రందును
ధర్మ[1]వర్తుల సుగంధంబు మృదువు
నై నమార్గమున మధ్యపువారి నిర్బాధ
సరణిఁ బాపాత్ములఁ బరుసఁ దనము
ముఱికియుఁ గల పథంబున నడపింతురి
ప్పరుసునఁ జని పిత్రపతికిఁ జూప
ఆ. నతఁడు పుణ్యలోకగతియును మానవ
త్వంబు ఘోరనరకవాసమును వి
ధించి పుచ్చు వారిఁ దెలచి మన్నించి భ
ర్జించి వరుసతోడఁ జిగురుఁబోఁడి.

---

165. 1. వారుప్రేతాకృతులై, వారువిగతాకృతులై, వారువివిధాకృతులై - అనిపాఠములు
2. టయు నెట్టిభంగులు, టవియెట్టిభావము, డదియెద్దిభావము - అనిపాఠములు

167. 1. వర్తులగంధంబు - ఆ. ఈ. ఉ.

168. వ. అని చెప్పిన నగేంద్రతనయ చంద్ర'శేఖరునితోడ.

169. క. నరకం బెట్టిది కల్మష
కరుల జముఁ డెట్టిభంగిఁ గాఱియఁ బెట్టున్
వరదా చెప్పు మనుడు న
ప్పురహరుఁ డి ట్లనియె వృష్ణిపుంగవ ప్రీతిన్.

170. సీ. కౌరవం బనఁగ [1]ధరాస్థలి క్రింద మ
హాకౌరవంబన నవుల దాని
కావల వినుఁ కంటకావనం బన నుండుఁ
గ్రమవృత్తిఁ బేర్చు దుఃఖములు గలిగి
యగ్నికుండంబు నానటఁ బంచకష్టంబు
నాఁ గల వి ట్లున్న నరక[2]తలము
లై దందుఁ శాపక్రియాతారతమ్యంబు
లూహించి యంతకుం డునుపఁ బనుచుఁ

తే. దగినయెడలఁ శాపాత్ములఁ దద్భటాళి
దహనకర్తన బంధన తాడనములఁ
[3]బఱుప [4]వారలఁ గుక్కలు గఱచుఁ గ్రిములు
దొలుచు గ్రద్దలు నొప్పించుఁ దుండనిహతి.

171. వ. మఱియు[1]ను యమదూతవ్రాతంబు నానావిధవేదనలం బెట్టి దండించుచుండు.

172. ఉ. అమ్మెయిఁ [1]శాపముల్ వొలయునంతకు దుఃఖము [2]లంది కీటజ
న్మమ్ములఁ బక్షియోనులఁ గ్రమంబునఁ [3]బొంది మృగత్వమానుష
త్వమ్ముల నోలిఁ [4]బొందుదురు వా రినుమెంతయుఁ గ్రాఁగి కల్మష
[5]త్వమ్ము దొఱంగుమాడ్కి నవతామరసప్రతిమానలోచనా.

173. వ. అనిన విని పార్వతి పాపంబు లనునవి యెట్టివి యెటిం గింపవే యనుటయు నీశానుం డి ట్లనియె.

---

168. 1. ధరునితోడ - కొన్నిప్రతులు.

170. 1. ఘోరముదాని క్రింద - ఓ. క. 2. తతులయందుల - ఖ. 3. బఱచు - పెక్కుప్రతులు
4. వారిని - ఎ.

171. 1. నయ్యమదూత - ఒ. ఓ.

172. 1. బాయుఁశాపములనంతక దుఃఖములందు - ఎ. 2. లొంది, పొంది - అనిపాఠములు.
3. నొంది - ఆ. 4. జెందుదురు. నొందుదురు - అనిపాఠములు. 5. త్వమ్మునఁ బాయు
మాడ్కి - ఐ. ఖ.

—:శివుడు పార్వతికి మానస వాచిక కాయికము అను త్రివిధపాపములఁ దెల్పుట:—

నం. 13–అను I. 15–2792.

174. సీ. మానిని త్రివిధముల్ మానసవాచిక
కాయికంబులఁ బాతకంబు లందుఁ
బరధనా పేక్షణ పాపానుమోద ధ
ర్మద్వేషముఖములు [1]మానసంబు
లనృతదారుణభాషణాదులు వాచిక
ములు వధంబును బంధమును నభక్ష్య
భక్షణంబును నన్య[2]భామారతము మద్య
పానంబు మొదలైన [3]పాపకృతులు

తే. కాయికంబులు వీను మధికం బపేయ
[4]పాన మది దుష్కృతంబులలోన నెల్లఁ
బానమున నిందతో వచ్చుఁ బాణగొడ్డ
ములును జేటులు నరకాబ్ధిమునుఁగుటలును.

175. క. లోకము నిర్మర్యా[1]ద
త్వాకుల మై చెడదె సజ్జ[2]నావలి మధుపా
నాకాంక్ష దొఱఁగ కున్న గు
ణాకల్పా యేమి నేయ దక్కిడు నరున్.

176. క. కావున నేవిధమున సుర
[1]సేవింపక యుడుగు టొప్పుఁ జెలువ సకలవ
ర్ణావలికి దానఁ గీర్తి
శ్రీవైభవ పుణ్యగతులు సేర్చికొన నగున్.

177. క. అన విని యంబిక సుకృతము
లనునవి యెట్టి వని యడుగు నద్దేవికి ని

---

174. 1. మానసములు లనృత – ఆ. ఉ. ఐ. ఖ. 2. భామానురతి, భామాసురతి, భామాసురత- అనిపాఠములు. 3. పాతకములు – ఆ. ఔ. శ. ష; పాపవిధులు – కొన్నిప్రతులు. 4. పానములు, పానమును – అనిపాఠములు.
175. 1. దావ్యాకులమై – కొన్నిప్రతులు. 2. నావళి – ఆ.
176. 1. సేవించుట – ఓ. ఓ.

ల్లనియెం జంద్రార్ధధరుం
డను మోదోల్లాసి యగుచు నంబుజనాభా.

178. తే. ఔపరమికాభిధానంబు నంబుజాక్షి
[1]నిరుపకరణాఖ్యమును సోపకరణనామ
కంబు నయి లోకమున [2]సుకృతంబు వరఁగుఁ
ద్రివిధముల వానిఁ దగ వివరింతు వినుము.

179. సీ. ఔపరమిక మనునది పాపవర్జన
మకట కానఁగ నేర రజ్ఞజనులు
యత్నంబు వలదు [1]వ్యయం బేమియును లేదు
పరలోకభీతిఁ బాపములఁ దొఱఁగి
నంత[2]న సుగతిసౌఖ్యం బొడఁగూడెడు
నదియు నాత్మాధీన మట్టిదాని
సుకరత్వ మెఱుఁగక చొత్తురు నరకంబు
వెరవరుల్ శ్రుతమున వృద్ధయోగ

తే. మునను ధృతికల్మి నింద్రియ వినియమమున
నది దమకుఁ గలిగింతురు యమ మనంగఁ
బరగు నది దాన నాకంబుఁ బడయ వచ్చు
ననినఁ జెప్పంగ నేల [3]ధర్మాభియుక్తి.

180. ఆ. నిరుపకరణ మనఁగఁ బరఁగు శౌచంబు స
త్యంబు శాంతి దాంతి యార్జవంబు
వ్రతనిరూఢి సముపవాసంబు బ్రహ్మచ
ర్యంబుకల్మి నియమమండ్రు దాని.

---

178. 1. కలదు కరుణాఖ్య మదిసోప - ఔ. అర్థమువిచార్యము 2. నంస్కృతంబు - ఏ.

179. 1. ప్రయత్నమేమియునులేదు - కొన్నిపతులు. 2. నుగతి - ఆ. ఇ. ఈ; నసుకృతి - ఒ. 3. ధర్మాధినిరతి - ఇ.

181. సీ. అభ్యంతరంబు [1]బాహ్యము ననఁగా శౌచ
మిరుదెఱఁగై యుండు హృదయ సుకృత
మాభ్యంతరము విను [2]సమాహారశుద్ధియు
నంగశోధనము బాహ్యంబు సత్య
మన్నది గన్నది విన్నది యున్న [3]రూ
పున నుక్త మగుట యంభోజవదన
శాంతి బుద్ధీంద్రియసన్నివారణ దాంతి
కర్మేంద్రియముల యోగ్యప్రవృత్తి
తే. యార్జవము గుటిలుఁడు గామి యగువ్రతంబు
మంచిపని పూని నడపుట యంచితోప
వాస మళననిగ్రహ మనవద్యమైన
బ్రహ్మచర్యంబుఁ గామునిబారిఁ బడమి.

182. ఆ. నాతి తీర్థసేవనంబును నియమవి
శేష మగుట దానిఁ జెప్ప వలయు
సకల [1]నదులఁ దీర్థసంజ్ఞలు గల వబ్ధి
కరుగునట్టి విచ్చు నధికఫలము.

183. తే. వానియందును ముని[1]పదమాననీయ
దేశములు నబ్ధిసంయోగదేశములును
[2]దెలియు మన్యోన్యసంగమదేశములును
బరమతీర్థంబులగుఁ బద్మపత్రనయన.

184. క. వనధి మహాతీర్థం బం
దును సంయమివరులచేతఁ దొల్లి ప్రియమునం
గొనియాడఁ బడినచోటులు
విను ముత్తమతీర్థములు వివేకాభరణా.

---

181. 1. బాహ్యంబుననశౌచ - అ. ఈ. 2. మాత్మశుద్ధియుఁ దగనంగశోధ - ఉ. ఔ. చ. ష. 3. రూపొగి - ఊ. చ; రూపునక్రమమగుటయంభోజ - అ. ఈ; రూపు సుకరమగుటయంభోజ - ఎ.

182. 1. నదులు - అ. ఈ. ఊ. ఐ. ఖ.

183. 1. వర - వెక్కుప్రతులు. 2. దేవియన్యోన్య - ఊ. ఎ.

185. క. వెలి శుచియై మఱి తీర్థం
బులు సొచ్చుట మేలు నియమములు దీర్చి తగన్
[1]వెలలినయెడ దేవార్చన
ములు విప్రార్చన లవశ్యమును గృత్యంబుల్.

186. క. చేరువ తీర్థము కంటెను
దూరపుఁ దీర్థంబు మేలు తోయజవదనా
శారీరాయాసము [1]ద
త్కారణమై వేదవాక్యగతి యిట్టుండున్.

187. క. విను సోపకరణ [1]మనునది
ధనధాన్యాదికసమగ్రతను గృహమేధుల్
గొనియాడు తెఱఁగు దానం
బున [2]వైదిక పైతృకాది పుణ్యక్రియలన్.

188. సీ. న్యాయార్జితంబై నయర్థంబు వేద[1]వి
త్త్వము శాంతి మొదలగువరగుణములు
గలవిప్రునకుఁ బుణ్య[2]కాలపావన దేశ
కలితంబుగా భక్తి గలిగి యీఁగి
మేలిదానము శక్తి మిగులుట శక్తికిఁ
దగుట దానికిఁ గడుఁ దగమి యుత్త
మము మధ్యమము నధమము నగుదానవి
ధానంబు వినుమిట్లు దైవికంబుఁ
తే. బైతృకంబును లోనైనపనులఁ దాను
వేడ్క[3]సేయువస్తువుఁ గొను విప్రుకోర్కి

---

185. 1. వెలువడునెడ - ఆ. ఉ,

186. 1. దత్కారణమని, దత్కారణమౌ, దత్కారణముగ - అనిపాఠములు.

187. 1. మన్నది - కొన్నిప్రతులు. 2. దైవికపైత్యక - వెక్కుప్రతులు.

188. 1. తత్వము-అ. ఆ. ఊ. ఎ. ఓ. చ.జ. 2. కాలంబునను దేశ - ఒ, ఓ. 3. నేయపు గోవును విప్రుకోర్కి - శ.

కనుగుణం బగునదియును నర్థి నిచ్చు
టధికతర మైనఫల మిచ్చు నంబుజాక్ష.

189. తే. [1]చేయు నెంతయుమేలైన ఁ జేసి పిదప
వగచినట్టిదానము దనుఁ బొగడికొన్న
దానవిధి నిష్ప[2]లంబులు గాన రెండు
నుడుగుదాత మహోఫల మొందఁ గాంచు.

190. వ. అనుటయు దాక్షాయణి దాతవ్యంబు లెయ్యవి చెప్పు మనిన భవుం డి ట్లనియె.

-: శివుఁడు పార్వతికి దానఫలవిశేషంబుల నెఱిఁగించుట :-

సం. 18_ అను I 15_3205

191. సీ. అన్నంబుఁ దోయంబు నఖిలజంతువులకుఁ
బ్రాణముల్ గాన యప్పరమవస్తు
వులు మేలు దాతవ్యములలోన నెల్ల ను
నతిథుల కవి యిచ్చుఁ టమరలోక
చిరమహాసౌఖ్యంబుఁ జేయుఁ గాంచన మగ్ని
యగుటఁ దద్దానమత్యంతపావ
నము సర్వకామప్రదము గోవు సద్ద్విప్రు
నకు నీగి తద్రోమనికరసంఖ్య
ఆ. [1]వరుసనాకలోకవాసంబు గావించు
నందుఁ గపిల నిచ్చునాతఁ డిరువ
దొక్కతరమువారి నూర్ధ్వలోకమునకు
వనుపఁ జాలు వికచ[2]వనజవదన.

192. క. విను భూమిదానకర్తకు
ననిమిషలోకమున నిలువ నగు సౌఖ్యంబుల్
దనరుచు నుండఁగ నెఱవెం
పున భూమి గలంతకాలమును గిరితనయా.

---

189 1. చేయుఁ బెంతమేలైనను - వెక్కు_ప్రతులు. 2. లంబగు - క.

191. 1. వర్షమమరలోక - ఈ: వర్షనాకలోక - కొన్ని_ప్రతులు. 2. నలిన - ఆ. ఇ. ఈపాఠమున అఖండయతిచూడనగును.

193. ఆ. భూమి [1]నఖిలమగువిభూతి విశేషజా
తంబు గలుగుఁ గానఁ [2]దత్ప్రదాన
మెల్ల వస్తువులును నిచ్చినయ ట్లగు
దానఁ బోని [3]పాపతమము లేదు.

194. క. అతివా కన్నియ నిచ్చినఁ
[1]బితృపతి ముద మందు సురలుఁ బ్రీతు లగుదు రం
చితగతి కర్తకు దొరకొను
నతితేజ[2]శ్రీయశస్క మగు నబ్భవమున్.

195. తే. విద్య యిచ్చుట సత్పాత్ర విషయమైన
నవ్యయానందపదముఁ జేయంగఁ జాలుఁ
[1]దగఁగ[2]దక్షిణ యిచ్చి పేదలకు విద్య
[3]యీ నియోగించుటయుఁ దత్సమానకృతియ.

196. సీ. [1]తిలరాశి యిచ్చినఁ గలుగు నగ్నిష్టోమ
[2]ఫలము వాసోదానఫలము చిరత
రాయువు గొడు గీగి యఖిలపీడలఁ బాపు
దాసదాసీజన[3]దానమహిమ
[4]కర్మవిమోక్షంబుఁ గలిగించు దీపదా
నముఫల మాత్మాతివిమలభావ
మంబు [5]ప్రవాహంబు నధిగమింపఁగఁ జేత
నిఖిలవ్యసనముల ని స్తరింపఁ

---

193. 1. నిఖిల - ఆ. ఉ. ఔ. ష.2. దత్ప్రభావ - అ. ఈ. జ. 3 పాపతతులులేవు - ఐ. ఓ. ఖ.

194. 1. బితృతతి - కొన్నిప్రతులు. 2. శ్రీ. ప్రశ స్తమగు - ఆ; శ్రీకరంబున పునర్భవమున్- ఏ;ఈపాఠమున అఖండయతిచూడవలెను. శ్రీయశస్కమగునుభవమున్ - ఔ.

195. 1. దగిన - ఆ. 2. దక్షిణలిచ్చి - ఊ. చ. 3. దానమిచ్చుటయునుదత్సమాన -ఐ. ళ; దానియోగించుటయు దత్సమాన - ఐ. ఖ.

196. 1. తిలదానమిచ్చిన - ఎ. 2. ఫలములు మరియునుబరఁగఁజేత - ఔ. 3. తతుల - అ. ఈ. 4. కమనీయమోక్షంబు - ఐ. ఖ. చ; కర్మవిమోక్షతఁ గలిగించు - ఏ. 5. ప్రభావంబు-ఔ; ప్రదానంబునధిగమింపగ దానములులేవు కల్మషములహరింప-ఐ; ప్రవాహంబునధిగమింపగ దానములులేవు కల్మషంబుల హరింప - ఖ.

ఆ. జేయుఁ దెరువు లెస్స సేయుట సంతాన
మిచ్చునౌషధంబు నిచ్చుఁజెల్ల
తెవులు బాపు సాదు దెరువరి కునికిప
ట్టొసఁగుఁ టొసఁగుఁ [6]దనుసుఖోదయములు.

197. వ. అనిన విని యజ్ఞంబుతెఱంగెఱింగింపవే యని పార్వతి ప్రార్థించినం బరమే
శ్వరుం డి ట్లనియె.

198. సీ. [1]విను మింతి వైదికంబును లౌకికంబును
నన రెండు[2]దెఱఁగులు యజ్ఞవిధులు
వర్ణయోగ్యార్జన వర్ధనాంచితధన
ధాన్యముల్ గొనిదేవతలకుఁ దృప్తి
యగునట్లుగా [3]ఋత్విగర్చన మొప్పఁగాఁ
గావించునది [4]వైదికంబు దేవ
తలకు మహోత్సవంబులు సేయుటయు గీత
వాద్య[5]నృత్యము లనవద్యములుగ

ఆ. సంఘటించుటయును సద్గంధమాల్యధూ
పప్రదీపభోజ్యభక్ష్యములు స
మాదరంబుతో నివేదించుటయు లౌకి
కంబు రెండు నమరగణహితములు.

199. తే. ధర్మములు దానములును సద్వ్రతచయంబు
సద్యశములు గావు వినుము యజ్ఞమున కరయ
యజ్ఞకర్త లోకోత్తరుం డతని కిచ్చు
టతనిచేఁ గొను టధికపుణ్యములు చెలువ.

200. ఉ. [1]మానసకృత్యముల్ సురసమాజ [2]మెఱుంగఁగఁ జాలుఁ గావునన్
మానస మెక్కడేనిఁ [3]జన మంచిగఁ జేసిర యేని యజ్ఞమున్

---

6. ధనసుఖోదయములు - చ.

198. 1. వినుమింత - ఇ. ఏ. 2. విధములు - కొన్నిప్రతులు 3. బ్రీతినర్చన - ఊ;ఋత్వి
జాదులకొప్పఁగా - ఔ. రూపము విచార్యము. 4. దైవికంబు - ఊ. ఏ. ఔ. నృత్య
ములనవద్య - కొన్ని|పతులు.

200. 1. మానవ - ఇ. ఎ. ఏ. ఔ. చ. 2. యెఱుంగుదురట్లుగావునన్ - ఐ. ఖ. 3. యును
మంచిగ - ఒ. ఓ; వినుమంచిగ - ఊ.

దానము నాదిహైన సుకృతంబు[4]లు లగ్గ ఫలింప [5]నీదు త
ద్ధ్యానపరత్వ[6]పూతసుకృతంబులకున్ ఫల మిచ్చు మెచ్చుచున్.

201. క. అని చెప్పిన హిమవద్గిరి
తనయ త్రిపురవైరితోడ దైవికవిధు లే
వినఁ గని సంతోషించిరి
వినిపింపుము [1]పైతృకంబువిధము వృషాంకా.

202. సీ. అనిన నాసర్వజ్ఞుఁ డద్దేవి కిట్లను
గయ కురుక్షేత్రంబు గంగ యాది
యగుపుణ్యదేశంబు లతిఫలదంబులు
మాఘభాద్రపదాఖ్యమాసములు బ
హుళపక్ష మపరాహ్ణ ముగ్మలి యమవస
[1]ద్వాదశినవములు వరఁగు దుషిఁ
[2]బితృదేవతల కిచ్చుఁ గుతపదౌహిత్ర తి
లలు నితాంతపవిత్రములు పితృక్రి
తే. యలకు శౌచ మక్రోధ [3]మవ్యగ్రభావ
మర్హములు శుక్ల పక్షపూర్వాహ్ణయుగ్మ
దివస జన్మదినములు నిందితము లాజ్య
ముద్గపాయసాపూపముల్ ముఖ్యకోటి.

203. క. [1]శ్రోత్రియు లరోగు లవికల
గాత్రులు పాత్రములు పైతృకములకు సచ్చా
[2]రిత్రత్వము ముఖ్యంబు [3]స
గోత్రు మృతకళత్రు నన్యకులుఁ గొన [4]రతివా.

---

4. లనంగ ఫలింప - ఎ; ల (లు) లగ్గు - ఊ. ఓ. క. ష 5. నీరు - ఉ. ఔ.
6. చారు - ఔ.

201. 1. పైతృకముల - కొన్నిప్రతులు.

202. 1. బారసినవములు బరఁగుఁదుష్టి - ఉ. ఔ; ద్వాదశినవములువరఁగుఁదుష్టి - వీ. శ. ష.
'తేరని' అనగాత్రయోదశి అని 'స' తేరసినపమాద్యతిథులుఁదుష్టి - వా. కొన్నిప్రతులు
2. కుఁదృప్తిగ వీతిహోత్ర - ఓ. చ. 3. మవ్యక్త - అ. ఈ.

203. 1. శ్రోత్రియులు కులజులవికల - ఆ. 2. రిత్రము ముఖ్యంబైన - అ, ఆ. ఇ. ఈ. చ.
3. స్వగోత్రు - చ. 4. రధిపా - ఓ.

204. ఆ. గంధపుష్పమాలికా ధూపదీపన
స్త్రములన ర్చ లిచ్చి తగఁగ భోజ
నములు నిర్వహించి క్రమవృత్తిఁ బిండప్ర
దానవిధి యొనర్చ్ఛె మెత్తు.

205. వ. అని యొజింగించిన మేనకాత్మజ మృదునితో ని ట్లనియె.

206. క. మృతిఁ బొంది పునర్జన్మము
నతర్క్యగుణజంతుకోటి యప్పుడ పొందుం
బితృపూజన [1]మని యొవ్వరి
కితవుగఁ జేయుదురు [2]దీని నెఱిఁగింపు శివా.

207. ఆ. అనుడు నచట నున్నమునిజను లెల్లను
నగతనూజ నాత్మఁ బొగడి యభవుఁ
డిచ్చునుత్తరంబు నేర్పడ వినువేడ్క
[1]గదుర నుండి రపుడు కంస[2]దమన.

208. సీ. అంబిక కి ట్లను హరుఁడుసందేహింపఁ
దగునది యిది గుహ్యతమము వినుము
దివిజు లట్టుల పితృదేవతలును దేవ
బృంద [1]ముత్తరదిశఁ బితృచయంబు
దక్షిణదిశ నుండుఁ దత్పూజనంబులు
వరుసన హవ్యకవ్యంబు లంద్రు
చచ్చినవారికి శ్రాద్ధంబు [2]సేయఁగా
నాపితృసంఘంబు హర్ష మొంది
తే. యాయువును శ్రీయుఁ గీర్తియు నాది యైన
[3]యైహికంబులు సుగతియు నాదరమునఁ
గర్త కొసఁగు సురాసుర గరుడయక్ష
తతులకును బూజనీయంబు పితృ[4]గణంబు.

---

206. 1. మది - చ. 2. వాని - అ.

207. 1. గలిగియుండి - ఉ. ఔ. 2. మథన - ఐ. ఓ ఓ.

208. 1. ముత్తరమున-ఉ ఐ ఖ. 2. నేయంగ-కొన్నిప్రతులు. 3. యైహికసుఖంబులెంత ము-ఓ. 4. గణములు - కొన్నిప్రతులు.

209. వ. అని నిర్దేశించి వెండియు.

210. క. [1]తమతమసారములకుఁ దగఁ
[2]గమలాక్షీ చేయుదానకల్పనలవిశే
షము [3]లొక్కరూప యగుఁ ద
త్ప్రసూణరూపణము చేసి పలికెదఁ దెలియన్.

211. క. వినుమొకకుంచెఁడుధాన్యము
తనకాయతి గల్గునతఁడు దాని నొసఁగినన్
ధనకోటి గల్గువాఁ డ
ద్దన మొసగిన నొక్కరూప తత్తత్ఫలముల్.

212. క పరుషత్వము లేకంతఃకరణంబున శుద్ధి చాలఁ గలిగి ప్రియము పొం
పిరివోవఁ జేత దానము
[2]పరమోత్కృష్టంబు పద్మపత్త్రినిభాక్షీ.

218. క. అని చెప్పి కొన్నిధర్మము
[1]అనఘా [2]యెఱింగింతు నీకు నవధానముతో
వినుమని పలికి శివుం డి
ట్లను విశదము గాఁగఁ [3]గూర్చి యంబుజనాభా.

214. చ. [1]తెవుళులు గొన్నవారి కవి దీఱుట కౌషధ మిగి దుర్గతుల్
దవులు[2]జనాలిఁ [3]బ్రోపు సుపథంబుగఁ దైర్థకకోటిఁ దన్పఁ బాం
ధవరహితత్వ దీన శవదాహము దుఃఖితు లైనవారిఁ దే
ర్పఁ వెరవు [4]నోర్పుఁ గల్మియును బ్రస్తుతి కెక్కినమేటిధర్మముల్.

---

210. 1. తమకలాములకున్‌దగఁగనుశమలాక్షి - ఆ; తమ తమ కలుములకున్ దగఁగమలాక్షీ - ఈ. ఔ. 2. గమలాస్యా - వెక్తుప్రతులు. 3. నొక్క - వా; లొక్క - వెక్తుప్రతులు

212. 1. కరణమునను - ఆ. 2. వగమోత్కృష్టత్వమబ్జ - కొన్నిప్రతులు. 3.దళాక్షీ - ఓ. క.

213. 1. లనయమునెఱిఁగింతు - అ. ఔ. ఖ. 2. వినుపింతు - ఒ. 3. జెప్పెనంబుజనాభా, ననియెనంబుజనాభా, నెన్ననంబుజనాభా - అనిపాఠములు.

214. 1. తెవు(లు)లను - ఎ. ఓ. క. చ. 2. జనాళి - కొన్నిప్రతులు. 3. ప్రోపును - ఐ. ఖ శ. ష. 4. నోపునుంగలిమి - కొన్ని ప్రతులు; నోపుపుంగలిగి - ఎ; బ్రో(ను)పునుంగలిమి - ఊ. చ.

215. వ. ఆని పలికినఁ బార్వతీదేవి పరమప్రియంబు నొంది

-: శివుఁడు పార్వతికి ధర్మవిశేషంబుల తెఱంగెఱిఁగించుట :-

సం. 13-అను I 15-3630.

216. సీ. ధర్మంబు నానావిధంబులఁ బరగు నం
ద్రవి యెఱిఁగింపవే యనుడు హరుఁడు
వితతంబు [1]లగు శ్రుతిస్మృతులచేఁ జెప్పఁగాఁ
బడిన తెఱంగులు పడఁతి వినుము
[2]జాతిధర్మములు దేశజధర్మములుఁ గుల
ధర్మంబులును గణధర్మములును
గాయంబు వికృతులఁ గాలపర్యయముల
వచ్చునాపద్ధర్మవర్తనములుఁ
ఆ. గాఁగ నిట్లు ధర్మగతు లెదు గలవని
చెప్పుటయును గౌరి శివుఁతోడఁ
బుణ్యలోకకలితభోగంబు [3]లెటుండు
ననిన నిట్టు లనియె హరుఁడు గృష్ణ.

217. సీ. ఎల్లపుష్పంబులు [1]నెక్కాలమును దద్ద
[2]విలసిల్లుఁ గల్పకవృక్షజనిత
[3]మనుపమాహార మమృత మంబరములు
నిత్యానులినములు నిరుపమాన
భంగి దీప్తంబు [4]లాభరణముల్ [5]వానర
మించుచు ననోన్యమిత్రభావ
మొప్పంగ మేనులయొప్పుమనముల
మార్దవంబును గుణమాన్యతలును

---

216. 1. లుగ - కొన్నిప్రతులు. 2. ధర్మంబు లనజాతిధర్మంబులును గుణధర్మంబులునువచో ధర్మములను - ఉ. ఐ. ఔ. ఖ. 3. వినవల్తుననిన - ఏ.

217. 1. నెక్తాలములు, నెక్కాలముల, నెక్కాలమున - అనిపాఠములు. 2. విలసిల్లు ఘన కల్ప వృక్ష-ఐ, ఖ, విలసిల్లు సంకల్పవృక్ష-ఉ 3. మనుపమలేపనమతులితాంబరములు-అ. ఈ. 4. లాభరణంబులును గల్గిరమియించు ననోన్యరమ్యమైత్రి - ఉ.ఔ. 5. నాగ,దాన - అనిపాఠములు.

తే. గలిగి పురుషులఁ గాంతలుఁగా మహర్ష
లీల లెసఁగ గ్రోధాదులు లేక రుజయు
జరయు నెఱుఁగక [6]నలిఁ జరింతురు దివంబు
నందు సంతతనిర్భ రానంద మొంద.

218. వ. అనిన విని హైమవతి సుగతి దుర్గతులకు జనంగల వారిం జూచి వీ రిట్టి వారని నిశ్చయింప వచ్చుట రామి యెఱింగింపు మనవుడు [1]మృడుండు వినుమని యి ట్లనియె.

219. చ. జనులకుఁ గీడు రోయక యజస్రము ధర్మరతిం జరించి స
జ్జనగురు పూజనంబులును సత్యహితోక్తులు దీనపోషణం
బును నతిథిప్రియత్వమును భూరిదయార్ద్రతయుం గలట్టివా
రనిమిషలోకగాములని యాత్మ నెఱుంగుము మేనకాత్మజా.

220. చ. [1]పరుసని [2]పల్కు బొంకు లగు[3]పల్కులు నన్యధనాభిలాషముం
బరవనితాపిలోలతయు బాంధవసజ్జన[4]వి ప్రియంబు దు
శ్చరితులతోడిమై త్రియును సంతత ధర్మరతాభ్యసూయయుం
గరినిభయాన ఘోరనరకంబున కేఁగెడి వారి చిహ్నముల్.

221. క. అని చెప్పిన విని హిమగిరి
తనయ వృషధ్వజునితోడ ధర్మంబులు వె
క్కనుపమమూర్తి పరమం
బనఁ జాలెడు ధర్మ మెద్ది యన్నిటిలోనన్.

222. వ. చెప్పు మనిన నప్పరమేశ్వరుం డి ట్లనియె.

223. క. రమణి వర్గత్రయధ
ర్మము [1]లిచ్చు సుఖములు దుఃఖమయము లచిరముల్

---

6. నెఱి, నరి - అనిపాఠములు.

8. 1. మృడుండు మెచ్చుచువినుమని - ఆ.

220. 1. పరుసఁదనంబుబొంకు - ఆ. ఇ. వీ. శ. ష. స. 2. మాటబొంకు - ఐ. ఖ. చ. 3. భాషలు, మాటలు, - అనిపాఠములు 4. నిష్ప్రియంబు - పెక్కుప్రతులు; దుష్ప్రియంబు - చ. 5. నరకంబుల కేఁగెడు - పెక్కుప్రతులు.

223. 1. లిచ్చును సుఖముదుఃఖము దుఃఖ - కొన్నిప్రతులు.

[2]గమనాగమకరములు ని
త్యమహాసౌఖ్యంబు మోఱుధర్మం బిచ్చున్.

224. సీ. కావున విను త్రి[1]వర్గంబుకం బెను మేలు
దలపోయ మోఱుంబు దానిఁ బడయు
తెఱఁ గెటిఁగించెదఁ [2]దెలివ గృహస్థ్ధ
ర్మంబున నిల్చి బుణంబు లెల్లఁ
బాచి వనమునకుఁ బరమశాంతత నేఁగి
సద్గురుముఖమున సాంఖ్యయోగ
విదుఁ డగునది పంచవింశతి జ్ఞానంబు
[4]సాంఖ్యంబు ధర్మనిశ్చలత యోగ

తే. మాసమాచార[5]యుగళ మేకాధికరణ
మస్ఖలితముగ మది నది యలవరించి
ధ్యానపరుఁ డయి శీతోష్ణవర్ష శోక
ముఖము [6]లగు వినిధద్వంద్వములఁ దొఱఁగి.

225. ఉ. శౌచము బ్రహ్మచర్యమును శాంతియు లఘ్వాశనంబు నై [1]యిళం
జూచుచు నంతరాత్మ నెడ సొచ్చిన విఘ్నవిశేషమున్ ధృతిం
ద్రోచుచు భక్తియుక్తి గురుండు ప్రమోదమయుండు గాఁగఁ ద
ద్రోచరతం జరింపఁగ నశంతిత మోఱు[2]సుఖంబు చొప్పడున్.

226. తే. అది సదాభ్యాస[1]కలన నత్యంతనిర్మ
లంబు నవ్యయమును నచలంబు ఘనము
ఁ జరావ్యాధిమరణజన్మాదిదుఃఖ
బహుళ సంసార చక్రంబుఁ బాప నేర్చు.

---

2. గమనాగమనకములు - ఎ. ఏ. శ. ష.

224. 1. వర్గములకంబెను - వెక్కుపతులు. 2. దేవిగృహస్థ - ఆ. ఇ. వీ. శ. ష
3. ధర్మంబులెల్ల నడవిమఱియుదాని- అ ఈ. 4. సాంఖ్యయోగంబు - ఐ. ఔ
సాంఖ్యధర్మంబు - అ. 5 కరణ - ఔ. 6. లగునట్టియాద్వంద్వ - వీ. శ. ష

225. 1. నిశం - కొన్నిప్రతులు; తనుం - జ; మదిం - ఆ. ఉ. ఔ. చ. వీ. శ. ప.
2. పదంబు - ఒ. ఓ.

226. 1. యోగమత్యంత - ఎ.

227. వ. అని యుపదేశించి వెండియు.

228. క. విను సంసారమునకు విసు
వనిమ ర్ష్యుఁడు శోకమోహవశగతుఁ డై మో
హనిరూఢిఁ బడయ నేరఁడు
[1]మనము విర కముగ విసివి మఱి ముకిఁ గనున్.

229. వ. అట్టిదశ [1]చింతావివర్జనంబునను భూతా[2]స్థిరత్వజ్ఞానంబునను దృష్ణారాహి త్యంబునను గాని కలుగదు గావున వానిభంగులు ప్రకటించెద.

230. సీ. ధనములు చెడిన బాంధవులు సచ్చినఁ దదీ
యము లగుగుణములయందు మనసు
వెట్టకయున్నది [1]యెట్టన్న వగచినఁ
దాపంబు వొందుటఁ దక్క నొండు
గలుగునే సుఖము దుఃఖంబును దోడివ
యవి మార్చి వచ్చుచు నరుగుచుండుఁ
గేవలసుఖములే దావాసవునకై నఁ
జేటు [2]దృశ్యములకుఁ సిద్ధ మగుట
తే. మున్న కని యున్నవగ చిత్తమున [3]జనింప
దరయఁ గీడు [4]పరిగ్రహ మది సమగ్ర
మైనతఁడు [5]పొ త్తినూలి ప్రువ్వట్ల తాన
తనకు బంధంబు గావించికొను లతాంగి.

ఆ. విను ధనార్జనంబు ధనరక్షణంబు ధ
నవ్యయంబు ధనవినాశనముఁ బ్ర
గాఢదుఃఖ[1]దములు గావున దుఃఖభా
[2]జనము ధనము గాల్పు మనఁగ వలయు.

231. క. రమణీ తృష్ణాసమదుఃఖమును బరిత్యాగసమసుఖముఁ గలవే కా

---

228. 1. మనసు - వెక్కు-ప్రతులు.
229. 1. చింతావర్జనంబు - వెక్కు-ప్రతులు. 2. స్థిరత్వపరిజ్ఞానంబు - వెక్కు-ప్రతులు.
230. 1. వెరవెట్టవగచిన - ఐ. ఖ. 2. కృత్యములకు - ఓ. క; 3, దరయ నేరకయజ్ఞతయది. ఔ. 4. ప్రతిగ్రహమది - ఉ. ఏ. పొ త్తివువ్వన్నయట్లు; పొ త్తివుర్వినయట్లు; పొ త్తి పుర్వులయట్లు - అని పాఠములు.
231. 1. చయము - ఉ ఔ 2, జనము గోరుచుండుటనఁ గపలయు - ఉ. ఔ.

యము ముదిసిన ముగియదు ప్రా
ణముగొని పో ఁ జాలు తెవు [1]లనం జను ఁ దృష్ణన్.

288. క. కామములు భోగముల ఁ దెగు
నే మెల ఁతుక నేత నాఱునే చిచ్చు ధృతిం
గామముల ఁ దొఱ ఁగు సౌఖ్యము
నేమెయి సౌఖ్యములు ఁ బోలునే యరయంగన్.

234. క. విచ్చలవిడి నింద్రియముల
నెచ్చటి కైనను జనంగ నిచ్చిన నరకం
బచ్చపఱుచు ఁ గుదియించిన ఁ
దెచ్చు సుగతి నరున [1]కది సతీమౌళిమణీ.

235. తే. [1]కామరసమున [2]తృష్ణు ఁడై మనుష్యు ఁ
డర్థతృష్ణాపరీతాంతరంగు ఁ డైన
గొఱియ నడవిలో నెత్తెడుకోలుపులియు ఁ
బోలె మృత్యు వాతని ఁ గొనిపోవు దేవి.

236. వ. అని పలికి జరామృత్యువుల ఁ ద్రోవం జాలుమే లెయ్యది యం చేని ఁ జెప్పెద
నాకర్ణింపు [1]మనుపలుకు పలికి యి ట్లనియె.

237. తే. ధనములును [1]దానములు ఁ దపోధనము వాజి
పేయరాజసూయ ంబులు వేయు [2]నోపి
చేయుటలు గావు మోఱుదర్శిత్వ [3]మొక ఁడ
మందు జరకు మృత్యువునకు నిందువదన.

238. తే. జాములును [1]దివసములు మాసములు నేండ్లు
నై నకాల మాయువు ఁ గొని యరుగుచుండు

---

232. 1. లనందగు ఁ దృష్ణన్ - వెక్కుప్రతులు.

234. 1. కవి - ఊ ఎ. ఏ. క.

235. 1. కామరసమున ఁదృప్తుండు గాని నరు ఁడు నర్థ - ఊ. చ. 2. తృప్తు ఁడై - కొన్నిప్రతులు.

236. 1 మనియిట్లనియె - వెక్కుప్రతులు.

237. 1. రాజ్యమునుదపో - కొన్నిప్రతులు. 2. గోరి - కొన్నిప్రతులు. 3. నరణి - ఉ. ఔ. శ; మొకడు, మొకట - అనిపాఠములు.

238. 1. దినములును - ఇ

నెల్లి చేయుపనులు నేఁడ యింతి మా పొ
నర్చు[2]పని [3]రేప చేయుట నామతంబు.

239. తే. మేలు గడువేగ చేయరు కాలపాశ
బద్ధులై యేమఱుటఁ జేసి పడఁతి మనుజు
లింత యెఱుఁగుట సంసార మెడలఁద్రోచు
నట్టివిసువుటఁ బుట్టించునది హితంబు.

240. వ. ఇవ్విధంబున.

241. క. ఈతెరువు లాదరింపఁగఁ
జేతోగతికిని [1]విమర్శసిద్ధి యొదవుఁ [2]ద
జ్జ్ఞాతవిరక్తియు ముక్తికి
నా[3]తెరువ సమీపవర్తియనలేంద్రసుతా.

242. క. వైరాగ్యంబు ప్రశాంతికిఁ
గారణము ప్రశాంతిముక్తిఁ గను మోక్షానం
దారాము జరామృత్యువు
లేరూపునఁ జేరనేర [1]విద్ధచరిత్రా.

243. క. అని చెప్పి మఱియు శివుఁ డి
ట్లను హిమగిరిసుతకు సాంఖ్య మమలినహృదయా
విను వివరించెద సంసృతి
యనురోగంబునకు వైద్య మది యరయంగన్.

-: శివుఁడు పార్వతికి సాంఖ్యప్రకారంబు దెలుపుట :-

సం. 13-అను I-15-4096

244. ఆ. [1]జ్ఞానమున విముక్తి సాంఖ్యులు వడయుదు
రరసి చూడఁగా నిరర్థకంబు

---

2. నది, నవి-అనిపాఠములు. 3. రేపొనర్చుట - ఖ.

241. 1. నిదర్శసిద్ధి - ఆ; బహూర్వసిద్ధి - ష. 2. తజ్ఞాత - ఙ. వీ. శ. ష. తజ్ఞాత - వా. కొన్నిప్రతులు; తజ్ఞా(జ్ఞా)తి దగముక్తి పంక్తికి-ఒ.ఓ. క.ళి. తెరువు-పెక్కుప్రతులు.

242. 1. పీడ్యచరిత్రా - కొన్నిప్రతులు.

244. 1. జ్ఞానమునను ముక్తి, జ్ఞానమునను ముక్తి - అని పాఠములు.

ఘోరతరము నంధ్రు శారీర మైనన
పంబుఁ బంచవింశభజన [2]మూఁది.

245. సీ. ప్రకృతి కవ్యక్తనామకమును గలదందు
మహదహంకారతన్మాత్రలును మ
నము నింద్రియములు భూతములు [1]జన్యములుగా
నోలిన యిరువదినాలు గయ్యెఁ
[2]బంచవింశకతత్వభావిత క్షేత్ర మా
తత్వసంతానంబు సత్వమును ర
జస్సుఁ దమస్సు నాఁ జనునిజగుణములఁ
బ్రకృతి[3]దాఁ గరణరూపములు గాఁగఁ

ఆ. గొని సృజించు[4]లోకకోటి నయ్యవ్యక్త
మణువు నిత్య మేక మక్రియం బ
[5]హైతుకంబు చతురాదుల కగ్రాహ్య
మది ప్రధాన మనఁగ నతిశయిల్లు.

246. తే. సౌఖ్యతుష్టి [1]ప్రకాశముల్ సాత్త్వికములు
మోదఖేదాదిక ద్వంద్వములు లతాంగి
రాజసము లప్రకాశసంత్రాస[2]మోహ
ములును [3]దంధ్రయుఁ దామసములుగ నెఱుఁగు.

247. క. ధృతి విజ్ఞానక్షద్ధలు
నతివ[1] యసమ్మోహమును దయయు హర్ష ము[2]నం
చితసత్త్వవృద్ధిఁ బరివ
ర్ధితంబు లగు సత్త్వ[3]మరుగఁ దెరలుం దారున్.

---

245. 1. తజ్జన్యంబులోలిన - ఇ. ఏ; జన్యములగునోలిన - కొన్నిప్రతులు. 2. బంచవింశతి - ఊ. ఒ. 3. గారణపురూప - ఊ. 4. భూతకోటి, జాతకోటి - అనియుపాఠములు 5. నాత్మకంబు నక్షరాదుల - అ ఈ. అర్థము విచార్యము.

246. 1. ప్రకారముల్-కొన్నిప్రతులు. 2. హేయములు - శ 3. మొదలుగ తామసములు - ఆ; దద్ధయుఁదామస, నిద్రయుతామస - అనిపాఠములు.

247. 1. వాసమ్మోదమును - ఐ. ఒ. ఖ. 2. సంచిత - ఔ. 3. మెఱుఁగఁదెలియుమువానిన్ - ఈ; రముగఁదెలియున్ దారున్ - ఒ. క.

248. తే. క్రోధలోభ[1]కామానృత ద్రోహచింత
తాపములకు రజోభివర్ధనము వృద్ధిఁ
జేయు వానికి నెల్ల సంక్షీణభావ
[2]మావహిల్లు [3]రజఃక్షయమావహిల్ల.

249. తే. సంశయంబు విషాదంబు జడత నిద్ర
విను తమస్సు [1]వర్ధింపఁగాఁ బెనుపు నొందు
నది విహీనతఁ బొందిన నవియు హీన
భావ మొందు వికస్వరపద్మనయన.

250. సీ. [1]ఒక్కఁ డొక్కనిచేత నెక్కుచుఁ దఱుగుచుఁ
ద్రిగుణంబులను ప్రవర్తించు వీన
జనితంబు[2]లగు ప్రీతిసంతాప[3]మోహోదు
ర్వివినఁ దత్తద్గుణోదయములఁ
గని యుపేక్షించుచు [4]మనము మానఁగ నీమి
కార్యంబు ధర్మార్థకామములకు
నమర మనుష్యతిర్యగ్జననములకు
మూలముల్ సత్త్వాదు లోలి నెఱుఁగు

తే. బుద్ధి యనఁగ మహత్తత్త్వమునకు నామ
మది వివేక విజ్ఞానచిహ్నంబు భూత
జని యహంకారమునకు లక్షణ మహంక
రణము [5]దొఱఁగుట మోక్షకారణము దేవి.

251. ఆ. అన్నియింద్రియముల నడరింప మగుడఁ జే
యంగ మనసు చాలు నవియు నదియు
భూతతద్వికారములును దేహము తద
న్యుండు దానఁ బరఁగి యుండు దేహి.

---

248. 1. కామోన్నత, మోహాధిక, కామాస్పద, కామాదృతి, కామ్యాకృత, కామాన్విత-అనిపాఠములు 2. మండఁజేయు - ఓ చ. 3. రజక్షయ- వెక్కుప్రతులు(రూపముచింత్యము)

249. 1. వాటింపంగ - ఉ.

250. 1. ఒక్కొక్కనాఁడొక్కఁడెక్కుచు దిగుచును త్రిగుణంబులు-ఆ. 2. లగుధృతి - ఎ. 3. మౌగ్ధ్యాదు. మౌర్ఖ్యాదు. మౌఢ్యాదు - అనిపాఠములు. 4. మనమునమానంగఁగార్యంబు - న. కొన్నివతులు. 5 తిర్యగ్జంతువులకును - వీ. శ ష. న. 6. దొలఁగుట - క.

252. క. విను దేహియు దేహము వే
అను నిశ్చయదృష్టి గల్గునాతఁడు చాలుఁ
మనసు మగిడింప నది ని
ర్మనస్క[1]తఁ బొనర్చి మోక్షమార్గముఁ జూపున్.

253. వ. అప్పుడు ప్రకృతిం దొఱంగి పంచవింశకుండు వెలుంగు [1]నాతత్వంబు పరమ హంసుం డనం బరఁగుఁ దద్విజ్ఞానంబు శాంతిసాధ్యంబును బరమశాంతిప్రదంబు నై యుండు.

254. మ. రసగంధాది[1]గుణాలి లేమి నవికారత్వంబునన్ సర్వసం
వసనవ్యాప్తి నణుత్వభంగిని మహత్త్వస్ఫూర్తిఁ జక్షుఃప్రభా
త్య[2]సమాలంబితఁ దేజరిల్లు పరమాత్మాఖ్యంబు షడ్వింశకం
బు సమత్వంబునఁ జూచుశాంతుఁ డతివా పొందున్ విమోక్షస్థితిన్.

255. వ. ఇది కపిలాది[1] పరమర్షి[2]సేవితం బై నసాంఖ్యధర్మంబు యోగప్రకారంబు వివరించెద.

256. సీ. విను మింద్రియంబులు మనసును బుద్ధియు
నాత్మ్మండు నొక్కటి యగుటఁ గాన్పు
యోగపరిజ్ఞాన [1]ముగ్మలి యగ్ని స
మారాధనంబును [2]నధికవాగ్వి
వర్జనంబును సత్యవ త్త్వంబు దానాధ్య
యనములు శౌచసత్యములుఁ జాప
ములఁ జాపుఁ జాపనిర్ముక్తుఁడై మఱి యోగ
మాచరింపఁగ యోగ్యుఁ డగునరుండు

---

252. 1. తనొనర్చి - కొన్నిప్రతులు.

253. 1. నాతత్వంబుహంసుండనం - పెక్కుప్రతులు.

254. 1. గుణంబులేమి-ఇ; గుణాళిలేమి-అ. ఆ. 2. సమాలభ్యత, సమాలంఘ్యత, సమాలింగిత-అనిపాఠములు.

255. 1. పరమఋషి, పరమమని - అనిపాఠములు. 2. సమ్మతంబైన - ఆ. ఐ. ళ; సమేతం బైన - ఔ.

256. 1. మొగిగల్గి - ఉ. ఐ. ళ. 2. నతినవాగ్వి - కొన్నిప్రతులు; నరసివాగ్వి - ఉ. ఐ. ళ; నతివదాని - శ. ష. (అర్థము విశదముకాలేదు).

తే. మనసు పట్టుట ముఖ్యపుటనువు దాని
కామిషము గాలగాని కెట్లట్లు శుచియు
నజనమును నగుచోట మృదాసనమునఁ
గాయశిమ న కార్జవముభంగి గలుగ నుండి.

257. క. మనమున నై దింద్రియములు
నునిచి మనం బాత్మ [1]నల్ల నొదిఁగింపఁగ నె
క్కొని ప్రాణంబు నపానం
బును వశ్యత నిలుచు [2]యోగమున సిద్ధికినై.

258. తే. అవహితుం డయి తద్ధశ యనుభవింపఁ
గా నపానమిశ్రప్రాణగతికి మూర్ధ
మతివ [1]యమ్మెయి నెల వగునతఁడ చూవె
జీవుఁ డనఁ బరమాత్ముండు నా వెలుంగు.

259. వ. అనివెండియు.

260. ఉ. ప్రాణు నపానునందును నపానునిఁ బ్రాణునియందు నిల్పి ని
ర్వాణముఁ గోరి చిత్తము తిరంబుగఁ బట్టఁగఁ బ్రాణసంయమా
క్షీణత దేహమధ్య శిఖఁ జిమ్మగఁ [1]దత్తయ మొంది మూర్ధపా
రీణతఁ [2]గోర్కి సల్పి నపరిచ్యుతిఁ దద్గతుఁ డైనయోగికిన్.

261. 1. అని చెప్పి [1]వెండియు.

262. చ. అలసతయున్ [1]విచిత్తతయు నత్యశనాదరణంబు రోగముం
గలయును [2]లోభముఁ భయముఁ గామముఁ గ్రోధము లౌల్యమున్ విరో

---

3. కంధరార్జవభంగి - కొన్నిప్రతులు

257. 1. నెల్ల - ఈ. ఎ. ఏ. ఓ. ఔ. 2. యోగమును సుఖసిద్ధిన్ - ఓ. క.

258. 1. యిమ్మెయి - కొన్నిప్రతులు; యిమ్మైన - అ. ఇ. ఏ. ఐ. ఖ.

260. 1. దత్క్రియనొంది - స; తత్ప్రియమొంది - ఎ; తద్దయునొంది - ఓ. 2. గే(లి)శి - అ. ఈ. క. శ. ష. స.

261. 1. మఱియును - వెక్కుప్రతులు.

262. 1. విచింత్యత, విచింతత, వినిద్రత - అనిపాఠములు. 2. భోగమున్ - ఈ. ఓ; శోకమున్ - ఒ.

ధులు విను యోగసేవకు నదుష్టతఁ బేర్చిన యోగ మిచ్చు సి
ద్ధు లెనిమిదింట నప్రతిహతుం డయి యోగి చరించు నెల్లెడన్.

263. ఆ. నిద్రవెంపు నిద్ర నిగ్రహించుటయును
గొలఁది మీఱకుడుపుఁ గుడువమియును
యోగి కొప్ప వతఁడు యుక్తవర్తనుఁడైన
నువిద దుఃఖహారి యోగ[1]మొందు

264. వ. ఇట్టిది యోగ ధర్మం బనిన నంబిక సాంఖ్యయోగ[1]ణంబునఁ బరిజ్ఞాత[2]పర
మార్థ నైతి భవదీయసాయుజ్యంబు భక్తు లెట్టి పరిచర్యం బడయుదు రెఱిం
గింపవే యని యడిగిన మృత్యుండు మృడాని కిట్లనియె.

—: శివుండు పార్వతికి నాత్మసాయుజ్యప్రాప్తిసాధనంబులు దెలుపుట :—

సం. 13-అను I-4336

265. క. విను మవిచింత్యుఁడ సురలకు
మునులకు నేనియును యోగమును సాంఖ్యము నా
యొనరించినయవి యీశుఁడ
సనాతనుఁడ నవ్యయుండ సత్యాత్మ్మండన్.

266. క. ఏను బ్రసన్నుఁడ నైనం
గానిది లే దర్చకులకుఁ గావున [1]మంత్ర
ధ్యానస్తుతి[2]వందనముఖ
నానాభజనముల వలయు నైష్ఠికత [3]శివా.

267. ఆ. నాలుగాశ్రమముల నలువురు విప్రుల
కతివ పాశుపతమహోవ్రతంబు
తెఱఁగు లేను దొల్లి దెలిపితి శిష్యప్ర
శిష్యసరణి నది ప్రసిద్ధ మయ్యె.

---

263. 1. మందు - ఊ. ఓ. ఔ.

264. 1. ధర్మప్రకారం బనిన వినియంబిక - ఊ. 2. పరమార్థనైక్యకృతార్థనైతి - అ. ఆ. క.

266. 1. నస్మద్ధ్యాన - ఒ. 2. చందములను నానా - ఒ. శి. నతీ - పి. శ. ష.

268. క. మంగళరఘుచితా
లింగార్చన యోగ్యతలు ఫలించుటకై భూ
తిం [1]గావించితిఁ దల్లి
ప్తాంగులును గపాలధరులు నై [2]శాంతి మెయిన్.

269. తే. బహ్మచర్య [1]భిక్షాశన పరత గలిగి
జటిత యొండె ముండిత యొండె [2]సంభరించి
మనసు [3]నాయంద తిరముగా నునిచి యొండు
వస్తువులదెస నొల్లమి [4]వర్తిలంగ.

270. క. చరియించుభక్తజనులకుఁ బర
మానందైకతానుభవ మొసఁగుదు న
వ్వైరవున మత్సాయుజ్యము
దొరకును వారలకు వికచతోయజవదనా.

271. వ. ఇది సాయుజ్యావాప్తిప్రకారం బని చెప్పి వెండియు.

272. క. శివలింగస్థాపనముఁ ద్రి
భువన[1]ములం బరమహితము [2]పొం దెం గరుణ
ధవాళాక్షి చేసితిం ద
త్పవిమలలింగమున నన్ను [3]భావించు టుఱున్.

273. చ. కలమెయిఁ శాల నేత నుదకంబుల[1]నేని వరాభిషేకమం
గళము నొనర్చి భక్తి[2]రతి గంధము మాల్యము ధూపదీపసం
కలనములున్ నివేద్యమును గాఢ[3]సమర్పణ మొందఁ జేసి లిం
గల[4]సితమూర్తియందు ననుఁ గాంచి భజించిన ముక్తి చేకుఱున్.

---

268. 1. గావించుట - ఔ. శ. 2. నిష్ఠమెయిన్ - చ.

269. 1. బిక్షాటన - ఇ. శ.ష. 2. సంచరిం(లిం)చి - కొన్నిప్రతులు. 3. నాయందుసిర-కొన్ని ప్రతులు; 4. వత్రిలింగ - కొన్నిప్రతులు; వలయుఁజాన - ఒ.

272. 1. నంబులఁబరమ - కొన్నిప్రతులు 2. బొందున్ - కొన్నిప్రతులు. 3. భావించుటకున్ - కొన్ని ప్రతులు.

273. 1. నేమి - చ. 2. మతి - ఒ. 3. సమర్చన - ఐ, భ. 4. లలిత - శ. ష. కొన్ని ప్రతులు

274. క. అని పలికి నీవు దేవాం
గన లాదిగఁ [1]గల త్రిలోకకాంతలకును ప్రియు
క్కునకుం బాత్రం బగుపద
వనజంబులు గల్గి యొప్పు వరసతి [2]వతివా.

275. క. చతురవు వివేకవిభవో
న్నతచిత్తవు వ్రతవిధాన నైష్ఠికతాసం
యుతమతివి లౌకిక[1]జ్ఞా
నితామహిమసహజ[2]మతి వనింద్య వరయన్.

276. క. కావునఁ గాంతాధర్మము
నీవలనం దెలియువేడ్క నెమ్మనమున నా
కావిర్భవించెఁ జెప్పం
గా వలయును దాని వికచకమలదళాక్షీ.

277. ఆ. అనిన సిగ్గుతోడి యలఁతిన వ్వొలసిన
చెన్ను [1]మొగము వింతచెలువుఁ దాల్ప
[2]వాంచి యొత్తి గౌరి వరునితో నిట్లను
నేను [3]మీకుఁ దెల్ప నెంతదాన.

278. క. ఐనను [1]మీ రడిగిన మ
న్మానసబోధంబుకొలఁది మగువలతెఱఁగుల్
పూని [2]వినిపింప కుండుట
దాన తగదు గాన చెప్పెదను సర్వజ్ఞా.

279. క. అని పలికి మఱియు ని ట్లను
నను నెప్పుడుఁ బాయకుండు నదులెల్లను న

---

274. 1. దగ – ఓ. చ. 2. విశివా – వీ. కొన్ని ప్రతులు.

275. 1. జ్ఞానితమహిమవు నహజమతివి నీయందరయన్ – చ. 2 మతివి నీయందగయన్ – వెక్కుప్రతులు.

277. 1. మోమువింత–వెక్కుప్రతులు. 2. వాల్చి – ఇ వీ. 3. నీకు – వెక్కుప్రతులు

278. 1. నీవడిగిన – వెక్కుప్రతులు. 2. వివరింప – కొన్నిప్రతులు; వినువింప – కొన్నిప్రతులు.

వ్యనితలతోడ సమాలో
చన మొనరించి [1]మటి చెప్పఁ జను ని త్తెఱఁగున్.

280. వ. అని విన్నవించి గంగ యమున [1]గోదావరి కౌశికి కావేరి కృష్ణవేణి వెన్న
నర్మద బాహుద రేవ తమస మొదలై ననదులు మున్న తన తోడన వచ్చి
యున్న న న్నాతుల గుఱించి యీశానుం డిట్లు డిగెను నెట్లు చెప్పెద మనిన
గంగాదేవి నికంపె నే మెఱుంగుదుమే నీ వెఱింగినతెఱంగున నంగనాధర్మం
బెఱింగించి పతిం బ్రీతునిం జేయు మేము భవదీయవాగమృతంబు వీనుల నినిచెద
మనుటయుఁ బార్వతి ప్రసన్న చి త్తయై వల్లభువదనంబునం జూడ్కి నిలిపి.

281. క. దేవా నీదు ప్రసాద
శ్రీ వచ్చినయెఱుక సుందరీవిధము భవ
[1]ద్భావంబునకుఁ బ్రియంబుగ
సేవా[2]ధర్మంబుఁ దెలియఁ జెప్పెద ననియెన్.

282. తే. అనిన విని సురమునులు ప్రియంబుఁ బొంది
రమరగంధర్వసిద్ధసాధ్యాంగనాజ
నంబు వినువేడ్క వచ్చి యన్నలినవదన
వెనుక దెసి నుండె దేవకీతనయ [1]యపుడు.

283. వ. అని చెప్పి యప్పురుషో త్తమువీనులు వికసిల్లుచుండ నారదుం డతని కిట్లనియె.

-:పార్వతి శివునకుఁ బతివ్రతాధర్మంబుల తెఱఁ గెఱింగించుట:-

284. క. వనితలుఁ బురుషులుఁ బ్రియమునఁ
దను వినుతింపంగ శై లతనయ సమాక

---

279. 1. యును - అ. ఇ.

280. 1. ఇచ్చటమూఅములలో గోదావరి, కృష్ణ, వెన్నలులేవు.

281. 1. ద్భావప్రియంబు గోరినసేవా-వెక్తుప్రతులు 2. ధర్మమును-ఔ; ధర్మమున - కొన్ని ప్రతులు; ధర్మములు - ఏ.

282. 1. వినుము - చ.

ర్ణన[1]కౌతుకి యగునీశా
నునితో మృదురీతి ని ట్లనుం [2]గమలేశా.

285. సీ. [1]ఋతుమతి గాక శుద్ధతయుఁ గల్గిన యింతి
కన్య తత్పరిణయకరణమునకు
నొడయులు విను తల్లియును దం|డియును దం|డ్రి
తోఁ బుట్టినతఁడు మాతులుఁడు సోద
రుండును యోగ్యవరునిఁ జూచి వారిలో
నెవ్వ రైనను బ్రీతి నిచ్చువారు
పతి యంతనుండియుఁ బ్రభువు దానికి నట్లు
గావున నాతండ దైవ మనుచు

తే. నతనిమత మూఁది దేవతాపిత్రసమర్చ
నములు నతిథిపూజనము సన్మతి సమాచ
రించుచును [2]బతిహితము వాటించి నడపు
సతి పతివ్రత యిహపరసౌఖ్యమహిత

86. వ. ఏతద్విషయం బయినయొక్క నిదర్శనం బవధరింపుము.

287. సీ. బ్రాహ్మణుఁ డొకనికి భార్య లిద్దరు గల
రందొకభామిని యతని హితము
నడపెడునవధాన మెడలి యాతఁడు పంప
కయుఁ దాన సురపిత్రకార్యపరత
నడచుఁ దక్కటింయింతి [1]నాథుఁ బాటించుచుఁ
దన్మతంబునఁ జేయు ధర్మవిధులు
వారు మువ్వురు విధివశమున నొక్కట
మృతిఁ బొంది రాపతివ్రత వరుండు

---

824. 1. కౌతుకుఁడగు - చ. కొన్నిప్రతులు. 2. గమలాక్షా - ఐ. ఖ.

285. 1. ఇచ్చటమూలమందు 'ఋతుప్రాప్తా' అనియేకలదు. 2 తద్ధితంబు వాటించిన - వెక్కు-ప్రతులు. 3. నిరత, మొందు - అనిపాఠములు.

287. 1. నాథునిబాటించి - కొన్నిప్రతులు.

తే. చనిన సుగతికిఁ [2]జనేఁ [3]బెఱవనిత జముఁడు
నికుఁ [4]బోలదు మరలుము [5]నిశరీర
[6]మునక యని [7]యాఁగె నది శోకమున సభాష్ప
మైనఁ గన్గొని యతఁడు దయార్ద్రిఁ డగుచు.

288. క. పతిమతము గొనక ధర్మము
[1]నతివ నడపు టొప్ప దింక నైనను బతికిన్
హితము లగువానిఁ జేసిన
నతనిఁ గలయు [2]దనినఁ జనియె నదియును మరలన్.

289. వ. కావునం బతికి ననువ్రత యగుట గృహిణికి ధర్మం బని పలికి వెండియు.

290. క. లలన యిలువాడి నాథుఁడు
[1]వలచినచవి వంటకములు వండి యిడి తనుం
గలయఁ దలంచిన మెయికొని
యెలమిం గై సేసి హృదయ మీ వలయు శివా.

291. తే. పనులయెడ మాఱు పలుకక యనవధానుఁ
డైన పతిఁ దలఁపించి ధర్మార్థకలిత
కృతులు నడపుచు సవతి గల్గినను బోరి
తంబు లే [1]క్రొక్కఁ [2]యున్కి తగవు సతికి.

292. క. సవతాలికిఁ బతి వలచిన
నవుఁ[1]గాకని యతనియిచ్చ కనురూపముగాఁ
దివిరి నడచుసతి దైవము
శివ యది [2]తగు నెల్ల [3]జనముచేఁ మ్రొక్కు గొనన్.

---

2. జన - కొన్నిప్రతులు 3. బెర - వా. కొన్నిప్రతులు; బెఱ - వీ.శ. ష. 4. బోలేదు- వా.శ. ష; బోరాదు-వీ; బోలదు - కొన్నిప్రతులు 5. నిఃశరీర- ఐ. ఖ. 6. మునకు నని - వెక్కుప్రతులు. 7. యాఁగ - ఆ. ఐ. ఖ.

288. 1. లతివ - వెక్కుప్రతులు 2. దనియె - కొన్నిప్రతులు.

290. 1. వలసిన - ఉ. ఊ. ఔ. శ. ష.

291. 1. కొక్కఁడై - ఇ ఒ. 2. యుంట - ఉ, ఔ.

292 1. గాదనకతని - ఐ. క. ఖ. 2.గను - ఔ. యగు - ఐ. ఖ 3. జనులచే-వెక్కుప్రతులు.

293. క. తనచేతికి నిచ్చిన వ
స్తునికాయము [1]నిల్లురువున చొప్పున మగుడం
గొని వచ్చి భార్య పతి దె
మ్మనినప్పుడ యిచ్చు టొప్పు నకపటవృ_త్తిన్.

294. క. పతి తనకు నేమి యిచ్చిన
[1]నతిముదమునఁ బొందవలయు నాత్మజుఁ డైనన్
మతిఁ గొంకక యేకాంత
స్థితి నేకాసనత నున్క [2]సెట్ట (సమదకున్.

295. క. ధని యధనుఁడు రూపసి యొ
ప్పని[1]వాఁడు వివేకి మూఢభావుఁ డరోగుం
[2]డనుగతరోగుఁ డనక యం
గన పతిఁ బాటింపవలయుఁ గామధ్వంసీ.

296. క. బలి భిక్షము గడప కిడ
న్వలయమును దేవపితృపూజనంబుల కాలం
బులఁ బతిశుభ [1]మందుటఁ ద
ప్పలంబుగాఁ గోరు టొప్పిదము సతికి శివా.

297, క. గతి పతియ చువ్వె భార్యకు
నతనిఁ గడచినట్టి సత్పరాయణము కృపా
యుత కలదే కావునఁ దా
నతనికి భక్తియగు [1]టిచ్చు నఖిలశుభంబుల్.

298. వ. అని చెప్పి యప్పరమేశ్వరునకుం బార్వతి భార్యల యధర్మంబులు వివరించు నడ్డమై యి ట్లనియె.

---

293. 1. దొల్లిదాఁ చు బొప్పున - ఐ. ఖ; నిల్లడమున చొప్పున వీ. న.

294 1. నతివముదంబొంద - ఆ. ఊ. 2. చెట్ట - కొన్నిప్రతులు.

295. 1. వాఁడవివేకి - వా. కొన్నిప్రతులు, వాడువివేకి - ఊ. ఎ. ఓ. ఔ. 2. డనకకడుభక్తి తో నంగన - ఔ.

296. 1. మొందుట - కొన్నిప్రతులు.

297, 1. డిచ్చు - ఇ. ఈ. ఏ. ఒ. ఔ. శ.

-: పార్వతి శివునకుఁ బతివ్రత కనర్హంబు లగుధర్మంబులఁ దెలుపుట :-

సం. 13 - అను I 15 - 46(9

299. సీ. పరమేశ యాసురి పైశాచి రాక్షసి
యను[1]పేళ్లు గల వధర్మాంగనలకు
వ్యభిచారతత్పరత్వంబు వారికి నెల్లఁ
గల [2]దసురాంశజ క్రౌర్య[3]నిరత
తన [4]యిచ్చఁ బొలియించు ధవ[5]ధాన్యములు చల
హృదయ భోగపరాత్మ యీర్ష్య గలదు
పైశాచి క్రోధన భర్తృపుత్త్రిలయందు
నిఃస్నేహ గృహకార్య[6]నిపుణ గాదు

తే. కలహశీల రాక్షసి సయికంబు లేదు
బొంకు [7]వల్కు నెప్పుడు నిద వోవు వీత
లజ్జ యిందఱు [8]నాథుకులంబువారి
దురిత మొందించి పోదురు నరకమునకు.

300. ఆ. ఎఱుక గలిగి పిదప నేనియుఁ బతిభక్తి
గలిగి ధర్మ మోపి సలిపి శాంతి
గలిగి యున్న మున్ను గలపాపములు వాసి
పురుషు[1]తోడ దివికిఁ [2]బోవఁ గండ్రు.

301. ఆ. అట్లు గాక [1]పతుల యంతిమసమయంబు
నందు ఁజింతఁ దక్క [2]యనుమరణము

---

299. 1. పేరులగు నధర్మాం, పేళ్లునగునధర్మాం, పేళ్లెసఁగునధర్మా - అనిపాఠములు. 2. దాసురాంగన క్రౌర్యనిరత - ష. స; దసురాంగన కార్యనిరత - ఉ. శి. జనిత - ఓ. క. అర్థము సంశయితము 4. యిచ్చ - చ. 5. ధాన్యములఁజల - చ. కొన్ని ప్రతులు 6. నిరత జ. 7. పలుకు - పెక్కుప్రతు.లు 8. నాఁడుకులంబు - కొన్ని ప్రతులు.

300. 1. తోన - కొన్నిప్రతులు. 2. బోవునండ్రు - అ ఈ; నరుగునండ్రు - ఓ. (కర్తవేక వచనము) గమనిక:- ఈపాఠమున ప్రాసయతిచెల్లినది.

301. 1. పతికినంతిమ, పతికినంత్యమ - అనిపాఠములు. 2. యనుగమనము - ఎ.

చేసి కేని సుగతి సిద్ధించు బతి సమే
తంబు గాఁగ నన్నితంబినులకు.

302. క. ద్విజ[1]భామినికి నధర్మము
ప్రజఁ గాంచినపిదప నయ్యపత్యము శోకో
ద్విజితయుఁ బతిభ క్తయు నై
త్యజించి [2]యనుమరణనియత యగుట మ హేశా.

303. క. అని చెప్పి గౌరి పతి కి
ట్లను నాదగుచాపలమున నఖలేశ్వర నిన్
వినిపించితి నేఁ గొన్ని వ
చనముల నీతప్పు నాకు సై ఁపుము కరుణన్.

304. క. అని సిగ్గునఁ జెన్న గునా
నన మించుక వాంచి యెత్తు నగతనయ శివుం
డును మునులును మునిపత్నులు
వినుతించిరి మధురవాక్య[1]విభవం బెసఁగన్.

305. క. సురగంధర్వఖచరకి
న్నరకింపురుషోరగాది నారీ[1]జనముల్
పరమప్రీతిని బొగడిరి
పరమేశ్వరి నెలుఁగు లడరఁ బంకజనాభా.

306. క. అని చెప్పి నారదుం డి
ట్లను నగ్గోవిందుతోడ నప్పుడు ప్రియ మా
ననమునఁ [1]బొదలఁగఁ బార్వతిఁ
గనుఁగొని సర్వేశ్వరుండు [2]గారవ మొప్పన్.

307. క. నానీసంవాదము శుచి
యై నైష్ఠికజనుల [1]కెవ్వఁ డాదర మెసఁగం

---

302. 1. భామినుల కధర్మము - ఉ. 2. యనుమరణయగుట తగదుమహేశా-అ. ఈ.
304. 1. వివయంబెసఁగన్ - ఉ. ఓ. ఔ.
305. 1. జనులున్ - వెక్కుప్రతులు
306. 1. బొరయఁగ - ఉ. శ. ష. 2. గౌరవ - ఏ. ఔ.
307. 1. కెపుడునాదర - ఐ. ఖ; కెల్లనాదర - ఓ.

గానలినాక్షీ చెప్పును
వానికి నిత్యామరత్వవైభవ [2]మొదవున్.

808. క. మనసంవాదం బెవ్వరు
[1]వినిరి నియతి నజ్జనులకు విభవముఁ దేజం
బును గీర్తియు నాయువు శ్రీ
యును నారోగ్యంబుఁ [2]గల్గు నుత్పలనయనా.

809. క. అని నిర్దేశించి శివుఁడు
చనియె శివయుఁ గొలువుతోన [1]చనె నిద్దెసకుం
జనిరన వశమే యద్భుత
మనిరూప్యం బపతర్క్య మది శ్రీరమణా.

810. క. అని పలికి నారదుఁడు నా
వినినకనిన యద్భుతంబు వినిపించితి నీ
కనియెం గృష్ణుని సఖ్యల
మనంబు లానందపూరమగ్నము లయ్యెన్.

311. వ. అని యిట్లు భీష్ముం డుమామహేశ్వర[1]సంవాదం బనుపుణ్యకథ చెప్పిన ధర్మ
తనయుండు సోదరసహితంబుగాఁ [2]బ్రమోదరసభరితుం డై.

-: భీష్ముఁడు ధర్మజునకుఁ బరప్రాప్తిహేతుభూతం బగు జపవిశేషంబు దెలుపుట :-

సం. 13 - అను I 17 - 5

312. సీ. అతనికిఁ బ్రణమిల్లి యనఘ [1]పరప్రాప్తి
యెద్దాన సమకూరు నెఱుఁగఁ జెప్పు
మనిన [2]నతండు నారాయణధ్యాన పూ
జాస్తుతి తత్కథా శ్రవణ నిరతి

---

308. 1. వినుతించిన యజ్జనులకు - ఈ.
309. 1. ననన్దెనకున్ చనిరనుటమేయమద్భుత - ఐ. ఖ.
311. 1. సంవాదంబుసెప్పిన - వెక్కుప్రతులు. 2. బ్రమోదభరితాత్ముండై - ఊ; బ్రమోద భరితచిత్తుండై. బ్రమోదంబునొంది - అనిపాఠములు.
312. 1. ధర్మ - ఐ.ఔ. ఖ. 2. నారదుఁడు నారాయణ-ఔ. చ.

యమ్మేలు గావించు నధిప విద్వజ్జన
సంరక్షణము[3] కల్మషములఁ బాపు
వేళ్య యొక్కత తొల్లి విద్వాంసు నొకరిని
ప్రుచ్చని తలవరుల్ మోఁదఁ జూచి
తే. యితఁడు మావాఁడు [4]మీ రిది యేటి కాగ
డంబు చేసెద రని మోక్షణంబు [5]చేసి
యాసుకృతమున బ్రాహ్మణియై జనించెఁ
దగఁగ నర్చింపు మీవు విద్వజ్జనముల.

313. వ. అనిన విని యుధిష్ఠిరుండు దారిద్ర్యవ్యాధి శోకంబులకు శాంతి సంపాదింపం జాలుజపం బెయ్యది చెప్పవే యనుటయు ననిమిషనదీనందనుండు బ్రహ్మ విష్ణు [1]మహేశ్వరులను వినాయక విశాఖవహ్ని వాయు చంద్రాదిత్యులను శక్రవరుణ యమకుబేరులను సురభిని సముద్రంబులను గంగాదిమహానదులను మరుదశ్వివసురుద్రాదిదేవతలను పితృదేవతలను వాలఖిల్యాదిసిద్ధులను వేద వ్యాస వాల్మీకి నారదాగస్త్య గౌతమ కశ్యపాత్రికణ్వాది మహామునులను రంభాద్యప్సరఃస్త్రీలను ధర్మతపస్సత్యములను నహోరాత్రంబులను దారాగ్ర హంబులను నశ్వినాద్యి తారకంబులను మాసర్తువత్సరంబులను వైనతేయ కాద్రవేయులను గాశీక్షేత్రకురుక్షేత్రాదిపుణ్యక్షేత్రంబులను నైమిశా రణ్యదండకారణ్యాది పుణ్యారణ్యంబులను మేరుహిమవత్కైలాసాదిప్రభూత శైలంబులను దిఙ్నభోభూములను బుణ్యభూరుహంబులను ఋసురులను చక్రవర్తులను రాజులను బరమభక్తిం దలంచి కీర్తించి నమస్కరించి యీ సమూహం బంతయు నిన్ను రక్షించి నాకు నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధి పరమానందంబు లభినందనపూర్వకంబుగా నిచ్చుఁ గావుత మని యిచ్చుఁ గోరి "యోన్నమో భగవతే వాసుదేవాయ నమః పురుషోత్తమాయ నమస్సర్వ లోకగురవే నమస్సర్వలోకపితే) నమ స్సర్వలోకపితామహాయ నమ స్సర్వ లోకపితామహాయ నమ స్సర్వలోకప్రధానాయ నమ స్సర్వలోకేశ్వరాయ నమస్సర్వలోకవిశిష్టాయ నమ స్సర్వలోకసుఖప్రదాయ నమ స్సర్వలోకక ర్తే)

---

3. యుగల్మష - అ. ఇ. 4. మీరేటి కిట్టులాగడంబు, మీరిటు లేలయాగడంబు - అని పాఠములు 5. నే(చే)నె.

313. 1. రుద్రులను - వెక్కుప్రతులు. 2 ర్యపరమానందంబు - కొన్నిప్రతులు.

నమ స్సర్వలోకభ ర్తే నమ స్సర్యలోకహ ర్తే నమ స్సర్వలోకనిధయే నమ స్సర్వలోకనిధానాయ నమ స్సర్వలోకహితాయ నమ స్సర్వలోకహితకరాయ నమ స్సర్వలోకోద్భవాయ నమ స్సర్వలోకోద్భవకరాయ నమో విష్ణవే ప్రభ విష్ణవే" యని పఠించుట మహోజపంబు.

14. క. పాపంబులును భయంబులు
నాపదలుం బాయు నిమ్మహోజపమున ధా
తీర్పిపాలో త్తమ శుభములు
ప్రాపించును ధర్మ[1]తత్పరత సిద్ధించున్.

315. వ. ఆని యిట్లు గంగాపుత్ర్తిం డజాతశత్ర్తినకు సర్వసిద్ధికరం బయిన యిమ్మహా జపం బుపదేశించె నని చెప్పి తదనంతర సత్క-థ లాకర్ణింపు మని పలికి జనమే జయునకు వై శంపాయనుం డి ట్లనియె.

316. తే, [1]మనుజనాథ [2]యశేషధర్మములు సర్వ
[3]పావనములు శాంతనవుఁడు బహువిధములఁ
జెప్ప నిమ్మెయి విని యుధిష్ఠిరుఁడు భక్తి
నమ్మహోత్మ్ముని ని ట్లని యడిగె [4]మఱియు.

317. చ. అతఁ డొకరుండ లోకముల కన్నిటికిన్ మహనీయ మైన దై
వతముఁ బరాయణంబు ననువై భవ మెవ్వని కొప్పు [1]నర్చన
స్తుతిరతి నెవ్వనిం గొలిచి శోభన [2]మొందు జనంబు [3]మేలు నా
నతిశయ మొంది నీకు [4]మతమై చను నెయ్యది ధర్మకోటిలోన్.

---

314. 1. తత్వరతి - కొన్నిప్రతులు.

316. 1. శ. ష. ప్రతులలో ఈపద్యపాఠమిట్లున్నది :-
తే. మనుజనాథ యశేష ధర్మములు శాంత
నవుఁడు బహు విధములఁ జెప్పఁ గవి నియును యు
ధిష్ఠిరుఁడు భక్తి నమ్మహాధిషణుతోడ
నానతిమ్మని యిట్లని యడిగె మఱియు.

2. విశేష - ఊ. చ. 3. పావనుండుశాంత - వీ. 4. నధిప - ఔ.

317. 1. భావన - ట. 2. మందు- ఆ. ఇ. ఊ. ఏ. ట. 3. మేలుగా - ఎ. ఔ. శ. ష
4. నుర్వై - ఉ. చ.

318. తే. జపములం దెల్ల ను త్తమ[1]జపము నా఻గ
నంచితం బయి తన్ను జపించు జంతు
[2]వునకు జన్మసంసారబంధనము [3]లోపి
పాపు నెయ్యది యెఱి఻గింపు పరమభోద.

319. వ. అని యడిగిన నాభూపతికి భీష్మ్ం డి ట్లనియె.

-:భీష్మ్఻డు ధర్మ్జునకు విష్ణుమంత్రధ్యానం బరభ్యాపుష్టేయు బని చెప్పుట:-

సం. 13_135_4

320. సీ. అఖిలజగత్ప్రభు వగు దేవదేవు న
నంతునిఁ బురుషో త్తమాభిధాను
[1]నంచితనామ [2]సహ్రసకంబున సంస్తు
తించుచు సంతతో త్థితమనస్కు఻
డై యజమానుఁ [3]డవ్యయుఁడై న యాతని
నర్చించుచును దృఢధ్యాననిరతుఁ
డగుచు నమస్కృతి యాచరించుచు ననా
ద్యంతు నవ్విష్ణు నధ్యక్షునెల్ల
తే. లోకములకు బ్రహ్మ్ణ్యుఁ ద్రిలోకకీ ర్తి
వర్ధనుని సర్వధర్మ్జ్ఞు [4]వరదు లోక
నాథు భూతభవోద్భవు నమ్మ్ భ క్తిఁ
గొలిచి సర్వదుఃఖంబులఁ దొలఁగఁ ద్రోచు.

321. తే. ప్రస్తుతులఁ బుండరీకాక్షుఁ బరమభ క్తిఁ
[1]దగిలి యర్చించుటయ నామతంబు సర్వ

---

318. 1. జపమగా఻గ, జపముగా఻గ - అనిపాఠములు. 2. వులకునంసార బంధంబుదలుగ
నోపి - ఊ. ఓ. 3. లోలిపావు. తోడ఻బాపు (విభక్తివైచిత్రి) - అనిపాఠములు

320. 1. నచుతనామ-ఊ. 2. సహ్రసంబునను-ఆ. ఇ ఉ. ఐ. ఔ. ఖ. 3. నవ్యయు డచ్యు఻
తుండగు నాతనినర్చించు ధ్యాననిరతు - ఆ. 4. బరమలోక - ఎ.

321. 1. దల఻చి - వా. వీ. శ. ష; గలిగి - ఎ; దగిలి - అ. ఆ. పెక్కుతాళపత్రప్రతులు

ధర్మములకును సమధికస్థితమునైన
ధర్మ మింత యెఱుంగుము ధర్మతనయ.

322. సీ. పరమతేజంబును బరమ [1]పదంబును
[2]బరమైనబ్రహ్మంబు బరపరాయ
ణము బవిత్రంబులు నాఁ దగువానికి
నెల్లఁ బవిత్రంబు నెల్లమంగ
ళంబులకును మంగళంబును నెల్లదే
వతలకుఁ బరమ[3]దైవతము భూత
సమితికి నవ్యయజనకుండు నగునట్టి
వాఁడెవ్వఁ డెవ్వానివలనఁ దోఁచు

తే. నాదియుగమునాగమమున నంత్యవేళ
నడఁగు నెవ్వానియందుఁ జరాచరములు
విశ్వలోకప్రధానుఁ డవ్విష్ణువేయు
భవ్య నామంబులును బాపభయహరములు.

323. తే. భూరిగుణయోగవిఖ్యాతములును బుషిస
మాజ పరిగీతములును నై మహిమఁ దనరు
నమ్మహాత్ముని నామంబు లధికతరవి
[1]భూతికై చెప్పెదను విను భూపవర్య.

324. వ. అని పలికిఁ విశ్వంబు విష్ణుండు వషట్కారుండు భూతభవ్యభవత్ప్రభుఁ వను
నివి మొదలైన 'రథాంగపాణి యక్షోభ్యుండు సర్వ ప్రహరణాయుధుం'
డనియెడు నివి [1]తుదగాఁ గల సహస్రనామంబు [2]లుపన్యసించి.

325. ఆ. కీర్తనీయుఁ డైన కేశవు దివ్యనా
మంబు లివి [1]భవద్ధితంబుఁ గోరి

---

2. ధర్మమైనధర్మ – ఓ; త్వమ్ము నైనధర్మ - ఉ. శ.

322. 1. తవంబును - కొన్నిప్రతులు. 2. బరమ ధర్మములకుఁబర - ఐ. ఖ; బరమమైనధర్మం బుపర - ఎ. ఒ. క. 3. దైవంబుభూత - ఉ. పీ.శ. ష.

323. 1. భూతికిని - ఐ. ఖ.

324. 1. తుది - కొన్నిప్రతులు. 2. లుపదేశించి - ఐ. ఒ. ఖ.

325. 1. జగద్ధితంబు - ఆ. ఉ. ఊ.

తరతరంబ కీ ర్తితంబు లయ్యె నశేష
భంగి [2]వేయుఁ గురున్నృపాలవర్య.

-:భీష్ముఁడు ధర్మాజునకు విష్ణునామ ప్రభావంబుఁ దెలుపుట:-

సం. 13-135-121

328. సీ. విష్ణునామంబులు వేయును నిత్యంబు
వినినఁ బఠించినఁ మనుజుఁ డిహము
నందుఁ బరమ్మున నశుభంబు నొందక
యత్యంత శుభముల ననుభవించు
విప్రుండు వేదాంతవిదుఁ డగు రాజువి
జయ మొందు వై శ్యుఁ డతుయ ధనంబుఁ
బడయు శూద్రుఁడు [1]సుఖ[2]భాగిత వెలయు ధ
ర్మార్థకామ ప్రజాభ్యర్థిజనులు
తే. గాంతు రయ్యె తెఱంగు [3]లేకాంతభ క్తి
శాచియై విని కీర్తించి సారయశము
నచల[4]లక్ష్మియు వంశవర్ధతయు మేలి
వెంపుసొంపును గలిగి శోభిల్లు నరుఁడు.

327. సీ. పురుషో త్తము నినామములు వేయుఁ గీ ర్తించు
నాతఁ డొక్కెడను భయంబుఁ బొందఁ
[1]డమితవీర్యమునఁ దేజమునఁ [2]గాంతిని [3]బల
రూప గుణంబుల రూఢికెక్కు
రోగ[4]బంధాపదా ర్తులకుఁ బఠనమాత్ర
నయ్యయిదురితము లడఁగు వాసు
దేవాశ్రయుఁడు వాసుదేవపరాయణుఁ
డును నగుమ ర్త్యుఁ డవ్వినుతనామ

---

2. వెలయుఁగురు - ఓ. ఔ. క.

328. 1. శుచి - ఉ. 2. భావిత-ఊ క. 3. లేకాత్మ భ క్తి - ఋ. ఏ. గమనిక:-ఈపాఠములో అఖండ యతికనఁబడుచున్నది. 4. భ క్తి - క.

327. 1. డజితవీర్యము నందు నరయకాంతిని - ఆ. 2. గీ ర్తిని - ఓ. 3. నిజ - అ. ఈ. 4. బంధనవధార్తులకు - ఐ. ఖ.

ఆ. కము లుపన్యసించి కల్మషంబుల నెల్లఁ
దొఱఁగి దుర్గతులకుఁ దొలఁగి జన్మ
మరణములకు రోగజరల్లకు నందని
పరమ మైనో బ్రహ్మపదము నొందు.

328. క. స్మృతిసౌఖ్యక్షాంతి శ్రీ
ధృతికీ ర్తులు గలుగు దుర్మతియుఁ గ్రోధము లు
ద్ధతయును మాత్సర్యము [1]లే
వతిపుణ్యత విష్ణుభక్తు లై న[2]జనులకున్.

329. సీ. చంద్రార్క నక్షత్ర సహిత మైన నభంబు
సచరాచరోర్వియు జలనిధులును
సురదై త్యగంధర్వ గరుడయక్షోరగ
వ్రజములు హరివశవ ర్తనములు
బుద్ధియు నింద్రియములును మనంబు స
త్త్వంబును బలముఁ దేజంబు ధృతియు
క్షేత్రంబుఁ దద్గత[1]క్షేత్రజవస్తువు
లరయఁగా వాసుదేవాత్మకంబు

తే. లాగమోదితాచారమయంబు ధర్మ
మచ్యుతుండు తత్ప్రభువు సాంఖ్యమును యోగ
తంత్రమును శిల్పవేదశాస్త్రములుఁ [2]గర్మ
ములు జనార్దను[3]వలన [4]సముద్భవించె.

330. ఆ. విష్ణుఁ డొక్కరుండ వినుమహాభూతంబు
దక్కు[1]భూతతతులు పెక్కు గలవు
సరిఁ ద్రిలోకములను [2]బరఁగి విశ్వంబు భూ
తాత్మఁ [3]డమ్మహాత్మఁ డనుభవించు.

---

5. యట్టి - జ.

328. 1. లేదతి పుణ్య, లేకతిపుణ్య - అనిపాఠములు. 2. నరులకున్, మునులకున్ - అనిపాఠములు.

329. 1. క్షేత్రజ్ఞ - పెక్కుప్రతులు. 2. ధర్ములు - ఆ. 3. నందసముద్భవించె - ఊ. 4. సముద్భవములు, సముద్భవించు - అనిపాఠములు

330. 1. భూతములును - ఐ. ఓ. క. 2. బరఁగు అ. ఆ. ఈ. 3. డనఁగనతఁడయనుభ - ఇ. ఉ. ఏ. ఐ. ఖ; డగుచుఁదాన యనుభ - వి. శ. ష.

331. ఆ. వ్యాససంప్రణీతమైన [1]యీవిష్ణుస్తవంబు సకల[2]శోభనంబులును సుఖములుఁ గోరుపురుషుఁ డమలిన[3]బుద్ధిఁ బఠింపవలయు భక్తిపెంపుతోడ.

332. క. అజు విశ్వాధీశ్వరు సర్వ[1]జగత్ప్రభవావ్యయప్రవర్తనకరు నం బుజలోచను నెవ్వారలు భజింతురు పరాభవమునఁ బడ రప్పుణ్యుల్.

333. క. కావున విష్ణునిపే ళ్లగు నీవేయుఁ బఠింపు [1]సికు నెప్పుడు నాయు శ్రీవిభవారోగ్యంబులు భూవర సిద్ధించుఁ బరమబోధముఁ గలుగున్.

334. క. అని యి ట్లుపదేశించిన విని మోదము నెమ్మనమున వెల్లి గొనఁగఁ జాం డునియగ్రసుతుఁడు గాంగే యుని కభివందన మొనర్చి [1]యుచితవినయుఁడై.

335. వ. పూజానమస్కారంబులకు నెవ్వరుఁ బాజనంబు లెవ్వరికిఁ జెట్ట నేసినం జేటు వాటిల్లు నెవ్వారలు సంతోషించిన శుభంబులు చొప్పడుం జెప్పవే [1]యనిన. నతం డతని కిట్లనియె.

-:బ్రాహ్మణపూజానమస్కారంబులు పరమోత్కృష్టంబు అని చెప్పుట:-

సం - 13 - 136-1

336. సీ. పూజానమస్కారములకుఁ బాత్రములు బ్రా హ్మణులు వారలకుఁ గీ డాచరించి వాసవుండును జెడు వారిసంతసమున నఖిలశుభంబులు నావహిల్లు

---

331. 1. యవ్విష్ణు తత్వంబు - ఆ. 2. లోకవైభవము సుఖ - ఓ. 3. భక్తి జవింప-ఐ. ఖ
332. 1. జగత్ప్రభునవ్యయ - ఇ.
333. 1. నీవునిచ్చలు-ఊ. ఐ. ఔ. ఖ. ట. ల నఁ భక్తినెవ్వడు - ఇ. ఏ;
334. 1. యుదిత - ఆ. ఈ. ఔ ఖ.
335. 1. యనియడిగిన - వెక్కు-ప్రతు.

ధర్మసేతువు లోకధారకం బఖిలశా
స్త్రావవర్తకము విప్రవజంబు
[1]తపమును వాక్కును ధనము విప్రుల కొక్క
కుడుపుమాతన పాపకోటిఁ బాతు
తే రమ్మహాత్ములు చొప్పరు లఖిలమార్గ
ములకు [2]విను [3]దేవతలకు బాలుఁ
డజ్ఞుఁ డన లేదు పూజకు నర్హు లనిన
[4]నధిప వృద్ధులఁ బ్రాజ్ఞుల నడుగ నేల.

887. వ. అనిన విని యజాతశత్రుండు బ్రాహ్మణులఁ బూజించుటవలన [1]విశిష్టం బయిన శుభం బెయ్యది దృష్టం బయ్యె వారలయందు వర్ణనీయం బగువర్తనం బేమి గానం బడియె నీవిట్లు వారలం గొనియా[2]డె దెలిఁంగింపవే యనుటయు నాప గాపుత్రుండు పవనార్జునసంవాదం బనునితిహాసంబు విను మది భవత్ప్ర శ్నంబునకు [3]సదుత్తరంబై యుండు నని పల్కి యజ్జనపతి కిట్లనియె.

-: పవనకార్త వీర్యార్జున సంవాదంబు భీష్ముండు ధర్మరాజునకుం జెప్పుట :-

సం. 13 - 137 – 2.

888. సీ. అధిప సహస్రబాహార్జునుఁ డేలుది
పుఁ నేలి యమ్మృతబలపరాక్ర
ములఁ దనర్చి [1]మత్సము లెవ్వరును నెందు
లే రని యత్యవలేపయు క్తి
నాడిన నొకభూత మాకాశమున నుండి
యెఱుఁగక పలికెద వెల్ల వారి
కధికులు గారె [2]ధరామరు లనవుఁడు
నతఁడు వారలు రాజు నాక్షేయించి

---

336. 1. ఘనమనోవాక్కాయ కర్మంబు విప్రునికుడుపు-ఊ. ఐ ఔ. ఐ. 2 విషకులమునుబిత్ర లకు బాలు - క. 3. ధారుణీ దేవతలకు - శ. 4. నధిక, ననఘ - అనిపాఠములు.

337. 1. విశేషంబైన - ఇ. ఏ. 2. యాడుతెఱంగెఱిఁంగింపవే - కొన్నిప్రతులు. 3. నుత్త రంబై - వెక్కుప్రతులు.

338. 1. మత్సమము వారెవ్వరు లేరని - ఉ. ఐ. ఖ. శ. 2. బ్రాహ్మణులనియనవుడు - ఉ. ఔ.

తే. నడపికొందురు మనుగడ పుడమి జేని
కంచె నె ల్లెక్కు డై రట్లుఁ గాక యేను
మనుతుఁ గూర్చినఁ జెఱుతు నల్గిన సమ స్త
భూతముల నన్న వెఱచి యాభూత మరిగె.

339. వ. [1]అట్టియెడం బవనుండు గగనంబున నుండి త న్నెఱింగించికొని యన్నర పతితోడ.

340. సీ. భూదేవళ క్తినకాదె రాజులు [1]ప్ర
రఱయొనర్చుట బ్రాహ్మణులకు
నధికులు గలరె యహల్యకై యింద్రుడు
గౌతముఁ డలిగిన గాసిఁ బడఁడె
కుంభసంభవుచేత నంబోధి యడఁగదె
యనలుండు భృగుశాపహతుఁడు గాఁడె
యన విని [2]మఱుమా టయాడక యున్నయ
ర్జునునకుఁ [3]బవనుఁ డి ట్లనియె మఱియు

తే. నాంగిరసవంశసంభవుం [4]డగు నుచథ్యుఁ
గోరి నిజపుత్రి సోముఁడు గారవమున
నిచ్చె నాదంపతులు దమయిచ్చ వనము
నందు వసియించి మునిహృదయంబు లలర.

